# భూదిగంత
# అద్భుత సాక్షులు

శ్రీమతి గ్రేస్ విజయ





*In Loving Memory of*
David Ravi Tsappidi

# భూదిగంత అద్భుత సాక్షులు

(అనుభవ సాక్ష్య మాలిక)

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్**

ప్రచురణ

**ఫిలిప్ పబ్లికేషన్స్**

**27-2-7,** లూర్దునగర్, గుణదల, విజయవాడ **- 520 004.**

ఫోన్ : **0866 2451783**

# WITNESSESS IN WHOLE WORLD

***(Bhudiganta Adbhuta Sakshuku - Telugu)***

By

**Mrs. Garce Vijaya Ts**

Donation 50/-

For Copies

**PHILIPS PUBLICATIONS**

D.NO. 47-2-7, Lourdu Nagar,

Gunadala, Vijayawada - 520 004

Printed at :

**SPANDANA OFFSET PRINTERS**

Vijayawada 520 002.

Phone : 2430148

# ముందుమాట

## సాక్షుల పరిచయం

ప్రభువు దివ్య చరణాలపై వ్రాలి స్తుంతిచే ధన్యత నా యీ సాక్షుల సేకరణ నిరాటంకంగా సాగే కృపపొందాను. గొప్ప విశ్వాస వీరులీతరంలో వున్నారని ప్రపంచానికి చాటి చేప్పే బాధ్యత ప్రభువు నాకందించారు. వేలకొలది ప్రసంగాల కన్నా ఒక బలమైన సాక్ష్యము మిన్న. లోకం మనలను చదివే పత్రికలము గనుక విలువైన అనుభవాలందించిన ప్రతి సాక్షికి నా నిండు కృతజ్ఞతలు. నా భర్త సుందరరావు గార్కి తన అమెరికాలో నాతో బిడ్డలతో గడిపిన కాలములో విరామ సమయం పుస్తకా పఠన, రచనలు డాక్టరు డిగ్రీ పొందే ధన్యత లభించగా మద్రాసులో ఆ పదవీ స్వీకరణ సమయంలో మీన (39) అను పంజాబు వనిత అతి గొప్ప సాక్ష్యం సేకరించి ఎందరికో ప్రసంగాలలో వివరించి తరించాను. దీవెనయ్య గారు (1) బుడంపాడులో నుంటూ భూదిగంతాలలో గొప్ప సాక్షిగా జీవిస్తూ అమెరికాలో యు.యి.సిఫ్. వీడియోలో రికార్డు చేసిన సాక్ష్యము. స్వయంగా ఫ్యామిలీ కాన్ఫరెన్సులో తెల్పిన వాక్య బోధనకు ప్రభావితమై వారిని ప్రప్రధమముగా సాక్షపుటల్లో నిలిపాను. ఇంటర్నెట్ ద్వారా చాల సాక్ష్యాలు సేకరించాను. కృష్ణ నాకు అపరిచితుడైనా వీడియో సాక్ష్యము, బోస్‌గారి వీడియో సాక్ష్యాలు (5) పుష్ప విజయకుమారి గారు (8) కోమలి గారి సాక్షాలు (22) అనేకులను ఆత్మీయంగా బలపర్చాయి. కోమలి గారు నా స్నేహితులే, వెబ్‌సైట్‌లో సేకరించిన సాక్ష్యాలు చాలా గొప్ప అనుభవాల సంపదగా మీకందిస్తున్నాను. ప్రేయర్ సెల్‌లో సిస్టర్ సులోచన గారి బంధువైన డయానా ఇంజనీరు గొప్ప ప్రమాదంలో రక్షించిన క్రీస్తు ఆరాదనా పాత్రుడు. గొప్ప స్వస్థత ఆశ్చర్యం కల్గిస్తుంది. అదే సెల్ ద్వారా (31) ప్రభాకర్, (32) రజినీల బాబు ఐజక్ జీవిత సాక్ష్యము చాలా ఆశ్చర్యం కల్గిస్తుంది.

వాడుక భాషలో మూల తెలుగులో బైబిల్ రచన చేసిన జార్జ రాబర్ట్ క్రో గారు గొప్ప తలాంతులు గల మహనీయుడు (3)మా సోదరుడు దేవానంద్ బాబు ఆయస వీరాభిమాని. కలిసి శ్రమించిన ప్రేమతో ఆయన మరణానంతరం నివాళులర్పించి ధన్యుడయ్యాడు. మోహన అనే నా పుస్తకాల అభిమాని ద్వారా అమెరికాలో అందుకున్న గొప్ప సాక్ష్యము అనురాధ (4) గారిది చాలా ఆదర్శం కాగలదు. ఇమెయిల్ ద్వారా (6) పీటర్ అక్బర్, నందిని (7) అందిన భాగ్యం లభించగా స్నేహితురాలైన జోయ్ గారు పోస్టు చేసిన పుస్తకము నుండి క్రిస్టీ (9) గారి సాక్ష్యము వ్రాయగల్గాను.

డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. పవర్ టు చేంజ్ ఇండియా.కామ్ నుండి చాలా సాక్ష్యాలు లభించగా 12,14,15,16,21 వ్రాయగల్గాను. ఒకసారి శుభవార్త కాలేబు, జాషువా

గారి ప్రసంగంలో బర్నబా గూర్చి విని ఆకర్షించబడి ఇమెయిల్ ద్వారా న్యూయార్కులో వారి బంధువులు పోస్టు చేసిన పుస్తకం ద్వారా తండ్రి గారైన యేసుపాదం గారి సాక్ష్యం లబించింది. ఇమెయిల్ నుండి (26) కోషి గారు సాక్ష్యము పొందగా ఘంటా శారద కుమారుడు వంశీ (28) సాక్ష్యమందించారు. మేరి గారి సాక్ష్యం ఒక పుస్తకంలో సేకరించాను. మరొక వెబ్‌సైట్‌లో డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. హిస్ ప్రేయర్ హౌస్. ఆర్గ్ ద్వారా (33) భూపేందర్, యోనా గారి ఇమెయిల్ ప్రోత్సాహమిచ్చాయి.

జానీ లీవర్ (50) తెలియని వారు లేరు జనుమాల వారు మా బంధువులే. వీరి విశ్వాసం గొప్పది ప్రత్యేకంగా (37) కాత్యాయినీ దేవి గారి సాక్ష్యము నా సన్నిహితులైన స్వర్ణకుమారి గారు గుడివాడ వాస్తవ్యులు పరిచయము చేసారు. 60సం॥ల క్రితంలో సవాళ్ళు ఎదుర్కొని విశ్వాస జీవితంలో స్థిరపడి అనేకులను స్థిరపరచిన కాత్యాయని 86సం॥ల వృద్ధురాలు. ఆమెతో ఒక సంవత్సరం మాట్లాడాను. కుమార్తె ప్రిస్కిల్లా గారి ద్వారా సాక్ష్యాన్ని పొందాను. ఉన్నత కులాల కతీతంగా సామాన్య క్రైస్తవులను అల్లుడుగా చేసుకొని నేడు సేవ చేయు ధన్యత పొందగా కాత్యాయినీ ధన్యురాలు. వెబ్‌సైట్‌లో పొందిన గొప్ప అనుభవ సాక్ష్యాలు నన్ను విశ్వాస జీవితంలో ఉన్నత శిఖరాల్లో నిలిపాయి. మీరు కూడా యీ సాక్ష్యాన్ని చదివి ధ్యానించి విశ్వాస యాత్రలో విజేతలుగా నిలవాలని నా ప్రగాఢ వాంఛ. ఎంతో శ్రమతో రాత్రి పగలు శ్రమించి 100 పైగా సాక్ష్యాలు డి.టి.పి. చేసిన కుమార సమానుడు వేణుకు నా కృతజ్ఞతలు. తర్వాత రెండవ భాగంగా మిగిలిన సాక్ష్యాలు డబ్ల్యూ. డబ్ల్యూ. డబ్ల్యూ. యుఇసిటి.నెట్ వైబ్‌సైట్‌లో హోంపేజీలో నగ్మా ఫోటో క్రింద గ్రేస్ బుక్స్ పై క్లిక్ చేసి నా రచనలన్నీ చదివి ఆత్మీయ మేలు పొందాలని నా ఆకాంక్ష. మంచి మాట వ్రాసిన డాక్టరు దండల దేవసహాయం గార్కి నా నిండు కృతజ్ఞతలు.


అమెరికాలో నా పుస్తకాలకు ప్రోత్సాహానిచ్చే పిల్లి సోదరులు జాషువా ఫణి, శ్యామ్ కుటుంబాలకు నా నిండు కృతజ్ఞతలు. ఎందరో ఎన్నో రీతులుగా నా రచనలను ప్రోత్సహించుట ప్రార్థించుట నాకెంతో ఆనందాన్నిచ్చుచున్నందున అందరికీ నా వందనాలు. మనమంతా క్రీస్తు అద్భుత సాక్ష్యులమని గ్రహించి నిత్యత్వం కొరకు త్వరపడి సిద్ధపడుదాం. ప్రభువు కృప అందరితో నుండు గాక! ఆమెన్.

సదా మీసేవలో

**సోదరి గ్రేస్ విజయ**

ప్రియ పాఠకులకు,

క్రీస్తు దివ్య నామమున శుభాకాంక్షలు.



శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత సేకరణ సాక్ష్యాలు సంపుటి మీ చేతుల్లో వుంది.

అపోకార్య. 1. 8 "అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినపుడు మీరు .... నాకు సాక్షులైయుంటారు" అని దేవుని వాక్యంలో మనం చదువుతున్నాము. ఈ రోజున ప్రభువుకోసం సాక్ష్యమిచ్చే వారు కావాలి. ప్రకటన గ్రంథం 7. 9లో మనం చూస్తున్నట్లు పరలోకంలో – ప్రతి జనము (దేశము) నుండి, ప్రతి వంశము (తెగలు), అన్ని విధాలయిన ప్రజలు, పలురకాల భాషలు మాట్లాడే ప్రజలు పరలోకంలో ఉన్నారు. అలాగే ఈ సంపుటిలో అన్ని విధాల ప్రజలు ప్రభువు నామ మహిమార్థం తమ రక్షణ సాక్ష్యాలను తెలియజేస్తున్నారు.

ఈ సాక్ష్యాల సంపుటిని ప్రభువు ఆశీర్వదించాలని, ఈ సాక్ష్యాల ద్వారా అనేకులు ప్రభువు మహిమను గుర్తించి ఆయనను స్వకీయరక్షకుని స్వీకరించాలని ప్రభువు కృపాసనం వద్ద నా ప్రార్ధన.

ఎంతో శ్రమకోర్చి ఈ సాక్ష్యాలన్నిటిని సేకరించిన సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారు ఎంతేని అభినందనీయులు. ఈ దంపతులిరువురూ పదవీ విరమణ చేశాక విరామం లేకుండా ప్రభువు సేవలో అనేక గ్రంథాలు ప్రచురించటం ఎంతైనా అభినందనీయం.

ఇంకా అనేక గ్రంథాలు వీరిద్వారా వెలుగులోనికి రావాలని, దేవునికి మహిమ కలగాలని ప్రార్ధిస్తూ.....

క్రీస్తునందు సేవలో మీ సోదరుడు

**దేవసహాయం దండల**

## భూధిగంత అద్భుత సాక్షుల పరిచయాలు


1. క్రీస్తు నన్ను వెదకి రక్షించి మనుష్యులను పట్టుజాలరిగా చేసారు
**- దీవెనయ్య, బొడంపాడు** **1-6**

2. అయోగ్యుడనైన నన్ను శుద్ధి చేసి రక్షణనిచ్చిన క్రీస్తే నిజదేవుడు.
**- కృష్ణ, సౌదీ అరేబియా** **7-11**

3. నేను ఎందుకు మిషనరీగా సమర్పించుకున్నాను? మరపురాని మహనీయుడు.
**- పవిత్ర వ్యాఖ్యాన గ్రంథ రచయిత: జార్జ్‌రాబర్ట్‌క్రో** **11-16**

4. యేసే నిజదేవుడు, రక్షకుడు అని స్వయంగా నాకు తెలిపారు
**- అనురాధ / హైదరాబాద్.** **17-27**

5. సర్వ సృష్టికర్తయగు దేవుని సేవించుట, సాక్షిగా నుండుట నా భాగ్యము
**- సుభాష్ చంద్రబోస్ / ఖమ్మం** **27-34**

6. పేమించి నన్ను వెదికిన క్రీస్తు ప్రీతిలో నన్ను రక్షించారు. ప్రీతిలో నన్ను రక్షించారు.
**- పీటర్ అక్బర్ / బెంగుళూరు, ముంబాయ్.** **35-40**

7. మంచి గొర్రెల కాపరియగు క్రీస్తు నన్ను రక్షించి నడిపిస్తున్నారు.
**- నందిని / అమెరికా / హైదరాబాదు** **40-47**

8.ప్రేమను ద్వారా భర్తను రక్షించుకోగల ప్రార్థనాత్మ నాకిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు
**- పుష్ప/ విజయ్‌కుమార్** **47-55**

9. క్రీస్తు వాక్యము పదునైన కత్తి వంటిదై నన్ను తాకింది
**- క్రిస్టీ / హైదరాబాదు** **55-61**

10. క్రీస్తు కొరకు జీవించుట గొప్పధన్యతగా ఘనపర్చుచున్నాను
**- బిక్కి దుర్గమ్మ/ విజయవాడ** **62-65**

11. వాగ్దానమిచ్చి నెరవేర్చు గొప్ప దేవుని నమ్మి సాక్షిగా జీవిస్తున్నాను
**- మందపాటి ఇందిరా దేవి/ అమెరికా- విజయవాడ** **66-75**

12. బడికి వెళ్ళని నేను బైబిలు చదువు అద్భుతం చేసి సేవలో క్రీస్తు నిలబెట్టారు
**- బిషప్. సామ్యుల్. కె/ హైదరాబాదు** **75-82**

13. ఆకు దర్శనము నన్ను సేవకు సిద్ధపర్చగా క్రీస్తు సేవకుడనయ్యాను
**- శ్యామ్ కిషోర్ / హైదరాబాద్** **83-87**

14. చదువురాని దానివని దిగులు చెందకు నిన్ను విద్యావంతుల మద్య నిలబెట్టెదనని వాగ్దానమిచ్చారు **- యాదమ్మ / హైదరాబాద్** **87-91**

15. మరణం నుండి జీవం కల్గించి క్రీస్తే నిజరక్షకుడని నమ్మకము కల్గించారు.
**-బల్లా మల్లేష్ / హైదరాబాద్** **91-94**

16. దేవుని వాక్మమే నన్ను బ్రతికించింది బాధలో నెమ్మది నిచ్చింది.
**-ప్రభుచరణ్ / హైదరాబాద్** **95-97**

17. నేనే మార్గము, నాది బంగారు బాట అని చెప్పి క్రీస్తు నన్ను రక్షించారు
**- పద్మ / విజయవాడ.** **97-108**

18. అద్భుతకరుడు, ఆశ్చర్యకార్యాలు చేయుట ద్వారా నా విశ్వాసాన్ని క్రీస్తు బలపర్చారు **– కుమారి / విజయవాడ** **108–118**
19. తెలియని రోగం నుండి బ్రతికించి సజీవుడనని క్రీస్తు తెలిపారు **–నరసింహారావు / హైదరాబాద్** **118–119**
20. సనాతన కుటుంబము నుండి నన్ను క్రీస్తు తన స్వాస్థ్యముగా మార్చారు. **–రావు అల్లా, అమెరికా / హైదరాబాద్** **120–126**
21. సర్వం కోల్పోయిన నన్ను క్రీస్తు నిలబెట్టారు **–భాస్కర రెడ్డి / హైదరాబాద్** **127–129**
22. క్రీస్తు స్వరము ద్వారా నన్ను రక్షించి, అనేక అద్భుతములు నా జీవితంలో చేసారు. **– కోమల వెల్లూరు, అమెరికా / హైదరాబాదు** **129–139**
23. మూఢభక్తినుండి ముక్తిమార్గానికి ప్రభువు నడిపించారు **–యేసుపాదము / హైదరాబాద్** **140–147**
24. శ్లోకాలలో సత్యంకన్న నేనే మార్గం సత్యం అని చెప్పిన క్రీస్తు మిన్న. **–సహో. ధనుంజయశాస్త్రి. విజయనగరం.** **148–157**
25. సత్యాన్ని కనుగొని క్రీస్తు అనుచరురాలిగా జీవించే ధన్యత పొందాను. **–మేరీ, తారాబాయి.** **158–167**
26. నా ప్రభువు చరిత్ర సృష్టించారు విశ్వాసిగా నన్ను మార్చారు. **– రామచంద్రన్ గాంధి. డాక్టర్. టి.ఇ. కోషి.** **167–171**
27. నేను నమ్మిన క్రీస్తు శత్రువు బలమంతటి మీద అధికారమిచ్చి విజేతగా నిలిపారు. **–దయానా, హైదరాబాద్.** **171–177**
28. ప్రభు క్రీస్తు ప్రత్యక్షతలో నా హృదయస్థితి తెలిసికొని రక్షణానుభవం పొందాను **–ఘంటాశారద, తిన్నెరు, విజయవాడ. గోపాలకృష్ణ.** **178–183**
29. నేను నమ్మిన క్రీస్తు సజీవుడు, మాట్లాడే దేవుడని నమ్మాను. **– రంజిత్‌సింగ్, అమృత్‌సర్, పంజాబ్** **184–186**
30. నామకార్థ క్రైస్తవ జీవితంలో క్రీస్తు నామములో గల శక్తిని ఆశ్రయించాను. **–ఉషాచాండీ, మస్కట్, గల్ఫ్‌దేశం.** **186–189**
31. క్రీస్తులో నూతనజీవితం కనుగొన్నాను. **–ప్రభాకర్.బీరా, అమెరికా** **189–191**
32. నేవెళ్ళు మార్గము నా యేసుకే తెలియును. **–రజినీ ప్రభాకర్, అమలాపురం.** **191–197**
33. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే నిజరక్షకడు ఆయనే ఏకైక మార్గమని కనుగొన్నాను. **– భూపెంధర్, మోనా.** **198–200**
34. నా జీవితానికి నిజమైన శాంతి, అర్థమును సంకల్పాన్ని కల్గించిన క్రీస్తు నా రక్షకుడు **– జాలీ, పంజాబి.** **200–203**
35. ఆధారము లేని జీవితం క్రీస్తు ద్వారా అద్భుతముగా క్రొత్త జీవాన్ని పొందాను. **–రాజ్, సులక్షణ నాగి.** **204–209**
36. చావు గోతి నుండి నన్ను లేవనెత్తి దయను కృపను నా యేసు చూపించారు. **–బంటీసింగ్, పంజాబ్.** **209–213**

37. తరతరాలకు విశ్వాసులకు ఆదర్శంగా నిలిపారు**-కాత్యాయిని దేవి 213-215**
38. దర్శనమిచ్చి రక్షించి క్రీస్తు విశ్వాసిగా నన్ను మార్చారు
**-భువనేశ్వరి / జ్ఞానేశ్వరి, హైదరాబాదు 215-219**
39. క్రీస్తే సజీవమైన దేవుడు రక్షకుడు నిదర్శనము పొందినమ్మాను.
**-మీనా, పంజాబ్ / ఢిల్లీ 219-225**
40. అద్భుత శక్తిగల దేవుడు **-కొల్లిపర లక్ష్మి 225-228**
41. ప్రేమించి నన్ను వెదకి ప్రీతితో నా క్రీస్తు నన్ను రక్షించారు.
**-మీరాభూపతి. 228-230**
42. గాఢాంధకారంలో కన్నీటి లోయల్లో కృపలతో బలపర్చిన క్రీస్తుస్తుతి పాత్రుడు.
**- ప్రభు గణేషన్, బెంగుళూరు. 231-232**
43. ప్రేమించి నన్ను వెదకి, రక్షించి, సేవకై పిలిచిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు.
**-పద్మా మొదిలియార్. 233-237**
44. సిలువ దర్శనము శ్రమలు భరించే సహనాన్ని నాకు నేర్పించింది
**- అస్గర్ ఆలి, ఉత్తరప్రదేశ్ 237-242**
45. ప్రార్థన పరిస్థితులను మార్చునని నేను నమ్మిన క్రీస్తు ద్వారా కనుగోన్నాను.
**-సి. ఉమాశంకర్. వి.ఎ.ఎస్, తమిళనాడు. 242-244**
46. ఎన్నిక లేని నన్ను గొప్ప జనానికి మూల పురుషునిగా నిలిపిన క్రీస్తు కీర్తనీయుడు
**- రామన్‌కుట్టీ / పౌలు 244-247**
48. ఉత్తమ గురువు క్రీస్తేనని తెలిసికొని వెంబడిస్తున్నాను.
**- జగ్‌మోహన్ చాబ్రా, న్యూఢిల్లీ. 248-254**
49. ఉన్నత పదవి, ధనము యీ లోక భోగములు క్రీస్తు అందించే శాంతిలో సరికావని
నేర్పారు. **- రాఖీ సావంత్, సినిమాయాక్టరు, ముంబాయి. 255-258**
50. ఎటువంటి శ్రమలైనను తొలగించువాడు, వ్యాధులు స్వస్థపర్చువాడు
యేసుక్రీస్తు **- జానీలీవర్, ముంబాయి. హిందీ సినిమా యాక్టరు. 258-261**
51. క్రీస్తు ముఖాముఖిగా దర్శించి రక్షించారు.
**- ఇందుశణ్ముఘమ్, ముంబాయి, మద్రాస్. 261-268**
52. నిజమైన మార్గం, వెలుగు, జీవమైన రక్షకుడు యేసుక్రీస్తని నమ్మాను
**-మోహన్ నీరజ్, దక్షిణకొరియా. 269-275**
53. సిక్కుమతం నుండి సజీవుడైన క్రీస్తును కనుగొన్నాను.
**- ఇందర్ మోహన్ సింగ్, పంజాబ్. 275-281**
54. క్రీస్తులోనె గొప్ప పెన్నిధి కనుగొన్నాను. **- సునీల్‌రానె, గోవా. 281-283**
55. స్తుతి ఆరాధన గీతాలు నా జీవితంలో క్రొత్త మార్పు తెచ్చి కీర్తించు ధన్యతనిచ్చింది.
**-అజయ్ దేవిడ్, న్యూఢిల్లీ. 283-285**
56. పరిశుద్ధాత్మ నా హృదయాన్ని తాకింది క్రీస్తును నా రక్షకుడని నమ్మాను.
**- శామిన్ హాంట్, పాకిస్తాన్. 285-288**

# క్రీస్తు నన్ను వెదకి రక్షించి మనుష్యులను పట్టుజాలరిగా చేసారు

**దీవెనయ్య, బుడంపాడు**

యెషయా 54:17



"నీకు విరోధముగా రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు. యెహోవా యొక్క సేవకుల నీతి నావలన కలుగుచున్నది. ఇది వారి స్వాస్థ్యము. ఇదే యెహోవా వాక్కు"

ప్రభువు నామమునకు స్తుతులు. నా పేరు దీవెనయ్య నేను ఆంధ్రప్రదేష్‌లో ఒక హిందు కుటుంబములో జన్మించాను. మా గ్రామం బుండంపాడు. ఆంధ్రప్రదేష్‌లో గుంటూరు జిల్లాలో ఒక మారుమూల గ్రామములో నా విధ్యాభ్యాసం ఆరంభించాను. బాల్యంలో చాల బలహీనంగా నుండే వాడిని దానికి కారణము, మా తల్లిదండ్రులకు చాల కాలము వివాహ జీవితంలో సంతానం లేదు. క్రీస్తును నమ్మిన విశ్వాసుల మేరకు క్రీస్తును ఆశ్రయించి ప్రార్థిస్తే బిడ్డలు కల్గిన ఆశీర్వాదము లభిస్తుందన్న సలహా మా అమ్మనమ్మింది.

అమ్మతనకు తెలిసిన రీతిగా ప్రార్థించి ఆమె కోరిక ఫలము చేసి బిడ్డలనిచ్చారు. ఆమె స్వల్ప విశ్వాసంతో విద్యావంతురాలు కాకపోయినా యేసు నామంలో ప్రార్థించుట ఆరంభించింది. నా తల్లి నమ్మకము నా తండ్రికి ఆగ్రహము కల్గించి కోప్పడేవారు. మానాన్న యింటి విషయాలేమీ పట్టించుకొనేవారు కాదు. నాతల్లి, యిల్లు గడుపుటకు తగిన సంపాదన లేనందున బిడ్డలు పొందుట నిరాకరించి గర్భవతిగా నున్నపుడే నాటు మందులు వాడేది. ఆమందు గర్భములో పిండాన్ని నాశనము చేయగలదని భావించింది. నేను పుట్టకముందే రెండుసార్లు నాటుమందు ప్రయోగంతో రెండుసార్లు గర్భస్రావము జరిగింది. నాపట్ల చేసిన ప్రయోగము రెట్టింపు నాటుమందు పనిచుయలేనందున, నేను పుట్టుట దేవుని చిత్తమని, జగత్తు పునాది ముందే నన్ను దేవుడు ఏర్పరచుకున్నాడు.

నేను పుట్టాను కాని చాల బలహీనంగా ఉండేవాడిని, సరియైన మందులు వాడటానికి డబ్బులు ఉండేదికాదు. నేను పెద్దవాడనయ్యే కొలది నా పాపము కూడా పెరుగుట ఆరంభించింది. నాకు దురఅలవాట్లు ఆరంభమయ్యాయి.

పొగత్రాగుట ఆరంభించాను. నా హృదయంలో పాపం దాచినందున నాకెట్టి ప్రశాంతత కలిగేది కాదు. నా ఆత్మ అశాంతితో అలమటించేది. నేను చదువులో రాణించ లేకపోయాను. 10వ తరగతిలో ప్రేమలోపడ్డాను. అది విఫలమయింది. 16వ యేట నాకు జీవితము శూన్యంగా కన్పించగానే జీవితాన్ని ఆత్మహత్య ద్వారా అంతంచేసుకోదలిచాను. దేవుడే నన్ను సంరక్షించారు. నా 19వ యేట నాకొక క్రైస్తవ స్నేహితుడుండేవాడు. తక్కువ కులస్తులతో మాట్లాడుట కిష్టత ఉండేదికాదు. నా 19వ యేట ఒక క్రైస్తవ విశ్వాసానికి పునాది ఏర్పడింది. నా స్నేహితుడు ప్రార్థనకు రమ్మని ప్రాధేయపడ్డాడు. అతనిని నిరుత్సాహపర్చలేక అతనిని సంతృప్తి పర్చాలని మీటింగులకు వెళ్ళాలని నిర్ణయించుకోగల్గాను. ఆ ఉజ్జీవ సభలు క్రమంగా 3 రోజులు కొనసాగాయి. నాస్నేహితుడు కళ్ళుమూసి ప్రార్థించుట గమనించాను. నేను కళ్ళు మూసుకోలేక పోయాను నాల్గవరోజు ప్రార్థన ప్రారంభించిన సందర్భములో లోతైన పశ్చాత్తాపముతో నా హృదయము స్పందించింది.

పరిశుద్ధాత్మ శక్తి నన్ను బలంగాతాకింది. నాపాపాలన్నీ ఒప్పుకోనుట ఆరంభించాను. దైవ వాక్యము ద్వారా ప్రభువునాతో మాట్లాడారు. నాతండ్రి పొరపాటు చేసినందున తెలియక కొట్టాను. అది పొరపాటన చేసానని క్షమించమని అడగాలని ప్రభువు తెలియజేసారు. అ రీతిగా ప్రతి చిన్న పెద్దపాపాలన్నీ జ్ఞాపకము చేయగా పశ్చాత్తాప పడి ప్రభువు దగ్గర ఒప్పుకున్నాను.

యెహెజ్కె లు 36:26

"నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను రాతి గుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను".

ప్రభువు కృపలో ఆయన చిత్తంలో రక్షణ వాగ్ధానాన్ని స్థిరతను పొందగల్గాను. దేవుని సహవాసంలో క్రమంగా ఆత్మీయంగా బలపడసాగాను. పౌలు రక్షణకు అననీయ బలపర్చిన రీతిగా నా స్నేహితుడు కొన్ని నెలలు నాతోనుండగా ఆయన సాహచర్యంలో ఆత్మీయ పాఠాలను బైబిలు సత్యాలు, మెళు కువలను, అద్భుత దైవిక పాఠాలను స్పష్టంగా వివరించి ఆత్మీయంగా ఆధ్యాత్మిక పరిపక్వతకు సహరించాడు. అతని అద్భుత హెచ్చరికల ద్వారా చాలా మేలు పొందాను.

ఒంటరిగా ఏకాంత ప్రాంతంలో ప్రతిదినము దేవునితో సమయము గడుపుట ఉత్తమోత్తమ అనుభవమని తెల్పాడు అతని సలహా పాటించగా ప్రభువే నాకొక ఏకాంతస్థలాన్ని చూపగా రోజూ ప్రార్థించేవాడిని దేవుని స్పష్టమైన నడిపింపు నా భవిష్యత్తు జీవితానికి అవసరమని ఎంచి 36 నెలలుగా ప్రార్థించాను. మరొకసారి ప్రభువు మాట్లాడారు.

"రమ్ము, నిన్ను ఫరోయొద్దకు పంపెదను. ఇశ్రాయేలీయులైన నాప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకోని పోవలెను". నిర్గమ 3:10

నేను సంపూర్ణ సేవచేయుటకు సైతాను శక్తులనుండి ప్రజలను రక్షణానుభంలోనకి నడిపించు భారమిస్తున్నారని గ్రహించాను. 1996 అక్టోబరు 17 నుండి ఆయనను సేవించుటకై నిబంధన చేసుకున్నాను. నాస్వీయసాక్షాన్ని ఏస్థలంలో పోగొట్టుకున్నానో అదే స్థలములో సాక్షిగా నిలవాలని నా సాక్షము చెప్పుటకు మొదటిగా యిద్దరితో నాసేవ ఆరంభించాను. నాచిన్న సహవాసాన్ని కొనసాగించుటకు దైవమందిర నిర్మాణానికై ప్రార్థించాను.

నా సహవాసంలో రక్షింపబడినవారి సంఖ్య అధికము కాగా మందిర స్థలముకై ప్రార్థించగా, గతంలో నేను ఏకాంతంగా ప్రార్థించిన స్థలాన్ని ప్రభువు చూపించారు. నేడు 3000 మంది కూర్చోని ఆరాధించగల పెద్ద మందిరముగా దేవుడు ఆశీర్వదించారు. నా సహవాసానికి పరిశుద్ధాత్మపరిచర్యలు అనే పేరుపెట్టాను. దిగ్విజమయుగా విస్తరించి నడిపిస్తున్న ప్రభువునకే సదా మహిమ కల్గుగాక.

కీర్తనలు 110:3

"యుద్ధ సన్నాహ దినమున నీ ప్రజలు ఇష్టపూర్వకముగా వచ్చెదరు. నీ యవ్వనస్తులలో శ్రేష్టులు పరిశుద్ధాలంకృతులై మంచువలె అరుణోదయ గర్భములోనుండి నీయొద్దకు వచ్చెదరు. ఈ వాగ్దానము నాపట్ల స్పష్టంగా నెరవేరింది. దేవుడు నన్నుయవ్వనస్తుల మద్య సేవకై పిలిచి బలంగావాడుకొనుట ఆశ్చర్యంగా వాగ్దానము నెరవేరుటయే నని భావిస్తాను.

ప్రభువు నాకిచ్చిన యవ్వన ఆత్మలను వారు దేవుని రాజ్యవ్యాప్తికై శ్రమించువారిగా భారముగల సమర్థతలో సిద్ధపర్చారు. వీరంతా వాక్యపరిచర్యలో

తర్ఫీదు పొందాలనే ఆపేక్షతో వారి శిక్షణ కొరకై శిష్యుల బైబీలె కాలేజీ ఆరంభించాను. మేమంతా విశ్వాసంతో క్రీస్తుకు తగిన తర్ఫీదు పొంది వ్యక్తిగతంగా పరిచర్య చేయాలని దృఢంగా నిబంధన చేసికున్నాము. మా పరిచర్యలో చర్చి నిర్మాణాలు, నూతన విశ్వాసులను భక్తితో మలచుటయు, వ్యక్తిగత పరిచర్య, సాక్షమిచ్చుటలో, ప్రార్థన, వాక్యము, సహవాసము ద్వారా ఎడతెగక కొనసాగు ధన్యత ప్రభువిస్తున్నారు. భారతదేశంలో వివిధ ప్రాంతాలల్లో 70మంది సేవకులు అంకితభావంతో దైవసేవకులు ఆత్మల జాలరులుగా విస్తరించి మారుమూల పల్లెటూరు ప్రజల వరకు చేరి అతి పేదవారిని, వెనుకబడినవారిని, జాతిమత కులాలకు అతీతంగా వీరికి సేవ చేయుధన్యతనిస్తున్నారు.

“మేము బీదలను జ్ఞాపకముచేసి కొనవలెనని మాత్రమే కోరిరి. అలాగుచేయుటకు నేను ఆసక్తికల్గియుంటిని”. ఈ దేవుని వాక్యము శక్తిగల ప్రభావము నన్ను బలపర్చి స్థిరపర్చుటచే స్వల్పకాలంలో గణనీయమైన అభివృద్ధిని ప్రభువు అందించారు. ప్రతి సంవత్సరము జనవరి నెలలో యువతీ యువకులంతా రిట్రీలు ఆరాధనలు నిర్వహించుట ద్వారా వేలాదిమంది పరిశుద్ధ జీవితము జీవించుటకు సమర్ధవంతంగా సాక్షులుగా నిలుచుటకు సిద్ధపడుచున్నారు వారికి అద్యాత్మిక అభివృద్ధికై హెచ్చరికలు, మెలకువలన్నీ అందించేవారము. క్రీస్తు మెచ్చే సేవకులుగా మిషనరీలు నుండుటకు రిట్రీలు వుపయోగకరంగా ఉంటున్నాయి.

క్రీస్తు సువార్తను చేపట్టి భూదిగంతాలలో సాక్షులుగా నుండాలన్న వాగ్దానము అనుసరించుచున్నాము. యేసు ఆజ్ఞను సారంగా ఉపవాస ప్రార్థన ద్వారా సైతాను శక్తులపై జయముందన్న వాక్యబాగాధారంతో సంవత్సరమునకు రెండు నెలలు ఉపవాసంతో మా సహవాసులందరం గడుపుటకు అలవాటయ్యాము. సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 17వరకు ప్రార్థనల అవసరత ఎందుకనగా నేనీ రీతిగా ఈ పరిశుద్ధ పరిచర్యల ఆరంభించింది అక్టోబరు 17వ తారీఖు గనుక అనేక అంశాలు ప్రార్థన విజ్ఞాపనలకూ సమయము వెచ్చించుటకే ఆశిస్తాము. మార్చి 1నుండి 31 వరకు మరలా ఉపవాసము ఎందుకనగా ఏప్రిల్ నెలలో వార్షికోత్సవ ఆరాధనలు కన్వెన్షను నిర్వహించి 4 రోజులుగా నశించు ఆత్మలరక్షణ, రోగుల కోరకు, పేదల కొరకు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతాము.

(హెబ్రీ 10:25) “సమాజముగా కూడుటమానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి ఎక్కువగా అలాగు చేయుచు ప్రేమచూపుటకు సత్కార్యములు చేయుటకు ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచిస్తాము. అందరము ఒకరినొకరు ప్రోత్సాహించుకొనుటకై రీట్రీటు సమయంలో ఆయా ప్రాంతాలలో సేవకుల కుటుంబాలు విచ్చేస్తారు. నూతన వ్యక్తులను ఆహ్వానిస్తాము. గొప్ప ప్రసంగాలు ఆత్మీయ జీవితాన్ని పునరుజ్జీవింప చేస్తాయి. గతంలో దేవుడు సేవలో చేసిన మేళ్ళను బట్టి స్తుతించుటకు దైవిక స్వస్థతలు, రక్షణ కొరకు అనేకులు విశ్వాసము స్థిరపడుటకై ప్రార్థనలు జరుగుతాయి. వ్యక్తిగతంగా సువార్త బోధించుట మెళకువలు బోధించి ఆ పరిచర్యకై ప్రాధాన్యతనిస్తాము.

పాపముపై విజయము, ఆత్మీయంగా చల్లారిన ఆత్మలు వెలుగొందుటకు విచ్ఛిన్న కుటుంబాలు సరిచేసి దురభ్యాసాల నుండి  విముక్తి కొరకు ప్రత్యేక విజ్ఞాపనలు చేస్తాము. బాప్తీస్మక్రమము నిర్వహిస్తాము. బాప్తీస్మమునకు ముందుగా వ్యక్తులు ప్రత్యేకంగా లోతైన పశ్చాత్తాపం కల్గినవారగునట్లు గుర్తించి, రక్షణ స్వస్థత కల్గిన పిదప బాప్తీస్మము లభిస్తుంది. అన్నిటి కన్నామిన్నగా నశించు ఆత్మలపట్ల భారం కల్గివుంటాము.

ఒక్కసారి ఒరిస్సాకు ప్రయాణమై సేవకు నిమిత్తము భారంతో నిలువగా దగ్గరున్న వారికి సువార్త బోధించుటకు ప్రయత్నించాను. నాకు యేసు గూర్చి చెప్పవద్దు అన్నాడు. కొంచెము నిరాశపడ్డాను. అంతలో యిద్దరు యవ్వనస్తులు ట్రైను ఎక్కి నన్ను పలుకరించారు. వారిలో ఒకరు సువార్త చెప్పమన్నారు. ఒకరివద్ద భోగి శాంతారామ్‌గారి సాక్షము పుస్తకముంది. ఆయన హిందుమతంనుండి క్రీస్తును అద్భుతంగా నమ్మారు. వారితో పరిచయం కల్గింది. గొప్ప సాక్షము గలవారు.


ఒకసారి 2011ల సంవత్సరములో ఒక రిట్రీటునకు 20,000 మంది విచ్చేసారు. అన్ని ప్రాంతాలనుండి డెలిగేట్లు వచ్చారు. గొప్ప ఆత్మీయ మేలు పొందారు. దేవుడు ఘనపర్చబడి అనేకులు క్రీస్తును రక్షకునిగా స్వీకరించి బాప్తీస్మము కోరారు. విశాఖలో  సివిల్ ఇంజనీరుగా బిల్డరుగా నుండి 5 అంతస్తుల భవనం కూలిపోగా జైలుపాలయ్యారు. ఒక పేదస్త్రీ క్రీస్తును నమ్ముకోనగా ప్రార్థించగా అద్భుతంగా ఆ కేసు నుండి విడుదల ద్వారా స్వరము విని దర్శనము ద్వారా

క్రీస్తును సేవించుట  ఆశ్చర్యము కల్గింది. ఆయన నన్ను దర్శించగా నన్ను చూచి మీరు అమెరికాలో సేవ చేయాలి అని చెప్పారు. ఆయన ప్రార్థించగలను, ఈ అనుభవం నెరవేరగలదన్నారు. కొన్ని సంవత్సారాల తర్వాత 2012 జూలైలో అమెరికా యు.యి.సి.ఎఫ్ వారి ఆహ్వానంను అందుకోని చేరగా డాక్టరు చిగురుపాటి డేవిడ్‌గారి ఆధ్వర్యములో తెలుగు ఫ్యామిలీ రిట్రీటులో స్పీకరుగా ఆరంభించి అనేక రాష్ట్రలలో ప్రభువు ఘనంగా వాడుకొన్నారు. ప్రభువు సేవలో సాగిపోతున్నాను. నా సేవార్థము ప్రార్థించండి ఆయనకై స్తుతి మహిమకల్గుగాక వాగ్దానములన్నియు నెరవేర్చు వాడవు నీవే అద్భుతమైన దేవా నిన్ను పూజించి కీర్తింతును. అంటూ ప్రార్థిస్తూ కొందరు విశ్వాసుల సహకారంతో  సేవలో సాగిపోవుచున్నాను.

ఉజ్జీవకూటములు రాష్ట్రంలో నిర్వహించబడుచున్నాయి. అనేక దేశాలలో సేవ ఆరంభమయింది. సంఘము అను శరీరమునకు ఆయన శిరస్సు, ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి మృతులలోనుండి లేచుటలో ఆది సంభూతుడాయెను క్రీస్తును ఘనపర్చు సేవను ప్రభువుయిచ్చారు. వివాహ విషయమై ప్రభువు యిర్మీయా 16:12 లో సూటిగా మాట్లాడారు. దేవుని చిత్తమునకు లోబడి ఆయన చెయ్యి పట్టుకుని ఒంటరిగా భూదిగంతాలలో సేవచేయు ధన్యత ఇచ్చిన నా ప్రభువునకు ఘనత మహిమ నా ప్రభువునకు కలుగుగాక ఆమెన్.

# అయోగ్యుడనైన నన్ను శుద్ధి చేసి రక్షణనిచ్చిన క్రీస్తే నిజదేవుడు.

**కృష్ణ, సౌదీ అరేబియా**



మత్తయి 4:4

మనుష్యుడు రొట్టె వలన మాత్రమె కాదుగాని దేవుని నోట నుండి వచ్చు ప్రతిమాట వలన జీవించును.

పరమునందుండి సకల ఐశ్వర్యములకు కారణ భూతుడై సర్వజ్ఞానియైన ప్రభునికి వందనాలు సమర్పిస్తున్నాను. అయోగ్యుడినైన నన్ను ఆయన రక్తంతో శుద్ధి చేసారు. నా దీన సాక్షాన్ని మీకందించే భాగ్యమిచ్చిన నా రక్షకునికి వందనాలు సమర్పిస్తున్నాను. చదివే వారి మనో నేత్రాలు వెలిగింపబడాలని నా ఆకాంక్ష.

**పరిచయము :-**

నా పేరు కృష్ణ. ఖమ్మం జిల్లాలో బోనకల్లు మండలములో తండ్రి సాధుగారు, తల్లి గీత గార్లకు జన్మించాను. నాకు ఒక తమ్ముడు. చెల్లి వున్నారు. మేము రైతు కుటుంబంలోనె జన్మించాము. శ్రద్దగా చదివించిన తల్లిదండ్రులుండుట నాభాగ్యం. 21 సంవత్సరాల వయస్సులోనె ఇంజనీరింగు పూర్తి చేసాను. మంచి ఉద్యోగినయ్యాను. ఉన్నత కుటుంబములో నుండి వచ్చిన శృతి నాకు భార్యగా లభించింది. బాగా సంపాదించి ఉన్నత స్థాయిలో జీవించాలని కలలు కన్నాము. వ్యాపారంలో తగిన సంతృప్తి లభించలేదు. కానీ సంతోషముగా నున్నట్లు ఊహించుకున్నాను. దేవుడసలున్నాడా? మనకే కష్టాలు రావాలా? అని తలంచే వాడిని. ఈ రీతిగా ఆలోచిస్తూ 10 సుదీర్ఘ సంవత్సరాలు గడిపేసాను. ఇండియాలో సంపాదన కాన్న సౌదిఅరేబియాలో మంచి సంపాదన లభిస్తుందని తలంచి వెళ్ళాలని ఆశించాను. నా భార్య అక్క, బావగార్లు గతంలో ఆ ప్రాంతంలో నివసిస్తూ మంచి ఆర్థిక బలంతో జీవించుటను గూర్చి తెలిసికున్నాను. ఇండియాను వదలాలంటే అ అనుభవం ఒక ఓటమిగా భావించాను. గొప్పవాడినయిపోవాలనే తీవ్ర వాంఛలో ఉద్యోగాల మీద సర్వే చేసాను. చాల ఇంటర్వ్యూలకు హాజరాయ్యాను. సౌదీ అరేబియాలో నెలకు 5 లక్షల జీతము లభించుట సాధ్యమా? అది తలాంతును

బట్టి కాదుగానీ దేవుని దయయే. మా బంధువులైన నా భార్య అక్క బావ గార్లు క్రీస్తును నమ్మారని ఆయనకన్నీ సాధ్యమని తెల్పారు. నేను కూడా ప్రార్థన చేసికోవాలని తలంచి భార్యతో తెల్పాను. ప్రార్థనకు ఫలితంగా ఉద్యోగము లభించిందిగానీ వ్యతిరేఖభావాలు నాలో తీవ్రంగా చెలరేగేవి. క్రైస్తవులంటే చాల ద్వేష భావం కల్గేది. ఎవరైనా బొట్టు లేకుండా కన్పిస్తే చాల కోపం కల్గేది. క్రీస్తంటే నా కిష్టమే గానీ క్రైస్తవులంటే నాకు అసహ్యాభావం కల్గేది. తెలియని రీతిగా నిద్ర, ఆకలిని కోల్పోయాను. నా భార్య నాతో "నా అక్క బావగారు నమ్మినట్లే మనమూ క్రీస్తును నమ్ముదాము అని చెప్పగా వ్యతిరేకించలేదు. నాకారోజుల్లో సిగరెట్లు త్రాగే అలవాటు వుండేది.

నాలో నున్న సిగరెట్లు త్రాగే అలవాటును తీసివేయమని దేవుని ప్రార్థించాను. ప్రార్థనకు జవాబుగా నాలో ఉన్న దులవాటు అద్భుతంగా అదృశ్యమైనది. నాకసలు త్రాగాలనే మనస్సురాలేదు. సినిమాలు చూడాలన్న కోరిక ఉండేది. ఒక రోజు కంప్యూటరులో కరుణామయుడు సినిమా చూచి క్రీస్తు చరిత్రను తెలిసికోగల్గాను. ఒకసారి బెంగాలీ దంపతులతో పరిచయమయింది. అతని పేరు సర్కార్. గత రెండువారాలుగా చర్చికి వెళ్తున్నానని తెల్పాడు. కొన్ని సమస్యలు సాధించుటకు మానవులుగా మనకు సాధ్యమేగానీ ప్రభువునకు సమస్తము సాధ్యమగును. ఆయన తన అనుభవముతో పేషన్ ఆఫ్ క్రయిస్ట్ సినిమా చూడమని సలహాయిచ్చాడు. సిలువ అనుభవం క్రీస్తునుండి శకము ఆరంభములు ప్రపంచం నాటి నుండి నేటి వరకు జరిగే దినాలు లెక్కించబడుట అందరూ గుర్తించినదే గానీ నమ్ముట లేదు. క్రైస్తవులంటే ప్రార్థిస్తారు, ఏడుస్తారు, బొట్టు తీసివేస్తారని నాకు తెలుసు. సినిమాలో చాల సంఘటనలు హృదయాన్ని కదిలించేసాయి. ఆయనను శత్రువులు హింసించిన రీతి నాకు దుఃఖం కల్గించింది. ఉమ్మి వేశారు, కొరడాలతో కొట్టారు. కాళ్ళు, చేతులను మేకులతో బాధించినపుడు ఆయన బాధ, రక్తం కారు రీతిని చూచి సహించలేకపోయాను.

మత్తయి 5:44

ద్వేషించే శత్రువులను ప్రేమించుట మనవునికి సాధ్యంకాదు. దైవ సమానుడైన క్రీస్తునకే సాధ్యము. ఎవరైనా మనకు నచ్చకపోతే మాటలతో బాధిస్తాము. ఎందుకింత తీవ్రంగా హింసించారు?

లూకా 23:34 ఎవరైనా బాధిస్తే తిరిగి ప్రతి స్పందిస్తాము. కళ్లు నెత్తికెక్కాయా అని

అరుస్తాము. నాకు మనపస్సులో చెలరేగిన తుఫాను కన్నీటి ద్వారా భారం పోయేవరకు ఏడ్చాను. అపుడే నాకు గ్రహింపు కల్గింది. ప్రభువును దీనంగా ప్రార్థించి క్షమాపణ అడిగాను. "ప్రభూ నేను ఘోరపాపిని. పాపినని గుర్తించే స్థితిలో లేము. చర్చి ఎట్లుంటుందో తెలియదు. బైబీలును చూడలేదు. కానీ నాకు బైబీలు చదివిన తర్వాత సరియైన వాక్యం జ్ఞాపకము వచ్చింది. జ్ఞానము కావాలంటే దేవునినే అడగాలి.

యాకోబు1:5 "

ఆధారంగా " ప్రభూ, మేము నీ గూర్చి సినిమాలో చూచి తెలిసికున్న తర్వాత నీ గూర్చి పూర్తిగా తెలిసికోవాలని చాల ఆశిస్తూ నిన్ను కోరుకుంటున్నాము. మేము స్వకీయులకు దూరంగా సౌదీఅరేబియాలో ఉన్నాము. అని ప్రార్థించాము.

రోమా 10:9

క్రీస్తును అంగీకరించుట కాశించి ఇంటర్‌నెట్‌లో బైబీలు డౌన్‌లోడ్ చేసికొని చదువుటకారంభించాము. అర్థంకాలేదు. తేలికగా, వాడుక భాషలో బైబీలు చదువుట కారంభించాము. నాకు ఏ పుస్తకమునైనా చదువుట చాల అయిష్టంగా ఉండేది. గతంలో పవన్ అనే స్నేహితుడు నా కొరకు చదివి వినిపిస్తే గ్రహించేవాడిని. చదువుకొనే రోజుల్లో ఉపాధ్యాయులు చెప్పింది విని జ్ఞానంతో ఉండేవాడిని. మత్తయి ఒకటి నుండి 5వ అద్యాయాలు వరుసగా చదువగా క్రీస్తు ఆశయాలు అద్భుతంగా వివరించుట, కొండ మీద ప్రసంగాన్నీ చదువగా నా మనోనేత్రాలు వెలిగించబడ్డాయి. నా జీవితంలో వినని గొప్ప విలువైన సూక్తులు అమృతమయంగా ఆహ్లాదానిచ్చాయి. యింత గొప్ప ప్రభువుని గూర్చి తెలిసికోలేక చాలకాలము నిర్లక్షము చేసానని దుఃఖపడ్డాను. రాత్రి పగలు వాక్యధ్యానంతో నేను గడిపేవారం ఆశ్చర్యంగా 20 రోజుల్లో 4 సువార్తలు 15లేదా 20 సార్లు చదివేశాము. ప్రతి సంఘటన కంఠతాగా తెలిసికొన్నాము. 3 నెలలో అనేకసార్లు చదవగల్గాము. చివరి పుస్తకము ప్రకటన గ్రంథము నాకర్థం కాలేదు. నాకర్థమయిన విషయమేమనగా ప్రభువు వాక్యం ద్వారా ప్రతి వ్యక్తికి సందేశమిస్తున్నారని గ్రహించాలి.

హెబ్రీ 4:12

దైవ వాక్యము రెండంచుల ఖడ్గము. ప్రభువు జీవము గల సజీవుడు. నమ్మి బాప్తీస్మము పొందిన వాడు రక్షింపబడుననే వాక్యం నన్ను బలవంతం చేయగా గతంలో

అద్భుత రీతిగా దేవుని సేవకుడైన మోషే కర్రతో ఎఱ్ఱ సముద్రము పాయలు చేసిన స్థలంలో నవంబరు 6వ తేది 2011లో బాప్తీస్మము తీసికున్నాము. పరశుద్ధాత్మ అభిషేకాన్ని అనుభవించాము.

అపో 2:38

పరిశుద్ధాత్మ ఆవశ్యకత గుర్తించే ఈ బాప్తీస్మము అభిషేకాను భవంతో ధైర్యంతో ప్రభుని సాక్షులమై అతి తీవ్రంగా ప్రభువు ప్రేమించి అభివృద్ధి చెందుటలో పాటు సాక్షమిచ్చు అవకాశాలన్నీ వుపయోగించుకోగల్గాము. గతంలో నాకు చాల కోపముండేది. కనీసం బైబీలు ధ్యానం చేసే సమయంలో నా పిల్లలు చిరాకు కల్గించిననూ అసహానం కల్గేది. దైవవాక్యం ఎన్నో సత్యాలు నేర్పించింది.

మత్తయి 6:26

వాక్యము ధ్యానించి ప్రార్థించుట ద్వారా అంతులేని శాంతి, నెమ్మది పరమానందం కల్గేవి. ప్రభుని నమ్మని వారు ఆనందంగా ఉన్నామని చెప్తే అది వేషధారణయే. ప్రభుని యందు భయభక్తులు జ్ఞానము కాధారము. దైవజ్ఞానం వివేకము పరమానందాన్ని కల్గిస్తాయి. నాతో ప్రార్థించు కన్నీటి విజ్ఞాపన వినగలిగిన హృదయాన్నిచ్చారు. ఎన్నో శోధనలు సమస్య లెదురైననూ అడ్డంకులన్నీ తొలగించే ప్రభుని హస్తాన్ని స్పష్టంగా చూచేవారము.

లూకా 14:11 ప్రతి క్రీస్తు మాటల ద్వారా ప్రభువును సరిగ్గా గ్రహించాలని ఆశించాను. రోమా 3:20 అందరికీ ప్రభువు గనుక అందరూ నిత్య జీవం పొందాలని నా ఆశ.

యోహాను 1:3 అన్యులు ప్రతి కొండనెక్కి అన్యదేవతలను ఆరాధిస్తారు. మతం ఛాయలెపుడూ బైబీలులో లేవు. మనిషి ఎలా మారతాడు? రక్షణ సువార్త మనిషి హృదయంలో తాకినపుడే పశ్చాత్తాపం కల్గుతుంది.

మత్తయిల 5:28 లో కనీసం అసభ్యపు ఆలోచనలు కల్గియుండుట కూడా పాపమే. ఆన్ని శోధనలు జయించాలంటే ఆత్మ నింపుదల కావాలి.
ప్రకటన 3:21 జయించిన వారినే సింహాసనము మీద కూర్చుండ బెడ్తానని తెల్పారు. సహోదరుల కొరకు ప్రాణము పెట్టవలసిన బాధ్యత ఉంది. యీ తలంపులన్నీ నాలో పనిచేశాయి. నా సమయాన్ని దేవుని కొరకై వాడాలని నిర్ణయించుకున్నాను. మౌనంగా ప్రార్థించాను.

ఫిలిప్పీ 3:7

పౌలు భావాలన్నీ ఆదర్శమైనవి గనుక ఆత్మీయ అనుభవాల్ని బట్టి గ్రహించుకోగల్గాను. నా భార్యతో ఆనందంగా జీవించాలనే సలహాలు కూడా స్పష్టంగా బైబీలు బోధిస్తుందని తెలసికొన్నాను. పిల్లలను పెంచే షరతులు కూడా బైబీలు స్పష్టంగా నేర్పించుచున్నది కదా! మన జీవితాన్ని గూర్చి సంపూర్ణంగా తెలిసిన దేవుడు మనకున్నాడు

కీర్తనలు 39:13

దేవుని బిడ్డలుగా జగత్తు పునాది వేయబడక ముందే నిర్ణయించారు. ప్రతి వ్యక్తి మారు మనస్సు పొందాలని నిర్దేశించారు.

పేతురు 3:9

ఎన్నో బాధలతో సమస్యలతో బంధీలముగా నుంటున్నాము. ఆరోగ్యాలు సరిలేక ఆనందంగా లేక ఆప్యాయతలు లేక కష్టాలు బాధలతో నిండియుంటున్నాము. నీ శ్రమ ఎరుగుదునని అభయమిచ్చారు. బలహీనులముగా దరిద్రులుగా నున్న ధనవంతులముగా నున్నాము.

రోమా 14:8

బ్రతికినా చనిపోయినా క్రీస్తు కొరకే జీవించాలని నిర్ణయించుకొనుట అవశ్యము. చాల మంది ప్రభువుగా ఒప్పుకొనక పోయిననూ దీవిస్తూనే వున్నారు. మనము క్రీస్తే సజీవ సత్యదేవుడని గ్రహించినందున క్రీస్తు కొరకు క్రీస్తు వచ్చాడని నమ్మి క్రీస్తును నమ్మునట్లు ప్రయాసపడదాము. ప్రతి వ్యక్తిని క్రీస్తు ప్రేమిస్తున్నారు గనుక మనము కూడా అందర్ని ప్రేమించాలి, మన సమయాన్ని దేవునికివ్వాలి. సువార్త బోధించుటకు ఆసక్తి కల్గివుండాలి. నేను సమయమంతా క్రీస్తుకు సమర్పించాలని ఆశ వున్నది. నా వెబ్‌సైట్ దర్శించి నాతో సహకరించండి. www. krishna for christ. సౌదీఅరేబియా నా ఫోను 00966 558321298. ప్రభువు సన్నిధి కృపయుగములు సదా మనలో నుండుగాక ఆమెన్.

# నేను ఎందుకు మిషనరీగా సమర్పించుకున్నాను?
# మరపురాని మహనీయుడు.

**పవిత్ర వ్యాఖ్యాన గ్రంధ రచయిత: జార్జ్‌రాబర్ట్‌క్రో**

క్రైస్తవులందరి పవిత్ర గ్రంధమే బైబీలు. తెలుగువారు తేలిగ్గా చదివే సామాన్యవాడుక భాషలో ప్రతి వ్యక్తి ఆర్ధవంతంగా నున్న బైబీలు పదాలను సులభంగా హృదయాన్ని చేరు విలువైన రచనలు చేసింది తెలుగు పండితుడుకానేకాదు. అందరికీ అర్ధమయ్యే సరళమైన భాషలో రచించిన మొట్టమొదటి స్టడీ బైబీలు పవిత్ర వాఖ్యాన రచయిత ఎవరో కాదు జార్జ్‌రాబర్ట్‌క్రో. ఆయన మరణము 2007 మే 23 రాత్రి 7:45 నిమిషాలకు తన సొంత రక్షకుని చేరారు. వారు చనిపోవుటకు కొన్ని నెలల ముందు ఆయన స్వయనా వ్రాసిన మాటలు ఆణిముత్యాలు. బైబీలు ప్రేమించేవారు. ఈ బైబీలు క్రమంగా చదువుకొనే వారు రోజూ గుర్తించుకుంటేనే మహనీయుడు. నేను నా బాల్యజీవితాన్ని ఆమెరికాలో గడిపాను. చికాగో విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చివరి దశలో నేను యేసు వైపు తిరిగాను. మునుపెన్నడూ ఎరుగని శాంతిని , జీవనోద్దాశ్యాన్ని క్రీస్తులోనె కనుగొన్నాను. దేవుడు ఆయనను సేవించుటకై నన్ను ఎన్నుకొని పిలిచాడని గుర్తించాను. కాని ఎలా సేవచేయాలి? ఎక్కడ ఆరంభించాలో అర్ధం కాలేదు.



నేను వేదాంత విద్యను చికాగోలోని మూడు బైబీలు ఇన్‌స్టిట్యూట్‌లో వున్నపుడే మిషనరీగా నుండుట్లు ఆ పరిచర్యలో మెళకువలన్నీ తెలిసికోగల్గాను. అంతేకాదు మిషన్స్ ప్రాముఖ్యత తెలిసికున్నాను. ఆ తర్వాత రోజుల్లో ఒక మిషనరీ కాన్ఫరెన్స్‌కు హాజరైనపుడు మిషన్స్ పట్ల సంఘస్తులలో ఆసక్తి కలిగిస్తూ వుండేవాడిని ఆయా విభిన్న మిషనరీలను మేమున్న సంఘాలకాహ్వానించి వారి సేవా వివరాలను తెలిసికొనేవారము. చాల శ్రద్ధ ఆసక్తితో వివరాలన్నీ గ్రహించేవారం. క్రమంగా విక్టోరియాలో మిషనరీగా పనిచేస్తున్న విలియం టేలర్‌కు సహాయము చేయడము ప్రారంభించాము. అతనిరాక ఇతర దేశాలకు ప్రయాణించి మిషనరీగా పనిచేయడం గూర్చి ఆలోచించేలా చేసింది. మిషనరీ జీవితాలను గూర్చి చదివి వారెదుర్కున్న కష్టసుఖాలు తెలిసికొనుటలో చాల శ్రద్ధవహించాను. భారతదేశంలో పని చేసిన

యిద్దరి మిషనరీ జీవిత చరిత్ర గూర్చి చదవమని టేలరు నాకాపుస్తకాలను యిచ్చారు. కలకత్తాలో సిరంపూర్‌లో గొప్ప సేవ చేసి రచనలు సాగించి ఎన్నో శ్రమలు భరించన విలియం కేరి, హెన్రీ మార్టిన్ జీవితాలన్నీ నాకు చాల స్ఫూర్తినిచ్చాయి.

భక్తి భావంతో క్రీస్తును ప్రేమించన రీతి నన్ను ఆకర్షించగా నా హృదయం ప్రభావితమై జీవిస్తే మిషనరీగా భారతదేశమే వెళ్ళాలనిపించింది. నేను దేవుని ప్రేమలో అధిక తపనతో సాగుచూ, ఉత్సాహంగా సేవ చేస్తున్న రీతి బట్టి మరో రెండు సంఘాలకు నేను పాస్టరునయ్యాను. ఇతర దేశాలకు పర్యటించి క్రీస్తు సువార్త అందించవలసిన అత్యవసరాన్ని నేను పనిచేస్తున్న సంఘస్తుల దృష్టికి తెచ్చాను. క్రమంగా నాలో భారం బాధ్యత అధికంగా సాగింది. ఇతరులను ప్రోత్సహించి సేవకు వెళ్ళేదవా లేకా పంపెదవా? అనే ఆలోచనలతో నుండగా నేను వెళ్ళి సేవ చేయగల్గితే బాగుంటుందని నేనే ఆ అవసరాలన్నీ తీర్చగలనని పరిశుద్ధాత్మ ప్రేరణ కల్గింది. అదే తలంపును ప్రభువు నాలో దృఢపరచి ఒప్పించారు. ఆ రోజుల్లో ఉజ్జీవంగా సాగే భక్తుల గొప్ప ప్రసంగాలు, బైబీలు ఉపదేశ సత్యాలు నాలో ఈ నిర్ణయము కల్గించి సరియైన తీర్మనం నాలో గాఢంగా దృఢమయింది.

ప్రభువు స్పష్టమైన నడిపింపుగా భావించాను. మిషనరీగా ఇండియాలో సేవకై ధరఖాస్తు పెట్టుకున్నాను. ఇండియా మిషన్ సంస్థ నా ధరఖాస్తును అంగీకరించడంతో 1952 డిసెంబరులో ఇండియాకు ప్రయాణమయ్యాను. ఇండియాలోనె ఎందుకు సేవ చేయాలి? అని కొందరు ప్రశ్నించారు. నేనుగాని మరెవ్వరయినా చెప్పగల సరియైన జవాబేమనగా ప్రపంచములోనె అత్యంత అవసరత ఉన్న అతి పెద్ద మిషనరీ పొలమే భారతదేశమని అందరికీ తెలుసు. దేవుని చిత్తములో నాకు నిర్ధేశించిన ప్రదేశము ఇండియానే. నేను ఇండియాకు బయలుదేరినాటికి అర్ధ శతాబ్ధము అనగా 50 సంవత్సరాలు నిండాయి. నాకీ విషయంలో ఎటువంటి సందేహము లేదు. అపోస్తుల కార్యముల గ్రంధము లో శిష్యులకు ప్రభువిచ్చిన ఆదేశాలు స్పష్టంగా వారేమి చేయాలో తెలియజేస్తున్నాయి. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనాలలో శిష్యులను చేయండి తండ్రి కుమార పవిత్రాత్మ పేరిట వారికి బాప్తిస్మం యివ్వండి. మత్తయి 28:16

మార్కు 16:15

"మీరు సర్వలోకానికి వెళ్ళి సృష్టిలోని ప్రతి వ్యక్తికి శుభవార్త ప్రకటించండి".

లూకా 24:47

"జెరుసలేం మొదలుకొని జనాలన్నిటకి ఆయన పేర పశ్చాత్తాపము పాపక్షమాపణ ప్రకటించడం జరగాలి".

యెహోను 20:21

"తండ్రి నన్ను పంపిన ప్రకారము నేను మిమ్ములను పంపుచున్నాము". అయన పవిత్రాత్మ, మిమ్ములను ఆవరించినపుడు మీరు బల ప్రభావాలను పొందుతారు. జెరుసలెంలో యూదయ సమరయప్రదేశాలలో నలుదిక్కులకు భూమి కొనలవరకూ కూడ మీరు నాకు సాక్షులై ఉంటారు".

ఒక ప్రాంతంలో సువర్తీ కరణ జరిగాక సువార్త అక్కర ఉన్న మరో ప్రదేశానికి శిష్యులా సాగిపోయేవారు. ఈ లేఖనాలన్నీ శక్తివంతంగా నన్ను సంధించాయి. నేనిలా ఆలోచించాను. ఒక ప్రక్క కొన్ని దేశాలలో సంఘాలు క్రైస్తవుల బైబీలు స్కూళ్ళు, కాలేజీలు క్రైస్తవ రేడియో కార్యక్రమాలు ప్రచురణ సంస్థలు విస్తారంగా సమృద్ధిగా ఉంటే మరో ప్రక్క చాల ప్రాంతాలలో యివేమీ లేక సువార్త వినే అవకాశం లేక ఘోరమైన చీకటిలో మ్రగ్గుతున్నాయి. యీ రీతిగా ఎందుకు జరుగుతుంది? ఇండియాలోను, ఇంకా ఇతర దేశాల్లోనూ కనీసము ఒక్క క్రైస్తవుడు లేని గ్రామాలు పట్టణాలు వేలాదిగానున్నాయి. నేను యువకుడ్ని, ఆరోగ్యంగా ఉన్నాను. సువార్త తెలుసు. నేనిలా హాయిగా అమెరికాలోనె ఉండిపోలేనా? అవకాశము ఎక్కువగా ఎక్కడ ఉందో అక్కడికి వెళ్ళాలి. పనివారుతక్కువగా ఉన్నచోటికి వెళ్ళాలి. ఇది సమంజసం కాదా? ఒక క్రైస్తవ సేవకుడు ఎలా ఉండాలనే దానికి పౌలు గొప్ప ఉదాహరణగా నున్నారు.

పౌలు ఏమన్నాడంటే ఈ విధంగా మరొకరి పునాది మీద కట్టకుండ క్రీస్తు పేరు కూడ వినిపించని ప్రాంతాలలో శుభవార్త ప్రకటించాలని ఎప్పుడూ నా ఆశయము. రాసియున్న ప్రకారము ఆయనను గూర్చిన సమాచారము. తెలియని వారు చూస్తారు. చేరనివారు విని గ్రహిస్తారు. ఇందుచేత నేను మిషనరీయ్యాను. మీరు దీని విషయము లేఖానుసారంగా ఆలోచించాలని కోరుచున్నాను. మా గ్రేస్

మినిస్ట్రీస్ ప్రస్తుతము ఇండియాలో హైందవులు, ముస్లింలు, గిరిజనుల మధ్య సువార్త ప్రకటిస్తూ, సంఘాలు, స్కూళ్ళు స్థాపిస్తూ పనిచేస్తూనె ఉంది. మాకున్న వనరులు అక్కరలోనున్న వారికి సహాయమందిస్తున్నాము. మరింత అధిక ప్రార్థన భాగస్వామ్యంతో మరిన్ని అర్థిక మనరులతో మనం ఇంకా ఎక్కువ పని చేయగలము. గొప్ప దేవుడు మనకున్నాడు.

భారతదేశంలో పని చేసేందుకు గొప్ప అవకాశాలు మనకున్నాయి. "రండి పగటి వెలుగుండగానే పనిచేద్దాం". ఎవరూ పనిచేయులేదు. ఎందుకంటే చీకటయ్యాక ఎలా చేస్తారు? డాక్టరు రాబర్ట్‌గారి గూర్చి ఎంతగానో ప్రశంసించిన భక్తుల అభిప్రాయాలలో ఆయన అనుభవాల్ని వివరించారు. "నేను హిట్లర్‌ని ఓడించాను". యీ మాట పదేపదే చెప్పేవారు. క్రోగారు గతంలో రెండవ ప్రపంచ యుద్ధంలో ఫ్రాన్స్‌లోని యునైటెడ్ స్టేట్స్ సైనిక శిబిరంలో సైనికోద్యోగిగా పని చేసారు. యుద్ధానంతరం ఆయనను చికాగో యూనివర్సిటీకి పంపింది. ఆరోజుల్లో ఆయన నాస్తికునిగా నుండేవాడు. క్రైస్తవ్యం పనీపాట లేని వారి కోసమని తలంచేవాడు.

ఆ విద్యాభ్యాస సమయంలో క్రీస్తు గూర్చి విని ప్రార్థించి రక్షణానుభవాన్ని పొందారు. బ.ఎ. పూర్తి చేసి వెస్ట్ వర్జీనియాలోని ఒక సంఘానికి పాస్టరుగా బాధ్యతలు స్వీకరించాడు. హట్సన్ టేలర్, జార్జి ముల్లరు ఏమి కార్మికేట్‌చే ఆధ్యాత్మికంగా ఎంతో దైవ ప్రభావితం చేయబడ్డాడు. వీరంతా దైవజనులుగా మహాభక్తుడు. విశ్వాసంతో జీవిస్తూ క్రీస్తును సేవించడమనే వారి ఆధ్యాత్మిక సూత్రంపై ఆయన చాల గొప్ప ప్రభావం కల్గియున్నారు. ప్రభువు ప్రేమ ఆయనను బలవంతం చేయగా దైవచిత్తం కోసం కనిపెట్టి మిషనరీగా ధరఖాస్తు పెట్టుకొని, అధికారుల అనుమతితో 1952లో బాబ్ ఇండియాకు వచ్చాడు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక మారు మూల అనాగరిక గ్రామాన్ని ఎంచుకున్నాడు. విపరీతమైన వేడి దుమ్ములతో నిండిన ప్రాంతముగా నుండేది. ఆ గ్రామంలో మనుష్యులకన్నా పాములే ఎక్కువ అని అప్పట్లో వ్యాఖ్యానించేవారు. వారు వచ్చిన మొదటి ఆరునెలలోనె ఆయన తెలుగులో బొధించుట కారంభించుట తెలుగువారిని ఆత్యంత ఆశ్చర్యభరితుల్ని చేసింది.

ఆయన చాలా కాలము హైందవమతము, హైందవ సాంప్రాదాయాల గురించి అధ్యాయంన చేయడానికి చాలశ్రమను కాలాన్ని వెచ్చించాడు. ఆయన గ్రామంలో సేవ చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సికింద్రాబాద్ గుడ్ న్యూస్ సెంటరు అనే స్థానిక సంఘ అభివృద్ధికి విశేషంగా తోడ్పాడ్డాడు. స్థానిక యు.ఇ.ఎస్.ఐ యూత్ ఫర్ క్రైస్ట్ వంటి సంస్థలతో కలిసి పని చేసాడు. భారత దేవమంతటా ఆయన ప్రయాణము చేసారు. ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వారి మధ్య సేవ చేసారు. అందరి ప్రేమను పొందాడు. వేదికలెక్కి గుర్తింపు ఏనాడూ కొరలేదు. పొగడ్తలు సన్మానాలకు దూరంగా ఉండేవాడు. డబ్బు అవసరాలకు ఎవరినీ ఆశ్రయించేవాడు కాదు. ఆత్మాభిమానంతో ఒంటరిగా జీవించాడు.

తెలుగు వారి మధ్య సేవచేస్తున్న సమయంలో తెలుగు బైబీల్లోని భాషకు, తెలుగు వారు తమదైనందిన జీవితంలో మాట్లాడుతున్న భాషకు చాల వ్యత్యాసమున్నదని ఆయన గమనించాడు. దీని విషయమై ఏదైనా ప్రయోజనా –త్మకంగా ప్రయోగాత్మకంగా చేయాలని తలంచాడు. అట్టి ఆశతో సువార్త ప్రకటన బైబీలు టీచింగ్స్, రచనా వ్యాసాంగాల్లో ఉత్కృష్టస్థానంలో కొనసాగుచున్న సమయంలో ప్రభువు ఆయన్ని తెలుగు వాడుక భాషలోని బైబీలును అనువాదము చేసేందుకు పిలిచినపుడు, ఆయన అత్యానందానికి అవధులు లేవు. తన బోధనా పరిచర్యను ఆపివేసి, కొంతమంది భాషా పండితులలో కలసి అనేక సంవత్సరాలు తెలుగు వాడుక భాషలోని బైబీలును అనువదించే పనిలో నిమగ్నమయ్యాడు.

అప్పటికి తెలుగులో గానీ ఆ మాటకొస్తే భారతదేశపు యితర భాషల్లో గాని వ్యాఖ్యాన సహిత బైబీలు గ్రంధాలు లేవు గనుక వాడుక భాషలోకి తెలుగు బైబీలును ప్రచురించాక, తెలుగులో స్టడీ బైబీలు లేదా వ్యాఖ్యాన సహిత బైబీలు రాయడానికి పూనుకున్నాడు. ప్రాశ్చాత్య దేశాల్లో లభించే బైబీలు నోట్సును కాపీ చేసి ఇందులోకి అనువదించకుండా ప్రత్యేకంగా భారతీయుల్ని హైందవ సంప్రదాయమనే పదాన్ని దృష్టిలో నుంచుకొని ఈ నోట్సు తయారు చేశాడు. ఎన్నో సంవత్సరాల ప్రయాస, కృషి తర్వాత 1983లో ఇండియా బైబీలు లిటరేచర్ వారి సహాకారంతో గ్రేస్ మినిస్ట్రీస్ చరిత్రలోనె మొట్టమొదటి తెలుగు స్టడీ బైబీలును ప్రచురించింది. ఇప్పటి వరకు 100000 పైగా కాపీలను పంచిపెట్టడం జరిగింది. తెలుగువారికి తనదైనందిన భాషలో ఒక వ్యాఖ్యాన సహిత బైబీలు లభించడం

అక్షరాలా ఒక చారిత్రాత్మక ఘట్టం. ఇందు కోసమే బాబ్‌ను దేవుడు ఇండియాకు పంపించాడు. బాబ్ వ్యాఖ్యాన సహిత బైబిలు కాక మరో అయిదు పుస్తకాలు కూడా వ్రాశాడు. వీటిలో యుగాంతానికి సంబంధించిన ది లాస్ట్‌టూమారో అనే పుస్తకాన్ని చదివిన ప్రముఖ క్రైస్తవ సాహిత్య రచయిత. జి.కృపాకర్‌బాబ్ క్రోగారు లూయిస్ వలె వ్రాసారు అని వ్యాఖ్యానించాడు. బాబ్ తను సేవించిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో తాను ప్రేమించిన ప్రభుని 2007 మే 23న ప్రభుని సేవించుటకై వెళ్ళిపోయారు. ఆయన ధన్యజీవి చిరస్మరణీయుడు.

# యేసే నిజదేవుడు, రక్షకుడు అని స్వయంగా నాకు తెలిపారు

**అనురాధ / హైదరాబాద్.**



లెమ్ము తేజరిల్లుము నీకు వెలుగు వచ్చియున్నది.
॥యెషయా 60.1॥

ప్రభుని దివ్యనామమునకు స్తుతి సదాకల్గుగాక నేనొక సాధారణ కుటుంబములో గుంటూరు జిల్లా చేబ్రోలు ప్రక్క ఎల్లలూరులో పుట్టి పెరిగాను మా అమ్మకు ఏడుగురు సోదరులలో ఏకైక పుత్రికగా పెరిగింది. నేను కూడా ఒక అన్నయ్య, తమ్ముడు మధ్య ఏకైక పుత్రికగా జన్మించాను. అతి పురాతన పద్ధతులలో ఆడపిల్లలు గడపదాటి ఒంటరిగా తిరిగే అవకాశాలు లేకుండా నిష్టగా ఘోషాపద్ధతిలో పెంచారు. ఒకవేళ ఏదైనా అవసరమైతే యిద్దరు మగపిల్లలమధ్య నడుస్తూ కాపాలా ఉండేవారు.

నేనెన్నడూ క్రైస్తవులతో పరిచయం కల్గిన వ్యక్తినికాదు. క్రీస్తుగూర్చి తెలిసుకొనే అవకాశాలు రాలేదు. జగత్తు పునాది ముందే దేవుని ఏర్పాటులో నేనున్నానవి, నశించినవారిని వెదకి రక్షించే దేవుడే క్రీస్తుఅని, నాకు తెలియనిరోజులలో దర్శనము ద్వారా కనపర్చుకొనుట నా భాగ్యము అది నా 18వ సంవత్సరము. యవ్వనములో నున్న నాకు ఒకరోజు ఏప్రియల్ నెల ఉదయం గం॥ 3.30 ని॥ల ప్రాంతములో భయంకర చీకటిగల ఆకాశాన్ని మొదటిగా

చూశాను. అక్కడ జనములు క్రైస్తవులుగానున్నారు, వారి గూర్చినాకు చాల చిన్నచూపు వుండేది. క్రీస్తు గూర్చిన ఆలోచన కల్గింది. క్రైస్తవుల దేవుడికి సరియైన బట్టలు లేవు, మా దేవుళ్ళు గొప్ప అలంకారలలో ఉంటారు. కాని క్రైస్తవులు పట్టుబట్టలు ధరిస్తూ, గొప్ప కోటీశ్వరుడు మా దేవుడని గొప్పగా చెప్పుకుంటారేమి? అనే ఆలోచన కల్గియుండుట తెలిసింది.

ఆ క్షణంలో ఆకాశంలో సింధూరపుచుక్క ప్రకాశవంతంగా కన్పించింది. అది క్రమంగా పెద్దదయింది. ఆ ఎరుపు రంగు కాంతివంతంగా నుండగా అందమైన చేతులు బయటకు మెల్లగా పొడుచుకొనివచ్చాయి. ఆశ్చర్యంగా చూస్తూనే వుండగా ఒక వ్యక్తి ఆకృతి ఉంగరాల జుట్టుతో చేతి కర్రతో కన్పించగా, క్రైస్తవుల క్యాలెండర్లులో పటములో బజారులో చూచిన జ్ఞాపకము వచ్చింది. ఆక్షణంలో వింతైన స్వరము విన్పించింది. ఆత్రంగా విన్నాను.

"ఈయనే దేవుడు నిజరక్షకుడు నీ పాపాలు, అందరి పాపాలు క్షమించి రక్షించేది ఈయనే''. ''అని విన్పించగా నేను నిస్సత్తువగా నిర్జీవస్థితిలో అయోమయస్థితికి చేరాను. ఈయన రక్తమే అందరిపాపాలను విమోచిస్తుంది. అంటూ ఆవ్యక్తి మెల్లగా నేనున్న స్థలానికి చేరువయ్యారు. అ ప్రయత్నంగ నాలో అంతరాత్మ ఆవ్యక్తి మాటల్ని ఏ మాత్రమూ సందేహించక పూర్తిగా నమ్మి అంగీకారాన్ని తెల్పురీతిగా నాలో స్వరము "నేను పాపిని నన్ను క్షమించు" అని పలుకుట నాకే వింతగాతోచింది. అప్రయత్నంగా నేనిచ్చిన జవాబుకు బదులుగా వింత వెలుగు తేజరిల్లింది. నా చుట్టూను, ఆయన ఆకారమునకు మాత్రమే వెలుగునిండి వుంది. నాకేమి మాట్లాడాలో ఏమాత్రము తెలియలేదు.

చిన్నతనంలో చందమామ కథలు చదివిన జ్ఞాపకంలో దేవతలు ప్రత్యక్షమైనపుడు "నరుడా ఏమినీ కోరిక" అని అడిగితే వరాలందించిన స్థితి జ్ఞాపకము వచ్చింది. ఏదో ఒకటి అడగాలి కథ! అని ఆలోచన కల్గింది. రెండు అడుగులు ముందుకు కదిలాను. మానాన్న కాలు కొంచెము వంకరగా ఉంది బాగు చేస్తారా? అన్నాను. తగ్గిపోతుంది లేమ్మా అన్నారు. అంతేకాదు అందమైన ప్రశాంతమైన చిరునవ్వుతో నా వెంట వస్తావా? అని అడిగారు. "వచ్చేస్తానండి అన్నాను" ఎప్పుడూ ఎవరికీ చెప్పకుండా యిల్లుదాటి ఎరుగని నేను యేసుప్రభువు రమ్మనగానే వస్తానని చెప్పినందులకు తర్వాత నాలో నేనే ఆశ్చర్యపడ్డాను. ఆయన

ఆకాశము వైపే చూపించారు ఒక  చెక్క బండి కన్పించింది. దానిలో తెల్లనిరంగు గల స్త్రీ తెల్లని వస్త్రాలతో ముసుగు వేసికొని కూర్చోని కన్పించింది.

"మరియా, ఈ సీతను బండి ఎక్కించుకో" అని  ఆజ్ఞాపించగా, "అయ్యా, నేను కొంత దూరమే తీసికోని వెళ్ళగలను ఆ తర్వాత సీతకు బండి నడుపుటరాదు, కదా! అన్నాస్త్రీని చూచి, నీవు నేను చెప్పినట్లు ఎక్కించుకో, అంతే అన్నారు. ఇక ముగ్గురము కలిసి మేఘాలలో పైకి వెళ్ళాము. ఎంతో సంబరంగా ఆత్యానందం కల్గింది. కోట్ల కొలది ధనము లభించిననూ కల్గని ఆనందము నేను ఎవరితో చెప్పుకొని సంతోషించాలో అర్ధంకాలేదు. మాయింటి దగ్గర వారంతా హిందువులే, నాలో పొంగివస్తున్న సంతోషాన్ని చల్లార్చేవారే గానీ ప్రోత్సహించేవారెవరూ కన్పించలేదు. నీకెవరైనా  క్రీస్తు గూర్చి చెప్పారా? అని అడిగారు. నేనేమి చెప్పలేకపోయాను. క్రమంగా నాకే జ్ఞాపకాలన్నీ మరుగైపోయాయి. నాకు నా 18వ సంవత్సరములో గొప్ప కోటీశ్వరులైన కుటుంబము వారు నెమ్మదిగా అణిగి మణిగి పడి వుంటానని యిష్టపడి చేసికున్నారు. మా అన్నయ్యకు మా అత్తగారి పద్ధతులేమి నచ్చలేదు. ఆమెకు లోపల అంతరంగములో కట్నం ఆశవుండేది గనుక పెండ్లి తర్వాత నన్ను చాల హీనంగా చూడసాగారు.

నాశ్రమలలో నేనే ధైర్యంగా ఓర్పుగా నిలబడ్డాను. నాభర్త తోబుట్టువులంతా పెద్ద ఉద్యోగస్తులు, సైంటిస్టులుగా, పెద్ద ఆఫీసర్లుగా నుండగా అతి తక్కువ చదువుకున్న నా భర్తను నాకు పెండ్లిచేసి చిన్న వ్యాపారమిచ్చారు. నాభర్తకు తల్లి మాట వేదవాక్కు, నా భర్త నా అత్త కలిసి నన్ను పుట్టింటికి పంపేసారు. మా అన్నయ్యకు పెండ్లయింది. వదిన ముందు, భర్త వదిలిన స్త్రీగా నాకు చాల అవమానంగా ఉండేది. మేము కూడా చీరాలలోనే స్థిరపడ్డాము. నేను అత్తగారింటినుండి గర్భవతిగా ఉండి నెలలు నిండకముందే పుట్టింటిలో ఉండగా ఆడపిల్ల పుట్టింది. ఆడపిల్లలు ఇష్టం లేనందున తిరిగి అత్తగారిల్లు వెళ్ళే అర్హత కోల్పోయాను.

నా భర్త కూడా నన్ను చూడడానికి వచ్చేవారు కారు. చాల దిగులు చింతలో కుమిలిపోయేదాన్ని, పాపకు సంవత్సరము రాగానే నేనే ధైర్యం చేసి అత్తగారింటికి వెళ్ళాను. చీరాలలోనే దూరముగానన్ను యింటిలోని వారుండేవారు. "నీవు మాకు వద్దు నీ భర్త బొంబాయిలో ఉద్యోగం చేయుటకు వెళ్ళిపోయాడు. నీవు పుట్టింటికి

పో" అని అత్త నన్ను నిరాకరించింది. తిరిగి ఇంటికి వెళ్ళానని మనస్కరించలేదు. ఎవరైనా చూస్తారని కాస్త చీకటి పడిన తర్వాత యిల్లు చేరాలని కాల యాపన చేస్తూ మెల్లగా నడుస్తూవుండగా దారిలో క్రైస్తవుల చర్చి కన్పించింది. మా గుడిలో నున్న భజనలు చేస్తూ వుంటే వారి మధ్య మనశ్శాంతికై కాసేపు కూర్చోనదలచి ఆ చర్చిలోనికి ప్రవేశించాను. అంతలో ఒక చిన్నమ్మాయి బయట చీపురుతో శుభ్రము చేస్తూ కన్పించింది.

"అమ్మా, ప్రార్థనా సమయము అయిపోయింది. ఎవరూలేరు. అమ్మగారితో ప్రార్థన చేయించుకోండి లోపల ఉన్నారు" అని సలహాయిచ్చింది. నయమాను కుష్టురోగి స్వస్థతకై చిన్నది దైవజనుని పరిచయము చేసిన రీతిగా నాకు క్రైస్తవ దైవజనురాలిని పప్రధముగా తిరిగి వెళ్ళిపోతున్న నాకు సలహాయిచ్చి మేలు చేసింది. గొప్ప అనుభవం ద్వారా క్రీస్తును కనుగొన్నాను. నేను మెల్లగా చర్చిలోపల అడుగు పెట్టిన వెంటనే అవాక్కయ్యాను. తెలియని రీతిగా నా కళ్ళు వర్షించసాగాయి. అవిరామంగా కన్నీళ్ళ ప్రవాహమయ్యాయి. నాకెదురుగా సిలువలో క్రీస్తు కన్పించారు. ఆక్షణము క్రీస్తు కళ్ళల్లోకి చూడగా రెప్పలు కదులుచూ సజీవంగా కన్పించాయి. ఆశ్చర్యపడ్డాను. రెండవదిగా నేను అతి విభ్రాంతి పొందిన దృశ్య మేమనగా గతంలో నేను చూచిన దర్శనంలో ఆకాశంలో చెక్క కుర్చీలో ప్రయాణించిన తెల్లచీర ధరించి, క్రీస్తు ప్రభువు మరియా అని పిలిచిన స్త్రీ ఖచ్చితంగా ఈమె వలె ఉంది. అదే చెక్క కుర్చీలో ఆసీనురాలైంది. ఆమె వయస్సు దాదాపు 60 సంవత్సరాలుంటాయి. ఆమె నన్ను చూచి ఆప్యాయంగా నవ్వుతూ ఆహ్వానించింది. మౌనంగా వెళ్ళి ఆమె దగ్గరగా కూర్చోన్నాను.

ఆ తర్వాత క్రీస్తు నిజమైన దేవుడైనందున ఎంతో గొప్ప ఆస్తి అందమైన స్త్రీ ఎవరనగా దగ్గుబాటి రామానాయుడుగారి సోదరి. క్రీస్తు విశ్వాసిగా పాస్టరుగారిని పెట్టి ప్రతి విషయములలో చివరికి అగ్గిపెట్టి అవసరమైతే ప్రార్థించి పొందుకోనే దేవుని చిత్తానికి లోబడే సంఘమును నిర్వహించు విధానాన్ని చూచి నేను కొంత కాలము సహవిశ్వాలతో క్రీస్తును వెంబడించసాగాను. వసుంధరగారు "అమ్మా అనురాధా, దేవుడు నాకు నీకిమ్మని ఎంతోకాలంగా దాచిన బైబిలు ఇప్పుడు అనుమతించారు తీసికో అని యిచ్చారు. నా భర్త నిరాధరణ గూర్చి చెప్పగా ప్రార్థించారు. దేవుడే కాపాడగలదని అభయమిచ్చారు. ప్రవచనాత్మకంగా నా భర్త మూడువారాల వ్యవధిలో నన్ను చేరగలడని తెల్పింది.

ప్రార్థించుట తెలియని నాకు ఎదురుగానున్న సిలువలో క్రీస్తును చూడగానే గుండెల్లో నుండి పశ్చాత్తాపము వేదన ఉబికివచ్చాయి. పరిశుద్ధాత్మడే ఉచ్చరింపశక్యముగాని మూల్గులలో ప్రార్ధన నేర్పించారు.

నా తల, కాళ్ళు, చేతులలో చేసిన పాపాలకు తలపై ముళ్ళకిరీటము, కాళ్ళు చేతులకు మేకులు లభించి శ్రమపడ్డావా ప్రభువానన్ను క్షమించండి అని తెలియకుండా ప్రార్ధన చేయుట నేర్చుకున్నాను. ఒంగోలు నుండి వచ్చిన ఒక స్త్రీ నన్ను వెంబడించి యింటికి వచ్చి నన్ను ఓదార్చింది. "అమ్మా, భూమిమీద పరలోకంలో పోషించేది దేవుడే. నీభర్త తాత్కలింగా నీతో ఉంటాడు. అంతేనని తెల్పింది. అప్పటికే అన్య దేవత దుర్గకు పట్టు చీరలిచ్చి బస్తాల కొబ్బరికాయలు కొట్టి గౌరవించేదాన్ని, నాభర్త నన్ను ఏలుకుంటాడనని పూజలు చేశాను కానీ, క్రీస్తు మాత్రమే నిజదేవుడని స్థిరమైన భక్తి ఆరంభము కాగా అన్యదేవతలన్నీ విసర్జించేసాను.

సరిగ్గా వసుంధర అమ్మగారు చెప్పినట్లు ప్రార్ధన నుండి ఇంటికి వెళ్ళిన వెంటనే నా భర్త నా కొరకు వచ్చియున్నాడని అమ్మ చెప్పగా ఆశ్చర్యపడ్డాను. దేవుని బిడ్డల మాట నెరవేరింది. నా భర్త తన అమ్మ అనుమతితో కాక రహస్యంగానె నన్ను చేరేవాడు నాకు పాప తర్వాత గర్భవతిగా నుండగా గర్భస్రావం జరిగిపోయింది. ఆ తర్వాత మరలా గర్భము వచ్చినను బ్లీడింగు ఆరంభమై ఆసుపత్రిలో డాక్టరు నీకు రెండవసారి గర్భస్రావం జరుగునని వ్రాసియిచ్చారు.

అదే రోజుల్లో దేవుని మహాకృప వల్ల గొప్ప అద్భుతము సిద్ధమయింది. ఆరోజుల్లో నేను క్రీస్తును నమ్ముకున్నానని యిరుగు పొరుగువారు గ్రహించిగా ఒక వృద్ధస్త్రీ మా యింటికి వచ్చింది. ఆమె గొప్ప విశ్వాసి బైబీలులో అన్నావలె 9వ యేట పెండ్లయిందట 10వ యేట నుండి విధవరాలిగా ఒంటరి జీవితంలో క్రీస్తును ఘనమైన రీతిగా వెంబడిస్తూ అవసరములో నున్నవారికి క్రీస్తు ప్రేమను గూర్చి సాక్ష్యమిస్తూ కొబ్బరినూనె వ్రాసి స్వస్థత ప్రార్థనలు చేసేది. సువార్తను ప్రకటించువారి పాదాలు ఎంతో సుందరమైనవి డోర్కాతోటి వారికి సేవలు చేసేది. వ్యర్థమైన కబుర్లు, ఆడంబరాలతో కాలయాపన చేసే స్త్రీల జీవితాలకు భిన్నంగా క్రీస్తు ప్రేమించే స్త్రీలు అరుదు అమ్మా, రాధా, మనము నమ్మిన క్రీస్తు లేనివి వున్నట్లు, వున్నవి లేనట్లు చేయగల సమర్థుడు. డాక్టర్ల అంచనా తారుమారు చేయగలడు ధైర్యంగా

ఉండు. పండంటి బాబును పొంది దేవుని స్తుతిస్తావని చెప్పింది బైబీలు చదువుకోమ్మని హెచ్చరించింది. బైబీలు ద్వారా ఎలా దేవుడు మాట్లాడగలరో నాకు తెలుసుకోవాలని తలంచి బైబీలు తెరచి ప్రప్రథమంగా నా అనుభవంలో చూచిన వాక్యము “లెమ్ము తేజరిల్లుము నీకు వెలుగు వచ్చియున్నది” (యెషయా 60:1).

యెహోవా మహిమనీపై ఉదయించెను. ఈ వాక్యము చదివిన వెంటనే చాల ఆశ్చర్యము కల్గింది. మొదటిగా నాకు ఆకాశములో కాంతి కనిపించింది. ప్రభువును నేను వెలుగులో నిలిచాము. ఈ అనుభవాలు నాలో విశ్వాసాన్ని పెంచాయి. నాకు మామ్మగారి ప్రార్థనా ఫలితంగా గర్భమునిలిచి నెలలు నిండాయి. మరలా ఆడపిల్ల జన్మిస్తుందని తెలిసినట్లుగా నాభర్త గర్భము తీయించుకోమని బలవంతం చేసినను లక్ష్య పెట్టలేదు. ఒక దర్శనము ద్వారా ప్రభువునన్ను ధైర్యపరిచారు. ఒకరాత్రి 7 లేదా 8 అడుగుల ఎత్తుగల తెల్లని వ్యక్తి తెల్లని వెంట్రుకలతో కాంతిగల ముఖంలో కనిపించారు. క్రీస్తు ప్రభువే దర్శించారేమో నా మంచము సమీపించారు. నేను నిండు గర్భముతో నున్నందున లేవలేకపోయాను. ఆయన నా కాళ్ళ దగ్గరకు వచ్చారు. ఎందుకిలా దిగులుగా నన్నావన్నారు. మరలా ఆడపిల్లపుడ్తే నాకు కష్టాలు తప్పవు తాతగారు అన్నారు. ఆయన క్రీస్తేనని తర్వాత గ్రహించాను. నాతో ఆయన మాట్లాడారు.

అమ్మా, నీవు భూమి ఆకాశములు సృష్టించిన దేవాది దేవుని నమ్ముకున్నావు. మీలో ఏ మనుష్యుడైనను తన కుమారునికి రొట్టెను అడిగిన యెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగిన ఎడల పామునిచ్చునా? నీవు ఏది అడిగితే అదే యిస్తాడు. “ఈ మాటలు వినిచాలాఆనందించేను. నన్ను ప్రేమించి ఒక విశ్వాసి నాకు ఏపిల్ పండ్లు తెచ్చింది. ఒక పండు తిన్నాను. ఆ రాత్రి ప్రార్థించి నిద్రపోయాను. పండ్లు తెచ్చిన స్త్రీ ఏపిల్‌పండ్లు తింటే బాబు పుడ్తాడు. ఏపిల్ పండులాగ వుంటాడు తెలుసా? నాకలాగే పుట్టాడమ్మా” అని తెల్పింది. అది 1986 వ సంవత్సరము డిసెంబరు ఒకటవ తేదీ తెల్లవారితే సోమవారానికి ఒక ప్రత్యేకత ఉంది. అది ప్రతి 60 సంవత్సరాల కొక రోజు ప్రత్యేక వేడుక చేస్తారట హిందువులంతా కాళహస్తి వెళ్ళి భజనలు చేస్తారు. ఆ రోజే నాకొక కల వచ్చింది. అది ఉదయం 4 గంటల సమయములో ఒక రాక్షసి ఆకారంలోనున్న స్త్రీ వచ్చి నన్ను సమీపించి నాకడుపులో బిడ్డనులాక్కొని వెళ్తుంటే అసహాయ స్థితిలో ఏడుస్తున్నాను. నేనేమి చేయలేని స్థితిలో

ఒక్క నిముషము దాటగనే నాతో మాట్లాడిన వృద్ధుడు వచ్చి బాబును తిరిగి నా కడుపులో పెట్టాడు. తెల్లగా బోద్దుగా నున్న బాబును చూచాను. నా కడుపంతా చేతిలో తడిమి ఆప్యాయంగా నావైపు చూచాడు. కృతజ్ఞతతో నేను నమస్కరించాను. మా అమ్మతో ఈ కలంతా చెప్పాను. ఆక్షణంలో నెప్పులు ఆరంభమయ్యాయి. సరిగ్గా 2 లేదా 3 నిముషాల వ్యవధిలో కాన్పు జరిగింది. వెను వెంటనె డెలివరీలో పుట్టిన బాబు బరువు 4 కేజీలు దాదాపు తొమ్మిది పౌనులు నన్ను ప్రేమించి సహకరించిన నర్స్ పేరు గ్రేసమ్మ. అమ్మా అని ఏడువ వద్దు యేసయ్య అని అనాలి అనగా ఆయన నామాన్ని తలంచగా అద్భుతం జరిగింది. దేవుని స్తుతించి కృతజ్ఞలతో ప్రార్ధించుకున్నాను.

గతంలో పాప పుట్టినపుడు నేను యేసును తెలుసుకోలేదు. డాక్టరుగారు ఆశ్చర్యంతో నన్ను ప్రశ్నించారు. “అమ్మా, ప్రతినెలా చెకింగుకై రాలేదేమి? అయ్యా, మీరే గర్భస్రావము జరుగునన్నారు. కథా! నేను నమ్మిన యేసయ్య అద్భతం చేసారన్నాను. ఈ ఆస్పుత్రికి చర్చి దగ్గరగా ఉంది. ప్రతివాళ్ళు యేసయ్య అద్భుతాలు చేస్తున్నారు అని చెప్పుచుండగా మేము ఆస్పత్రిమూసెయ్యాలేమో అని నవ్వారు. యేసు పుట్టినప్పుడు కన్నా అద్భుతంగా పుట్టిన నీ బాబును దర్శించడానికే ఎంతో జనం వస్తున్నారే! అన్నారు. బాబు పుట్టిన 12 నెలల వరకు నా భర్త కనీసము బాబును చూచుటకైనా రాలేదు. మా అమ్మనాన్నలతో నేను చీరాల వదిలి స్వగ్రామము ఎల్లటూరులో వెళ్ళాము. పల్లెటూరివారి పూజలు ఎక్కువగా ఉండేవి.

నాభర్త నన్ను దూరపర్చాడని పల్లెటూరివారంతా బాధలో పూనకము వచ్చి భవిష్యత్తు చెప్పు నరసింహమాటలు చెప్పించుకోవాలని నన్ను బలవంతంగా తీసుకొని దేవతగుడికి వెళ్ళగా నేను నిరాకరించలేకపోయాను. క్రీస్తును గూర్చిన సహవాసబలము వాక్య శక్తి నాలో నిండుగా లేదు. అది సైతాను శక్తి ప్రభావమే గనుక కొబ్బరికాయ తీసుకున్న వ్యక్తి వెంటనే పగులగొట్టగా సోది చెప్పినట్లు భవిష్యత్తు చెప్పగా నావంతు వచ్చింది. ముందున్న పదిమందికి చెప్పిన మాటలు నా దగ్గరకు రాగానే ఆయనకు శక్తిపోయింది. ఆరీతిగా 3 వారాలు జరిగాయి. దీనికి కారణము యేసయ్య నాకు సకల సహాయము చేయ్యాలి. అని ప్రార్ధించేదాన్ని, చూచిన వారంతా నాపరిస్థితికి ఆశ్చర్యపడగా నేను క్రీస్తును కాదని అన్యదేవతలుకు రాజీపడిన బలహీనతను బట్టి క్షమాపణ కోరాను. నేను యేసును ప్రార్ధించిన రోజు నాభర్త నాదగ్గరకు వచ్చారు. నేను తీసుకొని వెళ్ళిన అన్యదేవతల గుడిలో

కొబ్బరికాయ తెచ్చాను. పగల గొట్టాను. నావద్ద పగిలింది. నాభర్తకు రెండవ పెండ్లిచేయాలని నాఅత్త ప్రయత్నించి మధ్యవర్తిని సంప్రదించగా ప్రసాదుగారు నాభర్తను ప్రశ్నించారట, నీభార్య గుణవతి కాదా! దీనికి జవాబుగా నాభార్య మంచిదే అన్నారట, అనవసరంగా కాపురము కూల్చుకోనుట తగదని హెచ్చరించి నన్ను ఆదరించి నాభర్తను ఒప్పించి హైదరాబాదులో కాపురము పెట్టించారు ప్రభువే. గతంలో ప్రసాద్‌గారి చెల్లి కట్నముగోడవలలో విసిగి, కాల్చుకొని ఆత్మహత్య ద్వారా మరణించింది. దుఃఖపర్చినా నాజీవితాన్ని సరి చేయాలని ప్రయత్నించారు.

**క్రీస్తు సహవాసంలో నుండగా శ్రమలు :**

హైదరాబాదు జీవితంలో క్రీస్తును నమ్మిన సహవాసుల చర్చి కావాలని ప్రార్థించాను. ముందు పాస్టరుగారు ఆయన భార్య దొరికారు. నాకు శ్రమలు ఆరంభమయ్యాయి నేను బొట్టుగాజులు తీసివేసి మంచి విశ్వాసంలో నుండుటను బట్టి నాభర్త ఆగ్రహము పట్టలేక నన్ను బాధించేవారు. నీచేతి అన్నం తినను అన్నారు. పిల్లలకు ఆయన వండిపెట్టి తినేవారు, నేను ఒంటరి దాన్ని అయ్యాను. నా అత్తగారు పెండ్లిచేసిందని రాత్రి ఒంటిగంటకు ఆమెదగ్గరకు నన్ను తీసికొని వెళ్ళారు. దేవుడే ఆమెలో దయకల్గించి నేను పోషిస్తాను, దేవుడిని నమ్మింది. దెయ్యాన్ని కాదులేరా అంది. సరుకులు పంపి కొంతకాలం పోషించింది.

**బాప్తీస్మ అనుభవం :**

క్రీస్తు సహవాసంలో లభించిన ఆనందంలో స్థిర విశ్వాసిగా బాప్తీస్మం తీసికోవాలని నిశ్చయించు కొన్నాను. ఒక రోజు భోజనాలు వేడుకలు చర్చిలతో కుటుంబాలందరికి ఆహ్వానము చెప్పగా నా భర్తను రమ్మనగా వస్తానన్నారు. నీవు ముందు వెళ్ళు అన్నారు. ఒక ఉదయాన్నే నీటిలో బాప్తిస్మము తీసుకున్న తర్వాత చాలా ఆలస్యంగా వచ్చారు. క్రైస్తవులను వ్యతిరేఖిస్తూ ఆర్.ఎస్.ఎస్ వారి వ్యతిరేఖత వల్ల భోజనాల వద్ద గొడవలు రాగా నా భర్తకు కోపంవచ్చింది. ఈయేసును నమ్మితే గోడవలేనని నన్ను చేయిపట్టి ఈడ్చుకోని యింటికి తెచ్చాశారు.

నా భాప్తీస్మక్రమము ప్రభువు మహిమార్థము ముగించగల్గినందుకు నేనంతో ఆనందించాను. యిక ఎన్ని ఆటంకాలున్నా పర్వాలేదని తలంచాను. నాభర్త చర్చికి వెళ్ళుటకు గానీ ఉపవాసప్రార్థన కూడికలకు బయటకు వెళ్ళుటకు చాల

నిర్భందించేవారు. రాత్రంతా గొడవగా ఉన్ననూ, పిల్లలను స్కూలుకు పంపగానే నేను దైవసేవకు వెళ్ళినట్లు గ్రహించగానే హింస ఆరంభమయ్యేది. రాత్రివేళ నన్ను యింటిబయటకు త్రోసివేసేవారు. పాములున్న స్థలములో దోమలు నిండుగా నున్న ఆరు బయట దుప్పటి లేకుండా నాచీర చెంగుతో బాబును దాచి ధైర్యంగా నిద్రపోయేదాన్ని దేవుని కొరకు శ్రమలు సహించుట ఆనందంగా భావించేదాన్ని. దేవుడెన్నో దర్శనాలిచ్చేవారు. గతంలో ఒకసారి నాకొక పాట ఆత్మలో దేవుడు పాట విన్పించారు. హైదరాబాదులో మంచి సహసంలో పాటలు పాడుచుండగా అదేపాట విన్పించుట ఆశ్చర్యపడ్డాను. వికసించె విశ్వాసంబు వాక్యాంబును చదువగని, చేరితి నీదుదారి, కోరినడిపించుమా నిజంగానే వికసించిన విశ్వాసంతో సాగిపోయాను. ప్రియ యేసు నిర్మించితివి. ప్రియమార నాహృదయము అనే పాట నాకు చాలా యిష్టము. ప్రతి బుధవారము ఉపవాసంలో ఉండే రోజుల్లో ఆకాశము తెరువబడి దర్శనాలు కావాలని అడిగి ప్రార్థించగా అడిగితేయిస్తానన్న దేవుని దర్శనాలు కన్పించేవి "నేను ఒంటరినైయీ గొప్ప దర్శనము చూచితిని చూచినందున నాలో బలమేమియు లేకపోయెను" (దానియేలు 10:8)

నాకు కూడా అలాగే ఆకాశంలో నీతిసూర్యుడు, నక్షత్రాలు చూపించేవారు. కొన్నిసార్లు పల్లెటూర్లు సేవ చూపించేవారు. ఎన్ని శ్రమలు వచ్చినా "ప్రభువా నీతోనే జీవిస్తాను నీసేవలో తరిస్తాను" నీకొరకు చనిపోగలనని ప్రార్థించేదాన్ని మహాకృపను బట్టి నా బిడ్డల చదువు గూర్చి దేవుడు సహాయపడేవారు. అత్తగారు కూడా నా అవసరాలకు డబ్బులు పంపుట ఆపివేసారు. నా భర్త నా పసిపిల్లలు కూడా తక్కువజాతి వారిమతం అది క్రైస్తవులదని క్రీస్తును ప్రేమిస్తూ ప్రార్థిస్తూ పాటలు పాడుతున్నారు అని వారిని బాధించేవారు.

ఒకసారి నన్ను నాబిడ్డలను పాస్టరుగారింట్లో వదిలివేసి మీ జాతిలో చేరండిక! మీరే పోషించుకొండని వెళ్ళారు. ప్రేమగల పాస్టరు కుటుంబము వారికున్న స్వల్ప ఆదాయములో మాకు పంచియిచ్చి పోషించేవారు. నాకు చాల దుఃఖము కల్గి కోటీశ్వరుల బిడ్డలు యిరుగు పొరుగు వారిదయతో బ్రతుకవలసి వచ్చిందని ప్రార్దించగా అమ్మా, నీభర్త ధనము, ప్రేమనీకిచ్చి బిడ్డలకు నిలిచి కార్లతో తిరిగే అవకాశము కల్గినచో నాకు నాప్రేమకు సాక్షులుగా నిలిచేవారేనా?. ఆత్మీయంగా మీరు ఐశ్వర్యవంతులమ్మా అని ప్రభువు ఆదరించారు. నా అత్త

మమ్ములను మరలా పోషిస్తానని తీసుకొని వెళ్ళి నరకం చూపించారు. నా భర్త నా బొట్టులేని ముఖం చూపించవద్దని తిరగి తరిమివేయగా ఒక చిన్నయిల్లు తీసికుని యిద్దరి బిడ్డలతో జీవిస్తూ అమ్మను, నాన్నను చేర్చుకొనగా, నాన్న చిన్న వ్యాపరములో భర్త లేకుండానున్న నన్ను అనాథలైన బిడ్డలను ప్రేమగా చూచేవారు. నాన్న సొమ్ము మాకు సమృద్ధిగా సరిపోవుధన్యత ప్రభువేయిచ్చారు. బలహీనమైన దానిలోనుండి బలమైనది లభిస్తుందన్న వాగ్ధానము నాపట్ల నెరవేరింది.

నా భర్తకు నేను వద్దని విడాకులు కాగితము పంపారు. తనకు 5లక్షల అప్పుఅయిందని మతము మార్చుకొన్న భార్య నాకు పనికిరాదని భరణముగా సొమ్ములేదని వ్రాశారు. ప్రభువా, కేవలము నీవు నాలో వున్నావని నన్ను నాభర్త వద్దంటున్నారు. నీవే దయచూపాలి విడాకులు నాకు వద్దని ప్రార్థించాను. కోర్టు ఖర్చులు ఎక్కువ అయినందున కేసు వదులుకోని చిన్నయింటిలో నున్న మమ్ములను నాభర్త చేరారు. కానీ ఏమీ పట్టించుకునేవారు కారు. నా అవసరాలకు పిల్లల ఫీజు కొరకు పెన్సిల్ కావాలన్న ప్రార్థన ద్వారా పొందేవారము. మా సంఘసభ్యులు తమ సొమ్ములో కొంత తీసి ఆశ్చర్యంగా నా యింట్లో బల్లపై పెట్టి వెళ్ళుట ద్వారా మా అవసరాలు తీరిపోయేవి. నాపాప శ్రీలత చాల తెలివైన అమ్మాయి గనుక కంప్యూటరు కోర్సు ముగించి ఎమ్.బి.ఎ చదువకై 23,500 రూపాయలు కట్టవలసి వచ్చింది. ప్రార్థించాము, 15 మంది సభ్యులు తమవంతు సొమ్ము ప్రోగుచేసి యిచ్చారు. నాపాప రీకార్డులో ఇండియన్ క్రీష్టియన్ అని వ్రాశారు. ఆడపిల్ల గనుక స్కాలర్‌షిప్ లభించగా సొమ్ము కట్టు అవసరము రాలేదు. మానాన్న ద్వారా చిన్న అవసరాలు తీరేవి. నా కుమారుడు తన 10వ తరగతి చదివే వయస్సులో కష్టించి పనిచేసి రోజుకు 200 రూపాయలు నాకిచ్చి అవసరాలు చూచేవాడు.

నా కుమార్తె చదువు కుంటూ ప్రైవేట్లుచెప్పేది. క్రమంగా పాపకు మంచి కంపెనీలో ఉద్యోగము లభించింది. అంచెలంచెలుగా మా ఆర్థికస్థితి మెరుగుపడింది. బిడ్డలు పూర్తిగా క్రీస్తు విశ్వాసంలో పెరుగుటకునా నాప్రార్థన పెంపకంలో దేవుడే యిమ్మానుయేలుగా నడిపించారు. ఆరోజుల్లో మాపాప స్నేహితులకు స్నేహితుడు భరత్‌తో పరిచయం కల్గింది. అతనిని క్రీస్తు ప్రేమకు పరిచయం చేసింది. భరత్ కోటీశ్వరుని బిడ్డ ఆడంబరంగా నూతన సంవత్సరం జరిపే అలవాటున్నవాడు.

ఒక నూతన సంవత్సర క్రైస్తవ ఆరాధనలో పాస్టరుగారి వాక్యము రెండంచుల  ఖడ్గముగా కీర్తనలు 139లో పరిశోధించి నీ హృదయాన్ని చూడు, 121లో కొండల తట్టు కన్నులెత్తి దేవునిచూడు. ప్రేమగల క్రీస్తురక్తము ద్వారా పాపక్షమాపణ గుర్తించు అనే వాక్యాలు తాకిన వెంటనే రక్షణపొందాడు. ఆరోజుల్లో నా భర్త చాలా బలహీనుడై దీనుడై నన్ను నా బిడ్డలను చేరి పశ్చాత్తాపంతో, “రాధా, నీకు నీబిడ్డలకు చాల ద్రోహం చేశాను, భాదించాను, నీవు నమ్మిన దేవుడు గొప్ప శక్తిగలవాడు. బిడ్డలను ప్రయోజకులుగా చేశారు. నన్ను క్షమించండి”.  అని చెప్పి మంచి అల్లుడు రావాలని కోరారు. ఆ తర్వాత 2007 సంవత్సరము జనవరి 7వ తేది ఆదివారం ప్రభువును చేరారు. ఆ రోజుల్లో మేము నాభర్తను ఆదరించుట, సమాధి క్రమంలో శృంగారనగరం ధ్యానం కన్నీరులేని దుఃఖంలేని పరలోక ధ్యానాలు భరత్‌ను ఆకర్శించాయి. మీ కుటుంబములో ఒకరిగా ఉండాలని నన్ను మాపాప శ్రీలతతో వివాహానికి యిష్టపడాలని అడిగాడు.

బాబూ మీరు ధనవంతులు వేరేకులస్తులు గనుక మీ తల్లిదండ్రులు కిష్టమయితేనే నేను యిష్టపడగలనన్నాను. భరత్ తల్లిదండ్రుల యిష్టతలో మాపాప శ్రీలత వివాహము భరత్‌తో క్రైస్తవ పద్ధతిలో ఘనంగా జరిపించాము. అక్కడ చర్చిపాస్టరు గొప్ప దైవజనుడు మంచి పుస్తక రచయిత మా బిడ్డలను నన్ను ఆత్మీయంగా  నడిపిస్తున్నారు.

శ్రీలత భరత్ ప్రార్థనా జీవితం ద్వారా గొప్ప ఉద్యోగాలు పొందారు. బాబు పుట్టాడు. పాప మాకొరకు యిల్లు హైదరాబాదులో సమకూర్చింది. నా బాబు ఎమ్.బి.ఎ చదువులకై ప్రయత్నిస్తూ మంచి ఉద్యోగం చేస్తూ నన్ను నా తల్లిదండ్రులను సంరక్షిస్తూన్నాడు. ప్రభువు హస్తము మాపై ఉంది. నీతి సూర్యుడు క్రీస్తు నామమందు భయ భక్తులు గలవారగు వారిపై ఉదయిస్తాడు. అతని రెక్కలు ఆరోగ్యము కలుగ జేయును గాక మీరు గంతులు వేస్తారు. యీ వాక్యము నెరవేరింది.

మేము కోటీశ్వరులుగా సకల భోగాలు అనుభవించదగిన వారమైనను, సకల శ్రమలు, పేదరికాన్ని అనుభవించినను దుఃఖపడువారు ధన్యులు అన్నరీతిగా జనులు మమ్ములను నిందించి హింసించిన మీరు ధన్యులని క్రీస్తు తెల్పారు. లోకంలో మీకు శ్రమ కల్గును. మీరు ధైర్యంగా ఉండమన్నారు. అనేక అద్భుత దర్శనాల

ద్వారా భక్తుల ప్రేమ సహవాసాల నందించి నా ప్రభువు నారక్షకుడు నన్ను నా బిడ్డలను కంటి  రెప్పగా కాపాడినడిపించి ఎత్తైన స్థలములో స్థానమిచ్చారు. మాఅత్తగారి బృందమంతా హీనస్థితికి చేరారు. వారి సంతానమెవ్వరూ విద్యావంతులుకాలేదు. నా బిడ్డలు నాన్న ప్రేమ, నాన్న బంధువుల ప్రేమను నోచుకోలేదు. పరలోకపు తండ్రి ప్రేమ అనుభవించారు. నేను పొందినభాదల ద్వారా విలువైన ఆత్మీయ విశ్వస్వాన్ని నేను నా బిడ్డలు పొందాము. నిత్య వెలుగులోనికి లెమ్ము తేజరిల్లుమని పిలిచి నడిపించిన క్రీస్తుకే నా జీవితాన్ని పానార్పణగా అర్పించగలను. అందరూ ఆవెలుగులో జీవించాలని నా ప్రార్ధన. ఆమెన్...

# సర్వ సృష్టికర్తయగు దేవుని సేవించుట, సాక్షిగా నుండుట నా భాగ్యము

**సుభాష్ చంద్రబోస్  / ఖమ్మం**



"పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునపుడు మీరు శక్తి నొందెదరు గనుక భూదిగంతముల వరకు నాకు సాక్ష్యులై యుందురు." (అపోస్త 1:8)

**ప్రభువునామములో మీకు శుభములు**

**పరిచయము** : నాపేరు సుభాష్ చంద్రబోస్ నేను సనాతన హిందు కుటుంబములోనె జన్మించాను. నా స్వకీయులంతా హిందూవులుగానే వున్నారు. మా అందరికి క్రైస్తవులంటేపడేది కాదు. చిన్నచూపు చూచేవారము. 2002లో ఉద్యోగంలో సమస్యల ద్వారా క్రైస్తవులతో పరిచయాలు, క్రీస్తును నమ్ముట వెంబడించుటలో ఆసక్తి కల్గి 2011 జనవరిలో నా ఉన్నత పదవి ఖమ్మములో జాయింట్ కలెక్టకు హోదాను వదిలి క్రీస్తు కొరకు సాక్షిగా స్వచ్ఛంధ సేవను చేపట్టాను.

నా అనుభవాలన్నీ మీకు స్ఫూర్తినివ్వాలని నా అకాంక్ష సంపూర్ణ సేవకై సిద్ధపడి నా నిర్ణయము వ్రాశాను. అంటే క్రీస్తునన్ను ఎంతగా ప్రభావితం చేసారో వివరంగా తెలుపాలని నాప్రయత్నము.

నాకు విశాఖలో 1985వ సంవత్సరములో తహసిల్దార్ ఉద్యోగిగా శ్రీకాకుళము జిల్లాలో పనిచేసికొనేవాడిని 2002 వరకు నేను క్రీస్తును ఎరుగనివాడిగా సవ్యంగా ఉద్యోగంలో గడిపే రోజుల్లో నేను చేయని ఒక తప్పును నాపై నేరారోపణ చేస్తూ ప్రమోషన్ నొక్కి పెట్టుటకు నిర్ణయించారు. ఎందరినో సంప్రదించినానో ఏమీ లాభమురాలేదు. నేను నమ్మిన దేవతలందరీని ఆశ్రయిస్తూ సిర్డి, వెంకటేశ్వర దేవాలయాలన్నీ దర్శించాను. జావాబు రాలేదు కొ ంత డబ్బు లంచముగా నిచ్చి పని చేయించుకోదలిచాను. ఆ హైదారాబాదు అధికారి అసహాయతతో నా సోమ్ము తిరగి యిచ్చేశారు. నేను నాబాధతో దు:ఖముతోనుండగా 2002వ సంవత్సరము ఫిబ్రవరి 1వ తేది నేను మరువలేను.

**క్రీస్తుతో నాపరిచయము :**

మేము నివసించేయింటి యజమాని క్రైస్తవ మతస్తుడు పాస్టరుగా ఒక చర్చిని నిర్వహించేవాడు. "అయ్యా, ఎందుకో మీరు బాధలోనున్నట్లు కన్పిస్తున్నారు. కారణము తెలిపి కొనవచ్చునా ?" అని ప్రశ్నించారు, నా బాధలన్నీ నా భార్యబిడ్డలకే తెలుపని నేను ఆయనతో చెప్పుటకు సంశయించాను. వెంటనే ఆయనే కలుగజేసుకొని యేసు అనే రక్షకుడున్నాడు. ఆయనకు అన్ని సమస్యలు తీర్చగల సామర్ధ్యము గలవాడు. అసాధ్యమైన సమస్యలన్నీ సుసాధ్యము చేయువాడు అని చాల నమ్మకము కల్గించాడు. నేనుబాధలో కృంగిపోతున్న సమయంలో ఆమాటలు ఆశను రేపాయి. ఏదో ఒకరాయి విసిరిచూద్దాం, నమ్ముదామని ప్రయత్నించాను. ప్రార్ధనకు ఆరాత్రి రమ్మని ఆహ్వానించాడు. ఆ సాయంత్రం నేను నాభార్య చర్చికి ప్రప్రధముగా వెళ్ళాము. అప్రయత్నంగా మోకరించి ప్రార్ధించాను. యేసూ, నీవు దేవుడవైతే ఈసమస్యను పరిష్కారించండి. అవసరము వచ్చిందని నిన్ను చేరి ప్రార్ధించుట, మంచిదో కాదో తెలియదు నన్ను క్షమించండి నిన్ను ఆశ్రయిస్తున్నాను. "ఈ రీతిగా ప్రార్ధించిన మరుసటి ఉదయమున నా స్నేహితుడి వద్ద నుండి ఫోను వచ్చింది."బోస్‌గారూ, నాకు ప్రమోషను వచ్చింది. అయితే మీకు రానందుకు విచారిస్తూన్నాను" అన్నాడు. నాకు ఆ తర్వాత రాజకీయనాయకులతో మీటింగు నకువెళ్ళవలసి వచ్చింది. ఆసమయంలో కలెక్టరు ఆఫీసునుండి ఫోను వచ్చింది. నాకు ప్రమోషన్ వచ్చినట్లుగా తెల్పారు. నాతో పరిహాసాలాడకండి అన్నాను. నిజమేనండి అనగా నేను స్వయముగా ఋజువు చేసుకోనగా నాకు ఉద్యోగములో

వచ్చిన ప్రమోషన్ కాగితము చూచి చాల ఆశ్చర్యపడ్డాను. వెంటనె గోడతట్టు తిరగి కన్నీటిలో దేవునిస్మరించాను.

నేను నమ్మిప్రార్థించిన క్రీస్తు నామనవి విన్నాడు గనుక యిక యేసును మాత్రమే విశ్వాసిస్తానని నిర్ణయము చేసికున్నాను. నన్ను బైబీలు చదువుకోమని యిచ్చిన పాస్టరుగారికి మనస్సులో కృతజ్ఞత తెల్పుకోని చదువుట కారంభించాను. "భూమినిరాకారముగానుండెను. చీకటి అగాధజలముపైన కమ్మియుండెను."(ఆది 1:2) నాకేమీ అర్థము కాలేదు. చీకటి ఆగాధము, నిరాకారము, యీమాటలకు వివరము తెలియక క్రొత్త నిబంధన తెరిచాను సువార్తలో క్రీస్తుమాటలు తెలుసుకోవాలని ఆశించాను. ఆదియందు వాక్యముండెను వాక్యము దేవుని యొద్దఉండెను. వాక్యము దేవుడైయుండెను ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది. ప్రతిసారి, వాక్యము, ఆదియందు అనేమాటలున్నాయని ఆశ్చర్యపడ్డానుగానీ మరలా అర్థము కాలేదు. యిక బైబీలు మూసిపెట్టి, నా స్నేహితుడు యేసు పటము చిన్నది యిచ్చారు. దానిని చూస్తూ పూజిస్తూ గడిపేవాడిని నాకు ఆశ్చర్యంగా లభించిన ప్రమోషను గూర్చి వివరాలు తెలిసికోవాలని హైదరాబాదు వెళ్ళి గతంలో డబ్బు పెట్టి ప్రయత్నించిన ఆఫీసరును సంప్రదించాను. ఆయన ఆశ్చర్యంతో ప్రశ్నించారు. "మీకు అద్భుతంగా ప్రమోషను వచ్చింది. ఏంచేశారు? ఛీఫ్ మినిష్టరుగారి సహాయం లభించిందా? అని అడిగారు. వెంటనె, నామనస్సులో ఆనందపడి పి.యమ్‌గారి కన్నా పెద్దవారి ప్రమేయమే ఉందండి అన్నాను. క్రీస్తేనా సర్వాధికారి అని నమ్మాను.

నాకు వచ్చిన పదవి రెవెన్యూ డివిజనల్ మేజిస్ట్రేటు ఆఫీసరు హోదావల్ల పరపతి ఉండేది. ఆరోజుల్లో అన్నవరం పోర్టులో స్పెషల్ ఆఫీసరు పోస్టులో నన్నుంచారు. నాకు అసిస్టెంటుగా మోహన్ రెడ్డిగారు వుండేవారు. ఆప్రాంతంలో బోట్లు షిఫ్ట్ చేయు బాధ్యత నాకిచ్చారు. మత్స్యకారుల జీవనోపాధికి ఆటంకముగా మేముచేయు ప్రయత్నాలను వ్యతిరేఖించేవారు.

## ప్రమాదంలో క్రీస్తు రక్షించారు

మా ప్రయత్నానికి వ్యతిరేకంగా400 మంది కమ్యూనిష్టులు పోలిసుల పోరాటాల మధ్య మా ఉద్యోగధర్మం నిర్వహించు బాధ్యతనాపై మోపారు. ఆ సమయంలో నేను మరొక పడవలో మీరు వెళ్ళండి నేను తర్వాత వస్తానని నా అసిస్టెంటు మోహన్‌రెడ్డిగారు నాతో స్పష్టంగా చెప్పారు. సరే వెళ్తాను, మీరు రండి

నేను ఎదురుచూస్తాను. అని జవాబు యిచ్చి ఒక బోటు ఎక్కి త్రోసుకుంటు బయలుదేరాను. మేము చేరుప్రాంతములో భోజనలు సిద్ధపర్చారు. 2, 3 గంటలు గడిచాయి. ఒడ్డు నుండి అరుపులు విన్పించాయి. ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. అన్ని మాటలు విన్పించాయి. నాతోటివారికి ఫోను చేయగా బోసుగారు మీరు క్షేమంగా ఉన్నారా ? అని అడిగారు. నా జీపులో కొండకెక్కాను. కలెక్టరుగారు నీవు వెంటనే రావాలని తెల్పారు. మోహన్‌రెడ్డి గారికి ఫోన్ చేస్తే పలుకలేదు. మరొక తోటి ఆఫీసరుగారిని సంప్రదించగా, అదే ప్రశ్న బోసుగారు, మీరెలా ఉన్నారు. మీకేమైనా దెబ్బలు తగిలాయా ? బేస్తవాళ్ళు మీమ్ములను చంపి సముద్రంలో పడేసి వుంటారని తలస్తున్నాము. మీతో బయలుదేరిన మోహనరెడ్డిగారిని గాయపర్చగా హెడ్ ఇన్‌జురీ వల్ల కేర్ ఆస్పత్రిచేరారు. యిద్దరు పోలిసులు మరణించారు. అనేకులు గాయపడ్డారని తెల్పారు. అంతలోనా నాభార్య నుండి ఫోనువచ్చింది. “ఎమండీ ఎలా ఉన్నారు ? ఇద్దరు ఆఫీసర్లు కన్పించడంలేదు. బేస్తవారి వల్ల అపాయం కల్గిందనియు, కొందరు మరణించగా, చాలమందికి గాయాలు వల్ల బాధలోవున్నారని తెలిసి గాబరాలో నున్నాని తెల్పింది. పోలిస్‌కాల్పులు జరిపినంత తీవ్రమైన గొడవులు జరిగాయి. నన్ను కలెక్టరుగారు ఆప్యాయంగా పరామర్శించారు. తరువాత రోజు ఆస్పత్రిలో నున్న మోహన్‌రెడ్డిగార్ని కలిసాను. మీరే నన్ను వెళ్ళమని పంపారు కదండీ అని ప్రశ్నించగా అరె, నేను ఎందుకు చెప్తానండీ, మీరు నాకన్న పెద్ద ఆఫీసరుగారు కధ ! మీరు వెళ్ళగానే బేస్తవారు నన్ను బాధించారు 7 లేదా 8 చోట్ల ఎముకలకు ఫ్రాక్చరయ్యాయి. ఇద్దరు పోలిసులు మరణించగా అనేకులు గాయపడ్డారు. మీరు రక్షింపబడ్డారండీ” అని చెప్పారు. నిజమే నేను నమ్మిన క్రీస్తు ఆ ప్రమాదస్థలం నుండి ఆశ్చర్యంగా తప్పించారని దేవుని స్తుతిస్తూ కృతజ్ఞతాభావంతో బైబీలు తెరిచాను. కీర్తనలు గ్రంథం 91వ ఆధ్యాయములో కొన్ని వాక్యాలు నున్న చాల ఆశ్చర్యపరిచాయి.

కీర్తనలు 91:1, 14 “నీమార్గములన్నీటిలో నిన్న కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును అతడు నన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతనితప్పించెదను అతడు నానామము ఎరిగినవాడు గనుక నేనతని ఘనపరిచెదను. నీ మార్గాలలో దూత కావలియుండి”. రక్షిస్తుంది. చేతులతో ఎత్తిపెట్టి కాపాడే రీతిగా దేవుడే దూతల ద్వారా సంరక్షించారని నమ్మాను.నేను ఆరోజుల్లో పూర్తిగా దేవుని ఎరుగలేదు. అయిన నాకు సహాయముగా నాప్రక్క

10వేల మందిపడినను. అపాయమురాదని స్పష్టంగా వ్రాసివుందని చూచాను. అహా క్రీస్తు యింత గొప్పగా చక్కగా ప్రేమించగలరా? ఆయన నామము ఎరిగివుంటే ఘనపర్చగలరా? ఈ వాక్యాలన్నీ నన్ను ఆశ్చర్యపరిచి అత్యంత ఆనందభరితునిగా చేశాయి. నేను క్రీస్తును సంపూర్ణంగా నమ్మి వెంబడించే ధృడనిశ్చయత చేసికోగల్గాను.

## క్రోత్త ఉద్యోగప్రవేశము, బాప్తీస్మ అనుభవము

ఒకరోజు నాకు జాయింట్ కలెక్టరుగా ప్రమోషన్‌వార్త తెలిసింది. ఇది నన్ను ఘనపర్చుటకే దేవుని ప్రణాళికగా నమ్మిస్తుతించాను. ఖమ్మంలో స్థిరపడ్డాను. నాకు రోజు టెన్నీస్ ఆడే అలవాటుండేది. ఆట తర్వాత ఇల్లుచేరిన వెంటనె నాభార్యను గమనించగా చాల క్రొత్తగా ప్రవర్తించింది. మాటలు ఎక్కువగా మాట్లాడలేదు సీరియస్‌గా పని చూచుకోసాగింది. కారణము గ్రహించగా "మీరు నమ్మిన క్రీస్తు ఇసుక రేణువు అంత కూడ హాని చేయని రీతిగా గొప్ప ప్రమాదం నుండి శత్రువుల చేతినుండి రక్షించి సజీవసంఖ్యలో నిలబెట్టారు. నేను కూడా ఆదేవుడనే నమ్ముకుంటాను. నేను నా విగ్రహాలన్నీ సముద్రంలో పడవేసేస్తానని తెల్పింది. కార్తీకమాసంలో నోములు, ఉపవాసాలన్నీ మానివేసింది. పూజలు గోదావరిస్నానాలన్నీ వదిలింది. మేముక్రమంగా చర్చికి వెళ్తూ ఇద్దరము పాపక్షమాపణ ద్వారా క్రీస్తును నమ్మి బాప్తీస్మము తీసికున్నాము. మీ విశ్వాసాన్ని నాబిడ్డలకు చెప్పి, క్రీస్తే దేవుడు గనుక మీరు కూడ నమ్మండి అని చెప్పగా "గతంలో హిందూ దేవతలను నమ్మమని మీరే చెప్పారు. ఇప్పుడు క్రీస్తే దేవుడంటే ఎలా నమ్మాలి ?" అని వాదించారు. ఆసమయంలో క్రీస్తును నమ్మిన దైవజనురాలు మాబాబుతో ఓర్పుగా మాట్లాడి "బాబూ, నీవే స్వయంగా అడిగి ఆదేవుని తెలుసుకో" అని చెప్పింది ఆరోజుల్లో ఇంటరు రెండవ సంవత్సరం పరీక్షలలో సరిగా 90% మార్కులు వస్తే నేను క్రీస్తును నమ్ముతానని పరీక్షగా కనిపెట్టి ప్రార్థించి చూచాడు.

## కుటుంబము రక్షణ

క్రీస్తు ప్రార్థనల నాలకించి తగిన రీతిగా జవాబునివ్వగల సమర్థుడు గనుక నాకుమారుడు కోరినట్లే 90% మార్కులు పొందాడు. 88% లేదా 92% తేడాగా రాకుండా అడిగిన రీతిగా 90% వచ్చిన మార్కుల ఫలితాలను బట్టి తక్షణము క్రీస్తును శోధించినందుకు క్షమాపణ కోరి రక్షణాను భవాన్ని పొందాడు. క్రీస్తు

ప్రేమలో ఎదిగి మంచిసాక్షిగా మారాడు. నేడు యువజనులు మధ్య గణనీయమైన సేవలనందించుచున్నాడు. మాకు ఆనందం కల్గిస్తుంది. తనతోటివారికి క్రీస్తుగూర్చి యిచ్చిన  సాక్ష్యాన్ని బట్టి వెంటనే 10 మందికి క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట గొప్ప అద్భుతమె. మా బాబు బాప్తీస్మము ద్వారా క్రీస్తును అంగీకరించినట్లే ఆపదిమంది ఒకేరోజు బాప్తీస్మము పొంది సంఘములో చేర్చబడుట ద్వారా దేవుని ఘనపర్చాము.

యెహోషువా, 24:15 “నేను నాయింటి వారును యెహోవానే సేవించె దము” ఈ వాగ్ధానాన్ని అనుసరించాము. నేను ఒక ఆఫీసరుగా నుండి క్రైస్తవ మతం స్వీకరించిననూ అందరికీ తెలియుట నాకు కొంచెము సిగ్గుకరముగా భావించేవాడిని క్రమంగా నేను సాక్షిగా నుండుట బహిరంగంగా ఒప్పుకోవాలని గ్రహించి నెమ్మదిగా పాస్టరుగారితో కలిసి ఆయాప్రాంతాలలో నాస్వీయసాక్ష్యాన్ని ప్రకటించుట కారంభించాను. యాకోబు పత్రికలో సందేశాలు నన్ను ఆకర్షించాయి.

యాకోబు 1:27 “నిష్కళంకమునైన భక్తి ఏదనగా దిక్కు లేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బంధిలో పరామర్శించుటయు, యిహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకోనుటయే”. యిహలోక మాలిన్యము అంటనిరీతిగా క్రైస్తవ జీవితాన్ని కొనసాగించుట. స్పష్టంగా భాస్కర్ అనే పేరుగల విశ్వాసి పాలవంచల నివాసిని చూచాక గ్రహించాను. ఆయన క్రీస్తు కొరకు నమ్మకమైన  సాక్షిగా జీవించేవారు. ఎందరో పేదవారికి ఆహారము వస్త్రాలం దించుటలో ఆనందించేవారు. పేదబాలికలు, బాలురకు విద్యాభ్యాసానికై ఫీజులు కట్టేవారు. క్రీస్తు భూలోకయాత్ర ముగించే రోజుల్లో మీరు భూదిగంతాల వరకు సాక్షులై యండాలన్ని ఆజ్ఞను పాటించాలని ఆసక్తినాలోకల్గింది.

పాత నిబంధనల ప్రవక్తలు యోషయ, యిర్మియా, యెహేజ్కేలు ఇంకా మొదలుగు వారు క్రీస్తురాకడ గూర్చి తెల్పారు. క్రీస్తు దేవుని కుమారునిగా భూలోకానికి విచ్చేసి, ప్రతివ్యక్తి పాపములను విమోచించుటకై సిలువలో మరణించుట వాస్తవమైన సత్యమని నమ్మిన అనుభవం అందరిలో చెప్పాలని నాకోరిక హింధూ నమ్మకంలో పాపవిమోచనకై మేకలు, గొర్రెల రక్తము బలిగా ఇస్తారు. అయితే క్రీస్తు దీనుడిగా పశువులపాకలో పుట్టి 33.5 సంవత్సరాలు జీవించి సిలువలో మనకై మరణించి తిరిగిలేచారు. నిత్యజీవాన్ని యివ్వడానికి

త్వరలో రానైయున్నారు. ఈసత్యాలన్నీ తెలియనివారికి తెల్పాలి.

**క్రీస్తుసేవకై సిద్ధపాటు**

మోషె జీవితంలో గొప్పరాజ పదవిని వదలి తన ప్రజలతో జీవించాలని సర్వం వదిలిపెట్టాడు. నేను నా ఉద్యోగాన్ని క్రీస్తు పరిచర్య కొరకై వదలి ప్రజల మధ్యకు వెళ్ళి సేవ చేయాలని నిర్ణయించుచుకున్నాను, క్రీస్తు ప్రతి సమస్యలనుండి విడిపించగలరనియు, వ్యాధి బాధలు స్వస్థతపర్చుననియు శాంతి ఆనందంతో జీవితాన్ని ప్రభావితం చేయగలరని నా ఉద్యోగము వదిలి పెట్టుటలో నా జీవితంలో గల ఆశయాన్ని అందరూ గ్రహించాలని నా ఆకాంక్ష. నాభార్య శ్రావ్యంగా దేవుని గూర్చి పాడగలరు. నేను క్రీస్తు రక్షకుడని అనుభవాలతో చెప్పగలను ఎందుకీ గొప్ప పదవిగల ఉద్యోగాన్ని వదలి పెట్టానో మీరు ఖమ్మం ప్రాంతంలో కనుక్కోని క్రీస్తునన్నేరీతిగా రక్షణానుభవంలో నడిపిస్తున్నారో తెలిసికోవాలనినామనవి.

నాయీ నిర్ణయము గూర్చి తెలిసుకొని నా స్వకీయులంతా చాల హేళన చేయుట కారంభించారు. ఎందుకు త్వరపడి ఉద్యోగాన్ని వదులుకొని సేవ చేయలా అని విమర్శిస్తున్నారు. నేను నా కుటుంబము క్రీస్తుప్రేమ మమ్మూలను బలవంతం చేయుచుండగా నమ్మకంగా ఆయన ప్రేమకు సాక్షులముగా అనేక జీవితాలను క్రీస్తు సిలువ యొద్దకు నడిపించి అన్యదేవతలు జీవము లేనివి గనుక జీవముగల క్రీస్తు నేనేమార్గము సత్యము జీవమని తేల్పారు. ఆయన చూపిన మార్గములో మీరు ప్రయాణించాలని హెచ్చరించుటకై సేవకు సిద్ధపడ్డాను. నాకొరకు నాకుటుంబము కొరకు మీరంతా ప్రార్థించండి. నిత్యనరకము నుండి రక్షింపబడి నిత్య జీవాన్ని కోరండి మీ అందరినీ దేవుడు నిత్యమూ కాపాడుగాక ఆమెన్. ప్రతిచోట నీసాక్షిగా ప్రభువా నేనుండు నట్లు, ఆత్మాభిషేకము నిమ్మా ఆత్మీయ రూపుండా, హల్లెలూయా ......

# ప్రేమించి నన్ను వెదికిన క్రీస్తు ప్రీతిలో నన్ను రక్షించారు ప్రీతిలో నన్ను రక్షించారు.

**పీటర్ అక్బర్ / బెంగుళూరు, ముంబాయ్.**



రోమా 10: 20 "నేను వెదకని వారికి నేను దొరకితెని నన్ను విచారింపనివారికి ప్రత్యక్షమైతిని."

**నాకుటుంబంతో పరిచయాలు :**

ప్రభువు కృపను బట్టి నేను మీకు నాసాక్ష్యాన్ని అందించగల్గుటకు ఆనందిస్తున్నాను. నాపేరు పీటరు అక్బర్ నేను సనాతన ఆచారాలు నిష్టగా పాటించుకుటుంబములో జన్మించాను. నాతండ్రి పేరు ఖాజ్ మొహినుద్దీన్, తల్లి నవీన్‌బీ, నేను వీరికి కల్గిన ఆరవ సంతానము కాగా నాకు ముగ్గురు సోదరీలు, ఇద్దరు సోదరులున్నారు. ఇస్లాము మత సాంప్రదాయాలను చాల భక్తిలో ఆచరించేవారము. నాతండ్రి రైల్వేలో ఇంజను డ్రైవరుగా పనిచేసేవారు తల్లి యింటిపనులను నిర్వహించేది. ఖురాను నెర్పే ఉపాధ్యాయునిగా నుండేది. తండ్రి మాత్రము ముస్లిం వారి మతములో పెద్దగాఉండేవారు. ఇస్లాము మత ధర్మాలను అతిశ్రద్ధగా పాటించువారైనందున మా సంతానము కూడా వారిని అనుకరించి భక్తితో పెరిగాము మా ఇస్లాము భక్తితప్ప వేరే మతం గూర్చి మేము ఎన్నడూ పట్టించుకోలేదు.

**క్రీస్తు స్వరము వినుట :**

నా అన్నయ్య పేరు ముస్తాఫా నాకు ముగ్గురు అక్కలున్నారు. మా అన్నయ్యకు ప్రప్రథముగా క్రీస్తు స్వరం వినే భాగ్యం కల్గింది. ఒకరోజు మా అన్నయ్య రోడ్డుపై నడుస్తూవుండగా పెద్దస్వరంతో ముస్తాఫా అని రెండుసార్లు పిలిచిన శబ్ధము విన్పించింది. "ఇదిగో ముస్తాఫా నన్నుచూడు నేను నీ ప్రభువై దేవుడను" వెంటనే చుట్టూ పరికించి చూచాడు. ఆ తర్వాత పైనుండి వస్తున్న స్వరముగా గ్రహించాడు. ఏమిజరుగుచున్నదని గ్రహించేసరికి ఆక్షణంలో ఏదో అదృశ్యశక్తి తనను ఆవరించునట్లు అనుభవం కల్గింది. కరెంటు తాకిన భావం కల్గింది.

తెలియకనే ఆశక్తి ప్రభావం మాఅన్నను నడిపించి తీసుకుని వెళ్ళి ఒక క్రైస్తవ బృందము ఉజ్జీవసభలను నిర్వహించే స్థలము దగ్గరకు చేర్చింది. ఒక క్రైస్తవ విశ్వాసి క్రీస్తును గూర్చి ప్రసంగించుట మాఅన్నయ్య గుర్తించాడు. ఆ సందేశము తెలియనిరీతిగా అన్నయ్యకు అర్థమగుట కారంభించింది. తనకు రోడ్డుమీద పేరు పెట్టి పిలిచిన స్వరం క్రీస్తు అని జ్ఞానోదయమైంది. ఆ క్రీస్తు గూర్చి సందేశము చెప్తున్నారని గ్రహించాడు. ఈ క్రీస్తే నిజమైన దేవుడు, సజీవుడు మాములు వ్యక్తివలె మాట్లాడగల శక్తివంతుడని ఆశ్చర్యపడ్డాడు. ఆ క్షణంలో ఈ క్రీస్తునే నమ్మాలి. ఆరాధించి వెంబడించాలన్న నిర్ణయము కల్గింది. ఆసక్తిగా వాక్యము విన్నాడు రక్షణ ఉచితమైనది, విలువైనది దేవుని కృపవల్ల మాత్రమె లభిస్తుందని క్రీస్తు ఆహ్వానాన్ని అంగీకరించి వెంటనె ఆయనను స్వంత రక్షకునిగా స్వీకరించి మారుమనస్సును పొందాడు.

ముస్లిము మతంలో క్రీస్తును దేవుడైన అల్లా కుమారుడని నమ్మలేము, అల్లాకు కొడుకులేడు, ఖురాను ఆధారంగా యేసుక్రీస్తు ఒక ప్రవక్త అని నమ్మాము. క్రీస్తు సిలువ మరణం పొందాడనేది మేము నమ్మలేము. సిలువ అనుభవానికి ముందే అల్లా ప్రవక్తగా పరలోకానికి వెళ్ళిపోయాడని నమ్ముతాము. క్రైస్తవులు మాత్రమే క్రీస్తు సిలువ మరణపునరుద్ధానములను నమ్మి క్రీస్తును వెంబడిస్తారు. మరొక ముస్లీం ప్రజల నమ్మకమేమనగా అల్లాద్వారా మారిన యేసును పోలిన వ్యక్తి మరణించి వున్నాడని నమ్మకము క్రైస్తవులు బైబీలును మర్చారని మా అపోహ, ముస్లీముల అల్లా ప్రతినిధి మహమద్ ప్రపంచమంతటి కొరకు వస్తాడనే నిరీక్షణ. మహమద్‌ను మాత్రము నమ్మాలనేది మా దృడ విశ్వాసము క్రీస్తు మాత్రమే నిజరక్షకుడని మా కుటుంబము క్రమంగా నమ్ముట ఒక అద్భుతమే.

**మా యింటివారి నిరసన :**

మా అన్నయ్య ముస్తాఫా ముందుగా క్రీస్తును నమ్ముట చూచి మాయింటి వారందరికీ చాల ఆగ్రహము కల్గింది. మా తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు, స్నేహితులు పట్టలేని కోపంతో బాధపడ్డారు. మా మత గ్రంథమైన ఖురానును దిక్కరించి, మా ఆచారక్రమాలు కించపర్చుట సహించరాని నేరంగా భావించారు. మా అన్నయ్య జీవిత విధానాన్ని గమనించగా క్రీస్తును నమ్మి ఆయన నామములో ప్రార్థించుతీరు. ఆ శక్తికి అద్భుతాలు గొప్పగా సంభవించుట మరింత

ఆశ్చర్యానికి గురిచేసింది. అన్నయ్య క్రీస్తును ప్రార్థించగా కేన్సరు రోగులు బాగవుట, గడ్డలు మాయమగుట, గ్రుడ్డివారు చూచుట, కుంటివారు నడుచుట, దయ్యము పట్టినవారు విడుదల పొందుట స్వయంగా చూచారు.

మా బంధువులలో ఒక ఆంటీ మాయింటికి వచ్చారు. ఆమెకు రక్తస్రావ రోగముంది. ఆమె మా అమ్మను సహాయము కోరింది. ఎవరైనా పెద్ద డాక్టరుగారి వద్ద వైద్యం చేయించమని అమ్మను అడిగినందున మా అమ్మ స్వయంగా మా అన్న చేయు ప్రార్ధనలద్వారా స్వస్థత లభిస్తుందని గ్రహించి, అతి బలహీనస్థితిలోనున్న మా ఆంటీ కొరకు ప్రార్ధన చేయమని మా అన్నయ్యను కోరింది, మాఅన్నయ్య ప్రార్థించుటకు అంగీకరించాడు. అందరూ ఆసక్తితో గమనించే సమయంలో మా అన్నయ్య ఆంటీపై చేతులుంచి ప్రార్థించగానే ఆమె నేలపైకి ఒరిగిపోయింది. వెంటనె వింతగా స్వరము విన్పించింది. "నేను యీమెను వదిలిపెట్టి వెళ్ళను" అని పదే పదే పల్కింది. కేవలము సైతాను శక్తివలననే యీరోగము సంభవించినదని అర్ధమయింది. మా అన్న నోటినుండి  యేసునామము ఉచ్చరించగానే ఆ దయ్యాలు భయముతో వణకుచు చెవులు మూసికోనసాగాయి. ఆ దయ్యాలతో అన్నయ్య మాట్లాడారు. "మీరెవరు? అని దయ్యాలను ప్రశ్నించాడు. "ఆమె శత్రువుద్వారా పంపబడ్డాను. ఆమెను చంపాలని మా ప్రయత్నం" అని అన్నాయి.

ఈ వ్యాధి రూపంగా బాధిస్తున్న సైతాలను యేసునామంతో తక్షణము వదిలిపొమ్మని  ఆజ్ఞాపించగా వణుకుచు ఆమెను వదిలి వెళ్ళిపోతూ "నీవు చెప్పావని వెళ్ళిపోతానని మా అన్నతో చెప్పి నీప్రార్థన లేకపోతే మేము తప్పక ఈమెను చంపేసేవారమే అన్నాయి. కాసేపటికి మా ఆంటీ నేలమీద నుండి పైకిలేచింది. తనకు స్వస్థత లభించినట్లు తెల్పి, తెలియని శక్తి పొందానని తెల్పింది. నీకేమి జరిగిందో తెలిసిందా అంటూ మేము ప్రశ్నించగా నాకేమీ తెలియలేదని తెల్పింది. ఆమె ముఖంలో వింత కాంతి కన్పించగా, ఆనందంగా కన్పించింది. మాఅన్నయ్య విశ్వాసమును ప్రార్థనా జీవితము నన్ను ఆలోచింపజేసింది. యేసునామము చెప్పినంత మాత్రన దుర్మాతలు ఎట్లు పారిపోతాయి ? అనే ఆలోచన కల్గింది. ఏ యితర ప్రవక్తల పేర్లకీ శక్తి ఎందుకులేదు ? మహామద్ పేరున అద్భుతాలు ఎందుకు జరుగుట లేదు? యీ ప్రశ్నలు నాలో కల్గుట వల్ల యేసు గూర్చి ఎక్కువ తెలిసికోగోరాను.

క్రీస్తునామములో గలశక్తిని బట్టి క్రీస్తుఎవరో ఎట్టి జీవితము జీవించారో తెలిసికోవాలన్న తపన, ఆశ నాలోకల్గాయి, బైబీలు చదువుటను బట్టి తెలుసుకోగలననే నమ్మకంతో బైబీలు శ్రద్ధతో చదువుట ఆరంభించాను. (మార్కు 16:17) “నా నామము పేరున సైతానును వెళ్ళగొట్టగలరు సూచక క్రియలు అద్భుతాలు సంభవిస్తాయని” క్రీస్తు తెల్పారు. ఈ వాక్యము చదివి నేను గాఢంగా స్పందించాను. నా ఆత్మీయనేత్రాలు తెరువబడ్డాయి. 2000 సంవత్సరముల క్రితము క్రీస్తుమాటలు నేడు మా జీవితాల్లో అక్షర సత్యాలై నిలిచాయి. ఆయన చెప్పిన మాటలు జీవముగలవి ఆమాటలన్నిటి ఋజువులు కన్పించుట చూచిన నేను ఆశ్చర్యపడగా ఆనందించాను నాలో విశ్వాసానికి అంకురార్పణ జరిగింది. మాఅన్నయ్య నమ్మి వెంబడిస్తున్న క్రీస్తునే నేను నమ్మాలని నిర్ణయించుకోగల్గాను. క్రీస్తు పేరుపెట్టి పిలిచే దేవుడు అద్భుతాలు బైబీలులో చెప్పినట్లు చేయు అద్భుతకరుడు నేను నిజముగా విశ్వాసించాను.

క్రీస్తు చెప్పిన వాక్కులన్ని నమ్ముట ఆరంభించాను. నేనేమార్గము, సత్యము జీవము నేనే నిజమైన ద్రాక్షవల్లిని యిట్టి మాటలన్ని వినయంతో గౌరవముతో అంగీకరించాను. బైబీలు సజీవమైన గ్రంథమనుటకు సందేహములేదు. నాలో చెలరేగిన ప్రతి ప్రశ్నకు సందేహాలన్నిటికి బైబీలులో జవాబు ఉంది. ముస్లీము బోధనలకు బైబీలు బోధలకున్న వ్యత్యాసాన్ని గ్రహించాను. క్రీస్తే దేవుని కుమారుడని దేవుడు చాలా ప్రేమగలవాడని నమ్మాను. దేవునితో వ్యక్తిగతముగ మంచి సంబంధము కల్గియుండాలని, ప్రార్థన ద్వారా సహవాసంచేయుట ఆరంభించాను. క్రమంగా నా హృదయములోనున్న వెల్తిని పోగొట్టుకోసాగను. సర్వమానవాళిని ప్రేమించిన సృష్టికర్తను ఆయన ప్రణాళికను గ్రహించి లోకమును ఎంతో ప్రేమించి తనకుమారుని ఈ లోకానికి మరణించుటకై పంపారని పూర్తిగా గ్రహించాను. అందరూ నశించక నిత్యజీవం పొందాలని దేవుని చిత్తము. స్వంతక్రీయల ద్వారా ఏవ్యక్తి క్రీస్తును రక్షకునిగా అంగీకరించలేరుగాని రక్షణదేవునిగా కృపావరము. ఆయన మహిమార్ధము గొప్ప దీవెనను ప్రభువే ప్రసాదించారు. (ఫీలిప్పీ 1:8-11)

**బాప్తీస్మము, సేవ :**

నా రక్షణానుభవం తర్వాత 1998వ సంవత్సరము డిసెంబరు 24వ తెదీ యేసు నామములో బాప్తీస్మము తీసికొని, క్రీస్తు సంఘములో క్రీస్తువిశ్వాసిగా

సంఘ సభ్యుడయ్యాను. నాకు కూడ మా అన్నయ్యవలె క్రీస్తును ప్రకటించాలన్న తపన ఆరంభమయింది. నశించు ఆత్మల పట్ల భారము కల్గింది. నేను ఒక మల్టీనేషనల్ కంపెనీలో ఉద్యోగము చేసేవాడిని దానిని విడిచిపెట్టి సేవ చేయదాలచాను. నాసేవ ఆరంభము నుండి జీవితాంతం వరకు నమ్మకమైన దైవసేవకునిగా జీవించాలనే దృఢ నిశ్చయతతో నిలిచాను. మా అన్న అప్పటికే క్రీస్తు స్వరం ద్వారా పేరుపెట్టి పిలిచిన దేవుని వెంబడించి సేవ చేయురీతి నలుమూలలా విస్తరించినందున నేను ఆయనతో చేయికలుపగా యిద్దరమూ దేవుని సేవలో కొనసాగాము. మా కుటుంబములో మేమిద్దరము ముస్లీము మతాన్ని వ్యతిరేఖించి చేస్తున్న సేవను మా తల్లిదండ్రులు నిరసించి మాపై తీవ్రంగా కోప పడేవారు అవమానంగా భావించి బాధపడేవారు.

(అపో 16:14) మేమిద్దరము చాలా భారంతో మా కుటుంబీకులు రక్షణార్థం కన్నీటితో ప్రార్థించగా లూదియా వలె ఒక్కోక్కరి హృదయాలు తెరపబడసాగాయి. ముస్లీం మతస్తులైన బంధువులు స్నేహితులు మమ్ములను వెలివేసారు. క్రీస్తుకొరకు హింసలనుభవించుట ధన్యతగా భావించేవారము. మమ్ములను కొందరు చంపాలని బెదిరించేవారు, ప్రస్తుతము మేము సహించు బాధలు సహించబోవుశ్రమలు క్రీస్తుమాకై సిలువపైపడిన శ్రమల ముందు ఎన్ని తగినవికావని తలస్తాము.

**మా తల్లి క్రీస్తును అంగీకరించుట :**

మేమున్న ప్రాంతములోనె సంఘము ఏర్పరచి సేవచేయుటకు ఆరంభించాము పరిసర గ్రామాల్లో కూడా క్రీస్తును గూర్చి ప్రకటించుట ఆరంభించాము. ఉజ్జీవ సభలను కూడా నిర్వహించాము. యేసు జీవితచరిత్రను ప్రకటించాలని ఫిల్మ్ ద్వారా అనేక ప్రాంతాలలో సువార్త చాటాము. అనేకులు క్రీస్తును అంగీకరించుట కారంభించారు. పరిసరాల కొండల్లో అడవిజాతివారు క్రీస్తు ప్రేమను కనుగొన్నారు. సంఘాభివృద్ధి కోనసాగింది. మా అమ్మ నన్ను, మా అన్నయ్యను మాసేవను గుర్తించి మా విశ్వాసాన్ని సవాలుచేస్తూ, మీరు నమ్మిన క్రీస్తును గూర్చిన సత్యాలు తెలుసుకోవాలని అడుగునా, నీవే ప్రార్థించి తెలిసికోమని తెల్పాము. ఆమె మౌనంగా ప్రార్థించగా, ప్రభువు ఆమె ఆత్మీయ నేత్రాలు తెరిచారు. సిలువలో రక్తసిక్తమైన వ్రేలాడే క్రీస్తును చూచింది. ఆయనే నిజమైన దేవుడని

ఆక్షణములోనె నమ్మింది. ఎంతోబాధ భరించిన క్రీస్తు నారక్షకుడని మాతో తెల్పింది. ఆమె విశ్వాసజీవితాన్ని చాల రహస్యంగా నిలిపింది. నాతండ్రి హింసిస్తాడేమో నన్న భయము వల్ల మౌనంగా క్రీస్తును వెంబడించుట కారంభించింది.

**మానాన్నగారు క్రీస్తును అంగీకరించుట :**

ఒక రోజు మానాన్న పనిచేసే సమయములో ఇంజను ఆగిపోయింది. ఏమైందోనని పరీక్షించు వేళలో కాలిపై ఏదో కీటకము కుట్టింది, పనుల భారంవల్ల పట్టించుకోలేదు.. అయితే ఆ రాత్రికాలు బాగావాచిపోయింది. ఇది బోదకాలు గనుక స్వస్థత అసాద్యమని డాక్టర్లు తెల్పారు. చాల కలవరము కల్గింది. మా బంధువుల్లో ఎవరికీ వ్యాధిలేదు. మానాన్నకే ఈ భయంకర వ్యాధి సోకిందని మేమంతా దుఃఖపడ్డాము. అంతలో మా నాన్న మాతో ఒకసవాలు చేశారు. “నాకీ కాలు పూర్తిగా స్వస్థత పొందినట్లయిన మీరు ప్రార్థించే దేవునినే నేను నమ్ముతాను, మీరు ప్రార్థించి ప్రయత్నించండి అని తెల్పారు. సరేనాన్న మేము నమ్మిన దేవుడు సకల వ్యాధులను స్వస్థత పర్చగల సమర్థుడు అని తెల్పి ప్రార్థించుట ఆరంభించాము. నూనెసీసాను పట్టుకొని ప్రార్థించి యేసురక్తముగా నమ్మిక్రమంగా కాలిపై వ్రాసి ప్రార్థించాలని హెచ్చరించాము. మా ప్రార్థనలను ఆలకించిన క్రీస్తు మానాన్నను కనికరించి కాలుపై వాపుపొరలుగా వ్రాలిక్రిందపడగా కాలులో స్వస్థత కల్గింది. ఈ అద్భుతము మానాన్నలో విశ్వాసానికి ఆరంభం కల్గింది. ఆశ్చర్యంతో ఆనందించారు. ఆయన కూడా ముస్లీమ్ మతంలో లేనిది, క్రీస్తులో గల ప్రత్యేకత గురించి క్రీస్తును నమ్మి ప్రార్థించి పాపాలన్నీ ఒప్పుకొని క్రీస్తును విశ్వసించి రక్షణానుభవం పొందిన వెంటనె బాప్తీస్మము తీసుకున్నారు. ఇంటిలో అందరము చాల విస్మయము చెంది వింతైన ప్రభువు కృపనుబట్టి చాల స్తుతించి దేవుని ఘనపర్చాము.

**కుటుంబములో అద్భుతాలు :**

మా యింటిలో మా తల్లిదండ్రుల విశ్వాసము క్రీస్తులో స్థిరమైనట్లు మా అక్కలు వారి భర్తలు గమనించి ఎక్కువ శ్రమలేనిరీతిగా వారు కుటుంబాలలో క్రీస్తును అంగీకరించారు. ఈ అద్భుతము నేను మా అన్న చేసిన కన్నీటి ప్రార్థనా విజ్ఞాపనలు ఫలితము మా సోదరుడు ప్రప్రథముగా మమ్ములను విమర్శించి

విసిగించిననూ క్రీస్తు కృపద్వారా నెమ్మదిగా అందరిలోనున్న వింతైన శాంతి, నెమ్మది సమాధానముగల ఆత్మఫలాల ఫలితంగా క్రీస్తును నమ్మి నేడు ఒక సంఘకాపరిగా అన్న ముస్తాఫావలె క్రీస్తు సేవను కొనసాగించుటలో మేము ధన్యులముగా నమ్మి క్రీస్తులో ఆనందిస్తున్నాము ఎందరో మా ముస్లీమ్ జాతివారు మమ్ములను చంపదలచి బెదిరించినను ప్రభువే మమ్ముకాపాడువారు క్రీస్తు మా కొరకు పొందిన శ్రమల ముందు మా శ్రమలన్నీ ఎన్న తగినవి కాదని నమ్ముతాము. నేను దేవుని సేవ చేయాలని ఆశించి పాస్టరు కోర్సుకై డివి నిటీలో ధియాలజీ కోర్సులో ప్రవేశించి ఆతర్వాత డాక్టరు ఆఫ్‌దియాలజీ చేస్తున్నాను. ముంబాయిలో ఈ కోర్సు చేస్తున్నాను. ఆ తర్వాత 2005లో నాభార్య సూసన్‌లో కలిసి సేవ ప్రారంభించాను.

క్రీస్తు కొరకు ముస్లీమ్ వారిని సంపాదించుట అనే సంస్థను ఆరంభించాము నేను చేయు పరిచర్యలో ప్రార్థించిననూ క్రీస్తు నంగీకరించుటకు వెనుకాడుచున్న వారి గూర్చి ఆలోచించగా రెండు ప్రముఖ కారణాలు తెలిసాయి. ముస్లీమ్ ప్రజలను ఎలా రక్షించుకోవాలో తెలియని అయోమయ స్థితియే కారణము రెండవది వీరి రక్షణ భారము మనకు లేదని సేవకులు తప్పించుకొనుచున్నాను. అందుకే అధికముగా ముస్లింవారు క్రీస్తును అందుకొనలేనివారిగా నున్నారు. నేను వెదకని వారికి నేను దొరికితిని అన్నమాట సరియైనదియే, నేను క్రీస్తుప్రేమ అనుభవించినందున క్రీస్తు ప్రేమ నన్ను ప్రేరేపించగా నాస్వకీయుల మధ్య చేసినసేవ ఫలభరితమై అందరూ రక్షింపబడుట మా భాగ్యమని దేవుని స్తుతించి కీర్తించుచున్నాము.

ప్రతి అవసరములో నున్న వారికి క్రీస్తే ప్రేమపాత్రుడని నిజమైన దేవుడని చాటి చెప్పాలన్న ప్రేమకల్గి స్తుతించి ఘనపర్చాలన్న తపన ఆరని మంటలా దహిస్తుంది. నాపరిచర్యలో ముస్లీమ్ ప్రజలను క్రీస్తుకే సంపూర్ణ మహిమ ఘనతగా చెందాలి. క్రీస్తు అత్యంత కృపగలవాడు. ఆయనకై సర్వదా స్తుతి మహిమ ఘనత యుగయుగములకు చెందాలి. ఆమెన్, హాల్లెలూయ ప్రేమించి నన్ను వెదకితివి ప్రీతిలో నన్ను రక్షించితివి పరిశుద్ధముగా జీవించుటకై పాపిని నను రక్షించితివి హల్లెలూయ – హల్లెలూయా అని పాడెదను, ఆనందముతో సాగెదము.

# మంచి గొర్రెల కాపరియగు క్రీస్తు నన్ను రక్షించి నడిపింస్తున్నారు

**నందిని / అమెరికా / హైదరాబాదు**



యిర్మియా 29:11 "నేను మిమ్ములను ఉద్దేశించిన సంగతులను నేనురుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధాన కరమైన ఉద్ధేశములేగాని హానికరమైనవి కావు"

**నా బాల్యము - పరిచయము**

నాపేరు నందిని. నేను హిందూ ఆచారాలు పాటించే కుటుంబములో జన్మించాను. అమ్మ, నాన్నలతో జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లాలో విద్యాభ్యాసము ఆరంభమయింది. ఒక అన్న తన 21 సంవత్సరములో చనిపోయాడు. నేను నా చెల్లి నేడు క్రీస్తు విశ్వాసులముగానున్నాను. నాకు బాల్యమునుండి క్రైస్తవులు ఆరాధించే క్రీస్తు గురించి తెలిసికోవాలనే ఆశ ఉండేది. మా ఆంటీ యింటిలో యేసు గొర్రెపిల్ల నెత్తుకొని నిలిచిన పటము, సిలువపై వ్రేలాడుచున్న పటాన్ని చూచేదాన్ని గంటల కొలది తదేక దృష్టితో ఆనిర్మలమైన ముఖాన్ని గమనించుట కిష్టపడేదాన్ని ఈ రీతిగా నాబాల్యము నుండి యేసును గూర్చిన జ్ఞాపకాలు నా హృదయంలో నిలిచియుండి సంవత్సరాలు గడిచిన 16వ యేట నేను కాకినాడలో పోలిటెక్నిక్ కాలేజీ హాస్టలులో ప్రవేశించాను. అది మొదటిసంవత్సరము విద్యాకాలములో మా హాస్టలులో నేనొక వింత దృశ్యాన్ని గమనించాను.

**క్రీస్తుతో పరిచయము :**

నేనున్న హాస్టలులో ఒక గదిలో కొందరు విద్యార్థులంతా చేరియుండగా వారి చేతిలో నల్లపుస్తకాలున్నాయి. అది బైబీలు గ్రంథమని తెలుసుకున్నాను. ఆక్షణములో వారి ఆసక్తితో వెంబడించాను. "మీరంతా ఏం చేస్తున్నారు?. అని ప్రశ్నించారు. మేమంతా యేసుక్రీస్తు గూర్చి బైబీలు చదివిమరింతగా తెలిసికొని ఆయనకు ప్రార్థనలు చేయుటలో కొంత సమయాన్ని గడుపుట కిష్టపడతాము.

అంటూ ఆనందంగా చెప్పారు. "నేను కూడా మీతో చేరుటకు అభ్యంతరమా?." అని అడుగగానే వారంతా ఆప్యాయంగా ఆహ్వానించారు. నేను క్రీస్తును గూర్చి మరెక్కువ వివరాలు తెలిసికోవాలని ఆశించగా నాతోటి స్నేహితురాల్ని ప్రాధేయపడి అడుగగా కొంత సమయము కేటాయించినాతో వివరంగా క్రీస్తు ఎవరు?. ఎందుకీ లోకంలోకి వచ్చారు?. ఎమి చెప్పారు?. ఏమి చేసారో యివన్నీ తెల్పింది. యెహాను 10వ అద్యాయములో నున్న మంచిమాటల్ని వివరించింది.

"గొఱ్ఱెలు పోవుద్వారము నేనే గొఱ్ఱెలకు మంచికాపరిని" (యోహాను 10:8)

ఈ క్రీస్తు సమృద్ధిజీవమునిచ్చువాడు. సైతాను దొంగ దోచుకొనువాడు అని అర్ధము చేసికోగల్గాను. ప్రభువు నన్ను తన బిడ్డగా చేసికోవాలని సంకల్పము కల్గియుండుట వల్ల నాలో క్రీస్తును ప్రేమించాలన్న తపన, ఆశ, కల్గించినందున నాకు చాల ఆతృతతో దేవుని నమ్మాలనిపించింది. నేను పూజించే దేవుళ్ళ గూర్చిన విషయాలకంటే క్రీస్తును గూర్చిన వివరాలు నన్ను తీవ్రంగా ఆకర్షించగా నేను ఒక పాపిననియు, నాకు రక్షణానుభవం కావాలనే జిజ్ఞాస చెలరేగగా ఎలా పశ్చాత్తాపపడి ప్రార్థించాలో తెలిసికోని క్రీస్తును వెంబడించాలనే కోరికతో ప్రార్థించగా ప్రభువు నాకు రక్షణ స్థిరతనిచ్చారు.

"యేసు ప్రభువుని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీహృదయము నందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును. నేను పొందిన రక్షణానుభావాన్ని గూర్చి నాలోనే దాచుకున్నాను. నాకు క్రీస్తునుగూర్చి చెప్పినవారిని బట్టి నిజదేవుని పరిచయము చేసిన క్రీస్తు విశ్వాసులను బట్టి దేవునికి కృతజ్ఞత కల్గియుంటాను.

ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించు వారి పాదములెంతో సుందరమైనవి. 1991 - 94వ సంవత్సరకాలములో డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులో చేరుటకు విజయవాడ సిద్దార్ధ కాలేజీలో జాయిన్ అయ్యాను. బాల్యంలో జగ్గయ్యపేటలో నుండగా పెంతుకోస్తు అనుభవంలో ఆత్మీయంగా బేతస్త సహవాసంలో దేవుని ప్రేమలో ఆత్మీయ అనుభావాన్ని పొందాను. విజయవాడలోని శ్రీమతి యార్లగడ్డ సీతారత్నంగారి సహవాసంలో దైవవాక్య ద్యానం ప్రార్ధనలో గడిపేదాన్ని మంచి విశ్వాసులు పరిచయమయ్యారు. వారి ఆప్యాయతలో

ఆనందపడేదాన్ని యిర్మీయాలో వాక్యము నన్ను బలపర్చింది. ప్రభువు దర్శనాల ద్వారా నాకు బోధించేవారు. "నాకు మొఱ్ఱపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూడమైన సంగతులను తెలియజేసెదను. నాకు తెలిసిన భక్తుల సహవాసంలో ప్రవచనాత్మకంగా కూడా ప్రభువు నాకు సందేశాలనిచ్చి బలపర్చారు. "నందినీ, నేను నిన్ను ఎన్నుకున్నాను, భయపడకు వాక్యం ద్వారా నీతో మాట్లాడగలను".

(యిర్మీయా 29:11,13) "నేను మిమ్ములను గూర్చిన ఉద్దేశించిన సంగతులను నేనిరుగుదనును రాబోవుకాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అని సమాధానకరమైన ఉద్ధేశములేగాని, హానికరమైనవి కావు. మీరు నన్ను వెదికిన యెడల పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు". ప్రభువు ఆయన మెల్లని స్వరంలో నాతో మాట్లాడారు. "దీని అంతము మేలు మేలు" నాచదువులో కొంత కలవరము కల్గింది. నేను ఇంజనీరింగు చివరి సంవత్సరము చదివే రోజుల్లో నాకు నాభవిష్యత్తును గూర్చిన ఆంధోళన ఆరంభమైంది. నేను హృదయభారంతో మొఱ్ఱపెట్టసాగాను ప్రభువా, నా భవిష్యత్తు గూర్చి మీరేమి  చేయతలంచుచున్నారు?. నాతల్లిదండ్రులు తప్పక క్రీస్తును అంగీకరించని హిందుమతస్తుని నాకు భర్తగాతెస్తారు. నేను నీ బిడ్డగా నీ ప్రేమలో ఆనందిస్తూ యీ క్రొత్త అనుభవాలలో ఏరీతిగా రాజీపడి జీవించాలి?. నాకు తెలిసిన దైవజనురాలిని చేరి ప్రార్ధనద్వారా ప్రవచనము చెప్పుట ద్వారా నేను నా భవిష్యత్తు తెలుసుకోవాలని ఆశించి ప్రార్ధించాను.

"అమ్మా, నందినీ నీవు భయపడవద్దు. నేను నీకు తోడుగా ఉంటాను. నేను నీకు మంచి భర్తను సిద్ధపరిచివుంచాను. నిన్ను విడువను ఎడబాయను. (హెబ్రీ 13:5) నేను విద్యాభ్యాసమయములో 1986లోనె క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. క్రీస్తు ప్రేమతో ప్రార్ధన, వాక్యము, పరిశుద్ధాత్మ నడిపింపు, సహవాసం ద్వారా ఆత్మీయాభివృద్ధి పొంది 1995లో వివాహానికి నాతల్లిదండ్రులు అంగీకారానికి  తలవంచాను.

**వివాహనుభవం - క్రొత్త అనుభవాలు :**

నేను నా కాబోయే భర్తను ప్రప్రథమంగా చూచిన వెంటనె పరిశుద్ధాత్మ నాతో సూటిగా మాట్లాడారు. "ఈయనే నేను నీకొరకు సిద్ధపరిచిన భర్త గనుక

విధేయతతో స్వీకరించు. నీవు భవిష్యత్తులో కొన్ని శ్రమలు, బాధలు ఎదుర్కోనవలసియుంటుంది. ప్రభువే నాకు కావలసిన అనుభవాలను అందిస్తున్నందున ఏమాత్రము సందేహపడక తలవంచి అంగీకరించాను. 1995లో వివాహనంతరము 1998లో అమెరికా ఆనందంగా ప్రవేశించాము. అమెరికాలో కాలిఫోర్నియా చేరాము. కొంతకాలము జీవితం ఆనందంగా సాగింది 2006 నుండి 2010 సంవత్సరము వరకు అమెరికా జీవితంలో నాకు ప్రభువు చెప్పిన రీతిగా వింతైన కష్టాలనెదుర్కోన్నాను.

**అమెరికాలో క్రీస్తు నేర్పిన పాఠాలు :**

వేము అమెరికాలో జీవించినను ఎవరితో కలిసేవారం కాదు. వంశపారంపర్యంగా వస్తున్న ఏకాగ్రత కొన్ని దోషఫలితాలు నాభర్తలో కన్పిస్తూ ఏకాగ్రత కోల్పోయి ఎవరినీ నమ్మలేని స్థితిలో అస్థిరత కల్గి ఉండేవారు. స్వతహాగా మంచి హృదయంగల భర్తను ఎంతో ఓర్పు నేర్పుతో నేను ఇంజనీరుగా సమర్ధత కల్గి ఉద్యోగము చేయగల్గిననూ నాభర్త కోరికను మన్నించి ఆయనకులోబడి క్రీస్తు ఆదేశించినట్లుగా పౌలు బోధను గౌరివించాను.

"ఓ స్త్రీ నీ భర్తను రక్షించెదవేమో ! నీకేమి తెలియును?. " (కొరింథి 7:16)

నావివాహ జీవితంలో నేను ఎదుర్కోన్న శ్రమలలో దేవుని వాగ్ధానాలు నన్ను నిలబెట్టాయి. "భయపడకుము నేను నిన్ను పేరు పెట్టి పిలిచియున్నాను. నీవు జలములలో బడి దాటునపుడు అని నీమీదపొల్లిపారవు. నీవు అగ్ని మద్యను నడుచున్నప్పుడు కాలిపోవు జ్వాలలు నిన్ను కాల్చలేవు?.

**ప్రభుదర్శన అనుభవాలు :**

నా అమెరికా జీవితంలో నాభర్త ఉద్యోగం చేసే సమయంలో బైబీలు సందేశాలను టి.విలో వినేదాన్ని జాయిన్ మేయరుగారిచ్చే ధైర్యం గల బైబీలు సందేశాలన్నీ నన్ను నిలబెట్టాయి. కీర్తనలు 37 నా జీవితాన్ని ప్రభావితం చేసాయి. ఒకసారి నీళ్ళబావిని చూపించారు. ఆ నీరు చాల తేటగా ఉంది. దానిలోనికి ఒక బకెట్టు వేసి నీరు తోడుకో దలిచాను దేవుడు మరలా యెషయా 12 అధ్యాయంలో మాట్లాడారు.

యెషయా12:23 యెహోవాయె నాబలము ఆయనే నా కీర్తనస్పదము ఆయనే నా రక్షణాధారమాయెను కావున మీరు ఆనందపడి రక్షణాధారమైన బావులోనుండి నీళ్ళు చేదుకొందురు. జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి" క్రీస్తు నమ్మదగిన రక్షకుడై నన్ను ఏడు బాధలనుండి తప్పించి రక్షించారు. దుష్టశక్తుల ప్రభావము నా భర్తను వెంటాడేది. కాని నాలో క్రీస్తుదాచిన అదృశ్యశక్తి ప్రభావం ద్వారా వాటిని దూరపర్చుకొనగా నెమ్మది పొందారు. 2010వ సంవత్సరములో నాభర్త ఒక భయంకర కారు ప్రమాదాన్ని ఎదుర్కొన్నారు. ఆరోజుల్లో మేము వర్జీనియాలో వుండేవారము. రెండుకార్లు ఢీకొనగా సంభవించిన ప్రమాదంలో కారు చాలా పాడయ్యాయి తుక్కుగా మారిననూ నాభర్తను ప్రభువే రక్షించారు.

కీర్తన 34:7,8 "యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టూ ఆయన దూత కావలియుండి వారిని రక్షించును. ఆయనను ఆశ్రయించునరుడు ధన్యుడు" నా భర్తను దేవుడే రక్షించారు. ఆయన శరీరములో చిన్న గీతకూడ లేదు. మేము అమెరికాలో నున్న రోజుల్లో కొన్ని దర్శనాలు నాకుకల్గాయి. గతంలో నాపెండ్లి 14వ తేదీ జరుగునున్న సమయంలో నాకొక దర్శనము కల్గింది. ఒక గదిలో ఒక నల్లకుక్క ఉంది. ఆతలుపుతీయగానే బంధించబడియుండగా నేను తలుపుతీయగా వేగంగా నాపైకి వచ్చింది. హానిచేయునని భావించగా నన్ను తాకుచు ఆప్యాయంగా నాకుటచూచాను మేలు జాతికుక్కలు కొన్ని వేగంగా నాపైకివచ్చాయి. అవి నాపాదాల దగ్గర చాల మాలిమి చేయబడి తర్ఫీదు నొందిన రీతిగా నన్ను హానిచేయక నాలుకతో నాకుట నన్ను ఆశ్చర్యపరిచింది. నాకు దర్శనముల కర్ధము చెప్పుటకు నాకు తెలిసిన దైవజనులను సంప్రదించుట పరిపాటి.

ప్రకటన 2:8 "నీ శ్రమను నేనెరుగుదును తాము యాదులమని చెప్పు కొనుచు యాదులు కాక సాతను సమాజపువారి వలన నీకు కలుగు దూషణ నేనెరుగుదును. నీవు పొందబోవు శ్రమలకు భయపడకుము యీ వాక్యము ఆధారముగా నన్ను బాధించువారుంటారని భయము చెందనవసరము లేదు వారంతా తగ్గించుకొని నన్ను ప్రేమించగలరని నా నమ్మిక మరొక సందర్భములో నాకు అర్ధవంతమైన దర్శనము కల్గింది. పాములు నివసించే కలుగులోనుండి నల్లని పొడవైన కట్లపాము నన్ను చేరి మంచము ఎక్కి నాచేతుల్ని బంధించింది.

నేను తత్తరపడి సులభముగా నులిపి వదిలించు కోగల్గాను. పాము కాటువల్ల గాటులు ఏమీ కన్పించలేదు. ప్రార్థనాపరుడైన పాస్టరుగార్కి తెలియజేయగా బైబీలు గ్రంథములో పౌలు భక్తుడు పాము విషసర్పము అతని చుట్టూకొనగా హానికల్గునని భయపడ్డాడు. అద్వీపవాసులు ఆశ్చర్యపడురీతిగా పౌలు, ఆవిష జంతువును అగ్నిలో జాడించివేయగా యేహానియు పొందలేదు. ఈ అద్భుతమును నాపట్ల దర్శనములో చూపిన భావమును బట్టి దేవునికృప పౌలుపట్ల నుండిన రీతిగా నన్ను క్రీస్తు దీవించగలరని నమ్మి ప్రభువను స్తుతించాను.

ఆరోజుల్లో ప్రభువునాతో ఆత్మతో మాట్లాడారు. ఏడు బాధలలో నిన్ను కాపాడగలను. ఏహాని నన్ను చేరదు. ప్రభువు మహాకృపవల్ల మేము అమెరికా నుండి తిరిగివచ్చి హైదరాబాదు చేరిన తర్వాత ఆగష్టు 2010 నుండి నాభర్త ఉ ద్యోగము గూర్చి బిడ్డల విద్యాభ్యాసము చింతించి ప్రార్థించాను. ప్రభువు మాకు అభయమిచ్చారు.

**హైదరాబాదులో ఆశీర్వాదాలు :**

(యెహాను 14: 1-5) "మీ హృదయాన్ని కలవర పడనీయకు" నీన్ను, నీభర్తను, నీబిడ్డలను నేను ఆశీర్వదించగలను. ప్రభువు మాట నెరవేచ్చు నమ్మకస్తుడు గనుక నా బిడ్డలు నేడు 15 సంవత్సరములు, 12 సంవత్సరముల వయస్సు కల్గి విద్యారంగములో అతి ఘనమైన ప్రగతిని సాధిస్తున్నారు. నాభర్త అమెరికాలో స్థిరుడుగా లేని స్థితిలో హైదరాబాదు చేరి డాక్టర్లను సంప్రదించగా ఉద్యోగము చేయలేరని నిరుత్సాహ పరచగా, ప్రార్థనా శక్తి ద్వారా ఆయన సంపూర్ణ ఆరోగ్యముతో నిలిచారు.

ఒక్క నెల కాలములో ప్రశాంతతగల మనస్సుతో మంచి ఆరోగ్యంతో మేనేజరు స్థానంలో సమర్థత గల ఉద్యోగము చేస్తున్నారు. హల్లెలూయ మంచి జీతముగల ఉద్యోగము చేయుట ప్రభువు నాపట్ల వివాహ సమయంలో చేసిన వాగ్దానము నెరవేరుటగా తలంచి ప్రభువునకు కృతజ్ఞత చెల్లిస్తాను. సంపూర్ణంగా క్రీస్తు ప్రేమకు సాక్షిగా దేవుడు నిలుపగలడని నాదృఢ నమ్మిక. నాకు ఏదైనా పరిశుద్ధాత్మ సంఘము దొరుకు ధన్యతకై ప్రార్థించగా, ఒక ఉదయకాలంలో 3గంటల సమయంలో యెహోవాయిరే సంస్థ బోర్డును చూపించారు. ఆస్థలానికి నేను వెళ్ళి దర్శించాను. ఆ సంఘంలో నున్న ప్రార్థన చేయు విజ్ఞాపన కర్తగా

నమోదుచేసి సభ్యురాల్నిగా చేర్చుకున్నారు. డాక్టరు రెవరెండు అనుపమ సాల్‌మన్‌గారి నిర్వహణలో కంప్యూటరు ఉద్యోగాన్నిచ్చారు. నాయీ స్వీయ సాక్ష్యానుభావాలన్నీ నా విశ్వాస జీవితానికి సత్ఫలితాలే మా ఆత్మీయ జీవితాభివృద్ధికై ప్రార్థించమనవి. ప్రభువా నేను నిన్ను నమ్మి నిన్నాశ్రయించినాను. నరులేమి చేయగలరు, భయమేమిలేదు నాకు హల్లెలూయ.

## ప్రేమ ద్వారా భర్తను రక్షించుకోగల ప్రార్థనాత్మ నాకిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు

**పుష్ప/ విజయ్‌కుమార్**



"ఓస్త్రీ నీభర్తను రక్షించు కొనెదవేమో!"
(కొరింధి 7:16)

**పరిచయము :**

నాబాల్యమంతా గుంటూరు ప్రాంతములో గడిచింది. భక్తిగల సహవాసంలో క్రీస్తును ప్రేమించుట నేర్చుకున్నాను. లేవెన్స్ ఎవాంజిలికల్ ఫెలోషిప్ సహవాసంలో క్రీస్తును ప్రేమను రుచిచూచి ఎరిగాను. దేవుడంటే చాల ఆశ, ఆసక్తి ఉండేది. బైబీలు గ్రంథంలో అత్యాసక్తితో ప్రార్థించి గొప్ప ఫలితాల్ని పొందిన ఏలియా జీవితం నాకాదర్శంగా ఉండేది. యవ్వనంలో తల్లిదండ్రుల ఆశయం మేరకు మేనరికము బావగారిని వివాహం చేసికున్నాను. మాఅత్తగారు మామగారు జమ్మలమడుగు ప్రాంతం, రాయలసీమలో పేరున్న డాక్టర్లుగా మంచి హోదా, అంతస్తుగల కుటుంబములో మైఖేల్ విజయకుమార్‌గార్ని భర్తగా పొందాను. గుంటూరు ప్రాంత ప్రజలు ప్రశాంతగా వుంటారని రాయలసీమ ప్రజలు హృదయాలు రాళ్ళవంటివని నేను భ్రమపడేదాన్ని ఎందుకనగా నాభర్త రాతి హృదయంగలవాడై నా వివాహజీవితంలో బాధించేవారిగా ఉండేవారు. నా భక్తి జీవితంలో రాహాబు తనయింటి వారి రక్షణ సంపాదించు కోగల్గింది. ఎస్తెరు తన ప్రజలను ప్రార్థన ద్వారా రక్షించుకోగల్గింది.

సామెత 14:1 జ్ఞానము గలస్త్రీ తనయిల్లు కట్టుకొనును స్త్రీలు ఆత్మీయంగా యిల్లు కట్టుకోగలరు మగవారు భౌతికంగా యిల్లు, వసతి నివ్వగలరు స్త్రీయింటి వారందలి నడతలు గమనిస్తూవుండాలి. ఆత్మీయంగా భక్తితో స్త్రీ తనయింటిని రక్షించుకొని సంరక్షించుకొను బాధ్యత చాల వుందని, నాకు దేవునియందలి భయమువల్ల భక్తి వల్ల జ్ఞానము పొందగలమని చాల నమ్మకముండేది. అత్తగారి యింట్లో ఆస్తి అంతస్తు అన్ని భోగములుండేవి. ఏమిలోటులేదు నాకుటుంబములో అద్భుతాలు ఆశ్చర్యాలు దేవుడు చేసారు. నాప్రార్థన ఆలకించినందున నాభర్త 15 సంవత్సారాల క్రితమే మరణాన్ని తప్పించుటకొనుట వల్ల నేనీ అద్భుత సాక్షము మీతో పంచుకొను ధన్యత లభించింది. దేవునికి సన్నిహితంగా అబ్రహాము యాకోబు కుటుంబాలు జీవించాయి. మనము కూడా అట్లే దేవునికి సన్నిహితంగా జీవించగలమని నాఆశ.

నాకింత ఆర్థిక స్తోమత, అంతస్తుగల జీవితమున్ననూ, నిజమైన శాంతి సంతోషములు కరువయ్యేది. నాభర్త చెడు అలవాట్లకు బానిసగా త్రాగుడు, సిగరెట్లు, చెడు సాంగత్యాలు వల్ల భార్యగా నన్ను ప్రేమించేవారు కాదు. చాల భయపడేదాన్ని కొట్టి బెదిరించి బాధించేవారు. నాబిడ్డలను దూరంగా హాస్టలులో నుంచాను. నాకే అంతస్తు వద్దు ప్రభూ, కేవలము చెట్టుక్రింద జీవించగల ఆనందంగల బ్రతుకుకావాలి. అని ప్రార్థించేదాన్ని. నాబాధలేనాడు నా పుట్టింటా వానికి గాని, ఇరుగు పొరుగు వారితో సంప్రదించేదాన్ని కాదు. నన్ను దేవుని ప్రేమకు పరిచయము చేసిన దైవజనులతో ప్రార్థించమని చెప్పగా ఉత్తమమైన సలహాలనిచ్చి నన్ను ధైర్యపర్చి ఆదరించేవారు. "అమ్మా, నీకు పరిపూర్ణ రక్షణ, స్థిరతకావాలి. నీభర్త కోసం ప్రార్థించు నీవు నీభర్తకు సదాలోబడి జీవించు, అత్తమామలను గౌరవించి ప్రేమించు బాగా ప్రార్థన చేసికో" ఈ రీతిగా చెప్పిన భోధలన్నీ అక్షరాలా పాటించాను నేను నా భర్తను పూర్తిగా మార్చగలనని దృఢంగా నమ్మాను. నేను ఎంత ఎక్కువగా ప్రార్థిస్తే అంత ఎక్కువగా బాధపెట్టేవారు. ఈ బాధలన్నిటికీ తోడుగా రాజకీయల్లో నాభర్త చేరుట ద్వారా కత్తులు, తుపాకీలు, హత్యలు, గొడలన్నీ ఆరంభమయ్యాయి. శత్రువులు ఆరంభమయ్యారు.

బయట పనివుందని వెళ్ళిన భర్త తిరిగి వచ్చే వరకు ప్రార్థిస్తూ ఆయన సజీవంగా క్షేమంగా రావాలని కోరుకొనేదాన్ని. ప్రతిరోజు జీవమరణముల మధ్య

మా జీవితము గడిచేది. త్రాగుడు అలవాట్లు మరింత పెరిగాయి. పూర్తి సీసాలు ఖాళీ చేసేవారు. ఎమ్.ఎల్.ఎ. ఎన్నికలు, ఎన్నికల జోరు, శత్రువుల మరణాలు యివన్నీ నాజీవితంలో భాగంగా బాధకల్గించేది. లక్షల కొలది సొమ్ము ఖర్చు పెట్టవలసివచ్చేది. ప్రతి పరిస్థితిలో చాలిన దేవుడుగా నన్ను ఆదరించి ఇమ్మాను యేలుగా తోడుగా ఉండేవారు. నన్ను కూడా నెమ్మదిగా రాజకీయాలలో ప్రవేశాన్ని కల్గించారు. వాహనా లెక్కువయ్యాయి. నన్ను వెంటబెట్టుకుని పార్టీ ఎన్నికలకు మారు మూలగ్రామాలకు తిరగవలసి వచ్చేది. సర్పంచి ఎన్నికల సందర్భంలో ఒక గ్రామము నన్ను వెళ్ళమన్నారు. నాకసలు యిష్టముండేది కాదు. నేను వెళ్ళలంటే కొట్టి బాధించి నన్ను యింటి నుండి వెళ్ళగొడతారు అనే భయంతో ఒప్పుకున్నాను. నాతోపాటు అంగరక్షకులను పంపేవారు. ఒక సందర్భములో హైవేలో కారు ప్రయాణించు వేళలో ఏదో ప్రమాదమున్నదని గ్రహించి జీపు ఆపమని డ్రైవరుతో చెప్పగా కాల్పులు వెనకనుండి జరిగాయి. డ్రైవరు పారిపోయాడు. జీపు ఒరిగి పడిపోయింది అందరూ నన్ను వదిలి పారిపోయారు.

నేను నమ్మిన దేవుడిని ప్రార్థించాను. ఆపత్కాలములో ఆయన తన పర్ణశాలలో దాచువాడు, మొఱ్ఱపెట్టాలి అని తలంచి "ప్రభువా, నాపాపాలు క్షమించి నిరీక్షణ లేని స్థితిలో నున్న నన్ను రక్షించుము" అని ప్రార్థించాను. కొందరు నాగూర్చి ఎంక్వైరీ చేసి మైకిల్ విజయకుమార్‌గారి భార్యనని తెలుసుకున్నారు. నేను దాగివుండగా నాకోసం కోపంతో వెదికారు నా భర్త గతంలో చేసిన హానిని బట్టి పగతో నున్నారని గ్రహించాను. గతంలో శ్రీరాజశేఖరరెడ్డిగారు ఒక ఊరికి ఎమ్.ఎల్.ఎ. ఎలక్షన్స్ నిమిత్తము పంపగా అక్కడ సర్పంచిని నా భర్త హాత్య చేసి నందున తిరిగి ఎలక్షన్స్ జరుగుట వల్ల భయంకర వాతావరణము నెలకొంది. నాభర్త కళ్ళలో కారం జల్లారు నాభర్తను చంపాలని ప్రణాళికలో నుండగా అద్భుత రీతిగా నాప్రార్థనా ఫలితంగా ప్రభువే తప్పించారు. మరొకసారి శత్రువులు దాడిచేశారు. నాపై జరిపిన కాల్పులలో నాప్రక్కవారిద్దరూ చనిపోగా నేను గాయాలు లేకుండా సంరక్షింపబడుట గొప్పఅద్భుతము. "నీ మార్గములలో నిన్ను కాపాడుటకు లేన దూతలకు ఆజ్ఞాపించును". (కీర్తనలు 91:11)

ఆయన యందు భయ భక్తులు గలవారని చుట్టూ దూతకావలి యుండి రక్షించును. యిదేజరిగింది, నా పక్షంగా ప్రభువే యుద్ధం చేసి నన్ను రక్షించారు.

ఆక్షణంలో ఆ గొడవనెవరో ఆపారు. జీపుటైరు పగిలిపోయింది. మరొకజీపును అందించారు. కొందరు కేకలువేస్తూ గుంపుగా నిలిచారు, మరొక పర్యాయము ప్రభువా, దిక్కుతోచదు, నీవేనాకు దిక్కు దయతో రక్షించుడని ప్రార్థించాను. నాముందు నలుగురు  వ్యక్తులు నిలిచారు ఎవరీని నమ్మలేని స్థితిలో ఉన్నాను. నాతో వచ్చిన వారంతా భయంతో దాక్కున్నారు. ఎవరో క్రొత్తవ్యక్తులలో ఒకరు "అక్కా నేను జకర్యాను అని పిలిచాడు. నేనిన్నడూ వారిని చూచిన జ్ఞాపకంలేదు. నేను తేరుకొని ప్రక్కవూరు వెళ్ళాలని సైగ చేసాను. నాచీర ముళ్ళలో యిరుక్కుపోయింది. నాచేయిపట్టుకుని నీరున్నవాగు దాటించి, మావూరు తీసుకొని వెళ్తానక్కా అంటూ ఎంతో ఆప్యాయంగా ఆదరించాడు. తెలియకనె మాటల ద్వారా ఆతిద్యాన్ని ప్రభువే అందించారు. ఎంతో జాగ్రత్తగా క్రొత్త వ్యక్తులు ఆ ఊరికి నన్ను తోడుకొని పోగా ఆ ఊరు వారి ఆప్యాయత నేను మరువలేను. గొప్ప ప్రశాంతత ప్రభువునాకిచ్చిన నన్ను ఆనందంగా నిలిపారు. ఎన్నో శ్రమలు ఎదుర్కున్న స్థితి కేవలము నాభర్త దుష్టప్రవర్తన ఫలితముని నాకు పూర్తిగా తెలుసు. నేను ఎన్నడూ నాభర్తను అగౌరవపర్చి, వారి చర్యలకై విసుగుదలతో సణుగుకోని కోపగించుకొని  చింతించలేదు. చెంపమీద కొట్టిన వారికి రెండవ చెంప చూపాలి, శుత్రువునే ప్రేమించి వారికై ప్రార్థించాలనే బైబీలు సందేశాలన్ని నేను పాటించాను.

నేను సమయస్ఫూర్తిగా ప్రార్థించనిచో నేను నాభర్త మరణించేవారమని నాకు తెలుసు నాకునా భర్తకు తెలిసినవారు గొడవలలో మరణించగా మమ్ములను బ్రతికించుట దేవుని కృపయే. కేవలము విద్యావంతులైన అత్తమామలు గొప్ప ఆస్తి అంతస్థులలో రాజీపడి ప్రార్ధనా జీవితాన్ని నిర్లక్ష్యము చేసియుంటే మా జీవితాలు ఎన్నడో సమసిపోయేవి లోకస్తురాల వలె లోకాశలైన శరీరాశనేత్రాశ జీవపుడంభమున కతీకంగా జీవించే ఆత్మీయ పరిణితినిచ్చిన ప్రభువునకు, ఆత్మీయంగా అద్యాత్మిక లోతుల్లోకి నడిపించిన దైవజనుల పాదాలు సుందరములని దేవుని నిత్యము స్తుతిస్తాను.

లూకా 18:28 "మేము కలిగినది విడిచిపెట్టి నిన్ను వెంబడించితి మనగా దేవుని రాజ్యము నిమత్తము యింటినైనను భార్యనైనను అన్నదమ్ములనైనను తల్లిదండ్రులనెనను, పిల్లలనెనను విడిచిపెట్టి వాడెవడును ఇహాములో చాలరెట్లును పరమందు నిత్యజీవము పొందకపోడు".

ఈ లోకాన్ని ద్వేషిస్తూ పరలోక ప్రతిఫలాన్ని కోరుకున్నందున నాకు యిహలోకంలో గొప్పప్రార్థనా ఫలితంగా నాభర్తను యేసు నామములో రక్షించుకొని నేడు గొప్ప భక్తుడై సేవచేయుట నాభాగ్యము. కుటుంబపరంగా పరలోక భాగ్యాన్ని అందించగలరనే నిరీక్షణనిచ్చారు. నా మేనత్తగారైన కీ॥శే॥ దానియేలయ్యగారి భార్య దీవెనమ్మగారు, వారు విశ్వాసముతో బృందముతో నాభర్త రక్షణకై నిత్యము నాతోపాటు ప్రార్థించేవారు. మేము వారిని దర్శించినపుడు ఎన్నో హెచ్చరికలు చేయగా ప్రభువు ఆత్మ నాభర్తలో గణనీయమైన మార్పును తెచ్చింది. త్రాగుడు మానేసారు. దైవసేవకై పరిపూర్ణ సమర్పణ చేసికున్నారు.

1 కొరింథి 15 : 58 "మీ ప్రయాస ప్రభువు నందు వ్యర్థము కాదని ఎరిగి స్థిరులు కదలనివారై యుండి దేవుని కార్యాభివృద్ధియందు ఎల్లప్పుడు ఆసక్తులై యుండుడి" ఈ వాక్యభాగం నాకు ప్రీతిపాత్రము. ప్రభువునాలో ఆసక్తినిచ్చారు. నిలకడ, భక్తి జీవితానిచ్చారు. అందుచే నాప్రయాస వ్యర్థం కాలేదు. నాయీ అనుభవ సాక్షము అమెరికాలో కూడికలో చెప్పుధన్యత ప్రభువుయిచ్చారు.

నా సాక్షము నా భర్తగారైన శ్రీ మైఖేల్ విజయ కుమారిగారి సాక్షము సేకరించి మాకిచ్చిన గౌరవాన్ని బట్టి వారికి కృతజ్ఞత నేను నాయింటివారు యెహోవాను సేవిస్తామనే నినాదాన్ని నిజము చేయు ధన్యతనిచ్చిన క్రీస్తు కీర్తనీయుడు నాభర్తగారి సాక్షము బట్టి నేనెంతో ఆనందించి దేవుని మహిమపర్చు ధన్యతనిచ్చారు. ఇంత ప్రేమకు కారణము ఎరుగనైతిని నా ప్రభువా ఎంచతరమా నీప్రేమా సన్నుతించుచు సాగెదను ప్రాణమిచ్చితివి నేను నీవాడనో యేసువా హల్లెలూయా.

**నాభర్త శ్రీమైఖెల్ విజయకుమార్‌గారి సాక్షము బాంబులు పట్టిన చేయితో బైబిలు పట్టుకొను భాగ్యం కల్గింది. "మీ అపరాధములు చేతను పాపముల చేతను చచ్చిన వారైయుండగా ఆయన మమ్ములను క్రీస్తుతో కూడా బ్రతికించెను. (ఎఫెసి 2:1)**



నాపేరు మైఖెల్ విజయ కుమార్, నాభార్య పేరు పుష్ప – నాభార్య ఎల్.యి.ఎఫ్ సంస్థ వ్యవస్థాపకులైన కీ॥శే॥ దానియేలుగారి భార్య దీవెనమ్మగారు

మేనకోడలు కీ॥శే॥ రాజశేఖర్‌రెడ్డి గారి మేనత్తగారు నాతల్లి రత్నమ్మగారు ప్రముఖుల బంధుత్వములో మేనరికముగా వచ్చిన నాభార్య పుష్పను నేనాడూ సరిగా ప్రేమించలేదు సరికదా బాధించే వాడిని నాకు 26 సంవత్సరాల వయస్సు వచ్చు నాటికి అన్ని వ్యసనాలు వుండేవి. నాతల్లిదండ్రి డాక్టర్లుగా జమ్మలమడుగులో ఉన్నత స్థాయిలో జీవించారు. నాకు రాజకీయలపిచ్చి వుండేది. బాంబులు, కొడవలి, గొడ్డలి ఆయధాలలో క్రౌర్యము హింస, దుర్మార్గత అనే దుర్ఘంధములో నా యవ్వనాన్ని గడిపాను. లోకాశతో నేను ఉప్పొంగుచూ అస్థి అంతస్థూ స్థిరములని నమ్మాను. మార్గము తప్పాను. మనుషేచ్చలన్నీ స్థిరమనుచు మనసాక్షిని కొల్పోయాను. క్రైస్తవమతము నిమ్న జాతులకే పరిమితమనని భావించాను. రాజకీయాల మత్తులో హింసను అలవాటుగా పాలించి అనేకులను బాధించి కొందరి మరణానికి కారణమయ్యాను. అనేకులకు శత్రువుగా మారాను.

నా భార్య నాకు దేవుడిచ్చిన అపురూపవరమని గుర్తించని అంధుడనయ్యాను. నా భార్య నామరదలు వరుస అనేచులకన భావంతో క్రూరంగా హింసించి హీనపరచేవాడిని, బైబిలులోని సామెతలు 31లో నున్న గుణవతియైన భార్య ముత్యముకంటె అమూల్యమైన పెన్నిధిగా అందు వ్రాయబడిన అన్ని లక్షణాలకు సరిపడిన వ్యక్తిగా నేనీరోజు నిర్ణయముగా సాక్షమిస్తాను. ఆమె అచంచల భక్తి విశ్వాసము మానక ప్రార్థించే దివ్యశక్తిలో సహనమునకు మారుపేరుగా ప్రేమ ఆప్యాయతల నిధిగా నాకై నిత్యము ప్రార్థించేది నేనంటే తీవ్రంగా భయపడుచు చాటుగా పాము, త్రేళ్ళున్న ప్రాంతాలలో కూడా మోకరించి దీనంగా కన్నీటితో నాక్షేమంకై ప్రార్థించేది.

ఆమె నిరంతర ప్రార్థనలే మాకుటుంబానికి కంచెగా సంరక్షణనిచ్చాయి. మాపై నిత్యమూ పోలీసునిఘా ఉండేది. నాభార్య నాపై ఎన్నడూ కోపంతెచ్చుకోక నిర్మలమైన ప్రేమ కనపర్చే సపర్యలుచేసేది. ఒక పర్యాయము నాభార్యను చంపాలని నాపై పగను ఆమెపై చూపదలిచి బియ్యము డబ్బాలో బాంబునుంచిన శత్రువు పన్నాగాల్ని ప్రభువే పనిమనిషి ద్వారా బయటపెట్టి సంరక్షించారు. నిత్యము నాక్షేమము కోరుచూ నాఆత్మరక్షణకై ప్రార్థించేది. మాపై 60 లేదా 70సార్లు మరణగండం దాడి జరుగగా తప్పించారు. నేను నాపాపఫలితానికి ముషీరాబాద్ జైలుపాలయ్యాను.

నాలో విరక్తి, ఓటమి, అనారోగ్యం నాహృదయంలోవెళ్తి, శూన్యము నిరాశ ఆవరించాయి. నాజీవితంపై నాకే అసహ్యాత కల్గి ఆత్మహత్య ప్రయత్నం చేసాను. ఆద్భుతంగా ప్రభువు నాభార్య ప్రార్థనల ఫలితంగా తప్పించారు. నాభార్య మేనత్త దీవెనమ్మ నేడు జాషువా దానియేలుగారి తల్లి వారిబృంద విశ్వాసులతో నావిడుదల కొరకు నా ఆత్మీయ దౌర్భగ్యతకై పట్టుదలగా ప్రార్థించేవారు నాకు దేవుని ప్రేమ, క్షమతెల్పేవారు, బైబీలు వాగ్యభాగ్యాలు వివరించేవారు. నాపాపాలకై దేవుని పశ్చాత్తాపంతో ప్రార్థించమని ప్రాధేయపడేవారు. ప్రభుని ప్రేమ సౌలును పౌలుగా మార్చిన రీతిగా నన్ను తాగింది. నాగర్వపు జీవితంలో మనోనేత్రలు తెరవబడి నాపాపములను గ్రహించి కన్నీటిలో ఉపవాసంతో ప్రార్థించాను. క్రీస్తు నాకొరకై సిలువపొంది రక్తం చిందించగా ఆరక్తము ద్వారా పాపవిమోచన వుందని గ్రహించి రక్షణ స్థిరత పొందాను. వాక్యము నామారుమనస్సును బలపర్చింది.

“గ్రుడ్డివారి కన్నులు తెరచుటకు, బందింపబడిన వారిని విడిపించుటకు, నీతి విషయములో నీచేయిపట్టుకున్నాను” నిజముగా ప్రభువు నాచేయి పట్టి జిగటగల ఊబినుండి లేపి క్రీస్తనే బండపై నన్ను నిలబెట్టి నా అడుగులను స్థిరపరిచారు. (యెషయా 42 :6)

“పై నుండి శక్తి పొందు వరకు నిలిచి యుండాలనే వాక్యం ద్వారా నామార్గము నిర్ణయించారు. మూడురోజుల ఉపవాసదీక్షలో దేవుని మెల్లని స్వరం ద్వారా నిర్గమా కాండము 3 అని విన్నాను. (లూకా 24 : 29).

కన్నీటితో నాభార్య పుష్పను చేరి క్షమించమని అడిగాను చాల దుఃఖపర్చానని ఒప్పుకున్నాను. 1994 మార్చి 30వ తేదీ నాపాపలన్ని ఒప్పుకుంటూ గవర్నరుగార్కి లేఖ వ్రాసాను. “నేనును నీకు శిక్ష విధింపను” ఈ వాక్య భాగము నన్ను ధైర్యపరిచింది. (యెహాను 8:1) నా జీవితము క్రీస్తుకే అంకితము చేస్తూ సంపూర్ణ సువార్తికునిగా క్రీస్తే నిజరక్షకుడు హింసకరుడును హానికరుడనైన నన్ను క్షమియించిన దివ్యప్రేమను ప్రకటించుటకు నిశ్చయించుకున్నాను. తుపాకీ నుండి సువార్త వరకు అనే సినిమా తీసాను. నా జీవితాన్ని వివరిస్తూ ఒక పుస్తకాన్ని ప్రచురించి అనేక స్థలాలలో పంచిపెట్టాను.

“రాజకీయ శిధిలాల నుండి పరలోక భవనాలకు” ఈ పుస్తకము అనేక జీవితాలలో గణనీయమైన చైతన్యాన్ని కల్గించగా మారుమనస్సు పొందిన సాక్షాలు

మాకెంతో ఆనందాన్ని అందిచాయి. యింత గొప్ప అద్భుతము జరిగించిన ప్రభువుని స్తుతించి ఘనపర్చుచున్నాము. మా డ్రైవర్ సంపత్ రక్షణ మాకు ఆనందం కల్గించగా మణిపూర్ ఉగ్రవాదుల రక్షణ సాక్ష్యాలు ధ్వారా దేవునికి ఘనత కల్గింది. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనును. అంచునీ సువార్తను అంతటా చాటించుడీ.

॥ హల్లెలూయ ॥ ఆమెన్..

# క్రీస్తు వాక్యము పదునైన కత్తి వంటిదై నన్ను తాకింది

**క్రిస్టీ / హైదరాబాదు**



"మీరు నన్ను వెదికిన యెడల పూర్ణ మనస్సుతో నన్ను గూర్చి విచారణ చేసిన యెడల, మీరు నన్ను కనుగొందురు. నన్ను నేను మీకు కనపరుచుకొందును" ఇదే యెహోవా వాక్కు (యిర్మియా 29 :13)

**పరిచయము :**

నాపేరు క్రిస్టీ, హైదరాబాదులో క్యాథలిక్ మతంలో నున్న తల్లిదండ్రుల పెంపకంలో పెరిగాను. నేను నా సాక్షాన్ని మీతో పంచుకొనే ధన్యతనిచ్చిన క్రీస్తుకు కృతజ్ఞత చెల్లిస్తున్నాను. నిజరక్షకుని నిజారాధన గూర్చి తెలిసికున్నాను. సామాన్యంగా రాజులు, సైనికులు యుద్దాలతో శత్రువులను జయించుటకై కత్తులనుపయోగిస్తారు.

దేవుని వాక్యము సజీవమై బలముకలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా నుండి ప్రాణాత్మలను కీళ్ళను మూల్గులను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయములను తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. అయితే రాజాధిరాజయిన క్రీస్తులోక సంబంధియైన అధిపతియగు సైతానును ఎదరురించుటకువాడు ఆయుధము ఖడ్గము వాక్యమే. మానవులను పాపములో బంధీలుగా చేయగా వీటినెదురించు శక్తి కేవలము క్రీస్తుకే అధికారము గలదు. ఈ ఖడ్గమే నాజీవితములో ప్రముఖపాత్ర వహించినన్ను పాపమునుండి రక్షించినందుకై ఆయనకై మహిమ ప్రభావము కృతజ్ఞత చెల్లిస్తున్నాను.

**విద్యాభ్యాసము - క్రీస్తును కనుగొనుట :**

నాబాల్యమంతా గొప్ప క్రమము క్రమశిక్షణ నిచ్చిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గురువులు నన్ను నీతి నియమాలననుసరించుట నేర్పారు. చర్చివాతావరణములో ఉదయాన్నే 5:30 కి లేచి చేరేవాడిని పవిత్ర పూజాబలి 6 గంటల కొరకై సిద్ధపాటుకై సహరించేవాడిని. ఆకార్యక్రమమునకై పాటలు తర్ఫీదు చేసికొని పాడేవాడిని చర్చి గంటలు మ్రోగించుట, జపాలు వల్లించుటలో లీనమయ్యేవాడిని, ఈ రీతిగా దైవిక వాతావరణములో 21 సంవత్సరాల వయస్సు వరకు కొనసాగాను. నిజదేవుని ఆరాధించు సరియైన పద్ధతిని తెలిసికోగల అవకాశం 1972లో సంభవించింది. సికింద్రాబాద్ ఎస్.పి.జి సంఘమునకు చెందిన ప్రొటెస్టంటువారు సెయింట్థామస్ చర్చిలో సెంటనరీ ఉత్సవాలు 100 సంవత్సరములకు జరిగే వేడుకలు అన్ని రకాల మతాస్థులతో కలిసి నిర్వహించుటకు నిర్ణయాలు జరిగాయి. క్యాథలిక్ సంఘముల వారుకూడా ఉమ్మడిగా తిరుమలగిరి పరిశుద్ద కుటుంబము స్థలములో పాటలు నేర్చుకొను గుంపులో ఒక సభ్యుడిగా నున్నాను. ఒక వారమంతా విభిన్నమతశాఖల వారితో కలిసి పాడుట చాల ఉత్సాహంగా ఉండేది. నేనేనాడూ విభన్నమత శాఖలుంటాయని తెలిసికొనే అవకాశం రాలేదు. ఒకే తండ్రియగు దేవుని ఆరాధనలతో యిన్ని తేడాలుంటాయా?
ఈ శాఖలెందుకు? వీరి ఆశయాలేమీ ? ఈ ప్రశ్నలు నన్ను వేధించాయి. నా బాల్యం నుండి క్యాథలిక్ విశ్వాసంతో పది ఆజ్ఞాలు నిర్గమాకాండము 20వ అద్యాయములో మోషెద్వారా పొందామని తెలుసు మొదటి 5వచనాలు నాలో కలవరాన్ని రేపాయి విగ్రహారాధన చేయుట పూజించుట తగదని వ్రాసిఉంది.

“నేనే నిజమైన ద్రాక్షవల్లిని ఫలించని తీగలను పదునైన కత్తితో కత్తిరించినచో మరింత ఫలితము తోట యజమాని పొందగలడనియు, అది బాధకరమైన పనియేకాని ఫలితము పెంచుట యజమాని దృక్పథముగా గ్రహించాను. నావ్యక్తిగత జీవితానికి ప్రయోగత్మకంగా వినియోగించగల నమ్మకము కల్గించే బైబీలు వాక్య భాగాలను చాల జాగ్రత్తగా ద్యానించుట ఆరంభించాను. నా అనుభవాలన్నీ సాక్షముగా చిన్న పుస్తకాన్ని ఇంగ్లీషులో వ్రాయగా హెర్మన్ ఆరాధనా మందిరము బెంగుళూరు నివాసి అమృతరాజ్గారు ముందుమాట వ్రాశారు.

నాకు క్రిస్టీ, వ్యక్తిగతంగా పరిచయముగల విశ్వాసి ఈ మంచి మిత్రుని

ప్రోత్సహించుచూ నేను ముందుమాట వ్రాయుటకు గల అవకాశాన్ని బట్టి ధన్యత బట్టి చాల ఆనందిస్తున్నాను. క్రిస్టీ, తన అనుభవసాక్షాన్ని చాల స్పష్టంగా వివరాలలో వ్రాసారు. ఈ వివరాలన్నీ ఏప్రత్యేక మతశాఖవారిని కించపరుచుటకు వ్రాసినవి కానేరవు లేదా విమర్శంచే ప్రయత్నం అసలేకాదు.

"అడుగుడి మీకియ్య బడును వెదకుడి మీకు దొరుకును" (మత్తయి 7 :7)

అడిగిన వారకిచ్చే దేవుడు మనకున్నాడు హృదయ పూర్వకంగా వెదికితే దొరుకును నిగూఢమైన సంగతులన్నీ బయపర్చగలరు. ప్రత్యేక ప్రణాళికలో ప్రతివ్యక్తిని ప్రేమించగలరు. ఈ సాక్షము దేవుని మహిమార్థము ఉపయోగించ బడాలని నాప్రార్థన క్రిస్టీ మంచి సాక్షము ద్వారా చదువు వారంతా దీవించబడాలని నాదీన ప్రార్థన. అట్టి కృపలభించుగాక ఆమెన్.

నా కిట్టి ప్రోత్సాహమిచ్చిన స్నేహితునికి నా కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. నాబాల్యములో భక్తిక్రమము కాథలిక్ పద్దతులన్నీ బాలునిగానే నెర్చుకున్నాను. నన్ను ప్రభావితము చేసిన నాతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గురువులు, నాపాఠశాలకు నేను కృతజ్ఞతను నానమ్మకము గూర్చి మాత్రమె నేను సాక్షమియ్యగలను.

**నా స్వీయ సాక్షవివరాలు**

అది 1974వ సంవత్సరము నవంబరు 16 వ తేదీ చాల చలిగానున్న రోజులు నేనే మర్చిపోలేను సికింద్రాబాద్‌లో సెయింట్‌థామస్ చర్చి ఆవరణములో డాక్టరు సామ్ హార్ట్ గారు ఉజ్జీవ సభలను నిర్వహించగా ఆయనే ప్రసంగీకునిగా వేదికపైనిల్చి గంభీరంగా మాట్లాడారు. ఆయన ప్రసంగాంశము బైబీలు నుండి మత్తయి 10:33 ఆధారంగా కొనసాగింది. ఆయున ప్రసన్న వదనము, గంభీరస్వరము, అధికారంతో కూడినదై నన్ను ఆకర్షించింది. "మనుష్యల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున నాతండ్రి యెదుట నేనునూ, వానిని ఒప్పుకొందును మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోక మందున్న నా తండ్రి యెదుట నేనూ ఎరుగ నందును" (మత్తయి10:33,37).

ఆయన ప్రసంగం నాకు విభ్రాంతిని కల్గించింది. ఈ వాక్యం వినుచున్న వారిలో మీరు సత్యాన్ని గ్రహించి, క్రీస్తుప్రేమను కనుగొన్నారా?. ఒక వేళ క్రీస్తును

నమ్మినను, క్రీస్తును చేరుటకు, వెంబడించుటకు ఆలస్యము చేస్తున్నారా? లేదా నిరాకరిస్తున్నారా? పశ్చాత్తపంతో ఆయన సన్నిధికి రండి రక్షణ ఉచితముగా స్వీకరించండి లేనిచో పరలోక రాజ్యంలో మిమ్ములను ఎరుగని క్రీస్తు నిరాకరించ గలరు. న్యాయ తీర్పులో ఆయన నిరాకరణ బాధించక ముందే ఆయనను సమీపించండి ఆదైవజనుని వాక్కులు నాగుండెల్ని సూటిగా తాకాయి. నా పాపము లన్నీ జ్ఞాపకమొచ్చాయి. నేను పాపిని వేషధారణ గల విశ్వాసినని గ్రహించాను.

బైబీలు సత్యాలను తెలుసుకొని గుప్తంగా ఉంచుకొని సాహసంతో అంగీక రించలేని దుస్తితిలోనున్నట్లు స్పష్టంగా గ్రహించాను. క్రీస్తును నాహృదయంలోకి ఆహ్వానించాను. ఆక్షణం నాలో గొప్ప అనిర్వచనీయమైన శాంతి, ఆనందం ఉద్భవించింది. వెంటనే దైవజనుని స్వరము విన్పించింది. “మీలో ఎవరైనా క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరిస్తే మీకుడి హస్తము చూచి చూపండి వేదికను సమీపించండి. మీకై ప్రత్యేక ప్రార్థనలు చేస్తాను. మీరు వేదిక ముందుకు చేరుటయే మీరు రక్షణ స్వీకరించారనుటకు నిజ సాక్షము అని తెల్పారు.

ఆక్షణంలో అప్రయత్నంగా నాకుడిచేయి చాపాను గాని వేదిక చేరుటకు సంశయించాను. ఎందుకనగా నాతోటివారు నన్ను అవహేళన చేయుదురన్న పిరికితనం నాలో కల్గింది. మరలా పరిశుద్ధాత్మ నాతో సూటిగా మాట్లాడింది. ప్రసంగీకుని గంభీరస్వరం విన్పించింది. దేవుని వాక్యం వివరిస్తూనేఉంది. నన్ను గూర్చియు, నా మాటలను గూర్చియు సిగ్గుపడు వాడెవడో వాని గూర్చి మనుష్య కుమారుడు తనతండ్రికి పరిశుద్ధాత్మ దూతలకును కలిగియున్న మహిమతో వచ్చునపుడు సిగ్గుపడును వాక్యము అర్ధవంతముగా నా హృదయంలో రెండంచుల ఖడ్గమై దూసికోనిపోయింది. యాదృశ్చికంగా నాకళ్ళలో ధారగా నీరు ప్రవహించసాగింది. ఆనందం ఉప్పొగింది. అప్రయత్నంగా నానోరు కదిలింది. వింతగా పాట నానోట పలికింది.

“ఉన్నట్లు నేను వచ్చెదన్, పాపిస్టు నీవు పిల్వగన్ నీ నెత్తురు చేత కడ్గుమా ఓ గొర్రెపిల్ల దేవుడా” సంఘర్షణ సందేహము, భయము నన్ను ఆవరించగా వినయముతో వణుకుచు నీ చెంతకే వస్తూన్నానని పాడాను. విశ్వాసంతో క్రీస్తు నాపాపాలన్నీ ఆయన విలువైన రక్తధారలచే ప్రక్షాళన చేసారని నమ్మి ప్రార్థించి స్తుతించాను. నా మనస్సంతా తేలికగా మారింది. దైవిక సన్నిధి నన్నుతాకింది. ఆయన దివ్య ప్రత్యక్షతనను అనుభవించాను. సరిక్రొత్త జీవితాన్ని ఆరంభించాను.

నా జీవితంలో మరువలేని అద్భుతమైన రోజది. చీకటిలో సంచరించిన జీవితంలోకి స్వస్తిచెప్పి క్రీస్తుతో సత్సంబంధాలు కోరాను ఆయన ఆద్భుత దయనన్ను చేరింది. మంచి స్నేహితునిగా క్రీస్తు నా జీవితంలోనికి ప్రవేశించారు. అద్భుత ప్రేమ పరలోకం నుండి దిగి నన్ను చేరింది. నా ఆత్మ మహిమతో నిండిపోయింది. అది ఆపూర్వ అద్భుత ఆశ్చర్యదినము ఆక్షణము చీకటి ఛేదిస్తూ వెలుగును ప్రకాశంపజేసిన ఘడియ అది నా కొరకై క్రీస్తు ఘోరమైన సిలువ మరణాన్ని పొంది సమాధి చేయబడి మూడవదినాన్న తిరిగి లేచారని నమ్మాను. ఆయన నాహృదయ సింహాసనంపై ఆసీనులయ్యారు. నేను రక్షింపబడ్డానన్న స్థిరతనిచ్చారు. నేను పూర్తిగా క్రీస్తుకు చెందిన వ్యక్తినని నమ్మాను. ఆక్షణము నుండి ఈనాటి వరకు క్రీస్తు నాపట్ల నమ్మకమైన వాడిగా నిలిచారు. నా జీవితాంతము నేను స్తుతిస్తూ, ఆరాధిస్తూ కృతజ్ఞత తెల్పుచు సాగిపోయాను. నా జీవితం సరిపోదని తలస్తాను. ఆయన కృప ప్రేమ భద్రతల నీడలో నిలిచియున్నాను.

**బాప్తీస్మ అనుభవం :**

నేను క్యాథలిక్ విశ్వాసుంతో 1950 డిసెంబరు 10వ తేదీ 5 రోజులు పసిబిడ్డగా నుండగా బాప్తీస్మము తీసికున్నాను. నాతల్లిదండ్రులు, గాడ్‌ఫాదర్, మదర్‌గా నిలిచి ప్రార్థనలు వల్లించారు. ఆస్థానిక ఫాదరు తలపై నీళ్ళు జల్లి బాప్తీస్మక్రమము ముగించారు. కానీ బైబీలు ఏమి చెప్పుచున్నదో అది మాత్రమే పాటించదలిచి ఏ మతశాఖల ఆదేశానుసారము కాక దేవుని చిత్తానుసారంగా నేను నా సమ్మతితో పేతురు చెప్పిన రీతిగా అనుసరించాను.

“మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తునామమున బాప్తీస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందెదరు” (అపొ 2:38)

యేసు నామములో బాప్తీస్మమనేది పాప క్షమాపణ తర్వాత చేయదగిన ప్రాముఖ్యమైన ఘట్టమని బైబీలు స్పష్టంగా తెలుపుచున్నది. ఈ రీతిగా వాక్యాన్ని విని బాప్తీస్మము పొందినవారు 3000 మంది సంఘంలో చేర్చబడ్డారు. మరొక సందర్భంలో పిలిప్పు సేవలో నపుంసకుడు నీరున్న చోట ఆగి “ఇదిగో నీళ్ళు నాకు బాప్తీస్మ మిచ్చుటకు ఆటంకమేమని అడిగిరథము నిలుపుమని యిద్దరూ నీళ్ళలో దిగిరి. ఫిలిప్పు బాప్తీస్మమిచ్చెను. స్వంత యిష్టతతో స్వీకరించిన బాప్తీస్మము అవసరము క్రైస్తవ సంఘాన్ని హింసించిన సౌలు దమస్కు మార్గంలో అననీయ

ద్వారా బాప్తీస్మం పొందాడు. బాప్తీస్మము పొందిన పౌలు మరెన్నడూ వెనుకంజ వేయక విశ్వాసంతో నిలిచాడు. తీవ్రతగల భక్తితో అనేక సంఘాలనేర్పరిచి బలపర్చాడు.

కొరింధి సంఘములో అనేకులు విశ్వసించి బాప్తీస్మము పొందారు. అపొస్తలులైన పేతురు, ఫిలిప్పు, పౌలు వీరు క్రీస్తు అనుభవాలు అనుసరించారు చిన్న పిల్లల బాప్తీస్మము కాక యుక్త వయస్సులో మారు మనస్సు పశ్చాత్తాపము ద్వారా వాక్యానుసారంగా బాప్తీస్మము ప్రాముఖ్యమైనది. వేరు మతశాఖలను విమర్శించాలను. సంకల్పము నాకెన్నడూలేడు 1975 జూన్ 7వ తేదీ హెబ్రోనులో ప్రార్ధనా మందిరములో గొల్కొండ రోడ్డు నందున్న ప్రాంతంలో హైదారాబాదులో నీటి బాప్తీస్మము ద్వారా సంఘసభ్యుడయ్యాను. ప్రియ స్నేహితుడా, దేవుని వాక్యాన్ని మన జీవితాలలోకి అన్వయించు కొనుట ఎంతో మనోహరమైన అనుభవము అది అత్యానందకరమైనది. నాసంతోషము అవధులులేనిది ఆ అంతములేని విశ్వాసయాత్ర, ఆనందయాత్ర కొనసాగిస్తున్నాను. యిది నిత్యత్వము వరకు జరిగే ప్రయాణమే, ఈ ఆనందాన్ని మీరంతా అనుభవించాలని నా ఆకాంక్ష సైతానే ప్రతి క్షణం పొంచియుండి ప్రతివిశ్వాసిలో నున్న సంతోషాన్ని దొంగిలించి తీవ్రప్రయత్నం చేస్తూనే వుంటాడు. సైతాను తన అతిశయాన్ని బట్టి అవిధేయత, అసూయను బట్టి ఇతరులు దేవునితో ఆనందించుట ఇష్టపడక రక్షణానందాన్ని అనుభవించనీయుడు ఈ ఆనందం క్రీస్తు రక్తంద్వారా సంపాదించుకొన్నది. దీనికై మనమేమీ చెల్లించనవసరములేదు. ఉచితమైన రక్షణ నిర్లక్ష్యం చేయరాదు. కొన్ని వాక్యాభాగాలు ధ్యానించుట మంచిది. (యెషయా 44 :18, హెబ్రీ 5:11, యోహాను 12 : 40, 2 కొరింధి 4:4)

ప్రతి విశ్వాసి వినుటకు వేగిరపడాలి. కోప పడుటకు నిదానించాలి. పాపానికి దూరంగా జీవిస్తూ సాత్వీకముతో ఆత్మలను కాపాడుకోవాలి. వినుట మాత్రమే కాదు. క్రియలు చేయువారై యుండాలి. మనల్ని మనము మోసపుచ్చుకోరాదు. నిత్య జీవాన్ని, నిత్యనందాన్ని ఇవ్వాలని ప్రభుయేసు నిత్యము కనిపెట్టుచునె వున్నారు. ( యాకోబు 1: 9-22)

"మా సంతోషము పరిపూర్ణ మగునట్లు అడుగుడి మీకు దొరుకును" దావీదు వ్రాసిన ప్రార్థన మనమును చేయగలము.(యోహాను 14 : 24)

"జీవ మార్గమును నీవు నాకు తెలియజేసెదము" (కీర్తన 16 : 11)

నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము గలదు, నీకుడిచేతిలో నిత్యము సుఖము కలదు. "యెహోవా యందు ఆనందించుట వలన బలము పొందగలము" (నెహెమ్యా 8:10) మనము నమ్మినట్లయిన మనము మన యింటివారమంతా రక్షణకు పాత్రులమే నేను నమ్మిన సత్యాలు కొన్ని వివరించాలని ఆశిస్తున్నాను.


"విగ్రహారాధన దేవునికి అయిష్టము నామందిరమును మీ మధ్య వుంచెదను నేను మీ మధ్య నడిచెదను" వాక్యమును నమ్మాలి. వివిధ ప్రతిమలను ఆరాధించరాదు సంఖ్య 35 : 50-52 యెషయా ద్వారా దేవుడు హెచ్చరించాడు. పోత విగ్రహాలను నశింపజేసారు. దేవతలకు సాగిల పడకూడదు. (నిర్గమ 34 : 1-17, ద్వితిమా 12 : 2-3) దేవుడు పరిశుద్ధుడు ఆయన సృష్టి కూడా పరిశుద్ధంగా ఉండాలి యెషయా 30 : 22 దేవుని హెచ్చరికలన్ని పాటించాలి.ప్రతిమలకు గతంలో కప్పివుంచేవారము ఆ వస్త్రాలను దేవుడు అసహ్యించు కుంటారన్నారు.(ద్వితి 16 :22)

మరోక దేవుని పేరు ఉచ్చరింపరాదు. తలంపులలో మాటలలో క్రియలలో పవిత్రత కావాలి ద్వితియా 7:5,6 తనకు స్వజనముగా నిర్గమా 23 : 13 ఏర్పరచుకున్నావారు చేయు విధవేమనగా బలి పీఠములను పడద్రోసి, పగులగోట్టి దేవతాస్థంభములను నరికివేసి, కాల్చవలెను. ఆచారముగా చేసిన అనుభవాలన్నీ 2 సంవత్సరముల వ్యవధిలో మార్చుకొనగల్గాను. అలవాటు ప్రార్ధనలు జపాలు వల్లించుట మానివేసాను. వేషధారణ జీవితం మార్చుకున్నాను. పాపములు ఒప్పుకొను విధానంలో మార్పును పొందాను. భక్తుల నామంతో విజ్ఞాపన బదులుగా క్రీస్తు నామంలో ప్రార్థించసాగాను. యేసు నామము తప్ప మరిఏ నామములో రక్షణ లేదని గ్రహించాను. మీరే దేవుని ఆలయమన్నారు. గనుక హస్త కృత ఆలయాల్లో నివసించరు గనుక పవిత్రంగా జీవించాలనే ఆజ్ఞను పాటించాను. ప్రభురాత్రి భోజన క్రమంలో ప్రత్యేకత గ్రహించాను. ఆచారము పాటలు పాడుటకన్నా, మంచి క్రైస్తవ విశ్వాస జీవితాన్ని జీవించుటకు నిర్ణయించుకున్నాను.

మన నీతి క్రీయలన్నీ మురికి గుడ్డలతో సమానమని నమ్మాను. నేను సత్యాన్ని గ్రహించాను. కనుక స్వతంత్రంగా క్రీస్తును వెంబడిస్తూసాగి పోవు ధన్యత ప్రభువిచ్చారు. నా అనుభవంతో వ్యక్తిగత రక్షణ చాల ప్రాముఖ్యమని నా సాక్ష్యాన్ని మీకు అందిస్తున్నాను. నేను ధైర్యంగా పాడగలను. "నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో నెమ్మదినిచ్చెను. కృపాసత్య దయా సంపూర్ణుడా, వాక్యమైయున్న యేసువందనమయ్యా.

# క్రీస్తు కొరకు జీవించుట గొప్పధన్యతగా ప్రభుని ఘనపర్చుచున్నాను

**బిక్కి దుర్గమ్మ/ విజయవాడ**



"నేను సాత్వీకుడను దీనమనస్సు గలవాడను గనుక నా మీద మీకాడి ఎత్తుకొని నా యొద్ద నేర్చుకోనుడి మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును.మత్తయి : 11:29

**పరిచయము :**

మా బాల్యమంతా విజయవాడ సమీపగ్రామములో గడిచింది. నాభర్త గన్నవరం, సత్తెనపల్లిలో ఉండేవారు. నాకు 1958లో రైల్వేద్రయవరుతో వివాహమయింది. సనాతన హిందూ ఆచారాల్లోనే గడిపాను. నలుగురు సంతానముతో యిద్దరు మగపిల్లలు, యిద్దరు ఆడపిల్లలు కల్గారు. చివరిగా విజయవాడ కేదారేశ్వరపేటలో స్థిరనివాసం కల్గించుకున్నాను. క్రీస్తును గూర్చి పరిచయము కల్గించిన ఒక పేదస్త్రీను మాకు సమీపంగా నివసించేది. ఆమె జంగాల జాతికి చెందింది. క్రీస్తు అందరికీ ప్రభువు. జాతికుల మత విబేధములులేని ప్రేమమూర్తి నాకు బాల్యము నుండి క్రీస్తు బోధలంటే యిష్టత వుండేది. మాపాప వ్యాధి నివారణ ద్వారా క్రీస్తు మహిమను కనుగొన్నాను.

ఒకసారి మాపాపకు కడుపులో చాల నొప్పివచ్చింది. మా ప్రక్కంటి జంగాల కులంలో నున్న మస్తానమ్మ నన్ను ఆదుకొని ఆదరించి క్రీస్తు స్వస్థతా శక్తిని చెప్పి కళ్ళు మూసుకొని క్రీస్తును ప్రార్థించింది ప్రభువు నామంలో స్వస్థత లభించింది. ఆ తర్వాత చిన్న బొమ్మ క్రీస్తుపటాన్ని తెచ్చుకొని ఆరాధించుట ఆరంభించాను. మరోక వృద్ధస్త్రీ యింటింటికి వెళ్ళి క్రీస్తును ప్రకటించి ప్రార్థించుట నాకాశ్చర్యం కల్గించింది. మా ఆత్మలపట్ల ప్రత్యేకభారంతో ప్రార్థించగా మాకు అర్థమయ్యేదికాదు. 5 రూపాయలు చందాయిస్తే గొప్పదానంగా భావించేదాన్ని. దేవుడు నాకు స్వంత యిల్లు యిచ్చారు. కొన్ని అద్దెకు ఇవ్వగల భాగాలలో 7,8 మంది అద్దెకున్నారు. మస్తాన్నమ్మ అనే జంగాల జాతి గల వ్యక్తి అద్దెకున్ననూ, హీనంగా చూస్తూ దూరంగా ఉంచేదాన్ని, నన్ను క్రైస్తవ మతంలోనికి దించాలని తలంచుచున్నావా ? అని కించపరిచేదాన్ని ఎలాగైనా ప్రార్థన చేసి వెళ్తూ ఉండేది. అనుకోని రీతిగా మా

పాప కడుపునొప్పికి స్వస్థతతోపాటు, చిన్నమ్మాయి కాలుపై వేడి కాఫీ పడి కాలు చాల ప్రమాదమయింది. ప్రార్థన ద్వారా ఒక వారంలో స్వస్థత లభించింది. అప్పుడప్పుడు క్రీస్తు ప్రార్ధనలు విన్న అనుభవాలలో నుండగా 1983వ సంవత్సరములో ఒక వింత కలవచ్చింది.

**క్రీస్తు నన్ను రక్షించు ప్రణాళిక ఆరంభించారు :**

నాకు కలలో నాబిడ్డలు పోలిసు కస్టడీలో నున్నట్లు చూచాను. నెలాఖరు రోజుల్లో డబ్బులు కొరకై న్యూసెన్స్ కేసులు పెడ్తారని ఈ రీతిగా జరిగిందని తలంచాను. వాస్తవంలో  ఈ కలనెరవేర్పు ఆశ్చర్యాన్ని కల్గించింది. మా ఇంటి ప్రక్క మస్తానమ్మ వన్‌టౌన్ విజయవాడలో పిడకాల గ్రేసమ్మగారు భూషణంగారు నిర్వహించే బైబీలు మిషన్ చర్చికి వెళ్ళేది మాపిల్లలు క్రీస్తుపట్ల ఆసక్తి కల్గి ఉండగా వారిని వెళ్ళి చూడమని పంపాను. ఆ రాత్రి కాస్త ఆలస్యమయిందని రోడ్డుమీద కన్పడిన పెద్దబ్బాయిని ఆరాత్రి పోలీసుస్టేషనులో ఉంచేశారు. నిజంగానే నా కల నెరవేర్పు బట్టి ఆశ్చర్యపడ్డాను. చర్చి బోధలలో క్రీస్తును నమ్మితే కష్టాలు తప్పవన్నారు. నాకు మెల్లగా నమ్మకము స్థిరమైంది. నాభర్త వీరభద్రరావుగారు చాలమంచి వ్యక్తి వాదించేవారు కాదు. నేను ఎలా చెప్పితే అలాగే సమ్మతించేవారు గనుక నాతోపాటు చర్చికి వెంబడించేవారు.

**క్రీస్తు మా కుటుంబాన్ని దర్శించారు**

ప్రభువు దయవల్ల ఆయన వాక్యము ద్వారా మాకుటుంబాన్ని విశ్వాస జీవితములోనికి బలపర్చారు. క్రీస్తు నశించిన దానిని వెదకి రక్షించుటకేవచ్చారు. అసలు పేరు దుర్గ ప్రభువును నమ్మాక దేవమణిగా పేరిచ్చారు, నాబిడ్డలంతా ప్రభునినమ్మారు. మంచి సహవాసంతో బలపడుచున్నారు. ఒక కుమారుడు అమెరికాలో డెట్రాయిట్‌లో  కుటుంబంలో దీవించబడ్డారు. "అమ్మా నీతోపాటు పల్లెటూరిలో నుండి సేవచేస్తా నమ్మా అనేరీతిగా ప్రభువులో స్థిరపడుట దేవుని కృప. గతంలో జక్కయ్యవలె క్రీస్తు ఎవరో  అని తలంచాము. ఏప్రాంతంవాడు? ఏంచేశాడో తెలియని వారం ఆయనలో నున్న ఆసక్తి ఆతృత మాలో కల్గింది. సుంకరిప్రార్థన పరిసయ్యుని ప్రార్థనా తేడా గ్రహించాము.

ఆయన దొరుకు కాలంలో ఆయనను వెదకాలి, ఆయన సమీపంగా నుండగా వేడుకోవాలని తెలిసికున్నాను. జక్కయ్య పరుగెత్తి అవకాశం

దూరంచేసికోని రీతిగా అనుకూలమైన చెట్టుఎక్కి చూచి సాధించిన రీతిగా మేము కూడా సంఘమును కనుగొని పరిగెత్తి ఆరాధించేవారం ఆత్మరక్షణ తర్వాత ఆత్మలను రక్షించాలనే ఆశ మాలో కల్గింది. మంచికార్యాలు చేయాలంటే ఆటంకాలు తప్పవు. క్రీస్తు ప్రభువు జక్కయ్యనే పేరు పెట్టి పిలిచిట్లే సేవకు పిలిచాడు. మాయింటి వారందరికి రక్షణ లభించింది. క్రీస్తు మాయింటిలో బసచేయసాగారు. మేము మాసమయాన్ని ప్రభువుకై వినియోగించాము. ఆయనే మార్గం, సత్యం జీవమని నమ్మాను. మన హృదయస్థితి, యదార్ధత పూర్తిగా గ్రహించేవాడని తెలుసుకున్నాము. మన ఆలోచనలు మనలోనికి రాకముందే గ్రహించగల సమర్ధుడు దావీదు కుమారుడా నన్ను కరుణించు అని పిల్చిన గ్రుడ్డివాని వద్ద ఆగాడు. నేను నీకేమి చేయాలని కోరుచున్నానని ప్రశ్నించారు. విశ్వాసము నిన్ను స్వస్థత పర్చిందన్నారు. ఇదే రక్షణదినమన్నారు. కొన్ని సమయాల్లో యుద్ధము నాదే అనే దేవుడు మనకున్నారు. మార్పు తర్వాత జక్కయ్య జీవితంలో అద్భుత ప్రకటనచేశాడు. పేదవానికి తిరిగి చేల్లించేస్తాను 4రెట్లు చెల్లించి పరిహారం చేసికోగలను ఇక క్రీస్తే నా మార్గం, సత్యం, జీవం అనినమ్మినట్లుగా మాకుటుంబము మొత్తము క్రీస్తును నమ్మాము. నీటి బాప్తీస్మం పొందాము.

"దేవుని వాక్యము, ప్రార్ధన, సహవాసము రొట్టి విరుచుటలో క్రమము పాటించాము 1986వ సంవత్సరములో మాగృహంలోనే ప్రార్ధనాగది, సన్నిధి గదిగా ప్రత్యేకించాము మాయింటిలో అద్దెకున్నవారిని ఆహ్వానిస్తూ గృహకూడికలు జరిపేదాన్ని. పరిశుద్ధాత్మ కృమ్మరింపు, ఉనికి అందరమూ అనుభవిస్తూ ప్రభువు దర్శనాలు చూచుట ఆయన స్వరం వినుట క్రమంగా జరిగేది. ప్రవక్తల పాఠశాల అనేవారు.

1988లో సంవత్సరములో మధిర దగ్గర ఎర్రుపాలెం సమీపంలో భీమవరం అనే పల్లెటూరులో కొందరికి ప్రభువు గూర్చి సువార్త బోధించగా విశ్వాసులయ్యారు. వారికొక ఆలయాన్ని సిద్ధపర్చాము 10 మందిలో ఆరంభమయింది గాని నేడు సంఖ్యపెరిగింది. విజయవాడ నుండి భీమవరం ప్రయాణము చేయుటకు తెల్లవారిన వెంటనే 4 గంటలకు లేచి పెట్టిపాలెము బస్సులో ప్రయాణం చేసి ఆదివారం ప్రార్ధన ఆరాధన జరిగించుచున్నాము. ఎన్నో ఆటంకాలన్ని ఆధిగమించి సాగిపోతున్నాము. ప్రభువు మాతో సూటిగా మాట్లాడేవారు.


"మీ బలహీనత తట్టు చూడక నాబలమువైపు చూడండి" అని ధైర్య పరిచేవారు. నాకు 23, 91 కీర్తనలు చాల యిష్టము ఆవాగ్ధానాల ద్వార నన్ను ఆకర్షించుకున్నారు. కమ్యూనిష్టుప్రాంతంలో గొడవులున్న ఊరిలో ఈ పరిచర్య కొనసాగిస్తున్నాము. మాసంఘము వారికి కనిపెట్టి ప్రార్థించుట నేర్పించాము. కొందరికి క్రీస్తుగాయపడిన వారిగా సిలువలో రక్తమయమై వ్రేలాడుట చూచేవారు. మాకు తెలిసిన పాస్టర్లను ఆహ్వానించి వాక్యపరిచర్య చేయించి ఆత్మీయంగా బలపర్చేవారము ఆ విచ్చేపిన దైవ జనులకు వసతులకై దుప్పట్లు, పడక సరిగ్గా ఉండేలాగ చూచేవారము. చిన్న విషయాలకు కూడా ప్రార్ధన ద్వారా అడిగి పొందేవారము. ఒకసారి కలలో పద్మా అనే అమ్మాయి సేవకులకు గది సిద్దపర్చేది. దుప్పట్లు ఉతికి ఉంచితే మంచిదని తలంచి ప్రార్థించాను. నేను దర్శించినపుడు "అమ్మా దుప్పట్లు ఉతకమని గది సర్ధమని మీరు చెప్పారు కద ! అన్ని జవాబు ఆశ్చర్యపర్చింది ప్రభువా, మేము ఎక్కుటకు బస్సు సకాలమునకు రావాలి గనుక దయ చూపండని ప్రార్థించిన వెంటనె బస్సు వచ్చివుండేది. మరోకసారి ఒకరాత్రి మీరు మందిరములోనె నిద్రపోయి తరువాత రోజు వెళ్ళండని ప్రభువు సందేశమిచ్చారు. నాభర్త నామాట వ్యతిరేఖించారు.

ఆరోజు బస్సు దొరకనందున దాని ఫలితంగా 18 కి॥మీ నడిచివెళ్ళాము దేవుని మాట యాదార్థంగా విధేయతచూపాలి. తప్పదని నేర్చుకున్నాము. నాప్రయాణాల్లో ఎండ వేళల్లో మేఘముల పంపండి అని అడుగగా దారంతా చల్లని మేఘం మాపై నిలిచియుండేది. మోషెకు అగ్ని మేఘస్థంబాలనిచ్చారు. అదే అనుభవం మాకిచ్చారు. మేము వెళ్ళిన ప్రాంతాలలో మేడ కట్టాలన్నా, షాపు పెట్టించాలన్నా, ప్రతి పనిలో దేవుని సన్నిధి మాలో ఉంటుంది. "అమ్మా, నీవు వెళ్ళిన పట్టణాన్ని యెరుషలేము పట్టణము చేస్తానని వాగ్ధనమిచ్చారు. నారక్షకుడు క్రీస్తు ఆవాగ్ధానము నెరవేర్చుగా, ఆ ఊరివారు మంచి సమాధానం కల్గిస్తున్నారని నేడు సాక్షమిస్తారు. గతంలో పంట నూర్చు వేళల్లో పంటకు నిప్పు పెట్టి పగతీర్చుకోనేవారట. కాని నేడు గొప్ప మార్పులభించిందని జీవితాలలో మార్పు కల్గుట చూస్తున్నామన్నారు. మేము నిజదేవుని తెలుసుకున్నాము, ఆయన సజీవుడు మాట్లాడే గొప్పదేవుడు, నేను నేర్చుకున్న పాటలలో మాటలు నాకెంతో ప్రీతిపాత్రులు.

నీవేనా ప్రియుడవు యేసు ప్రభువు, నీసేవకులకు నిత్యసహాయం చేయనేర్పు గలవాడవు. నాకేమి కొదువ నాధుడుండగా ధనసహాయము నొసగును. అనుదినము అక్కరలన్నీ తీర్చును. క్రీస్తునికే సదాగెలుపు, మనోవిచారము కూడదు నీకు మహిమతలంపులేకావాలి. ఈ సాక్ష్యము మీకు ఆత్మీయ మేలునందించాలని ప్రార్థించున్నాను. ఆమెన్...

# వాగ్దానమిచ్చి నెరవేర్చు గొప్ప దేవుని నమ్మి సాక్షిగా జీవిస్తున్నాను

**మందపాటి ఇందిరా దేవి/ అమెరికా- విజయవాడ**



"నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను అని ఆయనే చెపిను కదా! కాబట్టి ప్రభువు నాకు సహాయము, నేను భయపడను"

**పరిచయము:**

ప్రభువు నామములో మీకు శుభములు నాపేరు మందపాటి ఇందిరాదేవి గుంటూరు జిల్లాలో మామిళ్ళపల్లి గ్రామములో బాల్యాన్ని గడిపాను మాతల్లిదండ్రుల పేరు శ్రీవెంగళరావు మరియు సీతావరలక్ష్మివారికి ముగ్గురు కుమారులు, యిద్దరు కుమార్తెలు, జన్మించారు. నాకు పదిహేను సంవత్సరాల వయస్సులోనె వివాహము జరిగింది. నాభర్తపేరు జానకిరామయ్యగారు వీరి తల్లిదండ్రులు, శ్రీరామకృష్ణయ్యగారు మరియు వెంకట సుబ్బమ్మగార్లు నేను అమ్మమ్మ చెల్లి దగ్గర పెరిగాను. ఆమె నాకట్న కానుకల బాధ్యత పూర్తిగావహించారు. బాల్యము నుండి సనాతాన ఆచారాలు అవలంబిస్తూ నిత్యం పూజల్లో నిత్యము లీనమయ్యాను. అద్భుతరీతిగా క్రీస్తును కనుగొన్నాను. ఆయనే గొప్పదేవుడిగా నేను నమ్మాను ఆయనను సేవిస్తూ నాబిడ్డలను క్రీస్తు ప్రేమను రుచిచూపించగల్గాను. నాయీ దీన విశ్వాసిగా సాక్ష్యాన్ని పుస్తకరూపంలో యితరులు చదివేరీతిగా ప్రభువిచ్చిన అవకాశాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాము.

**నా కుటుంబ జీవితవివరాలు :**

నాకుటుంబ జీవితము పూజలలో సాగిపోతూ యిద్దరు కుమారులు ఒక

కూమర్తెకు తల్లిదండ్రులయ్యాము. నాభర్తకు ఖమ్మం పాలఫ్యాక్టరీలో ఉద్యోగము వచ్చింది. పూజలు చేసే బందువులంతా దుర్గపూజోత్సవాలు 9 రోజులు జరుపు రోజుల్లో బంధువులంతా కలిసి చాల ఉత్సాహంగా ఆనందంగా గడిపేవారము అది 1979వ సంవత్సరము పండుగ తర్వాత నాభర్త భయంకర స్థితిలో వ్యాధికి గురై బ్రతికే అవకాశములేదని డాక్టర్లు చెప్పారు. నా వయస్సు 24 సంవత్సరాలుండగా నాభర్తకు అర్థాయుస్సుగా 34 సంవత్సరాలు మాత్రమే నేను దుఃఖంతో ఏడ్చుట తప్పలేదు.

నేను పూజించే దేవుళ్ళను నాభర్తను రక్షించమని కన్నీటితో పూజలు చేసాను. ఆస్పత్రిలో బాధలో నున్న నన్ను చూచిన ఒక క్రీస్తువిశ్వాసి నాకు ధైర్యం చెప్పి, తాను నమ్మిన క్రీస్తు గూర్చి వివరంగా చెప్పింది. “యేసుక్రీస్తు పరమవైద్యుడు రక్షకుడు గొప్పదేవుడు ఆయన అసాధ్యమైన జబ్బులను బాగుచేయగలడు. ఒక్కసారి క్రీస్తును ఆశ్రయించి ప్రార్థించండి అని ప్రార్థన చేయుట నేర్పింది. క్రీస్తు సువార్త శక్తిని వివరించింది. క్రీస్తును ప్రేమించేవారు మౌనంగా ఉండలేరు. ప్రతిచోట నీసాక్షిగా ఆత్మాభిషేకముతో ఉండాలని ఆకాంక్షించి తరుణాలు వెదకుచూ వుంటారు. మాకు క్రైస్తవులు పరిచయాలు తక్కువ, అయిష్టంగానే అవసరతను బట్టి క్రొత్త నమ్మకానికి అంగీకరించాను.

**దర్శనానుభవాలు :**

అదేరాత్రి ప్రార్థన నేను విన్న అనుభవం వల్ల దర్శనంతో ఆకాశము తెరువబడుట చూచాను. పెద్ద ఆకారంలో తెల్లని వస్త్రాలతో నున్న వ్యక్తిని చూచాను. ఆయన ముఖవర్చస్సు ప్రశాంతంగా ఉంది. చిరునవ్వుతో ఆప్యాయంగా తన చేతులు చాచి రమ్మని పిలుచుట చూచాను నేను ఆశ్చర్యంగా తేరి చూడగా “అమ్మ నేను రక్షకుడను నీభర్త జీవితాన్ని రక్షించి స్వస్థతనిస్తాను. అని తెల్పారు. ఆ రీతిగా మాట్లాడిన ధవళ వస్త్రాలతో వెలుగుతో నిండిన వ్యక్తిని నేను గతంలో ఎన్నడూ చూడలేదు. నేను గతంలో శ్రద్ధతో పూజించే వెంకటేశ్వర స్వామి దర్శనము కల్గిందని నేను తలంచాను. నాతల్లిలో నాదర్శనాన్ని చెప్పగానే ఆదేవుడు ఎవరోకాదమ్మా, క్రైస్తవులు నమ్మిన క్రీస్తు ప్రభువు యేసుక్రీస్తు పేరు పలికితేనే అద్భుతాలు సంభవిస్తాయని విన్నానమ్మా” అని తెల్పింది. ఆక్షణము మొదలుకొని యేసునామాన్ని తలస్తూ కాలము గడిపేదాన్ని దర్శనంలో చెప్పిన మాటల్ని బట్టి స్వస్థపర్చగలరని

ఆశించాను. యింతలో నాభర్త గుండెపోటునకు గవర్నమెంటు ఆస్పత్రిలో మంచి వైద్యముందని అక్కడ చేర్పించాము. వెంటనె స్వస్థత లభించక పోయిననూ ఏడవరోజు నాటికి నాభర్తలో స్వస్థతచూచాము నాతో స్పష్టంగా మాట్లాడినట్లు నెరవేర్పు చూచిన నేను యేసుప్రభువును ధ్యానించుట కారంభించాను. గొప్పగా కృతజ్ఞతా భావంలో కల్గింది. నాపాత దేవతల ఉగ్రత మాపై ఉండునన్న భయంతో ఆదేవతలు పూజలు పూర్తిగామానలేదు.

**సంపూర్ణంగా క్రీస్తును అంగీకరించుట :**

అది 1981వ సంవత్సరము డిసెంబరు నెల 24వ తేదీ రెండవసారి నాభర్తకు గుండెపోటు వచ్చిన రోజు నామ్రొక్కుబడి తీర్చాలని మోదుకూరు వెంకటేశ్వరస్వామి దేవాలయము చేరాను. ఇల్లు చేరగానే నా భర్తకు తీవ్రంగా గుండెపోటు వచ్చినందున, ప్రైవేటు ఆస్పత్రివారు చికిత్స చేయుటకు నిరాకరించగా అమెరికన్ ఆస్పటల్‌కి తరలించారు. ఆక్షణంలో యేసును జ్ఞాపకం చేసుకొని, నన్ను క్షమించు ప్రభువా అని భారంతో కన్నీటితో యేసును ప్రార్థించాను. క్రీస్తు దయగల దేవుడు, ప్రేమామయుడు ఆపదలలో నమ్మ కొనదగిన సహాయకుడు శ్రమలో తోడై యుంటానన్న ప్రభువు గనుక నా దీన ప్రార్థన ఆలకించి అద్భుతంగా స్వస్థతనిచ్చారు. నేను యేసునామాన్ని ధ్యానిస్తూనే అన్య దేవతలను ఆశ్రయించిన పాపాన్ని క్షమించినందుకు దేవుని స్తుతించాను. నా భర్తకు ఉద్యోగంతో తెనాలి బదిలీ అయింది. శ్రమలు ఆరంభ మయ్యాయి. నాపెద్దబ్బాయి. ఇంటర్ ఫెయిల్ అయ్యాడు. మేము ఆగ్రహంతో కోప్తామని భయపడి యింటినుండి పారిపోయాడు. మాబాధలు రెట్టింపు కాగా దుఃఖము బాధ, నిరాశ ఆవరించగా ఆసమయంలో మాబంధువులలో ఒకరు క్రీస్తును నమ్మినవారు పరిచయమయ్యారు. ఆరోజుల్లో మాబాధల్లో ధైర్యము చెప్పి ఆదరించి, క్రీస్తును ఆశ్రయించమని హెచ్చరించారు, మంచి ప్రార్థన చేయగా మా మనస్సు ఊరట చెందింది.

దేవుని వాక్యాన్ని బాగా ధ్యానించాలి, ప్రార్థించాలి. విగ్రహారాధన పూర్తిగా మానాలని పాస్టరుగారు హెచ్చరించగా క్రీస్తును పూర్తిగా విశ్వసించి వెంబడిస్తే అద్భుతాలు చేయగల సమర్థుడని నమ్మాను. నా నమ్మకాన్ని క్రైస్తవ విశ్వాసాన్ని గమనించిన నా బంధువులంతా నన్ను నిందించి క్రీస్తును నమ్మరాదని నిర్భదించారు. నా పరిస్థితి గుర్తించి పాస్టరుగారు నన్ను దర్శించుట మానేశారు. దేవుడు తనకు

నిజముగా మొఱ్ఱపెట్టువారికి సమీపంగా నిలిచేవాడు గనుక అన్ని ద్వారాలు మూయబడిగా ఒక కిటికీనైనా తెరుస్తాడన్నమాట ద్వారా నా హృదయ వాంఛను బట్టి హిందూమతం నుండి క్రీస్తును స్వీకరించిన శివకుమారి అనే విశ్వాసి మాయిల్లు దర్శించి నన్ను ఆత్మీయతతో సువార్తబోధ ద్వారా నడిపించి మనస్సుకు శాంతి నెమ్మది లభించురీతిగా ప్రార్థనా సహవాసాన్నందించేది. శివకుమారి ద్వారా మంచి ప్రార్థనా సహవాసం లభించింది. వాక్యాన్ని ధ్యానిస్తూ ప్రార్థన చేసికొనేవారం దేవుడే సూటిగా అనుదిన ఆహారంగా వాక్యము ద్వారా మాట్లాడి, ఆదరించి అద్భుతమైన శాంతిని ధైర్యాన్నిచ్చేవారు. నాకుమారుడు యింటినుండి పరారయిన బాధనన్ను దుఃఖపర్చేది. ఉపవాసప్రార్థనల ఫలితంగా ప్రభువు నాతో మాట్లాడారు.

"అమ్మా నేను యిల్లు కట్టుటకే వచ్చాను, నాశనము చేయును." మరొక్కసారి తన మధురమైన మెల్లని స్వరంలో కీర్తనలు 2వ అధ్యాయాన్ని చదువుకో అని తెల్పారు. పాస్టరుగారితో సంప్రదించారు. ఆయన చెప్పిన దేమనగా "అమ్మా, దేవుడు నీపట్ల ప్రత్యేక ఉద్దేశము కల్గియున్నారు. నీపట్ల ప్రత్యేక ప్రణాళిక సిద్ధపర్చారు. రాబోవుదినాలలో నిన్ను తనమహిమార్థము ఉపయోగించుకొని సాక్షిగా నిలుపుతారు" ఈ మాటలన్నీ నాభర్తకు చెప్పాను. నాకుమారుని పట్ల దేవుని చిత్తము తెల్పి, నన్ను ఆటంకపర్చవద్దని, ఆలయానికి వెళ్తానని ప్రాధేయపడ్డాను.

అసమయంలో తెనాలిలో సువార్త మహాసభలు జరుగుచండుట తెలిసికొని వెళ్ళాను. వారి వాక్యబోధన నన్ను చాలా ఆకర్షించింది. మారుమనస్సుకు తగిన ఫలాలు ఫలించాలి అనే వాక్యం నన్ను తాకింది. సైతానుశక్తులను ఎదిరించుటకు యుద్ధోపకరణాలు దేవుని వాక్యం, ప్రార్థన, ఆయన నామము పరిశుద్ధాత్మ, కన్నీరుతో చేయువిజ్ఞాపన అని స్పష్టంగా గ్రహించాను. నాపాపాలకై పశ్చాత్తాపడి ఆయన బిడ్డగా నన్ను స్వీకరించమని ప్రార్థించాను. ప్రభువు నాకు రక్షణ స్థిరతనిచ్చినందున చెప్పనశక్యమైన ఆనందంతో నిలిచాను. నిర్భయంగా దైవసవాసాన్ని ఆశ్రయించాను. ప్రభువు మహాకృపచే ఆరాత్రి దర్శనాన్ని చూచాను. ఒక దైవజనుడు అమెరికానివాసిని చూచాను. ఆయన రోగుల స్వస్థతకై ప్రార్థించుట చూచాను. నాచిన్న కుమారుని దీవించమని దర్శనముతోనె చేతులుంచి ప్రార్థించమని కోరుట చూచాను. ఆశ్చర్య రీతిగా నేను దర్శనముతో పారిపోయిన నాపెద్దకుమారుని కూడా చూచాను. ఎన్నడూ నేను చూడని ఆదైవజనుడు యిద్దరినీ దీవించాడు.

నేను చాల ఆశ్చర్యపడ్డాను. మరుసటిరోజు పాస్టరుగారు 126వ కీర్తన చదివి నన్ను ఆదరించారు. ఇద్దరము ప్రార్థనలో కొద్దిసేపు గడిపి ఆమెన్ అని ప్రార్థనముగించిన వేళలో ఫోను ద్వారా తప్పిపోయిన నాపెద్దకుమారుడు నాభర్త స్నేహితుని ఇల్లు చేరాడన్న వార్త తెలిసింది. ప్రార్థన ద్వారా పొందిన ఈ అద్భుతము తెలిసుకోన్న బంధువులు స్నేహితులు ఆశ్చర్యపడ్డారు. దేవుని నమ్మినవారు అద్భుతములు చూస్తారన్న వాగ్ధానము నెరవేరింది. ఎన్నో దర్శనాలు అద్భుతాలు నాజీవితంలో జరిగినను, నాభర్తకు వివరించిననూ, ఆయనలో మార్పురాలేదు. నాభక్తిని కించపర్చుచూ, ఆటంకముగానె నుండగా ప్రార్థన కొన సాగించాను. మేము విజయవాడలో ఒక ఇల్లు నిర్మించాలని ఆశించాము.

నిర్మాణమునకై శంఖుస్థాపన కార్యక్రమాన్ని ప్రార్థనద్వారా ఆరంభించాను. బావినిత్రవ్వటకు ప్రయత్నించగా రాయి తగిలింది. ఆ పనిలో విఫలమయ్యాము. నాప్రార్థనలు వ్యర్థమని అపజయము కల్గిందని నిందించారు. నేను పట్టుదలతో ప్రార్థించాను. ప్రభువు మరోక స్థలంలో త్రవ్వి విజయము పొందాలని చెప్పారు. "అమ్మా నేను చూపిన స్థలంఓ త్రవ్వగా 114 అడుగులలో తప్పక నీరు లభిస్తుందని తెల్పారు." నేను నమ్మకముతో యింటివారితో, బంధువులతో, స్నేహితులతో ప్రభువు నిచ్చిన వాగ్ధానాన్ని గూర్చి చెప్పాను. నాభర్తను తన స్నేహితులు ప్రశ్నించారు. రెండవసారి బావిని త్రవ్విన 114 అడుగులలో నీరు లభించిందన్నారు. దేవుడు నాకు చూపించిన స్థలములోతు సరిగ్గా అదే వివరాలతో నుండుటనుబట్టి దేవుడు నిజముగా మాట్లాడే దేవుడు, మాట చెప్పి నెరవేర్చు దేవుడని సాక్ష్యమిచ్చాను.

దేవుని దీవెనతో మంచి గృహాన్ని నిర్మించుకొనగా దేవుని స్తుతించి ఘనపర్చాము. నాభర్తకు మరోక ప్రాంతము బదిలీ అయింది. ఆరోజుల్లో వరదల వల్ల యిల్లు మునిగిపోయినను, ఆస్తినష్టము రాకుండా సంరక్షించారు. నాభర్త మాత్రము అన్యదేవతలను పూజించినందున వరద బాధకల్గిందని నన్ను నిందించారు. ఏ అవరోధాలు ఎదరైననూ, నాప్రభువుని నమ్ముట కారణమని కోపపడుట పరిపాటి నాభర్త బదిలీ తిరిగి మార్చుకొనుటకై లంచమిచ్చి చాల శ్రమపడ్డారు. బైబీలు యింటిలో ఉంచరాదని నిర్భందించారు. నేను ప్రార్థన చేస్తే చంపెస్తానని బెదిరించారు. ఎన్ని కష్ట నష్టములు ఎదురైనను నీతిమంతులు సింహము వలె ధైర్యముగానుందురు అనేమాట వల్ల నాలో తెలియని నిబ్బరము

ధైర్యము కలిగియుండేవి. ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని పౌలు హెచ్చరిక జ్ఞాపకము వచ్చి ముందుకు సాగిపోయాను.

"నిన్ను విడువను ఎడబాయనని వాగ్ధానమిచ్చిన దేవుడు నన్ను చేయిపట్టి నడిపించారు. దైవసహవాసంతో సహభక్తుల ద్వారా చాల ధైర్యము పొందేదాన్ని ఒకరాత్రి కలలో నాభర్తకు బదిలీకాగితాలు చేరినట్లు చూచాను. కొన్నినెలలో బదిలీ వచ్చి కల నెరవేరింది, దేవుడిచ్చిన అద్భుత ప్రార్థనా జవాబులనుబట్టి నిండు మనస్సుతో కృతజ్ఞతలు చెల్లించాను. నేను ప్రార్థనతో మరెక్కువ కొనసాగించిన కొలదీ నాభర్త నాపై ఉగ్రుడై బాధించేవారు. ఒక రోజు నాభర్త యిల్లు చేరే సమయంలో నేను ప్రార్థలకై బయటకు వెళ్ళాను. అందువల్ల నన్ను బంధించి చీకటిలో నుంచాలని ఆజ్ఞాపించారు. మరుసటిరోజు చర్చికి వెళ్ళుటకు నాచేతిలో పైసాలేదు. అద్భుత రీతిగా నాయింట్లో చిక్కుడుకాయలు అమ్మినపుడు పొందిన సొమ్ముతో పాటుగా నేను గతంలో అప్పుగా యిచ్చిన సొమ్ము రూ.50/- 2 సంవత్సరముల తర్వాత అప్పుతీర్చారు. అసొమ్ము నేను దేవునికి కృతజ్ఞత కానుకగా అర్పించి దేవుని స్తుతించాను.

**విశ్వాస జీవితంలో శోధనలు :**

నాబిడ్డలు కూడా నాప్రార్థనాలతో ఏకీభవించక హేళన చేసేవారు. నేను ఏమాత్రము నిరుత్సాహపడలేదు. విసుగు చెందలేదు. నిరాటంకంగా నావిశ్వాస యాత్రను కొనసాగించాను. అంతేకాదు నా కుటుంబ సభ్యుల రక్షణార్థం మరింత తీవ్రంగా ప్రార్థనలు చేయసాగాను. 1992వ సంవత్సరములో నీటిబాప్తీస్మము పొందాను. నాభర్త అనుమతి పొందలేదు. అదేరాత్రి నాధర్తకు శరీరంలో చాల నొప్పి ఆరంభమైంది. మా దగ్గర కేవలం 100 రూపాయలు మాత్రమే ఉంది వైద్యం చేయించుటకు ఆస్పటల్ ఖర్చులకు ఏమాత్రము చాలదు వెంటనె మోకరించి ప్రార్థించాను. "ప్రభువా, నీవేమాకు దిక్కు మాపోషకుడవు నీవే, స్వస్థపర్చు గొప్ప దేవుడవు నీవే నాభర్తను క్షమించి రక్షించండి" దేవుడు తన మహాకృపను బట్టి తక్షణం స్వస్థత లభించింది.

అదే సమయంలో ప్రార్థించు వేళలో దర్శనాన్ని చూచాను. ఒక బలమైన వ్యక్తి నామంగళ సూత్రాన్ని లాగి తీసికోనుట చూచి చాలా కలవరపడ్డాను. నేను

ప్రార్థనలో నుండగా ఆశక్తి ప్రభావంతో అతని కాళ్ళు, చేతులు ముక్కలయ్యాయి. బిగ్గరగా అరుస్తూ పారిపోయాడు, హాల్లెలూయ. నన్నిక ప్రార్థించవద్దని బ్రతిమలాడాడు, నాగోలుసు నాకిచ్చాడు. నాకుమార్తె తన ఇంటరు పరీక్షలో ఒక సబ్జక్టులో ఫెయిల్ అయింది నేను భారంతో ప్రార్థించగా వెంటనె ఇన్‌స్టెంట్ పరీక్షలలో పాసైంది. అయితే కాలేజీలో సీటులభించ లేదు. నేను ఆమెను హెచ్చరించాను. “అమ్మా దేవుడు మన కోరికలన్నీ అడిగితేనే యిస్తాడు. నీవే స్వయంగా నీకష్టాన్నీ ప్రభువు దగ్గర చెప్పి ప్రార్థించుకో” అన్నాను. మనము నమ్మిన ప్రభువు హృదయవాంఛలు తీర్చు సమర్థుడు అత్యవసరతను బట్టి నాకుమార్తె పశ్చాత్తాపంతో ప్రార్థించి విధేయతతో తను కోరినట్లుగా కాలేజీసీటు పొందింది. తర్వాత చదువులలో ఘనవిజయాన్ని సాధించి ఎం.బి.ఎ ప్రవేశం పై పరీక్షలలో 550 మార్కులు పొందింది. వాక్యము ద్వారా ప్రభువు ఆమెతో మాట్లాడారు.

“దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును తప్పక నెవవేరును, ఆలస్యముగా వచ్చినను కనిపెట్టుము అవి తప్పక జరుగును. జాగుచేయక వచ్చును.”

నాకుమార్తె విశ్వాసము ప్రార్థన ఆధారంగా విద్యలో మంచి ప్రగతి సాధించింది. మంచి కళాశాలలో ప్రవేశము కల్గింది. ఎం.బి.ఎ లో 69వ ర్యాంకు లభించింది. తల్లి ప్రార్థనలు శక్తిగలవని అందరూ గుర్తించారు. మెల్లగా నాభర్తలో మార్పు కల్గుట ఆరంభమైంది. విగ్రహారాధన కూడా మానివేసారు. ఈ గణనీయమైన అద్భుత అనుభవాలన్నీ పుస్తక రూపంగా వ్రాయమని ప్రభువు నాకు తెల్పారు. పుస్తకమునకు పేరు కూడా తెల్పారు. “ఊహకందని సత్యాలు” నాభర్త ఆరోగ్యము క్షీణించనైయున్నదని కలలో స్పష్టంగా చూచాను. కాస్త కలవరం కల్గింది. పాస్టరుగారితో తెల్పి ప్రార్థన కోరాను. సంఘమంతా భారంతో ప్రార్థించింది. కాని మంచి సిద్ధపాటుతో నుండగా 1995 అక్టోబరు 16వ తేదీ ప్రభువు పిలుపు అందుకున్నారు. మూడవసారి గుండెపోటు చాల తీవ్రంగా వచ్చిన కారణము వల్ల కోలుకో లేకపోయారు. క్రీస్తునందు మరణించినందున క్రైస్తవ పద్ధతిలో సమాధి కార్యక్రమాన్ని జరిగించాము. మా బంధువులకీ క్రైస్తవ ఆరాధన ప్రార్థన, గీతాలు పాడుట ఆశ్చర్యాన్ని కల్గించింది. సువార్తను మొదటిగా వినగల్గారు. నాపెద్దకుమారుడు ప్రభువును నమ్మాడు. క్రైస్తవ పద్ధతిలో దుర్గాసిరిషా అనే అమ్మాయితో చర్చిలో వివాహన్ని జరిపించాము. చిన్న కుమారుని వివాహము

హోటలు గదిలో జరుగనైయున్నదని ప్రభువు చూపించారు. రమాదేవితో వివాహము క్రైస్తవ నమ్మకముతోనె జరిపించాము పెద్దకుమారుడు కొన్ని వ్యాపారసమస్యలు ఎదుర్కొన్నాడు. దేవుని ప్రార్ధించగా కోల్పోయిన సొమ్మును పొందగలమని ప్రభువు చెప్పి సహాయముచేసారు. మాట తప్పని రక్షకుడు సమస్త సమస్యలతో పరిష్కారాన్ని చూపించి అభయాన్నిచ్చారు.

**కుమార్తె విశ్వాసయాత్ర :**

నాఏకైక కుమార్తె కళ్యాణి వివాహము ఎన్నో సమస్యలు, అపజయాల నెదుర్కొనగా అద్భుతాలు చూపించారు. విజయవాడలో మరనాతా విశ్వాస సమాజము ప్రార్థనా మందిరములో వాక్య బోధనలచే ప్రభావితమైన నాకుమార్తె మోజెస్ చౌదరిగారి ఆర్ధ్వర్యాన నీటి బాప్తీస్మము పొందింది. ఆమె వివాహము అందముగా నున్న యువకునితో జరుగునని ప్రభువు చూపించారు. నమ్మినవారికి అసాధ్యములన్నీ సుసాధ్యములు కాగలవని నాకుమార్తె జీవితమే గొప్ప సాక్ష్యముగా మారింది.

1997 జనవరి 23వ తేదీ, పెద్దభ్బాయి ప్రయత్నంలో ఒన సంబంధము నాకుమార్తె వివాహనికై తెచ్చారు. కానీ ప్రభువు ఇంజనీరుతో అందమైన యువకునితో నా నిర్ణయంతో నిశ్చయించాను రెండవసారి తెలియజేసారు. అప్పటికేనా యిద్దరికుమారులకు సంతానము కల్గింది. కుమార్తె అవివాహితగా మిగిలిపోయిందని లోకులు కాకులుగా విమర్శలు చేయసాగారు. ఈ నిందల మధ్య చాల భారంతో వాగ్థానాలాధారంగా ప్రార్థించాము. ప్రతి భారమైన ప్రార్థనకు ప్రభువు స్వరము ద్వారా నాకు జవాబునిచ్చేవారు. ఒకసారి దర్శనము ద్వారా నాకు జవాబునిచ్చేవారు. ఒకసారి దర్శనములో అగ్నిలో సంచారము చేయువ్యక్తిని చూచాను. యిప్పుడు సంప్రదించే సంబంధము మీకు సూటుకాదని తెల్పాడు. నీకుమార్తెకు సరియైన సంబంధాన్ని ముందే నిర్ణయించానని చెప్పాను కద! అని మూడోసారి తెల్పి ధైర్యపర్చారు.

2000 సంవత్సరము ఏప్రిల్ 8వ తేదీ గొప్ప దర్శనాన్ని చూపించారు. ఆదర్శనములో ఒక తెల్లని చాప కన్పించింది దానిపై 13 మంది దేవదూతలు తెల్లని వస్త్రాలతో కూర్చున్నట్లుగా చూచాను వారి చుట్టూ తెల్లని మేఘాలు

ఆవరించివున్నాయి. నేను వారిని సమీపించాను. "మీరంతా దేవుని నుండి వచ్చారని నాకు తెలుసు నాకుమార్తె కళ్యాణి వివాహము ఎప్పుడు జరుగునో చెప్పగలరా? అని అతృతతో ప్రశ్నించాను. ఇప్పుడు కాదు, చాల కాలముంది అన్నారు. అప్పటికే 25 సంవత్సారాలు వయస్సున్న కుమార్తె గూర్చి బాధతో బిగ్గరగా ఏడ్చాను. నాకుమార్తె అమెరికా ప్రవేశానికి ధరకాస్తులు పెట్టుకోగా వీసా లభించింది. ఆమె వెళ్ళదని ప్రభువు చెప్పారు. అంతలో ఉద్యోగాన్ని కోల్పోయిననూ ఆమె విశ్వాసాన్ని కోల్పోలేదు. ఆర్థికంగా మాస్థితి దిగజారింది. ఈ అనుభవాల్లో విలువైన ఆత్మీయ పాఠాల్ని నేర్చుకున్నాము. నాకుమార్తెతో దేవుడు దర్శనాల ద్వారా మాట్లాడసాగారు.

2002 ఆగష్టు 11వ తేదీ ఆమె కొక దర్శనము కల్గింది. నాకుమార్తె ముందుగా త్రిత్వమైన తండ్రి కుమార పరిశుద్ధాత్ములు ఆసీనులై యుండగా పెద్దల సమక్షంలో పెద్దవిందు జరుగుటచూచింది. నాకుమార్తె తినుటకు ఆహారము ఏమీలేదని విచారంతో నుండగా దేవుడే స్వయముగా సింహాసనము నుండి లేచి దిగివచ్చారట, సమీపించి అమ్మా, నీకు తినుటకేమీ లేదా? అని ప్రశ్నించి, నీకు రుచికరమైన ఆహారాన్నిస్తానని చెప్పి బంగారు పళ్ళెంలో ఆహారాన్ని అందించారట, ఈ దర్శనము చూచిన కళ్యాణి అత్యంత ఆనందంతో దేవుని స్తుతించింది. ఆ రోజుల్లో గుంటూరుజిల్లాలో పెద్దముక్క అనే గ్రామంలో ఒక మందిరము నిర్మాణము పూర్తయి ప్రారంభోత్సవ మీటింగునకై పాస్టర్ మోజెస్ చౌదరీగారు విచ్చేస్తూన్నట్లు తెలియగా నేను వెళ్ళాను. విచ్చేసిన స్త్రీలలో ఒకామె నాకుమార్తె కొరకు ఒక సంబందాన్ని ప్రస్తావించారు. వాళ్ళబ్బాయి సింగపూరులో ఉద్యోగం చేస్తున్నాడని, ఇంజనీరు అని తెలిసింది. ప్రభువు చెప్పిన సంబంధము ఇదేనేమో మంచిగా తోచిందని చెందని సంతోషించాను. కానీ నాకుమార్తె పూర్తిగా దేవుని చిత్తములో కనిపెట్టాలని 40 రోజులుగా ఉపవాసం ఉంటానని తెల్పింది. అద్భుతంగా ఆమెకు ముంబాయిలో 25వేలు జీతంలో టాటా కంపెనీవారి ఉద్యోగము లభించింది. వాక్యాధారగా నమ్మింది.

"మనలో కార్యసాధనకమైన తనశక్తి చొప్పున మనము అడుగువాటి కంటెను ఊహించు వాటికి కంటెను అత్యధికముగా చేయగల శక్తిగల దేవునికి క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగ గాక ఆమెన్. మరొక అద్భుతంగా నామనుమరాలు ప్రమాదవశాత్తు కరెంటు

తీగ తగిలిననూ దేవుడే కాపాడాడు. ఒంటరిగా నాకుమార్తె ముంబాయిలో ఉద్యోగం సమస్యల కాధారమగునని నేను తోడుగా వెళ్ళాను. అక్కడ క్రైస్తవ విశ్వాసుల సహవాసాన్ని వెదుక్కున్నాను. ఆశ్చర్యరీతిగా మంచి విశ్వాసుల సహవాసం దొరికింది. క్రీస్తు ప్రేమలో ఆదరణ పొందాము.

నవంబరు 2004వ సంవత్సరము 6వ తేదీ మరలా ప్రభుని స్వరం విన్నాను. ప్రభువు సింగపూరు ఇంజనీరు కళ్యాణికై సిద్దపర్చారనియు వారి కుటుంబము పూర్తిగా ప్రభుని విశ్వాసులని తెలుసుకోని కనిపెట్టాము. ఆరోజుల్లో నాకు గుండె జబ్బు వచ్చి డాక్టరు రమేష్ ఆస్పటల్‌లో చికిత్స కై వెళ్ళగా ఆరాత్రి ప్రభువునాతో సూటిగా మాట్లాడి ధైర్యపర్చారు. స్వస్థత నిచ్చే యెహోవాను నేనే అని మాట్లడి స్వస్థపర్చారు. "నిన్ను స్వస్థత పర్చు యెహోవాననే" నాకు కుమార్తెకు ప్రభువు మరలా దర్శనమిచ్చి గొప్ప జనముల మద్య సాక్షమిస్తున్నట్లు చూచింది.

పిబ్రవరి 2005 సంవత్సరము 25వ తేదీన మరొక దర్శనంతో ఒక్కనెలలో కళ్యాణి వివాహము నిశ్చయమైనట్లు ప్రభువు చూపినట్లుగా సరిగ్గా 28వ తేదీ 2009 మార్చి నెలలో ఘనంగా మోజెస్ చౌదరిగారి ఆధ్వర్యంలో వివాహం కావాలని ప్రార్థించాము. ఆరోజు సతీమణి గారితో అమెరికా ప్రయాణము మధ్యలో మాయింటికి వచ్చి కళ్యాణి వివాహం కొరకు ప్రార్థించారు. ఆ తర్వాత 2009 మార్చి 31వ తేదీ సింగపూరు నుండి వరుని తల్లి నాగేశ్వరమ్మగారు ఫోను ద్వారా వారి సంతోషాన్ని తెల్పారు. "ఇందిరగారు, నాకుమారుడు మంచి విశ్వాసి నాకుమారుడు తన వివాహము కొరకు దేవుని చిత్తాన్ని కనుగొనుటకై ప్రార్థించగా కళ్యాణిని చూపించారు. జకర్యా గ్రంథంలో వాక్యము దర్శనము ద్వారా స్థిరపడ్డారు.

విజయవాడ మేము వచ్చి వివాహ ప్రయత్నాలు చేద్దాం అన్నారు. చెప్పిన రీతిగా ఏప్రిల్ 9తేదీన మేము కలిసి సాక్షాలు పంచుకోని ప్రార్థన పూర్వకంగా వివాహానికి సిద్ధపాటుగా ప్రయత్నాలు చేసాము. దేవుడే మధ్యవర్తిగా నుండగా మేము బహుగా ఆనందించాము. వివాహము నిర్ణయము తర్వాత నా అల్లుడుగారైన జాషువాగారితో మాట్లాడాను. ఎందువల్ల ఎక్కువ సమయము తీసుకోని నిర్ణయము చేసికోగల్గారనగా అతని అద్భుత సాక్షం వివరించారు. కట్నల లేకుండా ప్రభువు మాటకులోబడ్డారు మోజెస్ చౌదరిగారి ఆధిపత్యంలో 2009, జాన్ 17వ తేది మరనాత విశ్వాస సమాజము మందిరములో పరిశుద్ధ వివాహము జరిగింది.

వివాహానికి విచ్చేసిన అనేకులు అద్భుతంగా సమకూర్చిన రీతిని బట్టి యిద్దరి సాక్షాలు విని ఆశ్చర్యపడి ఆనందించారు.

నా జీవితంలో 8 సంవత్సారాలుగా విశ్వాసంతో అనేక అద్భుతాలు, దర్శనాల ఫలితముగా ఊహించిన శక్యమైన ఆశ్చర్యకార్యాలు నాపట్ల నాబిడ్డల పట్ల ప్రభువు జరిగించారు. అనుభవాలన్నీ సాక్షముగా వ్రాయుధన్యత నిచ్చినందుకై దేవునికే స్తుతి మహిమ ఘనత ప్రభావము కృతజ్ఞతతో చెల్లిస్తున్నాను. వాక్యము ద్వారా ప్రభువు నాతో నాకుమార్తెతో మాట్లాడి ఆత్మీయంగా బలపర్చారు.

"సిద్ధించిన మనోవాంఛ జీవవృక్షము కోరిక సఫలము కాకుండుట చేత హృదయమునొచ్చును". ప్రభువు చిత్తంలో 2000 జనవరిలో అమెరికాకు వెళు ్ళటకు వీసా లభించింది. ఆమెకు అమెరికా వెళ్ళాలనే కోర్కె చిన్నప్పటినుండి చాల ఆశ వుండేది. ఆవీసా నాలుక గీసుకోవడానికి కూడా విసికిరాదని ప్రభువు నాతో చెప్పగా నిజంగానే విఫలమయింది. అమెరికాలో ట్విన్‌టవర్స్ పడిపోవుట ద్వారా వెళ్ళలేక పోయింది. ముంబాయిలో టి.సి.యస్‌లో ఉద్యోగము, పెండ్లి తర్వాత సింగపూర్‌లో భర్తతో ఉద్యోగమునకై వెళ్ళారు. బాబును బహుమతిగా యిచ్చారు. అమెరికా వెళ్ళు ప్రయత్నాలు కొనసాగించగా మరలా విసా లభించింది. 2008వ సంవత్సరంలో అల్లుడు జాషూవ ముందుగా వెళ్ళు ధన్యత లభించింది. 2008 వ సంవత్సరములో ఫిబ్రవరి పాప కూడ వెళ్ళింది. రెండవపాప పుట్టుక సమయంలో 2010వ సంవత్సరము నవంబరులో నేను కూడా అమెరికా వెళ్ళు ధన్యత లభించింది. సింగపూర్‌లో నుండగా మంచి దైవసహవాసం లభించింది. దైవసేవకుల సన్నిహితుల అమెరికాలో డెట్రాయిట్‌లో సహోదరులు జి.పిరావ్‌గారు, జి.జాన్‌గారు రేడియో ప్రసంగీకుని సోదరుని కుటుంబము మంచి సేవ, సహవిశ్వాసుల భక్తిగల దైవసన్నిధిలో మేమంతా పరిచయమయ్యాము.

సహోదరులు ఐక్యతకలిగియుండుట ఎంతో మనోహరము వంటి ఆనందాన్ని అనుభవించాము. జి.వి.రావుగారు రాజకుమారిగారి నాయకత్వంలో, జానీ, కరుణగారి అప్యాయతతో డెట్రాయిట్ సహవాసములో అత్మీయ మేలు పొందిన జ్ఞాపకాలు మరువలెము. సింగపూరులో నాకుమార్తెతో నుండగా అమెరికాలో నుండు అల్లుడుగారిని చేరు నాకుమార్తెకు తోడుగా నుండగా కవిత సుధాకర్‌గారు, ఆత్మీయ సేవకులు అన్య దేశంలో ఎంతో ప్రేమను అందించారు. ఆప్రాంతంలో గృహం కొరకు దర్శనము ద్వారా చూపిన గృహమును నేను డెట్రాయిట్‌లో నాకుమార్తె

అల్లుడు  పొందిన గృహమును చూచి ఆశ్చర్యపడ్డాను. అదే గృహాన్ని ముందుగా దర్శనములో స్పష్టంగా చూపించారు. నాజీవితంలో ఎన్నో దర్శనాల నెరవేర్పును బట్టి దేవుడు ఎంతైన నమ్మదగినవాడని ఘనపర్చాను.

"నన్ను ప్రేమించువారిని, నేను ప్రేమించున్నాను. - నన్నుజాగ్రత్త వెదకు వారు, నన్ను కనుగొందురు.


ఐశ్వర్య ఘనతలు, స్థిరమైన కలిమియు -  నీతియు నాయొద్దనున్నది"

వాక్యాధారముగా నడిపించే గొప్ప దేవుడు మనకున్నాడని నా సాక్షాము చదువుచున్న మీరంతా క్రీస్తు ప్రేమను రుచి చూచి ప్రభువుకై నమ్మకమైన సాక్షులుగా నిలవాని నా హెచ్చరిక క్రీస్తుకే సర్వదా మహిమ ప్రభావము కల్గుగాక మనమంతా నిత్య జీవానికి వారసులము కావాలని నాదీన ప్రార్థన. అట్టి కృప మనకందరికీ కల్గుగాక ఆమెన్. హల్లెలూయ

"అలలపై నడిచిననా యేసయ్యా గలిబిలిని కలవరములను తొలగ జేసిన కలుష హరుడా నాయేసయ్య మీకే వందనాలు".

# బడికి వెళ్ళని నేను బైబిలు చదువు అద్భుతం చేసి సేవలో క్రీస్తు నిలబెట్టారు

**బిషప్. సామ్యుల్. కె/ హైదరాబాదు**



"నరపుత్రుడా, నీవు చక్కగా నిలబడుము, నేను నీతో మాట్లడవలెను."

**పరిచము :**

నేను వరంగల్ సమీపంలో ఒక కుగ్రామములో జన్మించాను. మానాన్నకు 12మంది కుమారులు 12 మంది కుమార్తెలున్నారు. నేను ఆఖరి కుమారుడిని తినుటకు ఆహారము చాలేదికాదు, చదువుకొనుటకు పాఠశాలలేని పల్లెటూరు. వస్త్రాలు సరిగ్గా ఉండేవికావు, నాపేరు వీరాస్వామి. చేలల్లో పండ్లు, పంటలలో కంకులు తింటూ ఆకలి తీర్చుకొనేవాడిని.

కల్లు బాగా త్రాగేవాడిని, సిగరెట్లు అలవాటుయ్యాయి. దొంగతనంగా

పోరుగింట్లో కోడిని తెచ్చుకుని చంపి కాల్చుకుని తినేవాడిని. కల్లుత్రాగిన చెట్లు నరికేవాడిని చాల వింతగా మూర్ఖంగా ప్రవర్తించేవాడిని. నేను కాస్తబాగుపడాలని నాకు మానాన్న పెండ్లిచేసాడు. ఒక పాపకు తండ్రినయ్యాను. నాకంటిపై పెద్దగడ్డ వల్ల చాల వికారంగా నున్న నాముఖం చూచి అందరూ భయపడేవారు. నాభార్య బిడ్డలతో నన్ను వదిలిపెట్టింది. నాతల్లిదండ్రులు నన్ను పోషించలేక చస్తే చచ్చానని వదిలేసారు. ఒంటరిగా వరంగల్లు 60 కి॥మీ నడిచి ఆస్పటల్ చేరాను. కాని హైదరాబాదు గవర్నమెంటు ఆస్పత్రి గాంధీకి వెళ్ళమన్నారు. దిగులుగానడిచివెళు ృ వేళలో మాఊరి చాకలివాడు కన్పించాడు. పామరుడైననూ ప్రేమగలవాడై నందున పోరుగువార్ని ప్రేమించేవాడు విద్యావంతుడు కానక్కరలేదు కదా!

నన్ను చూచి అలింగనము చేసుకుని నాయింటికిరా బాబూ అని ఆహ్వానించాడు. సైకిల్ రిక్షా త్రోక్కగలవా అని అడిగాడు. సైకిలు త్రోక్కలేను కదా! అన్నాను. సైకిల్‌రిక్షా నేర్పించగలవని, నేర్పి యింటికి తిరిగి వెళ్ళనచో, ఈ రీతిగా బ్రతుకవచ్చు నని బ్రతుకుతెరువు చూపాడు. నన్ను కలిసిన రాత్రి కంటిగడ్డ చిత్రంగా చితికి చెడుద్రవంగా చాల స్రవించింది. నాగడ్డకు స్వస్థత లభించింది. నెమ్మదిపొందాను.

నీకు ఏభాష కూడారాదు. తెలుగు కూడా సరిలేదు రిక్షా త్రొక్కి యిక్కడే జీవించుట మంచిదన్న చాకలివాడి సలహాద్వారా కాస్త డబ్బు సంపాదించి బ్రతుకసాగాను. అది 1970వ సంవత్సరము హైదరాబాదులో మూలప్రాంతాల్లో జీవించగా ఒకరోజు బాడుగ దొరికింది.

**క్రీస్తులో ఆదెమ్మద్వారా పరియము :**

ఆదెమ్మ అనేస్త్రీ తన భర్తను రిక్షాలో ఎక్కించు కోవాలని నన్ను కోరింది. తను వెళ్ళిన స్థలము నుండి తిరిగి అదేప్రాంతానికి తేవాలని రాకపోకకై సొమ్మిస్తానంది. సరే నన్నాను. ఆమె భర్త నా రిక్షాలో వాంతిచేసికొనగా చాల అసహ్యం కల్గి ఆగ్రహంతో చిరాకుపడ్డాను. ఆదెమ్మ సాధ్వీమణి, శాంతమూర్తి నీకేదేవుడైనా తెలుసా బాబూ అని ప్రశ్నించగా, నాకేదేవుడు తెలియదు. మాఊరిలో ఎవరినీ పూజించలేదు గాని ఈ ఊరికి వచ్చాక మీ యింటి సమీపంలో నున్న చిన్న దేవత గుడిలో వందనము చెప్పుకుంటూ పూజిస్తూ ఏదైనా మంచి జరగాలని ఆరాధిస్తున్నానని తెల్పాను.

నీవు ఆరాధించే దేవత నిన్ను దయగా చూచి మాట్లడిందా?, కన్పించిందా? లేదని చెప్పాను బాబూ, నీవు యేసుబాబు గూర్చి విన్నావా? ఆయన నిజమైన దేవుడు చనిపోయిన వారిని కూడా బ్రతికించగలడు. నాకు యవ్వనంలో ఒక బిడ్డ పుట్టగానే నాభర్త చనిపోయాడు. నేను శవం కూడా చూడకుండా గదిలో దేవుడిని తలస్తూ ఏడ్చి "అయ్యా, నాభర్త లేకపోతే పడుచుతనంలో బిడ్డలతో ఎలా బ్రతకాలి? నాకు నాభర్త తప్పక కావాలయ్యా అని కన్నీటితో ఏడ్చాను. ఆయన చనిపోయి అప్పటికే రెండవరోజు, శవం తీసేయ్యాలి గోలగా అరుస్తున్నారు. అకస్మాత్తుగా అద్భుతము జరిగింది. తక్షణము ఉలిక్కిపడి లేచినట్లు నాభర్త లేచాడు. అందరము ఆశ్చర్యపడ్డాము. యేసుబాబును నమ్మాను. మరొకబాబు పుట్టాడు. వాంతి చేసికున్న వ్యక్తియే నాభర్త అని చెప్పగా నేను అవాక్కయ్యాను. నాకలను అనుమానము ఎక్కువగనుక ఈమె చెప్పిన మాటలు సరియైనవో కాదోనని యిరుగు పోరుగు వారిని సంప్రదించాను.

ఆదెమ్మ చాల యేసుభక్తురాలు నిజమే ఆమెభర్త చనిపోగా ఆమె ప్రార్థించగా బ్రతికాడు. రెండురోజుల తర్వాత బ్రతికాడని మేము చూచి ఆశ్చర్యపడ్డాము. అంతేకాదు శత్రువులు మంత్రశక్తిగలవారు ఆమెను చంపాలని యిల్లు కాలిపోవుటకు నిప్పుపెట్టారు. అది కాలకపోగా వారిండ్లు కాలిపోవుట చూచాము. ఆమె దేవుడునిజముగా గొప్పవాడు అన్నారు. దేవుని నమ్మితే నిజంగా కష్టాలు వస్తాయని ఆదెమ్మ చెప్పినను, ఆదేవుడే నేను నమ్మదగినవాడని తలంచి ఎక్కువ వివరాలు అడిగేవాడిని. ఈపరిస్థితుల్లో నాదగ్గర డబ్బులున్నాయని గ్రహించిన అత్తమామలు నాభార్యను నాదగ్గర వదిలిపెట్టారు. రిక్షా త్రొక్కి జీవిస్తూ యేసును నమ్ముకొని ఆదెమ్మతో చనువుగా ఉండేవాణ్ణి. ఆమెకు పండ్లు ఊడిపోయాయి. తెల్లని జుట్టుతో ఉండేది. ఆడదానికి ఆసూయ అనుమానం ఎక్కువని నా అభిప్రాయము నాభార్య నాపై గొడవపెట్టుకుని వెళ్ళిపోయింది. మరలా ఒంటరి జీవితం ఆరంభమైంది.

నాభార్య ఎక్కడున్నదో యేసు దేవుడా నాకు చూపండని ప్రార్థించాను. అద్భుతంగా నాకు స్పష్టంగా లాలాపేటలో చింతచెట్టు క్రింద నిలబడినట్లు చూపించారు. దేవుని శక్తి గొప్పదని స్తుతించి, వెంటనె వెళ్ళాను. ఆమె అదెస్థలములో ఉంది. నన్ను చూచి తప్పించుకుని పారిపోవుటకు ప్రయత్నించింది గతంలో నాకు చాల కోపముండేది. ఆమెను కొట్టి నప్పుడు రక్తం కారేది. "నేను నిన్ను కొట్టను

మారిపోయానని నచ్చ జెప్పి తిరిగి తీసికొని వచ్చాను. ఆరోజు రిక్షాత్రొక్కలేదు. డబ్బులులేవు తినడానికి, భార్యకు, పాపకు పెట్టాలంటే ఏమి లేనందున ప్రార్థించుకోని తిరిగి రిక్షాలాగాలని బయలుదేరి బయటకు రోడ్డు ఎక్కాను. ఆస్థలంలో కొత్త 5 రూపాయల నోటు దోరికింది. సమీపంలో ఎవరైనా పోగొట్టుకొన్నారేమోనని దగ్గర వారని అడిగాను. మా దెవరిదీ కాదని తెల్పారు. ఆతర్వాత అది దేవుడే నాకందించారని సరుకులు తెచ్చుకోగా ఒకవారం తినుటకు సరిపోయాయి.

**అద్భుతాలు ఆరంభము :**

నేను సమీపంలో నున్న చర్చికి వెళ్ళి ప్రార్థన చేసికుని చిరిగిన బట్టలతో నిలిచి యేసుదేవా, నాకు కనబడవా? అని ప్రార్థించి, సికింద్రాబాదు సంగీత సినిమా హాలు సమీపంలో సెయింట్ఆనీ స్కూలు పిల్లలను యింటికి తీసుకెళ్ళి రిక్షా బాడుగ పూర్తిచేసుకోని అదే రిక్షాలో పండుకొని నిద్రపోయాను. ఎవరో పలుకరించినట్లు భావించి లేచి చూచాను. ఒక వృద్ధుడు లాంతరు చేతిలో నుంచుకోని ఒక చేతిలో చిన్న చీటి పట్టుకుని నాకు చూపించి ప్రశ్నించాడు. బాబూ, ఈ చీటిలో అడ్రసు చదివి చూడు అన్నాడు. నాకు చదువురాదండి అని అన్నాను. లేదు చూడయ్యా అన్నాడు. అది నేను చేతిలో పట్టుకోనగానే పెద్దబైబీలు గ్రంథముగా మారింది, చాలా ఆశ్చర్యపడ్డాను. అది తీసిచూడు అన్నారు. సరిగ్గా తెరచి చూడగానే నేను అద్భుతంగా చదువుట చేతనయింది. (యెహెజేలు 2:1)

"నరపుత్రుడా నీవు లేచి నిలువు నీవు సేవ చేయాలన్న వివరాలున్నాయి. నేను దిగ్భ్రాంతితో నుండగానె కెదురుగా ఆవ్యక్తి అదృశ్యమయ్యారు. ఆ తర్వాత ఆయన పేరు తెలిసింది. జేకబ్ జయకుమార్గారు కన్పించి రిక్షా వాస్తావా అన్నారు. సరేనన్నారు. గుడ్న్యూస్ పుస్తకాల షాపు దగ్గరకు వెళ్ళి తిరిగి అదే రిక్షాలో మరొక స్థలం చేరాలి. నీవే కనిపెట్టివుండు అని తెల్పి డబ్బులిస్తానన్నారు. సరేనని గుడ్న్యూస్ వద్ద దింపి కనిపెట్టాను. ఒక గంట సమయమయింది. కాని మనిషి కన్పించలేదని లోనికి వెళ్ళి చూడగా ఒక షెల్ఫునిండా పరిశుద్ధ గ్రంథాలున్నాయి. నేను ఆపేరు ఆశ్చర్యంగా చదువగల్గాను పరిశుద్ధగ్రంథము పాస్టరుగారు నన్నుచూచి "అరె మర్చిపోయానయ్యా, రా, వెళ్దాం అన్నారు. అయ్యా నాకా బైబీలు కావాలి డబ్బులు అంతాకట్టలేను అర్ధరూపాయి ఒక వారనికి చొప్పున తీర్చుకుంటాను" అన్నాను. డబ్బులు వద్దులె తీసుకో అని రూపాయిన్నరకు బైబీలు కొని నాకిచ్చారు. నాకు

అదెమ్మ బైబీలులో ఉన్న మాటలు చెప్పుట జ్ఞాపకము వచ్చింది. యింటికి రాగానే కాళ్ళు, చేతులు కడుగుకోని కూర్చుని బైబీలు తెరచి చూచాను. యోహెజ్కేలు (2:1) చదివిన తర్వాత రోమా 12 :1 కన్పించింది. సజీవ యాగంగా నాజీవితాన్ని సమర్పించాలనియు, యిట్టి సేవయుక్తమయిదని వుంది. సేవ చేయాలని దేవుడి చిత్తమయితే నాబ్రతుకు ఎంతటిది? నా అనుభావాలన్ని తెలుసుకొన్న ఆదెమ్మ చాల ఆనందించింది. 1971 - 72 సంవత్సరములో విజయవాడలో బైబీలు ట్రయినింగులో చేరాను. చదువుట వ్రాయుట అద్భుతంగా దేవుడే నేర్పించారు.

మీరు ఫిలడల్ఫియా చర్చిలో సేవ అప్పగించగా 40 మంది గొల్లలకు సువార్త చెప్పి ప్రార్ధన చేసేవాడిని అద్భుతాలు జరుగుట ఆరంబమయ్యాయి. ఒక కుంటివాడు కాళ్ళ వంకరతో కర్రలో కన్పించాడు. నమ్మితే దేవుని మహిమను చూడగలవని బైబీలు చెప్పుచున్నది. విశ్వాసంతో యేసునామంతో ప్రార్థించాను. కాళ్లు సరిగ్గా వచ్చినడిచాడు. గంతులు వేస్తూ పరుగెత్తాడు. క్రైస్తవమత వ్యాప్తి చేస్తున్నానని కొందరుఉగ్రులై నన్ను తరిమికొట్టారు. భోజనం లేక యింటింటికి వెళ్ళి అడిగితే క్రైస్తవులకు అన్నం పెట్టమనేవారు. ఎవరైనా దయతో పెట్టిన జొన్న అన్నము తినడానికి పాత్రలు లేక రాతిబండను కడిగి తుడిచి అక్కడ పెట్టుకొని తినేవాడిని నా భార్యకు ఒకే చీర ఉంటే ఉతికి అరవేసికొని వాడుకొనేది. అట్టి భయంకర పేదరికాన్ని అనుభవిస్తూ క్రీస్తు సువార్త ప్రకటిస్తూ సాగిపోయాను. బస్సులు ఆగిన చోట నిలిచి సువార్త తెల్పి స్వస్థతా ప్రార్థనలు జరుగుట ఆరంభించగా కొందరు గుర్తించి ఒక సంఘము ఇచ్చారు. గొప్ప సేవ దేవుడే వందల, వేల మధ్య కొనసాగించు ధన్యతనిచ్చారు. సేవ చేయు శత్రువుల మధ్య నిలిపారు. ప్రభువు ఘనపర్చుకొని మహిమపర్చుకోనురీతిగా సేవ నేడు కొనసాగుట అద్భుత కృపయే. నా జీవితంలో గుర్తుంచుకొనగల్గిన అద్భుత మేమనగా చాలమంది రోగులు స్వస్థత పొందుటను బట్టి ఒకసారి చనిపోయిన ఒకవ్యక్తిని నర్సమ్మ ఆమెను నా ముందుంచారు మీ క్రీస్తు పేర అద్భుతాలెన్నో చేస్తున్నావు. ఇక ఈ నర్సమ్మను బ్రతికించాలి చూచుకొ అని నా ముందు నిలబడ్డారు.

నేను భయపడ్డాను అయ్యా, నేనీ పని చేయలేను. నేను హాతసాక్షి అయిపోవుటకు సర్వసిద్ధమే అని నిలిచాను. అప్పటికే నర్సమ్మ శవమునకు నోటిలో కంటిలో చీమలు చేరాయి. ఉబ్బిపోయిఉంది పక్షవాతపు రోగిగా భావించిను గాని

అది శవమని గుర్తించి మౌనమయ్యాను. ప్రభువు గొప్పదేవుడు అవమానకరమై స్థితిలో కూడా నమ్మి సేవ చేయువారిని విడిచి పెట్టువాడు కాడు. క్రీస్తును నమ్మిన తర్వాత బాప్తీస్మము తీసికొని బైబీలు ట్రైనీంగ్ పొందిన పాస్టరుగా ప్రజలముందు నిలిచి అవహేళన పాలగుటకు రోషముగల దేవుడు సహింపక "సమూయేలు, నా కుమారుడా, నీవు నా శక్తిని శంకిస్తున్నావు నమ్ముట లేదేమి? సర్వశక్తిమంతుడను కానా, ప్రార్థించు అన్న స్వరము ఉరుమువలె విన్పించింది. ఈ సవాలు చేయుటకు వచ్చినవారు 60 మంది ఉన్నారు.

నా దగ్గర ప్రార్థనా సమయంలో 100 మంది సభ్యులున్నారు. 160 మంది సమక్షంలో నమ్మకము నాకు రానప్పటికే ధైర్యం చేసి ప్రార్థించాను. ఏమీ సంభవించలేదు రెండవసారి ప్రార్థించాను. 160 మంది ఒక్కసారిగా భూమి కంపించగా క్రింద అపస్మారక స్థితిలో పడిపోయాను. ఆక్షణంలో గొప్ప అద్భుతం సంభవించింది. నర్సమ్మలో కదలిక ఆరంభమైంది. తలప్రక్కకు త్రిప్పించి ఆ తర్వాత లేచింది. హల్లెలూయ, ఎంత గోప్ప దేవునిని మనము ఆరాధిస్తున్నావో గ్రహించిగల్గుచున్నామా? విద్యాహీనుడనై, దొంగగా జీవించి కఠిక పేదరికంలో జీవించి, అందరూ నిరాకరించిన నన్ను యేసయ్య పేరు పెట్టి సమూయేలుగా మార్చి గొప్ప సేవకునిగా పాస్టరుగా సంఘములో దైవజనునిగా గౌరవమిచ్చి, చదువు నేర్పిన దేవునికి నేను నమ్మకమైన సాక్షిని నా సజీవసాక్షము అక్షరాల నమ్మదగినదై దేవునికి మహిమ కల్గించి మీలోని విశ్వాసాన్ని పెంచాలని దిక్కులేని నన్నే దీవించి నావయ్యా వందనాలు యేసయ్య, యిదేనా కన్నీటి ప్రార్థన ఆమెన్... హల్లెలూయ

# ఆకు దర్శనము నన్ను సేవకు సిద్ధపర్చగా క్రీస్తు సేవకుడనయ్యాను

**శ్యామ్ కిషోర్ / హైదరాబాద్**

యిర్మియా 33:3



"నాకు మొఱ్ఱపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను నీకు తెలియజేయును" ని గూఢమైన సంగతులన్నీ దేవుడే తెల్పాలి.

**పరిచయము :**

నా బాల్యము నుండి క్రైస్తవ సంబంధమైన విషయాలపై నిరాసక్తితో గడిపాను. ఇంజనీరింగు చదివే రోజుల్లో నా తోటి విద్యార్థి ఒక మంచి క్రైస్తవుడయినందున అతని ద్వారా చాల విషయాలు వినేవాడిని నేను జవహర్‌లాల్ విశ్వవిద్యాలయము టెక్నాలజీ కాలేజీ జీవితం నాలో గణనీయమైన మార్పు తెచ్చింది.

నా తల్లి దండ్రులకు కొంచెమే క్రీస్తు గూర్చి తెలుసు నా రూములో నున్న సహవిద్యార్థి ప్రవర్తనలో ఆత్మ స్థైర్యాన్ని నిబ్బరాన్ని గమనించేవాడిని. అతనికున్న శాంతి, నెమ్మదిని గుర్తించి ఆశ్యర్యపడి, నీవే గొప్ప శక్తివంతమైన జీవితాన్నెలా పొందావు? అని ప్రశ్నించగా, బైబీలే నాజీవిత రహస్యమన్నాడు. సరే అతను పొందిన శక్తి ఆత్మనిగ్రహం గూర్చి తెలిసికోవాలని బైబీలు చదువుట ఆరంభించాను. కొన్ని ప్రత్యేక వచనాలు చాల ఆకర్షణీయంగా నన్ను చలింపజేసాయి. చాల స్పందించగా ధ్యానించుట ఆరంభించాను. నేను బైబీలు సత్యాలను వ్యతిరేఖించలేక లేదా అంగీకరించలేక లేదా సంపూర్ణ సమర్పణ చేయలేక సందిగ్ధావస్థకు చేరాను. చివరకు ఏదైనా చర్చికి వెళ్ళాలని ఆశించి వెళ్ళాను.

అదే ప్రప్రధముగా నేను వెళ్ళిన మొదటి ఆరాధనా స్థలమైయున్నది. ఆ మందిరములో దైవజనుడు ఆధ్యాత్మిక పరిణతలో దివ్యశక్తిని కల్గినవాడై దయ్యాలు వదిలించుటలోను, రోగాలు స్వస్థతపరుచుటలో చాల ప్రత్యేక ప్రతిభకనపర్చుట నన్ను విభ్రాంతికి గురిచేసింది. దయ్యాలు పారి పోతున్నాయని స్వయంగా చూచాక,

నాకు కూడా ఆదివ్యశక్తి కావాలనిపించింది. నేను ఆ పాస్టరుగారి చెంతకు చేరి, ఎవరీ దేవుడు వివరంగా నాసందేహాలు తీర్చాగలరా అని అడిగాను.

ఎందరో స్వస్థతలు పొందుతున్నారు. ఈ వింతలన్నీ సైకలాజీకల్‌గా ప్రభావము చేతనా అని ప్రశ్నించగా, బాబూ, యేసు మాట్లాడే దేవుడు, నీతో మాట్లడగలడు. ప్రార్థించుకోగల్గితేనే నీకు ప్రత్యక్షంగా నీ సందేహాలు తీర్చగలరనియు, నిన్ను నీవు సమర్పణ చేసికోవాలని తెల్పారు నేను ఆ తర్వాత 3 సంవత్సరాలుగా ప్రార్థించి విసిగిపోయాను. నా విద్యాభ్యాసాన్ని సరిగా కొనసాగించలేని అసహాయుడనయ్యాను. ఒకసారి క్రమంగా మూడురోజులు సత్యాన్వేషణగా నిజదేవుని తెలిసికోవాలని, సందేహాలు తెలుసు కోవాలని భారంతో ప్రార్థించాను. సజీవుడైన నిజదేవుని స్వరం విన్పించింది. అది 11:30 రాత్రి వేళ నన్ను పిలిచి, బాబూ ముందుగదికిరా ! అన్నారు. నేనేమీ ఈ అనుభవానికి సిద్ధంగా లేను అయితే ముందుకు వెళ్ళి సోఫాలో కూర్చోమన్నారు. మామూలుగా నాప్రక్కనె కూర్చున్నారు.

నాతో మాట్లాడుట ఆరంభించారు. నాలో అనేక ప్రశ్నలన్నీ ఆయనను అడగగానే మంచి జవాబులిచ్చారు. తెలియక నేను నా పాపాలన్నీ క్రమంగా ఒప్పుకొనుట ఆరంభించాను. ఆయన నాతో చెప్పిన విషయాలన్నీ 6 పేజీలు వివరంగా వ్రాసేసాను. ఆయన నాతో మాట్లాడిన వివరాలలో నా సోదరి గూర్చి, బంధువులను గూర్చి అమ్మమ్మ గారి గూర్చి ఎన్నో సత్యాలు వివరించారు. నాకు ఆయనతో మాట్లాడిన విశేషాలన్నీ తృప్తికరంగా ఆనందాన్ని కల్గించాయి.

ఆ తర్వాత నన్ను నిలువబడమని చెప్పారు. ఒక మూలగానున్న ఆకును చూపించి తీయమని తెల్పారు. అది ఎండిన ఆకు పచ్చని ఆకు 10 రోజులు పడివుంటే వాడిన స్థితిలో ఉంది. పట్టుకుంటే అది పోడిగా మారిపోయే స్థితిలోనుంది గ్లాసులో నీరు తెమ్మన్నారు. ఆ నీటిని ఆకుపై పోయమన్నారు. అది వెను వెంటనే పచ్చగా మారింది. ఈ ఆకును చూపించి ఒక స్త్రీ అనారోగ్యం గూర్చి వివరించి, మరిన్నీ నీరుపోయమని చెప్పారు. ఆకు పగిలింది ఆదృశ్యాన్ని చూపించి ఆస్త్రీ రక్తనాళాలు పగిలిపోయాయి అన్నారు.

ఆకు ఎడమ భాగంలో తెల్లని మచ్చను చూచాను. అదే కాన్సరు వ్యాధిగా తెల్పారు. కొద్ధిసేపటికి అది నల్లగా మారింది బాబూ, నీవు వెళ్ళి ఆ స్త్రీకై ప్రార్థించాలి

ఆ కేన్సరు రోగి నీప్రార్థనల వల్ల స్వస్థత పొందుతుందని తెల్పారు. నాలో ఈ సంభాషణంతా 10 నిముషాల వ్యవధిలో జరిగింది. ఆకును నా చేతికిచ్చారు. నాతో ఒకేసారి ఆనందము భయము రెండూ కల్గాయి. నాప్రశ్నలకు జవాబు లభించినందున ఆనందం కల్గింది. మరుసటిరోజు ప్రభువు ఆదేశించినట్లు ఆస్త్రీయింటిలోనికి ప్రవేశించుటకు వెళ్ళి తలుపు తట్టాను. 60 సంవత్సరాల పైగా వయస్సున్న వృద్ధురాలు ఎదురైంది. "అమ్మా, నన్ను క్రీస్తు ప్రభువు మీయొద్దకు పంపారు." అని తెల్పాను. లోపలికి రా బాబూ అని పిలిచింది. ఆమె క్రైస్తవురాలు కాదు, అమ్మా, నీవు క్రీస్తు విశ్వాసివి కాదు కద, నన్నెందుకు ఆహ్వానించావు? అని అడిగాను.

నాలో కాన్సర్ వ్యాధి ఉంది. చాల ముదిరిన స్థితిలోనున్నాను. ఎడమ భాగము దెబ్బతిన్నది. యేసు బాగు చేస్తారనే నమ్మకముతోనే ఉంది ఎవరో తెలిసిన వ్యక్తి యేసుక్రీస్తు స్వస్థత పర్చు దేవుడని చెప్పగా నమ్మకంతోనె ఉన్నది. డాక్టర్లు వైద్యం ఆమెను స్వస్థపర్చ లేకపోయింది. నాకు ఆకుపై నీరుందని దేవుడు చూపించారని చెప్పాను. "నాకుమారుడా, నా ఊపిరితిత్తులలో నీరుంది డాక్టర్లు దానిని బయటకు పీల్చుటకు ప్రయత్నిస్తున్నారు. అని తెల్పింది. నీ లోపలి భాగంలో ఏదైనా పగిలియుందా? అని అడిగాను. నేను దర్శనములో పగిలిన ఆకు చూచానని తెల్పాను నాకు లోపలి నరాలన్నీ పగిలియున్నాయి అని తెల్పింది. నేను అతి బలహీన స్థితిలోనున్నానని తెల్పింది ఈ స్థితిలో ఆమె క్రీస్తును నమ్ముట తన భర్తకు అయిష్టము గనుక చాల భయపడుతూ క్రీస్తును నమ్ముతానని తెల్పింది. భర్తయంటిలో లేని సమయాల్లో సమీపంగా నున్న క్రైస్తవ దేవాలయానికి ప్రవేశించి తన బాధతీసివేయమని దీనంగా ఏడ్చి ప్రార్థించుకుటుందట. ఈ రీతిగా 2 నెలలుగా ప్రార్థనలోనె గడుపుచున్నానని తెల్పింది.

ఈ అనుభవసాక్షము గొప్ప సాక్షముగా కలదు. రెండు ఆత్మలు ఒకేసారి తృప్తిపడగలవు. దేవుడు నిజమైన శక్తిగల దేవుడని నమ్మకము గల అనుభవాన్నిస్తున్నారు. ఆమె ప్రార్థనలకు జవాబుగా స్వస్థతరానైయుంది. నాకు దేవుని గూర్చిన సందేహలన్నీ పటాపంచటవుతున్నాయనే ఆనందం కల్గింది. ఎన్నో విలువైన వివరాలు ఆకురూపంగా తెల్పారు. నన్ను ఆమెపై చేతులుంచి ప్రార్థించమన్నారని చెప్పి ఆమెపై చేతులుంచి ప్రార్థించగా, అద్భుతంగా తక్షణము

అద్భుత స్వస్థతలభించింది. ఎవరు నమ్మినా నమ్మకపోయినా, నేను క్రీస్తే నిజదేవుడని దృఢంగా ఆధారాలతో నమ్మాను. యేసుమాత్రమె స్వస్థతపర్చు దేవుడు డాక్టర్లుకు అసాధ్యమైనది దేవునికి సర్వమూ సాధ్యమే నా చదువు పూర్తి చేయనా ప్రభువా? అని అడిగాను తగిన సమయంలో నేను నిన్ను పిలుస్తాను. వేచియుండమన్నారు. ఆ తర్వాత ప్రభువునాకు తోడుగా నుండగా 12 సంవత్సరాల తర్వాత తన సేవ చేయవలసినదిగా ప్రభువు పిలిచి గొప్పగా ఆయన మహిమార్ధమై వాడు కొనుట ద్వారా నేను ధన్యుడయ్యాను. ఘనత మహిమ ఆయనకై చెందుతుంది. యేసే నిజమైన సజీవుడగు దేవుడు వాక్యము నిజమైనది ప్రతి ప్రశ్నలకు జవాబివ్వగల బైబీలు గొప్ప గ్రంథము. బైబీలులో వివరాలు క్రీస్తు గూర్చినవి ముమ్మాటికీ సత్యాలు క్రీస్తు అద్భుతాలు చేయగలరు.

ఈ పరిచర్య కొనసాగు అనుభవాలన్నీ ఆది క్రైస్తవులు అది అపోస్తులుల కాలంలో జరిగినవే కొనసాగుచున్నాయి. వీటికై దేవుని అపార శక్తి, అజేయప్రమేయమే కారణము. మేమందించే రాకడ సందేశాలన్నీ దేశమంతా అందించి ప్రజలను ఉజ్జీపర్చాలనే ఆకాంక్ష ఎందరో ఆత్మీయ మేలులతో పాటు శారీరక స్వస్థతలు పొందుచున్నారు. రకరకాల క్యాన్సర్ వ్యాధులు గలవారు, గుండెవ్యాధులు, పక్షవాతం గల రోగులు, మూత్రపిండాలు చెడిపోయినవారు, డయాబెటీస్, రక్తపోటు బాధితులు, మెదడు జబ్బులు గలవారు, లివరు వ్యాధులు చర్మ వ్యాధులు గలవారు స్వస్థతలు పొందుట ప్రభువు హస్తములో ఉండుట వలన సాధ్యమగును. సైతాను పీడితులు విడుదల పొందుచున్నారు. త్రాగుడుకు బానిసలైనవారు రక్తములో దోషం గలవారు, మూగ చెముడులో బాధపడువారు కీళ్ళవాత రోగులు, కండ్ల జబ్బులు థైరాయిడ్ రోగగ్రస్తులు ప్రార్థన ద్వారా సంపూర్ణ స్వస్థతపొంది దేవుని కీర్తించి మహిమ పర్చుట ఆనందం కల్గించగా స్తుతిస్తున్నాము. సూచక క్రియలు ఆశ్చర్యకార్యాలు జరుగుటకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ఆయన గూర్చి వివరించుచు మహిమపర్చుచున్నాము. విభిన్న మతశాఖలలో ఐక్యత కల్గిస్తున్నాము. సంఘాలలో ఉజ్జీవము ప్రభుని శక్తిని గుర్తించునట్లుగా పాడుచున్నాము.

ఒకే తండ్రికి మనమంతా బిడ్డలము అనే గ్రహింపు కావాలి. క్రీస్తు అవయవాలుగా పరిశుద్ధాత్మ ద్వారా గొప్ప అద్భుతాలు జరుగుట ద్వారా దేవుని

ఘనపర్చుట మన ప్రధాన కర్తవ్యం. కడవరి వర్షం కురవాలి ప్రపంచం ఒకే ప్రేమతో ఏకంకావాలి. ఆయన గాయాల ద్వారా స్వస్థతను అంతా నమ్మాలి. అంతే క్రీస్తు ప్రభుని శిష్యులుగా మనమందరము ఏకమై సదా సేవ చేద్దాము.. ఆమెన్.

# చదువురాని దానివని దిగులు చెందకు నిన్ను విద్యావంతుల మధ్య నిలబెట్టెదనని వాగ్దానమిచ్చారు

**యాదమ్మ / హైదరాబాద్**

యెషయా 41: 14,15

"పురుగువంటి యాకోబూ, భయపడకు నేను నీకు సహాయము చేయుచున్నాను కక్కులు పెట్టబడి పదునుగల క్రొత్తదైన నులిపిడి మ్రానుగా నిన్ను నియమించి యున్నాయి.



**పరిచయము :**

నా పేరు యాదమ్మ అతి పేదవారిగా హీనజాతిలో జన్మించాను. నా తండ్రి, నాకుటుంబీకులంతా ఆనకట్టు నిర్మాణంలో రాళ్ళుమోయవారంగా కూలీచేసి బ్రతికేవారము. అక్కడ రాళ్ళు కొట్టే ప్రాంతములో డైనమేట్ ప్రేలుడువల్ల నాతండ్రి కళ్ళు గ్రుడ్డివయ్యాయి. మా జీవితాలన్నీ అంధకారమయ్యాయి. నాకు 12 సంవత్సరాల వయస్సులో తినడానికి తిండి లేక ఖాళీ కడుపుతో నిద్రపోయేదాన్ని. మానాన్న స్నేహితుడు కూడా గ్రుడ్డివాడు గనుక బిక్షమెత్తి కుటుంబాన్ని పోషించుకోమని సలహా యిచ్చాడు. చాలకాలము నా బాల్యమంతా అమ్మమ్మ దగ్గరనె పెరిగాము. మా నాన్నకు, మా అమ్మ శీలంపై అనుమానంతో చాల బాధించేవాడు. మా అమ్మను కొట్టి బాధించిన సమయాల్లో మా నాన్న చస్తే బాగుండునని భావించేదాన్ని నాకు చాల కోపమువచ్చేది. చంపెద్దామని తలంచేదాన్ని మేము నలుగురు బిడ్డలమైతే మొదటి ముగ్గురు తనకు పుట్టలేదని అక్రమసంతానమని భావిస్తూ చివరి చెల్లి తనబిడ్డగా స్వీకరించాడు. మమ్ములను రాళ్ళ పనికి ప్రోత్సాహించి మిమ్ములను భాదించే తండ్రిని విడాకులమ్మని అనేవారు గవర్నమెంటువారే విడాకులు మంజూరు చేయగా మానాన్నకు 30వేలు సొమ్ము యిచ్చారు. అది బ్యాంకులో ఉంచుకున్నాడు.

తనవంతుగా కొంతసొమ్మును అమ్మకి ఇమ్మని అమ్మ అడిగితే నిరాకరించాడు.

గ్రామపెద్దలు పెద్దమ్మాయినయిన నన్ను వ్యభిచారం చేయమని బలవంతపెట్టి మా అమ్మను చంపుతామని బెదరించేవారు మా అమ్మ మొదటిగా నిరాకరించినను నన్ను గ్రామపెద్దకు కన్యత్వాన్ని త్యాగం చేయుటకు నన్ను మభ్యపెట్టి ప్రయత్నించింది. ఒక రోజు సినిమాకు వెళ్దామని నన్ను సిద్దపరిచి ఆప్రాంతంలో గ్రామ పెద్దకు నన్ను అప్పగించాలనే ప్రయాత్నాన్ని నేను కనిపెట్టాను. యిద్దరినీ బ్రతిమిలాడి ఏడ్చాను. ఎందుకీ రీతిగా నన్ను బలిచేస్తున్నావమ్మా? యిది నీకు తగునా? అని ప్రశ్నించి, చెయ్యి విదిలించుకొని పారిపోయాను. నన్ను శారీరకంగా కొట్టి గాయపర్చి భాదించింది. కంచే చేను మేస్తే నేను ఎవరిని ఆశ్రయించగలను? లోలోపల చాల కుమిలిపోయి ఏడ్చి అలసిపోయేదాన్ని మా అమ్మను ఎదిరించి ప్రాధేయపడ్డాను. "అమ్మా, నాకు ఏవ్యక్తి అయిన మగవాడయితేచాలు వెదకి పెండ్లిచేయి. జీవితంతము నేను పడివుంటాను. అతను కుంటి, గ్రుడ్డి, అంగవిహీనుడు, మతిలేని వాడయినా పర్వాలేదు దివ్యంగా పడివుండి బ్రతుకుతాను. నన్ను వదిలించుకో అని బిగ్గరగా ఏడ్చి చేప్పాను. చివరకు నాకు కట్నం లేకుండా పెండ్లి చేసింది. నా భర్త మంచివాడు. నేనంటే చాల ప్రేమతోనుండేవాడు. కేవలము 3 లేదా 4 నెలలు మాత్రమే కలిసి జీవించాము నన్ను వదిలి చివరకు భూటాన్ వెళ్ళిపోయాడు. నేను అత్తగారింట్లో కాయకష్టం చేసుకుంటూ జీవితం కొనసాగించే రోజుల్లో, మా గ్రామ పెద్ద నామీద మోజు పోలేదని నన్ను వెంటాడాడు. నా అత్తకు బంగారము, డబ్బు లంచమిచ్చాడు. ఆమె బియ్యం కొంటానికి బజారుకి వెళ్ళాలని కారణం చెప్పి నన్నుగదిలో వుంచి బయట గొళ్ళం పెట్టి గ్రామ పెద్దను నన్ను ఉపయోగించుకోమని ప్రోత్సాహచ్చింది. నాభర్త నా దగ్గర లేదని నన్ను ఉంచుకొని కొన్న సంవత్సారాలు గడిపే ప్రణాళికలోనున్నారు.

నాకు గది బయట దగ్గువిన్పించి పరిస్థితి గ్రహించగా చాల భయం, దుఃఖము ఆవరించింది. నాగుండె పగిలిపోయింది. నా జీవితము విషాదంగా మారింది. ఒకే గదిలో కాపురముండేవారము దగ్గరలో గొడ్డలి తీసి బయట నున్న గ్రామ పెద్దను చంపుతానని ధైర్యంగా వెంటబడ్డాను. అనుకొని పరిస్థితిలో ప్రాణభయంతో గ్రామ పెద్ద పరుగెత్తి పారిపోయాడు. నానోరు మూగబోయింది. నాగుండె రాతిగా మారింది. చాల బిగ్గరగా ఏడ్చాను. వినేవారే లేదు. ఇక

నక్సలైటుగా మారి ఒక కత్తి సిద్ధం చేసుకొని ఎన్నటికైనా గ్రామ పెద్దను చంపాలని పగపట్టాను.

నా భర్తకు ఉత్తరం ద్వారా సమాచారం పంపాను. "నీవు తిరిగి వస్తావా? రావా? నేను మరలా పెండ్లి చేసుకుని దూరంగా వెళ్తానన్నాను. కనీసం 5 సంవత్సరాలు ఒంటరిగా జీవించాక తిరగివచ్చాడు. నేను బ్రతకాలంటే నక్సలైటులో చేరాలని ఉందన్నాను. నా గతం, నా పగను గూర్చి ఎవరితో చెప్పలేదు. నాది ప్రేమవివాహం కాకపోయినా నాకు మంచి భర్త లభించాడు గాని దగ్గర లేని స్థితికల్గింది. నా కోరికను మన్నించగా యిద్దరము నక్సలైటులో కలిసిపోగా 6 సంవత్సరాలు కొనసాగించాము.

నా పగపోలేదు, అనుకోని రీతిగా నాభర్త మరణకరమైన వ్యాధిలో మంచము పట్టాడు. భూతవైద్యుని ఆశ్రయించాము. మా తల్లి యింటివద్ద దేవతలుండేవారు. పుట్టవద్దమట్టి తీసి పసుపు పెట్టి పూజలు చేసి ఆరాధించేవారము ఏదైనా రోగమువస్తే ప్రత్యేక పూజలు చేసి బలులు ఇచ్చేవారము ఆరక్తము మా మీద పూసికొనేవారము. ఏ విధమైన స్వస్థత రాలేదు. అత్తగారింట్లో దేవత ఒకరాయిపై పసుపు రుద్ది నిలబెట్టేవారము. ప్రత్యేక దేవత పెండ్లి అయిన రాత్రి ఒక్కచూపుతో భర్తను పోగొట్టు కొన్నదని మహిమ గలదని పసుపు పూస్తూ పూజలు చేసాను. ఏశక్తిని ఆశ్రయించిననూ ఏరకమైన మార్పు రాక చాల దఃఖము బాధతో కుమిలిపోయాము.

మా అమ్మయిల్లు చేరిన తర్వాత సమీపంలో యేసుక్రీస్తు భక్తులతో అమ్మకు పరిచయము కల్గింది పాస్టరు కె.డి. సమూయేలుగారు దయ్యములను వెళ్ళ గొట్టుట, రోగులను స్వస్థతపర్చుట గూర్చి తెలుసుకొని క్రొత్త దేవుడి ద్వారా నాభర్త బాగుపడతాడనే ఆశకల్గింది. నాకన్నా మా అమ్మకు నమ్మకం కల్గింది. డాక్టర్లు నాభర్తకు స్వస్థతరాదని పంపించివేసారు. నేను యింటిలోనె ఉండగా అమ్మతో పాటు యింటిప్రక్కవారు ప్రార్థన చేయించాలని నాభర్తను తీసుకెళ్ళాను. నేను వెళ్ళకపోతే నిందిస్తారని నేనే అయిష్టంగా బయలుదేరాను. ఆపాస్టరుతో చెప్పాను. "అయ్యా మీ దేవునితో చెప్పి నాభర్తకు స్వస్థతనిచ్చే ప్రయత్నం చేస్తారా?" అమ్మా, మేము నీ భర్త కొరకు ఎందుకు ప్రార్థించాలి? నాదేవుడు నీభర్త కొరకు ఎందుకు సహాయం చేయాలి? నీపనివాడా?" అన్నారు. నాకు మాటరాలేదు సరే డాక్టరు

దగ్గరకు వెళ్తే మేము డబ్బులిస్తాము అతను మందిస్తాడు. అదీ ఒక సంబంధము అంతే ఎందరో దేవుళ్ళను ఆశ్రయించి విఫలమయ్యాము. ఏశక్తి కూడా పనిచేయలేదు.

ఈ దేవునిలో శక్తిని ఆశ్రయించి నా భర్తను రక్షించుకోవాలని ఆశించి "యేసూ, నీవుపొందిన గాయాల ద్వారా స్వస్థతలు అని చెప్పారు. నేను నీ రక్తం ద్వారా పాపాలు క్షమించబడి రక్షణ లభిస్తుందని విన్నాను. నీదయవుంటే నన్ను కనికరించు" అని ప్రార్థించాను. ఆక్షణంలో మా ఇద్దరిపై చేతులుంచి ప్రార్థించగానే నా భర్తకు స్వస్థత, దయ్యాలు వదిలిపోయాయి. నాకు రక్షణ లభించింది. పాస్టరుగారి బోధలు ద్వారా నీటి బాప్తీస్మం పొందాము. ప్రభువు బైబీలు చూడమని స్వరంలో మాట్లాడారు. నాకు చదువురాదు, కానీ అద్భుతంగా చదువుగల్గాను. ఒక దర్శనంతో పెద్ద పొలంలో పచ్చనిపంట కోయమని వృద్ధునివలె కన్పించారు. నేను పగతో దాచిన కొడవలి నాకిచ్చారు కోయుటనేర్పారు, నన్ను మార్చారు.

కోత విస్తాంగా ఉంది పనివారు కొద్దిమంది ఉన్నారని తెల్పారు. నాసేవ చేయాలని చెప్పారు. బైబీలులో గొప్ప వాగ్దానాలన్నీ స్వరంతో చెప్పారు. నేను బైబీలు మాత్రము చదివే ధన్యత అద్భుతంగాయిచ్చారు. నాస్వకీయులంతా పేదవారే నేను నమ్మిన దేవునికి జీవితాలు మార్చే శక్తి ఉంది. చేపలు పట్టే పేతురును మనుష్యులనుపట్టే జాలరిగా మార్చిన రీతిగా నా జీవితం అట్లే బలమైన సాక్షిగా మార్చి ఆయన నోటి బూరగానన్ను మార్చారు. దర్శనాలు నిదర్శనాలు నా విశ్వాసాన్ని బలపర్చగా ప్రతిచోట బలమైన సాక్షిగా, క్రీస్తే నిజమైన మార్గం, తల్లిలాగ ప్రేమిస్తాడు తండ్రిలాగా జాలిపడతాడు. స్నేహితునిగా ఆదరించి ప్రేమిస్తాడు.

రాకడలో పెండ్లికూమారునిగా రానైయున్నాడు. నేను గతంలో నక్సలైట్లు మధ్య జీవించాను. నేడు నా సమర్ధత ప్రభువిచ్చిన తలాంతులను సమాజము గుర్తించింది. నన్ను ఫౌండరుగా, డైరెక్టరుగా అనేక అనాధులకు, విధవలకు పెద్దవయస్సుండిన వృద్ధులు నిరాధారులైనవారికి, స్వస్థతలేని ఎయిడ్స్ రోగగ్రస్తులకు స్వచ్ఛందసేవకు చేయు సంస్థలలో ఘనంగా సేవ అవిరామంగా గొప్ప విశ్వాసంతో గొప్ప దేవునికి సేవచేయుట నాధన్యతగా భావించి దేవుని ఎల్లవేళలా స్తుతించుచూ సాగిపోతున్నాను.

నాసాక్షము మీకు ప్రభువుపై విశ్వాసాన్ని పెంచుటకు సహకరించాలని నా ధీన ప్రార్థన ఆమెన్. "నాఅడుగును స్థిరపరిచెను. బండపైనన్ను నిలిపారు. క్రొత్త గీతము నానోటనుంచారు. అనేకులెహోవాను నమ్మెదరు. హల్లెలూయ.

# మరణం నుండి జీవం కల్గించి క్రీస్తే నిజరక్షకుడని నమ్మకము కల్గించారు.

**బల్లా మల్లేష్ / హైదరాబాద్**

మత్తయి 28 :20

"యుగ సమాప్తి పర్యంతము సదాకాలము మీతో ఉంటాను."



**పరిచయము :**

నేను హిందువుగా జన్మించాను. చాలకాలము పూజలఫలంగా నా తల్లిదండ్రులకు జన్మించాను. నా ముందుగా పుట్టిన నలుగురు తోటివారు చనిపోగా నా తర్వాత పుట్టిన యిద్దరు బిడ్డలు చనిపోయారు. నేనే ఏకైక పుత్రుడిని కావున అతి గారాబము చేయుటచే పూర్తిగా చెడిపోయాను. నాతల్లిదండ్రులు నాకొరకు చాల బాధపడి ఏడ్చేవారు. త్రాగుడు, జూదము, రౌడిషీటరుగా నాజీవితం చాలహీనస్థితి దిగజారి హత్యచేయు హంతకునిగా సిద్ధపడ్డాను. విషపూరిత నాజీవితం వల్ల మరణము ఎదుర్కోనుటకు సిద్ధపడ్డాను. నా మరణము నాతల్లిదండ్రులకు మనశ్శాంతిని కల్గించగలదని ఆశించాను. రైల్వేలో ఉద్యోగినయ్యాను.

వివాహము జరిగింది ముగ్గురు పిల్లలు కల్గారు. యిద్దరు కుమారులు ఒక కూమార్తె జన్మించారు.జూదము వ్యసనాలతో మార్పురాలేదు. కొందరి స్నేహితుల వల్ల మోసపోయాను. వారిని చంపాలని చూచాను నాబిడ్డలు నన్ను అడ్డుకొని ఆపారు. తర్వాత ఆలోచించాను. ఒక హంతుకుడి బిడ్డలుగా నా బిడ్డలు జీవించరాదని పగ ఆపుకున్నాను. నాకు నా జీవితంపై చాలవిరక్తి కల్గింది. మరణము చివరి నిర్ణయముగా చాల ప్రయత్నించాను, నిరాశ నన్నువరించింది. మా ఆఫీసులో ప్రయోగశాలలో నత్రికామ్లమును త్రాగేసాను యిల్లు చేరగానే నా కడుపులో

విపరీతమైన మంటలు ఆరంభమయ్యాయి. నా కేకలు భయంకరంగా విన్పించి ప్రక్క స్నేహితులు వచ్చి నన్ను ఆస్పత్రికి చేర్పించారు. అది లాలాగూడ ఆస్పత్రిగనుక వారు ఈ రీతిగా నున్న రోగులకు ప్రత్యేక చికిత్స చేయాలంటూ అతి ప్రమాదకరంగా నా స్థితి తయారైంది. నత్రి కామ్లములు లోపలి ప్రేగులను కాల్చేస్తుంది గనుక బ్రతుకుట అసాధ్యమన్నారు. నన్ను గమనించగా నారక్తనాళాలన్నీ మండిపోయి నాశనస్థితికి చేరుతున్నాయని చెప్పారు. నల్లని వాంతిఅయింది. నాస్వర పేటికమండిపోతుంది. నీరుత్రాగలేని స్థితిలోనున్నాను. నాలో చర్మం లేదనిపించింది మరణపు అంచుకు చేరను. నా రక్తనాళాలలోనికి ద్రావకాన్ని పంపారు. ఆ తర్వాత ఇ.ఎన్.టి. ఆస్పత్రికి నన్ను తరలించారు. నేను మరణిస్తే యిది ఆత్మహత్య ప్రయత్నం గనుక ఆకుటుంబము శ్రమల పాలుకాగలదని హెచ్చరించారు. హైదరాబాదులోని గడ్డకేసులన్నీ మద్రాస్ పెరంబూరు ఆస్పత్రికి పంపుతారని తెలిసింది. అప్పటికే అతి ప్రమాదకరంగా వున్నయిద్దరు రోగులు మద్రాసు చేరారు. వారికి కొబ్బరినీళు ్ళగరాటాలో పోస్తున్నారు. కాని రెండురోజులు తేడాలోయిద్దరు రోగులు మరణించారు. నేను కూడా తప్పకమరణించే స్థితిలో నున్నానని ఎంచి ఆపరేషన్ చేయుటకు నిరాకరించి యింటికి వెళ్ళిపోమ్మని చెప్పేశారు.

పాలు, ద్రావకాలు గరాటలో పంపుతూ మరణం వరకుచూచుకోమని సలహాయిచ్చారు. నాతల్లి నా స్థితిని చూచి గొల్లుమని ఏడుస్తూవుండగా నాగుండె పగిలిపోయింది. దీనంగా నిల్చి చూస్తున్న నాభార్య బిడ్డలను చూచాక తరిగి బ్రతాకాలనే ఆశకల్గింది. ఆరోజుల్లో ఆస్పత్రి రోగులను దర్శించి ప్రార్థించే మిషనరీవారు నాపడకను చేరారు. బైబీలులో ప్రత్యేక సందేశాలను వారంతా సువార్తననుసరించి అక్షరాల పాటించే దైవజనులను తర్వాత గ్రహించాను సువార్తను ప్రకటించు వారిపాదాలు అత్యంత సుందరమైనవే.

మత్తయి 25:35

"నేను ఆకలి గొంటిని మీరు నాకు భోజనము పెట్టితిరి దప్పిగొంటిని నాకు దాహముచ్చితిరి. పరదేశినై యుంటిని, నన్ను చేర్చుకుంటిరి దిగంబరినై యింటిని నాకు బట్టలిచ్చితిరి రోగినై యుంటిని నన్ను చూడవచ్చితిరి" చివరి వాక్యము క్రీస్తుపేర చేసే పరిచర్య అత్యంత విలువైనదని నేడుభావిస్తాను. నాకు క్రైస్తవులంటే హీన భావముండుట చేత, అమెరికా వారు డబ్బులిస్తున్నారని బాగతిని

అమెరికా దేవుడి గూర్చి బోధిస్తున్నారని అభిప్రాయపడ్డాను.

వారు చాల ఆప్యాయంగా నన్ను సమీపించి నాపేరు, నా అవసరత తెలుసుకొని యేసునామంలో ప్రార్థించమా? అని అడిగారు. అన్యదేశస్తుల దేవుడిని ధ్యానించుట నాకు అవసరతలేదని వారితో వాదించి, కించపర్చాను. వారిని బాగా నొప్పించి సువార్త చెప్పుట ఆటంకము కల్గించాను. గతంలో నా ఉద్యోగంలో క్రైస్తవలను డబ్బు కట్టని వారిని హింసించి కొట్టేవాడిని. వారునన్ను దూషించేవారు కాదు. నా పరిస్థితి తెలుసుకొని చాల ఆప్యాయంగా నన్ను చూడడానికి వచ్చి పలుకరించారు ప్రార్థించారు. నాకు చాల ఆశ్చర్యం కల్గింది. ఒక నర్సుతల్లి నన్ను సమీపించి ప్రతిరోజూ నాస్వస్థతకై కన్నీటితో క్రీస్తుప్రభుని కళ్ళుమూసుకొని ప్రార్థించుట చూడగా వింతగా తోచేది.

నాకొరకు వచ్చి ప్రార్థించిన హిందూవనిత పేరు వెంకటవరలక్ష్మి చాల ప్రశాంతంగా సౌమ్యంగా సున్నితంగావున్న స్త్రీ నన్ను సమీపించి, అయ్యా, నేను హిందుమతం నుండి క్రీస్తు అనుచరురలినయ్యాను చాల గొప్పగా పూజలు చేసేదాన్ని, నాకు బాల్యంలో కేన్సరు, గొంతులోవచ్చింది. నా ఆస్తిమొత్తము ఖర్చు చేసాను. ఇక 10, 11 రోజులలో మరణిస్తానని డాక్టర్లు తెల్పారు. నాభర్త చిన్న వయస్సులో మరణించాడు. నాకు పిల్లలు లేరు అందరి దేవుళ్ళను ఆశ్రయించి కొబ్బరికాయలు కొట్టాను. ఎన్నో క్రొవ్వొత్తులు వెలిగించాను. ఆఖరి మాటలు చెప్పుకుని మరణానికి సిద్ధపడమని డాక్టరు చివరిగా చెప్పేసారు ఒకసారి నేను ఒక రోడ్డుపై ప్రయాణిస్తూ దారిప్రక్కగా క్రైస్తవసమావేశాలు జరుగుట గమనించాను. పాస్టరుగారు ఒక వ్యక్తి క్రీస్తు గూర్చి మాట్లాడుట నా చెవిని తాకింది.

1 యోహాను 1:9 క్రీస్తురక్తము ప్రతిపాపము నుండి విమోచిస్తుంది శుద్ధిచేస్తుంది అని తెల్పారు. క్రీస్తు రక్తము, ఒక మనిషిరక్తము ప్రతివ్యక్తి పాపాన్ని పరిహరించి పరలోకవారసుల్ని చేయు ప్రభావము కల్గిస్తుందా? యిది నమ్మవచ్చా? ఈ ఆలోచనలో ఎలాగూ నేను మరణిస్తాను, కనీసము పరలోకము దక్కుతుందా? లేదా ఈ గొప్ప శక్తి నన్ను స్వస్థతపర్చగలదా? ఈ సందేహాలన్ని తీర్చుకోవాలని దైవజనుని చేరి ప్రశ్నించాను.

"అయ్యా, నేను అన్యపూజలు చేసే హిందూస్త్రీని, క్రీస్తు చెప్పిన మాటలు విన్నాను. నాపాపాలు క్షమిస్తారా? నాకు స్వస్థతనిస్తారా? నాకు పరలోకం

ఉందా? వెంటనే ఆయన క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరిస్తే తప్పక గొప్పకార్యాలు చేస్తారని అభయమిచ్చారు. నేను మరణించే స్థితిలో ప్రవాహంలో గడ్డిపూచ దొరికందా! అన్నట్లు క్రీస్తును నమ్మిచూద్దాం అని "ప్రభువు నాజీవితాన్ని స్వీకరించి క్రొత్త జీవితాన్ని యిస్తారా! దయచూడండి ప్రభు" అన్నాను.

గొప్ప నెమ్మది అవరించింది. నాపాపక్షమాపణ లభించి క్రీస్తు శక్తి నన్నావరించి గొప్ప శాంతి, వింత, ఆనందం, జీవితంపై ఆశ కల్గింది. బాప్తీస్మం ద్వారా క్రీస్తు విశ్వాసిగామారాను. నాకేవ్వరూ లేరు. మిషనరీ సేవలో లీనమయ్యాను. నావలె సందేహాలు సమస్యలు శ్రమలోని వారికి నా సాక్ష్యాన్ని వివరిస్తూ ప్రతివారికి కొరకు ప్రార్థిస్తూ సాగిపోతున్నాను. నీకు కూడా క్రీస్తులో జవాబుగా స్వస్థత రక్షణ తప్పక లభిస్తుంది, నమ్మండి అని తెల్పింది.

ఒక బైబీలు కావాలని అడిగాను, ఎందుకో ఆమె మాటలు నమ్మాలని అనిపించింది. విశ్వాసం అంకురించింది గతంలో చదివిన ఏ పుస్తకము నన్నూ ఆకర్షించలేదు గానీ, సజీవమైన తేనెలూరే, మధుర వాక్కులు నాకు అమృతధారలుగా జీవంపోసాయి. కొండమీద ప్రసంగం నన్ను ఆకర్షించగా ప్రతిసత్యాన్ని నమ్మాను. దీనంగా వినయంతో మోకరించి కన్నీటిలో నాపాపాలు ఒప్పుకోన్నాను. వరలక్ష్మి దేవుడా, నన్ను చేర్చుకోఅన్నాను. గొప్ప విడుదల లభించింది. గొప్ప అద్భుత స్వస్థతపొందాను. బాప్తీస్మం ద్వారా క్రీస్తు అనుచరుడనై సాక్షిగా మారాను. క్రీస్తు అందరీకి ప్రభువు. క్రీస్తు గొప్ప శక్తిగల దేవుడు మీరు నమ్మగలరా అట్టిధన్యత లభించాలని నాప్రార్థన.

ఆమెన్...

# దేవుని వాక్యమే నన్ను బ్రతికించింది బాధలో నెమ్మది నిచ్చింది.

**ప్రభుచరణ్ / హైదరాబాద్**



యెషయా 41:10

"భూదిగంతముల నుండి నేను పట్టుకొని దాని కొనల నుండి పిలుచు కొనినవాడా, నీవు నా దాసుడవనియే నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకోంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను. భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను. దిగులు పడకుము నేను నిన్ను బలపరతును".

**పరిచయము :**

నేను ఆంధ్రప్రధేశ్‌లో సాంప్రదాయ కుటుంబంలో గొప్పకులంలో వ్యాపారుల యింట్లో జన్మించాను. తక్కువ కులమువారిని హీనంగా చూస్తూవారిని కనీసం చేతిలో తాకుటకు యిష్టపడని రీతిగా జీవించాము. మాకు కిరణాషాపు ఉండేది పోలాలు కూడా వుండేవి. నేను విద్యారంగంలో శ్రద్ధతో కొనసాగే రోజుల్లో మా యింటిలో దొంగలు పడ్డారు. మాకుఉన్న బంగారము, డబ్బు, ఆస్తి అంతా దోచుకోగా మేము చాల పేదవారముగా మిగిలాము. నా చదువు ఆగిపోయింది. నేను కిరణాకొట్టులో పొట్లాలు కడ్తూగడిపాను. నా పనంతా పుస్తకాలు చిత్తు కాగితాలుగా చింపి సరుకులు పొట్లాలు కట్టేదానిని, ఒకసారి ఆకాగితాలులో సారాంశము నాకళ్ళను ఆకర్షించింది. పాపులను రక్షించుటకే క్రీస్తుయేసు ఈ లోకమునకు వచ్చారనే సత్యము నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమై యేసయ్య ఈ లోకానికి వచ్చారనియు మరోక సందర్భములో నశించిన దానిని వెదకి రక్షించుటకే మనుష్యుల కుమారుడీ లోకానికి వచ్చారని నమ్మాలి.

జక్కయ్య రక్షణ కథలో వుంది, నాలో ఆలోచన, ఆశ్చర్యము ఆరంభమయ్యాయి మేము నమ్మిన పురాణగాథలో వింతగావుండేది. దుష్టశిక్షణ, శిక్షరక్షణ అనగా దుష్టులను శిక్షించాలనియు, నీతిమంతులను రక్షించాలని మా గ్రంథాలన్నీ సారాంశమయితే ఈ కాగితంలో పాపులను రక్షించాలని వుంది కద

చాల వింతగా వున్నదని తలంచాను. క్రొత్త బోధవలె నున్నదని ఆలోచించి నేను నమ్మిన సత్యాలకు భిన్నంగా వున్నదని భావించి నావద్ద పనిచేసే కుర్రవాడిని అడిగాను. క్రీస్తుయేసు బోధలన్నీ యిదే పద్ధతిలో నుంటాయండి అన్నాడు.

క్రీస్తుయేసు ఎవరు? ఎందుకీలోకానికి వచ్చారు? బోధించిన గొప్పసత్యాలు నేను లోకానికి ఉప్పుగా వెలుగుగానున్నాను. మార్గం, సత్యం జీవమైయున్నానని చెప్పిన మాటలు ఆశ్చర్యం కల్గించగా నాపనివాడు క్రైస్తవ బోధకుని దగ్గరకు నన్ను తీసుకుని వెళ్ళాడు. నాలో తృష్ణ, తపన నాలో తెలుసుకోవాలన్న ఆరాటాన్ని బట్టి ఆబోధకుడెన్నో వివరాలు తెల్పాడు నాకు చాల నెమ్మది కల్గించాయి. నేనీ ఆసక్తితో నమ్మిన సిద్ధాంతాల్ని గ్రహించిన నాకుటుంబీకులంతా వ్యతిరేఖించారు. క్రైస్తవుల మతం తక్కువకులము వారిదని ఎంచి దయలేని రీతిగా నన్ను కొట్టి తిట్టి బాధించారు. బైబీలు చించిపడేసారు. నాలో రగిలిన తపన జ్వాల ఆరిపోలెదు. ఒక స్నేహితుని సహాయముతో బైబీలు సంపాదించాను. అతని దగ్గరనెఉంచాను చాటుగా వెళ్ళి చదివినందున నాకు దెబ్బలు తిట్లు తప్పేవి. మాకు పొలాలు ఉండేవి వాటిని నీరు పెట్టాలని నాకు అపని అప్పగించారు.

నేను పొలము దగ్గర నీరు పెట్టుటకు మరొక కూలీవాడిని రోజుకు రూ. 2 చెల్లించి, ఆ నాలుగు గంటల సమయాన్ని స్వేచ్ఛగా బైబీలు చదువుటకై వినియోగించువాడిని, ప్రతివాక్యమూ సజీవమైన రెండంచుల ఖడ్గమై నాలో దూరి నన్ను చైతన్యవంతుడిని చేసేది. వాక్య భాగమైన క్రీస్తుబోధ నాలో గొప్ప నిరీక్షణ కల్గించాయి. యేసునామము శక్తిగలది ఆశక్తితో దెయ్యాలను వెళ్ళగొట్టవచ్చు, స్వస్థతపర్చువరాన్ని పొందవచ్చు అద్భుతాలు సూచక క్రియలుచేయు సామర్థ్యము లభిస్తుందన్న వాక్యాన్ని అక్షారాల నమ్మాను. అప్పట్లో మావదినకు దయ్యం పట్టింది. ఎందరో భూతవైద్యుల నాశ్రయించాము. ఏమీ పనిచేయలేదు. ఒకరోజు మాకుటుంబీకులంతా ఒకేచోట చేరి ముచ్చటించే వేళలో నేను ధైర్యంగా చెప్పాను.

యేసు స్వస్థత పర్చువాడిని చెప్పిన మాటవారికి వింతగాతోచింది. చెప్పానుగాని ఎలా వదిలించాలి? ఎలా ఆరంభించాలో తెలియ లేదు. సరేనని యేసుపటాన్ని ఒకటి సంపాదించాను. సాధారణంగా మాకుటుంబములో ఏదైనా మంచి పనికి పూనుకున్నపుడు తిథి, నక్షత్రం గమనిస్తాము. అదేరీతిగా ఒకరోజు సమయం నిర్ణయించాను. ఒకరాత్రి 8 గంటల సమయంలో ఆపటాన్ని యింటివారి

ముందుంచి మాట్లాడుట ఆరంభించాను. "యేసు నీనామంలో ఈ దయ్యాన్ని దూరం చేయి. నేను నిన్ను నమ్మాను. నీవే సత్యదేవుడవు నీమహిమ చూపండి". ఆక్షణంలో వింత జరిగింది. మా వదినకు చదువురాదు. అన్యబాషలలో మాట్లాడసాగింది. వెంటనే స్వచ్ఛమైన  తెలుగులో చెప్పిన వివరాలు విని మాకుటుంబమంతా అవాక్కయ్యారు. ఆశ్చర్యంతో నోరు తెరిచారు. "యేసే నిజమైన దేవుడు, దేవుని వెలుగు ఈ గృహంలో ప్రవేశించింది. నన్ను భూతవైద్యుడే ఈ యింటికి పంపాడు. ఈ దేవుని శక్తిముందు నేను నిలువలేను ఈమెను వదిలి వెళ్ళిపోతాను". వెంటనె ఆమెకు పూర్తిగా స్వస్థతలభించింది. నావిశ్వాసాన్ని శంకించి కోట్టి బాధించినవారంతా నన్ను ఏమీ బాధించలేదు. వారికి జవాబు లభించింది.

ఈ సంఘటన ద్వారా నాలో విశ్వాసం స్థిరపడింది మరింత ఆత్మీయ బలాన్ని  పొందాను. అ భాగ్యులెందరో వ్యాధిలో బాధింపబడువారిపట్ల జాలికల్గి యేసునామములో ప్రార్థించగా రోగాలపై స్వస్థత లభించేది. తక్కువ కులస్తులతో కలిసి మెలసి జీవించుట మా కుటుంబీకులకు భాద కోపం కల్గించగా ఆటంక పర్చారు. క్రొత్తగా వ్యాపారము ఆరంభించి ఆటంకపర్చు కుటుంబాలకు దూరమయ్యాను. యేసుపాదాల వద్ద సేవకునిగా పేరు మార్చాను బైబీలు కాలేజీలో పాస్టరు కోర్సు చదివాను దైవసేవలో సాగిపోతూ క్రీస్తుసేవలో కొనసాగిపోవు చున్నాను. నాసేవార్థం ప్రార్థించండి. యేసే గొప్పదేవుడని నమ్మండి.

ఆమెన్..

# నేనే మార్గము, నాది బంగారు బాట అని చెప్పి క్రీస్తు నన్ను రక్షించారు

**పద్మ / విజయవాడ .**

లూకా 8:15



"మంచి నేలనుండు విత్తనము పోలిన వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించువారు."

**పరిచయము :**

నా పేరు పద్మ, మాది విజయవాడ. ప్రభువు నామంలో నేను మీతో నాసాక్షాన్ని పంచుకొను ధన్యతనిచ్చిన నా రక్షకునికే స్తుతి మహిమ కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

నా సోదరి కుమారి తనస్నేహితురాలి ద్వారా క్రీస్తును రక్షకునిగా స్వీకరించిన 6 నెలలు తర్వాత నాకు క్రీస్తును గూర్చి సాక్షము తెల్పింది. నేను, అమ్మకలిసి ఎందరినో పూజిస్తూ విగ్రహారాధనను ప్రేమించేవారం నాకు మా చెల్లిపట్ల చాలప్రేమ వుంది. ఈ దేవుళ్ళును ప్రేమించుటలో మతపరంగా చాల వాదించుకోనేవారము. ఈ ఒక్క దేవుళ్ళ నమ్మకాలను బట్టి విబేధించాము. క్రీస్తు మాట్లాడే దేవుడు, కన్పించే దేవుడు సజీవుడు, దేవతలకంటె గొప్పవాడని మా చెల్లి చెప్పగా, మాకెంతో మంది దేవతలున్నారు. మామతం గొప్పఅంటూ వాదించుకొనెవారము మాతల్లి అనారోగ్యంగా ఉన్నప్పుడు సకలపూజలు పూర్తిచేసి నొసటిపై కుంకుమబొట్టు పెట్టుకొని రోజూ ఆలస్యంగా స్కూలు చేరేదాన్ని, చిన్నతనములో నీకే పూజల పిచ్చితగదని స్నేహితులు వాదించేవారు. కొన్నిసార్లు మా చెల్లి మాటలు నన్ను ఆలోచింపజేసెవి.

దేవుడు మాట్లాడగలడా? కన్పిస్తాడా? మనిషికి కన్పిస్తే మనము బ్రతుకగలమా? నేనెప్పుడూ ఈ మాటలు వినలేదు. ఎంతో యిష్టతతో ప్రార్థించి పూజించననూ, నేనెప్పుడూ దేవుళ్ళ మాటలు వినలేదు వారిని చూడలేదు. గనుక మా చెల్లి మాటల్లో నిజాన్ని కనుగోనాలనే ఆశ నాలో కల్గింది. క్రీస్తు నిజదేవుడు, నేనే మార్గము సత్యము జీవమైయున్నాననియు, పరలోకానికి మార్గమే క్రీస్తేనని

చెప్పగా విన్నాను. ఏపండునైనా తింటేనే రుచి తెలుస్తుంది. తీయగా ఉంటుందా? పుల్లగా  ఉంటుందో తెలిసికోగలము కదా! నేనే స్వయంగా అనుభవం ద్వారా తెలిసికోదలిచాను. నా చెల్లి కుమారి సూటిగా నాకు చెప్పినమాట ఏదనగా నీవే ప్రార్థించు రెండు మాటల్లో ప్రార్థించూడు

“నేను పాపిని అని ఒప్పుకోవాలి నాకు కనబడి మాట్లాడు అని అడగాలి గతంలో క్రీస్తును నమ్మిన క్రైస్తవుల పట్ల చిన్నచూపు ఉండేది. అదేదో విదేశీయుల మతమనియు, వారే గొప్ప దేవుని కల్గియున్నామని విర్రవిగుతారు. వీరు ప్రార్థించే స్థలమునకు ఒకసారి స్నేహితులతో  వెళ్ళగా వీరి మాటలేమి అర్థం కాలేదు. ఇక ఎన్నడూ వీరి జోలికి పోరాదని తలంచాను.  మరొక స్నేహితురాలు హిందూమతం కన్నా క్రీస్తు శక్తి గొప్పదని నమ్మి క్రైస్తవురాలిగా మారుటనాకు ఆగ్రహాన్ని తెచ్చింది. ఆమెను గద్దించాను. “మనమతంలో లేనిది వీరిమతంలో ఏముందని నీవీమతానికి చేరువయ్యావు? ఈ పద్ధతి నాకు నచ్చలేదన్నాను.

మా చెల్లి కుమారి పూర్తిగా 6 నెలలుగా చెవిలో చెప్పిందే చెప్పుచూ క్రీస్తే గొప్ప దేవుడని చెప్పుట వల్ల సరేచూద్దాం అని ఆమె మోకరించి గాలిలో చెప్పుకుంటున్న మాటలు నాకాశ్చర్యం కల్గించాయి. ఒక రోజు నా చెల్లి పద్మా అని పిలిచింది. నాదేవుడు నీ కొరకొక బైబీలు వాక్యము చెప్పారు. నీ కోసమేసుమా! అని వివరంగా చదివింది.

జకర్యా 3:4

దూత, “యితని మలిన బట్టలు తీసివేయుడని ఆజ్ఞాపించి, నేను నీదోషమును పరిహరించి ప్రశస్తమైన వస్త్రములలో నిన్ను అలంరించుచున్నానని సెలవిచ్చెను. మా చెల్లి చదివిన మాటలను బట్టి పక పకా నవ్వాను. రోజూశూచిగా స్నానం చేస్తూ మంచి బట్టలు ధరిస్తున్నాను కధ! నేను నీదేవుడనే అడుగలేదు కద! ఈ మాటలేమిటి?  అని ప్రశ్నించాను ఆతర్వాత నర్సింగ్ చదువుటకు రోకళ్ళపాలెంలో నర్సింగు ట్రైనింగులో చేరాను దేవుడు నా కొరకు చెల్లి ద్వారా యిచ్చిన వాక్యము సూటిగా బాణంలా నాహృదయాన్ని గ్రుచ్చుకొని సన్నగా బాధించసాగింది. వాక్య ప్రభావంవల్ల తెలియని రీతిగా ఎక్కువ ఆలోచించసాగాను. నాచెల్లి దేవుడు నిజంగా ప్రేమిస్తూరా? నా కొరకై  చెల్లి ద్వారా నాకు ఎందుకు ఈ సమాచారాన్నిచ్చారు? నేను ఏనాడూ మంచిమనస్సుతో  క్రీస్తును కోరుకోలేదు

కద! పోనీ ప్రార్థించి చూద్ధామా? ఎలా ప్రార్థించాలి? నాకు దైవవాక్యంలో మాటలే పదేపదే జ్ఞాపకంలోకి రాసాగాయాయి. మాచెల్లితో నిబంధన చేసాను. నీవు చెప్పిన రెండు మాటలు చెప్పి నీవు నమ్మిన క్రీస్తును మూడు రోజులు మాత్రమే ప్రార్థిస్తాను కనబడాలి లేదా మాట్లాడాలి లేకపోతే నీదేవునిజోలితీయను అంతే అన్నాను.

సరే, నీ విగ్రహారాధన కొన్ని రోజులు మాని క్రీస్తును ప్రార్థించకో అని చెల్లి చెప్పింది నేను ప్రయత్నించదలిచి నేను వదిలివేసిన విగ్రహపూజవల్ల ఆ దేవతలకు ఆగ్రహము కల్గునని భయపడ్డాను. నేనయితే ప్రతిరాత్రి వేళ కూడా ప్రతి దేవత దగ్గర కుంకుమ తీసి బోట్టుతోనె నిద్రపోవుట పరిపాటి ఈ నిర్ణయంలో క్రీస్తును మూడు రోజులు వరకు ప్రార్థించగా, మొదటి రెండు రోజులలో ఏమీ జవాబురాలేదు. కాస్త నిరాశపడిననూ, మూడవరోజు ఏదో గొప్ప మార్పు జరుగనై యున్నదని ఆశించాను. మా యింటినిండా విగ్రహాలున్నాయి. వినాయకుడు, లక్ష్మి, సరస్వతి, కనకదుర్గ, వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, మహంకాళమ్మ వీటిని చూస్తూ ఈ క్రొత్త దేవుడైన క్రీస్తును నమ్మదలిచాను. నాకేమి సంభవిస్తుందోనని భావించాను. కాస్త ధైర్యంతో నిరీక్షణతో క్రీస్తును ప్రార్థించాను.

"నీవు గొప్ప దేవుడవని చెల్లి చెప్పింది. నన్ను క్షమించు, నేను పాపిని నీవు గొప్ప దేవుడవో, విగ్రహాలు నిజమైనవో తెలియని అజ్ఞానములో నున్నా గనుక నీవే సత్యమార్గాన్ని చూపించండి. నేను భయంతోవున్నాను. ఈ రాత్రి తప్పక నీవు మాట్లాడాలి. ప్రభువా" అని ధీనంగా ప్రార్థించాను. ప్రశాంతంగా నిద్రపోయాను.

**గొప్పదర్శనము కల్గింది:**

దేవుడు తనగొప్ప కృపను బట్టి ఎన్నికలేని నన్ను కనికరించి నాప్రార్థనలను ఆలకించగా అవివేకాన్ని మన్నించి క్షమించి దర్శనము ద్వారా గొప్ప సత్యాన్ని బయలుపర్చారు. ఒక్కసారిగా నీలి ఆకాశము తెరువబడింది. బంగారురంగు మెరుపు కల్గింది. ఆకాశము విభాగింపబడగా కొన్ని పొడి అక్షరాలు కన్పించాయి. ఆ విడి అక్షరాలన్నీ ఆకాశంలో నిలిచిపోయాయి. వాటి క్రిందుగా బంగారు గీత అండర్‌లైన్ చేసినట్లు గుర్తింపబడింది. ఆ అక్షరాలన్నీ మిల మిలా మెరుస్తున్నాయి. నేను భూమి నుండి పైన ఆకాశంలో చూస్తూవున్నాను. అదొక సినిమా టైటిల్స్ చూపినట్లుంది.

దానియేలు 5:5, 27

ఏదో ఒక వ్రాతవ్రాయుచున్నట్లుండెను. త్రాసులో తూచగా తక్కువగా కనబడితివి అనేమాట రాజుగారిని గూర్చి వ్రాయబడిను ఈ రీతిగా ఏదో వ్రాత మాట ఒక సందేశాన్ని తెల్పుతుంది తర్వాత దైవజనుల ద్వారా అర్థం గ్రహించి సర్వసృష్టికర్త అతి సూక్ష్మ ప్రాణినైన నాతో మట్లాడగలడని తలంచి ఆశ్చర్యము ఆనందంతో ఉప్పొంగిపోయాను. ఆకాశములో అక్షరాలన్నీ కలిపి చదివాను. “బంగారుబాట” అని వ్రాసివుంది. ఆకాశం కాంతివంతంగా ఉంది అక్షరాలు బంగారు రంగులో మెరిసాయి. అదే మాటలు ఆకాశమంతా విస్తరించాయి. నలుదిక్కులా అవే మాటలు కన్పించాయి. ఆ అక్షరాలనుండి వర్షధార కురిసింది. ఆక్షణంలో మా అమ్మ యిల్లు పెంకుటిల్లు కన్పించింది. ప్రతిచోట వర్షం కన్పించలేదు గానీ ఆయింటిపై మాత్రము వర్షంపడుట వింతగా కన్పించింది. ఒక్కొక్క చినుకు ఒక్కొక్క క్రిస్మస్ కాలంలో కేకులవలె మారాయి. ఆక్షణంలో నాచేతికి కవరు ఒకటి వుంచబడింది. ఆకేకులన్నీ ఏరి పెద్దకవరులో పెట్టుకుంటున్నట్లు చూచాను.

ఒక్కసారిగా ఉలిక్కి పడిలేచి చూడగా ఉదయము 5 గంటలయింది. ఆరోజుల్లో మేము దైవజనులతో కలల గూర్చి సంప్రదించాలనే ఆనుభవం నాచెల్లి ద్వారా తెలిసికోనే స్థితిని బట్టి సింగునగర్ వెళ్ళాము. గతంలో రత్నబాయి టీచరుగారు ఆమెకుమార్తె ద్వారా మా చెల్లి క్రీస్తు పరిచయము చేసికోగల్గింది. ఆత్మీయంగా ఎంతో అద్భుత పరిపక్వస్థితికి చేరిన భక్తురాలు ఆమె ఓర్పుగా విన్నారు. వివేకంలో నన్ను ప్రశించారు. “అమ్మా పద్మా నేను నీదర్శనభావాలు వివరించక పూర్వము నా ప్రశ్నల రెండింటికి జవాబు నివ్వగలవా? నేను ఆసక్తిగావిని సరేనండి అని సిద్ధంగా వినసాగాను. ప్రపంచంలో ఎత్తైన ప్రదేశమేమి? నీదృష్టిలో విలువైన వస్తు వేదని తలస్తున్నావు? పర్వతాలపైన ఆకాశముంటుంది గనుక ఆకాశమే ఎత్తైన దన్నాను. యవ్వనంలో యువతి బంగారము ఆశిస్తుంది కధ! విలువైంది బంగారమేనని జవాబిచ్చాను.

అమ్మా పద్మా, నీవు క్రీస్తును అడిగిన ప్రశ్నలో నీమార్గం నాకు చూపించు అని అడిగావు కధ! క్రీస్తు మార్గము ఎంత గొప్పదో చూపించారు. ఆకాశము ఉన్నతమైనది గనుక అన్ని నామములో యేసునామము, యేసు మార్గము బంగారు మార్గము, బంగారు బాటయే అని తెల్పారు. ప్రపంచంలో ఉన్నత స్థలమైన

ఆకాశంలోనె ఆయన మార్గం గొప్పదిగా ఆయన చెప్పిన మాటల్ని ధృడం చేసారు. "నేనే మార్గము సత్యము జీవమునైయున్నాను. నాద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు."

రెండవ సత్యమేమనగా బంగారం అన్నివస్తువులలో విలువైనది చెప్పాను. గనుక దేవుడు బంగారంతోనె అక్షరాలు వ్రాసారు. బంగారుబాట అని నేనే మార్గము, ఆ బంగారు బాటని తెలియజేసారు.

మూడవ సత్యముగా చిన్న అక్షరాలు పెద్దవగుట చూచాను. దాని అర్ధము రాబోవు కాలములో నావంటి అన్యులు నలుదిశలా చేరి పెద్దసైన్యముగా మారగలరని సూచించారు. ప్రతివారు మార్గమైన క్రీస్తును నమ్మాలి అదే బంగారు బాట పరలోకానికి చేర్చగలదు. ఆమె నాదర్శనాన్ని వివరించుటను బట్టి దైవికజ్ఞానంలో దేవుడే ఆత్మీయమర్మాలను బోధిస్తున్నారని గ్రహించాను.

నాల్గవ సత్యముగా ప్రతి అక్షరమూ వర్షపు చినుకుగా మారి కేకుగా మారింది. అట్లు అనేకమైన కేకుల వర్షము రెండు పోర్షన్ల పెంకుటిల్లుపై పడుటలో అర్ధమేమనగా నైవేద్యముగా దేవుళ్ళకు సమర్పించేది నా హృదయమే ఆ గృహము గనుక వర్షం పై శుద్ధీకరించబడి వాక్యమైన నీటితో నాహృదయం నింపబడుతుంది. నాహృదయంలో ఆయన ఆలయముగా (ఇల్లు) దానిలో నివసించుటకాశిస్తున్నారు.

ఐదవ అర్ధమేమనగా కేకులు క్రిస్‌కాలములో ఎక్కువవుపయోగిస్తారు కనుక నాహృదములో క్రొత్తగా జన్మించి నన్ను వాక్య సమృద్ధిలో ఆనందింపజేస్తారనేది దర్శనము ద్వారా బోధించేవారు.

ఆరవ సత్యముగా కవరులో సేకరించుట అనగా అనేకులకు యేసును చేర్చుకొనుటకు దాచిన అనుభవాలు సాక్షంగా వివరీస్తూ పంచగలవని సూచించారు. ఈ అద్భుత దర్శన సత్యాలన్నీ అవగాహన చేసికోగల్గాను. దేవుడు నన్ను నా ప్రార్ధనను గుర్తించారు. ఆయన మాట్లాడే దేవుడని నిజదేవుడని స్పష్టంగా నమ్మాను. వెంటనె నా విగ్రహారాధన పూర్తిగా తొలగించాను. చాలకాలంగా భక్తితో పూజించే విగ్రహాలన్ని పారవేశాను. నేను క్రైస్తవులను, క్రీస్తును దూషించాను గాని క్రీస్తునన్ను ప్రేమించారు. "ప్రభూ, నీవే నిజమైన దేవుడవు నా అజ్ఞాత స్థితికై క్షమించు ఇక నేను నిన్నే నిరంతరము సేవిస్తాను. అని శపథము చేసుకున్నాను.

**ఉద్యోగము - క్రీస్తుప్రేమలో సాగుట :**

నేను క్రీస్తును నమ్మినందుకు ఆయన నన్ను దీవించి మంచి మార్కులతో నన్ను నా నర్సింగు కోర్సులో ఉత్తీర్ణురాల్ని చేసారు. అది నా 18వ సంవత్సరము ప్రవేటులో ఉద్యోగంలో చేరిన తర్వాత బి.ఎ. చదివిన రోమన్ కాథలిక్ నమ్మకాలున్న హిందూమతస్తుడినే వివాహము చేసుకున్నాను. నాకు అంకరణ, బొట్టు పెట్టుకొనుట చాల యిష్టపడేదాన్ని సినిమాలు చూచేదాన్ని ఇవిమానలంటే నాకు చాల కష్టముగా తోచింది. నా ఆత్మీయతల్లితో సంప్రదించగా, సరే పద్మా, నీవేమీ మారవద్దు దేవుడే తన యిష్టతలో నిన్ను మానేరీతిగా మార్చగలరని నానమ్మకముని తెల్పారు. క్రమంగా దైవారాధలో పాల్గోనగా ప్రభువు చిత్తములో అలంకరణలను గూర్చి చూపిస్తూ వాక్యాధారముగా స్థిరపరచి వాటిపై అసహ్యత కల్గించగా క్రమంగా నా కోరికలపై విజయము పొందాను.

నాభర్తతో సినిమాలకు వెళ్ళనందున బొట్టు తీసివేసినందున, నన్ను భాధించేవారు నేను ఆయన రక్షణకై భారంతో ప్రార్థించాను. నాభర్త బంధువులు నన్ను అవమాన పర్చురీతిగా క్రైస్తవ మతంలోనీ బొట్టులేని స్థితిలో మాయింట్లో అడుగు పెట్టవద్దని అభ్యంతరపెట్టారు. నాభర్తకు ప్రభువే మార్పునిచ్చి నా అవమానము గుర్తించి నన్ను సమర్థించి వాళ్ళను గద్దించారు. బొట్టు విషయం కూడా నీ యిష్టం వచ్చినట్లుండని వదిలిపెట్టారు. చీకటి నుండి వెలుగులోనికి వచ్చినపుడు ఏవిషయాలు అసహ్యకరమైనవో స్పష్టంగా గ్రహించగల్గాను. నేను గొప్ప దేవుని గూర్చి బాల్యం నుండి తెలిసికోనివున్నచో ఆయన కృపలో ఎక్కువ ఆనందంతో గడిపేదాన్నని తలించేదాన్ని.

నేను షారోను మందిరములో దైవజనుని ప్రసంగాల ద్వారా ఆత్మీయత పెంపొందించు కోగల్గాను. నా అనుభవంలో మొదటిగా విన్న ప్రసంగము నేన్నడూ మరువలేను. "యవ్వన కాలములో కాడిమోయుట నరునికి మేలు ఆరోజు సైతాను శోధన ఆరంబమై విపరీతమైన కడుపునొప్పివల్ల బాధపడ్డాను. ప్రభువే కనికరించారు. ఎల్లప్పుడు క్రీస్తు ఆలోచలతోనే జీవించసాగాను. నా 18వ యేట 1989లో పెండ్లి జరిగింది. నాభర్త నేను చిన్న ప్రవేటు ఉద్యోగాలు చేసుకోనేవారం అప్పటికే విశ్వాసిగా వాక్యము వినేదాన్ని గనుక 300 రూపాయలు జీతంతో పదవవంతు 30రూపాయలు దేవునికి యిచ్చి ఆనందించేదాన్ని. 1992 జనవరి

15వ తేదీ నీటి బాప్తీస్మము ద్వారా దేవునికి మరింత దగ్గరయ్యాను. విత్తువాని ఉపమానంలో మంచివిత్తనము బహుగా ఫలించుననే వాగ్ధానము నాకు ప్రభువు చూపించారు. అదే రోజుల్లో మాకు ఉద్యోగాలు పోయాయి. అనుకోని రీతిగా నాకు మాత్రం 600 రూపాయలతో యిల్లు కూడా వసతిగా లభించగా ఒకరోజు చర్చినుండి వచ్చిన రోజు దర్శనము ద్వారా దేవుడు సందేశాన్నిందించారు. ఒక వృద్ధుడు తెల్ల బట్టలతో వాక్యపరిచర్య చేయుట చూచాను. కొందరు స్త్రీలు శ్రద్ధగా వినుట చూచాను. వారిలో నేను కూడావున్నాను. ఆ వృద్ధుని స్వరం గంభీరంగా వినిపించింది. కీర్తనలు 42వ అధ్యాయము ఎవరు చదువుతారు? అని అడిగిన వెంటనే నేను లేచి చదువుతానని చెప్పాను. దుప్పినీటి వాగుల కోరకు ఆశపడునట్లు దేవా నీకొరకు నాప్రాణము ఆశపడుచున్నది. జీవము గలదేవుని కొరకు తృష్ణగొనుచున్నది.

ఆ అధ్యాయమంతా చదువగా ఆశపడుట తృష్ణగొనుట మాత్రమెకాదు నిరాశలో కృంగియున్నాను, శ్రమలో నిరీక్షణ ఎలా ఉంచుకోవాలి అనే సత్యాల వివరణ నన్ను చాల ఆకర్షించింది, నేను నాభర్త కాపురమున్న స్థలమునకు దగ్గరగా సత్యసువార్త సహవాసము పాస్టరు గారు జకర్యాగారు దైవజనుడు మమ్ములను ఆత్మీయతలోనికి నడిపించుటకు యిష్టత చూపుచు మాయిల్లు దర్శించి వాక్యము బోధించి ప్రార్థించి, దర్శనాలకర్ధం వివరించి సందేహలు తీర్చేవారు. 42వ కీర్తన గూర్చిన దర్శనాన్ని వివరించగా "అమ్మా పద్మా, నేను నా మందిరములో యిదే వాక్యాన్ని బోధించాను ఆశపడే అనుభవం ఎప్పుడు వస్తుంది? ఏదైనా దొరకనప్పుడే కద! యిది శోధన కీర్తనగా వుందని గ్రహించి భవిష్యత్తులో ఏమి జరుగునోనని ఆంధోళన చెందాను. దేవుడేమాయెను? అనే వచనము చదివినపుడు, అరె నాకు కూడ యిస్థితిరానై యున్నాదా? అని భయము కల్గింది. నాఉద్యోగము కూడా పోయింది. నాకు నాభర్తకు ఉద్యోగం లేకపోతే ఎలాబ్రతకాలి? నీఫలము అధికము అన్న వాగ్ధానమేమయింది? ఉన్నఫలము కూడా ప్రభువు దూరపర్చారేమి? అని ప్రార్థించుకొనేదాన్ని నాభర్త బి.ఎ. చదివినందున క్రొత్త ఉద్యోగ్యానేషణలో నుండగా నాభర్త బంధువుల మాకు నిత్యావసర వస్తువులన్నీ సమకూర్చేవారు.

నేను ఈ స్థితిలో యితరుల సోమ్ముపై ఆధారపడి బ్రతుకుటను బట్టి అభిమానముతో రోషంతో దుఃఖపడేదాన్ని నాచెల్లి, జకర్యా పాస్టరుగారు నేను ఉ

పవాసంతో ప్రార్ధించాము. అలసిపోయి ఆరోజు బైబిలుపై తల ఆన్చి నిద్రపోయాను. అక్షణములో మధురమైన మెల్లని స్వరము విన్పించింది. అంతేకాదు గాలిలో అక్షరాలు సూచించారు. నాకు ఈ మాటలు బైబిలులో ఎక్కడ వున్నాయో తెలియదు. తర్వాత దైవజనుని ద్వారా గ్రహించాను.

యెషయా 41:14

"పురుగువంటి యాకోబూ, ఇశ్రాయేలును ఉద్ధరించు దేవుడను నేనే" యి మాటలు చేతితో వ్రాసి చూపించారు. అంతేకాదు. స్వరంతో చెప్పినమాట కీర్తనలు 116:1 చదువుకో ఆ తర్వాత 126వ కీర్తన పూర్తిగా చదువుకో అన్నారు. "యెహోవా నా మొరను నా విన్నపమును ఆలకించియున్నాడు. కాగా నేనాయనను ప్రేమించు చున్నాను. మన నోటినిండా నవ్వువుండెను కన్నీళ్ళలో విత్తుచున్నవారు సంతోషముగానముతో పంట కొసెదరు". యెహోవా మన కొరకు గొప్పకార్యములు చేసియున్నాడు. మనము సంతోష భరితులమైలెమి"

నేను మాట్లాడే దేవుని కనుగొనుట నాభాగ్యము విగ్రహారాధన పాపం నుండి తప్పించారు. నాబిడ్డలకు అట్టిపాపం లేకుండా పూర్తిగా కాపాడారు ''హల్లెలూయ'' నాకిచ్చిన వాక్యాలలో నోటిలో నవ్వుంటుంది, శ్రమంతా మార్చిపోతావన్న ఆయన వాగ్దానము గొప్పకార్యాలు చేయు దేవుని సమర్థత నా పరిస్థితిలో కన్నీటితో విత్తునపుడు సంతోషంలో పంటకోస్తావనే అభయమునాలో వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చాయి. దేవుని వాక్యము శక్తిని నిధిగా గ్రహించి దేవునినమ్మి స్తుతించాను ఆరోజుల్లో ఒక పెండ్లికి వెళ్ళాను ఒక దైవజనుడు కన్పించగానే నా అనుభవ దర్శనాన్ని వివరించాను. అమ్మా నీకు మంచి రోజులురానైయున్నాయి. చాల గొప్ప అనుభవాన్ని పొందావు ధన్యురాలవన్నారు. ఆరాత్రి తెల్లని నర్స్ వస్త్రాలతో ఎందరో ప్రజల మధ్యనడిచివస్తున్న అనుభావాన్ని చూచాను. ఆతర్వాత దైవవాక్యం ద్వారా మరోకసారి నన్ను ధైర్యపరిచారు.

"ఒక మానిక సన్ననిపిండియు రూపాయి ఒకటింటికి రెండు మానికలకు అమ్మబడును" ఈ వాగ్దానంలో సమృద్ధి నేను పొందగల్గాను ప్రభువు గతంలో నాఫలము అధికమగుచున్న వాగ్ధాన ప్రకారము 10వేల జీతంతో నాభర్త ఉద్యోగము అందుకున్నారు. నాకు మానాన్నగారి పరపతితో 2200 రూపాయలతో మంచి ఉ

ద్యోగము లభించింది. ఈ అనుభావానికి ముందు నాభర్త బంధువులకు సాక్షము చెప్పాలని ప్రభువు నన్ను హెచ్చరించారు. అప్పుడు మాకిద్దకీ ఉద్యోగాలు లేవు. ఆయన మాటకు లోబడి సాక్షము చెప్పగా చాలహేళన చేసారు.

భూదిగంతము వరకు నాకు సాక్షులైయుంటారన్న వాక్యం ప్రభువు నాకిచ్చారు. మీరు క్రైస్తవుల దేవుడు క్రీస్తును నమ్మినందువల్ల యిద్దరూ ఉద్యోగములేని వారయ్యారు సిగ్గుపడాలి అన్నట్లు మాట్లాడగా దుఃఖముతో తిరుగు ప్రయాణం చేయువేళలో ప్రార్థించుకున్నాను. "ప్రభువా నా బంధువుల ముందు నాకు అవమానం జరుగునని తెలిసి నీమాటకు విధేయత చూపి సాక్షము చెప్పాను. నాపని పూర్తిచేసాను. జీవముగల దేవుడవు నీవేనని ధైర్యంగా చెప్పేశాను. నా మనస్సులో చాల దిగులుగా ఉంది నీచిత్తము జరిగించాలి కద" అని ప్రార్థన ముగిసి ఇల్లు చేరగానే అద్భుతంగా గొప్ప దీవెన ప్రభువు నాకై దాచి యుంచారు.

ఇంటర్వ్యూ కార్డు ద్వారా గవర్నమెంటు ఉద్యోగము వచ్చింది. 1600 మందిలో 40 మందిని ఎన్నుకోనివారిని 4 రోజులుగా ఇంటర్వ్యూ చేస్తూన్న సమయంలో 3వరోజు ఇంటర్వ్యూలో నాకు ఉద్యోగము స్థిరమయింది. ఈ ఉ ద్యోగము లభించాలంటే 50 లేదా 60వేల రూపాయలు లంచమవసరము అని కొందరు చెప్పారు. అదే రాత్రి చెల్లికి కలలో కన్పించి తప్పక ఉద్యోగము సిద్ధంగా వుందని ప్రభువు చెప్పారు. ఈ రీతిగా అద్భుతాల అనుభవాలు స్వంతం చేసి కోగల్గాను 1992 సంవత్సరము నాటికి ప్రభువు విచ్చిన వాగ్ధానము మీ ఫలము అధికము అనేమాట నెరవేర్పును చూడగల్గి క్రీస్తు స్తుతించాము. నాకు గర్ధఫలము లభిస్తుందని బాబు పుడ్తారని యేసేబు అనే పేరుపెట్టాలని ప్రభువే సూటిగా మాట్లాడారు. యిదినమ్మలేని నిజము, క్రీస్తు పుట్టుకలో పేర్లు దూత ద్వారా చెప్పిన రీతిగా ముందుగా బయలుపర్చిన నాగొప్ప దేవునికి ఎట్లు కృతజ్ఞత చూపగలను? ఇక సదా సేవించుట ద్వారానే ఒక పర్యాయము ప్రభువు నాతో సూటిగా వాక్యము ద్వారా దేవుని పనికై యిచ్చుటను గూర్చి నేర్పించారు. అప్పటికే మా తల్లిదండ్రుల ద్వారా 75 గజాల స్థలము వారునాకుయిచ్చారు. నాకున్న ఆస్తి అదే ప్రభువా అదే నీకిస్తానన్నాను.

సామెతలు 3:9 "నీ రాబడి అంతటిలో ప్రథమ ఫలమును, నీఆస్తిలో భాగము ఇచ్చి యెహోవాను ఘనపర్చుము" నాస్థలము దేవునికే యివ్వాలనుకున్నాను. నాపేర

రిజిస్టరు కానందున మా బంధువు ఆక్రమించుకోని అమ్మివేసారని 2 సంవత్సరముల తర్వాత మోసము బయటపడింది. నేను ఒకేమాట చెప్పాను. "మనిషి సొమ్ము మనిషి తేసికొనుట ధర్మము కాదు. దేవుడెన్నడూ క్షమించడు. నాసొమ్ము దేవునికిచ్చాను. దేవుడే నీకు నాకు తీర్పుతీర్చాలి. 5సంవత్సరాల వరకు ఏమి చలించలేదు. 5 లక్షల సోమ్ము మాపెదనాన్న బంధువైయుండి చేసిన మోసాన్ని నష్టపడుట చూచాము. నీవు 45వేల రూపాయలకు అమ్మావు గనుక అది దేవునికే బాకీ ఉన్నట్లు లెక్క గనుక నీవే పశ్చాత్తాపముతో తప్పుదిద్దుకో అని హెచ్చరించాను. ప్రభువు ప్రేమ ఎరిగినవాడైనను లోతైన భక్తి లేనందున లోకాశలకు లోబడిపోయాడు. చివరకు పశ్చాత్తాపంతో ఆసోమ్ము నాకిచ్చిన తర్వాత ఒక స్థలములో సంఘనిర్మాణము జరిగినది.

ఆనిర్మాణ సమయంలో నాసొమ్ము చర్చిస్థాపన జరిగిన రోజు నా కందించారు. అనుకోని రీతిగా అద్భుతంగా తన ఆస్తి 15 లక్షలు కలిసిరావడము వల్ల అందరము దేవుని స్తుతించాము.

**సంఘనిర్మాణములో దేవుని హస్తముంది:**

ఒకప్పుడు 2000 జీతం యిద్దరికి కలిసి సంపాదించగా ఆ 2000 రూపాయలు ఒకనెలలొ దశమభాగంగా నేను నాభర్త దేవునికిచ్చే కృపనిచ్చారు. గతంలో స్వంత గృహంకావాలని ప్రార్థించగా నాకు 5 స్వంత గృహాలనిచ్చి నన్ను అధికముగా దీవించారు. నేను కొన్న స్థలములలో మొగలిరాజపురంలో స్థలము ఒకటైయున్నది. నాకయితే ప్రార్థనా పూర్వకంగా దేవుడు స్పష్టంగా చూపించిన గృహముపై సంఘము నిర్మించాలని నా ఆకాంక్ష. దానికై ప్రార్థించాను. దావీదు వస్తుసముదాయాన్ని సంపాదించినను సొలోమోను ఆ ధన్యత పొందాడు. నేను అల్పురాల్ని గనుక దేవుని దృష్టిలో నేనెంత మాత్రముదానను? దీనంగా ప్రార్థించాను. నా ప్రార్థనలకు జవాబిచ్చి నన్ను సంతోషపర్చుట నాప్రభువున కిష్టమైనది గనుక దర్శనాన్ని చూచాను. మరోకసారి ఆకాశము తెరువబడింది. యింటిపైన ఆకాశంలో అక్షరాలు కన్పించాయి. 5 యిళ్ళ స్థలాలలో మొగలిరాజపురములోని యిల్లుపైనని సూటిగా దర్శనాన్ని చూపించి,అక్షరాల కూర్పులో యేసు రక్షకుడు అని స్పష్టంగా కన్పించింది. హల్లెలూయ

అదేకలలో నాస్నేహితురాలు సావిత్రి కన్పించింది. ఆ అక్షరాలు ఏమి అని అడిగింది. ఆ కలలోనే నేను కూడా జవాబిచ్చాను. "దేవుడే తన నామాన్ని ప్రత్యక్ష పర్చుకొనుటకై వ్రాస్తున్నాడు" అని చెప్పాను. ఆయింటిపై బలమైన వ్యక్తి స్లాబ్ వేస్తున్నారు. అంత బలంగా వేస్తున్నారెందుకని ఆవ్యక్తిని నేను ప్రశ్నించాను. అమ్మా, యిది దేవుని మందిరము గనుక శ్రద్ధతో బలముగా పనిచేస్తున్నామన్నాను. యేసే రక్షకుడు అదేమాట నాకు కలలో కన్పించిన మాట మందిరము పైవ్రాయించాను. 2006వ సంవత్సరములో ఆరాధన ఆరంభించాము. నేను ప్రక్కనుండి వాల్టర్ ఫిలీగారి ద్వారా 16 సంవత్సరాలుగా నేను బలపడిన ఆత్మీయతండ్రి ద్వారా వాక్యం చెప్పించగా కొన్ని కుటుంబాలు ఆత్మీయ మేలు పొందుచున్నారు. పాస్టరుగారి జ్యేష్టపుత్రికగానా సేవవుండాలని ప్రార్థించేదాన్ని. ఆయన సేవామందిరము పేరున నేను కూడా సత్యసువార్త సేవా మందిరముగా నేడు వ్యవహరిస్తూ అపొస్తల కార్యాలు 10:36లో నున్న అందరికీ ప్రభువు అనే మాట వ్రాయించాను.

నేను బాప్తీస్మము తీసికొని ప్రప్రథముగా ఆత్మీయ బలము పొందిన షారోను సంఘంలో ప్రతినెల మొదటి తారీఖులలో ఉపవాస దినాలలో నన్ను మాట్లాడమని యిర్మీయా 1వ అధ్యాయములో వాగ్ధానమిచ్చారు. అది ప్రభువు కృప. మా కొరకు ప్రార్థించండి. క్రీస్తే సర్వాధికారి క్రీస్తే మహోపకారి. ఆమెన్..

# అద్భుతకరుడు, ఆశ్చర్యకార్యాలు చేయుట ద్వారా నా విశ్వాసాన్ని క్రీస్తు బలపర్చారు

**కుమారి / విజయవాడ**



కీర్తనలు 23 : 1,2

"యెహోవా నాకాపరి నాకు లేమి కలుగదు పచ్చిక గలచోట్ల నన్ను పరుండజేసి యున్నాడు."

**పరిచయము :**

నా పేరు కుమారి హిందూ ఆచారములు గౌరవించే కుటుంబములో నేనా బాల్యం గడిచిందిజ.. నేను చదువుకొనే

రోజుల్లో నా తరగతిలో నున్న స్నేహితుల ద్వారా క్రీస్తు ఎవరు? క్రీస్తు నమ్మినవారేమి చేస్తారు? అనే విషయాన్ని వారు పాడే అంతరమైన రాగాలు గలపాటలు ద్వారా ఆకర్షింపబడ్డాను. ప్రత్యేకంగా నాకు అతిసన్నిహితంగా ఉండే 9వ తరగతిలో స్నేహితురాలు క్రైస్తవపాటలు మాత్రమే శ్రావ్యంగాపాడేది. సినిమా పాటలు పాడమని ఎంతగా అడిగిన పాడేదికాదు. హిందూ దేవతలను గూర్చి వ్యతిరేకంగా మాట్లాడితే చాలు కోపంవచ్చేది. మా దేవుళ్ళే గొప్ప అని తలంచేదాన్ని నేను తరగతిలో ప్రథమస్థానంలో నుండేదాన్ని.

ఒకసారి పరీక్షలో ఖంగారు పడి సరిగ్గా వ్రాయలేకపోయాను. చాల నిరాశకుగురై చాల దుఃఖపడ్డాను. నా స్నేహితురాలు నా యెడల చాలప్రేమ కనపర్చి ఆప్యాయంగా ఆదరించేది. నేను పరీక్షపాడు చేసానని ఏడ్చాను. "చూడు కుమారీ, నీవు యేసుప్రభుని క్షమాపణ అడిగి ప్రార్థించు, అన్ని సమస్యలలో జవాబునిచ్చే దేవుడు మనకున్నారు. నీవు బాగా చదువుతాననే గర్వములో ఉంటావు గనుక తగ్గింపు కొరకు ప్రార్థించి, మంచి మార్కులిమ్మని అడిగితే యిచ్చేదేవుడే క్రీస్తు ప్రభువును ప్రయత్నించిచూడు" అని తెల్పింది. మాకు కనుచూపు మేరలో గుణదల కొండపై క్రీస్తు సిలువ కన్పించింది. ఆ సిలువవైపు తిరిగి మోకరించి "యేసూ, నన్ను క్షమించు నన్ను పాస్ చేయ్యండి, నీవు జవాబిస్తావని నమ్ముతున్నాను. దయ చూపండి". ఈ రీతిగా దీనంగా ప్రాధేయపడి ప్రార్థించాను.

**మొదటి అద్భుతము :**

ప్రప్రథమంగా ప్రార్థించినందుకే దయచూపి నాకు మొదటి తరగతిలో ఉత్తీర్ణురాలగు ధన్యతనిచ్చారు. తరగతిలో ప్రథమస్థానము కూడా యిచ్చి ఆశ్చర్యము కల్గించారు. ఇంటరులో కాలేజీలో చేరగా దేవుని కృపను బట్టి క్రైస్తవ సవాహసం నాకు కావలని ప్రభువు ప్రణాళికగా మంచి స్నేహితురాలు ఆమె తల్లి కూడా పరిచయమయ్యారు. మరొక స్నేహితురాలు తల్లి చాల దైవభక్తిగల విశ్వాసి " అమ్మా, కుమారీ, నీ పట్ల దేవుని ఏర్పాటు ఉంది. మనము నమ్ము దేవుడు మాట్లాడేదేవుడు బాగా ప్రార్థన చేసికో" అని హెచ్చరించింది. ఎలా మాట్లాడగలరు? మాట్లాడే దేవుడనేమాట నాకు చాల ఆలోచన కల్గించింది. నా స్నేహితుల యింట్లో ప్రతి శుక్రవారములు ఉపవాస ప్రార్థనాక్రమము జరిగేది. "అమ్మా, కుమారీ, నేను నీకు ప్రార్థించుట నేరిస్తాను. మా సహవాసానికి రాగలవా? ఉపవాసన ప్రార్థనలు

చేస్తే దేవునికి చాల దగ్గరకాగలమని తెల్పారు. మా ఇంట్లో మా అమ్మకు సినిమాకు వెళ్తానని తెల్పి, క్రైస్తవసహవాసంలో ఉపవాసప్రార్థన ఆరంభించాను. కన్నీటిలో నాపాపాలన్నీ దేవుని ఎదుట ఒప్పుకోని ప్రార్థించసాగాను. ఆంటీగారు చెప్పిన రీతిగా అన్ని మాటలు తెలుసుకొని ప్రార్థించుట ఆరంభించాను. నాకయితే ఏమీ కనబడలేదు. వినబడలేదు సరే మూడురోజులు క్రమంగా ఉపవాసము ఉండి ప్రార్థిస్తూనె ఉండాలని నిర్ణయించుకున్నాను. మూడురోజులుగా బయటకు వచ్చి ప్రార్థించాలంటే చాల క్లిష్టపరిస్థితిగా తోచింది. "ప్రభువా, నీవే నిజమైన దేవుడవైతే నాకు ప్రార్థించుటకు అనుకూల పరిస్థితులు కల్గించండని ప్రార్థించుకున్నాను. అనుకోని రీతిగా క్రైస్తవసవాహసంలో నున్న ఆంటీ మా యింటికివచ్చారు. నేను ప్రార్థిస్తున్న సంగతి మా అమ్మతో చెప్పుట సంభవిస్తే ప్రమాదమని భయపడగా. సిస్టరుగారూ మీ అమ్మాయి క్రొత్తగా ప్రార్థిస్తుంది.

ఆమెకు ఆటంకము కల్గించక ప్రార్థించుటకు పంపండి అని అనుమతి కోరింది. "సరేనండి పెద్దవారైన మీ అనుమతి ఉండగా నాకేమి భయము సరేనండి, వెళ్ళనిస్తానులెండి" అన్నారు. ప్రభువు చిన్నవిషయాల్లో జోక్యము కల్గించుకోని జవాబు లిచ్చే దేవుడని నేను ఆనందించి దేవుని స్తుతించాను. ఇక ప్రార్థనలు కొనసాగించాను ప్రార్థనా గుంపులో చక్కని పాటలు, ఆరాధనా, హృదయంలో ప్రార్థించే మంచి మాటలతో చేయు ప్రార్థనల ఫలితంగా కొందరికి మంచి దర్శనాలు వచ్చేయి. నాకయితే ఏ జవాబు లేదని గగ్గోలుగా ఏడ్చిబాధపడ్డాను. పెద్దాంటీగారు "కుమారీ, భయపడవద్దు దేవుని ప్రత్యేక ఏర్పాటులోనెవున్నావు. క్రైస్తవ జీవితంలో ఓర్పు, నిరీక్షణ, చాల అవసరము నమ్మకంతో పట్టుదలతో ప్రభువు మాట్లాడు వరకు నీ ప్రార్థన ఆపకుండా కొనసాగించు ఫలితము చూడు"

**ప్రభువు దర్శించారు:**

ఈ రీతిగా అభయమిచ్చి ఆదరించారు. యింట్లో అమ్మకు చదువు కుంటున్నాని చెప్పి 1గంట నుండి 5 గంటల వరకు చాటుగా ప్రార్థనలో గడుప సాగాను. ఒకరోజు అకస్మాత్తుగా నేను చూచిన దృశ్యము నన్ను ఆశ్చర్యపరిచింది. ఒకరోజు తెల్లని వస్త్రములతోనున్న ఒక ఆకారము పొడవైన వస్త్రపుచెంగు జారుతూ వుండగా మా ఇల్లును దాటి 2 లేక 3 ఇళ్ళను చేరేవరకు చూస్తూనే వున్నాను. అరె ఎవరోవెళ్తున్నారు కద! అని కలవరించుచున్నాని మా అమ్మ అడుగుగా, ఎవరో

మనయింటికి వచ్చి వెళ్తున్నారని చూచానమ్మా అని చెప్పాను. యిర్మియా 2:10 చదువు అని నాకు కన్పించిన వ్యక్తి స్వరములో నాతో చెప్పారు. "కేదారునకు దూతలను పంపి బాగుగా విచారించి తెలిసికొనుడి."

నాకు ఉపవాసప్రార్థనలు చేయమని ప్రోత్సహించిన ఆంటీకి వివరించి చెప్పగా ఆమె మరెన్నో అద్భుతాలు చూస్తావు అని పోత్సహించారు. నాతో క్రీస్తు గూర్చిన ఆసక్తి, సహవాసములో గడపాలన్న తపన హెచ్చుగా నుండగా ఎంతో దూరము నడిచి సింగ్‌నగర్ వరకు వెళ్ళి దైవజనుని వాక్యమువిని పరిశుద్ధాత్మ అభిషేకముతో ప్రార్థించి నడిపించే దైవజనులు సహవాసం కోరుకోనేదాన్ని ప్రభువు మరింత స్పష్టంగా నాతో మాట్లాడాలనే ఆశ నాలో పెరిగింది.

ఒక ఆదివారం ప్రసంగాంశముగా దైవవాక్యాన్ని వినుచున్న మీకు పరలోకంలో జీవగ్రంథములో మీకు పనలోకంలో జీవగ్రంథములో మీ పేరుందనే నిశ్చయిత ఉందా? అని ప్రశ్నించారు. రక్షణ స్థిరతకై వేచియుండమని హెచ్చరించారు. ఆ మాట నాకు హృదయంలో తీవ్రమైన వాంఛకల్గిప్రార్థించాను. జీవముగల పెండ్లి కుమారుడైన క్రీస్తునకు నీవు సోత్తుగానున్నావు. అని చెప్పి, నా భవిషత్తు గూర్చి నా గతం గూర్చి వివరంగా మాట్లాడారు. క్రైస్తవుల సహవాసంలో నేను క్రీస్తును గూర్చి విన్న విషయములో ప్రప్రథముగా నన్నాకర్షించినది క్రీస్తు మాట్లాడే దేవుడు నేను స్వయముగా ఆయన మెల్లని మృదు మధుర స్వరాన్ని, విలువైన తేనె వంటి తీయని మాటల్ని వింటూ పరమానంద భరితురాలనై, ఎంత గొప్పదేవుని కనుగొన్ననే ఆనందం ఉప్పొంగగా నా అక్క పద్మతో నేను యేసును నమ్మాననియు, ఆయన మాట్లాడేదేవుడని స్పష్టంగా చెప్పాను. నా అక్క పద్మ ఆమె భర్తకు ఆరోజుల్లో ఉద్యోగములు లేవు.

**నా అక్క జీవితంలో అద్భుతము :**

నేను క్రీస్తుతో నా అనుభావాల్ని చెప్పగా నా అక్క నమ్మింది. అసలే నిరాశలో నున్నందున నాతో ప్రార్థనా సహవాసానికి వచ్చి దైవజనునితో ప్రార్థన చేయించు కోవాలని ఒక అద్భుతముగా ఉద్యోగ అవసరతకొరకై దేవుని ఆశ్రయించుటకు ఆశించింది. దైవజనుడు పద్మక్క కొరకు ప్రార్థించి "అమ్మా, మీరు మీభర్త తగ్గింపులో క్రీస్తును చేరి ఉపవాసం ద్వారా ప్రార్థించగానె మీ కోరిక సఫలముకాగలదు" అని

చెప్పారు. నాకు ప్రార్థనద్వారా అక్కకు గవర్నమెంటు ఉద్యోగము లభిస్తుందని చూపించారు. మా బావగారు నమ్మలేదు. ఆమెకు గవర్నమెంటు ఉద్యోగము రావడం అసాధ్యమని చెప్పగా నేను ఖిన్నురాలినయ్యాను. ఉన్నతకులము వానికి ఉద్యోగ అవకాశాలు తక్కువగానున్న రోజుల్లో  మీ పద్మ అక్కకు దేవుని ఆశీర్వాదము అధికముగా వుంటుందని ప్రభువే నాకు మరలా చెప్పారు. సరిగ్గా 10రోజుల్లో చంద్రబాబునాయుడు సహాయంలో ప్రత్యేక ప్లాను ఎత్తేసి క్రొత్తవారికి అవకాశం అందించుట కేవలము ప్రభుని వాగ్ధానఫలితమే. దేవుడు మాటచెప్పి నెరవేర్చు నమ్మకస్తుడని నాకు నమ్మకమే.

మా అక్క ప్రవేశపరీక్ష ఉత్తీర్ణురాలైనందున ఎన్నో ఉద్యోగాలు ఖాళీలుండగా 90% ఉద్యోగార్హతలున్న వారికి ఉద్యోగలందాయి. ఇది ప్రభునిమాట అని మాఅక్క, బావగార్లు రూఢిగా నమ్మి ఆశ్చర్యపడ్డారు. "కుమారీ, నీవు నమ్మినక్రీస్తు నిజముగా గొప్పదేవుడు, అసాధ్యాలన్నీ సుసాధ్యము చేయు సమర్ధుడు అన్నారు. క్రమముగా క్రీస్తును వెంబడించుటకు ఆసక్తి కనపరిచారు.

**బాప్తీస్మ అనుభవము :**

అది 1992వ సంవత్సరము నేను బి.యస్సీ చివరి సంవత్సరములో షారోను బైబీలు మిషన్ సంఘములో పరలోక దర్శనాలు గూర్చి ప్రసంగించే ఇశ్రాయేలు కుంచననల్లిగారి ఆధ్వర్యములో ఆత్మీయంగా బలపరిచిన తర్వాత నీటి బాప్తీస్మ అనుభవం కల్గింది. రత్నకుమారి టీచరుగారు ఆమె కుమార్తె నాకు క్రీస్తును గూర్చి బాగావివరించి చెప్పేవారు దర్శనములకర్ధము తెలిపారు. మా అక్క పద్మ కూడా వీరి పరిచర్యలో ఆత్మీయమేలు పొందింది.

**నాతల్లి అనారోగ్యము, రక్షణ :**

నా అక్క బావగార్లు క్రీస్తును ఆసక్తిలో వెంబడించుటను బట్టి మా తల్లిదండ్రులు చాల కోపంలో "అందరీని క్రైస్తవమతంలోనికి దింపేప్రయత్నంలో ఉంటున్నావా తల్లీ" అని అక్షేపించసాగారు. చాల శోధనలకు గరైన సమయంలో కన్నీటిలో భారంతో వారి రక్షణకై ప్రార్థించుట ఆరంభించాను. ప్రభువు తన చిత్తములో ఆయన బిడ్డలుగా చేర్చుకొనుటకు విభిన్న ప్రణాళికలను ఎన్నుకోగలరని నా నమ్మిక మా అక్క బావలకు ఉత్యోగ అవసరత తీర్చుట ద్వారా నమ్మిక కల్గించగా

అమ్మకు అనారోగ్యము బాధ ద్వారా ఆయన తన సిలువ శక్తిని చూపించి తనవైపు ఆకర్షించుకొనుట నాకు ఆశ్చర్యము ఆనందము కల్గించింది. నా తల్లికి విపరీతమైన బాధకల్గించే ఉబ్బసవ్యాధి పీడించింది. నన్ను శోధించి భాదించుట వల్ల ఆమెకీ శ్రమ కల్గిందని నేను భావించి ప్రార్థించాను. తల్లి ప్రేమ గొప్పది. అమ్మశ్రమపడుట సహించలేక అమ్మను బ్రతికించాలని భారంతో ప్రార్థించుటవల్ల ఆమె హృదయంలో నా ప్రార్థన పట్ల నమ్మకము ఆరంభము కాగా, "కుమారీ, నాకొరకు నీవు నమ్మిన క్రీస్తును ప్రార్థించి నా ఉబ్బసం తగ్గించమని చెప్పు" అనగా ప్రార్థించాను. సమయానికి నాన్న కూడ దగ్గరగాలేరు. ఒక్క అరగంట ప్రార్థించిన వెంటనె ప్రశాంతంగా నిద్రపోయింది. ఆ నిద్ర సమయంలో అమ్మకు కలలో దేవదూత కన్పించిందట జనాలంతా గాబ్రియేలు అని అరుస్తున్నారట. ఒక పాము కాళ్ళకు చుట్టుకున్నట్లు కన్పించి ఆ తర్వాత ఆపాము చనిపోయింది. మాకు తెలిసిన దైవజనురాలు మరియమ్మ మా అమ్మతో మాట్లాడి దేవుని విషయాలు తెల్పి ప్రార్థించింది.

అమ్మా, క్రీస్తును సైతాను దూరపరిచి నీజబ్బు తగించారు. నీవు చనిపోకుండా కాపాడింది, దూతను పంపి రక్షించింది. ప్రభువే సైతాను బంధించినను ఆకట్లన్నీ త్రెంపాడు నీవు ఈ క్రీస్తునే నమ్ముకో, ఆయనే నన్ను రక్షించు సమర్థుడు అని హెచ్చరించి క్రీస్తును నమ్మి వెంబడించాలని ప్రోత్సహించింది. అమ్మ దగ్గర హిందూ దేవతల నమ్మకంలో కట్టుకున్న త్రాళ్ళు అన్నితీసి పడవేసింది. క్రీస్తును నమ్మింది. అమ్మ క్రీస్తును నమ్మినవారి సహవాసం ఆశ్రయించగా మేమంతా క్రీస్తును ప్రేమించి వెంబడించుట మా నాన్నకు కోపం కల్గించలేదు. అది కేవలము ప్రార్థనా ఫలితమే మీరంతా క్రీస్తు దేవుడని నమ్మి ఆయననే పూజిస్తూవుండగా నేను ఒక్కడినే వేరే నమ్మకంలో ఉండుట ఎందుకని? నేను కూడా మీ వలె క్రీస్తునే ఆరాధిస్తానని శ్రమలేకుండా క్రైస్తవుడయ్యారు.

**నా స్వీయ అనుభవంలో సేవపిలుపు :**

నేను డిగ్రీ చదివే చివరి సంవత్సరము కెమిస్ట్రీ పరీక్షవ్రాయు వేళలో నాకు మంచి ఉద్యోగాన్ని యిప్పించాలని దేవుని ప్రార్థించుకున్నానను. ప్రభువు నాతో పదేపదే చెప్పిన దేమనగా "కుమారీ, నీవు ఉద్యోగం చేయుటకు కాదు నా ఉద్యోగము నా సేవచేసి నాకు సాక్షిగా జీవించాలామ్మా, అనగానే ప్రభువా, నేను

చాల వణుకుచు ధైర్యంగా నలుగురిలో నిలిచి మాట్లాడలేని అసాహాయురాల్ని కదా ప్రభువా అని అడిగాను. నీవు 133వ కీర్తన చదువుకో అన్నారు. వెంటనె దర్శనాన్ని చూచాను. ఆకాశం నుండి నూనె ప్రవాహంగా నాపై అభిషేకంగా ప్రవహించుట చూచాను.

కీర్తన 133 :1,2

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు! ఎంత మనోహరము! అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచు వరకు దిగజారిన పరిమళ తైలము వలె నుండును"

అవరోను యాజకత్వం బాధ్యత నాకుండని హెచ్చరించారు. ఆతర్వాత ఆదివారం పాస్టరుగారితో సంప్రదించగా, ప్రభువు నీకు సేవాభారాన్నిస్తున్నారు. కేవలము నీతోటివారిమధ్య సేవయు, యవ్వనస్తుల మద్య గణనీయమైన సేవ నీకుంది. కాదనలేవు. ప్రార్థించుకో అని సలహానిచ్చారు. అంతేకాదు ప్రభువునాలో చెప్పిన దేమనగా నేనే నీకు ఆత్మీయపాఠాలు నేర్పించగలను, అనేకమందికి ధైర్యంగా సేవచేయగలవు అని తెల్పారు.

నాకు అన్యునితో వివాహము జరుగుటకు నిర్ణయించగా నేను బాధపడి రాజీపడి జీవించుటకు ఆరంభించాను. చాలగొప్పశిక్షవిధించావా ప్రభువా? అని ఏడ్చాను. నేను నా అత్తమామగార్లకు నాభర్తకు సూటిగా చేప్పేసాను నేను నిగ్రహారాధన అంగీకరించనన్నాను. ప్రభువుకృపవల్ల విగ్రహాలకు మ్రొక్కు అవకాశం లేకుండా రిజిష్టరు వివాహమున అంగీకరించిన నా భర్తను బట్టి నెమ్మది పొందాను. పశ్చాత్తాపంతో ప్రార్థించుకున్నాను.

**బంధువులతో శోధఎదుర్కొనుట :**

వివాహము బంధుమిత్రులతో ఘనంగా జరిగించారు. వివాహం తర్వాత మా మామగారు నేను విగ్రహపూజ చేయనందున బాధించేవారు. ప్రభువా నన్ను కనికరించు విడుదలనియ్యుండని ప్రార్థించాను. ఒకరోజు గుడికి వెళ్ళాలని నా అత్తగారింట్లో నిర్భందించారు. శ్రమను బట్టి దేవుని ప్రార్థించాను, ఏదోరీతిగా నన్ను విగ్రహాల స్థలానికి వెళ్ళకుండా నన్ను రక్షించండి అని చేసిన ప్రార్థన ఫలితంగా అత్త, మామ, భర్త, ఆడపడుచు వీరంతా సంకెళ్ళతో నిర్భంధించిన స్థితిని దర్శనంలో చూచాను. అద్భుతరీతిగావారు నన్నేమీ ఆటంకపెట్టలేదు. ప్రేమలో మాట్లాడారు.

ప్రభువు వారినోటిని బంధించిన స్థితి దర్శనంలో చూపారు. నా మామ మీరు నన్ను పూజలు చేయమని బాధించినపుడు కీర్తనలు 3 అద్యాయము ద్వారా మాట్లాడారు. ఆయనను నాకు దూరపర్చారని ప్రభువే తెల్పారు. కొద్దికాలములో మరణించారు. నా భర్త తండ్రిని కోల్పోవుట బాధకరమేగాని నా భక్తిని భద్రపర్చారు. ఆ తర్వాత నేను ఎంతో ప్రార్థించి నాభర్తను ప్రాధేయపడి అడిగాను. నేను చర్చికి వెళ్ళి నేను నమ్మిన క్రీస్తును ఆరాధించుకోవాలనగా అద్భుతరీగా సమ్మతించారు. నేను మాత్రమె చర్చికి వెళ్ళుట నన్ను బాధించగా నా భర్త రక్షణకై భారంతో ప్రార్థించసాగాను.

**నా భర్త రక్షణ :**

నా భర్త రక్షణలోనికి రావాలనే ఆశతో ప్రార్థించు సమయంలో ఒక క్విజ్ ఆఫర్ వచ్చింది. అది ఆంధ్రప్రదేశ్ మొత్తములో ప్రథమస్థానం పొందిన వ్యక్తికి సైకిల్ బహుమతిగా యిస్తామని ప్రకటించారు. బైబీలు జ్ఞానములో పరీక్షపెట్టి విజేతకు రాగల ప్రైజ్ నాకువస్తే నా భర్తకు అవసరమైన సైకిల్ లభిస్తుందని ఆశించాను. ఇదే మాట నాభర్తగారితో చెప్పాను. "సరే, నీవు సైకిల్ ప్రైజ్ పొందితే నేను నీవు నమ్మిన క్రీస్తును నమ్మగలనని తెల్పాను. నేను మరింత పట్టుదలతో చదువుట ఆరంభించాను. 4000 మంది పోటిదారులలో ప్రథమస్థానము లభించుట సాధారణ విషయమేమీ కాదు. దేవుని కృపలో నా భర్త రక్షణ దాగిన ప్రణాళిక వున్నది. గనుక ప్రభువు అద్భుతంగా నాకు ప్రథమస్థానం లభించగా సైకిల్ లభించింది. హల్లెలూయ చాల ఆశ్చర్యంలో విగ్రహాలన్నీ పారవేసారు.

నా భర్త క్రీస్తును నమ్ముట ద్వారా నేను చాల ఆనందించాను. నాకు ఇద్దరమ్మాయిలు కల్గారు. ఒక పుస్తకము చదువుచున్న సందర్భములో ఒకతల్లి తన బిడ్డలకై ప్రార్థించుచున్నట్లు గ్రహించి నా బిడ్డలకై ప్రతి శుక్రవారము ఉ పవాసముండి ప్రార్థించాలని నిశ్చయించుకున్నాను. మా కుటుంబాలలో విగ్రహారాధన అధికంగా ఉండేది. ఒకసారి దర్శనములో ఒక పాము, కోతి, నాపాప వీపుపై నున్నట్లు కన్పించింది నా బిడ్డల అరచేతిలో "ఆగ్రహము నేను కొట్టి వేస్తున్నాను" అని వ్రాసినది చూచాను ఏడురోజులుగా ప్రార్థించాను. ఆరోజుల్లో బంధువులు వివాహానికి ఒక గ్రామము వెళ్ళాను. నాతో నాబిడ్డలిద్దరున్నారు.

**నాకుమార్తె మరణము నుండి రక్షింపబడుట :**

నేను పెండ్లికి వెళ్ళిన గ్రామములో దిగుడుబావి ఉంది. అది వేసవి

కాలమగుటచే నీరులేకుండెను. ఆ బావిలోతు 41 అడుగులు లోపల రాళ్ళున్నాయి. పసిపిల్లలు ఆటలు ఆడుకుంటూ నాకుమార్తె బావిలోనికి జారిపడిపోయింది. ఆబావిలో రాళ్ళమధ్య త్రాసుపాము కూడ ఉందని చెప్పారు. నేను ఎలుగెత్తి మొఱ్ఱపెట్టి ప్రార్థించాను. సమీపంగా యిద్దరు వ్యక్తులు సాహసించి బావిలోకి దిగారు. పాప సజీవంగా ఉందని చెప్పారు. వెలుపలికి తెచ్చారు. అదే క్షణంలో ఆ ఊరిలో ఒక మంగలి వృత్తిలో నున్న స్త్రీ క్రీస్తు విశ్వాసిగానున్నది. ఆమె సమీపించి ఆదరించింది. ఆమె చేయి వేసి యేసు నామములో ప్రార్థించింది. అప్పటికే రక్తం స్రవించసాగింది. ఆ ఊరిలో పెద్దడాక్టర్లు లేనందున చిన్న డాక్టరును చేరాము. రక్తస్రావము ఆపుటకు కుట్లువేసారు. ఆ తర్వాత విజయవాడలోనున్న పెద్ద ఆస్పత్రికి తరలించాము. స్కానింగు, ఎక్సరేలు తీసారు. చిన్న మెదడుకు గానీ స్కల్‌గానీ దెబ్బలు లేవన్నారు. గానీ లేచి కూర్చోనలేక మూటవలె కూలిపడిపోసాగింది. అవిరాముగా దుఃఖిస్తూ ప్రార్థించాను.

ఆరోజు ఆస్పత్రిగదిలో ఆమెపై చేయివేసి మూల్గులతో బాధలో నున్న నా చిన్నారిపాప కొరకు క్రీస్తు పాదాలు పట్టుకొని యాకోబు పెనుగురాడి ప్రార్థించినట్లు నీవు నన్ను దీవించి, నాబిడ్డను రక్షించేవరకు నిన్ను నేను విడువను దేవా అని ప్రార్థించాను. దేవుడు నమ్ముకొనదగిన సహాయకుడు అద్భుతముగా 24 గంటలలో నాపాప నడవాలి ప్రభువా, గతంలో నీవు చెప్పినట్లు ఉద్యోగము కాదు. నాసేవచేయమన్న నీ ఆదేశాన్ని నిరాకరించాను, క్షమించండి నాబిడ్డ బ్రతికితె నేను నీ సేవ చేస్తాను ప్రభువా, నీమాటకు విధేయత చూపగలనని ప్రార్థించాను. అందరి బిడ్డలవలె ఆడుతూ కన్పించాలని ప్రార్థించిన నాప్రార్థనకు ఫలితంగా 10 గంటల వ్యవధిలో మామూలుగా లేచి నడిచింది. హల్లెలూయ

నాకు సంతోషము పరిపూర్ణమగుటకు సమీపంలో మెట్లు ఎక్కిదిగి ఆశ్చర్యపర్చింది. డాక్టర్లు పాపనడుచుట చూచిచాల ఆశ్చర్యపడి "అమ్మా, రాత్రి నీకు నీబిడ్డ పరిస్థితి సూటిగా చెప్పలేకపోయాను. ఆమె రిపోర్టును బట్టి 24 గంటలలో చనిపోవుని చెప్తే నీవు భయపడగలవని జాప్యం చేసాను. నీవు నీదేవుని మోకరించి ప్రార్థించుట గమనించాను. నీవు నమ్మిన దేవుడే నిన్ను నీబిడ్డను సంరక్షించి నీప్రార్థన విన్నాడు." డాక్టరు మాటలు విన్న నేను నా విశ్వాసాన్ని గూర్చి క్లుప్తంగా సాక్షమిచ్చాను. మూడురోజులు డాక్టర్లు పాపకు తగిన వైద్యము చేసి యింటికి పంపారు. అదేరోజు పేపరులో ఒక వ్యక్తి చెట్టుపై నుండి క్రిందపడి మరణించాడన్న వార్త చదువుగా, నాబిడ్డపై ప్రభువు చూపిన ప్రేమ, చేసిన

అద్భుతాన్ని బట్టి దేవుని ఘనపరచి స్తుతించాను. నేనున్న యింటిపై మరొక అంతస్తు కట్టించాలనుకోన్నాను. ఆపైస్థలము అద్దె కొరకివ్వరాదు. అది నా ఏర్పాటుగా మందిర నిర్మాణం జరిగించాలని ప్రభువు మూడుసార్లు చెప్పారు.

ప్రభువు కోరిన రీతిగా మందిరము నిర్మించాను ఫిలదర్పియా ప్రార్థనా మందిరమనిపేరు పెట్టాను. ఒకరోజు సర్పము చూస్తున్న దర్శనాన్ని చూడగా మా బందువులు ఇంటి స్థలము నిమిత్తము కోర్టులో కేసువేశారు. 3 రోజులు ఉపవాసం ద్వారా ప్రభువు నాకు దర్మకాటా చూపారు దర్శనంలో నేనొక పళ్ళెములో వ్యతిరేఖుంతా మరొక పళ్ళెంలోనున్నట్లు నా చేతిలో వెండిపాత్రను వేరేకాటలో పెట్టినట్లు చూచాను. వెండి విమోచనకు సూచిక, నా వాద్యము దేవుడే తోలగించి సంరక్షించగా కేసులో విజేతగా నిలిచాను. లాయర్లు అసాద్యమని చెప్పినను నాప్రభువు గొప్పన్యాయవాదిగా మాకున్యాయము చేసారు. నాకుమార్తెలు కరుణ కీర్తనలు విద్యలో రాణించుట ప్రభుని కృప బావిలో పడి రక్షించబడిన పాపనేడు 9వ తరగతిలోనున్నది. మా మందిరములో 5 కుటుంబాలతో ఆరాధన చేస్తున్నాము.

మా కుటుంబము వారంతా క్రీస్తును నమ్మివెంబడించుటను బట్టి మా బంధువులంతా చాల హేళన చేయసాగారు. మాపెద్దమ్మ, పెదనాన్నలు విగ్రహారాధికులు స్వతంత్రసమరంలో ప్రవేశముందని పెన్షన్ కొరకు ధరకాస్తు పెట్టుకున్నారు. ఆరోజుల్లో నేనువారి రక్షణకై ప్రార్ధించగా, మాకు రావలసిన పెన్షను వస్తే నీవు నమ్మిన క్రీస్తును వెంబడించిగలమని సవాలు చేసారు ఆ రోజుల్లో 1000 మందిలో కేవలము 4మంది అర్హత గలవారిగా తెల్పారు, అప్పటికే 2 లక్షలు లంచాలకై ఖర్చుపెట్టారు. దేవుని సన్నిధిలో క్రీస్తే నిజదేవుడని నమ్మితే యదార్థముగా ప్రార్థిస్తే ఎట్టి సమస్యలైనా క్రీస్తు తీర్చగలరని నేనే ధృఢంగా చెప్పి ప్రార్థించాను. అద్భుతంగా నెలకు 14 వేల రూపాయలు పెన్షన్‌గా సొమ్ము అందుటను బట్టి వారు క్రీస్తును నమ్మి ఎక్కువగా క్రీస్తుసువార్త ఆశక్తిని గ్రహించి రక్షింపబడి బాప్తీస్మం తీసికున్నారు.

వీరిని గమనించిన బంధువులలో ఐదుమంది క్రీస్తును గూర్చి తెలుసుకుని మా సాక్షాలన్నీ నమ్మి బాప్తీస్మము తీసుకొని క్రీస్తునె ఆరాధించుటను బట్టి దేవునికి ఘనత మహిమ కృతజ్ఞత చెల్లిస్తున్నాము. ఎన్నికలేని నన్ను రక్షించుకోని 1990లో బాప్తీస్మము ద్వారా క్రైస్తవురాలిగా విశ్వాసంతో నాయింటివారి రక్షణకై కన్నీరు కార్చాను. యెహోవా వలె నేను నాయింటివారు యెహోవాను సేవిస్తామని దృఢంగా సాక్షమిచ్చు ధన్యత ప్రభువునాకు నాఅక్క పద్మ కుటుంబానికి అందించారు. సైతాను

శోధనలు వస్తూ ఆటంకాలు కల్గిస్తున్నాయి. ఆయినను విశ్వాసమునకు కర్తయు దానికొనసాగించు యేసువైపు చూస్తూసాగిపోతున్నాము. మీ ప్రార్థనా అవసరతలను ఫోనుద్వారా సంప్రదించగలరు : 8977629610.

అర్పింతును నేనా సమస్తము నాదు జీవితమూ, నీదు ప్రేమ నన్ను తొందర చేయుచున్నది. ప్రభువనకే స్తుతి హల్లెలూయ, ఆమెన్...

## తెలియని రోగం నుండి బ్రతికించి సజీవుడనని క్రీస్తు తెలిపారు

**నరసింహరావు / హైదరాబాద్**



నాకు తెలిసిన గొప్ప ఆఫీసరుగారి పేరు సత్య నారయణ వాళ్ళ నాన్నగారు గొప్ప మెజిస్ట్రేటు హిందూ పద్ధతులలో గొప్పహోదాలో బాల్యాన్ని గడిపారు గొప్ప రాజకీయనాయకుల అండతో ఉంటూ ఎవరినీ లెక్కచేయని నిర్లక్షజీవాన్ని గడిపాడు ఆయన సాక్ష్యమే వివరణ.

నా కిన్ని ఐశ్వార్యాలున్నా చెప్పుకోలేని అనారోగ్యం నన్ను తాకింది. దుర్వాసన నాశరీరం నుండి రావడం నాకెంతో బాధకల్గేది. ఎన్నోవిధాలుగా వైద్య సహాయాన్ని కోరాను. నిరాశనన్ను ఆవరించింది. చిన్నప్పటినుండి గొప్పగా దేవుళ్ళను పూజించాను. దేవుడు నిజంగా ఉన్నాడనే నిశ్చయతలేదు. మద్రాసు నుండి ఆయుర్వేదలేహ్యాలు తెప్పించుకొని శాస్త్రయుక్తంగా ఉదయాన్నే సూర్యకాంతిలో నూనె శరీరానికి పట్టించి ఆ వెలుగులో లేహ్యాన్ని సేవించేవాడిని. సరిగ్గా 39 రోజులువాడి ఒక్కరోజు మానిననూ తిరగి ఆరంభించి 40 రోజులూ వాడవలసి వచ్చేది.

ఇక అసహనంతో మరణము మేలని తలించాను. ఆత్మహత్య ప్రయత్నం కొనసాగించాను. చనిపోయేముందు ఏదేవుడైనా రక్షించగలడేమోనని ఆఖరి ప్రయత్నం చేయాలనిపించింది. దేవుడున్నాడా? ఉంటేనాకు కనపర్చుకోలేరా అని దీనంగా ప్రార్థించాను. ఒక్కసారి సుదూరంగా నుండిన ఒకచర్చి బిల్డింగు ఆకాశంలో కన్పించింది. చాలదూరంలో ఆ బిల్డింగుపై కాంతివంతమైన సిలువ మెరుస్తూ కన్పించింది. చాల ఆనందం కల్గింది. అరె, అది క్రైస్తవుల సిలువ నెందుకు

మ్రొక్కుతారు? అని ఆలోచనలో పడ్డాను. అదే సమయంలో ఆశ్చర్యరీతిగా వింతగా మధురస్వరం విన్పించింది. ఎక్కడ నుండీ స్వరం వస్తుందని చాల చాల ఆలోచించాను. ఈయనే సిలువపై మరణించిన యేసు, ఆయన నీ కొరకై మరణించాడు. అని విన్పించింది. ఇదే ఆలోచనలతో యిల్లు చేరాను. గతంలో ఎవరో క్రైస్తవమాసపత్రిక నాకిచ్చారు. ఎక్కడో ఒక మూల పడవేసాను. వెంటనే ఆపుస్తకాన్ని వెదకి కనుగొన్నాను. అది ఆసక్తితో చదివాను. దానిలో రెండు ఫోటోలు చూచాను. చాల ఆసక్తికరంగానున్న ఫోటో ప్రక్కనే స్వస్థత యేసునామంలో లభించిందని ప్రశాంతంగా నవ్వుతున్న ఫోటో ఉంది. ఇది సాధ్యమా? అని ఆలోచించాను. ఒక్కసారిగా భయంకూడా కల్గింది. దేవుడున్నాడు. గనుక ఈ అద్భుతము జరిగిందనే నమ్మిక కల్గింది. ఈ నిశ్చయత ద్వారా విశ్వాసము నాలో అంకురార్పణకాగా యేసుగూర్చి ఆలోచించసాగాను. నా ఆలోచనలన్నీ దేవుని గూర్చి సంపూర్ణంగా లీనమగుటద్వారా తెలియని రీతిగా నాలో నున్న అనారోగ్యం క్రమంగా కనుమరుగయింది. ఏ వైద్యం లేకుండా నావ్యాధి నివారణ నాకే అద్భుతం తోచింది. నా పురాణాలు పంచాంగం తిథి నక్షత్రాలు చదివే అలవాటుతో పాటుగా బైబీలు చదువుట ఆరంభించాను.

నా సన్నిహిత స్నేహితుడు నా అలవాటు గమనించి, క్రొత్త పుస్తకాన్ని చదువు చున్నారా? అని ప్రశ్నించాడు. మీరు చదివిన క్రొత్త నిబంధన పుస్తకంలో లాజరనే పేరు చూచారా ? అని ప్రశ్నించాడు. నాకాసమయంలో తెలియక పోయినా ఆ తర్వాత బైబీలు తెరువగానే ఆశ్యర్యంగా లాజరు మరియుమార్తల వివరాలు లాజరు మరణించి తిరిగి బ్రతికిన వైనం చదివి ఆశ్చర్యపడ్డాను. ఇదెలా సాధ్యమా? క్రీస్తు లాజరును బ్రతికించుట నిజమేనా? ఈ ఆలోచనలలో నా స్వీయ స్వస్థత గూర్చి ఆలోచిస్తే నాపట్ల అసాధ్యమైన అనుభావాన్ని ఆశ్చర్యంగా సాధ్యముచేసిన క్రీస్తు ధ్యానం, లాజరును బ్రతికించిందని దృఢంగానమ్మాను. నాలోకల్గిన స్వస్థత, లాజరు జీవితగాథ నా స్నేహితునితో కూడా నమ్మకము కల్గింది. ఆయనలోనున్న బలహీనత కూడ అద్భుతంగా సమసిపోవుట ఆశ్చర్యాన్ని కల్గించింది.

మా యిరువురి జీవితాల్లో క్రీస్తు చూపిన గొప్ప కృప దయనుబట్టి క్రైస్తవులమయ్యాము గతంలో ఆచారాలు పద్ధతులన్నీ పూర్తిగా మారిపోయాయి. 34 సంవత్సరాలుగా నాలో నిలిచిన ఆగ్రహము, కోపం పాత ఆలవాట్లన్నీ క్రమంగా

మారిపోయి, ప్రశాంతత నెమ్మది సహనము నాలో నిలిచాయి. నేను నేడు క్రీస్తు విశ్వాసిగా నాజీవితాన్ని గూర్చి సాక్షమిస్తూ జీవిస్తున్నాను. ఈ క్రీస్తు జీవితము అనేక జీవితాల్లో సవాలుగా నిలిచినపుడు మా యిద్దరి స్నేహితులవలె మరెందరో మేలు పొందవచ్చుననే ఆలోచన కల్గింది. క్రీస్తు ప్రేమ ననుభవించే వారెన్నడూ మౌనంగా నుండలేరు. క్రీస్తు ప్రేమ బలవంతపర్చగా సాక్షమిచ్చుటలో వెనుదీయరు.

ప్రతిచోట ప్రభుసాక్షిగా సాక్షమిచ్చెదా నా స్వామి యేసుదేవుడు అని సాక్షమిచ్చెదా అని సాగిపోవుట కిష్టపడగలరు. దేవుని మహాకృపలో ఈ వెబ్‌సైట్ ద్వారా క్రీస్తు ప్రేమను అనేకులు తెలుసుకోను ధన్యత లభిస్తుంది. ఎందరో దొంగలుగా జీవితాలు జైలుపాలైనవారు, ఆజైలు గోడలు చేరి క్రీస్తు దేవుడని ప్రకటించుటను బట్టి విశ్వాసులుగా మారి అద్భుతానుభావాలు పొందుట అత్యంత ఆసక్తికరంగా నున్న ఈ సాక్షాలు ఎందరినో మంచి విశ్వాసములో స్థిరపర్చు కృపనిస్తాయనుటలో సందేహము లేదు.

ఎంత పాపినైనను యేసు చేర్చుకొంటారు. సైతాను శక్తులను ఎదిరించు భక్తిని పొందగలరు "సైతాను శీఘ్రముగా కాళ్ళ క్రింద చిదుగ గొట్టగల గొప్ప ధైర్యాన్ని క్రీస్తు అందిస్తారని ప్రతి క్రీస్తు విశ్వాసి నమ్మి నిరీక్షణలో ముందుకే పయనించాలని నా ఆకాంక్ష. ఈ సాక్షము చదువు ప్రతివ్యక్తిని దీవించుగాక. ఆమెన్...

## సనాతన కుటుంబము నుండి నన్ను క్రీస్తు తన స్వాస్థ్యముగా మార్చారు.

**రావు అల్లా, అమెరికా / హైదరాబాద్**

మత్తయి 7:7



"అడుగుడి మీకియ్యబడును వెదకుడి మీకు దొరుకును" ప్రభువు నామములో మీకు శుభములు నేను నా రక్షణ సాక్షమును మీకందించు కృపను అవకాశానిచ్చిన నా ప్రభువైన యేసుక్రీస్తునకు సర్వదా కృతజ్ఞుడను.

**పరిచయము :**

నేను దక్షణ ఇండియాలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక సనాతన హిందూ కుటుంబములో జన్మించాను. నా బంధువర్గంలో క్రీస్తును నమ్మిన వారెవరూ లేరు. మా తాత ముత్తాతలంతా విగ్రహాలను పూజించేవారు. అనేక దేవుళ్ళను నమ్మి ఆరాధించేవారు. ప్రముఖ పుణ్యస్థానమైన తిరుపతిలో వెంకటేశ్వరస్వామి దేవాలయానికి నా బాల్యంలో 10వ యేట హిందువులంతా కొలిచే ఆ దేవుని దగ్గరకు కుటుంబముతో వెళ్ళాము. నాకు 25 సంవత్సరములు యుక్తవయస్సు వచ్చునాటికి కనీసము 7సార్లు దర్శించాను. నా దినచర్యలో ప్రతిరోజూ స్నానము చేసిన తర్వాత ఉదయాన్నే విగ్రహరాధన చేసేవాడిని. కనీసము 30 నిముషాలుగా ఆరాధనలో గడిపేవాడిని. మతపరమైన గ్రంథాలను పఠించేవాడిని మతగ్రంథాలు రామయణము, భారతము, భగవద్గీత మొదలగు భక్తిపూరిత గ్రంథాలు చదివేవాడిని నాలో లోకాశలపై వ్యామోహము నిండుగా చెడు అలవాట్లుకు బానిసనయ్యాను. సిగరెట్లు, మద్యపానము సేవించుట అల్లరితో కూడిన ఆటపాటలు, సినిమాలంటే అధిక యిష్టతలో, యిష్టము వచ్చిన రీతిగా గమ్యము లేని వ్యర్థజీవితానికి ఆలవాటుపడ్డాను. బైబిలు గ్రంథములో ప్రతి అనుభావానికి తగిన వివరాలున్నాయని ఆరోజుల్లో తెలిసికోలేకపోయాను.

కీర్తనలు 1:1 “దుష్టుల ఆలోచనచొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చొనె చోట కూర్చొండక, యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించువాడు ధన్యుడు” ధన్యులుగా జీవిస్తే వారి జీవితాలు సఫలమగునని, విఫల జీవితము కాక సఫలమైన జీవితముందని నాకెవరూ బోధించలేదు. సినిమాను అధికముగా చూచుటవల్ల నేనుకూడా సినిమాలో నటించే యాక్టరును కావాలని ఆకాంక్షతో కలలు కనేవాడిని. నేను సినిమాలో నటించినట్లుగా నాకలలుండేవి. నాయీ సినిమా ప్రభావము ఎంతగానో నన్ను దిగజార్చగా ఒకే సినిమాను 150 సార్లు చూచాను. నాకీ తృష్ణ తపన తీరేదికాదు. సినిమా టిక్కెట్లు కొనకుండా రాత్రివేళ రంధ్రము గుండా సినిమా చూచేవాడిని. ఒక రాత్రి 9గంటల సమయంలో చాటుగా సినిమా చూచే నన్ను ఆసినిమా హాలు కాపాలదారుడు చూచాడు. నన్ను చాల బాధించాడు.

**విద్యాభ్యాసము :**

నా చదువు సామాన్యంగా సాగింది. 1967వ సంవత్సరములో

హైదరాబాదు డిప్లమో కోర్సులోచేరాను. యధాప్రకారము నాచెడు అలవాట్లుతోనె జీవించసాగాను. నేను చదువుచున్న కాలేజీప్రాంతంలో సినిమా షూటింగునకు వెళ్ళి కాలేజీ ఎగగోట్టేవాడిని చాలసార్లు బస్సు ప్రయాణములో టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేసేవాడిని బస్సునడిపే అధికారులను మోసము చేస్తూ గడిపాను. ఆ తర్వాత ఇంజనీరింగు కోర్సునకై మద్రాసు చేరాను. అది 1970వ సంవత్సరము నా పాపము చేసే అలవాట్లు కోరికలేమీ తగ్గలేదు. సినిమా యాక్టర్లు యిళ్ళు వెదకివారి యిల్లు దర్శించుటలో కాలయాపన చేసేవాడిని. రోజూ లోకల్ రైళ్ళలో టిక్కెట్లు లేకుండా ప్రయాణము చేసేవాడిని ఒకసారి మొదటి తరగతి రైలు భోగిలో టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేస్తున్న నన్ను టిక్కెట్టు కలెక్టరు పట్టుకున్నారు. వెంటనె 10 రూపాయలు జరిమాని విధించారు. ఈ రీతిగా 18నెలలుగా రైల్వే డిపార్టుమెంటువారిని మోసం చేస్తూ బ్రతికాను.

నామనస్సులో శాంతిలేదు. నాకు హృదయంలో అలజడి అసమాధానంతో నిరాశకల్గింది. నాకు ఆత్మహత్య చేసుకోవాలన్న కోరిక కల్గేది నదిలో దూకి మరణించ దలిచాను. నాఈ నిరుత్సాహ జీవితంలో దేవుని ఉచితప్రేమవల్ల బ్రతికానుగాని చదువు కొనసాగించలేక తిరిగి హైదరాబాదు చేరాను. బ్రతకాలి గనుక ఏదైన ఉ ద్యోగము చేయదలిచి ఒక హస్టల్‌లోనున్న నా స్నేహితుని గదిని ఆశ్రయించాను.

**మతాన్వేషణ :**

నేను మతము గూర్చి ఏనాడూ ఆలోచించలేదు. క్రైస్తవులంతా నిమ్నజాతివారనే చులకన భావం చాల మంది హిందువులలో నుండేది. చర్చికి వెళ్ళిన అనుభవం ఏనాడూ లేదు. హాస్టలు జీవితమునకు నెమ్మదిగా అలవాటు పడ్డాను. నేనున్న హస్టలులో విధ్యార్ధులను దర్శించుటకు ఇద్దరు క్రైస్తవ మతమునకు చెందిన దైవజనులు వచ్చేవారు. చర్చి జీవితములో ప్రత్యేకశాఖకు చెందిన లేమన్స్ ఎంవాజిలికల్ ఫెలోషిప్‌నకు చెందినవారు. కీర్తిశేషులు దానియేలుగారు ఆరంభించిన సంస్థ అన్ని ప్రాంతాలలో గొప్ప విశ్వాసులుగా తర్ఫీదునిచ్చేవారు. అట్టి తర్ఫీదులో నున్న వీరిద్దరూ క్రీస్తుప్రేమను నిండినవారై ప్రభువుని ప్రేమ వీరిని ప్రేరేపించగా మా రూములను దర్శించేవారు.

క్రీస్తు సువార్తను ప్రకటించే పాదాలు అతి సుందరముగా నిలుస్తాయని బైబిలులో నన్ను సత్యముగా క్రీస్తును నమ్మిన తర్వాత గ్రహించాను. కానీ ఆరోజుల్లో

మత ప్రచారము చేయాలని వస్తున్నారని భ్రమ పడేవాడిని నా స్నేహితులు ఆదివారం క్రీస్తును ఆరాధించే మందిరానికి వెళ్ళుచూ నన్ను ఆహ్వానించేవారు. వారిప్రేమగల ప్రవర్తనను బట్టి నా స్నేహితులను ఆనందపర్చాలనియు, వారెట్లు ఆరాధిస్తారో చూడాలనే కుతూహలముతో ఒక ఆదివారము చర్చికి వెళ్ళాను. అద్భుత రీతిగా యాదృచ్ఛికంగా వెళ్ళిన నేను వారి ఆరాధనకు ఆకర్షితుడనయ్యాను. నాలో అశాంతి, నిరాశ నెమ్మదిగా తొలిగిపోసాయి. అర్ధవంతమైన సంగీతాలు, వారందరి ముఖాల్లో తాండవించిన సంతోషము నెమ్మది నాకు కూడా కావలనే ఆశకల్గింది. క్రమంగా వారంతా రోజూ చేస్తున్న కార్యక్రమాలన్నీ గమనించి, వాక్య ధ్యానము ప్రార్థన నేను అనుకరించసాగాను. బైబీలు నెమ్మదిగా అర్థమవుగుట వల్ల యేసునామంలో ప్రార్థించుటకు ప్రయత్నించగా నా హృదయంలో స్పందన ఆరంభమైంది. పశ్చాత్తాపముతో బరువెక్కిన నా హృదయం క్రీస్తు పాదాలను చేరింది. అద్ధములో వలె నా పాపాలు చూడగల్గాను. సినిమా రీళ్ళుగా కన్పించాయి.

గతంలో నేను సినిమాలు చూచుట, టిక్కెట్టు లేకుండా బస్సులో, రైళ్ళలో ప్రయాణించుట నాకు స్పష్టంగా అవగాహన కాసాగింది. నా తప్పులన్నీ సరిచేసికో దలచి ముందుగా క్రీస్తు రక్తంతో నా పాపాలు కడిగి పవిత్రపర్చ వలసినదిగా కన్నీరు కార్చి ఒప్పుకున్నాను. రైల్వేవారికి టికెట్లు ఖర్చు 35 రూపాయలు రెట్టింపుగా 70రూ దక్షణ రైల్వేవారికి క్షమాపణ ఉత్తరము వ్రాసి పంపాను.

లూకా 19 :8 మేడిచెట్టు ఎక్కిన జక్కయ్య అనుభవంలో జరిగినదే చేయగల్గాను. 1975వ సంవత్సరములో బస్సులో ప్రయాణము చేస్తూ టికెట్టు లేకుండా మోసం చేసినందుకు ప్రతిగా 30 రూపాయలు రోడ్డు రవాణాశాఖ వారికి అందజేసాను. గతంలో నేను హిందువుగా నుండగా పరీక్షలలో కాపీకొట్టాను. నా తప్పును క్షమించమని టెక్నికల్ డిపార్టుమెంటువారికి లేఖను పంపాను, ముందుగా దేవునిలో తర్వాత మనుష్యులతో సమాధానపడాలని నా మనసాక్షి నాకు బోధించింది.

దేవుని మానవులతో సమాధానపడాలని నేను నమ్మాను. ఉపవాస ప్రార్థనలు చేస్తే శక్తి లభింస్తుందనే నమ్మకంతో నేను ఉపవసించి ప్రార్థించసాగాను. వాక్యము ద్వార దేవుడు మాట్లాడగల్గునని అనుభవం ద్వారా తెలిసికున్నాను. మట్టిబొమ్మలైన హిందూ దేవతావిగ్రహాలు మాట్లాడే సమర్థతగలవి కావు గానీ, సజీవుడైన క్రీస్తు

నా పాపాలు క్షమించి తన స్వాస్థ్యముగా చేసికున్నారని నమ్మాను.

యెషయా 43 : 22, 25

"యాకోబూ, నీవు నాకు మొఱ్ఱ పెట్టుటలేదు" నేను నేనే నా చిత్తనుసారముగా నీ యతి క్రమములను జ్ఞాపకము చేసికొనను.

**క్రీస్తుతో సహవాసము :**

దైవవాక్యము నన్ను ధైర్యపరిచింది. నిజమైన ప్రశాంతన, చెప్పనశక్యమైన సంతోషము నాలో నిలిచాయి. నేను రక్షణ స్థిరత పొందకముందు 5 రూపాయలు ఖర్చుపెట్టి ఒక సినిమాహాలులో కూర్చుని కూడా ముళ్ళమీద కూర్చున్న అసహనంతో అరగంట గడిచాక లేచి తిరిగివచ్చేసాను. ఆ రోజు మొదలు కొని ఈనాటి వరకు నేను అసభ్యకరమైన సినిమా చూడాలన్న కోరిక నుండి పొగత్రాగుట, మధ్యపానము సేవించుట మొదలుగు వ్యవనాలనుండి సంపూర్ణ విజయాన్నిచ్చి నన్ను స్థిరపరచారు నాకు 25 సంవత్సరముల వయస్సు వచ్చు వరకు విగ్రహాలను పూజిస్తూ పుణ్య క్షేత్రాలను దర్శించు కాలములో పొందని శాంతిని క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన నాటి నుండి పరిపూర్ణమైన ఆనందాన్ని అనుభివిస్తున్నాను. దేవునికి నా స్తుతి కృతజ్ఞతలు నా హృదయము వింతగా సంతోషబరితమైనది కనీసము టి.వి. పోగ్రాములు చూడడానికి అన్యదేవతలను ఆసక్తితో పూజించిననూ వాటివలన కలుగని మార్పును. క్రీస్తే నా కందించారు. క్రీస్తులో స్థిరతనొంది నీటి బాప్తీస్మము తీసుకున్నాను.

నీతితో నిండిన జీవితాన్నిచ్చారు. అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయములు అబద్ధము ఆడని దేవుడు నాలో గొప్ప చైతన్యాన్ని కల్గించారు. గతంలో ప్రతి చిన్న విషయానికి అబద్ధము చెప్పేవాడిని ఆ స్థితిని మార్చివేసి క్రీస్తును వెంబడించు ధన్యతనిచ్చారు. హెల్లెలూయ.

నేను నా స్వీయ అనుభవాల్నీ సాక్షముగా అనేకులు తెలిసికోవాలనే ఆశతో మీకు అందించే భాగ్యం ప్రభువే కల్గించారు. నేను ఆద్యాత్మిక లోతుల్లో విశ్వాస జీవితాన్ని సాగిస్తూవున్న రోజుల్లో 1997 లో ఒక గృహాన్ని నిర్మించాలని ఆశించాను. హైదరాబాదులో నిర్మాణము చేయదలచినప్పుడు మా బంధువులలో ఒకరు 6 లక్షల రూపాయల సహాయాన్ని అందించారు. ఆ సోమ్ముకు వారు పన్ను కట్టలేదు,

నల్లధనము కట్టిన యింటిలో దేవుడు నివాసముండరు అది దయ్యాలకు నిలయముగనుచు యి అనుభాలన్నీ నాలో కలిగాయి.

**అద్భుత సాక్షానుభావాలు :**

నా మనసాక్షి బాధించినందున నేను లేవెన్స్ ఎవాంజిలికల్స్ సహవాసమునకు అధినేతగా నున్న బ్రదర్ జాషువాడానియేలు గారితో సప్రదించగా మా బంధువులు కట్టని పన్ను నేను ఆర్థికమంత్రి గార్కి చెల్లించమని సలహానిచ్చారు. వెంటనె ఢిల్లీ ఆఫీసునకు 18 వేలరూపాయలు పంపిచేసాను. మతపరమైన సొమ్ము మేము అందుకోమని తిరిగి పంపించేసారు నేను క్షమాపణ ఉత్తరము ద్వారా పంపించగా, విరాళాలు స్వీకరించమన్నారు. నేను మరలా ఉత్తరములో అప్పు తీర్చుతున్నానని తెల్పాను. ఒక్క సంవత్సరము తర్వాత తిరిగి ఆ సొమ్ము అందజేసారు. మరలా నేను బ్రదర్ జాషువా డానియేలుగారితో సంప్రదించినప్పుడు "సరే బ్రదర్, విధవరాళ్ళు, అనాధలకు హెడ్ ఆఫీనకు ఆ సొమ్ము పంపండని తెల్పారు అట్లే నేను పంపాను.

రెండవ అద్భుతము ఏమనగా నా యింటి నిర్మాణము నిమిత్తము మునిసిపాలిటీ వారి కెట్టి లంచము నీయకుండగనె నా యిల్లు నిర్మాణాన్ని సమర్ధవంతంగా పూర్తి చేయగల్గాను. దేవుని మహాకృపవలన ప్రార్థనా ప్రభావము ఫలితంగా నేను ఫ్లాను పొందుట అసాధ్యమైన అనుభావాన్ని దేవుడే సాధ్యము చేసి నడిపించారు.

మూడవ అద్భుతముగా మారు మనస్సు పొందిన తర్వాత ఒకసారి బస్సు ప్రయాణము సమయంలో చాల ఆశ్చర్యముగా రక్షింపబడ్డాను రక్షణ పొందిన తర్వాత కూడ ఒకానొక సమయంలో నిరాశతోనుండగా ప్రభువే విలువైన పాఠాన్ని నేర్పించారు. నేను దేవుని నిందించుట కారంభించగా, బస్సు ప్రయాణ సమయంలో నా రెండు కాళ్ళు టైర్లు మధ్యలో యిరుక్కుపోయాను. రన్నింగ్‌లో బస్సులో రెండు ఫర్గాంగులు వెళ్ళాను. కడ్డీపట్టుకోని వ్రేలాడుచు వదిలేయాన్న బాధ కల్గింది.
నేను కడ్డివదిలితే వెనుకనున్న టైర్లు నా కాళ్ళ మీదుగా వెళ్ళి నా కాళ్ళు పూర్తిగా చిదికిపోయే ప్రమాదాన్ని ఎదుర్కోనేవాడ్ని. ప్రభువే తన దూతలను కావలియుంచి రక్షించారు. నేను జీవితాంతము కుంటివానిగా నుండే స్థితినుండి తప్పించారు. మా యింటి నిర్మాణ సమయంలో స్థానిక మండలి రెవెన్యూ ఆఫీసరు

లంచముకావాలని యింటికి వచ్చే తనికీచేసేవారు. అయితే నేను నా భార్య కలిసి మాసాక్షాన్ని క్రీస్తునందలి ప్రేమ నమ్మిక గూర్చి వివరించగా మౌనంగా తిరిగి డబ్బులడగ కుండగనె వెళ్ళిపోయి మాకు శ్రమలేకుండా చేసారు. మా జీవితంలో ఆదివారాలు చర్చికి వెళ్ళుటలో నేను నా కుటుంబము క్రమాన్ని పాటించేవారము. దేవుడు సూటిగా వాక్యం ద్వారా మాట్లాడేవారు.

యెషయా 58 : 13,14 నా విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండ నాకు ప్రతిష్ఠిత దినమని నీవు వూరకుండిన యెడల, మనోహరమైనది, ఘనమైనది ప్రతిష్ఠిత దినముని ఆచరిస్తే నీకిష్టమైన పనులు వార్తలు చెప్పుకోనక వున్నచో నీవు యెహోవా యందు ఆనందించెదవు దేశము యొక్క ధన్యత స్థలము మీద నిన్ను ఎక్కించి, యాకోబు స్వాస్థ్యము నీవు అనుభవించెదవు" ఆదివారము పరిశుద్ధముగా ఆచరించుటకు నిర్ణయించుకొనేవారము, నాబిడ్డలు వారి పాఠ్యభాగములు పరీక్షలలో కూడ చదువుటకు నిరుత్సాహపర్చే వారము శనివారము 12 గంటల రాత్రి మొదలు ఆదివారము 12 గంటల వరకు వారు పుస్తకాలు చదువుట నిరాకరించేవాడిని. నేను ఉద్యోగము చేయు రోజుల్లో ఆదివారాలు ఆఫీసుపని నిర్ణయించ వలసి వచ్చినప్పుడు గవర్నమెంటు జాబులో సెలవు ప్రకటించి జీతనష్టం భరించేవాడిని 17 నెలలుగా అట్లే చేసాను. ఏరకమైన పార్టీ కార్యక్రమాలకు వెళ్ళేవాడినికాదు. దేవుని ఘనపర్చుట కిష్టపడేవాడిని.

**ముగింపు :**

దేవుని చిత్తము జరిగించినందున దేవుడే ఊహించని రీతిగా నన్ను దీవించారు, ప్రియమైన సోదరీ, సోదరుడా నా సాక్షము మీకు విశ్వాసాన్ని అభివృద్ధి పరిచేదిగా ఉపయోగించాలని నాకోరిక నా కొరకు ప్రార్థించండి. మనము, మన కుటుంబాలు యెహోవావలె యెహోవాను సేవించెదమనే నినాదాన్ని పలుకుదాము. మన జీవితాలు అంతము వరకు విశ్వాసాన్ని నిలుపుకోని నమ్మకమైన క్రీస్తు సాక్షులముగా జీవించాలని నా నిత్య ప్రార్థన ప్రభుని కృపసదామనలో ఉండుగాక.

నన్ను సంప్రదించదలచినచో నా సెల్ : 9440376190,

నా యింటి నెం. 040 23150934.

ఎందుకో నన్నెంతగా నీవు ప్రేమించివో దేవా అందుకో

నా దీనస్తుతిపాత్ర హల్లెలూయ, యేసయ్యా..

# సర్వం కోల్పోయిన నన్ను క్రీస్తు నిలబెట్టారు

**భాస్కర రెడ్డి / హైదరాబాద్**



మత్తయి 6:33

"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడన్నియు మీకును గ్రహింపబడును".

**పరిచయము :**

నేను గొప్ప వ్యాపారిగా చాల సంస్థలలో పనిచేసే వాడిని. ఆకస్మాత్తుగా కూలిపోయాను. స్పృహలేదు. ఒళ్ళంతా చల్లబడింది. ఆస్పత్రిలో నా పరిస్థితి మరణదశకు చేరిందన్నారు. క్రీస్తు నన్ను బ్రతికించారు. గతంలో నేను చాల విజేతగా ఒక కంపెనీలో పనిచేసేవాడిని. అందరికన్నా నాస్నేహితుల దృష్టిలో ప్రోడక్ట్ మేనేజరు, అధిపతిగా, 3 స్టార్ల హోటల్ మేనేజరుగా, మేనేజింగ్ పార్టనర్‌గా వైస్‌రాయ్ హోటలు డైరెక్టరుగా 1988 – 86లో 5 కోట్ల వ్యాపారంలో ఉన్నతస్థాయిలో నుండేవాడిని.

ఆంధ్రప్రదేశ్‌లో గడియాల ప్రముఖ డీలరుగా నుండేవాడిని. ఆరోజుల్లో రోనాల్డ్ రీగన్ సలహాదారుని సంప్రదించి 1985లో 85 కోట్ల ప్రాజెక్ట్ పొందాను. సింగపూనర్‌లో వ్యాపారంలో స్నేహితుడిమోసం వల్ల సర్వం కోల్పోయాను. అనుకోని పేదరికం ఎదురైంది. చీకటి మిగిలింది. ఇక దైవభక్తిని ఆశ్రయిస్తూ నాగార్జునసాగర్ రోడ్డుపై నున్న స్వామిజీని చేరాను. జోస్యం చెప్పించుకొనగా పసిబాబులా ఏడ్పులో వెళ్ళిన నాకు అరటిపండు మంత్రించియిచ్చాడు. అరుపులు ఏడ్పుతగ్గింది స్వార్థంలో స్వామిజీ 15 లక్షల ఖరీదు గల ఆశ్రమమునిర్మించమన్నాడు. సరేనని నేను నిర్మించగా బ్యాంక్ ఆఫ్ బరోడాలో స్వయంగా నా పేరుతో లోన్ తీసికొనగా ఆ నేరం నాపై పడి శ్రమ ఎదురైంది. మరొక స్వామీజిని పరిచయం చేసాడు. పోలీసు ఆ ఆశ్రమాన్ని సోదా చేసి నన్ను నేరస్తుడిగా నిలిపారు. అరెస్టు నుండి విడుదల పొంది చిన్నగా ఒక రెస్టారెంటు ఆరంభించి జీవించసాగాను.

బాబుభాయ్‌ని క్రొత్తగా మా సోదరుడు పరిచయం చేసాడు. ఆ రోజుల్లో రెస్టారెంటు వారందరికి కాళ్ళవాపు వచ్చి బాధపడుట చెడు శక్తుల ప్రభావమని గుర్తించాము. ప్రక్కగానున్న భవనంలో సైతానుశక్తుల నిలయమని తెలిసి వెంటనె

20 లక్షల ఖరీదుగల రెస్టారెంటు మూసివేసాను. 2000 సంవత్సరములో యిల్లు పోగోట్టుకుని అద్దెయిల్లు చేరాను. ఒకడు లోకమంతా సంపాదించుకొని ఆత్మను పోగొట్టుకొనరాదని నాకు తెలియలేదు. దేవుని ప్రత్యేక ఉద్దేశ్యములో ఒకని రిక్తునిగా మార్చి ఖాళీచేసి ఏ ఆధారం లేదు నీవేదిక్కు అని అరిస్తే విని జవాబునిస్తారు. నీ దిక్కులేని స్థితిలో ఎవరేది చెప్పినా నమ్మాలనిపించేది. ఆరోజుల్లో మా కులంలో నుండి క్రీస్తును నమ్మిన శ్రీరాజా ఎర్నెస్ట్ రెడ్డిగారు పరిచయములో వారి అద్భుత సాక్షాలు బైబీలులో సువార్త పాఠాలు చెప్పి దేవునికి మన జీవితాలు సమస్తము సమర్పిస్తే అసాధ్యాయాల్ని సుసాధ్యాలు చేయగలరని తెల్పారు. వారికి డేవిడ్ సుధాకర్‌గారు మంచి స్నేహితులు క్రీస్తు ప్రియ మిత్రుడనియు, ఎట్టి బాధలైనా మనస్సు విప్పి చెప్పుకోగల మంచి దేవుడని తెల్పారు. క్రీస్తును ప్రార్థించుట నేర్పించారు. బైబీలు కథలు వివరించారు. క్రీస్తే నిజమైన మార్గము గాడాధంకారంలో మంచి మార్గంలో చేయిపట్టి శ్రమలో తోడుగానుంటానని భయపడని వాగ్ధానాము లిచ్చిన గొప్పదేవుడన్నారు.

అద్భుతంగా దేవుని స్వస్థతనిచ్చారు. నా స్థలాలన్నీ అమ్మగా వచ్చిన సొమ్ముతో క్రీస్తు నమ్మకత్వం వల్ల పాత అప్పులన్నీ తీర్చాను. అన్ని అవసరాలు తీరాయి. దేవుడు గొప్ప దేవుడు. అవసరాల్లో ఆదుకొను దేవుడు నరులెల్లరు నను విడిచినను, శరీరము కుళ్ళి కృషించినను, హరించిననూ నా ఐశ్వర్యము విరోధివలె నన్ను విడిచిననూ నా యేసు నాకు చాలునని పాడగల్గుతున్నాను. క్రీస్తే సర్వాధికారిగా నాకున్నారు. కన్నీటిలో లోయలలో నేడు కీర్తించి పాడగలను. ప్రతిచోట నీ సాక్షనానన్ను నిలుపు ఎన్ని ఐశ్వార్యాలున్నా క్రీస్తులేనిచో సున్నా అని తెలిసికున్నాను. 7000 కోట్ల రూపాయలు విలువగల ప్రోజెక్టును నేను నడిపించే ధన్యత తలాంతు సామర్థం ప్రభువునాకిచ్చారు. నన్ను సాక్షిగా నిలిపారు. దేవునికే కోట్లాది వందనాలు.

అప్పట్లో క్రీస్తుని ప్రేమ నన్ను తాకుటచే క్రీస్తును పట్ల విశ్వాసముంచుటకు ఆరంభించాను. ఆరోజుల్లో విశాఖలో కోన్నిస్థలాలు చూచుకొనుటకు వెళ్ళి హోటలు రూములో పడిపోయాను. శరీరమంతా చల్లబడింది. కానీ దేవుని దృష్టి ప్రపంచ మంతా సంచారము చేస్తూ తనను నమ్మినవారిని దృష్టించి చూస్తాయని నాతో నిబ్బరంగా ధైర్యంగా గల భావన నిలిచే ఉంది కాని నాకు స్పృహలేదు. నా స్నేహితుడు గుండె డాక్టరు దగ్గరకు నన్ను చేర్చాడు. ఇది సైతాను నన్ను కృంగదీయాలని

చేసిన ప్రయత్నమే దేవుడే కాపాడారు. రక్షించాను. నేడు సాక్షిగా నిలిపారు.

నిర్గమా 15 : 26 "నిన్ను స్వస్థత పర్చు యెహోవాను నేనే" ఈ వాగ్ధానం నన్ను బ్రతికించింది. ప్రభువే గొప్ప వైద్యుడు. ఉపకారి నేను నమ్మిన నా రక్షకుడు ఆయనకే స్తుతి, మహిమ కల్గుగాక ఆమెన్.

## క్రీస్తు స్వరము ద్వారా నన్ను రక్షించి, అనేక అద్భుతములు నా జీవితంలో చేసారు.

**కోమల వెల్లూరు, అమెరికా / హైదరాబాదు**

నిర్గమ 15:2

యెహోవాయే నా బలము, నా గానము ఆయన నాకు రక్షణయు ఆమెనౌ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను. మన రక్షకుడైన ప్రభు యేసుక్రీస్తు, తండ్రియైన దేవుడు సదా స్తుతించబడును గాక. ఎంతో గొప్ప రక్షణ నిచ్చి వింతైన జనముగా నన్ను నా కుటుంబమును మార్చిన నాక్రీస్తును స్తుతించి ఘనపరచి నా ఈ సాక్షమును మీకు పుస్తకంలో ముద్రించగ భాగ్యముకై ప్రభువునకు కృతజ్ఞతలు



**పరిచయము :**

నేను నా భర్త మద్రాస్ తమిళప్రాంతమునకు చెందిన వారము. విగ్రహపూజలు అధికముగా నున్న కుటుంబములో మూఢభక్తి, విగ్రహారాధన ఊబిలో నుండి, నిజమైన దేవుడెవరో తెలియని స్థితిలో అన్ని దేవుళ్ళను భయంతో పూజించేవారము. క్రీస్తు కూడా ఒక దేవుడేనని భ్రమలో నుండేవారము. నాభర్తకు నాకు ఎల్లప్పుడూ అసమాధానము వల్ల గొడవలు వచ్చి అశాంతితో జీవిస్తూ 13 సంవత్సరాలు కాపురము చేసాము. శారీరక బంధాలు తప్పవు గనుక నలుగురు సంతానమునకు తల్లిదండ్రులమయ్యాము ఆనందంతో ప్రేమతో చిన్నారులతో గడుపవలసిన సంవత్సరాలన్నీ శాంతికరువై బిడ్డలకు ప్రేమగల బాల్యాన్ని అందించలేదని చాల దుఃఖముతో కుమిలిపోయి వేదనతో గడిపేదాన్ని నాభర్తకు

దురలవాట్లు ఏమీ లేవుగాని విపరీతమైన ఆగ్రహముతో నన్ను చాలా బాధించి తిట్లు తిడ్తూ విసిగించేవారు. నేను సహించలేనంతగా బాధ కల్గించగా నేనే ఈ జీవితంలో విసిగిపోయి లోకాన్ని వదిలిపెట్టాలని ఆశించేదాన్ని నాభర్త కూడా తన ఆలోచనలో నేనెందుకు నా భార్యను ప్రేమించలేక బాధపెడ్తున్నాను? ఏ దోషము నా కుటుంబముపై నిలిచిందోనని అన్యదేవతలను పూజించి ఆరాధించేవాడు.

నేను విద్యావంతురాలను గనుక ఉద్యోగము చేసి మనశ్శాంతి పొందాలని ఉపాధ్యాయినీ పదవిలో కాలము గడిపేదాన్ని. ఎన్నివిధాలుగా నా పరిస్థితిని చక్కబెట్టుకోదలచిననూ, నా మనోవేదన కంతములేక పోయినందున 1984 మార్చి నేలలో నేను పనిచేయు స్కూలు అధికారిని చేరి రాజీనామా పత్రాన్నిచ్చి వద్దామని స్కూలుకు వెళ్ళాను. నాశరీరమంతా అతి నీర్సస్థితిలో బలహీనమయింది. ఉద్యోగము చేసే ఓపిక కూడా నశించింది. ఇక మాట్లాడే శక్తి లేక బలహీనతతో ఆయాస పడేదాన్ని దేవుని చిత్తము నాపట్ల ప్రత్యేకముగా నున్నందున “దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలుకలుగటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదము” రోమా 8:28

అన్ని పరిస్థితులను చూచు దేవుడు మా అధికారి హృదయంలో నా జీవితం పట్ల ప్రత్యేక దయాప్రేమ కల్గించారు. “అమ్మా, నీవు నిరాశతో దిగులు చెందవద్దు, క్రైస్తవమత భక్తుడు మద్రాసు నుండి హైదరాబాదు మన ప్రాంతం వచ్చి ప్రార్థనా సమావేశము జరిగించుచున్నారు. నీ కొరకు నేను ప్రత్యేక ప్రార్థన చేయించి నీ బాధతోలగించు ధన్యత ఆప్రభువే నీ కిస్తారేమో చూద్దాము. నీవు రాజీనామా ప్రక్కన పెట్టి ప్రార్థనకు రావాలి” అని అన్నారు. “అమ్మా, నీ భర్త మొండి వ్యక్తి కదా! క్రైస్తవుల ప్రార్థనలంటే అసలు ఒప్పుకోడు, నేను రావాలంటే ఆయన అనుమతి అసాధ్యము అని జవాబిచ్చాను.

యిర్మియా 29:11 “నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించిన సంగతులను నేను ఎరుగుదును రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అని సమాధానకరమైన ఉద్దేశములే గాని హానికరమైనవి కావు”.

“దేవుని చిత్తములో నీవుంటే ఆయన తప్పక పంపుతారు. ప్రతివారి పట్ల దేవుడు తన ఉద్దేశ్యాలను ప్రత్యేకించి హాని తలపెట్టక క్షమిస్తాడని హామీ యిచ్చింది.

ఆమె నాకొరకు తప్పక విజ్ఞాపన ప్రార్ధన చేసియుండునని నాదృఢ నమ్మిక.

## గొప్ప సాక్షము వినుట :

నేను వెళ్ళిన ప్రార్థనా సమయంలో దైవజనుడైన అలెగ్జాండరుగారు లేచి చిన్న ప్రార్ధన చేసి తన అనుభవ సాక్షము వివరించి చెప్పారు. "నా పేరు కుప్పుస్వామి నేను హైందవుడను విగ్రహపూజలు అలవాటుతో పాటుగా అనేక దురలవాట్లు కల్గి ఆనారోగ్యానికి గురైనాను. నేను మా తల్లిదండ్రులకు ఏకైక సంతానము. చాల ప్రేమతో పెంచారు. నా పరిస్థితి చూస్తూ 6 నెలలుగా మార్పులేని నా రోగముకై దుఃఖముతో తల్లిదండ్రులిద్దరూ మరణించారు. నాకు తోబుట్టువులు ఎవరూ లేరు. బంధు ప్రేమ తెలియదు. నన్ను సంరంక్షించే వారెవరూ లేనందున నాతో ప్రాణము పోయిన బలహీనస్థితిలో యిక మరణము సమీపించిందని ఎంచి కొనప్రాణమున్న నన్ను మార్చురీ అనగా శవములుంచుగదిలో పడవేశారు.

నేను యిల్లు చేరిన నాభర్తతో వివరంగా చెప్పి ప్రార్ధనకు వెళ్తానని అడుగగా, ఎన్నో దేవుడు పూజాలు చేశావు. ఏమి ఫలితము కన్పించలేదు కదా! ఈ దేవుడు ఏమి చేయగలడు, నీవు ఎక్కడికీ వెళ్ళనవసరము లేదులెనని కోపంగా చెప్పేసారు. కానీ ఆ సాయంకాలము 6 గంటల ప్రాంతములో నాభర్తలో కాస్త మార్పుకల్గింది. మా అధికారి నా కోసం చేసిన విజ్ఞాపన ప్రార్ధనా ఫలితంగా "పోనీ నీ ఆరోగ్యము బాగయితేమంచిదే కదా! ఏ దేవుడయితేనేమీ? వెళ్ళి ప్రార్ధన చేయించుకో" అన్నారు. దేవుని చిత్తంలో ఆయన కిష్టమైతే శత్రువులను మిత్రులుగా చేయగలరు అసాధ్యాలన్నీ సుసాధ్యాలుగా మార్చగలరు, అనుకోని విధంగా నాకు దొరికిన గొప్ప అవకాశాన్ని బట్టి మనస్సులో ఆనందిస్తూ ప్రార్థనా స్థలము చేరాను. మేము హిందూ దేవతల పూజలు చేయుక్రమము తెలిసిన వారమేగాని, ప్రార్థన దైవ వాక్యము గూర్చి సరియైన అవగాహన నాకు లేదు.

యెషయా 52:7

"సువార్త ప్రకటించు రక్షణ సమాచారము ప్రచురించు వాని పాదములు పర్వతముల మీద ఎంతో సుందరములై యున్నది."

దేవుడు ప్రతి ప్రాణికి ప్రాణం పోసి వారిపట్ల శ్రద్ధవహించేవాడు గనుక ఏదో దూరప్రాంతలో నున్న సువార్తికుడి చెవిలో చనిపోవుచున్న అలెగ్జాండరు

జీవితం పట్ల శ్రద్ధతో ప్రార్థించి బ్రతికించాలని దేవుని మాటలు విన్న సువార్త ప్రకటించే పాదములు శవమున్న గదికి చేరాయి. పేరు తెలియని, ఏబంధుత్వము పరిచయములేని ఆ సువార్తికుడు దేవుని ప్రేమ బలవంతం చేయగా ఆస్పత్రిలో శవాల గదిలో నున్న నన్ను చేరి చెవిలో క్రీస్తు సువార్త చెప్పి క్రీస్తే దేవుడు రక్షించువాడని చెప్పి నా గుండెమీద కొన్ని ప్రభుని సువార్త కరపత్రాల నుంచి ప్రార్థించాడు. నేను కళ్ళు తెరచి చూడలేని స్థితిలో మౌనంగా కన్నీరు కార్చి ప్రార్థించాను. "ప్రభువా, నీవే దేవుడవు సృష్టికర్తవయితే నేను నమ్ముటకు సిద్ధమే నన్ను బ్రతికించు. నా జీవితమంతా నిన్నే ఆరాధిస్తాను, వెంబడిస్తాను.

నా చెవిలో చేసిన ప్రార్థన నాకర్థమైనందున నాకు అప్రయత్నంగా ఎప్పుడూ ప్రార్థించని నా నోటితో క్రీస్తు ప్రభుని ప్రార్థించాను. నా ఊపిరితిత్తులు చెడిపోయి పురుగులు పట్టినవి అద్భుతముగా ఆప్రభువు దర్శనము చూచాను. ఆయన తన అద్భుత స్వస్థతాహస్తము చాచినా గుండెపై నుంచి ఆ పురుగులు పట్టిన ప్రాంతమును స్పర్శించి, ఆపురుగులను ఏరి పారవేసినట్లు స్పష్టంగా దర్శనంతో చూడగల్గాను.

కొంతసేపటికి నాలో కదలిక వచ్చింది. నేను బ్రతికినట్లుగా ఆస్పత్రి సిబ్బంది గుర్తించి డాక్టరును పిలిచారు. డాక్టరు నన్ను పరీక్షించగా నా ఊపిరి సరిగా అంది సామాన్య ఆరోగ్యవంతునిగా మాట్లాడుస్థితిని బట్టి చాల ఆశ్చర్యము కనపర్చారు. నేనునా సాక్షము చెప్పగా అందరూ చాల ఆశ్చర్యపడి యేసు ప్రభువు చేసిన అద్భుతమును బట్టి ఆయనను ఘనపర్చారు.

నేను ఆయన మాటాల్ని శ్రద్ధగా వినసాగాను. ఆయన తన షర్టు గుండీలు విప్పిచూపగా చెడిపోయిన ఊపిరిచితత్తులలో ఒక భాగము గుంటగా కన్పించింది. నేను కూడా మొదటిసారిగా వినయంతో ప్రార్థించాను. ఒక వెయ్యిప్రసంగముల కన్నా ఒక స్వీయసాక్షము మిన్న అంటారు. నిజముగా ఆభక్తుని సాక్షము నాజీవితాన్ని తారుమారు చేసింది. "ప్రభువా, ఎంత గొప్ప దేవుడవు? నీవే సృష్టికర్తవు సజీవుడవు స్వయంగా దర్శించి చావునుండి ఈభక్తుని బ్రతికించావు. నా జీవితంలో అశాంతిని, నాకుటుంబములోని ఆగ్రహము కలహము, కలవరాన్ని తొలగించే సమర్థుడవు నీవే నా జీవితంలో ప్రభువుగా రండి" అని దీనంగా కన్నీటితో నమ్మకంతో ప్రార్థించాను. అంతే కాదు, ఆ ప్రభువు నేను కోరినట్లు ప్రార్థకు జవాబివ్వగా నా జీవితమును పూర్తిగా సమర్పించుకొని ఆయననే వెంబడించి క్రైస్తవమతం

స్వీకరిస్తానని వాగ్దానం చేసాను.

ప్రార్థనా సమావేశంలో నేను విన్న సాక్షమును నేను మర్చిపోలేక పదే పదే ఆ వారమంతా జ్ఞాపకం చేసికున్నాను. క్రీస్తు ఎవరు? ఆయన జీవిత విధానమేమి ? బైబిలులో వివరణ చదివితే తెలుస్తుంది కధా! అని ఆలోచించి, మా యింటి ప్రక్కవారు క్రైస్తవులే కనుక బైబిలు అడిగి తెచ్చుకొని చదువుట ఆరంభించాను. ఎంతో మధురమైనదిగా తేనెకంటి తీయని భావాలు గలది కనుక ఆశతో తపన తృష్ణ చాటుగా చదివి ఆనందించసాగాను. ప్రభువు కృపవల్ల నాలో నున్న సందేహాలన్నీ సమసిపోసాగాయి. నాపాప పరిహార్థాము క్రీస్తు మానవునిగా ఈ లోకంలో జన్మించి, సువార్త బోధించి, అద్భుతాలు చేసి, యుక్త వయస్సులో మరణించి తిరిగిలేచి సజీవుడై మరలా రాబోవు క్రీస్తు అని గ్రహించాను. విగ్రహారాధన ఆయనకసహ్యమని ముఖ్యంగా గ్రహించి క్షమాపణ కోరి కన్నీటితో నాకు తెలిసిన మాటలతో ప్రార్థించుకొనేదానను.

నాతో రహస్యముగా దైవధ్యాన ఫలితంగా సంతోషము, శాంతి, వింతబలము ఆవరించింది. ఈ రీతిగా 3 నెలలు గడిచాయి. నా ఆరోగ్యములో మార్పు కన్పించింది. ఒక రోజు నా భర్త "యిది చాల వింతగా ఉంది. నీపై చాల కోపం వచ్చేది కానీ ఈ మధ్య కోపం బదులు జాలివేస్తుంది. నీలో కూడా చాల మార్పు కన్నిస్తుంది. ఆరోగ్యం ఆనందం కన్పింస్తుంది అన్నారు. ఇక నేను రహస్యం దాచలేక గత అనుభవాలన్నీ తెల్పి ప్రార్థన చేసి కోని దైవద్యానం వాక్యము చదువుట వల్లనే సాధ్యముయిన దనితెల్పారు. కోపమునకు బదులు" మంచిది నీవు కోరుకున్నట్లు బైబిలు చదువుకో అన్నారు. ఈ మార్పు కేవలము ప్రార్థనా ఫలితమేనని నమ్మి విగ్రహారాదన పూర్తిగా మానివేసాను.

## క్రీస్తులో నా నూతన జీవితము :

నేను క్రమంగా ప్రార్థన చేసికొనుటకు ప్రారంభించగా నా బలహీనతలన్నీ ప్రభువు చూపించగా కన్నీటితో క్షమాపణ కోరి ప్రార్థించేదాన్ని. నమ్మి బాప్తీస్మం పొందినచో రక్షణ లభిస్తుందని బైబిలులో ఉంది. విగ్రహాలను తీసినందున ఆ దేవతల ఉగ్రత మాపైకి వస్తుందేమో నన్న భయంమూలంగా నన్ను నా భర్తను బాధించేది అనుకోని రీతిగా అదేరోజుల్లో అలెగ్జాండర్ గారి మీటింగులు ఆరంభమయ్యాయి. నాభర్తను వెంట బెట్టుకొని ప్రార్థనకు వెళ్ళి వెనుక బెంచీలో

కూర్చున్నాము. క్రీస్తు సువార్తను బోధించిన తర్వాత ప్రార్థనా సమయంలో ప్రవచనాత్మకంగా నన్ను సంబోధిస్తూ నా కుమారీ విగ్రహాముల గూర్చిన భయంతో నీవు చేయు ప్రార్థన నా సన్నిధిని చేరింది. నీవు భయపడవద్దు నీకు కీడు కలుగదు.

యిర్మియా 10:5 "తాడిచెట్టు వలె తిన్నగానున్నవి. అవి పలుకవు, నడువ నేరవు గనుక వాటిని మోయవలసి వచ్చెను. వాటికి భయపడకుడి. అవి హాని చేయనేరవు మేలు చేయుట వాటి వాలన కాదు"

నా భర్తకు నాకు చాల ఆశ్చర్యము కల్గింది. హృదయాలోచనలన్నీ గ్రహించే దేవుడు, సూటిగా మాట్లాడాడు గనుక ఇక విగ్రహాలు వద్దని, నాభర్త అన్ని విగ్రహాలు కట్టి టాంక్‌బండ్‌లో పడవేసి వచ్చారు. నేను ధైర్యంగా బాప్తీస్మము తీసికోనా అని నా భర్తను అడిగినపుడు "వద్దు నీవు బొట్టు తీసివేయుట నాకిష్టంలేదు నేను మరణిస్తేనే బొట్టు తియాలి కద! అన్నారు. "నీవు నమ్మిన దేవుడు నీపాపాలు క్షమించాను. బాప్తిస్మం తీసుకోఅని స్వరంతో చెప్పినప్పుడు తీసుకో అన్నారు. యిదే దేవుని చిత్తము గనుగ ఉపవాసముండి మూడు రోజులు విశ్వాసంతో ఆయన స్వరంను అంగీకారంను పొందాలని కన్నీటితో ప్రార్థించుట ఆరంభించాను. మొదటి రెండే రోజులు ఏమీ జవాబురాలేదు. మూడవరోజు రాత్రి 12 గంటల వరకు ప్రార్థించి అలసి నిద్రపోయాను.

**బాప్తీస్మ అనుభవము :**

ఒక ఉదయం 3 గంటల వేళ క్రీస్తు ప్రభుని మెల్లని స్వరాన్ని మొదటిసారిగా విన్నాను. 1 కొరింథి 1:18 "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనమేగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి" ఆ తీయని మృదు మధుర స్వరము నాలుగుసార్లు విన్పించింది అత్యంతానందంతో పరవశంతో నాభర్తను లేపి చేప్పాను. ఆయన ఆశ్చర్యంతో కుర్చిలో కూర్చిండిపోయారు. నేను మరలా నిద్రపోవాలని ప్రయత్నంచాను మరోక అద్భుతమైన దర్శనము చూచాను. నేను నీళ్ళున్న ప్రాంతంలో మధ్యలో నిలువబడియున్నాను. అలలన్నీ మెల్లగా పైకిలేచి, నాతలపైగా తాకి క్రిందికిజారుట స్పష్టంగా చూచాను. ప్రభువు సూటిగా నీటి బాప్తీస్మము నాకవసరముని చూపించినట్లుగా నాభర్తకు చెప్పాను. ఆలోచిద్దాంలె అని నిర్లక్షంగా చెప్పి మౌనంవహించారు., దేవుని చిత్తము నాపట్ల స్పష్టంగా నెరవేరుట ఎట్లనగా నాభర్తలో గొప్పమార్పు కల్గించి ఆయన అనుమతితో సమస్తము

జరిగించుటనాకు ఆశ్చర్యాన్ని ఆనందాన్ని కల్గించింది. ఒక అద్భుతము ఎదుర్కోన్నాను.

నాభర్త ఆఫీసునుండి తిరిగి వచ్చేటప్పుడు క్రొత్తబట్టలు తెచ్చియిచ్చి నీకు యిది క్రొత్తజన్మ, నీవు బాప్తీస్మము తీసుకో నన్ను మాత్రము పిలవద్దు ప్రభువు నన్ను పిలుస్తేనే వస్తానన్నారు. 1984 నవంబరులో 3వ తేదీన బాప్తీస్మము అనుభవాన్ని పొంది ప్రభువులో ముందుకు సాగాను. 2 సంవత్సరాల వరకు నాభర్త నాతో మందిరమునకు రాలేదు గానీ, నా నలుగురి పిల్లలతో క్రమంగా ముందిరమునకు వెళ్ళేవారము. ఎన్నో శోధనలను ఎదర్కోన్నాము. అను దినమూ అద్భుతాలు చవిచూచాము. మేము క్రీస్తు ప్రేమలో అనందంగా సాగిపోవు రీతిని చూచి నాభర్త కూడా మందిరానికి రావడానికి యిష్టపడ్డారు. మేమంతా మందిరానికి వెళ్ళి ఒక గృహం కొరకు ప్రార్థించాము. ఆశ్చర్యంగా మంచి యిల్లును మాకు సమకూర్చారు. నాభర్త రక్షణానుభవం పొందాలని ప్రతి శుక్రవారము ఉపవాసన ప్రార్థన కొనసాగించాను. కొన్నిసార్లు 3 సార్లు కొన్నిసార్లు 5 సార్లు చాల భారంతో కన్నీటితో ప్రార్థనలో గడిపేదాన్ని. నా సన్నిహితులు సంఘస్తులు నాలో కలిసి ప్రార్థించేవారు.

## భర్త బాప్తీస్మ అనుభవము:

అద్భుతమైన మార్పు నాభర్తలో కల్గుట వల్ల నా దీనప్రార్థన ఆలకించిన క్రీస్తు ప్రేమను కలపోసి కన్నీటితో స్తుతించాను. లెక్కించ లేని స్తోత్రములు ఆయన కర్పించాను. క్రమంగా నాభర్త బైబీలు చదువుట ఆరంభించారు తన కోపము ఆగ్రహమంతా పూర్తిగా చల్లారిపోయింది. తన గతాన్ని గుర్తుచేసుకొని పశ్చాత్తాపంతో కన్నీటిలో ప్రార్థన చేసికొనేవారు. నూతన జన్మ అనుభవం పొందారు. యేసు నామములో బాప్తీస్మము తీసికోదలచి 1989వ సంవత్సరములో ఈస్టరు రోజున నీటి బాప్తీస్మము తీసుకున్నారు.

యెహోషువా 25 : 15

"నేను, నా యింటివారును యెహోవాను సేవించెదము" ఈ వాక్యము నాకుటుంబము పట్ల నిరూపణగా నాకుటుంబము క్రీస్తు ప్రేమ సహవాసముతో 8 సంవత్సరాలు ఆనందంతో గడిపాము. వాక్యము, ప్రార్థన సహవాసము, పరిశు ద్ధాత్మ ఆదరణ అనుభవాలు అనుభవించాము. ఆత్మీయంగా అభివృద్ధి పొందిన

కొలదీ స్త్రీల మద్య నా సాక్షము ధైర్యంగా ప్రకటించాను. ప్రభువు మాకిచ్చిన నూతన గృహము పూర్తి చేసికొని గృహప్రవేశము నిర్ణయించాము. 20 రోజుల వరకు గృహప్రవేశము నిర్ణయించగా దేవుని మహిమార్ధము గొప్ప కూడిక జరపాలనే తలంపులో నుండగా 1993 వ సంవత్సరములో నవంబరు 12వ తేదీ 11 గంటల వరకు నా పిల్లలందరితో సర్ధాగా మాట్టాడి నిద్రపోతున్నారని తలంచు వేళలో 2 గంటల సమయంలో కుర్చీలో కూర్చొని యుండగా ప్రభువు నా భర్త దేవుని పిలుపును అందుకున్నారు. గుండెపోటుతో అకస్మిక మరణమైనను, ఏ వ్యాధి లేక ప్రమాదమునకు గురికాక, ఆరోగ్యముతో నుండి అందరితో మాట్లాడి, క్రీస్తులో మంచి విశ్వాసిగా స్థిరపడి ప్రభువును చేరుట ధన్యమైన మరణమని తలంచాను.

కాని నా దఃఖము ఎక్కువైనది. శారీరకంగా నా భర్త ఎడబాటు, పిల్లలకు నాకు ఆయనలేని జీవితము భాదకల్గించిననూ క్రీస్తు మా గృహఅధిపతిగా నుండి ఆశ్చర్యముగా పోషిస్తూ నడిపిస్తున్నారు. మేము హిందుమత విశ్వాసములో నుండి ప్రభువును నమ్మినందున నా బంధువులు విమర్శించగల రేమోనని భయపడిననూ, నోటిమాట బాధ తగులకుండా, మమ్ములను ఆశ్చర్యరీతిగా భద్రపరిచారు. నాభర్త మరణించు నాటికి నాపెద్దకుమారుడు ఎమ్.సి.ఎ., మొదటి సంవత్సరము చదువుచున్నాడు. రెండవ కుమారుడు కంప్యూటరు సంస్థలో ఉద్యోగిగానున్నాడు. మూడవ కుమారుడు డిప్లమో రెండవ సంవత్సరములో నుండగా చివరి అమ్మాయి పదవ తరగతిలో నున్నది. చాలసార్లు దేవుని ప్రశ్నించి ప్రార్థించేదాన్ని "ప్రభువా నాపిల్లల బాధ్యత ఒంటరిగా భరించాలి, నేనెలా జీవించాలి? మీరు నాతో మాట్లాడి స్వరమువినిపించితే ధైర్మము తెచ్చుకోగలను. ఈ రీతిగా కన్నీరుకార్చి 20రోజులుగా ప్రార్థించాను. నాప్రార్థనల ఫలితంగా ఒక దైవజనుడు నన్ను దర్శించి ధైర్యవచనాలు చెప్పి ప్రార్థించారు.

యెషయా 54 : 5-13

"నీవైధవ్యపు నిందను ఇక మీదట జ్ఞాపకము చేసికొనవు నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తయైయున్నాడు. యెహోవా నిన్ను పిలుచుచున్నాడు నిత్యమైన కృపతో నీకు వాత్యల్యము చూపుదును". నా కృప నిన్ను విడిచిపోదు. ఆదరణ లేక ఉన్నదానా, నేను నీలాంజనములతోనీ కట్టడము కట్టుదును. నీపిల్లలందరు యెహోవా చేత ఉపదేశము నొందుదురు".

దేవుడిచ్చు వాగ్దానములు సంపద గొప్ప నిధిగా నాకు నా బిడ్డలకు గొప్ప అభయానిచ్చి ధైర్యపరిచాయి. ఆ దైవజనుడు నాతో ఆప్యాయంగా మాట్లాడారు. అమ్మా. ప్రభువే నీకు యజమానిగా నుండాలని ఈ పరిస్థితి కల్గిననూ దేవుడిచ్చిన వాగ్దానాలన్నీ నీ పట్ల నీ బిడ్డలపట్ల నెరవేరును గనుక విశ్వాసముతో ప్రభువు ప్రేమ కృపలో సాగిపోవాలని ప్రార్థించి వెళ్ళారు. ఆరోజునుండి ధైర్యము తెచ్చుకొని పక్షిరాజు గూడిలేపి తన పిల్లలపై అల్లాడుచు రెక్కల మీద వాటిని పట్టుకొని తన రెక్కల మీద వాటిని మోయునట్లు నాటి నుండి నేటివరకు మమ్ములను నడిపిస్తున్నారు. దేవునికే వందనాలు, నాసంఘములో చురుగ్గా పాల్గోని పాటలుపాడు పరిచర్యక్వయిర్ లో 20 సంవత్సరాలుగా ప్రభువే నన్ను వాడుకొనుచున్నారు.

నాభర్త చేసిన ఉద్యోగమును 3 నెలలోపు నా పెద్దకుమారుడికి ఇచ్చారు. భర్త మరణము తర్వాత ఉద్యోగము లభించిన సోమ్ముతొ యింటిలోను తీర్చాము. నా ఉద్యోగము ద్వారా వచ్చు పెన్షను సొమ్ము బిడ్డల ఆదాయములో కుటుంబము గడుస్తూ వస్తుంది. ప్రతి అవసరము ప్రభువే తీర్చునని ఆయనపై ఆధారపడి జీవించుటకు నేర్చుకున్నాము. సరిగ్గా 8 సంవత్సరాలు గడిచిపోయాయి బిడ్డల వివాహములు, అమెరికా ప్రవేశము ఈ అద్భుతాలన్నీ ప్రభువే జరిగించారు.

**అద్భుతముల అనుభవాలు :**

1999 లో పెద్దబాబు ఎమ్.సి.ఎ. కోర్స్ పూర్తిచేసికొన్న తర్వాత అమెరికా ప్రవేశము అవకావము లభించింది. వాక్యానుసారం నడింపించారు. నా భర్త మరణము తర్వాత యిల్లు నిర్మాణము డబ్బులేక ఆగిపోయింది. పనివారు దేవుని తెలియనివారైనను, డబ్బు తర్వాత యివ్వవచ్చు, ఆయన డబ్బువచ్చాక తీసికొనగలము గనుక యిల్లుపూర్తి చేసియిస్తామని అభయమిచ్చారు ప్రభువే మాపట్ల అ అద్భుతము జరిగంచారు. పెద్దబాబు 5సంవత్సరాలుగా నాన్న ద్వారా వచ్చిన పనిచేసాడు బాబు స్నేహితుడు అమెరికాలో ప్రవేశముకై ప్రోత్సాహించాడు. బిడ్డల భవిష్యత్తు ఆటంకము చేయరాదని ప్రభువు ధైర్యపర్చారు. అమెరికా ప్రయత్నించు అని ప్రోత్సహించగా ఆమెరికా నుండి ఫోనుద్వారా ఇంటర్వ్యూ వచ్చింది. ఒకవారంలో సెలక్టు అయ్యాడు. వివారాలన్నీ పంపగా కొంత ఆలస్యమయింది. రోజూ ప్రార్థించేదాన్ని జీసస్‌కాల్స్ మ్యాగ్జైన్ చదువుతుండగా, నాకు స్వరము విన్పించింది.

"నీతి మంతులు ఆశించినది దొరకును" ఈ మాట ఎక్కడ వున్నదని ఆలోచిస్తువుండగా సామెతలు అనే మాట మరలా విన్పించింది. ఈ వాగ్ధానం ఆధారపడి ప్రార్థించాను. "దప్పిగోనిన వానికి చల్లని నీరు ఎల్లుండునో దూరదేశం నుండి వచ్చిన సమాచారము అట్లుండును వెంటనె టిక్కట్లతో సమ్మతి లభించింది.

మా జీవితంలో జరిగిన మరొక గొప్ప అద్భుతము మేమనగా 2009వ సంవత్సరములో ఇండియా నుండి అమెరికా, న్యూయార్కు విమానాశ్రయంలో దిగాను. సూటుకేసులను కార్లో పెట్టాను. నా చేతి లాగేజిగా పర్సును ట్రాలీలో వదిలి మార్చిపోయాను. కారులో ప్రయాణము చేస్తూ 30 నిమిషాల దూరము వచ్చిన తర్వాత చేతిసంచి జ్ఞాపకము వచ్చింది. తిరిగి విమానాశ్రయము చేరాము ఎక్కడ ట్రాలీ వదిలిపెట్టామో అదే ప్రాంతంలో వెదికాము. నాకుమారుడు లోపలకు వెళ్ళి కూడా వెదికాడు. వెదికే సమయమంతా చాల భారంతో ప్రార్థించాను. నాచేతి సంచిలొ చాల ముఖ్యమైన వస్తులున్నాయి. పాస్‌పోర్టు, తిరిగివెళ్ళవలసిన టిక్కెట్, కొంత బంగారము, తెలిసిన వారికి ఇవ్వలసిన బంగారు వస్తువులు కొంత ఇండియా డబ్బులున్నాయి.

నాకుమారుడు నాతో "అమ్మా, బంగారము డబ్బుకన్నా పాస్‌పోర్టు చాల ముఖ్యము ప్రార్థన చెయ్యి" అన్నాడు. నాకుమారుడు పోలీసులకు ఫోను చేసాడు పోలీసువచ్చి వివరాలన్నీ వ్రాసుకున్నాడు, పోలీసు మాకు అభయమిచ్చి "మీరు మీఇంటికి వెళ్ళండి మీ పర్స్ దొరికితె మీ ఇంటికి ఫోన్ చేస్తామని చేప్పాడు. నా చీటి ద్వారా డబ్బు దేవుని సహాయముతో లభించింది. అన్ని విషయాల్లో దేవుడే సహాయము చేసారు. వందనాలు చేల్లించాను. ప్రభువు తన మెల్లని స్వరం ద్వారా వాక్యము ద్వారా దర్శనము ద్వారా నా విశ్వాసమును అధికము చేసారు. ఎన్నో గొప్ప మేళ్ళు జరిగించారు. 1996వ సంవత్సరములో అక్టోబరు రెండవ వారములో పరలోక దర్శనాన్ని చూపించారు.

ప్రకటన 22:1,6,7 "స్పటికము వలె మెరయునట్టి జీవ జలముల నది, గొర్రెపిల్ల సింహాసనము రాజ వాధుల మధ్య ప్రవహించుట దూతచూపెను" ఆ క్షణంలో గొప్ప ఆశ్చర్యకరమైన అనుభవం ఎదుర్కున్నాము., మేమున్నకారు ప్రక్క పోలీస్‌కారుంది. ఆ కారుకు దగ్గరగా మరొక కారు వచ్చి ఆగింది. "హాల్లో మీ వస్తువు ఏదైనా పోయింది? మీ ముందు పోలిసుకారు ఆగివుండుటను బట్టి

వచ్చాను." అని ఒక వ్యక్తి మాతో చెప్పగా ఆవునండి, మా నల్లపర్స్‌పోయింది. ట్రాలీలో మర్చిపోయానని తెల్పాను. వెంటనే నా నల్లపర్స్ పైకి తీసి చూపించి, ఇదేనాండీ అన్నాడు. మాకు ట్రాలీలోనె దొరికిందని చెప్పాడు ఆవ్యక్తి ప్రభువునా ప్రార్థనా ఆలకించి పంపిన దూతగా భావించి హల్లెలూయా, స్తుతిమహిమ కృతజ్ఞతలు మీకే ప్రభూ అని ప్రార్థించాము. అమెరికాలో అరగంటకాలంలో పోయిన వస్తువు గొప్ప ట్రాఫిక్‌గల విమానాశ్రయములో దొరుకుట గొప్ప అద్భుతమని అందరూ ఆశ్చర్యపడ్డారు.

ఆ తర్వాత నా ఆరోగ్యము క్షీణించి ఎడమకాలు మడిమలో నొప్పి ఆరంభమై నాలుగు సంవత్సపరాలు శ్రమ అనుభవించాను. ప్రార్థించగా "నాకృప నీకుచాలును" అని ప్రభువు స్వరంతో తెల్పారు. 2002 సంవత్సరములో సంపూర్ణ స్వస్థత లభించింది. నాకుమార్తె డిగ్రీ చదివే రోజుల్లో తలలో వెంట్రుకలు రాలుట వల్ల చాల ఇబ్బంది కల్గింది. మూడు సంవత్సరాలలో బట్టతల వల్ల తలకు గుడ్డరుమాలు కట్టుకోనేది. కన్నీరు కార్చి ప్రార్థించాము. దర్శనము ద్వారా ప్రభువు "నీ కుమార్తెకు స్వస్థత లభిస్తుందని" తెల్పారు. ఒక్కనెలలో జుట్టు వచ్చేసింది. గతంకంటె మంచి జుట్లు వచ్చుట వల్ల చూచిన సంఘస్తులు తోటివారు ఆశ్చర్యపడ్డారు. ప్రార్థన ద్వారా అద్భుతము పొందాము. విశ్వాసికి శ్రమలు తప్పవు వాటి నుండి తప్పిస్తానని చేప్పారు కథ! నా బాల్యము ఒక అన్యుల కుటుంబములో క్రీస్తులేని విగ్రహాల జీవితం నుండి నిజదేవుడు నన్ను వెదకి రక్షించి గొప్ప రక్షణనిచ్చి, నాభర్తను రక్షించి, నా కుటుంబమును సంరక్షించి, ఉన్నతమైన స్థితిలో నాబిడ్డలను అమెరికాలో జీవించుట ధన్యతనిచ్చి కాపాడుచున్న దేవునికి ఎట్లు కృతజ్ఞత చెప్పగలను?

నా జీవితాంతము ఆయనకే ఘనత మహిమ ప్రభావము కల్గాలని సాక్షిజీవితం జీవించాని నిర్ణయించుకున్నాను. యుగయుగములకు క్రీస్తే దేవుడు, క్రీస్తే రక్షకుడుని సాక్ష్యమివ్వాలని నా అనుదిన ప్రార్థన. నా ఈ సాక్షము చదవుచున్న వారందరి జీవితాల్లో గొప్ప కార్యాలు జరగాలని ప్రార్థిస్తున్నాను. మనమంతా క్రీస్తును పోలి జీవిస్తూ నిత్య జీవవారసులముగు ధన్యత పొందునట్లు ప్రభువు తన కృప అనుగ్రహించుగాక. ఆమెన్..హల్లెలూయా "నీ స్వరము వినిపించు ప్రభువా నీ దాసుడాల కించున్'

# మూఢభక్తినుండి ముక్తిమార్గానికి ప్రభువు నడిపించారు

**యేసుపాదము / హైదరాబాద్**

2 కొరింథి 5:17



"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడలవాడు నూతన సృష్టి పాతవి గతించెను ఇదిగో క్రొత్తవాయెను."

**పరిచయము :**

ప్రభువు దివ్యనామములో మీకు నాశుభములు నాసాక్షమును మీకందించు భాగ్యమిచ్చిన దేవునికి నానిండు కృతజ్ఞతలు. మా స్వగ్రామము ఈదుపల్లి గుంటూరుజిల్లా నగరము మండలము. నా తల్లిదండ్రుల పేర్లు శ్రీ కోటయ్య, సోవమ్మ గార్లు వారికి 6 మంది సంతానములో నా పేరు శివయ్య. ప్రభువును నమ్మి బాప్తీస్మము తర్వాత యేసుపాదముగా నాపేరు మారింది.

నేను చివరి కుమారుడయనందున అతిగారాబముగా పెరిగాను. మా తల్లిదండ్రులు మూఢభక్తి, విగ్రహారాధన నేర్పినందున సరస్వతిదేవి, వినాయకుని బొమ్మల ముందు అరటిపండు, అగరుబత్తీ వెలిగించి చదువు ప్రారంభించేవాడిని, సినిమాలలో దైవభక్తితో దేవుడు ప్రత్యక్షం కొరకు చేసిన ప్రయత్నాలన్నీ అనుసరించేవాడిని. దేవుళ్ళ సంఖ్య అధికమైనందున చీటిలు వేసి లాటరీలో ఏపేరు వస్తే ఆ పేరు గల దేవుళ్ళను పూజించుట పరిపాటి నా పేరు శివయ్య గనుక శివుని పూజించి, శివుని వలె వేషబాషలు మార్చుకోదలచేవాడిని.

**విద్యాబ్యాసము :**

1969వ సంవత్సరములో బాలాజీ ట్యూటోరియల్ కాలేజీలో మెట్రిక్యూలేషన్ చదివేరోజుల్లో నేను స్కూలుకు ఆలస్యంగా వెళ్ళగా నా వేషము శివుని పోలియున్నందున "తమరా బాబూ, మిమ్ములను గద్దిస్తే ఏదయ్యాన్నో నాపైకి పంపుతారేమో" యిట్లు మా ఉపాధ్యాయులు ఎగతాళి చేసేవారు. నేను నా భక్తిపరవశంతో ఎన్నో పండుగలు, భజనలు, నాటకాలు వీటిలో మునిగిపోయి

అందరూ నన్ను గుర్తించాలని ఆరాటపడేవాడిని. ఈరోజుల్లో గ్రామదేవతకు గుడికట్టించాలని ఆశించి డబ్బులు సేకరించాలని మోసంతో పూనకము వచ్చినట్లు నటించగా, అందరూ నన్ను దేవత పూనిందని పూజించసాగారు. "అమ్మా నీకేమికావాలి అని ప్రశ్నించారు. నా కొరకు గుడి కట్టించాలన్నాను.

మీరంతా చందాలువేసి నాకు గుడికట్టించలేరా? మీ ఊరును, మీ పిల్లలను సంపదను కాపాడుచున్నాను. నా కోసము చేయలేరా? అన్నాను. అంతలో ఒక వృద్దురాలు నేను దేవతనేనని నమ్మి" ఈ బాలుడు చెప్పినట్లు గుడి కట్టించండ్రా" అని చెప్పింది. కొందరు అనుమానముతో "సరే, ఈ దేవత సత్యమైనదో కాదో తెలిసికొనవలెనంటె దోసిట్లో నిప్పులు పోయండి" అని చెప్పగా నాకు చాల భయము కల్గింది. వెంటనె తప్పించుకొనుటకు ఉపాయముతో ఆలోచించాను. నేనే బిగ్గరగా అరుస్తూ "ఒరేయ్, నేను మైలపడ్డానురా, నాకు ముందుగా శుద్ధిచేయాలి." అని చెప్పాను. తక్షణము నా స్నేహితుడు నాపై పసుపు నీళ్ళు జల్లాడు. నామనస్సులో నేను శాంతించాలని తలంచి వింతసహసాలు చేసి జనాన్ని మోసం చేయరాదని నిర్ణయించుకున్నాను. నా విగ్రహాల భక్తి నటనతో కూడినదై, కపట జీవితములో నాబాల్యము గడిపివేసాను.

ఆ రోజుల్లో క్రీస్తుప్రభుని గూర్చి సువార్త ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచేవారు. నేను అయిష్టతతో చదవకనె చింపిపడవేసేవాడను. క్రీస్తుబోధలు చెప్పు బోధకులపై చాల ఆగ్రహం కల్గేది. వారికి పోటిగా హిందుమతప్రచారం చేయాలన్న ఆసక్తితో మరింత రెచ్చిపోయి ఉదృతంగా ఉద్రేకంలో భజనలు చేయాలన్న తృష్ణ కల్గేది. మా కుటుంబము పేదరికంలోనెనున్నందున నా విద్య కొనసాగుటకు అనుకూలము లేనందున పెద్ద చదువులు చదువలేకపోయాను. మతపిచ్చిలో కాగితాలపై హిందూమతము పెంపొందాలనే కోరికతో క్రొత్త పద్ధతి ప్రవేశపెట్టాను.

"ఆది విష్ణువు సర్పరూపంలో తిరుపతిలో ప్రత్యక్షమయ్యాడు. ఆ తరువాత అంతార్థనమాయ్యడు ఈ మాటలు చదివిన వారంతా మీకు కూడ 100సార్లు వ్రాసి ప్రచరము చేస్తే ఎంతోలాభము పొందగలరు లేనిచో నష్టపడగలరు జాగ్రత్త అని కాపీలు తీసి బెదిరింపుతో పంచి పెట్టేవాడిని. ఎంతో మతదీక్షలో నిజ దేవునికి

వ్యతిరేకంగా ఎంతోపాపం చేసాను.

**క్రీస్తు ప్రభునితో పరిచయము :**

మాకుటుంబములో మాపెద్దన్నయ్య పేరు సీతయ్య మేము చాలభయంతో ఆయనకు లోబడేవారము. అన్ని దురలవాట్లువుండేవి. త్రాగుట, పేకాట, వ్యభిచారము వంటి చెడు పనులకు బానిసగా భార్యను చాల హింసించేవాడు. ఆమె సహించలేక పుట్టింటికి పారిపోయేది. నేను బాధపడి నాబాధ్యతగా బావించి మా వదినను బ్రతిమలాడి తిరిగి అన్నయ్య దగ్గరకు చేర్చేవాడిని చాల దుఃఖపడి ఏడ్చేవాడిని దేవుడు అందరినీ చూచేవాడైనందున మాఅన్నయ్య పట్ల అద్భుతము చేసారు. ఒకరోజు చాలమత్తు పదార్థాలు సేవించి భార్యా బిడ్డలను యింటినుండి త్రోసివేసి ఒంటరిగా క్రిందపడిపోయాడు. వెంటనే ఒక గోప్ప వెలుగు ఆయనను ఆవరించిందట.

మా అన్నయ్య అసలుపేరు సీతయ్య అయిననూ ప్రభువు పేతురూ అని పిలిచారట. క్రీస్తు ప్రభుని దివ్యదర్శనము లభించి “నిన్నే పేతురూ, నీ హృదయము నాకిమ్ము నీపాపములు నేను క్షమిస్తున్నాను” అన్నారట బైబీలులో నేను వెదకని వారికి నేను దొరికితిని అని వ్రాసినట్లు అన్యజనులలో ఆయన మహోన్నతుడుగా ఘనత వహించు ప్రభువు సజీవుడుగా మాట్లాడే దేవుడు గనుక మాట్లాడినది క్రైస్తవమతస్తులు ఆరాధించే కరుణామయుడి సినిమాలో క్రీస్తుగా తెలుసుగనుక గుర్తుపట్టాడట. వెంటనె ఆయన హృదయంలో పశ్చాత్తాపం కల్గి దుఃఖిస్తూ, అయ్యా ప్రభువా, యేసయ్యా అని తన నోటికి వచ్చిన రీతిగా మాట్లాడాడట. క్రీస్తు పాపములను క్షమించే ప్రభువు గనుక అన్నయ్యను తన బిడ్డగా రక్షించారు. తక్షణము తన భార్యను చేరాడు.

“నిన్ను చాల బాధపెట్టాను క్షమించు క్రీస్తు ప్రభువు నా జీవితాన్ని మార్చారు.” నాకు దురలవాట్లపై మోజుపోయింది. అని తెల్పి నూతన వ్యక్తిగా క్రీస్తును సేవించుట ఆరంభించాడు. క్రైస్తవుల సహవాసం వెదికాడు పేతురు చరిత్ర చదువుటకు బైబీలు పొందాడు. మందిరానికి వెళ్ళి బాప్తీస్మము కొరాడు. నేను నా అన్న మారిన జీవితాన్ని గమనించి చాల ఆశ్చర్యపడ్డాను. మా అన్నయ్య తనయింటిలో క్రైస్తవులను ఆహ్వానించి ప్రార్థన జరిపించాడు. నాకు క్రైస్తవమతము

యిష్టములేకున్ననూ మా అన్నయ్యపై భయమువల్ల ప్రార్థనలో కూర్చున్నాను. వారు పాడిన పాటలు ఆరాధన దైవవాక్య ధ్యానము చాలవింతగాతోచింది. నేనారోజుల్లో ఇంటరుచదివేవాడిని నేను అన్నయ్య వదినలను చూడదలచి వారని దర్శించినపుడు, మా అన్నయ్య నాతో ప్రేమగా మాట్లాడి "ఓరేయ్ తమ్ముడు శివయ్య, నీవు ప్రేమగలవాడవి నీవు నేను వెళ్ళు క్రైస్తవుల మందిరానికి రావాలిరా" అన్నాడు. నా మనస్సులో నున్న ఆలోచన ఎమనగా అన్నయ్య చాల పాపాలు చేసాడు గనుక క్రొత్తదేవుడు అవసరమయ్యాడు గాని నాకెందుకీ పిచ్చి ఆచారాలు? నా నిర్లక్ష్యత చూచి కోపముతో "నామాట లక్ష్య పెట్టదలచలేదా? ఈ మాటలు విన్న తర్వాత భయపడి అన్నయ్యను వెంబడించి చర్చికి వెళ్ళాను. ఆ వాతావరణమంతా చాల క్రొత్తగా కన్పించింది. స్త్రీలంతా తలపై ముసుగువేసి కళ్ళుమూసికొని నేను పాపిని అని ఏడుస్తున్నట్లు ప్రార్థించుట చూచి నవ్వువచ్చింది. నాలో పాపంలేదు గనుక నాకేచింత లేదనే భ్రమలోనున్నాను.

నాచెవులకు పాస్టరుగాని మాటలు సూటిగా నన్ను తాకాయి "నా కుమారుడా, నీవు వేషధారివి, మోసకరమైన వ్యక్తివి. నీవు మనుష్యులను మోసము చేయువచ్చుగానీ దేవుని మోసము చేయలేవు. నీభక్తి మొత్తము నటన. నేను పరిశుద్ధుడను గనుక నీవు పరిశుద్ధముగా జీవించుటకు నిర్ణయించుకో "నాగూర్చి సూటిగా మాట్లాడుచున్నాడు. నా అన్న నా గూర్చి చెప్పుచున్నాడా? ఎంతోమంది చర్చిలో నుండగా నా గూర్చి చెప్పాలా? నాలో అలజడి ఆరంభమయింది. గర్వంతో తలఎత్తి కూర్చున్న నేను నేరభారంతో గాలితీసిన బెలూనువలె మసిబొగ్గు వంటి నల్లని వస్త్రాలు ధరించి పరిశుద్ధులైయున్నట్లుగా భావించాను. నేను అనర్హుడనేనని తలంచి దుఃఖములో కూర్చున్న నాదరికి పాస్టరుగారు వచ్చి ప్రేరణకల్గినవారు ప్రార్థించండి అన్నారు. ఒక్కసారిగా నా హృదయము పాపభారంతో పగిలింది. వచ్చీరాని మాటలతో పశ్చాత్తాపంతో ప్రార్థించుట ఆరంభించాను.

ఊరిబయట దూరంగా ఏకాంతంగా బైబిలు చదువుచున్నప్పుడు అదితేనె కంటిమధురంగా రుచిగా తోచి మరెక్కువ చదవాలనిపించేది. "నీ వాక్యము నా జిహ్వకు ఎంతో మధురములు అవి నా నోటికి తేనెకంటి తీపిగా నున్నవి. "నేను ఏకాంతంగా ప్రార్థించుచుండగా నా రహస్యపాపాలన్నీ కన్పించేవి. ఒక్కొక్కటి

ఒప్పుకొని క్షమాపణ కోరేవాడిని. నేను 5వ తరగతి చదివే రోజుల్లో నా తరగతి విద్యార్థులు పెన్సిళ్ళు, వస్తువులు ఇంటర్వెల్ సమయంలో దొంగతనం చేసి, ఎవరివద్ద దొంగిలించానో వారితో అతి స్నేహంగా ఉంటూ అనుమానం రాకుండా జాగ్రత్తపడేవాడిని యింటిప్రక్కవారితొట్టిలో మొక్కలు తెచ్చుకొనేవాడ్ని.

యోహాను 1:9 "మనపాపములు మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడు నీతిమంతుడు గనుక ఆయన మనపాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. "నేను ఒప్పుకొని విడిచిపెట్టిన పాపముబట్టి వాక్యాధరముగా రక్షణ స్థిరత పొందగల్గాను. హల్లెలూయ.

నాప్రక్కనే అన్నయ్య వదినవున్నారని కూడా సిగ్గుపడలేదు. నా హృదయ భారముతొలిగి గొప్పశాంతి సమాధానం నాలో మిగిలాయి. ఏనాడు పూజలు చేసినప్పుడు పొందని గొప్ప ఉత్సాహసంతోషాలు ఉప్పొంగాయి క్రీస్తే నిజమైన దేవుడు అన్నయ్యను దర్శించాడు. నాకిక వేరు దేవుళ్ళ అవసరతలేదు. నిజరక్షకుడు నా కున్నాడనే ధైర్యం కల్గింది.

యిర్మియా 29 : 13, 14

"మీరు నన్ను వెదకిన యెడల పూర్ణ మనస్సుతో నన్ను విచారణ చేసిన యెడల మీరునన్ను కనుగొందురు" నన్ను నేను మీకు కనపరచుకొందును ఉపవాసం తర్వాత పంచభక్ష పరమాన్నం రుచిగా లభించిన తృప్తి నాకు ఆత్మీయంగా కల్గింది. నీతి కొరకు ఆకలి దప్పులుగలవారు ధన్యులు వారు తృప్తి పరచబడదురన్న వాక్యము నెరవేరింది.

**ప్రభువు ప్రత్యక్షత అనుభవము :**

1973 వసంత్సరములో ప్రభుసన్నిధిని అనుభవించాక బైబీలు చదవాలన్న తపన తృష్ణతో 10రూపాయలు ఖర్చుపెట్టి పాస్టరుగారి ద్వారా తెప్పించు కోని చదువుట ఆరంభించాను. "నా కుమారుడా నీ పాపములు క్షమించబడియున్నవి" నా వీపు పై బస్తా బరువు క్రిందికి దింపునపుడు పొందిన తేలిక భారం కల్గింది ప్రయాసపడి భారం పోయువారికి విశ్రాంతి నిచ్చు క్రీస్తు ప్రేమను రుచి చూచి ఎరిగితిని. దిగితేగానీ లోతు తెలియదు. తింటేగానీ పండు రుచి తెలియదు. నా

అనుభావాలు వివరించుటకు మాటలు చాలవు భాష చాలదు.

1 పేతురు 1:9

"ఆత్మరక్షణపొందుచూ చెప్పనశక్యమును మహిమా యుక్తమునైన సంతోషము గల వారమై ఆనందించుచున్నాము. ప్రభువు నాకిచ్చిన పరమానందానాభవం తర్వాత సైతాను నాపైదాడి చేసాడు. "ఆగు శివయ్యా, ఏమతంలోనున్నావు? నీ స్వకియలు స్నేహితులు యిప్పుడు నీకు దూరముయిపోతారు జాగ్రత్తానిన్ను వేలివేసేస్తారు సుమా! దేవుని నమ్మినవారు ధైర్యము కల్గియుంటారని పాస్టరుగారి వాక్యాము ధైర్యపర్చగా సైతానును ఎదురించుటకు సర్వాంగ కవచం కావాలని గ్రహించాను.

**నా విశ్వాసయాత్ర :**

1974లో 30రూపాయలు చేతిలో నుండగా సేవచేసుకుంటాను. సజీవంగానె ఉంటానని ఉత్తరము వ్రాసిపెట్టి ఒంటరిగా సేవకు వెళ్ళుటకు ఆశించాను. దూరప్రాంతాలలో కొంతకాలం గడిపి 1977లో వివాహం చేసుకున్నాను. 1977లో చేస్తున్న ఉద్యోగం పోయింది. 1978లో ఒకబాబు పుట్టి మరణించాడు. ఆత్మీయంగా ప్రభువు ప్రేమనుండి తొలిగిపోయాను. లోక బాధ్యతలెక్కువయ్యాయి. ప్రభువు నన్ను వెంటాడుట మానలేదు. ఒకరాత్రి నన్ను ఎవరో నిద్రలేపారు. నా భార్యని అడిగితే నేను కాదని చెప్పింది. ఆక్షణంలో ప్రభువు మేఘాలపై నాకు దివ్య దర్శనమిచ్చారు. మెల్లని స్వరంతో సూటిగా మాట్లాడారు.

"నా ప్రియ కుమారుడా, నా వైపుచూడు నీవు ఏఉద్దేశ్యముతో యిల్లువిడిచి వచ్చావు? నాసేవ చేస్తున్నావా? నా గాయాలెందుకు రేపుచున్నావు ? నా హృదయంలో వేదన ఆరంభయమైంది. బహుగా ఏడ్చి పశ్చాత్తాపంతో క్షమాపణ అడిగాను. మరలా క్రీస్తు ప్రేమ నన్ను తాకింది. 1980 ఆగష్టు 1వ తేదీ సేవ చేయుటకు నిశ్చయిచుకొని సమీపంలోనున్న దైవసేవకులను కలిసికున్నాను. అప్పటికే బ్రదర్ ప్రకాష్, క్రిష్ణయ్యగారు ప్రభుని సేవలో ఉజ్జీవంతో కొనసాగుట గ్రహించి వారితో ప్రభుని సేవించుటకు నిశ్చయించుకున్నాను. నా భార్య బొట్టు పెట్టుకోని రావటం నాకు సిగ్గు, బాధ, కల్గించాయి. ఆమె రక్షణ కొరకు ప్రార్థించాను.

పిలిప్పి 2:11

"అందరూ స్వంత కార్యాలనే మనస్కరించగలరుగానీ దేవుని కార్యాలు చూడరన్న మాటలు నన్ను హెచ్చరించింది. నా ప్రార్థన యదార్థమైనందుననా భార్య ఒక ప్రసంగము ద్వారా పశ్చాత్తాపంతో ప్రార్థించి రక్షణ అనుభావాన్ని పొంది ఎవరి సలహా లేకుండానె బోట్టుతోపాటు నగలన్నీ తీసివేసి సమర్పణ చేసికొనుటను బట్టి దేవుని స్తుతించాను. నీటి బాప్తిస్మము తర్వాత సంపూర్ణ సమర్పణలో నావస్త్రధారణతో పాటు నాజీవితాన్ని పూర్తిగా ప్రభువు మార్చారు. సాక్షము చెప్పుట ఆశించి క్రీస్తుసేవార్ధము పిచ్చితపనతో సాగిపోయాను. నేను సంపూర్ణ సేవచేయదలచానని నా తల్లిదండ్రులు తెలుసుకొని నేనిలా జీవించగలనోనన్న భయంతో వ్యతిరేఖించారు. 1977 ఏప్రిల్ నెలలో గతంలో హిందూ వనితతో వివాహము, ఉద్యోగముపోవుట పుట్టింటివారు నా భార్యను విశ్వాసాన్ని అంగీకరించకపోవుట క్రీస్తు భక్తులైన బి.ఎల్. కృపానందముగారి పరిచయము, వారి ప్రార్థన భక్తి ప్రోత్సాహం సహకరించాయి. బ్రదర: జాన్ జెహోవాదాస్గాని ఉజ్జీవసభలద్వారా నేను నా భార్య అత్మీయంగా బలపడ్డాము. ఆర్థికముగా నా స్థితి సరిలేదు చిన్నగృహములో మురికివాలో నివసించాము 1979లో మరోక కుమారుడు జన్మించాడు. ఒకనెలలో మరణించాడు.

## దైవ సేవ కొనసాగుట :-

ప్రభువు నా సేవ చేయు అశయాన్ని గుర్తించి దర్శనమిచ్చి ఆయన పాదాలు చూపారు. యెషయ దేవుని ప్రకటించు వారి పాదాలు సుందరములని గ్రహించాను. అంతేకాదు వాక్యము ద్వారా బలపర్చారు. "నీవు నాకు ప్రియుడ వైనందున ఘనుడవైతివి. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. గనుక ప్రతిగా మనుష్యులను జనముల నిస్తున్నాను."

1980లో సేవ ఆరంభించిన ప్రాంతము భారత్ నగర్లో మూసాపేటలో నివసిస్తూ వుండగా క్రైస్తవ్యం పట్ల చాల వ్యతిరేఖతో ఎదుర్కున్నాను. నాకు దగ్గరలో శిరోమణి గారు కూడా ఎన్నో బాధలనెదుర్కుని సేవ కొనసాగిస్తున్నారు. నీరు దొరికేది కాదు. ఏకాంతంగా దేవుని ప్రార్థించి ధైర్యము తెలచ్చుకొనే వాడిని వాక్యము ద్వారా ఆత్మల కాపరిగా నన్ను నియమించానని ప్రభువు సూటిగా మాట్లాడారు. నాసేవలో మరణము ఎదుర్కొరాదని కృపకై ప్రార్థించాను. నేను కళ్ళు తిరిచి చూడగా ముగ్గురు గొర్రెల కాపరులు కన్పించారు. వారికి

నాకరపత్రాలిచ్చి సాక్షము ద్వారా సువార్త బోధించుటతో నాసేవ ఆరంబించాను. అంతేకాదు ప్రతి కాలేజీ విద్యార్థులకు ఆస్పత్రిరోగులకు సిబ్బందికి కర పత్రాలిచ్చేవాడిని నాకు సహాయంగా భారత్ బైబిలు సంస్థ నుండి ఒరిస్సాకు చెందిన యువకులు సహాయపడేవారు.

ఒక ప్రాంతంలో నివసించునపుడు 20 లెదా 30మంది దాడి చేసి మత ప్రచారము మంచిపనికాదని మమ్ము కర్రలతో కొట్టి దుర్భాషలాడి నిందించారు. అన్నంతినుటకు నోరు పనిచేయని రీతిగా దెబ్బలు వల్ల ఆస్పత్రిలో వైద్యం పొందాను ఆరోజుల్లో ఆర్.ఆర్.కె మూర్తిగారు ఇ.హెచ్.టి.సి కార్యక్రమములో ప్రభువు కొరకు శ్రమ పడిన విశ్వాసులుగా అభినందించి బహుమతి యిచ్చారు. ఎన్ని శ్రయలైదు లైనా మానవులనాశ్రయించక ప్రభువా నీపై ఆధారపడు ధన్యత నీయుడి అని ప్రార్థించాను. ఆర్థికంగా చాల దిగజారిపోనా, బజ్జీలు తిని నీరు త్రాగి బ్రతికేవారం, జొన్న పేలాలు తిని కడుపు నింపుకొనే వారము.

ఒక సారి కిరసనాయల్ స్టౌవ్‌లో బియ్యం పెట్టి ప్రార్థించాము. ఎర్రసము ద్రము పాయులు చేసిన దేవుడు మాపట్ల అద్భుతముగా కిరసనాయిలు అయిపోయిననూ. పని జరిగించారు. మరొక సారి బియ్యము లేవు. పొయ్యిపై ఎసరు పెట్టి విశ్వాసంతో ప్రార్థించగా ఒక అపరిచిత వ్యక్తి 5కిలోల బియ్యము తెచ్చి ప్రభువు మీకిమ్మారని తెచ్చింది. జమాయమ్మ, మరియమ్మ గార్లు మాకు అండగా చేయూత నిచ్చి ప్రేమించేవారు నాభార్య గర్భంలో కవల పిల్లలున్నారని ప్రభువే నాకు స్పష్టంగా చెప్పారు ఎలా పోషించగలను ప్రభువా అని ప్రార్థించాను. "నా కుమారుడా ఒక్క బిడ్డను కూడా పోషించలేరు నాకు తెలుసు నేను పోషించేవాడిని అని జవాబిచ్చారు. నాఅవిశ్వాసంను బట్టి క్షమాపణ అడిగాను. ప్రభువు అద్భుతంగానే బిడ్డల పోషణార్థము పెనుయేలు నర్సింగ్‌రావు గారు 6 మాసాలకు సరిపడు ఆమూల్ స్ప్రే పాల డబ్బాల నందించి సహాయ పడ్డారు. నేడు శుభవార్త కార్యక్రమాల్లో జంటగ సేవ చేయు జాషువా కీతాబులు నా బిడ్డలు బెరాకా సంస్థ ద్వారా ఘనమైన ప్రభు సేవలో దేవుడు కుటుంబాలతో సేవించు ధన్యతనిచ్చారు. హల్లెలూయ

మీ సేవలు విజయవంతంగా సాగుట ప్రభువుదయు మా సేవకై ప్రార్థించండి. దేవుని దీవెన సదా ఉండుగాక ఆమెన్

# శ్లోకాలలో సత్యంకన్న నేనే మార్గం సత్యం అని చెప్పిన క్రీస్తు మిన్న.

సహో. ధనుంజయశాస్త్రి. విజయనగరం.

మత్తయి 5:3



ప్రియులారా, ప్రభువైన యేసు క్రీస్తు పరిశుద్ధ నామమున మీకు నా శుభములు. నాసాక్షము మీతో పంచుకొనుట నిజంగా నా భాగ్యంగా భావిస్తున్నాను. ఈ సాక్షం క్రైస్తవులకు, క్రైస్తవేత్తరులకు, నామకార్థ క్రైస్తవులకు వెనక్కిదిగజారిన క్రైస్తవులకు, పాపాంధ కారంలోపడి దారి తెలియక కొట్టుమిట్టాడు చున్న అనేకమంది యవ్వనస్తుకలు ఓ దారిని చూపుతుందని నా దృఢ నమ్మకము. ఈతరం పెద్దలు పిల్లలు అజ్ఞానపు అంధకారంలో ఉండి సత్యమేదో అసత్యమేదో తెలిసికొలేకపోతున్నారు. ఈ సమస్యకు ప్రభువే జవాబుగా నా సాక్షము నిరూపించగలదు.

**పరిచయము :**

ఆంధ్రప్రదేశ్‌లో విజయనగరము జిల్లాలో గుల్లాది అగ్రహారంలో నా బాల్యం గడిపాను. నా నామధ్యేయము ధనుంజయశాస్త్రి. నా తండ్రిపేరు కృష్ణయ్య శాస్త్రి. మేము ఆర్యవంశానికి చెందినవారము. మేము రుద్రక్షమాల, భరద్వజనామ జయగోత్రమునకు వర్తించినవారము. నా తండ్రిగారు తిరుపతి వెంకటేశ్వర దైవ స్థానంలో అలివేలుమంగమ్మ అచ్చి గత్వం పీఠాధిపతిగా పని చేస్తుండేవారు. నా విద్యాభ్యాసము చేయు దినాల్లో అనగా నేను ఎం.ఎ.ఫైనలు పూర్తిచేసి సంస్కృతము అభ్యాసం చేయు దినాల్లో వెంకటేశ్వరస్వామి దర్శనానికి మా తండ్రిగారు నన్ను తీసికొని వెళ్ళారు. మా నాన్న వచ్చే భక్తులను దీవిస్తున్నారు. ఓం అక్షంతాయన మహా, శరీకేణమహా, దర్భార్ధ ఆవేదనమహా, కేరీ ప్రయోజన మహా, నారీ ప్రయోజనమ్ మహా, రక్షణ్ అభిషేకం నామకరణమున దరణి దీర్ఘప్రాప్తయా శుభమ్ మంగళముల్" ఏమని దీవించారో, నాన్న ఏమి చదివారో నాకు తెలియక అమ్మను ప్రశ్నించగా ఆమె కూడ తెలియదని తెల్పింది. ఏ పుస్తకంలో నుండి చదివారు? అనే ప్రశ్న జనించింది.

మనం చేయు భక్తి అజ్ఞానము చేత చేస్తే అసహ్యమైన మూఢత్వం కాలు చున్న అగ్నిలో వేయబడును. నీవు చేస్తున్న భక్తి జ్ఞానానుసారంగా చేస్తున్నావా? లేదా ఆలోచన చేసికోవాలని నాలుగు వేదాలు విరిస్తున్నాయి.

"అజ్ఞాని అహంబావం వినాశాయనం నరకం ప్రోక్ష వోతి!" అన్ని రకాల వారు దేవాలయానికి వచ్చి వెళ్తున్నారు. అర్ధం లేనిపనిగా ఆలోచనలో ఒక అన్వేషణ ఆరంభమైనది. జ్ఞానానుసారమైన భక్తి చేయదలచి మా నాన్నగారి శ్లోకానికి అర్థం అడిగాను. నాతండ్రి పీఠాధిపతిగా నుండేవారు. " అసత్యములో నున్నను దేవా, సత్యము లోనికి నడిపించు అనుచున్నారు. మా నాన్నగారు సత్యం చేసారా? అసత్యము చేసారా? గతంలో నాకు బైబిలు తెలియదు. నేడు నాకు తెలుసు. యేసు చెప్పాడు. నేనే మార్గము సత్యము, జీవమునైయున్నాను. నేను లోకమునకు వెలుగైయున్నాను,. కానీ మా నాన్న చెప్పిన శ్లోకభావమేమి? అని ప్రశ్నించగా ఒరేయ్ పళ్ళ వెధవా, అపరచితుడా, శంకంపెట్టె, లింగంపెట్టె, అసంతాపోరా" అని విసిక్కోగా అమ్మకూడా చిరాకుపడింది. అపరిచితుడు అనగా పాపమునకు ప్రయశ్చిత్తమనొందిన వాడా అని అర్థము. శంఖము పెట్టె అనగా హృదయమును శుద్ధి చేసి కొననివాడు, లింగంపెట్టె అనగా అభిషేకించబడనివాడు. ఈ మూడు వాక్యాలలో మూడు నీతి వాక్యలు నేర్చుకున్నాను. నేను వెళ్ళె మార్గము నేను చేసే భక్తి ఏమిటి? అది సరిగ్గా తెలిసికొని చేయాలని ఆశించాను. మా నాన్న చెప్పిందేమనగా మానాన్నకు కూడా తెలియదురా అన్నారు.

అబ్రాను వేదము 3:19 అనే శ్లోకంలో అజ్ఞానం అహంబోధి ధనంతీజకృతిత భావం మోక్షం దేవోభవతి" దీని అర్థమేమనగా అజ్ఞానం చేత చేయుచున్నటువంటి నీ మూఢత అనే వక్రమార్గం ఎక్కడికి త్రోవతీయుచున్నదో నీకు తెలియదు. బైబిలు యెహాను సువార్త 12:35 చీకటిలోనడిచేవాడు లేను ఎక్కడకి ప్రయాణము చేయుచున్నాడో ఎరుగుడు. అజ్ఞానం అహం అనే వ్యక్తివలె నుండి అదినం నుండి క్రీస్తు భక్తి చేయాలి లేకపోతే వినాశయం నరకం ప్రోఓ పలికాలుచున్న నరకమే గతి. జ్ఞానులు ఏరి? నిజమైన మార్గము ఏది? అసలు మనము ఏమిటి? దేనికోసం ప్రయాసపడుచున్నాము? అనే ఆలోచన కల్గింది. మా నాన్నను ప్రశ్నించగా "ఒరేయ్, భక్షం, యోగ్యం సంబూతి దేవోభవా, పూర్వయోగ సంభోతులు వోక్షము చేరుకుంటార్రా? అన్నాడు.

చనిపోయాక భక్తులు మోక్షం చేరగలరా? అని అడిగాను. ఓరేయ్ పళ్ళవెధవా,

ఏదోపక్షివో, కాకివో, గద్దవో అవుతువులేరా వెధవా" అన్నారు. యిదే మాట ఏనామకార్థ క్రైస్తవుడిని అడిగిననూ బల్లకొట్టి చెప్పగలడు. నేను చనిపోతే పరదైసులోనె వుంటాను. "హల్లెలూయా". అయితే దివారాత్రము వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అలివేళు పీఠాధిపతిగా పని చేస్తున్న నా నాన్నగారయితే నాకు తెలియదన్నారు. కానీ, సంవత్సరానికి ఒక్కసారి చర్చికి వెళ్ళే క్రైస్తవుడు తెల్పునన్న సత్యము గొప్పది. వేదాలు చెప్పుమాట ఏదనగా, "అడకదరిక పుత్రమ్, తేజకుత్వం, నింగ్ బయెక్తి బర్గం తేజ పుత్రదేవో భవ". అడక అనగా గాలి ధరక అనగా స్వభావము. పుత్రక అనగా కుమారుడు. ఈ గాడిడ కొడుకుకు గమ్యం ఏమిటో తెలియదు అని వేదం చెప్తుంది. గాడిద కోడుకు అని తిట్టినందుకు వాడిన స్వభావం వుందని తెల్పుటయే కదా! అక్కడ జ్ఞానం నాలుగు వేదాలలో 108వ ఉపదేశోజ్ఞ చెప్తుంది. అడకదరికపుత్రన్ తేజోకృత్యంజ్ఞానం.

అద్భుత వేతనామమహేనే" అంటే గాలి స్వభావము చేత జ్ఞానమును గ్రహించక, అజ్ఞానముతో ప్రయాణము చేయుచున్నారు. బైబీలులో పశుప్రాయులు గ్రహించలేరని తెల్పుచున్నది. జీవితకాలంలో కొంత కాలము అజ్ఞానంతో పయనిస్తావు? నీ గమ్యం ఎక్కడకి? పరిశీలించుకో. నీ మనోనేత్రాలు తెరువునేస్తమా? అనేక పుస్తకాలు చదువుటకారంభించాను. అనుకొని రీతిగా మా నాన్న నన్ను చూచి , వేదాలు 45 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత చదవాలిరా అన్నారు. బాల్యం యుక్తం వృద్ధాప్యం, జ్ఞానం సమానమని నాలుగు వేదాలు చెప్తున్నాయి. అజ్ఞానము అన్య శక్తు బాల్యంలో ఉన్న బాలునికైనను, ముక్తిగానున్న యవ్వనస్తులకైనను, వృద్ధాప్యములో వున్న వృద్ధులకైననూ అందరి సొత్తు. జ్ఞానము నీ సొత్తుకాదు. బైబీలు ప్రయాసపడి భారం మోయు సమస్తమైన జనులారా నా యొద్దకు రండి అని చెప్పుచున్నది. పవిత్రమైన ప్రేమ, నిష్కపటమైన మనస్సు కల్గి నిన్ను దగ్గరకు పిలుస్తుంది. యేసు ప్రేమ స్వరూపి. ఆయన ప్రేమలో దోషము లేదు. పవిత్ర ప్రేమ స్వరూపి . యక్తందేవోభవలె, పిత్రు సంతానమ గర్భవతి, పుత్రుని తల్లి ఏవిధంగా రమ్మని పిలిచిందో పవిత్రమైనది. ప్రేమ స్వరూపి అనే దేవుడు నిన్ను పిలుస్తున్నాడు అని బైబీలు చెపుచున్నది. మా నాన్నగారు లేనపుడు ఆయన దీవించిన శ్లోకాన్ని వెదకి కనుగొన్నాను. ఓం అనగా శబ్దము లేక ఆకారము. అక్షింత్రాయణమహా అనగా పసుపు గింజలు శరీరకేయణమహా వాటి వలన మోక్షము లేదు. దర్భారు అనగా అగరుభక్తి ప్రోజనమహా, వాటి వలన మోక్షము

లేదు. కేళి ప్రయోజనమహో, కేళి అనగా అంధకారి, మోక్షంలేదు. నారి అనగా కొబ్బరికాయ వలన మోక్షం లేదు. రక్షక్రో అనగా రక్షకుడు అను శబ్దమునకు యేసని అర్ధము అభిషిక్తమున అనగా పేరున అర్ధము. ధరణి అనగా భూమి దీర్ఘ ప్రాప్తమా చిరకాల ఆయుస్సు శుభమ్ క్షేమమని మంగళముల్ అలా జరుగుగాక. దేవుని స్తోత్రము కలుగుగాక హల్లెలూయా. శ్లోకమునకు దాని అర్ధము. యేసునామమున దీర్ఘాయువు నాకు శుభము కలుగునుగాక. దేవునికి స్తోత్రము కలుగుగాక హల్లెలూయా.

నాన్న చదివిన శ్లోకములో "రక్షన్ అభిషక్తా నామకరణి ధరణి దీర్ఘప్రాప్త... వీటివలన మోక్షము లేదు. అభిషక్తుని వలన మాత్రమే భూమిమీద క్షేమము దీవెనలు మీకు కలుగును. ఎవరు రక్షకుడు? ఎవరు అభిషక్తుడు? రాముడు రక్షకుడు కాకుడదా? అని హిందువుల నమ్మకము. రక్షకుడు యేసే అని ఎలా అనుకోగలము? రామాయణము తీసికున్నాను. అరణ్యగత భాగము 6వ శ్లోకము చూసాను. శ్రీరామ చంద్రన్ ఇల్లు విడిచి పెట్టి ఒక పొదచాటున బాణాన్ని విల్లు ఎక్కుపెట్టి దొంగచాటునుండి తన బార్యను చంపాడు. అతను రక్షకుడు కాగలడా? రక్షించుటకు సామర్ధ్యం గలవాడే రక్షకుడు. నరక చతుర్ధినాడు శ్రీ కృష్ణుడు ఏమి చేసాడు? చంపాడు. చతుర్దశి తర్వాత అమావాస్య వచ్చింది. అనగా చీకటి. చీకటి అనగా పాపము. పాపము వలన వచ్చు జీతం మరణము.

చక్రవర్తి తేజశీలన్, త్యజకృత్యం, సమర యోధులన్ పలికే చక్రవర్తిని చేసిన మహానుభావుడు రక్షకుడు కాదు. చక్రవర్తి చేయుపని సమరయోగము యుద్ధాలు చేయాలి. శ్రీరాముడు చక్రవర్తి కాబట్టి యుద్ధం చేస్తాడు. రాజు గనుక యుద్ధం చేయాలి. వారు యుగపురుషులు, మహానుభావులే కాని రక్షకుడు కాదు. కృష్ణుడు కూడా మహాపురుషుడు గాని రక్షకుడు కాదు. రక్షకుడనగా రక్షించుటకు సమర్ధవంతుడు. రాజు వృత్తి సమరము హత్య గాని రక్షకుడు కాదు. శ్రీరాముడు త్రేతాయుగంలో మంచి నడవడిని నేర్పాడు. మంచి కార్యాలు చేసాడు. భద్రాచలంలో భక్తుడు నశించిపోవు లోకానికి రక్షించడానికి వచ్చినవాడు రక్షకుడు. యేసు మాత్రమే రక్షకుడు. సృష్టిని పూజిస్తూ సృష్టి కర్తను విడిచిపెడ్తున్నారు. రక్షన్నోత్తరుడైన బ్రహ్మణుడు కూడా రక్షన్, అభిషక్త నామకరనీ దీర్ఘప్రాప్త అభిషక్తుని పేరున దీవెనలిస్తున్నారు. వాటిలో అరటి కాయ, కొబ్బరికాయ వల్ల మోక్షము లేనేలేదు. అయితే ఆత్మ శుద్ధిలేని ఆచారమేల, ఆత్మ శుద్ధి లేని కొబ్బరికాయలు, అరటికాయలు అగరభత్తిలు ఎందుకు? దేవుని

సత్యములో ఆత్మతో ఆరాధించాలి. ఈ యుగంలో మీకు స్థానం కావాలా, రాజ్యంలో స్థానం కావాలా? మోక్షంలో స్థానం కవాలా? ప్రజా పతియైన దేవుని సిన్నధిలో మృత్యవ్ మార్గం కావాలంటే మోక్ష మార్గంలో ఉండాలి. మోక్షము కావాలంటే ఎవరు కావాలి? ఆలోచన కర్తయైన దేవుడైన రక్షకుడు కావాలి. ఈ లోకంలో స్థానం కావాలంటే లోక అధికారి యిస్తారు. పరలోకంలో స్థానం కావాలంటే పరలోకరాజునే నమ్ముకోవాలి ఏకం ఏకత్వం ప్రభ రక్ష తేజకృత్యతమే తేజకృత్యం మోకం దేవో భవతే. మృత్యు మార్గం మోక్షమార్గం ఏకత్వంలో నున్నవి. దేవుడు సర్వజ్ఞాని అనంద జ్ఞాని అజ్ఞానంతో అయనలేడు. అజ్ఞానమైన భక్తిని విడిచిపెట్టినపుడు జ్ఞానానుసారమైన మార్గమున సర్వజ్ఞాని అయిన దేవుడు దొరుకుతాడు. ఎకీభగవాన్, భగవంతుడు ఒక్కగాను ఒక్కడే ఆయనే రక్షకుడు. ఆత్మాను జయంతి త్వత్తము కల్గిన దేవుడు ఒక్కడే. ఏకీదృదీక తేజోభవన్ శ్రీకారంలో దేవాలయాల పేర్లు దేవుడి పేరు ఒక్కటే. ఎకనామ్ భగవాన్ ఏక అనగా ఒక, నామకరణమనగా పేరు, దేవునికి పేరు ఒక్కటే. స్థిరకరమైన భగవాన్, భగవంతునికి స్థిరమైన పేరు గలదు. బృహస్పతికి 3:28 శ్లోకంలో దేవుడు ఒక్కడే. తత్వాలు వేరైనా వేదాలు వేరైనా దేవునికి స్థిరమైన పేరు గలదు. అప్పట్లో నేను పూజారి పదవి స్వీకరించాను. మా అమ్మను అడిగాడను. దేవుని పేరేమి? “అంత చదివావు, పూజారివి, దేవుని పేరు తెలియదా, శ్రీకాకుల భగవాన్ నారాయణమూర్తి” అని తెల్పింది.

మాఅక్కను మన దేవుని పేరేమి అని అడిగితే సంతోషిమాతా అని తెల్పింది. చిన్నక్కను అడిగాను. ఓం భద్రకాళీ అన్నది. అన్నయ్యను అడిగాను. స్వామి శరణమయ్యప్ప అన్నాడు. వీరు నలుగురు నాలుగు పేర్లు చెప్పారు. నాకు సరియైన జవాబు లభించలేదు. నా అన్వేషణ కొనసాగుచూనె ఉండగా నా స్నేహితుడు దళితుని యింటికి వెళ్ళాను. ఆశ్చర్యపడ్డాడు. నేనెన్నడూ క్రైస్తవులుండే ప్రాంతం వెళ్ళలేదు. వాళ్ళమ్మ క్రైస్తవురాలు గనుక నన్ను ప్రయిజ్ ద లార్డ్ అని పలుకరించింది. నాకర్ధం కాలేదు. అంకుల్, ఆంటీ, మీ దేవుని పేరేమి? అని అడిగాను. మా దేవుడు యేసుక్రీస్తు ప్రభువు గారు బాబూ అని చెప్పారు. వాళ్ళ చెల్లి మేరీ సరోజిని, టీచరుగ ఆపని చేస్తుంది. మి దేవుని పేరేమి అనగానే నా స్నేహితుని వలె యేసు అని చెప్పింది. అంతలో హార్లిక్స్ తెచ్చిన పనిమనిషిని అడిగాను. యేసుక్రీస్తు మా దేవుడని తెల్పింది. వీరంతా ఒకేదేవుని పేరు చెప్పినందున నేను మౌనంగా ప్రార్థించాను. యేసూ, నీవు

ఎవరో నాకు తెలియదు.

నాలుగు వేదాలలో చదువుచున్న శ్లోకాన్ని ఏకీభగవాన్ దానికి ఒక క్రైస్తవ్యంలోనా నాకు జవాబు లభించింది. యేసును సమాధానకర్తగా నా హృదయం లోనికి ఆహ్వానించాను. ఆదరణకర్తగా నా జవీతానికి తెచ్చుకున్నాను . నా పాపాల కోసం సిలువలో మరణించి మూడవ దినాన లేచాడని ఆహ్వానించలేదుగానీ వేదాలలో శ్లోకాలలో ఒకే దేవుడు యేసు అని నమ్మాను. నాలోనికి గొప్ప ఆనందం నిండగా, శాంతితో నిలచింది. ఆ రోజుల్లో నా సర్టిఫికెట్టు కొరకు ఆంధ్రాయూనివర్సిటీలో విశాఖ వెళ్ళాను. ఆ ప్రాంతంలో సి.వి.యం. చర్చి కన్పించింది. ఆ ప్రక్క పెంతుకొస్తు చర్చి ఆ క్రమంగా సి.ఎస్.ఐ చర్చి, దానికెదురుగా హెబ్రోను మందిరమును చూచాను. నాలో కలవరం కల్గింది. ఒక చర్చికి వెళ్లి మీ దేవుడెవరని అడిగాను. యేసుప్రభువన్నారు. హెబ్రోనులో అడిగాను యేసుప్రభువన్నారు. నిజమైన సమాధానకర్త యేసేనని దృఢంగా నమ్మాను. పరమానంద భరితుడనాయ్యాను. ఆ తర్వాత బస్సుస్టాండు వద్ద, మా అమ్మ మేనమామ తోబుట్టువులు కన్పించి నన్ను పట్టుకొని ఏడ్చుట ఆశ్చర్యం కల్గించింది. అమ్మ నన్ను కౌగిలించుకొని , బాబూ, నీ తండ్రి మరణించాడురా అని చెప్పింది. నీవే నాకు ఆధారమని తెల్పింది. నా తండ్రి ఎముకలు సంస్కారాలన్నీ పూర్తి చేయాలి. మంచి మహుర్తములో అవి నీటిలోకలపాలి. అమ్మను సంతోషపెట్టాలి. అమ్మ అనగా అనురాగము, ఆప్యాయత, మమకారము మధురానిభూతి పదాలే, అమ్మ కన్నీరు ఏనాడు చూడలేదు. మా పెద్దన్నయ్య నన్ను అడిగారు. నీ దగ్గర వేయి రూపాయలు వున్నాయా? అమ్మ అగడి తీసికొనియిచ్చాను. కార్తీమాసంలో ఉత్తరము ప్రయాణం చేసి 45 నిమిషాల తర్వాత గోదావరిలో ఆస్తికలు కలపాలని నిర్ణయించారు. వేయిరూపాయలు తీసికొని మహుర్తము తెల్పారు. వెంటనే మేమంతా రాజమండ్రి వెళ్ళాము. కొందరి బంధువులతో వెళ్ళి ఎముకలు నా చేతితో తల్లి చేతిలో పెట్టారు. ఓం అనగా శబ్ధంలేక ఆకారము దరకం అనగా ఎముకలు కరకజనం అనగా ఎండినవి, ఓ నరుడా ఈ ఎండిన ఎముకలు మాట్లాడగవా అని అడుగుచున్నారు.

ఓం దరకం కక జనంలోయు ప్రాప్తి దేవోభవ! ఓం శాంతి శాంతి శాంతి. మరలా ఎముకలు నా చేతిలో పెట్టి " ఓం జలంలోయ్ ప్రాప్తి దేవోభవా! ఆ నీళ్ళల్లోనూ లేనభావం ఒక్కటి ఉన్నవన్ నామధ్యేయం. మా చాలుర్యాభవా! ఓం శాంతి శాంతియే". ఓ ఉన్నవాడవైన దేవా, జలములో ఉన్న లోయలో ఉన్న ఎండిన ఎముకలకు జీవము

ఊదుట అని అటస్థాతటస్థా అని చదువుచున్నారు. ఉన్నవాడవైన దేవా అనగా యెహోవా అని అర్థము. యెహోవా అనగా ఉన్నవాడవని అర్థము. యీ మాటలు బట్టి నీవే క్రీస్తవుల దేవుడవు నిజమైన దేవుడవయ్యా అనుకున్నాను. ఎంతకాలమీ వ్యర్థ ఆచారం ఉంటుంది? ఇపుడైనా ఈ ఉన్నవాడికి రక్షకునికి అభిషక్తునికి సాక్షిగా నేను నా సత్యాన్వేషణలో కనుగొన్న క్రీస్తు సాక్షిగా నుంటే చాలునని కోరుకున్నాను. ప్రభూ, నేను పాపిని. పాపినైనా నాకు నీవు కావాలి. అజ్ఞాన పాపం చేసాను. ఏదో సంపాదించుకున్నాను. ఆచారపాపం చేత నా కుటుంబాన్ని నాశనం చేసికున్నాను. ఇపుడు నేను ఉపాధ్యాయుడనయ్యాను. జన్మ పాపిని . కర్మపాపిని. కానీ నేను క్రైస్తవులు నమ్మిన దేవా? క్రైస్తవులు పాపులు అని తలంచాను. వారు జన్మపాపాని, కర్మపాపిని అని ఒప్పుకుంటున్నారు. బ్రహ్మణులు కూడా తేజో కృత్యం భువన్ జయంతో జోమోక్షందేవోభవ అని పాపులని నమ్మారు. పాపము లేనివారెవరనగా కామ క్రోధ, మోహతేజ కృత్యం దేవో భవి.

ఈ ఆరు గుణాలైన కామం,మోహం, లోభం, మకరం వీటి మాత్సర్యం చేత జన్మించిన వారికి రక్షకుడు అవసరం లేదు. ఎండిన ఎముకలకు జీవం ఉండాలన్న సత్యాన్ని తెలిసికున్నాను. నన్ను క్షమించు. నీవు నాకు తెలియదు. నా హృదయంలోకి రమ్ము అని ప్రార్థించాను. ప్రభూ, నీవే నిజ దేవుడవు. నీవు నాపాప రక్షకుడవు. నా పాపాలు కడుగుటకు సమర్థుడవు. నీవు తప్ప వేరొక దేవుడులేదయ్యా అని 1995 వ సంవత్సరము నవంబరు 14వ తేదీ రక్షణాను భవం పొంది రక్షకుని నిజరక్షకునిగా స్వీకరించాను. వెంటనే దైవస్థానానికి పూజారి పని రిజైను చేసాను. 1995 సంవత్సరం నవంబరు 14 వరకు పీఠాధిపతిగానె వున్నాను. వెంటనే నాకు క్రొత్త సమస్యలు శ్రమలు ఆరంభమయ్యాయి. నీవు నీ తండ్రి చనిపోయినపుడే క్రైస్తవులలో కలసిపోయి అవమానించావు. నీముఖం నాకు చూపవద్దని నా తల్లి తరిమేసింది.

ఆ కుటుంబము నుండి నన్ను బహిష్కరించారు. అంటరానివాడివని అంది. నన్ను నా కుటుంబము బహిష్కరించినా పర్వాలేదు. నా ఆత్మను చంపుకొనక ఆచార పూర్వక అజ్ఞానము చేత అహంతో కూడిన మూఢత్వ భక్తితో నరకం కొని తెచ్చుకొనుట కంటె నిందలు పాలై గొప్ప సత్యాన్ని వెంబండిచుట మేలని తలంచాను. అహందర్బవతి తేజోకృత్యం మోక్షంభవ అభ్యున్నతి కోసం నేను సత్యాన్ని అమ్ముకొనుట కంటే నా పొట్ట నింపుకొనుట కంటే నిహా తేజోభవితి అగ్రగణదె గుప్త ధనము సంపాదించుట

కంటె ఫరో యొక్క తనయుడిగా అనుపించుట కంటె దేవుని కొరకు మోషె అన్ని వదులుకొనుట ఎంతో భాగ్యము అని ఎంచుకున్నాడు. బ్రాహ్మణస్తులము అని అనిపించుకొనుట కంటే నా లుగు శ్లోకాలను చదివి పొట్ట నింపుకొనుట కంటే క్రీస్తు నిమిత్తము జీవించుట మేలని నిశ్చయించుకున్నాను. నా గ్రామానికి వెళ్ళగా ప్రతి యింటివారు నన్ను చూచిన వెంటనే తలుపులు మూసుకుంటున్నారు. అంటరాని వాళ్ళ దేవుడిని నమ్మానని వారికి ఆగ్రహము కల్గింది. ఏదైనా నా తల్లి ముఖం చూచి ఒక జత బట్టలు తెచ్చుకొందలచాను. నీ పాపిష్టి ముఖం నాకు చూపకని తలుపు మూసికొన్నది. ఎందుకో చాలా దిగులు కల్గి "యేసయ్యా, నిన్ను నమ్ముకొని పెద్ద తప్పు చేసానా"? అని తలంచి బిగ్గరగా ఏడ్చాను. నా తల్లి చిన్నతనం నుండి పప్పు, అన్నము, బొబ్బట్లు , కుడుములు పెట్టి తినిపించి ఎవరి ఇంట్లో భోజనము కూడా తినడం నాకు నేర్పలేదు. ఒక వేళ భోజనం చేస్తే నాకు వాంతులు కడుపులో నొప్పి, కడుపు త్రిప్పడం తిరుగుట నాకు జరిగేది. అలానే ఆకలితో 15 రోఎజులు బొబ్బిలిలలో ఉన్నాను. ఒకే జత బట్టలున్నాయి. చినిగిపోయాయి. ఆ రోజు ప్రభువు నాతో మాట్లాడారు.

" నా కుమారుడా, నీవు శ్రమదిన మందు కృంగియున్నావు. నీవు చేతకానివాడగుదువు". నాకు బైబీలు వాక్యమనగా తెలియదు. నా స్నేహితుని యింటికి వెళ్ళాను. కోడిగ్రుడ్డు కూర వాసనకు వాంతి వచ్చింది. జాన్ సుందరం గారినే విశ్వాసి నన్ను ప్రశ్నించారు. ఎవరి యింట్లో తినుట లేదు. బ్రహ్మణ హోటలులో తినరాదా? అన్నారు. ఎవరైనా క్రొత్త పాత్రలో పప్పు, నేయి వేస్తేనే తినగల్గుచున్నాను. ఈ రీతిగా రెండు సంవత్సరాలు గడిపాను. చాలా నిర్సమయ్యాను. బుగ్గలు లోతుకుపోయాయి. రక్తపోటు మొదలయింది. చనిపోవడానికైనా సిద్ధమయ్యాను గానీ వేరే భోజనం తినాలనిపించలేదు. ప్రభువా నా పరిస్థితి ఏమిటాయ్య అని ఏడ్చాను. నాలుగు వేదాలలో సత్యాన్ని యితరులకు బోధించి చనిపోతానని నిర్ణయించుకున్నాను. ఆయన నమ్మిన దేవుడు రక్షించడం లేదేమి? అని ఎగతాళి చేస్తున్నారు. ఒక్కసారి మా అమ్మను చూడాలనిపించింది.

నా కంపు బట్టలతో గొల్లాద ఆగ్రహారము నుండి ఊగిని అనేప్రాంతం చేరాను. నా దగ్గరున్న బంగారు గొలుసు అమ్మేసాను. ఒక చేతిలో బైబీలుతో ఒక పూట పప్పు, అన్నం తింటూ హైదరాబాదు చేరాను. సికింద్రాబాద్ దగ్గర గణేష్ అనేటెంపుల&

కన్పించింది. అప్పటికి 98 రోజుల వరకు తిండి లేదు. నీళ్ళు త్రాగేవాడిని. ఆ స్థలంలో శ్లోకం విన్నాను. ఆ పంతులు "తత్వాన్ యా దేక్రి శ్రీతాయరభగవాన్" అని చదివాడు. ఆ శ్లోకాన్ని విప్పి తత్వం జయతి కక్రుతి ప్రపంచంలో క్రీస్తే భగవంతుడని అదే శ్లోకం నుండి క్రీస్తుని వారికి ప్రకటించాను. ఆ క్షణంలో బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్. వారు నన్ను పట్టుకున్నారు. వెంటనే పాటలు పాడే బ్రదరు ఫిలిప్పి అనే స్నేహితుడు నా బాస్ డి.సి.పిగారు నా వెంబడి కారు తీసికొని వచ్చి నన్ను ఎక్కడికి తీసికొని వెళ్తున్నారో గమనించాను. నన్ను సికింద్రాబాద్ స్టేషన్‌కు తీసికొని వెళ్ళి నలుగురు బ్రాహ్మణులను తీసికొని వచ్చి కూర్చోపెట్టారు. వారు చదివే శ్లోకాలు కరెట్టుగానున్నయో లేదా తెలుపమన్నారు. అప్పటికే స్పృహ తప్పి వున్నాను. ఆ తర్వాత ఇడ్లీ యిప్పించారు. నాకు ఓపిక రాగానే నాలో నున్న భావాలు చెప్పసాగాను. "అయోధ్యనగరానికి చక్రవర్తి రాముడు. దేవర యుగములో అవతార పురుషుడు శ్రీకృష్ణుడు, బ్రహ్మా పరిపాలన చేసినవాడు బ్రహ్మా, యుగ పురుషులు సత్ ప్రవర్తన సత్‌క్రియలు కలిగినటువంటి మహానుభావులు కానీ సర్వ లోక రక్షకులు కారు. యేసు ప్రభువే నిజమైన రక్షకుడు. యేసే రక్షకుడు నిజరక్షకుడని తెల్పాను. ప్రజాపతి వేద్యం ప్రజలను సృజించినపుడు రావాలి. ఒక పద్యంలో వచ్చిన పురుషుడు సమసమ్త శరీరాకృతుల కుతన శరీరము గాయపర్చబడాలి. మరణం జయించిన వాడై యుండాలి. ఆయనే సర్వాధికారి. ఆయనే దేవుడు. సర్వలోక రక్షకుడు. ఆ రక్షకుని గూర్చి నేను చెప్పానంది. ఈ వేదాలు కూడా చెబుతున్నాయి అని చెప్పాను. ఇవి వేదాలలో వున్నాయా లేవా అని అడిగారు. అన్నీ వేదాలలో వున్నాయి. రాముడు దేవుడు కాదు రామాయంణంలో వాల్మికి రాముడు ఒక చక్రవర్తి. రాముడు తేత్రాలయంలో తాత ప్రవర్తన కల్గినవాడు. ఆయోధ్యకు రాజు అని రాసాడు. భగవత్ గీత్‌లో కృష్ణుడు అవతార పురుషుడు ఆయుగంలో సత్‌ప్రవర్తన కల్గిన మహానుభావులు అని వ్రాసారు. దేవుడు కృష్ణుడు అని వ్రాయబడలేదు.బ్రహ్మే ఆది శల్పుడుగాని సర్వాధికారైన దేవుడుకాడు. ఒక్కొక్కరు రాజులుగ యుగ పురుషులుగా ఆ యొక్క యుగములో సత్ ప్రవర్తన సత్ కీర్తి కల్గిన మహానుభావులుగా వున్నారు గాని సర్వలోక రక్షకుడు అని సర్వ పాపము నుండి పాపులను రక్షింపడానికి వచ్చిన దేవుడు అని ఎవరి గూర్చి వ్రాయబడలేదు. యేసుక్రీస్తు మాత్రమే సర్వలోక పాపము నుండి విడిపించడానికి వచ్చినటువంటి నిజమైన రక్షకుడు.

ఆయన తప్ప వేరొక దేవుడు లేదు. ఆయనే నిజమైన దేవుడ. యివన్నీ

మరుగు చేయబడియున్నవి. తత్వము జయతే శ్రీ తాయేన భగవాన్ దేవుని స్తోత్రం కల్గుగాక నన్ను గూర్చి నేను చెప్పనుకోడానికి నేను రాలేదు. మీకంటె వాక్చాతుర్యము గలవాడిని కాదు. జ్ఞానాతి శయములోగాని రాలేదు. మంచి సాక్షము చెప్పుటకై రాలేదు. నేను మానవ విలువలకు దూరమయ్యాను. సత్యాన్ని అన్వేషించసాగాను. నాలో శాంతి సమాధానాలు లేనప్పుడు నాలుగు వేదాలలో రోత్ అభిషేకతం అను అనువాదం అనే నామ ధేయమం నన్ను ఆకర్షించింది. ఆ మర్మమం ప్రభువైన యేసుక్రీస్తు వారని ఋజువు చేయాలని పరిశుద్ధాత్ముడే మీ దగ్గరకు నన్ను పంపాడు. దేవునికే స్తోత్రము కల్గుగాక. పాపము చేత ఆచరములచే శాంతి సమాధానమునకు దూరమై వెలివేయబడిన నేను తల్లిదండ్రులచే అసహ్యంపబడినను నా జీవితాన్ని రక్షించడానికి ఆ యేసుక్రీస్తు నన్ను రక్షించారు. అన్య జనులలో క్రీస్తు యింకా మర్మముగానే వున్నారు.వేదాలలో క్రీస్తు వున్నారని నేను ఋజువు చేయాలని ఆశిస్తున్నాను. ఆ నిర్ణయం తర్వాత నాకు శ్రమలు ఆరంభమయ్యాయి. అందరి చేత నేను స్వకీయుల ద్వారా ద్వేషింపబడి రైల్వేఫ్లాట్ఫారంపై పండుకున్నాను. యివన్నీ భరించడానికి వెనుకాడక ఆస్థితిలోనే ఆనేక మందిని క్రీస్తు చెంతకు నడుపుచూ ఆయన మహిమర్థమై జీవించాలని ఆకాక్షించాను. పందివలె కుక్కవలె తిరిగిన నా జీవితాన్ని మార్చిన యేసు ఈ రోజు మీకు కావాలా? క్రీస్తే నిజమైన మార్గం సత్యం జీవమని నమ్ము. ప్రభువు కృపలో నేను వివాహితుడనై సంతానంతో స్థిరపడ్డాను. అనేక ప్రాంతాలలో బహిరంగ సభలలో వేలాది లక్షలాది మంది సమక్షంలో నేను పొందిన రక్షణను, వేదాలలో నన్ను క్రీస్తును అనేకులు గ్రహించి క్రీస్తే ఏకైక దేవుడని ప్రకటిస్తూ సాగిపోతున్నాను. మీకు ఏమైనా సంశయాలుంటేన నా సెల్ ఫోనుకు సంప్రతించండి. లేదా ఇ-మెయిల్ ద్వారా నాతో పరిచయం కల్గి యుండి క్రీస్తు ప్రేమకు సాక్షలుగా జీవించాలని నా ఆకాంక్ష. “ఎంతో గొప్ప రక్షణనిచ్చి వింతైన జనముగా నేను చేసెను. హల్లెలూయా. హల్లెలూయా. హల్లెలూయా. హల్లెలూయా. యేసుప్రభుని స్తుతించుట ఎంతో ఎంతో మంచిది.

నా సెల్ నెంబరు : 984832775

# సత్యాన్ని కనుగొని క్రీస్తు అనుచరురాలిగా జీవించే ధన్యత పొందాను.

**మేరీ, తారాబాయి.**

కీర్తనలు 66:16



దేవుని యందు భయభక్తులుగలవారా, మీరందరు వచ్చి ఆలకించుడి. ఆయన నా కొరకు చేసిన కార్యములను నేను వినిపించెదను.

ప్రభువు నామములో మీకు శుభములు నాపేరు మేరి. నేను సత్యాన్వేషిగా చాల కాలము వెచ్చించాను. అట్టి పనిలో మన హిందూ దేశస్తులు అగ్రస్థానము వహిస్తారు. దైవచింతన వారిజన్మ హక్కు. అసత్యము నుండి సత్యనకు, చీకటి నుండి వెలుగనకు, చావు నింండి నిత్యజీవమునకు నడిపించు దేవా అని ప్రార్థించే అనుభవంతో ఉంటారు. కొందరు నాస్తికులుగా మిగిలారు. నా అసలు పేరు తారాబాయి. నాకు చిన్ననాటి నుండి దేవుళ్ళపై భక్తితో పూజలకై అధికాసక్తి ఉండేది. విగ్రహాలు రాయి రప్పకు బొట్లు పెట్టి అదరించే మ్రొక్కించేదానను. నేనే ప్రధమ సంతానముగా పుట్టాను.

ఒకసారి అమ్మతో మాట్లాడిన వ్యక్తి ఆంజనేయులు గొప్ప దేవుడు, పద్ధతిగా పూజిస్తే ఏది కోరితే అది జరుగుతుంది. స్నానం తర్వాత తడిబట్టలతో దేవాలయం వెళ్తూ 7 రాళ్ళ ఏరి తలపై మోస్తూ 45 ప్రదక్షణము చేసి తలపై రాయి తీసి ఒక రాయి పెట్టి దేవా, నా బరువు నీపైన నీ బరువు నా పైన అని చెప్పాలి. యీ రీతిగా 41 రోజులు చేయాలి. నేను విన్న వెంటనే ఆ రీతిగా చేయదలిచాను. ఒక క్రీస్తు భక్తురాలు నాకు కనబడి అమ్మా యిన్ని రోజులు కష్టపడి పూజ చేసావు. ఒక్కసారైనా ఆ దేవుడు నీతో మాట్లాడాడా? లేదండి. రాళ్ళతో, మట్టితో వెండి బంగారంతో ఇనుముతో ఇత్తడితో చేయబడినారు గనుక మాట్లాడారు అనుకొనేదాన్ని. అమ్మా, జీవము కల్గి మాట్లాడే దేవుడున్నాడు. నీవు మోకరించి ప్రార్థించినచో నీతో తప్పక మాట్లాడగలడు. ఆ రాత్రి నాకు జీవము గల దేవుడను కూర్చి తెలిసికోవాలని తలంచాను. "దేవా నీవు జీవము గల వాడవు గనుక మాట్లాడగలవట కదా! నాతో మాట్లాడు" అని ప్రార్థించాను. 3 రోజులు నీతిగా ప్రార్థించాను. చివరకు జవాబు

వస్తేగాని నేను మోకాళ్ళ నుండి లేవనని తెల్పాను. సవాలు చేసి ప్రార్థించాను. ప్రార్ధనలకు జవాబిచ్చే ప్రభువు నాకు ఆయన మెల్లని స్వరంతో పేరు పెట్టి పిలిచారు తారాబాయి అన్నారు. రెండవసారి కూడా పేరు పెట్టి పిలిచారు. ఈ సర్వము అంటీ చెప్పినట్లుగా యేసు ప్రభువు మాట్లాడే దేవుడేనన్ను పిలిచాడని గ్రహించాను.

గతంలో నేను మూడవ తరగతి చదివే రోజుల్లో నాకొక కల వచ్చింది. పోస్ట్‌మేన్ నాకొక ఉత్తరము తెచ్చాడు. ఎవరు వ్రాసారండీ అని అడిగాను. ఈ ఉత్తరము పరలోకం నుడి వచ్చిందన్నాడు. ఇంగ్లీషులో వ్రాయబడినందున మా నాన్న చదివి వినిపించారు. ప్రియమైన కుమారీ, నీవు భూమి పైన అనేక శ్రమలు అనుభవించి దేవుని పనిచేసినట్లయితే పరలోకంలో గొప్ప బహుమానము పొందుతావమ్మా" అని వ్రాసారు కల గుర్తుంది గానీ పరలోకం అనగా ఏమో నాకు అర్ధం కాలేదు. ఆ తర్వాత 12వ సంవత్సరంలో ఐదవ తరగతి 5 నెలలు పూర్తి అయిన రోజులో నాకు వివాహం చేసేసారు. అత్తగారు నాకంటే అధికంగా పూజలు చేసేవారు. హిందూ దేవతలాకు తాజుద్దీన్ బాబా అనే మమహద్దీయుల దేవుళ్ళను కూడ పూజించేదాన్ని.

నా భర్త సోదరి ఒక రోజు నన్ను దర్శించి నాకు కొన్ని పుస్తకాలనిచ్చింది. దానిలో గట్టి నల్లని అట్టతో సన్నటి కాగితాలలో ఎద్దు అంచున్న పుస్తకము తెరిచి చూచాను. మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తును గూర్చిన క్రొత్త నిబంధన గ్రంధము" ఆ మాటలు చదువగానే వింత అనుభూతి కల్గి నిర్మలమైన శాంతి నాలో నిలిచింది. రక్షకుడు అన్న మాట నన్ను ఆకర్షించింది. మన దేవుని పుస్తకం కాదు కదా! చదువుచున్నావెందుకు? అంటూ యింటివారు నిరుత్సాహపర్చారు. దొంగచాటుగా చదువసాగారు. అద్దము ఎదురుగా పెట్టి ఎవరైనా వస్తే కన్పించగానే పుస్తకాన్ని మూసివేసేదానను. 6 రోజులకొకసారి పుస్తకాన్ని చదివి ఏడవరోజు నా భర్త వుంటారని భయపడి మానివేసేదాన్ని. నాకు తెలియకుండానే దైవ వాక్య ప్రభావము నాలో గొప్ప మార్పును కల్గించింది. లోకాశలకు దూరమై విగ్రహారాధన సినిమాల పట్ల అయిష్టత కల్గేది. యేసు పట్ల ప్రేమ ఆసక్తి కల్గేది. యేసు పట్ల ప్రేమ ఆసక్తి కల్గేది. అర్ధరాత్రి వరకు బైబీలు చదువుట నాయింటి వారు గమనించి నా భర్తకు చాడీలు చెప్పారు. నా భర్త నన్ను నిలదీసి ప్రశ్నించి బైబీలు తీసికొని పంపు షెడ్డు పైకి విసిరేస్తారు. బైబీలును ఏమి చేసినా శాపగ్రస్తులవుతారు జాగ్రత్త అని ధైర్యంగా చెప్పాను. మెల్లగా నా బైబీలు నాకిచ్చారు.

యిది దేవుడు నా భర్తలో కల్గించిన అద్భుతమైన మార్పుగా నమ్మి దేవుని స్తుతించాను. నా యింటి వారు నన్ను అవమానం పర్చి క్రీస్తును కూడ కించపర్చుట కారంభించారు. నా పుట్టింటివారు. నాన్న అమ్మ చెల్లి తమ్ముడు క్రీస్తు గూర్చి తెలిసికొన్నవారై వెస్లి సంఘంలో బాప్తీస్మము తీసికొన్నారు. చిలకరింపు బాప్తీస్మం వల్ల వారు క్రైస్తవులయ్యారు గానీ నామకార్ధంగానే ఆరాధిస్తున్నారు. నాకు చాల ఆనందం కల్గింది. నేను చాటుగానైన బైబీలు చదువుట ప్రార్ధించుట మానలేదు.

**కలలతో దేవుడు మాట్లాడుట.**

నా కలలో దట్టమైన అడవిలో ప్రయాణము చేస్తూ చీకటిదారిలో కొంత దూరంలో రైల్వేస్టేషన్ కన్పించింది. నడువలేని నన్ను ఒక వ్యక్తి చేయిపట్టి నడిపించి స్టేషన్‌కు చేర్చారు. అతని చేతిలో ఒక ఫోటో ఉంది. “ అమ్మా యిది ఎవరి ఫోటో? అని అడిగాను. అది నా ఫోటో అన్నాను ఎదుటి ద్వారము పై అతికించిన మరొక ఫోటో చూపి అదెవరిది? అన్నాడు. నాదే అన్నాను. తలపై కిరీటము నీలిరంగు బంగారు బుట్టలు వున్న అందమైన వస్త్రాలతో నేనున్నాను. అమ్మా, ఈ లోకంలో యేసుప్రభువుని సేవిస్తూ అనేక శ్రమలు అనుభవించిన వారు పరలోకంలో ఈ రీతిగా అలంకరించ బడుదురు అని చెప్పారు. యేసును సేవించుట, అనేక శ్రమలు అనుభవించటు. పరలోకంలో అలంకరింపబడుట భావాలు నాకు తెలియలేదు. ఒకసారి హెబ్రోను వారి వార్షిక కహోలి కన్వకేషన్ జరుగుచున్నట్లు మా అమ్మద్వారా తెలియనగా బజారు పని అయి యింట్లో చెప్పి, మీటింగునకు వెళ్ళాను. విలువైన భావాలు గల పాటలు విన్పించాయి. ప్రభు యేసు నా రక్షకానొసగు కన్నులు నాకు నిరతము నేనిను చూడాలనే ఆశ ఉన్నదని తెల్పు పాటవాయిద్యాలలో శ్రావ్యంగా గాయకులు పాడుట పరలోకం యీలానే వుంటుందా? అని తలంచాను. నేనొక్కదాన్నే ముఖాన పసుపు బొట్టు తోనున్నాను.

ఆ తర్వాత రెండు నెలలకు నాకు రెండవ బిడ్డను దేవుడిచ్చాడు. దేవుని నమ్మాను గానీ రక్షణ స్థిరత లేదు. నా భర్త నన్ను పుట్టింటికి వెళ్ళమన్నారు. ప్రతిరోజు ఎవరికైనా చూస్తారేమో ప్రార్ధన బైబీలు పఠనము చేయుటకు వ్యతిరేకత తీవ్రమైంది. నన్ను పరీక్షించాలను మధ్యలో వచ్చారు. పూర్తిగా ప్రార్ధన ధ్యానంలో తులుపు తెరువలేదు.సాయంత్రం వరకు బయట వేచియున్నారట. తలుపు తీయగానే నీవు నాకు వద్దు. బైబీలు కావాలి గాని సంసారము చేయలేవు అని ఆగ్రహంతో భీభత్సం

సృష్టించారు. నన్ను చాల కొట్టి బాధించసాగారు. నాకు నొప్పి తెలియలేదు. లోపల ఎంతో శాంతి ఆనందం కల్గింది. జనులు మమ్మునలు నిందించి హింసించినపుడు మీరు ధన్యులు. లోకంలో మీకు శ్రమ కల్గును. ధైర్యము తెచ్చుకొండి అనే వాక్యాలు ఆదరించాయి.

మా తమ్ముడు నా శ్రమ గుర్తించి పరుగెత్తి మా నాన్నను పిలిచాడు. ఎందుకు కొడ్తున్నావు? తప్పు ఏమి చేసింది అని ప్రశ్నించారు. " నీ కూతురు ఎవరితోనైనా లేచిపోయినా సహిస్తానుగానీ, యేసును నమ్ముట సహించలేను" అన్నారు. నాకికఅవసరం లేదు. యేసు ప్రభువుని వదలితేనే నా దగ్గరకు రావాలని తెల్పాడు. 19వ యేట నా భర్త నన్ను వదిలి వెళ్ళిపోయారు. అది 1964 వ సంవత్సరము నుండి పుట్టింటిలోనె వున్నాను. నాతో ప్రభువు వున్నారనే ధైర్యముతో నెమ్మదితోనున్నాను. రెండు సంవత్సరాలు యిల్లు కదలలేదు కానీ 1966 లో ధైర్యం తెచ్చుకొని హెబ్రోనుకు వెళ్ళేదాన్ని. ఒక ఆదివారం ప్రభువు నాకు రక్షణ స్థిరతకై నా సిద్ధపాటు నిచ్చారు. 1966, 11వ నెం 13వ తేది ప్రసంగ సారాంభము ప్రకటన 20 అధ్యాయములో పరలోక దర్శన బంగారు వీధులు కన్పించిన అద్భుత అనుబంధం క్రీస్తు రక్తంతో కడుగబడితేనే  అన్నారు.

నాలో పశ్చాత్తాపం చెలరేగి చాల దుఃఖంతో ఏడుస్తూ ఒక సేవకుని చేరి నేను వేషధారిణిగా క్రీస్తునునమ్మాను. నాకు రక్షణ కావాలని అడిగాను. ఆయన ప్రార్థించారు. నేను కూడా బాగా ప్రార్థించి లేవగానే పరమానందం శాంతి నాలో చేరింది. ఆ తర్వాత దేవుని సన్నిధిలో ప్రార్థిస్తూ బాప్తీస్మంకైనీ చిత్తము నాకు బోధించండి అని ప్రార్థించాను. ఆదివారము చర్చిలో బాప్తీస్మము లేవన్నారు. భక్తసింగుగారి చేతిని నాతలపై నుండి ప్రార్థించే భాగ్యం కోసం కనిపెట్టాను. ప్రభూ, నీనేమి నేర్చుకోవాలో బోధించండి. ఆ తర్వాత ప్లాక్ అనే దైవజనుడు నాకొసం ప్రార్థించి యెషయాలోని 43వ అధ్యాయము మొదటి రెండు వచనాలు మరికొన్ని వాగ్దానాలు నా కోసం వివరించారు. తెరువబడిన ఆకాశమును దయచేయుమనియు, ఆయన సేవకై బలమైన పాత్రగా ఉపయోగించుకోమన్నారు. బైబీలులో అనేక మర్మాలు నాకు ప్రభువు బోధించే అనుగ్రహం కొరక ప్రార్థించారు. ఆ క్షణం నుండి గొప్ప ఉజ్జీవంతో నా గుండె రగలిపోగా ఆనందంతో పాటలు పాడుకుంటూ స్తుతిస్తూ ఆరాధిస్తు కాలాన్ని గడిపేదాన్ని. నాకిష్టమైన పాట జైజైయేసు రాజుకి జైజై, రాజాధి రాజా నీకే జైజై. దానిలో ఒక వచనము

నాకొరకై వ్రాసారని ఆనందించాను. “మంటిపురుగనైన నన్ను మంటి నుండి మింట చేర్చిన మహా ప్రభుండానీకై జైజై.

యెషయా 43:1,2

“నేను నిన్ను విమోచించియున్నాను. భయపడకుము. పేరు పెట్టి నిన్ను పిలిచి యున్నాను. నీవు నా సొత్తు, నాకు చాల ధైర్యము కల్గింది. నాకు చదువురాదని బాధ కల్గి ప్రార్థించినా మరొకసారి వాక్యం ద్వారా మాట్లాడారు.

“ నీ నోట నా మాటలుంచి నా చేతి నీడలో నిన్ను కప్పియున్నాను”. నేను సేవ చేయుటకు భయపడగా మరలా వాక్యం ద్వారా నన్ను బలపర్చి ధైర్యపర్చారు.

యెషయా 49:15,16

“నేను నిన్ను మరువను, అరచేతుల మీదనే నిన్ను చెక్కియున్నాను”. నా భర్త నన్ను విడిచి పెట్టినండుదన యవ్వనంలో నున్నందున నాకు చెడ్డపేరు వస్తుందనే భయంతో బయటకు ఎక్కడికీ వెళ్ళే సాహసించలేదు. ఆ రోజుల్లో దేవుడు నా పరిస్థితి ఒంటరితనాన్ని గుర్తించి ఒక భక్తుని ప్రభువే పంపిచారు. అది ఒక ద్వారా ఒక దైవజనుడు వచ్చి కీర్తనలు 43, 45వ కీర్తన నీకిస్తున్నాడు. 45 అధ్యాయములో 10వ వచనము ప్రాముఖ్యమైనదని వ్రేలుతో చూపించాడు.

కీర్తన 45:10

కుమారీ, ఆలకించి ఆలోచించి చదివుము. నీ స్వజనమునునీ తండ్రి యింటిని మరువుము. ఆ తర్వాత ఒక రోజు అమ్మనేను బజారులో నుండగా కుష్ట రోగులు గొంతెత్తి చాలా బిగ్గరగా రక్షణ గీతాలు సువార్త బోధించుట పాటలు పాడుట విన్నాను. వీరికి ఆరోగ్యం లేదు, చదువు లేదు. నాకెంతో ఆరోగ్య మున్ననూ సేవ చేయలేకపోతున్నాను. ప్రభువా నీ పిలులపుకు లోబడి నిన్ను సేవిస్తాను అని ప్రార్థించాను. ధైర్యం తెచ్చుకొని నాన్నతో చెప్పాను. ప్రభువు నన్ను తన సేవకై పిలుస్తున్నాడు. మా నాన్నకు చాల కోపం వచ్చింది. భర్త దగ్గర లేక పుట్టింటికి వచ్చి బజారు కెక్కి సేవ చేయగలవా. నాకెంతో పరువు తక్కువ కాగలదు. నోరుమూసికో అని నిరుత్సాహపర్చారు. ప్రభువా నేను సేవ చేయుట నీ సంకల్పమయినపుడు మీరే మా నాన్నతో మాట్లాడండి దేవా అని భారంతో ప్రార్థించాను. ఏది అడిగినా జవాబిచ్చే ప్రభువు నాకు వెంటనే చూపించాడు. ఆ తరువాత మా నాన్నగారు 200 రూపాయలు ఖర్చు చేసి కొన్ని వేల

కరపత్రాలు కొనుక్కొని వచ్చి నాకిచ్చి "అమ్మా, గతరాత్రి ప్రభువు నన్ను గద్దించారు. నీ సేవకు ఆటంకము చేయను. అవసరానికి 200 రూపాయలు ఉంచుకో. ప్రయాణానికి అవసరము ప్రభువు నిన్ను పంపేటోటుకు నీవు వెళ్ళవచ్చును" అన్నారు. బైబిలులో వాక్యాల ద్వారా మాట్టాడారు. యిర్మియా 22:18,18

ఉద్యోగ తలంపును పాతిపెట్టి పౌలు డేరాలు కుట్టి సేవ చేసినట్లు కుట్టుమిషన్ కొరకు ప్రార్ధించుకున్నాను. ప్రభువు కృపలో కుట్టుమిషను లభించింది. ప్రభువే నాకు కుట్టుమిషను దయ చేసాడు. "ప్రభువా, నేను మా నాన్నకు భారం కాకుండా ఏ స్థలంలో ఉండి బ్రతకాలో బోధించండి. నీ చిత్తం నా పట్ల నెరవేర్చుండని ప్రార్ధించాను. ప్రతి ఆశను నెకవేర్చగలడని దృఢంగా నమ్మాను. ఒక రాత్రి కలలో జాతర, తిరు నాళ్ళు జరిగే స్థలాన్ని చూపించిన ప్రభువు నన్ను ఆస్థలంలో సేవకై సిద్దపర్చినట్లు గ్రహించాను. ఉదయాన్నే కొన్ని కరపత్రాలు చేతపట్టుకొని జాతర స్థలానికి వెళ్ళగా 10 వేలమంది జానాలను చూచాను. వారికి ఏ రీతిగా సువార్త అందజేయాలో తెలియక ఒక పాట పాడగా జనాలు గుంపులుగా చేరారు. వెంటనే క్రీస్తు సువార్త బోధించాను. ఒక పెద్ద వయస్సున్న వ్యక్తి నన్ను చేరి మా వూరు వచ్చి సువార్త చెప్పమ్మా అని అడిగారు. నేను ఆ ఊరు వెళ్ళి సువార్త చెప్పాను. దేవుడు ఆ వూరిలో సేవ సిద్ధపర్చాడని నమ్మి ఆ ఊరికి నా కుట్టుమిషను తీసికొని చేరాను.

ప్రతిరోజు 2లేక 3గంటలు ప్రార్ధించే అలవాటుంది. ఒకరోజు ప్రభువు స్వరంతో తారాబాయి నీవు వీరారెడ్డి పల్లకి వెళ్ళాలి అని చెప్పారు. ఆ ఊరు పేరు వినలేదు. నన్ను చేర్చుకున్న పెద్దాయనను అడిగాను. అమ్మా, అది క్రైస్తవులను ఆ ఊరిలో సువార్తకు రానివ్వని స్థలము. నీకుసాధ్యమన్నాడు. ప్రభువు రెండవసారి స్వరంతో అదే సందేశాన్నిచ్చారు. ప్రభువు స్వయంగా మాట్లాడితే వెళ్ళేది కదా! అని అన్నారు. మూడవసారి ప్రభువు "అమ్మా నీవు వెళ్ళాలి. భయపడవద్దు నేను నీతో ఉన్నాను" అన్నారు. బస్సు సౌకర్యము లేనందున ఎద్దుల బండిలో నున్న పెద్దాయన వీరారెడ్డిపాలెం పంపారు. దారిలో ప్రార్ధిస్తూనె వున్నాను. ఆ బండి వాడు నన్ను చూచి అదే వీరారెడ్డిపాలెం అని తెల్పాడు. అంతో ఒక గొల్లవాడు మందలను కాచుకొంటూ నన్ను చూచి ఎవరి కోసం వస్తున్నారన్నాడు. క్రీస్తు సువార్త కోసం వచ్చాననగా పటేలు గారు సువార్త తిన్నగా ఒక చిన్న క్రొత్త యింటిలో నన్నుంచి, ఆ తర్వాత పటేలు యింటికి తీసుకొని వెళ్ళారు.

ఆయన లేకపోయినా సాదరంగా ఆయన భార్య “అమ్మగారూ రండి అని టీ యిచ్చి ఆదరించింది. ఆ యింటిలో 30 మందికి సువార్తకై ఆసక్తి చూపారు. పాటలు పాడి ప్రార్థించి సువార్త చెప్పగా మొదటి రోజే 22 మంది రక్షింపబడుట దేవుని కృప వారింటిలోనే భోజనము చేసాను. ఒంటరినైన నన్ను ప్రభువు తన కృపతో ఆత్మల జాలరిగా నన్ను చేసినందుకై మనస్సారా ఆరాధించాను. నేను తరువాత రోజు భోజనానికై నావద్ద వంటపాత్రలు, సరుకులనేవి ఏమీలేవని తెలుసు. ప్రార్థించాను. అదే సమయంలో ఒక పనివాడు ఒక లాంతరు కొన్ని అవసరమైన వస్తువులన్నీ నాకు పంపిన యింటి యాజమాని పేరు చెప్పారు. ప్రభుని హస్తం నా అవసరాలన్నీ సమకూర్చునని అద్భుతంగా ఏలియాకు కాకులతో ఆహారం పంపాడని నమ్మాను. ఆ ఊరిలో బట్టలు కుట్టువారు లేనందున నా కుట్ట మిషన్ వాడి నా ఖర్చులకు సంపాదించుకొనగల్గాను. పగలంతా కుట్టి, రాత్రివేళ సువార్త ప్రకటించేదానను. కొన్ని సార్లు సమీప గ్రామాలకు వెళ్ళి సువార్త చెప్పేదానను. ప్రభువు పేరు చెప్పిన గ్రామము వీరారెడ్డిపాలెంలోను చుట్టు పట్ల గ్రామాలలో సేవ జరిగింది. ఆ ప్రాంతంలో ప్రప్రథమంగా వాక్యాన్ని విన్నారు. గనుక ప్రతివారినోట పశువుల కాపరుల నోట మిగిలిన గ్రామస్తులందరి నోట యేసు మాటలు పాటలు విన్పించేవి. కాని కొందరి ద్వారా శ్రమలు ఎదుర్కొవలసి వచ్చింది. కావున ప్రభు సేవలో శ్రమలు లేనిచో బహుమానం లేదని తెలిసింది. నేను సంతోషంతో శ్రమలు అనుభవించుటకును ఆయన శక్తిని కృపను కళ్ళారా చూడగల్గుతున్నాను. ఆ తర్వాత అమ్మను ఇద్దరి కుమార్తెలను హైదరాబాద్ నుండి వీరారెడ్డిపాలెంకు రప్పించుకున్నాను. యింట్లో ఆహార పదార్థాలు లేక పిండి కలిపి గంజి తయారు చేసి పిల్లల కిచ్చి బాధతో ప్రార్థించాను. “ప్రభువా ఈ బాధలు చూడలేను. నా భర్త దగ్గరకు వెళ్ళిపోతాను” అని అడిగాను. “ అమ్మా, నేను నీకొరకెన్నో శ్రమలను అనుభవించాను. నా కొరకు ఈ చిన్న శ్రమను అనుభవించలేవా? అని ప్రశ్నించిన స్వరం విన్నాను. పశ్చాత్తప పడి పొరపాటు ఒప్పుకొని తిరిగి ప్రార్థించాను. అంతలో రెడ్డిగారి భార్య తలపై గంపలో భోజనం తెచ్చింది.

ఆ రాత్రి కలలో ఒక దైవజనుడు కన్పించి “నాబిడ్డ ఆకలితో వుంటే నీవు హాయిగా తిని పడుకుంటావా? బియ్యంతో పాటు కావలసిన వస్తువులను తీసికొని వెళ్లు” అని చెప్పగా తెచ్చానమ్మా అని చెప్పింది. అన్ని అవసరాలు తీర్చే ప్రభువు మనకున్నారని స్తుతించాను. ప్రభుని మీరు దైవ హస్తముతో ఆయన కృప ద్వారా

నడిపిస్తున్నాను. ఒకసారి గ్రామములో రెడ్డిగారు ఎన్నో ప్రశ్నల వర్షం కురిపించారు. నేను ఎన్న రీతులుగ సమాధానం చెప్పిననూ రక్షణ స్థిరత కలుగలేదు. ఒక చివరి ప్రశ్న అడగనా అన్నారు. సరేనని ప్రార్ధించి ధైర్యంగా నిలిచాను. చింతచెట్టుకు మామిడి పండు పండుతుందా? మీ చెంత చెట్టును నరికి మామడి చెట్టు వేయండి అన్నాను. హిందువునిగా నుండి క్రైస్తవునిగా మారుట ఎట్లు అని ఆయన ఆలోచించారు. పాపి జీవితానికి మరణించి, క్రీస్తు నందు నూతనమైన మామిడి మొక్కగా నాటబడాలి. ఆయనకు పరిశుద్ధాత్మ ఒప్పుదల కల్గించగా మారు మనస్సుతో హెబ్రోనులో బైబీలు కొని చదువుకొని క్రీస్తులో మంచి విశ్వాసిగా మారాడు. మరొకసారి అడవి మార్గంలో ఒంటరిగా ప్రయాణించవలసి వచ్చింది.

ముగ్గురు యావ్వనస్తులు నన్ను వెంబడించుట గమనించి ప్రార్థించాను. వెంటనే వెనుదిరిగారు. మరొకసారి ఒక వ్యక్తి నన్ను తేరి చూస్తుండగా కోపం వచ్చింది. అక్కా మీరు మేరీ కదా! జాతరలో కరపత్రాల ద్వారా రక్షణ పొందాను. మా యింటి వారు ఆటంకం చేస్తున్నారు. ప్రార్థించడంని అడిగారు. అతనికి వాక్య ద్వారా ధైర్యం చెప్పాను. ప్రభువీ రీతిగా నన్ను వాడుకొనుటను బట్టి స్తుతించాను. హెబ్రోను నుండి ఒక సేవకు భర్త స్త్రీలను పంపగా నా ద్వారా రక్షింపబడు 28 మందికి మే నెలో బాప్తీస్మము యిప్పించాను. వారిలో అమ్మ తమ్ముడు చెల్లి ఉన్నారు. నాన్న యిద్దరు తమ్ముళ్లు కొసం మేమే ప్రార్థించాము. మా అత్తగారు నాభర్తతో నా గూర్చి హేళనగా మాట్లాడి నీ భార్య ఊళ్ళు తిరిగి వంశానికి  కళంకం తెస్తుందని తూలనాడారు.

నా భర్త అన్నం పట్టుకొని ప్రమాణం చేసి ఆమె గూర్చి చెడును తలిస్తే పాపంతో పడతారని చెప్పారు. ప్రభువే నా గూర్చి మంచి మాటలాడించారు. హల్లెలూయా. మా బంధువు బావగారు ఒకరు నన్ను పరీక్షించాలని మా ఊరు చేరారు. ఆ రోజు నేనే వాక్యం బోధనలోను నా వాక్యము ప్రభువు ఆత్మతో నిండినందున ఆయన మారు మనస్సు పొంది పశ్చాత్తాపంతో క్షమాపణ కోరాడు. మా అత్తగారు బావగారిని నిందించి నీవు కూడ ఆదే దేవుడికి బానిసయ్యావా అన్నారు. నీ కూతురు హిందువు తారబాయిని మా కప్పగించాలని అత్తగారు సవాలుచేసారు. మానాన్న నా పిల్లలను అమ్మను తీసికొని వెళ్ళిపోయారు. మా అత్త బంధువులు 100 మందితో పంచాయితీ పెట్టారు. బొట్టుతో తారాబాయి అప్పగించాలన్నారు. నేను సరే అన్నాను. తెలిసి అత్తగారింటికి వచ్చాను. బొట్టు పెట్టుకోలేదు.

ద్వితి 5:7,8,10

నేను రోషము గల దేవుడను. వేటికి నమస్కరించరాదు అని వాక్యం తెల్పింది. ద్వితి20:1-4 నీకు తోడై యెహోను రక్షించువాడను నేను అన్నారు. యిల్లుండగా ఉగాది పూజలు చేయలని బావగారు పట్టుపట్టారు. యేసును నిందించారు. పంచాయితీ మారలా పెట్టారు. ప్రభువు పగతీర్చుట నా పని. మౌనంగా ఉండు అన్నారు. నన్ను కత్తితో నరికినా యేసును వదలనని ధైర్యంగా చెప్పాను. పరలోకం నాకు కావాలన్నాను. యింత స్థిరమైన బోధ ఎవరు చెప్పారమ్మా అన్నాడు. కాపలిగా ఒక స్త్రీని నుంచారు. నా భర్త చాల మంచివాడు. వారి అన్న మా అత్త భాధంచారు. చాతినొప్పి అని వంకతో హైదరాబాద్ హెబ్రోను వెళ్ళాను.

యెషయా 54:17

నాకు విరోధముగా రూపింపబడిన ఏ ఆయుదం వర్ధిల్లదు అని మాట్లాడారు. ఆహారం మానివేసారు. నా భర్త డబ్బు నాకిచ్చి క్రీస్తును వదలమన్నారు. నేను ఒంటరినయ్యాను. గుండె జబ్బు వచ్చింది. కవాటాలు చెడిపోయాయి.

కీర్తన 1:47:3

గుండె చేజారిన వారిని బాగుచేయువాడు అనే మాట వచ్చింది. నాకు సృహ తప్పిన సమయంలో వచ్చింది. తెల్లని వస్త్రాల వ్యక్తి నా నన్ను తడిగుడ్డతో తుడిచాడు. కాస్త నెమ్మది పొందాను. ఆ తర్వాత రొమ్ము కేన్సరు వచ్చింది. నా ప్రభువు పొరపాటు చేయరు. ప్రార్ధించగా 38 సంవత్సరం బేతస్తకు నీటి వద్ద వ్యక్తి బాగు చేయలేదా. 3 సంవత్సరాలలో విసిగిపోయావా అన్నారు. నన్ను సంపూర్ణంగా రక్షించారు. నా భర్త నా విశ్వాసం ప్రార్ధనను బట్టి క్రీస్తునే నమ్మారు. 1977 అక్టోబరు 28 మరణించారు. నన్ను దూషించిన వారంతా క్రీస్తును రక్షకునిగా అంగీకరించి నన్ను క్షమాపణ కొరారు.

కీర్తన 106:2

ఆయన పరాక్రమ కార్యాలు ఎవరు వర్ధింపగలరు? ఒంటరి జీవితంలో నా ప్రభవు లేచి నా తండ్రిగా సంరక్షకునిగా నిలిచి కాపాడిన ప్రేమా నా హృదయంలో స్తుతి చెల్లిస్తాను.

ప్రియ నేస్తామా... నీకొసం నా కోసం క్రీస్తు పరలోక మహిమ విడచి

యవ్వనంలో ముళ్ళకిరీటం ధరించారు. ఆఖ్నరు బొట్టు వరకు రక్తం చిందించ శ్రమపడ్డారు. ఆ పరామత్ముడు మరణం చూడలేక భూమి వణికింది. బండలు బ్రద్దలయ్యాయి. సూర్యుడు అదృశ్యుడయ్యాడు. చీకటి కమ్మింది. నీ కొరకు నా కొరకు మరణం జయించలేదు మీ హృదయాల్లో జీవిచాలని హృదయం అనే తలపు తడ్తున్నారు. ఆ ప్రేమ నిర్లక్ష్యం చేయకు. ఆయన చేర్చుకో. నీవింకా క్షమాపణ కోరి చేర్చుకోగల్గితే నిన్ను ఆరక్తంలో కడిగి పరలోక వారసునిగా చేయునునమ్ముకో.

రోమా 6:23

పాపం వల్ల వచ్చు జీతం మరణం. అయితే దేవుని కృపావరం మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవం. రమ్ము, తరుణమిదే ప్రభువు నిన్ను పిలుచుచున్నాడు సోదరా నిత్యజీవం పొందుము. సోదరీ యేసుని చేరు.

## నా ప్రభువు చరిత్ర సృష్టించారు విశ్వాసిగా నన్ను మార్చారు.

**రామచంద్రన్ గాంధి.**
**డాక్టర్. టి.ఇ. కోషి.**

అపో : 1:18



"భూదింగతముల వరకు సాక్షులై యుందురు".

నా జీవీతంలో గొప్ప ప్రతిభ గల లాయరుగా ప్రపంచమంతా పర్యటించు ప్రముఖునిగా వుండాదలచాను. నా గమ్యం మారింది. ఇండియాలో మురికిగా దుమ్ము కూడిన పేద ప్రజలమధ్య సంచరిస్తూ గడిపేస్తున్నాను. నేను, గతంలో ఐదు విశ్వవిద్యాలయాలో డిగ్రీలు పొందాను. వాషింగ్టన్, డి.సి. ఆమెరికాలో జర్నలిస్టుగా, వైట్‌హౌస్‌లో ప్రెసిడెంటు లిండన్ జాన్‌సన్ గారి వద్ద ప్రముక ఉద్యోగిగా ఉండేవాడిని. నన్ను భక్తిలో ప్రభావింత చేసి నన్ను నడిపించిన మార్గదర్శి ప్రముఖ దైవజనుడు భక్త సింగనూరు నాతో మాట్టాడుచూ, ఈ లోకంలో దేవుడు నిర్మించిన సంఘమునేనని గుర్తించవా? నేవే చరిత్ర సృష్టించగలవు వేరే చరిత్ర వ్రాయి పనిఎందుకు? నీ విలువైన జీవితాన్ని ప్రముఖలైనవారి గొప్పవారి

కొరకు వెచ్చించే బదులుగా, విజయముగలవారు, అవసరములో నున్నవారు, నీకు వారసులు లేనిచో నీవు విజేతగా జీవస్తూ వారి కొరకై సమయాన్ని వినియోగించలేవా? యీ ప్రశ్న నన్ను చాలా వేధించేది. దేవుని చిత్తంలో నా జీవిత ప్రణాళికను తెలిసికోవాలనే ఆలోచన కల్గింది.

దేవుని అనుచరునిగా జీవించాలిన నిర్ణయించుకొని ఇంగ్లాండులో వేదాంత విద్య నభ్యసించాలని బైబీలు కాలేజీలో చేరాను. నేను విద్యాభ్యాస సమయంలో తోటి విశ్వాసులతో ఆక్స్‌ఫర్డ్ మరియు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాల్లో ప్రసంగించే తరుణాలు లభించాయి. ఒకసారి నా ప్రసంగాలలో క్రీస్తు తెలియనివారికి, క్రీస్తులోగల ప్రత్యేకత, వేదాంత భావాలు చెప్పవలసి వచ్చింది. దీనికై ప్రముఖుల గూర్చి నేన్చుకోవలసివచ్చింది. సోక్రటీసు, అరిస్టాటిల్, ప్లాటో గూర్చి చదివాను. 12 పేజీల ముందుగా ఒంటరిగా మోకరించి ప్రార్థించు సమయాన వింత అనుభవం కల్గింది. ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. నీవు సిద్దపర్చుకున్న ప్రసంగ కాగితాలన్నీ చెత్తబుట్టలో త్రోసివేసెయి. ప్రభువా, నేను దేని గురించి మాట్టాడగలను? “నా కుమారుడా నాతో నీ అనుభవాలన్నీ సాక్షము చెప్పాలి” అని ప్రభువు సూటిగా తెల్పారు. ప్రభువా, నేను నా బాల్యంలో 10 సంవత్సరాల వయస్సులోనె నిన్ను నమ్మాను. నేను హంతకుడినిగానీ త్రాగుబోతును కాదు. నేను చెప్పవలసిన స్థలంలో గొప్ప జ్ఞానము గల విద్యార్థులున్నారు. కల్పనా కథలను చెపుట కుదరదుకదా! అని జవాబిచ్చాను. నాకు చాల భారమైన క్లిష్టమైన పనిని అప్పగిస్తున్నారు ప్రభువా అని తెల్పాను. నా విశ్వాసానికి, నా గర్వము అతిశయానికి తీవ్ర పోరాటము ఎదుర్కొన్నాను. ఉదయాన్నె లెక్చరు హాలు చేరగా నన్ను స్పీకరుగా పరిచయం మగిసింది. అందరి ముందు గంభీరంగా నిలిచాను. చివరకు నేను నా సాక్షము చెప్పదలిచాను, ప్రభువు అదే చెప్పమన్నారు. ఫిలాసపీ అంశము కాదని చెప్పగానే అందరిలో కలవరము కల్గింది. నా మనస్సులో తలంచిన నన్నెపుడూ స్పీకరుగా ఆహ్వానించలేరని తలంచాను. ఏమని ఆరంభించాలో ఆలోచించాను. చిన్నగా ప్రార్థించాను. “ప్రభువా, నేనేమి మాట్లాడాలి? క్రీస్తు రక్షకుడా, సర్వశక్తి గల ప్రభువా, సర్వసమృద్ధి నందించువాడా, నా బలమైన క్రీస్తూ, నా అవసరాలు తీర్చు ప్రభువా, భద్రత నిచ్చువాడా, త్వరలో రానై యున్న రక్షకుడా, అని తలంచాను. ఈ తలంపులన్నీ వివరంగా క్రీస్తే నా నిజరక్షకుడని వినయంతో తెల్పి మౌనంగా తలవంచి కూర్చున్నాను. అద్భుతంగా శ్రోతలు నా మాటకు నిశ్చేష్టులై నిలిచారు.

చప్పట్లు అభినందనలతో మారు మ్రోగాయి. ఆ మీటింగనకు అధిపత్యము వహించిన అధికారి నన్ను సమీపించి మంచిది కోషీగారు, ముమ్మలను చాల ఉత్తేజపర్చు సందేశ మిచ్చినందుకు వందనాలయండి” ఎవరైనా ఏవైనా సందేహాలుంటే కోషీగార్ని సంప్రదింగలరని తెల్పాడు. అందరూ లైనులో నన్ను సమీపించి తగినరీతిగా ప్రశ్నించి అభినందించి, మరొక పర్యాయము మంచి విషయాలు ఈ రీతిగా బోధించాలదని ఆహ్వానిస్తూ నన్ను ప్రోత్సహించారు. కన్నీటితో దేవుని స్తుతించాను.

శ్రోతలలో ఒక వ్యక్తి ఇండియా వాస్తవ్యుడు నా కోసం కనిపెట్టి నిలిచాడు. నన్ను సమీపించుటకు అరగంట పట్టింది. నన్ను అప్యాయంగా పలుకరిస్తూ కరచాలనము చేసి “అయ్యా, మీ అనుభవాలు తెల్పినందుకు కృతజ్ఞతలు. నేను యేసును గూర్చి తెలిసి కోవాలని ఆశించి చర్చికి వెళ్ళేవాడిని. దేవుని గూర్చిన వాస్తవాలకు దూరంగా నున్న సమాచారము మాత్రమే విన్నాను. అందరికీ మీ మాటలు నచ్చినవో లేదో నాకు తెలియదు. నాకు చాల నచ్చాయి అని అభినందించాడు. నాకెంతో సంతోషము కల్గింది. మీరు చెప్పగలరా అని అడిగాను. వెంటనె రామచంద్రన్ అని తెల్పాడు. నా చివరి పేరు చెప్పుటకు సిగ్గుపడుచున్నాను. నా పూర్తి పేరు రామచంద్రన్ గాంది. మీరు మహాత్మా గాంధి గారి మనమడా? అని ప్రశ్నించాడు.

మీరు ఆశ్చర్యం కల్గిస్తుందని నాకు తెలుసు అన్నాడు. నానోట మాట రాలేదు. తిరిగి కలిసికుందామని విడ్కోలు చెప్పి తిరిగి నా రూముకు తిరిగి రావడానికి నీలిరంగు కళ్ళుగల ఇంగ్లీషు వ్యక్తి సహాయపడ్డారు. ఆ రాత్రి వర్షం కురిస్తూ ఉంది. ఆ వ్యక్తి ఏడ్చుట గమనించాను. ఆ ప్రత్యేక మిటింగునకు సెక్రటరీగా నున్న ఇంగ్లీషు వ్యక్తి నాతో మాట్లాడుతూ, “కోషీగారు, మీరు చెప్పిన సందేశము నాకొరకే. నేను రక్షింపబడి వెనుకబడ్డాను. నీ సందేశము నన్ను సవాలు చేసింది. ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్‌వారు నన్ను 3నెలలు వారితో నుండి ప్రసగించమని ఆహ్వానించారు. నిజమైన క్రీస్తు శిష్యుడిగా నుంటే, ఆయన పని ఆయన చెప్పిన రీతిగా చేయుటకు సర్వవేళలా సిద్దపడివుండాలి. ఆయన ఎక్కడికి పంపితే అక్కడికి వెళ్ళాలి. ఆయన ఏమి చెప్పిను వినిలోబడాలి. మన విశ్వాసాన్ని ఎపుడు ఎక్కడ చెపుటకైనను సంసిద్ధంగా వుండాలి. దేవుడు మనకిచ్చిన అనుబవాల్ని వినుటకు దేవుడు వ్యక్తులను సిద్దపరిచి వుంచుతారు. నన్ను ఒక గొప్ప లాయరుగా చదువునిచ్చి, జర్నలిస్టుగా గొప్ప ఉద్యోగానిచ్చారు. కాని ఎన్నో వేల మైళు ్ళ ఇండియా నుండి దూరంగా ఇంగ్లాండులో గాంధి గారి మనమడితో నా సాక్షాన్ని

విశ్వవిద్యాలయాలని నన్ను నా సాక్షం చెప్పుటకు ప్రభువు పంపారు. దేవుడు అవాజ్య ప్రేమగల అద్భుత దేవుడు. ఆయన వింత కార్యాలు జరిగిస్తారు. మనకంగా తెలుసునని ఎదురిస్తున్నామా? ఒక రోజు ఢిల్లీలో నుండగా డాక్టరు గాంధిగారికి ఫోను చేశాను. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో కలసి మాట్లాడానని జ్ఞాపకం చేసాను. నేను కోషిని సాక్షము చెప్పానన్నాను. అప్పటికి 13 సంవత్సరాల వ్యవధి తర్వాత మాట్లాడగా “అయ్యా, మీరు కోషి గారేనా? క్రీస్తు ప్రత్యేకత, ఆయనతో  మీ స్వయానుభవాన్ని తెల్పారు. జౌనా? అన ప్రశ్నించారు. నేనీలా మర్చిపోగలను? మా యింటికి భోజనానికి రాగలరా? అని ఆహ్వానించారు. మేము రెస్టారెంటులో భోజనం చేసాము. మనకు స్వరాజ్యాన్ని తెచ్చిపెట్టిన భారత జాతిపిత మనవడు రామక్రిష్ణన్ గాంధిగారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన రీతి నన్ను ఆశ్చర్యపర్చింది. గతంలో భక్తసింగుగారు నాకిచ్చిన సలహాను బట్టి నా ఉద్యోగ ధర్మము కన్నను క్రీస్తులో నా రక్షణ అనుభవం తెల్పుట. శ్రేష్టమైన పనిగా  హెచ్చరించారు.

క్రీస్తు ఆ ముందు రాత్రి నేను సిద్ధ పడిన సందేశాన్ని క్రీస్తు ప్రత్యేకత, ఆయనతో నా అనుభవం చెప్పమన్నారు. నా సాక్షమును బట్టి కొందరి జీవితాలు క్రీస్తును విశ్వసించిన విధము నన్ను ఆశ్చర్యపర్చింది. నేను ఆ తర్వాత వివాహము చేసికొని న్యూయార్కు సిరక్యూస్ ప్రాంతంలో క్రీస్తు కొరకు సంపూర్ణమైన సువార్తికునిగా స్థిరపడ్డాను. ఒక సంఘము స్థాపించాను. అంతర్జాతీయంగా స్నేహపాత్రులైన సభ్యులతో సువార్త సేవను అమెరికాలో అంతర్జాయంగా విద్యార్థుల మధ్య ప్రపంచవ్యాప్తంగా మంచి పరిచర్యను కొనసాగిస్తున్నాను. నా పాస్‌పోర్ట్ నిండా వివిధదేశాలు సంచరించిన ముద్రలను బట్టి ఆయా దేశాలు సంచరిస్తూ సేవ చేసాను. యీ సేవంతా ప్రభువు మహిమార్థమే కొనసాగించాను. నా మహిమ నా పేరులేని రీతిగా తగ్గింపుతో సేవ చేయగల్గాను. ప్రతి సంవత్సరమూ మా విశ్వవిద్యాలయములో 8 నెలలుగా నా భార్య ఇందిర నేను మరికొందరు విశ్వాస బృందముతో కలసి అన్ని సంస్కృతుల విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా స్నేహితులను సమకూర్చి వారిలో భక్తి భావాలు స్నేహభావాలను పెంపొందిస్తున్నాము.

స్నేహితులకు మధ్యాహ్న భోజనాలు సమకూర్చగల్గుచున్నాము.  ఇంగ్లీషులో సంభాషించు వెళకువలను నేర్పించుచున్నాము. వారిని పిక్‌నిక్ ద్వారా ఆహ్వానాలందించి స్నేహాన్ని పెంపొందింస్తున్నాము. అన్నిటికన్నా మిన్నగా క్రీస్తు ప్రేమలో ఔన్నత్యాన్ని

వివరించి చెప్పుచున్నారు. క్రీస్తు వలె ప్రేమించుటెట్లు? అనే అనుభవాల్ని సాక్షమిస్తూన్నాము. ప్రతి వ్యక్తిని క్రీస్తు ప్రేమలో సమర్ధులనుగా ఒక్కొక్కరిని తీర్చిదిద్ధి వారు వ్యక్తి గల సువార్త నందిస్తూ సాక్షమిచ్చు అవకాశాలు కల్గిస్తూ వారి స్వకీయులకు, స్నేహితులకు సమాజానికి వారిని పంపుచున్నాము. నేను నా తోటి విశ్వాసులు 3 లేక 4 నెలలు ప్రపంచమంతా పర్యటించి అనేకమంది దర్శించి వారి సమస్యలకు జవాబులు తెల్పుచూ గొప్ప సత్యాలు ప్రసంగిస్తూ సంచరిస్తున్నాము. పరలోకానికి వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించి శిష్యులుగా చేయమని తెల్పిన క్రీస్తు సందేశాన్ని పాటిస్తున్నాము. వారిని గొప్ప లీడర్స్‌గా ప్రసంగీకులనుగా తర్ఫీదునిస్తూ క్రీస్తు సేవలో ఉపకారులుగా జీవిస్తూ సాక్షులుగా నున్నారు. "అందరి యెడల ప్రేమ చూపెదం, యేసు చెంతకు పిలిచెదము.మన యేసు ప్రభువు శీఘ్రముగావచ్చును. అతి వేగముగ సేవ చేతుము".

## నేను నమ్మిన క్రీస్తు శత్రువు బలమంతటి మీద అధికారమిచ్చి విజేతగా నిలిపారు.

**దయానా, హైదరాబాద్.**

లూకా 10:19



"శత్రువు బలమంతటి మీద మీకు అధికారమిచ్చియున్నాను".

ప్రభువు నామమునకు కృతజ్ఞత స్తుతి కలుగునట్లు సదా కోరుకుంటాను. గతంలో నేను నామకార్థ క్రైస్తవురాలిగా జీవిచాను. నాకు ఒక చెల్లి తమ్ముడున్నారు. మా నాన్నగారు ఒక గవర్నమెంటు ఉద్యోగిగా రిటైర్ అయ్యారు. అమ్మ ఇంటి గృహిణిగా నుండేది. నేను ప్రతి అదివారము చర్చికి వెళ్ళడం, యధావిధిగా సండేస్కూలు వెళ్ళేదాన్ని. నా మనస్సు మాత్రము క్రీస్తును నమ్ముట జరిగేదికాదు. నాలో వ్యతరేఖభావాలు, త్వరగా కోపము కల్గే తత్వముండేది. అందువల్ల నాకు ప్రీతి పాత్రమైన స్నేహితులు కరువయ్యారు. ఎవరితో అతి సన్నిహితంగా మాట్లాడేదాన్నికాదు. నాలోనిజమైన సంతోషము శాంతి వుండేవికావు. క్రీస్తు నాలో నిలిచి లేనందున నాలో అసంతృప్తి వుండేది. అందరి దేవుళ్ళూ ఒకటేనని నమ్మాను. క్రీస్తే మార్గము ఏకైక

మార్గమనియు సత్యమనియు తెలిసికోలేకపోయాను. సువార్తకు నా హృదయాన్ని తెరువలేదు. ఈ రీతిగా నా బాల్యము గడిచింది. నా కతి సన్నిహితంగా నుండే స్నేహితులు లేరు. నాతోటివారంతా వారి స్నేహితులతో ఆహ్లాదంగా కాలం గడుపుట గమనించేవాన్ని. ఒంటరిగా ఒక మూల కూర్చొని వారందని సంతోషాన్ని చూస్తూ ఉండేదాన్ని. స్కూలు విద్య ముగించి కాలేజీలో చేరాను. నాకు మంచి స్నేహితురాలుంటే బాగుండునని తలంచేదాన్ని. కాని యిద్దరమ్మాయితలతో పరిచయం వల్ల చదువు గూర్చి మాత్రమే సంప్రదించేవారము. లెక్కల గూప్రు తీసికొన్నాను. ఆ స్నేహితుల సహాయంతో చాలమంచి మార్కులు 87%తో ఇంటరు ముగించాను. ఒక విధంగా నా దేవుడే నాకు విజయాన్నిచ్చారు. నా తల్లి దండ్రుల ప్రార్థన నాకు బలాన్నిచ్చేది. నేను క్రీస్తును అతిగా ప్రేమించలేదు. నమ్మకంగా లేనప్పటికీ నాపట్ల నమ్మకంతో నిలచి కృపచూపారు.

**ఇంజనీరు విద్యారంభము :**

నాకయితే డిగ్రీ చదవాలని వుండేది. మా తల్లిదండ్రులు నన్ను ఇంజనీరుగా చూడాలని ఆశించారు. 5 నెలలు గడిచాయి. అనుకొని రీతిగా మంచి కాలేజీలో ప్రవేశంకై మొదటి కౌన్సలింగ్ సమయము ఉపేక్షించగా చివరి కౌన్సలింగ్‌లో మైనారిటీ కాలేజీకే అవకావం కల్గింది. నేను దురదృష్టవంతురాలిగా భావించాను. యీ అనుభవాలన్నీ ప్రభువు దృష్టిలో సమస్తము ఆయన చిత్తంలో నా మంచి కొరకే, నా మంచి భవిషత్తు, కొరకే సిద్ధపరచారిని తర్వాత గ్రహించి స్తుతించాను. చివరకు క్రీస్తు జ్యోతి టెక్నాలజీ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశము లభించింది. అది వరంగల్‌లో హైదరాబాద్ నుండి నా చదువుకై హాస్టలులో వుండవలసి వచ్చింది. 2008వ సంవత్సరము సెప్టెంబరు 24వ తేది ప్రవేశించి సమయము వచ్చింది. యింతవరకు తల్లిదండ్రులను విడిచి యుండలేదు. ఒంటరిగా హాస్టలులో గడపాలంటే చాల బాధ భయము నాలో ఆవరించి దిగులు కల్గింది. మా తల్లిదండ్రులు నన్ను హాస్టలులో వదిలారు. నేను కన్నీళ్ళతో వీడ్కోలు చెప్పి హాస్టలు గది చేరి పడకపై పరుండి దుఃఖపడ్డాను. నేను నా రూములో నున్న విద్యార్థినులలో పరిచయం చేసికొన్నాను. ఆ హాస్టలు నియమాలు క్రొత్తగా చేరిన వారికి చాల క్రొత్తగా వింతగా తోచాయి. నాకు నా ప్రక్కనున్న వారెవరూ వివరాలు చెప్పలేదు. తెలిసిన వారెవ్వరూ లేదు. మొదటి నియమమేమనగా రోజూ కాలేజీకి ధరించిన వస్త్రాలే రాత్రి కూడా ఉంచుకొని నైట్ డ్రస్ వాడరాదనియు,

కారిడార్ ప్రాంతంలో తిరగరాదు, భోజనానికి కోట్టే గంట విన్న తర్వాత అకగంట ఆలస్యంగా రావాలి. అది కాథలిక్కుల మైనారిటీ కాలేజీ అల్లరి చేసే ర్యాగింగ్ ఉ ండేది. మొదటిరోజునా రూల్స్ పాటించక గంట విని డైనింగ్ రూము చేరాను. నైట్‌డ్రస్‌తోనె వెళ్ళాను. నాకు ముందుగా రూల్స్ ఎవరూ తెలుపలేదు. మౌనంగా నా గది చేరి తలుపులు వేసికున్నాను. తులుపులు గట్టిగా బాదిన శబ్దం విని తలుపు తీయుగానే సీనియరు విద్యార్థినులు నా చుట్టూ చేరారు. గట్టిగా అరుస్తూ తిట్టుటకారంభించారు. రూల్స్ చెప్పిన తర్వాత నేను పాటించనందుకై నాతో నా తరగతి వారు మాట్లాడరాదని శాసించారు. ఆ రాత్రింతా ఏడుస్తూ గడిపాను.

**క్రీస్తును ప్రేమించుట కారంభము :**

నా తల్లి దండ్రులతో జనవరి 1వ తేదీ చర్చిలో ప్రార్థించి వాగ్దానాలు కార్డు స్వతంత్రించుకొనుట పరిపాటి. ఆ సంవత్సరములో 2008 నాటికి నాకు ఆ సంవత్సరమంతా ఉపయోగపడు దైవ వాక్యము జ్ఞాపకము వచ్చింది. అది నా బైబీలులోనె భద్రపరిచాను. "శత్రు బలము నుండి విడిపించి దాని పై అధికారమిస్తానన్న గొప్ప వాగ్దానం జ్ఞాపకమొచ్చింది నాకా రోజు ప్రతివ్యక్తి శత్రువుగా కనిపించారు. నేనెట్లు పోరాడగలను? నాపక్షంగా నా శత్రువులను జయించగలవాడు నా ప్రభువేనని గ్రహించాను. ఈ వాగ్దాన బలము నాకా సంవత్సరము చివర నిరూపించబడింది. ప్రభువుని ఆరాధించి ఘనపర్చాను. ప్రతి సాయంత్రం సమయాల్లో కాథలిక్ విద్యార్థునులకు రెండు గంటలు మాస్ అనే ప్రార్దనలో గడిపేవారు. నేను మాత్రము ఒంటరిగా నా గదిలో మోకరించి ప్రార్థించుకొనేదాన్ని. నా బాధ అవమానము ఒంటరితనము, ఈ శ్రమలన్నీ దేవుని కట్టడలను ప్రేమను గుర్తించు అవకాశము కల్గించి మేలు కల్గించాయి. నేను పాటలు పాడుకొని వాక్యం చదువుకొని ఏకాంత ప్రార్థనలో రోజూ రెండు గంటలు గడుపుట నాకెంతో నెమ్మది శాంతి ఆనందం కల్గించేది.

నాలో క్రీస్తు పట్ల ప్రేమని విశ్వాసం చాల అధికము చేసాయి. ప్రీతిగల నా యేసు గొప్ప మిత్రుడై, ప్రతి భయాన్ని ఆలోచనల్ని నాకు నేనుగా ఆయనలో చెప్పుకోగల సన్నిహితుడయ్యాడు. నాకు ప్రపంచంలో గొప్ప శాంతి, ఆనందము కల్గించే ఆయన సన్నిధి ప్రసన్నత వల్ల రోజూ ప్రార్థించగా జవాబు లభించేది. ఆదినాల్లో నాలో నున్న ప్రభువు కృప వల్ల నాతోటివారు నాతో మాట్లాడసాగారు. నా చదువులో గణనీయమైన అభివృద్ధి ప్రభువందించారు. ప్రభువు శత్రువులను మిత్రులుగా చేయగలరు. నన్ను

ర్యాగ్ చేసి బాధించిన సీనియర్ నన్ను సమీపించి అప్యాయంగా మంచి మిత్రురాలని నీవే ఈ హాస్టలులో కన్పిస్తున్నావు. నీతో ప్రేమగా నా రహస్యాలన్నీ చెప్పుకోవాలని ఉ ందని చెప్పగా, దేవుని స్తుతించాను. నా వాగ్ధానంలో శత్రు బలం నుండి కాపాడగలనన్నా దేవుడు ఆ వాగ్ధానాన్ని నాపట్ల నెరవేర్చాడు. నా దేవుడు నా పక్షంగా ఉంటేనాకు విరోధి ఎవరూ ఉండరని నమ్మాను. ఆయన అద్భుతకార్యాలు చేయువాడు. సజీవుడు ఆయన సర్వశక్తిమంతుడు, సమర్ధుడు. ఆయనను పోలిన వారెవరూ లేరు. రోజులు గడిచేకొద్ది నేను పాపినని గ్రహించాను. పరిపూర్ణ భక్తి నాలో లేదనిపించింది. నాపాపాలన్నీ జ్ఞాపకంరాగా ప్రభువు దగ్గర నా పాపాలన్నీ ఒప్పుకొని ఆయన పరిశుద్ధ రక్తము నా పాపాలు క్షమించగలవని నమ్మాను. నా మార్పుకై ప్రేమతో కనిపెట్టారని గ్రహించి ఆయన అందించిన రక్షణ స్వీకరించగా గొప్ప శాంతి ఆనందం నాలో నిలిచింది. క్రీస్తు ప్రేమను గ్రహించలేనట్లు నా మనోనేత్రాలు గ్రుడ్డివయ్యాయి. శాశ్వత ప్రేమను ప్రేమించే ప్రభువు ముందు నా ప్రేమ అర్హత లేనిది. ప్రభువు నాకిచ్చిన రక్షణ స్థిరత కల్గిన రోజు ఏప్రిల్24. నాకిక ఏచింత, భయము నాకు చేరదు ఎందుకనగా దేవుడు నాలోనున్నాడు. కాథలిక్కు విద్యార్ధులు ప్రార్ధనలకు వెళ్ళిన వేళలో మేము ప్రోటాస్టాంటు విద్యార్ధినులమంతా ప్రార్ధనకై చేసేవారము. నేను ఆహ్వానింపబడగా ఆ ప్రార్ధన తర్వాత నేను ఏకాంతంగా ప్రార్ధనలో గడిపేదాన్ని. సువార్త బోధించే భారం నాకిచ్చారు. నేను గతంలో ఎన్నడూ సువార్త చెప్పిన అనుభవం లేనందున నా గదిలో ప్రార్ధించగా దైవవాక్యం నాకు కర్తవ్యం బోధించింది.

యెషయా 41:8-15

భయపడకుడనియు నన్ను ఆయన సేవకై ఉపయోగించుకోగలరని స్థిరపడ్డాను. కక్కలు పెడ్డబడి పదును గల క్రొత్తదైన నులిపిడి మ్రానుగా నిన్ను నియమించియున్నాను. కొండలను పొట్టువలె చేయుదువు. దిగులు పడకుము. నిన్ను బలపర్చుదును. నీతియగు దక్షిన హస్తముతో ఆదుకొందును. ప్రతి దినము సువార్త చెప్పుటకు సిద్దపడేదానిని. హాస్టలులో నా సేవ ఆరంభమయింది. 10 మందితో ఆరంభమయిన ప్రార్ధనా గుంపు నాలో గొప్ప ప్రోత్సాహాన్నిచ్చింది. ఒక్కొక్కరూ క్రీస్తును రక్షకునిగా అంగీకరించగా నేను దేవుని స్తుతించాను. ప్రతి వ్యక్తి నా సువార్తను యిష్టపడేవారు. దైవాశీర్వాదము మా పై నిలిచింది. నా జీవితం సంపూర్ణంగా మారిపోయింది. నా అలవాట్లు మారాయి. ప్రతివ్యక్తి ఆత్మీయంగా ప్రోత్సహించబడి ఉజ్జీవంతో నింపబడ్డారు. నా ప్రార్ధనా గుంపుకు

ఎవాంజలికల్ గ్రూప్ అని పేరు పెట్టాము. మంచి క్రైస్తవుల సహవాసంతో స్నేహితలమయ్యాము. నా రెండవ సంవత్సరము ఇంజనీరింగు కోర్సులో 2009 డిశంబరు 19వ తేది నీటి బాప్తీస్మము తీసికున్నాను. 3వ సంవత్సరములో నేను క్రొత్త సమస్యలు ఆరంభమయ్యాయి. ప్రభువు నా పక్షంగా నుండి ప్రతి సమస్యను పరిష్కరించి దయ చూపారు. నేను చివరి సంవత్సరము 3 పరీక్షలు వ్రాస్తే నా డిగ్రీ పూర్తి కాగలదని ఎంతో సంబరపడ్డాను.

**ఘోరమైన రోడ్డు ప్రమాదము ఎదుర్కొనుట :-**

2012 సంవత్సరము సరిగ్గా ఏప్రిల్ 26 సాయంత్రం 7-30 గంటలకు నాపెద్దమ్మతో కలసి నా స్కూటీపై ప్రయాణిస్తూ అస్పత్రిలో మెడికల్ రిపోర్టు తీసికోవాలనే ప్రయాత్నంలో నుండగా తిరిగి వచ్చే సమయంలో నా వెహికల్ ఆటోట్రాలీలో యిరుక్కు పోగా యిద్దరము క్రింద ఆ క్షణంలో పడియున్నాము. రోడ్డు మధ్యలో పడిన మమ్ములను రక్షించే సాహసం ఎవరూ చేయలేని స్దితిలో పడియుండగా నాకు స్పృహ తప్పింది. నామీదిగా జనాలు వెళ్ళారు. కాస్త ట్రాఫిక్ సందడి తగ్గిన తర్వాత ఎవరో మా యిద్దరికీ మంచనీళ్ళందించారు. మా పెద్దమ్మ ఆటోలో యిల్లు చేరింది. ఆటో డ్రయివరు మా ప్రమాద పరిస్థితికి ప్రత్యక్షసాక్షిగా నున్నాడు. ఆయన త్రాగుబోతుగానున్నను. "అమ్మా, మీ దేవుడు  యేసుక్రీస్తు మీ జీవితాలు రక్షించాడు. దూతలను పంపి సంరక్షించాడు. రోడ్డుపై పడిన మీ మీద ఏదైనా లారీ, బస్సు మీదగా పోవలసిన స్ధితి నుండి అద్భుతంగా మీ దేవుడే రక్షించారని అందరమూ నమ్మామమ్మా" అన్నాడు. దేవుడు తన వారిని రక్షించుకొను సమర్ధుడు. త్రాగుబోతులు కన్పిస్తే మనము సాధారణంగా దూరంగా వెళ్ళిపోతాము. అయితే వారే మాకు నీరిచ్చి సంరక్షించారు. మా వస్తువులన్నీ ఆటోలో నుండి క్షమంగా యిల్లు చేర్చి గొప్ప దయ కనపర్చారు. దేవునికి స్తోత్రము చెల్లించాము. మా పెద్దమ్మ శరీరంలో కొన్ని భాగాలు వాచాయి. డాక్టరు చికిత్స చేయగల్గారు. గొప్ప గాయాలేమి లేకుండా సంరక్షించారు. నాకు మాత్రం నా చేతులకు గాయాలు తగిలాయి. నా మోచేయి పైకెత్తలేకపోయాను. భయంకరమైన నొప్పితో బాధపడ్డాను. వెంటనె స్కాను ద్వారా నా చేతులు పరీక్షించారు. ఎడమ చేయి మడిమ ప్రాంతము చెదిరింది, స్ధానభ్రంశము కాగా కుడిచేయి మోచేతివద్ద విరిగింది. లోపల ముక్కలుగా చిదికినవన్నారు. దీనికై ఆపరేషను చేయవలసి వచ్చింది. నేను కన్నీటితో బాధలో రాత్రంగా గడిపాను.

నిద్ర లేని రాత్రంతా నా చివరి సంవత్సరం పరీక్షలు వ్రాయలేవని డాక్టరు తీర్మానించారు. ఒక సంవత్సరం నేను విద్య కోల్పోగలనా? నా చేయి అంగవైకల్యంతో నిలుస్తుందా? నేను నమ్మిన దేవుడు నా పట్ల ఈ చివరి పరీక్ష కాలంలో పరీక్షపెట్టారేమి? అని ఆలోచిందిచ ప్రార్థించాను. ఒక్కరోజు మాత్రమే విశ్రాంతి తీసికున్నాను. 28వ తారీఖు జి.ఎన్.టి.యు. సంస్థ వారి అనుమతిలో 30వ తేదీ పరీక్షను నా బదులుగా మరోక వ్యక్తి పరీక్ష వ్రాయగలరని అడుగుటకై వెళ్ళాను. నాకు పరీక్ష సిద్ధపాటుకై కేవలము 3 గంటల సమయమే మిగిలింది. దేవుని మహాకృప ప్రేమ నా పైనుండగా ఆ సమయాన్ని విరిచి ఆశీర్వదించి నన్ను ధైర్యపరిచి బాధతోనె పరీక్ష వ్రాయుటకు సంసిద్దమయ్యాను. నేను పరీక్షలో ప్రతి ప్రశ్నకు ఆలోచించి జవాబు నేను చెపుట ద్వారా మా కజిన్ బ్రదర్ తన చేతిలో నేను చెప్పిన పటాలు గీచి జవాబు వ్రాయు సమర్ధత కేవలము అద్భుతముగా నా దేవుడే సమకూర్చాడని నా విశ్వాసము. పరీక్ష వ్రాసి పూర్తి చేయగానే ఆస్పత్రిలో ఆపరేషన్‌కై సిద్ధమయ్యాను.

నాలో నున్న ప్రభువు నాకు అభయమిచ్చారు. అందువలన ధైర్యంగా బాధను శ్రమను ఎదుర్కొన్నాను. ప్రభువే ఆపరేషన్‌లో విజయమిచ్చి అంతా సవ్యంగా జరుగుటకు కృప చూపారు. మే 3వ తేదీన ఆస్పత్రి నుండి డిస్చార్జి కాగా, ఆ తర్వాత రోజే పరీక్ష వ్రాయుటకు సమయము సిద్ధపాటుకై చాలలేదు. ఏదో రీతిగా మా తమ్ముడి సహాయం వల్ల పరీక్ష వ్రాయగల్గాను. మే 9వ తేది చివరి వ్రాయగల్గాను. ఇక నాపరీక్షలు ముగించుకొని రిజల్టు కొరకు ఆశతో కనిపెడ్తూ ప్రార్థించుట కారంభించాను. “ ప్రభువా, నా శ్రమలతో తోడుగా నుండి అన్ని బాధలను తట్టుకొనే ధన్యతనిచ్చారు. పరీక్షలు కూడా వ్రాసాను. నీచిత్తమైతే నాకు విజయమియ్యాండి. అందరితో పాటు నా డిగ్రీ ముగించే ధన్యత నియ్యండి. నీవు నా కోర్సంతా అద్భుతంగా పూర్తి చేయగల్గుటకు సహాయము చేసారు. ప్రతి క్షణము నన్ను సంరక్షించారు. ప్రాణాపాయము రానీయక నన్ను, పెద్దమ్మను కాపాడారు. మీకే నా కృతజ్ఞతలు అని భారంతో ప్రార్థించేదాన్ని. నేను నిరీక్షించిన సమయము రానే వచ్చింది.


జూన్ 9వ తేది రిజల్టు వచ్చేసింది. అద్భుతంగా అన్ని సబ్జక్టులలో నాకు అఖండ విజయాన్ని ప్రభువిచ్చారు. 82% మార్కులు లభించుట ఆశ్చర్యపర్చింది. నా చేతిలో వ్రాయని పరీక్ష తమ్ముని సహాయంతో ప్రార్థన వల్లనే నీకు యీ గొప్ప విజయము దొరికినందున మా తల్లిదండ్రులు, పెద్దమ్మ సులోచనా ప్రకాష్‌గారు ఆమె నడిపించి

ప్రార్ధనా సెల్‌వారంతా నాతోపాటు ప్రభుని స్తుతించి ఘనపర్చారు. మొత్తము మీద యింజనీరింగులో 71% తో డిగ్రీ పూర్తి చేయగల్గాను. ప్రభువే ఆది అంతంగా నాకు సహాయపడిన రీతిని బట్టి స్తుతించాను. నిజానికి నాకు ఆపరేషన్లకు ఆస్పత్రిలో చెల్లించు సొమ్ము దేవుడే సమకూర్చారు. ఆ రోజుల్లో తగిన సొమ్ము నా వద్ద లేదు. ఎందరో సహాయపడి ప్రార్ధన పూర్వకంగా అందించిన సహాయము వలన ఫిజియోధెరపితో పాటు ప్రయాణ ఖర్చులు కూడా ప్రతి అవసరాలను అద్భుతంగా అందుకున్నాను. నారెండు చేతులు మునుపటి వలె సంపూర్ణ ఆరోగ్యంతో నిలిచాయి. యీ అనుభవాల్ని బట్టి దేవుడు నన్నెన్నడూ విడిచి పెట్టువాడు కాదనియు, అద్భుత స్వస్థత నిచ్చువాడనియు బైబీలులో నున్న వాగ్దానములన్నియూ నావే. ప్రతి వరుస వచనము అన్ని దైవ ప్రేమ దీవెనలెనని స్పష్టంగా నమ్మాను. కొన్నిసార్లు సంఘటనల పరిస్థితుల వైపు, లోకం వైపు మన దృష్టి నుంచుతాముగాని దేవుడు మనతో లేడని భావిస్తాము. అయతే, అవన్నీ మనలను మోసగించవచ్చునుగానీ, మనము చేతులెత్తి దేవుని మొఱ్ఱ పెట్టినపుడు అద్భుతంగా పరిస్థితులను సమస్యలను, శ్రమలను తారుమారు చేసి ఆశీర్వదకరంగా మార్చగలరు. ప్రతి అనుభవాన్ని ప్రార్ధన ద్వారానే పొందగలము. మన స్వంత శక్తితో గానీ, మన తలాంతులలో గానీ ఏది సాధించలేము. ప్రార్ధన జీవితాలను మార్చగలదు. ప్రతి అనుభవంలో అద్భుతాలు చేయు దేవుడు మనకన్నాడనియు యెహోవా దేవుడు కాగల జనులు ధన్యులని గ్రహించాలి. దేని విషయము చింతించనవసరము లేదుగాని ప్రతి విషయములో కృతజ్ఞాతా పూర్వకముగా మన విన్నపములను ప్రభువునకు తెలియజేయుటయే మన కర్తవ్యమని తెలిసికోవాలి. మన రక్షకుడు సజీవుడు గనుక మనజీవితాలు జీవించ తగిన ధన్యత గలవి. ప్రతి పరిస్థితులలో దేవుని నమ్మాలి. ప్రభువే సమకూర్చగలడు. నన్ను సదా సంరక్షించి ప్రేమించగల దేవునిని ప్రేమించగలను. నాకు దేవునిపై అతి శ్రద్ధతో చూస్తూ, కృప క్షమాలలో, ప్రసన్నతలో నడిపించుచున్నారు. నా ప్రాణమాయ యెహోవాను స్తుతించుము. నా అంతరంగములో నున్న సమస్తమా, ఆయన చేసిన మేలులను మరువకుము. ఎల్లప్పుడు, ఎల్లప్పుడు, ఎల్లప్పుడూ సంతోషమే... యేసు నాతో కూడా వున్నందున. ఆమెన్. హల్లెలూయా.

# ప్రభు క్రీస్తు ప్రత్యక్షతలో నా హృదయస్థితి తెలిసికొని రక్షణానుభవం పొందాను

**ఘంటాశారద, తిన్నెరు, విజయవాడ.**

**గోపాలకృష్ణ.**



2కొరింథి 5:17

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతనసృష్టి. పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను".

ప్రియ పరలోకపు తండ్రికి క్రీస్తు యేసు నామములో వందనములు.

నా పేరు శారద. మేము నివసించిన గ్రామము విజయువాడ దగ్గర తెన్నెరు. మా నాన్న గారి పేరు మిక్కిలినేని వెంకట నారాయణరావుగారు. తల్లి చారుమతి. నాకు యి యిద్దరు చెల్లెళ్ళు ఒక తమ్ముడు. నేను పెద్ద కుమార్తెగా గారాముగా నాన్నమ్మ నాన్న గారి ఆధ్వర్యన క్రమశిక్షణ కట్టుబాట్లుతో క్రమశిక్షణతో, పితరుల ఆచారాల సాంప్రదాయాలలో హిందూ విశ్వాసములో మమ్ములను పెంచుతూ వచ్చారు. నా బాల్యంలో మా అమ్మ, నానమ్మ నిత్యమూ పూజలు చేసి దీపారధనతో పాటు, పూలు పెట్టేవారు. నేను చదవుకొనే రోజుల్లో ఆ పూలు క్రింద పడి వుంటే, ఆ దేవుడు నన్ను దీవించాడు అని తలంచేదానను. మధ్యహాన కాలంలో మానాన్నగారు ఎక్కువగా బ్రహ్మం గారి కాలజ్ఞానం, భాగవతం, రామాయణం వంటి పుణ్యగ్రంథాలు, వేదాలు చదువుతూ ఉండేవారు. వారవి చదివేసమయంలో మంచి పరిమళాలు వ్యాపిస్తాయని, ఆ వాసనలు బట్టి ఆయింట్లో దేవుని ఉనికి ఉంటుంది అనే మాటల విన్నాను. గ్రుడ్డి నమ్మకంతో నేను కూడా ప్రతి మాటనమ్మేదాన్ని. ప్రతి రోజు వాసన వస్తుందా, లేదోనని కనిపెట్టి, మాయింట్లో దేవుని సన్నిధి వుండాలని ఆశించేదాన్ని. ఒకసారి చందమామ మా కథలో చదివిన అనుభవం అని నమ్మాను ఏమనగా, దేవుడు మనము భిక్షము అడిగేవారికి భిక్షమిస్తున్నామో లేదో దేవుడు పరీక్షించగలడని నమ్మాను.

బిక్షగాళ్ళ కోసం రోజూ ఎదురు చూచేదాన్ని. నేనురోజూ సేవించే గుడిలో దేవుళ్ళను చేతితో తాకాలని ఆశ వుండేది. గర్భగుడిలోపూజారి మాత్రమే లోన పూజలు

జరిపించేవారు. మాకు లోనికి వెళ్ళే అవకాశము లేదు. మా అందరకూ పూజలు, ధర్మకార్యాలు, నీతిప్రవర్తన ద్వారా స్వర్గం చేరుకోగలమన్న మూఢనమ్మకాలుండేవి. దోషాలు చేసేవారికి లభించే శిక్ష నరమేనని నమ్మిక. ఆ రీతిగా నా చదువు ముగించాక నా 16వ యేట 1974వ సంవత్సరములో ఘంటా గోపాలకృష్ణ గారితో నా వివాహము జరిగింది. 1975వ సంవత్సరములో నాకు ఆడపిల్ల మొదటిగా జన్మించింది. నేను చిన్న వయస్సులో 20 సంవత్సరాలలోపు వయస్సులో 1976వ సంవత్సరము ఆక్టోబరు నెలలో నాకు ప్రమాదకరమైన అనుభవం ఎదురైంది. ముత్యాల గర్భం వల్ల నాకు చాల ఆందోళన కరమైన పరిస్థితి కల్గి చాల శ్రమను ఎదుర్కొన్నాను. నేనేదో పాపం చేయగా నాకీ బాధ ఏదురైందన్న భావం నన్ను కృంగదీసింది. అంతరంగంలో వేదన దుఃఖం అధికమైనది. నా శారీరక బాధను అందరూ గమనించగలరుగానీ, నా మనోవేదన సరిగ్గా తెలిసికొన గలవారెవ్వరూ లేరు. మనకు తలంపు పుట్టకమునుపే, మనముకూర్చొనుట లేచుట గ్రహించి తన కను దృష్టిలో లోకమంతా సంచారము చేయగల్గి, గర్భంలో పిండముగా న్నుపుడు చూడగల్గిన సజీవ దేవుని గూర్చి ఆరోజుల్లో నాకెవరూ తెలుపలేదు. నా దఃఖం నాకే భారమై కన్నీరు మున్నీరుగా విలపించసాగాను. నా కుటుంబంలో మా పిన్నిగారైన చెరుకూరి బానుమతిగారు క్రీస్తును నమ్మిన విశ్వాసి. మా హిందూ సాంప్రదాయాలను వదలి క్రీస్తును రక్షకునిగా అంగీకరించి ఆయన రక్తము యొక్క ప్రభావం గ్రహించనదై, ప్రతిక్షణం తన నోటితో యేసు రక్తం, యేసురక్తం అంటూ ఉచ్చరిస్తూనె ఉంటుంది. ఆమె జీవితశైలి వింతగా ఉండేది. మాలో ఎవరికేది కష్టం కల్గిననూ వచ్చి పలుకరించుట ప్రార్థించుట పరిపాటి. ఆ రోజుల్లో డాక్టరు పరీక్షలు చేసి, మరికొన్ని అదనపుపరీక్షలు చేయగాలి లేనిచో యీ పరిస్థితి కేన్సరుకు దారితీయగలదు గనుక జాగ్రత్తలు తీసికోవలసినదన్నారు. మా అమ్మ, భర్త ఆ మాటలకు నిజంగా కేన్సరు వచ్చినంతగా భయపడి బాధపడసాగారు. ఆ రీతిగా ఆందోళన బాధలోనున్న సమయంలో మాపిన్ని క్రీస్తు విశ్వాసి గనుక క్రీస్తునామంలో రక్తంలో స్వస్థత ఉంది.

నీవు క్రీస్తు నామంలో ప్రార్థించుకో అని సలహా యిచ్చింది. నేను ఆప్రయత్నంగా మోకరిచి ప్రభువా, నన్ను క్షమించు. నన్ను కనికరించి నా వ్యాధికి స్వస్థత కలిగించు" అని ప్రార్థించాను. నా మనస్సుకు వింతగా నెమ్మది కల్గింది. శరీరానికి బాధ వున్నట్లుగా తెలిసికోగల్గాను. నేటి పరిస్థితులలో నున్న వైద్య సదుపాయాలు ఆనాడు లేవుగనుక నాక బాధ గ్రహింపునక రాగానే ఆక్షణం నుండి

డాక్టర్లు, నర్సులు అందరూ నన్ను చేరి అతి శ్రద్ధతో ప్రేమతో కనిపెట్టి చూచుకోసాగారు. నేను స్పష్టంగా ఒక హస్తం నా దరి చేరి నన్ను లేవనెత్తిన అనుభవం కల్గింది. అప్పటి వరకు నా రోగము వల్ల వచ్చిన బలహీనతంతా మాయమయింది. అప్పటికే 11 రోజులుగా నాలో రక్తము, గ్లూకోజు ఎక్కించారని తెలిపారు. ఆ రోజులన్నీ పడక మీదనె గడిపాను. అదినం నుండి నాలో గొప్పమార్పు వచ్చింది. మాపిన్ని చెప్పిన యేసు నామంలో గొప్ప ప్రభావం కన్పించింది గనుక అన్ని దేవుళ్ళ ఫోటోలతో సహ యేసు ఫోటో చేర్చి పూజించదలచాను. కొంచెము ఆరోగ్యము కుదుట పడగానే మా పుట్టింటికి వెళ్ళాను. మా అన్నయ్య భార్య వదినగారు నన్ను దర్శించడానికై వచ్చింది.

గతంలో మా వదిన ప్రాణాపాయ స్థితిలో నుండగా మాపిన్ని భానుమతిగారు క్రైస్తవ విశ్వాసి గనుక, ఆపదలో నున్న బంధువులను దర్శించి క్రీస్తు నామంలో, రక్తంలో గల శక్తిని గూర్చి వివరించింది. క్రీస్తు సువార్త తెల్పి, ప్రార్ధించుట ఎట్లో నేర్పించడం ఆమెకు ప్రభువు యిచ్చిన బారము గనుక ఆమె ద్వారా క్రీస్తుతో పరిచయము కల్గిన వదిన స్వస్థత సాక్షాన్ని నాకు వివరించింది. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని తెల్పింది. రక్షణానుభవం గూర్చి స్దానికంగా విజవాడలో గాస్పెల్ మాలు దైవ పరిచర్యలలో వివరిస్తారని తెలిసింది. ఏ రీతిగానైనా క్రీస్తు గూర్చి ఎక్వుగా తెలిసికోవాలంటే మా పిన్ని బానుమతి గారి ద్వారా దైవ మందిరము దర్శించాలని నేను ఆశించాను. మా వదినకు అండగా నలిచింది. పిన్నిని దర్శించాలని మా నాన్న గారితో చెప్పి విజయవాడ చేరాము. మొదటిగా మాపిన్నిని ప్రశ్నించాను. రక్షణ అనగానేమి? దీనికి జవాబుగా బైబీలు గ్రంథంలో కొన్ని వాక్యాలు తెల్పింది. లూకా 8వ అధ్యాయంలో విత్తు వాని ఉపమానములో మంచినేలను పడిన విత్తనము వలె మన హృదయంలో వాక్యముంచుకొని ఓపికతో ఫలించాలంది. అపో 10:36 " యేసు క్రీస్తు అందరికి ప్రభువు. రక్షణ పొందుట క్రీస్తుయేసని ఆయన రక్తము ద్వారా పాపములన్నీ శుద్ధీకరించబడిన తర్వాత యేసు నామములో నీటి బాప్తీస్మము తీసికోవాలి. యేసునందు విశ్వాసముంచినచో నీవు నీ యింటివారు రక్షణ పొందుతారని పౌలు అపో 16:31లో చెప్పారు. ఈ రీతిగా సువార్త వివరించింది. తల్లిదండ్రులను సన్మానించి పది ఆజ్ఞలు పాటించాలని తెల్పింది. నాకు తెలియకుండానే చాల దఃఖము కల్గింది. నాకీ విషయాలేమీ తెలియలేదని బిగ్గరగా ఏడ్చాను. ఆ తర్వాత పిన్నిగారు ప్రార్ధనలో నడిపించారు. మా వదిన, మా పన్నిగారి పిల్లలు, పనివాడు, నేను అంతా గదిలో రక్షణ స్థిరత కావాలని బారంతో ప్రార్ధించాము. నాకు బైబీలులో విషయాలేమీ

తెలియదు. ప్రార్థించు విధమెన్నడూ తెలిసికోలేదు. అన్ని విషయాలు చాల క్రోత్తగా వింతగా తోచాయి. నేను పిన్ని గారింటికి వెళ్ళినపుడల్లా గాస్పెల్ హాలులో గొప్ప క్రైస్తవ విశ్వాసులైన వజ్రమ్మగారు, సుగుణమ్మగారు, చారుమతిగారు, నారాయణమ్మగారు వీరందరి పేర్లు పెట్టి వారి కొరకు ప్రార్దనలో పేర్లు వినిపించేవి. ప్రార్దనలో ఏ వివరాలుండాలో తెలిసాయి. ఆక్షణంలో మా పిన్నిగారి ప్రార్ధనా సహవాసంలో నా హృదయ స్థితి హృదయ దర్పణంలో యీ రీతిగా నా బాల్య పాపాలతో సహా అన్ని జ్ఞాపకము వచ్చాయి. ఒక్కొక్క పాపం గూర్చి కన్నీటితో క్రీస్తును క్షమాపణ అడిగాను. ప్రక్కయింల్లో పూలు దొంగతనంగా కోసుకొని వాళ్ళే యిచ్చారని మా అమ్మతో చెప్పేదాన్ని. అన్నం తినకుండా అలుగుట, అమ్మ చదువుకోమంటే వ్యతిరేకంగా సణుగుట, నా స్నేహితుల యిళ్ళకు వెళ్ళి అబద్దాలు చెపుట, నా మాటల్లో క్రియల్లో దోషాలు పొరపాట్లు అన్నీ ప్రభువు నాకు చూపించారు. నా తప్పులు కొన్ని భక్తిగల మాపిన్నికే ప్రభువు చూపించేవారు. ఆమె నాకు జ్ఞాపకం చేయగా, ఆతప్పులన్నీ వరుసగా ఒప్పుకొని క్షమాపణ కోరాను. అమ్మను కలసి అమ్మను కూడ క్షమాపణ అడుగుతాను ప్రభువాఅన్నాను. ప్రభువు మృదువైన మెల్లని స్వరంతో ఎన్నో వాగ్దానాలు నాకు వినిపింపజేసేవారు. నాకేమీ అర్థం అయ్యేది కాదు. నోరు తిరగని మాటలు నీనెన్నడూ వనని మాటలు విన్నాను. ఒక్క మాట స్పష్టంగా గుర్తుంది. పాతవి గతించింది. సమస్తము నూతనముగా చేస్తాన్న వాగ్దానం దొరికింది.

2 కొరింది 5:17

1976 సంవత్సరము నవంబరు నెలలో నా జీవితం చాల మారిపోయింది. నా ఆలోచనా విధానము ప్రభువు ఆరాధించుటలో పట్టుదల కల్గింది. గొప్ప శాంతి నెమ్మదిని పొందాను. ఆరోగ్యము పూర్తిగా కుదుటపడింది. నేను 17 సంవత్సరములుగా అన్య దేవతలను నమ్మాను. అన్ని సంవత్సరాలకి ముందే క్రీస్తును తెలిసికోగల్గితే నాకు ఎంతో శాంతి ఆనందం కల్గేవికదా! అని చాల బాధపడ్డాను. ఫోను వసతి ఆరోజుల్లో లేనందున మాపిన్నిని వారి యింటి వద్ద కలుసుకోవడం వల్ల మా యింట్లో ప్రభువు సందేశాలు వింటూ ఆత్మీయంగా స్థిరపబడి బలపడ్డాను. మేమున్న ప్రాంతంలో క్రీస్తు భక్తులెవరూ లేనందున ప్రభువే నాకు అవసరమయిన ప్రార్ధనానుభవాన్ని, ఆత్మీయ పాఠాల్ని నేర్పించేవారు. నా వలె తెన్నేరులో నున్న మా మేనత్తలు క్రీస్తు గూర్చి తెలిసికొన్నవారు గనుక వారితో కలసి ప్రార్ధనలు చేసికుంటూ, పాటలు వింటూ

రక్షణానుభవంలో కొనసాగేవారము. మరి ఎక్కువగా క్రీస్తు గూర్చి తెలిసికోవాలనే ఆసక్తితో తలుపులు వేసికొని బైబీలు చదువుకొని ఒంటరిగా గడిపేదాన్ని. ఎవరూ వివరించనదే బైబీలు అర్థం కాదని తెలసి కూడా అది చదువుటలో శాంతి, ఆనందం, ప్రశాంతత లభించేది. నా తమ్ముడు మిక్కిలినేని రమేష్ నన్ను చూచి అక్కా, నీకు పిచ్చిపట్టిందా? అనేవాడు. కానీ ప్రభువు కృపలో నేను బైబీలు బోధించి జ్ఞానిగా మంచిస్థాయిలో అమెరికాలో స్థిరపడి అనేకుల జీవితాలు వెలిగించు ఆత్మల జాలరిగా నున్నాడు. హల్లెలూయ. నేడు క్రీస్తు లేకుండా జీవించలేనక్కా అని సాక్షమిస్తున్నాడు. నాకు ముత్యాల గర్భం వల్ల వైద్యం జరిగిన తర్వాత, ప్రభువు హస్తం నన్ను తాకి స్వస్థత నిచ్చిన తర్వాత డాక్టర్లు నాకిక గర్భం రాకూడదని వస్తే ప్రమాదమని స్పష్టంగా తెలిపారు. అడుగిడి మీకిస్తాను. వెదకుడి మీకు లభిస్తుందనే క్రీస్తు వాగ్దానాన్ని నమ్మాను. అసాధ్యమైనవన్నీ సుసాధ్యము చేయు క్రీస్తు పాదాల చెంత చేరి నాకొక పాప ఉందిగాని మగబిడ్డ కావాలి ప్రభువా అని ప్రాధేయపడి అడిగాను. 1976 నవంబరులో నూతన జన్మ అనుబవం ద్వారా అత్యానందబరితురాలిగా నిలిపిన క్రీస్తే నాకు మగబిడ్డనిచ్చిన తర్వాత పరమానంద భరితురాలనై స్తుతించాను. డాక్టర్లు రిపోర్టులో వ్రాసిన రీతిగా నాకు పిల్లలు పుట్టుట అసాధ్యమన్నారు గానీ, నాకు దేవుడిచ్చిన గొప్ప దీవెనను బట్టి ఏనాడు అనుభవించని సంతోషం ప్రభవువు నాకిచ్చారు. దేవునికే స్తుతి కృతజ్ఞతలు చెల్లించాను. మా అత్తగారింట్లో ఎవరికీ రక్షణ లేదు. నా పట్ల వారంతా చాల ప్రేమ చూపిస్తారు. నన్ను చాల ఆదరణతో గౌరవంగా చూచేవారు. నాకన్నా ప్రేమగలవారుగా ఉండేవారు. వారే రక్షింపబడి నేను ప్రభువుని ఎరుకగపోతే నేను వారి మాట వినేదాన్ని కాదనిపించేది. నేను క్రీస్తులో జీవించాలనే ఆశతో చర్చికి చాటుగా వెళ్ళుటకారంభించాను. మా పిన్ని, సుకుమారి అంటీ, రాజుగారు వీరంతా నన్ను ఆత్మీయంగా బలపర్చారు. ఆ సంఘ పెద్దలంతా మా కుటుంబీకుల రక్షణకై ప్రార్థించేవారు. ఆ తర్వాత నాకు హెబ్రోను వారి సహవాసం లభించగా వాక్యంలో స్థిరపడి 1985లో నీటి బాప్తీస్మము ద్వారా సంఘ సభ్యురాల్ని కాగల్గాను. నాకు కల్గిన బిడ్డలిద్దరూ క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట నా భాగ్యము. నా ఏకైక పుత్రుడు భార్య నాకన్నా మంచి ప్రార్థనా పరుల్ని దేవుడే మాకందించాడు. నేడు మా బాబు అమెరికాలో కుటుంబంతో స్దిరపడుట ప్రభుని ఉచిత దయగా నమ్ముతాను. నేను నమ్మిననూ దేవుడు అద్భుతకరుడు మంచి స్నేహితుడు. నా పాపము నుండి సమస్త దుర్ణీతి నుండి విడిపించగల సమర్థుడు. నన్ను నిరంతరము శారీరముగా ఆత్మీయంగా


పోషించువాడు. ప్రాణ ప్రియునిగా నాతోడుంటున్నారు. క్రీస్తు సజీవుడుగా నా జీవితంలో నిరూపించుకున్నారు. ప్రతి పరిస్థితికి చాలిన దేవుడు. అను దినము ఏదో వాక్యం ద్వారా, దైవ సేవకుల ద్వారా నా పిల్లల మాటల ద్వారా తోటి విశ్వాసుల ద్వారా దేవుని సందేశాలు నాకు లభించేవి. భక్త సింగుగారి సహవాసంలో వాక్య ధ్యానంనకై ఎక్కువ ప్రాధాన్యత నిస్తారని తెలిసి వాక్యం ద్వారా చాల శక్తిని పొందాను. తండ్రి లేని బిడ్డలు అనాధలుగా ఉంటారనే బాధ ఉండేది. ఎవరైన మగవారు మరణిస్తే చాల దుఃఖము కల్గేది. ప్రభువును తెలిసికున్న తర్వాత పరలోకపు తండ్రి మనకు కొండంత అండగా నుంటే గుండెల్లో గుబులెందుకుండాలి? అనే ధైర్యము కల్గింది. నేను సేవించే దేవుని ప్రత్యక్షత ఆశీర్వాదం నాపై ఎల్లపూడు వుండాలనే ఆపేక్షతో వున్నాను. నేను నమ్మిన దేవుడు మహాశక్తిమంతుడగు క్రీస్తు యేసు తనను తానుగా ప్రత్యక్షపరచుకొని నన్ను నూతన సృష్టిగా మార్చారు. క్రీస్తే నాకు వాగ్ధానాలెన్నో యిచ్చి ధైర్యపర్చారు.

యెహాను 14:1-5

నేను స్థలం సిద్దపర్చుచున్నాను. నేనుండ చోటులో మీరుండాలనే నా ఆశయం అని క్రీస్తు హృదయంలో కలవరం వద్దన్నారు. నా జీవితంలో పాప దుర్గంధాన్ని తీసివేసి నన్ను పరిమళ సువాసనగా తీర్చిదిద్దారు. నాతో నిరంతరం జీవిస్తూ, నాకుతోడుగా నీడగా ఆశీర్వాదాలలో నిండే దేవుడిను హృదయ పూర్తిగా సేవించుచూ ధన్యురాలనయ్యాను. నా గత జీవితంలో జన్మ ఖర్మ పాపాలన్నీ నా ముందుంచి, ఆయన రక్తం ద్వారా తుడిచివేసి, అనుదినము క్రొత్త జీవితంలో వెలుగు, జీవం మార్గంగా నడిపిస్తూ మంచి సత్యవాక్యాన్ని బోదించు బోధకులనందించి, సహవాసంకై సంఘమునిచ్చారు. ఆయన చిత్త స్వరూపంలోకి నన్ను రూపొందించుచున్నారు. ప్రతి దినము నూతనముగా వాత్సల్యంలో పాఠాలు నేర్పిస్తున్నారు. నాకై ప్రాణము నిచ్చి సమాధి చేయబడి, తిరిగి లేచిన పునరుద్ధాన శక్తిలో నన్ను ప్రేమిస్తున్న రీతినిబట్టి ఆ రక్షణ కర్తకు నేనుమివ్వగలను. రక్షణ పాత్రను చేబూని సదా స్తుతిస్తాను. మా కుటుంబంపై ఆ క్రీస్తు కాంతి ప్రకాశించింది. 12 గోత్రాలవారు, అత్తింటి పుట్టింటి వారి రక్షణ కొరకు ప్రార్థించే భాగ్యమిచ్చారు. మా బంధువర్గంలో మూడు తరాలుగా రక్షణ భాగ్యం పొందారు. యింకా మిగిలిన వారంతా రక్షణ పొందాలని మీరు కూడా ప్రార్ధించమనవి. ప్రభువు కృప సదా మనపై ఉండుగాక ఆమెన్.

# నేను నమ్మిన క్రీస్తు సజీవుడు, మాట్లాడే దేవుడని నమ్మాను:

**రంజిత్‌సింగ్, అమృత్‌సర్, పంజాబ్**



యిర్మియా 33:3

"నాకు మొఱ్ఱపెట్టుము, నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును.

ప్రభువు పేర మీాకు శుభములు. నాపేరు రంజిత్‌సింగ్. జెట్టి సిక్కు కుటుంబములో జన్మిచాను. నేవిలో ఎక్స్ సర్వీస్‌మెన్‌గా రిటైర్ట్ అయి జీవితం గడుపుచున్నాను. నా గతంలో సిక్కు ఆచారాలతో మా పితరులంతా నేర్పిన పూజలు చేస్తూ గడిపాను. అన్ని మతగ్రంధాలు చదివాను. సిక్కు అన్ని మతగ్రంధాలు చదివాను. సిక్కు ఆచారలన్నీ పాటించేవాడను ఎన్నో పుణ్యక్షేత్రాలు తిరిగాను. నేను బాల్యం నుండి యవ్వనంలో అడుగుపెట్టిన రోజుల్లో జీవితం పట్ల ఆసక్తి కోల్పోయి అశాంతితో గడిపేవాడిని. నాజీవితంలో ఒక ప్రశ్న నాలో తరచుగా చెలరేగేది. దేవుని శక్తి మానవుని పట్ల ఏ రీతిగా పని చేయగలదు? ఈ ప్రశ్నకు జవాబును పొందాలని అన్ని శాఖలలో వెదికాను. ఎన్నో పుణ్యక్షేత్రాలను దర్శించాను, కాని నా బాధలు శ్రమలు నన్ను వెన్నంటి వుండేవి. నా జీవితము ఆందోళనలతో రోజు రోజునకు దిగ జారిపోయేది. నేను పాపములోనె వున్నందున దేవుడు నాతో మాట్లాడేవాడు గానీ, నేను గ్రహించలేని అసహాయునిగా మిగిలాను.

నేను అనేక వ్యసనాలకు బానిసయ్యాను. దాని ఫలితంగా నా కుటుంబంలో చాల చిరాకులు ఒత్తిడికి గురయ్యాను. ప్రతి రోజూ క్రోత్త సమస్యలు గొడవలు చెలరేగేవి. ఏదో రీతిగా నేను నా బాధల నుండి పైకి రావాలని తలంచేవాడిని గానీ రాలేని అసహాయుడనయ్యాను. నా జీవితానికి అంతం కావాలని ఆశ కల్గి మరణించదలిచాను. సమస్యలన్నిటికి ముగింపు మరణమేనని భావించాను. గత 7 సంవత్సరాల క్రితము నేనుయిల్లు విడిచి రైలు కట్ట చేరాను. రైలు క్రింద తలపెట్టి చనిపోవదలచాను. సరిగ్గా 50 మీటర్లు దూరం మా యింటికి వుందనగా ఏదో ఒక శక్తి నన్ను నిలబెట్టింది. ఆగు, ఎక్కడికి వెళ్తున్నావు? ఆశక్తి నన్ను చేతిని కదిలించి నీవు తిరిగి నీ యింటికి

వెళ్ళు అని త్రిప్పి పంపింది. గొప్ప అద్భుతమైన సంఘటనగా నమ్మాను. ఏదో వింత శాంతి నా హృదయాన్ని తాకింది. కొన్ని రోజులు గడిచిన తర్వాత యింటింట జరిగే క్రైస్తవ ప్రార్ధనలలో నేను పాల్గోనుట సంభవించింది. నా స్నేహితుల ప్రోత్సాహంతో వెళ్ళి వారి మధ్య కూర్చున్నాను. అది నా జీవితంలో మొదటి అనుభవము. నాకు మొదటి ఏమీ అర్ధము కాలేదు గానీ నా హృదయంలో మరల గతంలో అనుభవమైన శాంతిని పొందాను. ఆరోజు సందేశాన్ని అందించిన పాస్టరుగారు నాకోసం ప్రత్యేకంగా ప్రార్ధించారు. ఆదివారం ఆరాధనకు ఆహ్వానించారు. నాకు ఆదివారం ఆరాధనకు వెళ్ళాలనే మనస్సు కల్గి క్రమంగా హాజరవుట వలన పాటలు, ఆరాధన బైబీలు సందేశాలు క్రీస్తు సువార్త విధానము అర్ధమగుటకారంభమైనది. క్రీస్తు పరిశుద్ధ జీవితమును ధ్యానించగా నేనే పాపినని గ్రహింపు కల్గింది నా పాపాలన్నీ జ్ఞాపకము రాసాగాయి. నేను పశ్చాత్తాపంతో ప్రార్ధించాను. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. క్రీస్తు సజీవుడు, మార్గం సత్యం జీవం అయనేనని నమ్మాను. క్రొత్త జీవితాన్ని ఆరంభించాను, ఆయన రాజ్యం గూర్చి మరింత వివరంగా తెలిసికోవాలని ఆశించాను, ప్రార్ధించాను. ప్రార్ధనలు ఆలకించేదేవుడని నమ్మాను, నాతో సూటిగా జవాబిచ్చారు. "నెమ్మదిగా, నిబ్బరంగా నన్ను వెంబడించు"అని తెల్పారు. అంతేకాదు నీవు జీవించవలసిన విధానాన్ని నీకు నేర్పించగలనని తెల్పారు. నేను క్రీస్తును మరింత ఎక్కువగా తెలిసికోన గోరి యింటింట జరిగే సంఘ ఆరాధనలకు వెళ్ళుట కారంభించాను. 3 లేదా 4 చర్చి ఆరాధనలు జరిగే గృహాల వద్ద దేవుడే పరిశుద్ధాత్మ నడిపింపులో వాక్యము ద్వారా సూటిగా నాతో మాట్లాడారు.

ప్రకటన 2:2

" నీ క్రియలను నీ కష్టములను నీ సహనము నేనెరుగుదును. నీవు సహనము ఎరుగునన్న వాక్యము నాకు బలాన్ని ధైర్యాన్నిచ్చింది. ప్రభువు నాకు సరియైన మార్గాన్ని చూపండని ప్రార్ధించాను. నా కుటుంబముతో ప్రార్ధించుట కారంభించాను. సాయంత్రము 8-30 మరియు ఉదయం 11-00 గంటల కాలము ఆదివారాలు గడుపుట క్రమంగా పాటించాము. 3 నెలలు గడిచేసరికి ప్రభువే మాకు ఆయన వాక్యము, ఆయన జీవితము, బోధలు నిత్యత్వనియమాలు, మతపరమైన విభిన్న ప్రాంతాలు, ఆయున సృష్టించిన విశ్వం గూర్చిన వివరాలు అన్నీ బోధించుటకారంభించాను. దేవుని వాక్యంలో నేను నిన్ను ఏర్పరచుకున్నాను. భయపడకుము. నా దక్షిణ హస్తము కుడిఎడమకు తిరుగుట నేర్పిగలదు. నిబ్బరముగా

ధైర్యముగా సాగిపో అన్నారు. దైవ పవిత్రాత్మశక్తి గొప్పగా మాపై నిలిచింది. ప్రవచనాత్మకంగా ఎన్నో విషయాలు మాకు తెలియజేసారు. కొన్ని మాకు అర్ధం కాలేదు. కాని పరిశుద్ధాత్మ మీకు తెలియజేస్తుందని సర్వ సత్యం లోనికి నడిపించగలడు. ఈ సత్యాధారముగా మేము ఎన్నో గొప్ప సత్యాలు తెలిసికొనగల్గాము. ఆధారంగా నిగూఢసత్యాలు తెలసికొనగల్గాము.

యిర్మియా 33:3

మా భవిష్యత్తులో పరిచర్య ఎట్లుండాలో ప్రవచనాత్మకంగా వివరించారు. మా కర్తవ్యము బోధించారు. నమ్మి రక్షణ పొందినచో బాప్తీస్మ ఆవశ్యకత తెలిపారు. వాక్యము, ప్రార్ధన, సహవాసము పరిశుద్ధాత్మ, ఉపవాసప్రార్ధన సాక్షి జీవితాలన్ని బోధించారు. 4 సుదీర్ఘ సంవత్సరాలు ఎన్నో విషయాల పెట్టి నేర్చుకున్నాము. దేవుని చిత్తములో మేము కూడా మా యింటిని గృహంలో చర్చి ఆరాధించు రీతిని చూపించిన నడిపించారు. 2008 సంవత్సరం సెప్టెంబరులో ఆరంభించిన ఆరాధనలలో ఆయన శక్తి నుంచారు. అమృతసర్‌లో క్రీస్తు దేవాలయం నిర్మించారు. చీకటి నుండి వెలుగులో అనేకులు నడుస్తున్నారు. దేవుడు గొప్ప శక్తిమంతుడు. సజీవుడు. హల్లెలూయా.

## నామకార్థ క్రైస్తవ జీవితంలో క్రీస్తు నామములో గల శక్తిని ఆశ్రయించాను.

**ఉషాచాండీ, మస్కట్, గల్ఫ్‌దేశం.**

యెహెజ్కేయి 26:20



సజీవులు నివసించు భూమిమీద నేను ఘన కార్యాము కలుగజేతును.

ప్రభువుకే స్తుతి కల్గుగాక. నా పేరు ఉషా. నేను నేడు మస్కట్‌లో జీవితము గడుపుచూ భర్త విజయచంద్‌గారు. యిద్దరు కుమారులతో ఉన్నాను. నామకార్థ క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. భక్తిగల వారంగా కన్పిస్తూ శక్తిని ఆశ్రయించని నాస్తికులుగా లోపల భయంకరపాప జీవితంలో జీవించాను. క్షమించలేని పగనాలో వుండేది. దాని ఫలితంగా నాకు కాన్సర్ రోగినని డాక్టరు తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితము సెకండరీ స్టేజీలో కాన్సరు ఉదృతంగా వ్యాపిస్తూ నన్ను కృంగదీసింది.

రేడియేషను, కీమో థెరఫీలు తీసికొన్ననూ మరణ భయము నన్ను వెంటాడి నీర్సపర్చింది. ఆక్షణంలో శ్రమలో ప్రార్ధించాలని ఆశించి, "యేసూ, దయతో నాకు సహాయము చేయండి" అని మొఱ్ఱపెట్టాను. నేను వెంటనె జవాబు పొందలేదు. నేను నా పడకపై నిలిచి మరణము సమీపించు వేళల్లో నాకుమారుడు 14 సంవత్సరాల వయస్సుగల రోషన్ నన్ను బైబీలు గ్రంధము చేత బూని సమీపించాడు. వాడు తన స్నేహితుల సహకారంతో మంచి విశ్వాసం చర్చి సండే స్కూలుకు వెళ్తూ ప్రభువును ప్రేమించే బాలుడు. అతను ప్రతి రాత్రి వేళ నిద్రపోక ముందు బైబీలు చదువుకొనేవాడు. ఆ రోజు అతని వాక్య భాగములో ఆసక్తికరమైన వాగ్ధానము దొరికింది. నాకు నా బాబు వాక్యం చదివి విన్పించాడు. నేనిపుడు ఆరోజు జ్ఞాపకం చేసికొన్నపుడు చాల ఆశ్చర్యపపడి దేవుని స్తుతించి కృతజ్ఞతగా ప్రార్ధించుట మరువను. ఎందువలననగా ఆయన దయ, ప్రేమ, నాకు కన్పించాయి. నా జీవితంలో ఎన్నడూ బైబీలు తీసి చదవలేదని చెపుటకెంతో సిగ్గుపడుతున్నాను.నావలె ఎందరో నామకార్ధ క్రైస్తవులు క్రీస్తును ఎరుగని వారిగా నుండగా, నా సాక్షము వారికి కనువిప్పు కల్గించి క్రీస్తును ఆశ్రయించాలని నా దీన విజ్ఞప్తి.

మార్కు 11:22,25

"మీరు దేవుని యందు విశ్వాస ముంచుడి ఎవడైనను ఈ కొండను చూచి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయుమని చెప్పి తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగుననెను. ఎవరితోనైనా క్షమించని పాపముంటే పరలోకపు తండ్రి కూడా మీ పాపాలు క్షమించలేడని విరించారు. ఈ మాటలన్నీ సజీవములై నా ముందు నిలిచాయి. నాలో సూటిగా మాట్లాడాయి. క్రీస్తే నిలిచి నాతో మాట్లాడాడాని తలంచాను. చిన్న పసిపిల్ల వాడివలె ప్రతి మాటను నమ్మాను. క్రీస్తుకు స్వస్థతనిచ్చే అధికారముందని పూర్తిగా నమ్మాను. చివరి వాక్యాలు పదే పదే నా హృదయాన్ని తాకాయి. యితరులను క్షమించాలి. అప్పటికే నా హృదయంలో పగతో కోపంతో నిండివుంది. గతంలో నన్ను హీనంగా చూస్తూ నా మీద చెడ్డమాటలు పల్కిన వారందరిపై చాలకోపము పెంచుకున్నాను. మర్చిపోయేదాన్ని కాదు. నా హృదయంలో బలమైన చెట్టు వ్రేళ్ళు భూమిలో బలంగా పాతుకుపోయిన రీతిగా నిలిచాయి. నా పగనే పాప భారం నన్ను కృంగదీసింది. ఆ రాత్రి నేను మోకరించి పశ్చాత్తాపంతో క్షమించమని ప్రార్ధించాను. తెలిసి తెలియక నాలో దాగిన

పాపమంతా ఆయన రక్తం ద్వారా పరిశుద్ధ పరచమని అడిగాను. నా హృదయంలో పెద్ద ఆనకట్ట పగిలినట్టు భారం కల్గింది. ఆ రాత్రంతా ఏడుస్తూనే గడిపాను. నాలో నున్న క్షమించలేని బలహీనతలన్నీ ఒప్పుకున్నాను. నా పాపాలన్నీ ఆయన పాదాలపై ఉంచి క్షమించమని క్రీస్తు నామంతో ప్రార్థించాను. తెల్లవారేసరికల్లా గొప్ప శాంతి నాలో నిలిచింది. నా హృదయాన్ని పూర్తిగా ప్రభువు నన్ను శుద్ధీకరించాలని నమ్మాను. నా హృదయం చాల తేలికగా ఉంది. నాపైనున్న గొప్ప బరువంతా ఎవరో ఎత్తికొని తీసివేసారని భావించాను. అది క్రీస్తు నా కొరకు చేసిన గొప్ప అద్భుత కార్యమేనని నా నమ్మిక. ఆ తర్వాత కార్యమేనని నా నమ్మిక. ఆ తర్వాత రెండవ అద్భుతంగా ఒకే ఒక్కమాట నా కేన్సర్ వ్యాధి స్వస్థతకై ప్రార్థించాను. నేను ప్రార్థించినపుడే ఆయన నా ప్రార్థన ఆలకించి తప్పక జవాబిస్తారని నమ్మాను. మార్కు సువార్తలో చెప్పిన వాక్యం పర్వతాన్ని తొలగించమని ప్రార్థిస్తే జరుగుతుందని నమ్మాలి. అదే నమ్మకంలో నాలో నిలిచింది. రాత్రంతా యాకోబు వలె ప్రార్థనలో పెనుగులాడాను. చివరకు తెల్లవారిన వేళలో నిద్రపోయాను.

నా మనస్సు నిండా మనశ్శాంతి కల్గింది. ఆ తర్వాత కేన్సరు రోగము గూర్చి నేను ప్రభువును స్వస్థత అడిగిన వెంటనే నమ్మకంతో డాక్టర్లను చేరాను. వారు చాల వివరంగా పరీక్షించి చాల ఆశ్చర్యపడ్డారు. యిది మెడికల్ చరిత్రలోనె అద్భుతము. మరోకసారి పరిక్షించి చూసారు.వారు పరీక్షలు రెండవసారి చేయగా కేన్సర్ కణాలే ఏమాత్రము కన్పించకపోవుట ప్రభువు నా ప్రార్థనలు ఆలకించి చేసిన గొప్ప అద్భతమని ఆయన దయ ప్రేమ నా పై నిలిచి నా ప్రార్థన ఆలకించారని కన్నీటితో దేవుని స్తుతించి ఘనపర్చాను. నేను గతంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్‌లో చేసాను. 19 సంవత్సరాలు సిండికేటు బ్యాంకులో పని చేసాను. 1992 లో స్వస్థత పొందాను. ఈ అనుభవము తర్వాత 10 సంవత్సరాలు గడిచాయి. నిజంగా నాలోనైన పగ మనస్సులో నిలుపుకుంటే అదే శారీరక అస్వస్థతలకు ఆధారమని నా జీవితమే బహిరంగ సాక్షంగా చెప్పగలను. ఆయన నమ్మదగిన దేవుడు ప్రభుని ఆశ్రయించి ఆధారపడినవారికి ఏమేలు చేయక మానడు.

నన్ను నా రక్షకుడు శారీరకంగా ఆత్మీయంగా సంపూర్ణ స్వస్థతనిచ్చి నన్ను ప్రేమించారు. నా జీవితాన్ని ఊహించలేని రీతిగా మార్చారు. నా ఆలోచనాధోరణి అంతా మార్చేసారు. నేను దేవుని గూర్చిన జ్ఞాపకం గూర్చి వివరంగా తెలిసికొనగోరి

బైబిలు కాలేజీలో చేరాను. నేను నా ప్రసంగాల ద్వారా నా అద్భుత స్వస్థత సాక్షము ద్వారా యితరులకు వాక్యాన్ని వివరిస్తూ క్రీస్తు సజీవుడని, పునరుద్ధానుడైన క్రీస్తు ప్రభావాన్ని శక్తిని గూర్చి ప్రకటించు ధన్యత పొందాను. ఆయనే మనుష్యుల జీవితాన్ని మార్చగల సమర్ధుడు. తలంపులను, జీవిత విధానాలు, పరిస్థితుల మార్చగలడు. యేసు వంటివారు ఏదేవుడు లేరు. కృపా కనికరాల నిధి. నిన్నే కీర్తింతును. నిన్నే సేవింతును. నీ సన్నిధిలో మోకరించి నీ నామమున మ్రొక్కి కీర్తింతు ప్రభూ ఆమెన్.

## క్రీస్తులో నూతనజీవితం కనుగొన్నాను.

**ప్రభాకర్.బీరా, అమెరికా.**

కీర్తనలు 91:15



"అతడు నాకు మొఱ్ఱ పెట్టగా నేనతనికి ఉత్తరమిచెదను. శ్రమలో నేనతనికి తోడైయుండెదను".

ప్రభువు గొప్ప నామమునకు సదా స్తుతి కల్గుగాక. నా పేరు ప్రభాకర్. ఆంధ్రప్రదేశ్‌లో, తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో నా బాల్యము గడిపాను. నేను నా కుటుంబీకులంతా హిందూ సాంప్రదాయలనే అనుసరించాము. నా బంధువుల అమ్మాయి రజని వారి కుటుంబము కొన్ని సంవత్సరముల క్రితము క్రీస్తును నమ్మారు. నా వివాహం తర్వాత అమెరికా రావడం జరిగింది. న్యూ జెర్సీ చేరాక నా భార్య సలహామేరకు ఆమెరికాలో తెలుగు సహవాసం కొరకు ఇంటర్‌నెట్‌ను ఆశ్రయించగా రావే సంఘం తెలుగు ఆరాధన దొరికింది. 2008వ సంవత్సములో నా ఉద్యోగం పోయే ఆరోజుల్లో అపెండసైటస్ ఆపరేషన్ జరిగి చాల బాధపడ్డాను. అప్పటి నుండి నడుము నొప్పి. శరీరమంతా బాధ, ఒంటరితనం యివన్నీ నన్ను చాల దుఃఖపర్చేవి. రావే చర్చిలో పెద్దలైన మేరిస్‌గారు, రూపాగారు, క్రిష్టాపర్‌గారి కుటుంబాలు నన్ను చాల ప్రేమతో చూచేవారు. వారు నన్ను ప్రార్ధనా సమావేశాలకు ఆహ్వానించేవారు. మొదటిసారిగా చేయాలన్నారు. మేము గొప్ప వైద్యుడైన క్రీస్తును నమ్మాము గనుక ఏపరీక్షలు చేయించుకోమనియు, బాబు ఏ రీతిగా పుట్టిననూ, బ్రతికించుకోగలము గానీ అబార్షను ద్వారా శిశుహత్యకు ఒప్పుకోలేమని స్థిరంగా చెప్పాము.

మేము దేవుని బిడ్డలము గనుక సమస్తాన్ని ఆయనే చూచుకోగలమని పూర్తిగా నమ్ము చున్నామని డాక్టర్లతో ధైర్యంగా చెప్పాము. సరిగ్గా క్రిస్మస్ కాలంలో ఆనందం లేకుండా సైతాను ఎన్నో భయాలు పెట్టి మమ్ము నిరుత్సాహపర్చింది. బాబు కళ్ళు కనబడవు, మాటలాడలేడు, వినలేడు, నడువలేడు ఏదో జరగవచ్చునన్నారు. ప్రేయర్ సెల్‌లో సులోచనా ప్రకాశ్ అంటీగారు వారి సలహాలు ప్రార్ధనలతో పాటు వారి బృందంచేసే ప్రార్ధనలు సలహాలు మాకు బహు ధైర్యము కల్గించేవి. ప్రతి నెల పరీక్షలలో గుండెలో రంధ్రములు అదే సైజులోనున్నాయి. మెదడులో ఫ్లూయిడ్ వుందని చెప్పుట వల్ల నిరాశ ఆవరించేది. ధైర్యము తెచ్చుకొని బైబిలు వాగ్ధానాలు నమ్ముట వల్ల స్థానికంగా విశ్వాసుల ధైర్యం చెపుట వల్ల మేము క్రీస్తులో నిబ్బరంగా నిరీక్షణ గల వారంగా నిలిచాము. మా బాబుకు ఐజక్ అనే పేరును బట్టి నీరోసర్జన్ గారు మీరు క్రైస్తవులా? అని ప్రశ్నించి ఆదరించి దేవుడు అద్భుతాలు చేయు శక్తి మంతుడు అని స్వయంగా ప్రార్ధించుట మాకు ఎంతో ధైర్యము కల్గించి అభయము కల్గింది. సమయోచిత సహాయము ఆయన చిత్తంలో నున్నవారు ఎల్లపుడు పొందగలరనే వాగ్ధానము మా పట్ల నిజమయింది. బాబు మొదటి నెల వయస్సులో ఊపిరి అందేదికాదు. మెదడు ఏర్పడనందున మూర్ఛలు వస్తాయన్నారు. మాకే ఈ శ్రమలెందుకు వస్తున్నాయి? మేము క్రొత్తగా క్రీస్తు దేవుడని గాఢంగా ప్రేమించి నమ్ముకొని ప్రార్ధనలు నేర్చుకొని, వాక్యము చదివి విశ్వాసులతో ఆనందిస్తున్నాము. లోకస్తులవలె త్రాగుడు వంటి దురభ్యాసాలు కల్గి దేవుని ఎరగని వారిగా వ్యర్ధ జీవితంలో లేము. ప్రభువని నమ్మిన వారికి శ్రమలెందుకు వస్తాయి. మా సందేహాలన్నీ తీర్చుట కు దైవ వాక్యమే ఆధారము. నీతి మంతులకు కలుగు ఆపదలు అనేకములు. ప్రభువే తప్పిస్తారు. శ్రమలో ఆదరిస్తాను. తప్పిస్తాను. భయపడకు. నిన్ను ఎన్నుకున్నాను. ఏడు బాధలు కల్గినను తప్పిస్తాను. నిన్ను కాపాడు వాడు కునుకడు నిద్రించడు, ఈ వాక్యాలన్నీ క్రీస్తును ప్రేమించు వారి కొరకే కదా! కనిపెట్టి ఓర్పుతో ప్రార్ధించుట తప్పవేరే దారి మాకు లేదు. నీవే మాకు దిక్కు అని ప్రార్ధించేవారము. కొన్ని నెలల తర్వాత వైద్య పరీక్షలో గుండె రంధ్రాలు పూడుచున్నవి. త్వరలో పూర్తిగా సరికావచ్చు. భయపడవద్దన్నారు. ఆ అనుభవం చాల గొప్ప అద్భుతంగా భావించాము. దేవునికే మహిమ. మొదటి చెవి పనిచేయదన్నారు. రెండవ పరీక్షలో చెవి బాగుందన్నారు. రెండవ పరీక్ష గుండె రంధ్రాలున్నాయి. ఆపరేషన్ భవిష్యత్తులో తప్పదన్నారు. అది కూడా పూడిపోతున్నాయి. అదే డాక్టర్లు అభయమిచ్చారు. మూడవ పరీక్ష మెదడులో నీరుండి రెండవ మెదడు

సరిగ్గా ఏర్పడలేదన్నారు. ఫిట్స్ వస్తాయి, మాట్లాడలేడు, కళ్ళు కన్పించవు, అంగవైకల్యం రావచ్చున్నారు. ఫిజికల్ థెరఫీ చేయాలన్నారు. యీ అనుభవాలన్నీ తలపోయాగా ఒక ప్రక్క విశ్వాసము, మరోక ప్రక్క అపనమ్మిక ఆవరించేవి. ఎవో గొట్టాలు మెదడులో అమర్చాలన్నారు. అన్ని వింటూ ప్రార్ధన చేసికొని ఊరకుండి దేవుడిచ్చు రక్షణకై కనిపెట్టేవారం 40 రోజుల ఉపవాసంలో ఉండి కనిపెట్టుటకారంభించాము. సులోచనా అంటీగారు సెప్టెంబరు 12 గంటలకు ప్రార్ధన చేసికొండి చాలు అన్నారు. ఉద్యోగం చేస్తున్న నాకు అనుకూలంగా సలహా యిచ్చారు. రజని, నా భార్య వాళ్ళ అమ్మ నేను కలసి ప్రార్ధించేవారం. గతంలో జనవరి 15 వ తేది నాతో మాట్లాడారు. ఏది మీకిష్టమో దాన్ని అడగండి అన్నారు. నేనే నిన్ను ఎన్నుకున్నానన్నారు. ఆ వాగ్ధానం ఆధారంగా రోజూ ప్రార్ధించగా సెప్టెంబరు 17, 2012 రిపోర్టు ద్వారా గొప్ప డాక్టరు గారి రిపోర్టును బట్టి నా బిడ్డ ఐజక్ మెదడు వాపు తగ్గింది. అన్నీ నార్మల్‌గా ఉన్నాయి భయపడనవసరం లేదన్నారు. గొప్ప ఆనందంతో ఉత్సాహంతో ప్రేయిర్ సెల్‌లో సాక్షాలు తెలిపాము. ఆ రోజు డాక్టరు రిపోర్టు కాదు ప్రభువా మీరే స్వయంగా మీ రిపోర్టు స్వీకరిస్తామని ప్రార్ధనగా ఆయన అద్భుత స్వస్థత రిపోర్టు అందుకున్నారు. దేవుడు చాల గొప్ప రక్షకుడు. హాల్లెలూయా.

## నేవెళ్ళు మార్గము నా యేసుకే తెలియును.

**రజినీ ప్రభాకర్, అమలాపురం.**

ఎఫెసి 2:5



"కృపచేత మీరు రక్షింపబడియున్నారు. ప్రభువు నామముతో శుభములు. నా బాల్య జీవితమంతా హిందువుగానె గడిపాను. నాకు దగ్గర బంధువుగా ప్రభాకర్ అనే విద్యావంతుడిని వివాహమాడాను. నేను కూడ ఉన్నత విద్యాభ్యాసం ముగించాను. తెలియని రీతిగా మా బంధువులు స్వకీయులు క్రీస్తును అంగీకరించారు. నేను క్రీస్తును నమ్మాను. నా భర్తకు క్రీస్తు గూర్చి తెలియదు. ప్రార్ధనలు ఎట్లుంటాయె అమెరికా వచ్చి ఒంటరిగా నున్న రోజులో ఇంటర్‌నెట్ ద్వారా రావె సంఘంతో పరిచయాలు ఏర్పరచుకున్న తర్వాతనె గ్రహించాను. నా భర్తకు ఉద్యోగ స్థిరత లేక కొంతకాలలో తిరిగి ఇండియా

చేరాను. నా భర్త న్యూజెర్సీలో ఉండి ఒంటరిగా శ్రమలుఎదుర్కున్నారు. మేరిస్ పట్టాభిగారు, రూపా మైఖేల్‌గారు బండారు క్రిష్టాఫర్ గారు నా భర్తకు పరిచయమయ్యారు. 2009వ సంవత్సరంలో రావె సంఘం నిర్వహించిన ప్రెయిర్‌సెల్ ఫోన్ ద్వారా సహవాసంతో చేరాను. నా భర్తకు ఉద్యోగం పోవడం, తిరగి మరలా స్థిరపడిన తర్వాత నేను కూడా వచ్చి ప్రార్థనలలో పాల్గొని గొప్ప ఆత్మీయ మేలు పొందాము. నా భర్త మొదటిగా రూపాగారి యింటివద్ద ప్రార్థనలలో పాల్గొని క్రీస్తు ప్రేమ రుచి చూచారు. వారి ప్రేమ ప్రోత్సాహంలో సంఘ సహవాసం కల్గి నా భర్త శారీరక రుగ్మతలన్నీ తొలగిపోయాయి. రక్షణ స్థిరత కల్గింది. సులోచనా ప్రకాష్ ఆంటీగారి ప్రార్థనలు హెచ్చరికలు మా కుటుంబానికి వెన్నెముకగా నిలిచి అనుక్షణము గొప్ప ఆలంబన కల్గించి, క్రీస్తులో కొనసాగే ధన్యత పొందుచున్నాము. పెండ్లయి నాలుగు సంవత్సరాలయింది. బిడ్డ కావాలనే ఆశతో ప్రెయిర్ సెల్‌లో ప్రార్థన విజ్ఞాపనకై కోరగా అయిదు రోజులు కొందరు విశ్వాసంతో అంకిత భావంతో చేయు ప్రార్థనా ఫలితంగా నాకు గర్భఫలము లభించింది.

ముందుగా నాకు నా భర్తకు రక్త పరీక్షలు అవసరమని డాక్టర్లు చెప్పారు. మాకు డాక్టర్లను ఆశ్రయించక పరమ డాక్టరయిన ప్రభువుని ఆశ్రయించాము. నా భర్తకు 26 సంవత్సరాలు మాత్రమే బిడ్డలకై కొరిన వెంటనె ప్రభువు కనికరించారు. ఒకసారి యింటివద్దనె క్రిందపడిపోయాను. ప్రభువు కొన్ని పాఠాలు నేర్పించారు. కాపాడి సంరక్షించారు. గర్భవతిగా ఏ లోటూ రాలేదు. 8వ వారంలో నా బిడ్డ గుండె చప్పుడు వినాలన్నారు. డాక్టర్ల పరీక్షలలో మొదట సవ్యంగానె ఉందన్నారు. 11వ వారంలో మరలా పరీక్షలో సరిగ్గా పోజిషన్‌లో పిండం లేదని ఆ పరీక్ష వాయిదా వేశారు. మరొకసారి లోపల ద్రవం తీసి ఏదైన లోపములుండునేమో పరీక్ష చేయాలన్నారు. మాకెట్టి లోపాలున్నాయో మేమే నమ్మిన క్రీస్తు మాకున్నారని నమ్మి నిరాకరించాము. అ తర్వాత అల్ట్రా సౌండ్ పరీక్షల ద్వారా బాబు పుడ్తడని తెలసికొని అత్యానందంతో ఉప్పొంగిపోయాను. కుమారులు యెహోవా యిచ్చు స్వాస్థ్యము. గర్భఫలము ఆయన యిచ్చు బహుమానమేనని దృఢంగా నమ్మి స్తుతించాము. మా ప్రార్థనా సెల్ బృందమంతా ఆనందించారు. దేవుని స్తుతించారు. మేము ఆనందం నుండి తేరుకొనే సరికి పిడుగులాంటి వార్తలలో మమ్ములను అతి భయంతో దుఃఖసాగరంలో ముంచేసిన వార్త డాక్టర్లు తెలిపారు. మీ బాబుకు మెదడు సరిగ్గా

రూపుపొందలేదు. ఎదగలేదు. భవిష్యత్తులో మాట్లాడలేడు. మనమాలు అర్ధం చేసికోలేకపోవచ్చునన్నారు. మానసికంగా కృంగిపోయిన మమ్ములను ప్రేయర్‌సెల్ సభ్యుల ప్రార్ధనలు ప్రోత్సాహము నిరీక్షణ నిలబెట్టాయి. అదే రోజు ఒక అంటీ జాన్సీ రమేష్ గంటా గారు వారి సాక్షం చెప్పగా చాల ధైర్యం కల్గి నా కొరకే ప్రభువు ఆమె ద్వారా సాక్షము చెప్పించినందుకై కృతజ్ఞత తెల్పాను. ఆమె చెప్పిన సాక్షము "నేను మొదటి గర్భవతిగా 5వ నెలల సమయంలో ఒక డాక్టరు స్కాను ద్వారా తెల్పినదేమనగా మెదడు భాగం కన్పించలేదు. అంగవైకల్యంతో నున్న బిడ్డ అనవసరం గనుక అబార్షన్ ఫలానా రోజు చేస్తానన్నారు. ఆ ముందు రోజు నేను దఃఖంతో ఏడ్చి ఆస్పత్రిలో ప్రోసీజర్‌కై సిద్దపడ్డాను. ఎందుకో ప్రభువును ప్రార్థించాను.

నీ చిత్త మేమయినా అంగీకరించగలను ప్రభువా కానీ నా బాధ చూచిన నా భర్త ఆరోజు వెంటనే రెండవ అభిప్రాయం రెండవ డాక్టరు దగ్గర తీసికొని మరలా పరీక్షలన్నీ చేయించుకుందాము అని తెల్పి వెంటనే మరోక డాక్టరును సంప్రదించాము. ఆయన పరీక్షలన్నీ చేసి, "అమ్మా, పండంటి బాబు నీ గర్భంలో అన్ని అవయవాలతో కన్పించాడు. ఏ చింతా వద్దు. ధైర్యంగా యింటికి  వెళ్ళు". ఒక్కసారిగా నా హృదయం ప్రభుని పట్ల కృతజ్ఞతలో ఉప్పొంగింది. లేనివి, ఉన్నట్లు, ఉన్నవి లేనట్లు, అసాధ్యలు సుసాధ్యాలు చేయగల దేవుడు మనకున్నాడురజనీ, నీవు ప్రభువుని నమ్ము. అవిశ్వావి కాక విశ్వాసిగా నిరీక్షించు. నా పట్ల చేసిన అద్భుతం నీకు చేస్తారని నాలో పరిశు ద్ధాత్మ ద్వారా నీకు చెప్పమని హెచ్చరిక కల్గింది. యిది ప్రభువు చిత్తంలో శ్రమగనుక శ్రమలో తోడై యుంటాను. మొఱ్ఱ పెట్టమని ప్రభువు చెప్పారు కదా! అన్నారు. ఇక మా జీవితంలో డాక్టర్లతో చాలకాలము వెంటపడుటలోనె గడిపాము. ప్రతినెల పరీక్ష చేసి మెదడు స్థితి చూడాలన్నారు.

నాకు అందోళన అధికము కాగా డయబెటీస్ వ్యాధి ఉందన్నారు. దానికై మరోక అస్పత్రికి వెళ్ళేవారము. ఆ జబ్బుకై ప్రత్యేక భోజనము, మందులు ద్వారా నలిగిపోయాను. అన్నిటిని మించి భయము ఆందోళన లోలోపల దిగులు ఆవరించాయి. మరలా ప్రార్ధనాసెల్‌లో విశ్వాసుల ప్రార్ధనలు, హెచ్చరికలు, మేము ఒంటరి ప్రార్ధనలు, కలసి ప్రార్థించుట. ఉపవాస ప్రార్ధనలు యీ రీతిగా గడిపే వారము. ప్రభువు చాల గొప్ప వాగ్దానాల ద్వారా ధైర్యపరచేవారు. గతంలో నా ఓవరీస్ పై గడ్డ ఉన్నదన్నారు. నేను ఎస్.ఎస్.సి చదివే రోజుల్లో అదే సమస్య ఉండేది. మందుల ద్వారా

క్రమంగా నెలసరి క్రమము చేసి ఆరోగ్యం పొందుట ప్రభువు కృప ద్వారా డాక్టర్లు సహాయపడ్డారు. అదొక అద్భుతము. ప్రభువు మాతో వుంటూ వాక్యం ద్వారా బలపర్చసాగారు. నెలలు నిండాయి. బాబును డెలివరీ చేయాలంటే సిజేరియన్ ఆపరేషన్ అవసరమన్నారు.

మా అమ్మగార్ని రమ్మని వీసా కోసం మరలా అందరం ప్రార్ధించాము. ప్రేయర్ సెల్ వారంతా ప్రతి అవసరంలో నాతో సహకరించి ప్రార్ధించేవారు. అమ్మ నాకు తోడుగా ప్రార్ధించుట నాకు శక్తినిచ్చింది. ఆపరేషన్ బాధకన్నా బాబు ఆరోగ్యస్థితి నన్ను ఆందోళన కల్గించేది. నా భయానికి తగిన రీతిగానే బాబుకు మొదటిరోజున చెవులు విన్పించుచున్నాయో లేదోనని పరీక్షించగా వాడు అపజయం పొందగా అందోళనతో మరలా ప్రభువు పాదాలను ఆశ్రయించాము, విశ్వాసం వున్ననూ అపనమ్మకం రాకుండా సహాయము చేయమని ప్రార్ధించేవారము. మరొక అద్భుతముగా రెండవ పరీక్షలో చెవుల వినికిడి ఉందని పరీక్షలో విజయముందని డాక్టర్లు తెలిపారు. దేవుని స్తుతించాము. మా బాబుకు ఐజక్ అని పేరు పెట్టాము. ప్రభువునకే ఐజక్‌ను సమర్పించగాను. మాకు నవ్వు కల్గించాలనే ఆ అర్ధం గల పేరు పెట్టుకున్నాము. బాబు పేరు చూచి మాకు సహాయపడిన డాక్టరు మమ్ములను పలుకరించారు. మా క్షేమం అడిగారు. బాబును పరీక్షించగా వాడికి గుండెల్లో రెండు రంధ్రాలున్నాయన్నారు. ఈ వార్త మాకు తట్టుకోలేని దుఃఖం కల్గించగా కృంగిన సమయంలో ఆ డాక్టరు క్రీస్తు విశ్వాసిగా మమ్ములను ఆదరించి ధైర్యపరచి ఆమె యేసు నామంతో ప్రార్ధించారు. మరలా ప్రేయర్ సెల్ నడిపించే సులోచనా ఆంటీని, వారి బృందాన్ని ఆశ్రయించగా ఎంతో భారంతో ప్రార్ధించి మమ్ములను వాక్యం ద్వారా ధైర్యపర్చారు. సెల్‌ఫోన్‌లో చెప్పు సందేశాలన్నీ ప్రభువే సూటిగా మాతో మాట్లాడేవారు.

అనుక్షణం క్రీస్తుపై ఆధారపడుట నేర్పించాను. ఆయన కట్టడములను నేర్చుకొనుటకు శ్రమనొందుట మాకు మేలాయెను. ఇక మరొక గుండె డాక్టరును ఆశ్రయించవలసివచ్చేది. ఒక రంధ్రము ఉండే సమస్య కాదు రెండు రంధ్రాలుండుట విచారకరమని తెల్పి అది క్రమంగా మూసుకొని పొగలవో లేదో క్రమంగా చేయు పరీక్షల ద్వారా తెలిసికోవాలన్నారు. ఇక ప్రతిదినమూ నిరీక్షణలో రంధ్రాలు పూడాలి ప్రభువా అని ప్రార్ధించేవారు. గుండె ఊపిరి తీసికొనుటలో శ్రమ పడేవాడు. నాలో నిరాశ చోటు చేసికో సాగింది. చాల దఃఖం వచ్చేది. వింత భయము ఆవరించేది.

నేను బిగ్గరగా ఏడిస్తే నా తల్లి, నా భర్త కంగారు పడతారని రెస్ట్‌రూములోనికి వెళ్ళి ఒంటరిగా తలుపు వేసికొని తనివి తీరా ఏడ్చుకొనేదాన్ని. ఒక్కొక్కసారి నా జీవితమెందుకు? యీ లోటు గల బిడ్డ మరణాన్ని ఎందుర్కొగలనా? లేదా అంగ వైకల్యాన్ని తట్టుకోగలనా? ఆత్మహత్య మేలనే సైతాను ఆలోచనలు ముసిరాయి. వెంటనే ప్రభువు ఆత్మ నన్ను చేరి సైతాను బలహీనపర్చుచున్నదనే గ్రహింపునిచ్చి వెంటనే కాలుజారెను తలంచిన సమయంలో కృప నన్ను లేవనెత్తి ధైర్యపర్చింది. “నా ప్రాణమా, ఎందుకో కృంగియున్నావు. యెహోవా యిరే ఇంకనూ నిరీక్షణ ఉంచుము నీవు. ఈ బాధలే కఠిన శ్రమలు అవమానములే కల్గినవేళ, నీ కొరకై బలియైన యేసుప్రేమను తలపోయూము. అల్పకాల శ్రమల పిదప, ఆదరించులె ప్రభువు”. పాట నాకు ఆదరణ ధైర్యం కల్గించాయి.

ప్రభువా నాకు వ్యతిరేఖ తలంపులను తొలగించి ఆశాభావాలతో నన్ను నింపండని భారంతో ప్రార్థించేదాన్ని. నా భర్త కూడా దుఃఖ భారంతో కృంగియుడేవారు. ఉద్యోగ బాధ్యతల్లో నలిగిపోయేవారు. అద్భుతంగా ఆయన ఆఫీసరు మంచి క్రైస్తవుడైనందున జాలి కల్గి, సెలవులిచ్చి బాబును హస్పటల్‌లో చూపించు అను గ్రహం కల్గించి యోగ క్షేమాలు అడుగుట ప్రభువందించిన ప్రేమయే. ఒక భక్తుని హెచ్చరిక నాలో బాగా పనిచేసింది. మంచి బాబునిచ్చి మంచి ఆప్తులకై దేవుని స్తుతించాము. కుటుంబ జీవితంలో భార్యభర్తలు ఒకే విశ్వాస జీవితం జీవించుట గొప్ప ధన్యత మే యిద్దరమూ క్రీస్తు విశ్వాసులుగా యీ గొప్ప నెమ్మది కల్గేది. సెల్‌ఫోన్ ప్రార్ధనా బృందం, సందేశాలు ప్రార్ధనలే మాకు ఆధారమయ్యాయి. యిద్దరము కలసి ప్రార్థించేవారము.

కళ్ళు కన్పిస్తాయో లేవో, నడవగలడో లేడో, మాట్లాడ శక్తి వుండగలదో లేదో యిదే ఆందోళన భయంతో ప్రతి దినమూ గడిపేవారం. డాక్టర్ల సూచనను బట్టి మెదడులో నీరందని, చిన్న మెదడు సరిగ్గా ఏర్పడలేదని ప్రతినెలా పరీక్ష చేసి పరిస్థితి చూడలని చెప్పేవారు. మి బాబు మెదడు డెవలప్ కానిచో మేము చేయగల్గిందేమి లేదు. కనిపెట్టి చూడాలన్నారు. మేమే ప్రభువు పాదాలు పట్టుకొని ఆశ్రయించి ఓర్పుతో కనిపెట్టసాగాను. దేవుని స్తుతించి దేవుడిచ్చిన అందమైన బిడ్డకై కృతజ్ఞత చూపాక అద్భుతాలు ఆరంభమయ్యాయి. సి.టి.స్కాన్ తీసి డాక్టర్లు పరిస్థితులేవి మార్పులేదు. బ్రెయిన్‌లో ఫ్లూయిడ్స్ ఏమి తగ్గలేదు. ఎక్కువగా ఉంది అన్నారు. గుండె రంధ్రములు పూర్తిగా అదే స్థితిలో ఉన్నాయని రిపోర్టు వచ్చాయి. నిరుత్సాహం ఆవరించగా ప్రభువు

వాక్యాలు గొప్పగా బలపర్చాయి. ఒకసారి ప్రభువు సూటిగా మాట్లాడారు.

యెషయా 54:4,10

"యెహోవా నన్ను పిలుచుచున్నాడు. నిమిషమాత్రము నిన్ను విసర్జించితిని గొప్ప వాత్సల్యముతో నిన్ను సమకూర్చెదను". పర్వతములు తొలగిపోయినను, మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు. ప్రయాసడి గాలివాన చేత కొట్టుబడి ఆదరణ లేక ఉన్నదానా నేను నీలాంజనములలో నీ కట్టడమును కట్టుదును.

యెషయా 54:17

"నీకు విదరోధముగా రూపింపబడిన యే ఆయుధము వర్ధిల్లదు. ఈ గొప్ప ఆదరణ వాగ్ధానాలు నా గుండెల్లో గుబులంతా తీసివేసాయి. బాబుకు బ్రెయిన్ డెవలప్ కాకపోతే మూర్చలు కాడా రావచ్చునని డాక్టర్లు చెప్పారు. యీ భయాలతో ఆదివారం చర్చికి వెళ్ళగా నాకు సమీంపగా ఒక పాప మూర్ఛవచ్చి క్రిందబడి కొట్టుకొని బాధపడుట స్వయంగా చూచాను. అయ్యో, నా చిన్న బాబు ఈ రీతిగా శ్రమపడగలడా? అని దఃఖంతో నలిగిపోయిన సమయంలో ప్రభువు నాతో సూటిగా మాట్లాడారు "అమ్మా, నీకు యీ రీతిగా ఆలోచించే సమయం నీకిస్తున్నాను. నీ స్వంత బాబు ఎదుర్కొగల బాధ కొరకే బాధపడ్తున్నావు. అప్పటికే బాధలో నున్న పాప కోసం నీవు ప్రార్ధింపలేవా? ఈ రీతిగా శ్రమపడేవారికోసం ప్రార్ధించే భారం నీకు పెడ్తున్నానమ్మా" అని బోధించరు. నాలో నిజంగా ఆలోచన వచ్చింది. దేవుని చిత్తంలో మనమెదుర్కొనే శ్రమలన్నీ మనవలె శ్రమపడినవారిని ఆదరించి నిలుచుటకేనని నమ్మాలి. ఆ తర్వాత బాబు కొరకు ఆస్పత్రిలో పరీక్షకై వెళ్ళాను. ఆ ప్రాంతంలో పెద్ద తలలతో ఆకారం లేని పిల్లలను చూచాను, వారిని చూస్తేనే భయం కల్గింది. మరోకసారి ప్రభువు హెచ్చరించాడు. వారిని చూచి జాలిపడి భయపడుట కాదుగానీ ప్రార్ధించు అవసర ముందని తెల్పారు. మరొక 6 వారాల తర్వాత పరీక్షలకు తిరిగి రమ్మన్నారు. ప్రార్ధనా గుంపులో కన్నీటితో ప్రార్ధిస్తున్న ప్రార్ధనలు విన్నాక, నేను తల్లిగా చేయలేనంత భారంతో యితర తల్లులు ప్రార్ధన చేస్తున్నారు. ప్రభువా నకే వందనాలని తెల్పుకున్నాను. సులోచనా ప్రకాష్ అంటీ మాటలు చాల ఆదరణనిచ్చేవి. అమ్మరజనీ, ఆయన మనలకు సమీంపగా ఉండి ఆదరించే దేవుడు. నీకొసం ప్రార్ధించగా యిచ్చిన వాక్యము నమ్మాలి అన్నారు.

యెషయా 19:22

"యెహోవా వారిని కొట్టును. స్వస్థతపర్చవలెనని ఐగుప్తీయులను కొట్టును. వారు యెహోవా వైపు తిరుగగా ఆయన వారి ప్రార్ధనలనంగీకరించి వారిని స్వస్థతపర్చును. అమ్మా, మన శాపాలన్నీ ఆశీర్వాదాలుగా మార్చగలదు. ప్రభువు ఏది చెప్పారో అది చేస్తారు. ఏది చూపిస్తారో అది మనము స్పష్టంగా చూడగలము. మీరు యీ విజ్ఞపనలన్నీ మా కందించుటను బట్టి ప్రభువు విలువైన పాఠాలు నేర్పించుచున్నారు. ఒకరి భారాలు ఒకరు భరించాలి. ఒకరి నొకరు ప్రోత్సహించుకోవాలి. నమ్మకముంచిన వారు వర్ధిల్లుతారు. మన విశ్వాసమే మన విజయము. గనుక నమ్ముట నీవలనైలేనమ్ము వానికి సమస్తము సాధ్యమగును తల్లీ, ఉపవాసంతో ప్రార్ధించండి సైతానును ఎదిరించండి వాడు పారిపోతాడు. నీ బిడ్డ రిపోర్టులన్నీ తారుమారు చేయగల సమర్ధుడు ప్రభువే. మన విశ్వాసం ప్రార్ధనలను వ్యర్ధము చేసేవాడు కాదు మన ప్రభువు. వెంటనే భక్తితో ప్రార్ధించాను. నీవే నమ్మదగిన దేవుడవయ్యా. నన్ను చేరదీసిన దేవుడవు నీవేనయ్యా. బాబు బ్రెయిన్‌లో సింద్రోమును తొలగించాలంటే ఫిజియోథెరఫీ కూడా అవసరము. కండ్లు కనబడక పొవచ్చునని నిరుత్సాహపర్చారు. ఏవో ట్యూబులు మొదదులో పెట్టి కడుపుకు చేర్చాలన్నారు. నా భర్త 40 రోజులు ఉపవాసం ప్రార్ధించాలని నిర్ణయించుకున్నాము. కొన్ని రోజులు గడిచాయి. ప్రార్ధనా సెల్ వారి ప్రార్ధనల ధైర్యంతో సెప్టెంబరు 17, 2012లో పరీక్షలు చేయించాము. గొప్ప డాక్టరుగారిని సంప్రదించగా ఆయన బాగా పరీక్షించి ఎమ్.ఆర్.ఐ, సీటిస్కాన్‌ల ద్వారా బాబు సంపూర్ణంగా బ్రెయిన్ సరిగ్గా ఉంది. గుండెలో రంధ్రాలు పూడుచున్నాయి. ఫిజియోథెరఫి అవసరతలేదు. మీ బాబు ఆరోగ్యంగా వుంటాడు. భయంవద్దు అన్నారు. డాక్టర్ల రిపోర్టు కాదు దేవుని రిపోర్టు గారు ప్రభువు ప్రతినిధిగా మంచి రిపోర్టునిచ్చారు. దేవుడు గొప్ప అద్భుతకరుడు. హల్లెలూయా. నా జీవితంలో క్రీస్తు చాలిన దేవుడుగా నిలిచారు. ఆమెన్.

# క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే నిజరక్షకుడు ఆయనే ఏకైక మార్గమని కనుగొన్నాను.

**భూపెంధర్, మోనా.**

యెషయా 56:7



'' నా ప్రార్ధనా మందిరములో వారిని ఆనందింపజేసెను. నా బలి పీఠము మీద వారర్పించు దహన బలులను బలులను నాకు అంగీకారమగును. నా మందిరము సమస్త జనులకు ప్రార్ధనా మందిరమునబడును. ప్రభువు నామముతో మీకు నా శుభములు. నేను ఇండియాలో పుట్టి పెరిగాను. వృత్తి రిత్యా టెక్నాలజీ ప్రొపెషనల్‌గా కెనరా బ్యాంక్‌లో సాఫ్ట్‌వేర్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నత ఉద్యోగిగా నిలిచాను. ఆ సంవత్సరంలో మంచి గుర్తింపు అవార్డులు పొందాను. నా భార్య బ్యూటీక్లినిక్ కెనాడలో ఆరంభించింది. ఆడవారికే ప్రత్యేకత గల వ్యాపారం దివ్యంగా కొనసాగించేది. మా యిద్దరిదీ సిక్కుల కుటుంబము భూపెందర్, మోనా గా మేము అందరితో చాల స్నేహంగా సుఖంగా జీవించి, సిక్కు మత గ్రంధాలన్నీ పఠిస్తూ ప్రతిదినమూ పూజలు చేసేవారం. మా సిక్కు దేవుళ్ళ దీవెన వల్లనే సుఖ సౌఖ్యముగా జీవించగల్గుచున్నామని నమ్మాము. ఒక రాత్రి యధారీతిగా సిక్కుమత గ్రంధాలు చదివి ప్రార్ధనలు చేస్తూ ఉండగా నా భార్య మోనాకు వింత కల వచ్చింది. మేము ఎన్నడూ యేసుక్రీస్తు గూర్చి ప్రార్ధించలేదు. ఎవరూ మాకు ఆ నిజదేవుని గూర్చి చెప్పగా వినలేదు. ఏ చర్చికి వెళ్ళిన అనుభవం లేదు. క్రీస్తు స్వయంగా మోనాను దర్శించి ఆమె ఏమి ప్రార్ధించుచున్నాదో అదే వివరంగా చెప్పారట.

చాల ఆశ్చర్యపడి ఈ యేసు ఎవరు? నా హృదయంలో ప్రశ్నలన్నీ ఎంతో స్పష్టంగా చెప్పగల్గారు. ఎన్నో కొండలు ఎక్కి అన్య దేవతలు కొరకు వెళ్ళే మనకు క్రీస్తు దిగివచ్చి నన్ను దర్శించి నాలో తలంపును చెప్ప గల్గినవారు నిజంగా నిజమైన దేవుడు. సజీవుడైన దేవుడు, మాట్లాడే దేవుడ, ప్రార్ధనలు వినే దేవుడు, నిజంగా సూటిగా చూచేదేవుడు. ఎన్నో సంవత్సరాలుగా చూచేవాడు. ఎన్నో సంవత్సరాలుగా సిక్కు దేవతలే నాడు కన్పించలేదని తలంచింది. ఆమె చదివే సిక్కు మత గ్రంధంలో చదివి ధ్యానించే

విషయాలు మనస్సులో విని చెప్పగల్గిన దేవుడు దేవుడే నిజదేవుడని నాతో చెప్పింది. మోనా, మనకెందరో దేవుళ్ళున్నారు. యేసు మన దేవుడు కాదు. క్రొత్త దేవుడెందుకు? అన్నాను. నాకెందుకో పరిశుద్ధాత్మ నాలో జిజ్ఞాస, తపన కల్గించి ఈ యేసు గూర్చిన వివరాలన్నీ తెలసికోవాలని నా భార్యకు కల్గిన క్రొత్త మేల్కొలుపును గూర్చి తెలసి కొనుటకై స్థానికంగా నున్న చర్చికి వెళ్ళి పాస్టరుగారిని ప్రశ్నించాను.

అయ్యా, నేను నా విశ్వాసాన్ని కనుగొనాలంటే ఎట్లు ? క్రైస్తవులు ఒకే దేవుడ, ఆయనే సృష్టికర్తగా నమ్ముతారు. అందరికీ అందుబాటులోనె ఉంటారు. ఆయన సర్వాధికారి సర్వజ్ఞుడు, అంతేకాదు వ్యక్తిగతంగా ప్రతి వ్యక్తితో అనుబంధాన్ని ఏర్పరచుకోగలరు. పాస్టరు గారు చెప్పి విషయాలు స్వల్పంగా నమ్మిననూ, సరియైన ఋజువులతో క్రీస్తే దేవుడని ఎలా నమ్మాలో అనే సంశయము నాతో ఉండిపోయింది. పాస్టరుగారు నాలో తృప్తికరమైన అంగీకరం గమనించలేనందున బైబీలును అందించి నూతన నిబంధనలలో క్రీస్తు జీవిత వివరాలు చదువుకోవలసిందిగా సలహాయిచ్చారు. నాలో నున్న తృష్ణ దుప్పినీటి వాగులకై ఆశించిన రీతిగా అవిరామంగా బైబీలు వాక్యాన్ని చదువుట కారంభించాను. మొదటి 100 పేజీలు చదువుట పూర్తికాగానే విలువైన జీవిత సత్యాలన్ని నాకు అవగాహనకాసాగాయి. నా జీవితంలో ఎన్నోప్రముఖ రచయితల పుస్తకాలు మత గ్రంథాలు చదివే అలవాటు నేను అప్పటి వరకు చదివిన పుస్తకాల పరిజ్ఞానమంతా కేవలము శూన్యంగా భావించి నిజమైన ఒరిజినల్ పుస్తకాన్ని దేవుని నిజరూపాన్ని గ్రహించగల్గాను. స్వరూపుడగు క్రీస్తు కల్వరిలో మాకై ప్రాణమిచ్చినందుకై స్తుతించాను. ఇండియాలో అద్భుత ప్రముఖుల జీవిత చరిత్రలెన్నో చదివాను. వారందరూ తెల్పిన సత్యాలలో అహింసా మార్గాన్ని వివరించారు. ఒక చెంపపై కొట్టితే రెండవ చెంప త్రిప్పాలని గాంధీగారు కూడా చెప్పారు. ఆ మాటలు క్రీస్తు తెల్పిన సుభోదల్లోనె వున్నాయి. ఒక మైలు రమ్మంటే రెండవ మైలు ప్రయాణము చెయ్యాలి. దయ చూపాలి. దైవిక శక్తి గలవారే పలుకగలరు. అది జీవంగల క్రీస్తు బైబీలులో క్రైస్తవులు ఆచరించే సూక్తులుగా నమ్మాను. నా జీవితము వింతగా మారింది. బైబీలు వివరంగా బోధించే సంఘము దర్శించి ప్రార్ధించుట నేర్చుకొని ప్రార్ధన పశ్చాత్తపం ద్వారా క్రీస్తును రక్షకునిగా మేము అంగీకరించి బాప్తీస్మం ద్వారా క్రీస్తు అనుచరులమయి క్రీస్తు నా వెంబడించుట కారంభించాను.

2 కొరింధి 5:17

ఎవడైనా క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. నూతన ఆశతో, నూతన అలవాట్లలో బైబిలు చదువుట, ప్రార్థించుట, సహవాసంలో ఆత్మీయంగా వృద్ధి పొందుటకు పరిశుద్ధాత్మని సహకారాన్ని అందుకున్నాము. మేము సిక్కు మతగ్రంధాలన్ని దూరం చేసికొని బైబిలు ఏమి చెప్పుచున్నాదో అది గ్రహించి వాక్యానుసారంగా జీవించుట కారంభించాము. ఆయనే మా కాపరి, సంరక్షకుడై మాకుటుంబాన్ని శాంతిలో,పరమానందంతో సంతృప్తితో నింపి నడిపిస్తున్నారు. నేడు మా ఆశయు కేవలము ప్రభువును సేవించుటయే. ఎక్కువగా యేసును గూర్చి తెలిసికొవాలనియు, అతి సన్నిహితంగా ఆయన ప్రసన్నత అనుభవించాలని ఆశించాము. దేవుని అనుగ్రహం మా పై నిలిపి మమ్ములను ఆశీర్వాదించాయి.

కీర్తన 72:18

“అతనిని బట్టి మనుష్యులు దీవించబడుదురు. అన్య జనులందరూ అతడు ధన్యుడని చెప్పుకుందురు”. దక్షిణ ఆసియా కమ్యూనిటీలో సాంఘీక కమిటీలలో నశించు ఆత్మల రక్షణకై కంకణము కట్టుకొని వెబ్‌సైట్ మరియు సంస్థను ఆరంభించాము. గొప్ప దేవుని శిష్యులమయ్యాము. హల్లెలూయా.

## నా జీవితానికి నిజమైన శాంతి, అర్థమును సంకల్పాన్ని కల్గించిన క్రీస్తు నా రక్షకుడు

**జాలీ, పంజాబి.**

1యెహాను 1:9



“మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును. నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును.

క్రీస్తుకే నా కృతజ్ఞతలు. నా పేరు జాలీ, నేను జెట్టి సిక్కు కుటుంబంలో జన్మించాను. బాల్యం నుండి నా తండ్రి ఒడిలో కూర్చుని సిక్కుమతాన్ని గూర్చి వింటూ, ఆధ్యయనంలో ఏకీభవించే వాడిని. నాకు 10వ సంవత్సరము వచ్చినపుడు నాలో నేను ప్రశ్నించుకొనేవాడిని. నేను చనిపోతే

పరలోకంనకు వెళ్ళగలనా? ఎందుకో నాకు వెళ్ళలేనని జవాబు వచ్చేది. నా ఆచార ప్రకారము సిక్కు మతంలో బాప్తీస్మం తీసికున్నాను. అప్పట్లో నా వయస్సు 12 సంవత్సరాలు మాత్రమే. ఒక వేడుక జరిగిన తర్వాత నా జీవితాన్ని సిక్కు మతపరమైన ఆచారాలతో స్థిరంగా ఉంటానని నిబంధన చేసికోగల్గాను. నేను మా సిక్కు దేవతలను పూజిస్తూ వారి గౌరవాలు దక్కునట్లు ప్రవర్తింపసాగాను. దేవుని మహా కృప వల్ల ఆయన చిత్తమును బట్టి జగత్తు పునాది వేయబడక పూర్వము నా జీవితము క్రీస్తును వెంబడించుటకు ఏర్పరచుకున్నందున, నాకు క్రైస్తవ పాఠశాలలో చదువుకొనే అవకాశాన్ని కల్గించారు.

ఒక మంచి ఆదర్శాలు క్రీస్తు సువార్తకు ప్రాధాన్యత నిచ్చు చర్చి నడింపించే స్కూలులో నా స్నేహితుని వల్ల క్రీస్తును గూర్చి విన్నాను. అతని నమ్మకాన్ని బట్టి ఎవరైనా పరలోకంలో ప్రవేశము పొందాలంటే కేవలము క్రీస్తు యేసుని రక్షకునిగా నమ్ముట వలనే సాధ్యమని తెలిసింది. నాకు చాల ఆగ్రహము కల్గింది. నేను నా స్నేహితుని నిందించి అవమానించాను. అయితే అతను నమ్మిన నమ్మకం పట్ల చాల దృఢంగా ఉన్నాడు. ఆ తర్వాత నా హాస్టలు గదిలో ఒంటరిగా నున్న సమయంలో స్వయంగా ఆలోచించసాగాను. “అరె నేను ఒక సిక్కు మతస్తునిగా నిష్టగా పూజలు చేస్తూ గడిపాను గాని నా స్నేహితుని వలె నిబ్బరంగా నిశ్చయితతో పరలోకం చేరాంటే నా సిక్కు దేవుడిని నమ్మకోవాలని అని చెప్పలేకపోయానుకదా! ఈ క్రైస్తవముల స్థిరమైన నమ్మకము ఎంత గొప్పది? ఎంతో కొంత గొప్పతనము విలువలు ప్రత్యేకతగలదే క్రీస్తు గూర్చి తెలిసికోవాలనే ఆశతో బైబీలు చదవాలి అనే ఆశ కల్గింది. సాధు సుందర సింగ్ వంటి భక్తుల జీవిత చరిత్రలను చదివి క్రీస్తు పట్ల ఆసక్తి పెంచుకున్నాను. కానీ బైబీలును పూర్తిగా అంగీకరించలేకపోయాను. మరొక పర్యాయము నా స్నేహితుడే నాకు టీచరుగా వచ్చి క్రైస్తవునిగా సువార్త బోధించేవాడు. ఆ రోజుల్లో నాకు నచ్చేది కాదు.

నేను కాలేజీకి వెళ్ళి నా చదువులో రాణించాను. సిక్కు సిద్ధాంతాలతో పాటు చాల గొప్ప ధనవంతులముగా మంచి స్టేటస్‌లో జీవిస్తూ వుండగా నా మనస్సులో అశాంతి ఏ మాత్రము నెమ్మదిలేదు, శాంతి లేదు. ఏదో వెల్తి నాలో నిలిచి నిరాశతో నిండియుండేవాడిని. వీటి నుండి తప్పించుకోవాలంటే మత్తు పదార్థాలు చెడు స్నేహాలు అలవాటయ్యాయి. వాటి వల్ల నాకే మాత్రము ఆనందం కల్గేదికాదు. నా గుండెల్లో

వింతైన బాధ బరువుగా నిలిచేది. చింత, భయము వెంటాడేది. రాత్రి పగలూ ఆలోచనలలో గడిపే రోజుల్లో రోమా 7వ అధ్యాయములో పౌలు చెప్పిన రీతిగా చెడు చేయగల్గుచున్నాను గాని మంచి కోరుకుంటు మంచి పనులు చేయాలనే ఆశ ఉ ండేది. ఒకసారి క్రైస్తవ స్నేహితునితో నా మనస్సులో బాధంతా చెప్పుకున్నాను. ఏది వెతుకుచున్నామో అది దొరుకుతుంది. ఏది అడిగితే అది యిస్తానన్నారు. తట్టినది పొందుతామని క్రీస్తు చెప్పారు గనుక నీ జీవితాన్ని క్రీస్తునకు అప్పగిస్తే సమస్తము మంచి జరిగి ప్రశాంతమైన జీవితం లభిస్తుందని సలహా యిచ్చారు. నేనేమి కోరానో అది తప్పక క్రీస్తులోనె పొందగలమని చాల నమ్మకము కల్గించారు. నా సిక్కు గురువులు చేయలేనిది క్రీస్తు చేయగలడా అని ప్రశ్నించాను. నా స్నేహితుడు చెప్పినదేమనగా ప్రతి వ్యక్తి పాపాలు తొలగించి శాంతినివ్వడానికై క్రీస్తు మరణించాడన్న ప్రేమను గుర్తించి ఒప్పుకోగల్గితే చాలు. ప్రయత్నించు అన్నాడు. ఆ మాటలు నాలో లోతైన భావాలను నింపి ఆత్మను ఆలోచింపజేసింది. ఆ తర్వాత క్రైస్తవ మత బోధకుడిని పాస్టరు అంటారని ఆయనలో సంభాషణ లభించింది.

1 యోహాను 1:9 మన పాపాలు క్షమించి ప్రతి దుర్నీతి నుండి తొలగిస్తాడనే వాక్యము బైబీలు నుండి వివరించారు. నా మనస్సుకాయన మాటలు యిష్టంగా తోచాయి. యేసుతో జీవితాన్ని ఆశించి ఆయనకోక ఉత్తరాన్ని వ్రాసాను. ప్రభూ నేను నిన్ను నమ్ముచున్నాను. ఈ లోకానికి వచ్చిన రక్షకుడవని ఒప్పుకొనుచున్నాను. నా పాపాలకోర్కై మరణించి తిరగిలేచావని నమ్మాను. నన్ను క్షమించి నీ బిడ్డగా మార్చుకొండి. నా జీవితంలోకి , ప్రవేశించి నా జీవిత ఆలోచనలను సరిచేసి, నాకు శాంతిని నెమ్మది సంతోషాలను ప్రసాదించండి. యీ రీతిగా వ్రాసిన తర్వాత కళ్ళుమూసుకొని యివే మాటల్ని ప్రార్ధన ద్వారా ఉచ్చరించి మౌనంగా నిలిచాను. నేను మొదటిగా ప్రార్థించి కళ్ళు తెరిచిన వెంటనె అద్భుతమైన ప్రశాంతత నాలో నిండింది. పాపభారమంతా తోలిగిపోయింది. నాలో సంతోషం చేకూరింది.

నాకు ప్రతి దినమూ క్రొత్తదిగా కన్పించి నా ప్రవర్తన, అలవాట్లలో మార్పు కల్గింది. నేను మత్తు పానీయాలు తీసికొనుట మానివేసాను. చెడు స్నేహితుల సహవాసాన్ని దూర పర్చుకున్నాను. నేను చదివే చెత్త పుస్తకాలన్నీ పడవేసి వాటికి బదులుగా బైబీలు చరిత్రలు, సాహిత్యము అమర్చుకొని చదువుట కారంభించాను. నేను దేవుడంటే పరలోకపు తండ్రిగా పిలుస్తూ అందించిన శాంతిని ఆనందాన్ని గూర్చి

సాక్షమిచ్చుట కారంభించాను. నా మార్పు గూర్చి నా తండ్రి తెలిసికొని సిక్కుమతం నుండి క్రైస్తవ మతంలోకి విశ్వాసముంచుట సహించక చాలా కోపపడ్డారు. క్రీస్తును వదిలివేయమన్నారు. నేను క్రీస్తును మర్చిపోలేకపోతే ఆయన యింట్లో స్థానము లేదని మొండిగా వాదించారు. నేను క్రీస్తును వదలనని మొండిగా నిలిచాను. కొన్ని బట్టలు నా దగ్గర ఉంచుకొని దూరంగా కన్నీటితో నా యిల్లు విడిచి బయటపడ్డాను. ఎక్కడికి వెళ్ళాలో ఎక్కడ జీవించాలో నాకేమి తెలియలేదు. యేసు నా చేయి పట్టినడిపించారు. నాకు ఆర్థిక అవసరాన్ని తీర్చారు. నాకు తగిన భార్యతో ప్రభువు కృపలో వివాహము చేసికొని స్థిరపడ్డాను. మంచి క్రైస్తవ భక్తులు స్నేహితుల సహవాసం లభించింది. వాక్యధ్యానం ప్రార్థన సహవాసం ద్వారా బాప్తీస్మము పొంది మంచి క్రీస్తు శిష్యుడు నయ్యాను. నాకు దేవుని దయతో ముగ్గురు బిడ్డలు కల్గారు. నేను సంపూర్ణముగా దైవ సేవకు అంకితమై యెహోషువా వలెనె నేను నా యింటి వారము దేవుని సేవిస్తున్నాము. మా స్వకీయులంతా పంజాబ్‌లోనున్నారు. వారంతా క్రీస్తే నిజరక్షకుడని నమ్మాలని నా ప్రగాఢ వాంఛ. పంజాబు ప్రాంతంలో ఆత్మలు సంపాదిస్తూ సంఘ కాపరిగా సేవ చేస్తున్నాను. కొందరు సిక్కు మతస్తులు క్రీస్తును నమ్మగా, వ్యక్తిగత పరిచర్య ద్వారా వారిని బోధకులుగా తర్ఫీదిస్తున్నాను. సాధారణంగా ఒక చర్చి స్థలాన్ని గ్రామము మధ్య భాగములో ఏర్పరచి బైబీలు స్టడీ, సువార్త సేవ ద్వారా ఆత్మ సంపాదనకై శ్రమిస్తున్నాను. నాకు బోధించే తలాంతుండుట వలన నాకు యిష్టపూర్వకంగా ప్రభు సేవకు అంకితమై అకుంఠిత దీక్షతో ప్రభుని సేవించుటకై ఆతృతలో ప్రేమలో నా మనస్సును స్థిరపరిచి సిద్ధపర్చుకున్నాను. పంజాబ్‌లో అబోహాల్ సిటీలో నేడు సంపూర్ణ సేవను కొనసాగిస్తున్నాము. మేము తలపెట్టిన సేవ ఫలభరితం కావాలని ఐదు గ్రామాల్లో ప్రజలు ఎక్కువమంది క్రీస్తును నమ్మాలని చాల కాంక్షిస్తున్నాము. యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగిపోతూ యేసుక్రీస్తు త్వరలో రాబోవుచున్నారని ఉత్సాహంతో సేవ చేయాలని సంసిద్ధమయ్యాను. త్వరితముగా సేవ చేస్తూ ఎక్కువ ఆత్మల సంపాదనకై ఆశిస్తూ ప్రార్థిస్తున్నాము. యవ్వనస్తులను ప్రభువుకై సిద్ధపర్చాలని నా ఆకాంక్ష. పంజాబ్‌లో మాల్వా ప్రాంతం క్రీస్తు రక్షకుడని నమ్మాలని నా దర్శనమైయున్నది. మా సేవకై ప్రార్థించండి. నేనునమ్మిన క్రీస్తే గొప్ప రక్షకుడు. దేవుడు. హల్లెలూయా.

# ఆధారము లేని జీవితం క్రీస్తు ద్వారా అద్భుతముగా క్రొత్త జీవాన్ని పొందాను.

**రాజ్, సులక్షణ నాగి.**

యెహోషువా 24:15

“నేను నా యింటివారును యెహోవానే సేవించెదము.



యేసు నామం ఘనమైనది. ఆనామంలో మీకు వందనాలు. నా పేరు సులక్షణ. నా భర్త పేరు రాజ్. నా భర్తను గూర్చి వివరించిన తర్వాత నా భర్త తన అనుభవాల్ని తెలియజేయగలరు. నేను హిందూ కుటుంబంలో జన్మించాను. గుడిలో పూజారి వంశంలో నుండటం వల్ల ఆచారాలన్నీ పాటించేదాన్ని. మా అమ్మ చాల చాంధసురాలిగా వేదాలు మత గ్రంధాలను చదివి అన్ని దేవతలను తంత్రాలతో ఆరాధించి వినిపించేది. నిత్యత్వం చేరాలంటే కేవలము మంచి పనులు చాలని నమ్మేదానను. మా అమ్మ వలె కాక నాన్నగారు మౌనంగా అన్య దేవతలను ఆరాధించేవారు. నేను రాజ్‌ను ప్రేమించి, యిద్దరి తల్లిదండ్రులకు విరోధముగా అయిష్టతలో వివాహము చేసికున్నాము. నా భర్త నా కులము కాదు గానీ అగ్రకులముకు చెందినవాడే. 1989వ సంవత్సరములో వివాహం చేసికొన్నాను. కొంతకాలము తర్వాత నా కోరిక మేరక తగిన భర్త కాదని దుఃఖపడ్డాను. ఎందుకనగా ఆయనలో మంచి ఏ మాత్రము లేదు. మత్తు పానీయలకు బానిసగా నున్న త్రాగుబోతని గ్రహించాను. నేను మా దేవతలను పూజించి, అన్ని దేవాలయాలు దర్శించి నా భర్త మారగలడని నిరీక్షించాను. ఉపవాస పూజలు కాస్త మంచి స్థితికి చేర్చాయి. ఏడెట్లున్నా మనస్సులు కలవని 7 సంవత్సరాల వివాహ జీవితము కొనసాగింది. 1996 వ సంవత్సరము మా జీవితాల్లో క్రొత్త వెలుగు ప్రవేశించింది.

**క్రీస్తుతో పరిచయము:**

1996వ సంవత్సరం, అక్టోబరు నెలలో నా భర్తకు అమెరికా వీసా లభించింది. అట్లాంటా ప్రాంతం చేరగానే ఉద్యోగంలో చేరువరకు ఇండియన్ స్టోరులో పని చేసేవారు సరుకులు కొనుటకై ఒక క్రైస్తవ పాస్టరుగారు షాపుకు వచ్చారు. అకస్మాత్తుగా ఆ పాస్టరు ఇండియా నుండి వచ్చిన క్రొత్త వ్యక్తిగా నున్న రాజ్‌తో మాటలు కలిపారు.

పరిచయాలయ్యాయి. ఆ తర్వాత రోజుల్లో నా భర్త యజమాని నా భర్తను ఉద్యోగం నుండి తీసివేస్తున్నట్లుగా ప్రకటించగా అవాక్కయ్యారు. దిక్కు లేని స్థితిలో దుఃఖించారు. నా భర్త ఏకాంతంగా ఎవరూ తెలియని ప్రాంతంలో సహాయము లేనపుడు దేవుడు కనిపెట్టి చూచి కనికరించాడు. ఆయన మా పట్ల ప్రత్యేక ఉద్దేశ్యాన్ని కల్గియున్నాడు. పాస్టరు అవినాష్, అట్లాంటాలో ఆసియాలో వారికి పాస్టరుగా ఒక సంఘాన్ని నడిపించుచూ అనేకుల ఆత్మలకు సేదతీర్చుట ఘనమైన సేవ చేస్తున్నారు. అదే రోజు బాధలో నున్న నాభర్తను గమనించి విచారంగా ఉన్నారేమి? అని ప్రశ్నించారు. చాల బాధలో సమస్యలోనున్నాని నా భర్త తెలిపారు. కారణాలన్నీ కనుగొన్నారు. ఆయన నా భర్తను కారులో కూర్చొనబెట్టి క్రీస్తు నామంతో ప్రార్థించి ఆదరణ వాక్యాలు తెల్పారు. ఆయన ప్రార్ధన ముగించిన తర్వాత చివరగా "నా ప్రభువు ప్రవచనాత్మకంగా తెల్పు సందేశమేమనగా నీ సమస్యను ఆ గొప్ప దేవుడు సరిగ్గా 3 రోజులలో తీర్చుటకు సిద్ధంగానున్నారు" అని చెప్పగా నా భర్త చాలా ఆశ్చర్యపడ్డారు. నా మనస్సులో నవ్వుకొన్నానని నా భర్త చెప్పారు.

ఏమి విషయము తెలియకుండా సమస్యకు పరిష్కారమెట్లు లభిస్తుంది? దేవుడు అసాధ్యాలను సుసాధ్యపర్చువాడని నా భర్త ప్రధమంగా నమ్ముటకు కారణము ఏదనగా సరిగ్గా రెండు రోజుల తర్వాత నా భర్తకు మరో ఉద్యోగము లభించింది. ఆ తర్వాత నా భర్త అత్యాశ్చర్యంతో యింత సూటిగా జవాబిచ్చిన దేవుడు నిజమైన శక్తి ప్రభావము గల దేవుడే కదా! ఈయన ఏట్టివాడో? ఎంతో అద్భుతం చేసాడు అని తలంచి ఆ దేవుడు సృష్టి కర్త అయితే ఆయనను గూర్చి వివరంగా తెలిసికోవాలని ఆశించారు. నిజమే లోకస్తులు ప్రశ్నింతురు మీ రాజు ఎవరని? దాని శక్తిని చూడనాశించెదరు కద! క్రీస్తే మన రాజనని ఉత్సహిస్తూ ప్రతి చోట సాక్షిగా నుండుట అవసరమని అవినాష్ పాస్టరు నిరూపించి ప్రార్థించి చూపించారు. యిక పాస్టరు ఎక్కుడుంటారో ఆ సమీపంలో వెదకి కనుగొన్నారు. దేవుని చేరుటకు మార్గాన్ని అన్వేషించారు. ఆ పాస్టరు గారు దొరికిన వెంటనే , మీరెట్టి దేవుని సేవిస్తున్నారండీ అని నా భర్త ప్రశ్నించారు. నా భర్త ఆలోచించిన విధమేమనగా, మా హిందూ దేవతలు చేయలేనిపని క్రీస్తు విశ్వాసుల దేవుడు చేయగల్గినచో వారితో కలిపి క్రీస్తును కూడా పూజించాలని నిర్ణయంచుకున్నారు. మా క్రీస్తును ప్రభువని నమ్మాలి. నీ పాపాలన్నీ ఒప్పుకోవాలి. యీ మాట విని చాల విభ్రాంతి చెందారు. దేవునికి డబ్బులు చందాగా అర్పించి మంచి పనులు చేస్తే పాపాలు పరిహిరంపబడతాయని నమ్మాను గనుక

యీ జవాబు క్రోత్తగా వింతగా తోచి ఆలోచించసాగాడు.

రోమా 3:23 "అందరూ పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోతున్నాని తెలిసికున్నారు. యీ మాటలన్నీ పరిశుద్ధాత్మ ద్వారా అర్ధము చేసికొని తగ్గింపుతో నా భర్త తన బలహీనతలు పాపాలు క్రీస్తు దగ్గర ఒప్పుకొని 1996 మే 29న క్రీస్తుకు తన జీవితాన్ని సమర్పించారు. ఆ క్షణం నుండి నా భర్త అలవాట్లన్నీ మారాయి, తన మనస్సును అతి పవిత్రంగా మార్చుకొని నీతితో జీవించుట కారంభించారు. పాస్టరు గారి సహవాసంలో వాక్యధ్యానము, ప్రార్ధన సహవాసము లభించాయి. నా భర్త నన్ను అమెరికా ఆహ్వానించిగా 1996 డిశంబరు నెలలో అమెరికా చేరాను. నా హృదయంలో భయము, ఆతృత, నిరీక్షణ లేని అసహాయత అపనమ్మకంతోనె చేరాను. నా భర్త వ్యసనాలు మా మధ్య ఎడం కల్గించాయి గనుక నా భర్తను చేరి గమనించాను. ఆశ్చర్యరీతిగా ఆయన నన్ను చాల ఆప్యాయంగా ఆదరణ స్వీకరించుట గొప్పగా నన్ను కలవరపర్చింది. నన్ను పూర్తిగా దూరం చేసికోవాలని నాటకముగా ప్రవర్తిస్తున్నాడేమోనని తలంచాను. 7 సంవత్సరాలు వివాహజీవితంలో నాకు అర్ధము కాని వ్యక్తిగా నా భర్త నా ముందున్నారు. నేను సూటిగా ప్రశ్నించాను. నా పట్ల చాల దయతో ప్రవర్తిస్తున్నాము. యిది నిజమైన ప్రేమయేనా? ఆయన తన గత అనుభవ సాక్షము, క్రీస్తును నమ్ముట ఉద్యోగము లభించుట, తన అలవాట్లన్నీ మానివేసిన విధమంతా వివరించారు. ఆయన పాప జీవిత ఊబి నుండి లేపి క్రీస్తనే బండపై నన్ను స్థిరపరచి నిలబెట్టానని తెల్పారు.

నా భర్త జీవితంలో క్రీస్తు వెలుగు నింపారు. ఆయన మురికి జీవితాన్ని అస్తవ్యస్త పరిస్థితిని తారుమారు చేసారు. నాకయితే ఈ క్రోత్త దేవుడు మా కుటుంబ గౌరవాన్ని దూరపర్చునని నేను యిష్టపడలేదు. మేమే నమ్ముచున్న హిందూ దేవతే మాకు కావాలని తిరిగి ఆయన నేను సేవించే దేవత పూజలన్నీ చేయాలని కోరాను. నేనంతగా నా భర్తను క్రీస్తు నుండి దూరపర్చాలని ఆశించానో, నేనే ఆయన ప్రేమకు ఆకర్షణకు లోనయ్యాను. నా భర్తను ఆయన జీవితాన్ని ప్రభావితం చేసిన క్రీస్తు నన్ను కూడా తాకాలని ఆశించసాగాను. నా భర్త జీవితంలో ఆయన పొందిన శాంతి, భద్రత సమాధానము, పరమానందము ఉప్పొంగే సంతోషము నాకు కూడా కావాలని కోరుకున్నాను. అయితే మా బంధువులందరి సమక్షంలో క్రీస్తును వెంబడించు క్రైస్తవుల పట్ల గల హీనమైన న్యూనతాభావమును బట్టి భయపడ్డాను. నా స్వకీయులు మమ్ములను

తృణీకరించగలరని చాల కంగారుపడ్డాను. నా వారే నన్ను వెలివేసి హింసిస్తారేమోనని చాల భయపడ్డాను. ఎంతగా క్రీస్తును దూరం చేసికోవాలో అంతగా ఆయనను సమీపించాలని కోరుకున్నాను. నాలో అంతర్యుద్ధము చెలరేగింది. నాలో పోరాటానికి క్రీస్తే వాక్యాధారంగా జవాబునిచ్చారు.

ఫిలిప్పీ 2:10,11 "ప్రతి నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకోనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను. క్రీస్తు అమూల్య అధ్భుత ప్రేమ ముందు నేనెదుర్కునే హింస చాల సామాన్యమైనదని నమ్మాను. ఆరోజు మొదలుకొని 1997 జనవరి 22 నేను నా జీవితాన్ని క్రీస్తుకు సంపూర్ణంగా సమర్పించాను. దేవుని వెలుగు నా జీవితంలో ప్రవేశించింది. ఆ రోజు మొదలు ఈ రో.జు వరకు నన్ను ఆయన దివ్య స్వరూపము లోనికి నన్ను రూపొందించుచున్నారు. ఆయన రాజ్య వ్యాప్తికై నన్ను నా భర్తను పుపయోగించుకొన్నారు. నేను నా యింటి వారు యేసునే సేవిస్తున్నాము. ఆ దేవుని దివ్యకాంతి మనందరిపై ప్రకాశించి వెలుగొందుగాక. ఆమెన్.

**రాజ్ నాగి సాక్ష్యము :**

నా భార్య సులక్షణ నా జీవితము గూర్చి వివరించింది. అమెరికా చేరాక ఒక ఇండియన్ స్టోరులో ఉద్యోగము కోల్పోయాను. చాల భయపడ్డాను. ప్రభువును నమ్మిన తర్వాత వెనువెంటనే ఒక వ్యక్తి ద్వారా నాకు ఒక ఉద్యోగాన్ని సిద్ధపర్చగా ఆశ్చర్యపడ్డాను. పాస్టరు అవినాష్ గారు స్టోరులో నున్న నన్ను దిగులుగా ఉండగా పలుకరిచి నా అసహాయ స్థితిలో ప్రార్ధించి, 3 రోజులలో ప్రభువు ఉద్యోగమిప్పిస్తార అన్నమాట అక్షరాలా నెరవేర్చగా నాకు క్రోత్త ఉద్యోగము దొరికిన నాటి నుండి క్రోత్త ఉత్సాహముతో క్రీస్తును నమ్మాలని ఎంతో ఆశతో ఏ దేవుడిని మీరు వెండిస్తున్నారు? అని ప్రశ్నించాను. యేసుక్రీస్తే అని తెల్పారు. సరేనా దేవుళ్ళ లిస్టులో మరోక వ్యక్తిని చేర్చగలనని ఆశించాను. ఆరోజు నుండి అన్ని దేవుళ్ళతో పాటు యేసుక్రీస్తుని పూజించసాగాను. పాస్టరు గారి బోధలన్నీ విన్న తర్వాత నా హృదయంలో గిలి చెల రేగింది. శాంతి కరువైంది. పాస్టరుగారు నా ఆత్మీయ స్దితిని గమనించి, నీవు ఏదో ఒక నిర్ణయానికి రావాలి. రెండు రకాల నమ్మకాలు మంచిదికాదు. విగ్రహారాధన కావాలా? క్రీస్తు కావాలా? నాకు నిజమైన దేవుడు, శాంతినిచ్చే దేవుడే, అవసరాలు

గుర్తించి తీర్చే దేవుడు కేవలము యేసుక్రీస్తయి, ఆయన వద్ద నా పాపములను ఒప్పుకోగల్గితే క్షమించగలడని పూర్తిగా నమ్మాను. 1996లో యేసు స్వంత రక్షకునిగా అంగీకరించాను. ఆ క్షణమే నా హృదయం దైవ ప్రేమాభిషేకము, ఆయన సన్నిధి దివ్యశాంతి ఆనందం అనుభవించాను.

నాలో నుండే దురభ్యాసలపై విజయము కల్గింది. ఇకనుండి ఆయననే సేవించాల, ఆయనను వెంబడించాలని క్రీస్తే రక్షకుడని సాక్షమివ్వాలనే ఆశ కల్గింది. క్రీస్తు ప్రేమ, జీవితము సువార్త అంతా మరెక్కువగా తెలిసికోనగోరాను. చర్చికి వెళ్ళి సహ విశ్వాసులతో క్రీస్తునారాధించుట, దైవవాక్యము శ్రద్ధగా వినుట, ప్రతి బైబీలు స్టడీకి వెళ్ళుట ద్వారా క్రీస్తు గూర్చి తెలిసికోని ఆనందించేవాడిని. ప్రభువు హృదయ శుద్ధిగల వారితో మాట్లాడతారు. దేవుని చూస్తారని వాక్యములో వాగ్ధాన ప్రకారము, నేను యదార్ధంగా జీవిస్తూ అంకిత భావంతో అచంచల విశ్వాసంతో క్రీస్తును వెంబడించగా ఆయన మృధుమధు స్వరం వినగల భాగ్యం లభించింది. "రాజ్, ఒక్కసారి క్రిందకి చూడు" అనగానే నేను చూడగా, ఒక కొండ ప్రాంతం నుండి దిగి అన్ని పడి నశించుపోవుట కన్పించింది. వారు నరకానికి వెళ్ళుట కాశించక ఒకరినోకరు త్రోసుకొనుట గమనించాను. అపుడు దేవుడిని ప్రశ్నించాను. వారంతా ఎటు ప్రయాణిస్తున్నారు ? ఆ ప్రశ్నకు జవాబుగా, అంతా అగ్ని గుండంలో పడుచున్నారని తెల్పారు. అయితే ప్రభువా, నేనేమి చెయ్యగలను నాకెందుకీ దృశ్యాన్ని చూపించారు? అని ప్రశ్నించాను. వారందరినీ నా హృదయానుసారులుగా మార్చుటకు నీవే సాధనము కావాలన్నారు.

ఈ దర్శనము ఆరోజు  కల్గిననూ మర్చిపోయాను. నా ఉద్యోగంలో నేను లీనమయ్యాను. ఆదివారాలు క్రమంగా ఆరాధనలో పాల్గొని ప్రభుని సేవించసాగాను. ఒక రోజు నా యింటిలో పనిచేస్తూ రిఫ్రిజిరేటర్ కదలించే వ్యక్తిని గూర్చి ప్రభువు సూటిగా మాట్లాడారు అతను అవసరములో నున్నాడు అతని కొరకు ప్రార్ధించుట అని హెచ్చరించారు. "అయ్యా, నీ కొరకు ఆయన సమ్మతించగా తలవంచి భారముతో ప్రార్ధించాను. నాకు ఆత్మీయ వరాలు ప్రభువిచ్చారని ఆనాటి వరకు అవగాహన లేదు. ఆక్షణం జ్ఞానవాక్యము, వివేకముతో ఆత్మల వివేచనావరాన్ని ప్రభువియ్యగా అతని గతము భవిష్యత్తులో జీవిత ఘట్టాలు సమస్యలన్నీ చెప్పగల్గాను. ప్రభువే అన్ని బయలుపర్చారు. ప్రవచన వరము ఆత్మల వివేచన వరము చాల గొప్ప దీవెనకరమైన

తలాంతులని నేను స్పష్టంగా గ్రహించాను. నాకు సహాయపడిన వ్యక్తి గతంలో సమరయ స్త్రీతో క్రీస్తు ఆమె జీవితంలో 5మంది భర్తలున్నారనియు, యిప్పుడు నివసిస్తూ జీవిస్తున్న వ్యక్తి అసలైన భర్త కాడని చెప్పినందున మెలస్సియా క్రీస్తే జీవి జలాల దాతగా నమ్మి సాక్షిగా వెంబడించిన అనుభవం నాకు స్పష్టంగా అర్ధమయింది. "అయ్యా, నా గూర్చిన యిన్ని వివరాలు మీకెలా తెలిసాయండీ అని ప్రశ్నించాడు. దేవుడే నాకు తెల్పాడు అని చెప్పగానే చాల సంతోషించాడు. మీరు దయతో మా యింటికి వచ్చి మా కుటుంబము కొరకు ప్రార్ధించగలరా? అని ప్రాధేపడి అడిగాడు. "వచ్చే శుక్రవారము నేను నా భార్య మీ యిల్లు దర్శిస్తామండీ" అని తెల్పాను. ఒక్క కుటుంబముతో ప్రార్ధించాలని వెళ్ళగా 40 మంది సమకూడి దైవవాక్యం వినుటకు, స్వస్థతలు పొందు ప్రార్ధనలకై వేచియున్నారు. వారి ఆసక్తి గుర్తించి వాక్యం బోధించి ప్రార్ధించాను. అనేకులు స్వస్థత పొందారు. వాక్యాన్ని శ్రద్ధగా విన్నారు. ప్రభువే నాకు గతంలో చూపిన దర్శనంలో నరకమునకు చేరు వారెందరో వున్నారు. ప్రపంచంలో నా సాక్షిగా నిలిచి సువార్త ప్రకటించి నరకము నుండి తప్పించు సేవ చేయమన్నారు. ఆరోజు నుండి, కెనడా, ఇంగ్లాండు, ఫ్రాన్స్, ఇండియా, సింగపూరు నుండి ఫోన్లు రాసాగాయి. అందరి ఆత్మల భారము ప్రభువిచ్చారు. మెల్‌బర్న్ ప్రాంతంలో బైబీలు వేదాంత విద్యను ముగించి సంఘకాపరిగానున్నాను. నా ప్రాంతం మీరు దర్శించవచ్చు. మీకొసం ప్రార్ధిస్నాఉ. ప్రభువు కృప సదా నిలుచుగాక. ఆమెన్.

# చావు గోతి నుండి నన్ను లేవనెత్తి దయను కృపను నా యేసు చూపించారు.

**బంటీసింగ్, పంజాబ్.**

11 సమాయేలు 7:28



"యెహోవా నా ప్రభువా, నీవు దేవుడవు గనుక నీ మాట సత్యము. దయచేసి నీదాసుడనైన నా కుటుంబము నీ సన్నిధిని ఉండునట్లుగా దానిని ఆశీర్వదించుము".

ప్రభువు దయను బట్టి ఆయనను సదా స్తుతిస్తాను. నా బాల్యమంతా ఉత్తరదేశం ఇండియాలో చిన్న గ్రామముగా సిక్కు కుటంబంలో గడిపాను. హిందువులు ముస్లిములకు

ప్రత్యేకముగా మా సిక్కు సిద్ధాంతాలన్ని చాల నిష్టతో నియమంతో పాటించేవారము. ఆధ్యాత్మిక వేదాల పాఠాలన్నీ మా తల్లిదండ్రులు చాల బాధ్యతగా మాకు నేర్పించారు. మా తల్లి చాల గొప్ప సిక్కు దేవుళ్ళ భక్తురాలు. నిర్భందంగా మమ్ములను పూజలు చేసే రీతిగా నడిపించేది. వివిధ విశ్వాసాలు మాకు తెలిపేది. నేను బాల్యములో క్రైస్తవుల దేవుడైన యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడే పటాలు షాపులలో వ్రేలాడుట చూచేవాడిని. బాల్యంలో నేను భావించిన దేమనగా ఆయనకేమి సంభవించింది. ఎవరీ రీతిగా ఆయనను హింసకప్పగించారు? నా జీవితం గూర్చి కూడా ఆలోచించేవాడిని. నీనెవర్ని? నేను మరణించాక ఏమవుతాను? దేవుడెవరు? ఎలా వుంటాడు? ఎవరైనా చూడగల్గారా? ఏ రీతిగా కన్పిస్తారు.

సరిగ్గా నేను 17 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి నాలో తెలియని చింత అశాంతి ఆవరించి బెంగతో గడిపేవాడిని. నా హృదయంలో చాల శూన్యత ఆవరించేది. అందరూ నన్ను ఒంటరిగా వదిలిపెట్టేసారనిపించేది. నా హృదయంలో చాల విచారము ఆవరించింది. నాలో ఆలోచన ఏదనగా ఉద్యోగం లేని నాకుభవిష్యత్తు ఎట్లుంటుంది? నేను బహిరంగంగా మంచి ఆనందంతో ఉన్నట్లు కన్పించేవాడిని, అంతరంగంలో దుఃఖం దాగివుండేది. ఈ రీతిగా జీవించు రోజుల్లో ఒక రోజు రాత్రి నా కుటుంబ సభ్యులతో ఘర్షణ జరిగింది. నేను యిల్లు విడిచి ఎటన్నా చాల దూరంగా వెళ్ళిపోవాలని తలంచాను. ఎటు వెళ్ళాలో తోచలేదు. ఎందుకో కనబడని దేవుడికి ప్రార్ధించాలని తలంచాను. నేనిక ఈ నిరాశతో నా బ్రతుకు జీవించలేను. ఆ రోజుల్లోనే మా అన్నయ్య ఎవరో స్నేహితుల దైవ ప్రభావం వల్ల క్రీస్తును రక్షకునిగా రహస్యంగా నమ్మాడు. ఆయన నేను బాల్యములో చూచిన క్రీస్తు పటంలో సిలువపై ఎందుకు చనిపోయాడు? ఎవరికోసం చనిపోయాడోనని చెప్పాడు. మా అన్న నమ్మిన క్రీస్తును ఆరాధించే చర్చి పాస్టరుగారు మా యిల్లు దర్శించి ప్రార్ధనలు చేసారు. నాకెందుకో ఆయనను సమీపించినాలో నున్న క్షోభ బాధను గూర్చి చెప్పుకోవాలనిపించగా మనస్సు విప్పి బాధ వివరించి మరణించాలనే బాధ ఉందని తెల్పాను. ఆయన క్రీస్తు నామంతో నా కొరకు మంచి మాటలతో చాల గొప్ప స్వస్థత ప్రార్ధన చేసాడు. నా మానసిక వ్యధను తలొగించి దివ్య శాంతిని ప్రసాదించమని నా కొరకు విజ్ఞాపన చేసారు.

ఆ క్షణంలో అద్భుతంగా మబ్బు విడిపోయిన రీతిగా నా గుండెల్లో నున్న బరువైన బాధలన్నీ దూదిపింజంలాగా ఎగిరిపోయాయి. నా గుండెల్లో దివ్యకాంతి

చేరి చీకటి తొలగిందన్న మంచి భావం కల్గింది. నెమ్మది ఆనందం నిలిచింది. నాకు గతంలో మా అమ్మ నేర్పిన మతపర ఆచారాలు చేసిన సందర్భాలలో లభించని గొప్ప దివ్యాను భవం ఒక్క మౌన ప్రార్థనలో నాకు లభించుట సిక్కుమతస్తునిగా అత్యాశ్చర్యం కల్గించింది. వింతగా తోచింది. ఆ క్షణం దివ్యమైన దైవ ప్రభావం నన్ను స్పష్టంగా స్పర్శించింది. అది నిజమైన అనుభవంగా మరువలేనిది గనుక ఆ క్రీస్తే గొప్ప ప్రేమ దయ గలవాడని నమ్మాను. ఆ తర్వాత ఉదయాన్నె ఆ సోదరుడు నా పరిస్థితి ఎట్లుందో ప్రశ్నించాడు. నాకు చాల ప్రశాంతంగా ఉందని, నాలో నున్న బాధ దుఃఖము శోకమంతా తొలగిపోయిందని తెల్పాను. పక్షి ఈక ఎగిరి పోయినంత తేలిగ్గా ఉందని వివరించాను.

గతానికి తేలిగ్గా ఉందని వివరించాను. గతానికి వాస్తవానికున్న గొప్ప తేడాను గుర్తించగల్గాను. వెంటనే నన్ను ఆయన నడిపించే క్రైస్తవులు ఆరాధించే దైవప్రార్థనా మందిరానికి రమ్మని ఆహ్వానించాడు. ప్రతి ఆత్మల పట్టు జాలరి బాధ్యత గాయపడినవారిని నలిగిన వారిని ఉద్ధరించి క్రీస్తును అనుసరించు వారిగా తీర్చి దిద్దు అవకాశాలు వెదుకుతారు. పాస్టరు గారి ఆహ్వానాన్ని అంగీకరించి ఒక ఆదివారం చర్చి ఆరాధనలో పాల్గొన్నాను. ఆ ఆరాధన సమయంలో మరొక అద్భుత అనుభవాన్ని ఎదుర్కొన్నాను. సిక్కు మతాచారాలలో నేను ఎదుర్కొన్న అనుభవాలు చాల విభిన్నరీతిగా నుండగా నేను ఎమి తెలియని క్రొత్త వ్యక్తిగా నుండగా అప్రయత్నంగా రెండు చేతులను దగ్గరకు చేర్చి జోడించి ప్రార్థించుటకు ప్రయత్నించాను. అ ప్రయత్నంగా నా కళ్ళముందు గొప్ప శక్తి గల వింతైన కాంతి మిలియన్ల దీప కాంతి కలసి నా ముందు నిలిచి కరంటు షాకు తగిలినట్లు భావించాను. ఆ శక్తి నన్ను దహించి వేస్తుందనిపిచింది. ఆ అనుభవం నన్ను దిగ్భ్రాంతుడిని చేసి ఆ ప్రార్థనా సమయమంతా వింతగా తోచింది. ఆ క్షణంలో క్రీస్తు ప్రేమ నన్ను పూర్తిగా ఆదరించింది. ఆ వెచ్చని దివ్యానుభూతి పదేపదే కావాలని కోరుకున్నాను. మరలా ఆదివారం ఎపుడోస్తుందా అని నిరీక్షించి వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాను. ఈ రీతిగా అనేక అద్భుత అనుభవాలనెదుర్కొన్నాను. అడుగడుగునా అద్భుత ఆశ్చర్యాలే కల్గాయి. నాకు ఆనందం అధికం కాసాగింది. ఆ తర్వాత గొప్ప ఉజ్జీవ సభలు ఎక్కువ సభ్యులు పాల్గోనె ఆరాధనలకు వెళ్ళాను. యేసు పిలుచుచున్నాడు. ప్రోగ్రాముకు మా పాస్టరుగారు తీసికొని వెళ్ళారు. ఆ రోజు వారు పాడిన పాట నా గుండెల్ని దూసుకొని పోయింది. అద్భుత భావం నిండినపాటతో నా హృదయం ద్రవించింది. నన్నెన్నడూ విడనాడడు ఎన్నటికీ విడనాడడు. "Never,

no, never alone, he promised never to leave me alone" ఆ పాటలో గంభీరత నన్ను కరిచివేసింది. ఆ మాధుర్యం తీయని అనుభవం నన్ను సదా వెన్నంటి ఉండేది. పసిపిల్ల వాడివలె ఏడ్చాను. ప్రభుని మెల్లని మధురస్వరాన్ని విన్నాను. నేను నమ్మిన క్రీస్తు మాట్లాడే దేవుడని నిర్భయంగా సాక్షమివ్వగలను.

హెబ్రీ 13:5

నేను ఏ మాత్రము విడువను. నిన్ను ఎన్నడునూ ఎడబాయను. యిదే వాక్యము బైబీలులో నున్నదని తర్వాత తెలిసికొని చాల ఆశ్చర్యపడ్డాను. చెప్ప నశక్యమైన ఆనందం, నిబ్బరము స్థిరత నా దేవుని పట్ల నాకు కల్గింది. నేను బైబీలు సంపాదించుకొని దేవుని వాక్యం క్రమంగా చదువుటకారంభించాను. గొప్ప శాంతి లభించింది. బైబీలు గ్రంథంలో కీర్తనలు ధ్యానించే కొలదీ లోతైన అనుభూతితో గాయాలకు మందుగా నూనెతో అభిషేకంలా పని చేసింది. నా గత అనుభవాలలో విచ్ఛిన్న బాధల భావాలన్నీ తొలగిపోయాయి. గొప్ప నోటి మాట వలన కల్గిన బాధలన్నీ తొలగించింది. యీ అనుభవ జ్ఞాపకాలు చాలకాలము వెన్నంటి ఉన్నాయి. నేను క్రీస్తు కొరకు సాక్షిగా ప్రతి చిన్న గుంపులలో, పెద్ద సమాజంలో నమ్మకమైన సాక్షిగా నిలిచాను. నా క్రొత్త నమ్మకం వల్ల నా స్వకీయుల ద్వారా చాల అవమానం నింద హింసలనెదుర్కున్నాను. నాకు క్రీస్తులో గల నూతన విశ్వాసాన్ని బట్టి నన్ను విమర్శించి అసహ్యించుకొనసాగారు. క్రీస్తును వెంబడించుట సరికాదని బహిరంగంగా గద్దించారు. యింటి వారు స్నేహితులు నన్ను నిందించారు, బెదిరించారు. నన్ను చూడడానికి నాతో మాట్లాడుటకు యిష్టపడేవారు కాదు. నాకు చాల బాధ కల్గింది. మా స్వంత యింటిలో తినుటకు స్వేచ్ఛగా జీవించుటకు చాల కష్టంగా తోచింది. యిల్లు వదలి నన్ను వెళ్ళమని బెదిరించేవారు. కొన్నిసార్లు యింటి బయట వెలివేసినల్లు బయటనే నిద్రపోయేవాడిని. బైబీలు చదువుటకు యిష్టపడలేదు. చర్చికి వెళ్ళిందేలేదు. నన్ను బహిరంగంగా అసహ్యించుకొని ఒక పాపిగా నన్ను భావించుట బాధించేది. పెద్దవారంతా కలిసి నన్ను గద్దించి క్రీస్తును వదలి పెట్టే రీతిగా కోరారు. యిన్ని భారాలు బాధలు అవమానాలు క్రీస్తును నమ్ముట ద్వారా లభిస్తాయని నేనూహించలేదు. నాతో సూటిగ మాట్లాడిన వాగ్ధానం ఎడబాయనని తెల్పిన మాటలు నాకు బహు ధైర్యము కల్గించాయి. నాతోనె ఉండి గొప్ప అభయమిచ్చి ఆదరించి ఆదుకున్నందున నా బాధలన్నీ భరించగల్గాను. నేను బైబీలు కోర్సును క్రీస్తు దేశాల కొరకై కావాలన్న సంస్థలో చేరి నేర్చుకున్నాను.

మరింత గొప్ప సమర్ధత భారం ప్రభువిచ్చారు. పంజాబ్‌లో ఆరంభించాను. పల్లెటూర్లలో విజ్ఞాపన ప్రార్ధనలు ఆరంభించాము. సర్వలోకానికి వెళ్ళి క్రీస్తును ప్రకటించు ధన్యతగల క్రీస్తు విశ్వాసిగా నిలిపిన క్రీస్తుకు ఘనత మహిమ కల్గుగాక. ఆమెన్.

## కాత్యాయిని దేవి



నాపేరు యీడుపుగంటి కాత్యాయిని దేవి. నేను క్రైస్తవేతర కుటుంబములో పుట్టాను. నా తల్లిదండ్రులు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు దగ్గర సోమవరప్పాడు గ్రామవాస్తవ్యులు. నాతల్లిదండ్రులు విగ్రహారాధికులు రామకోటి వ్రాసేవారు. భగవద్గీత, భారతం చదువుతూ ఇతరులకు చెప్తూ పుణ్యక్షేత్రాలకు వెళ్ళటం వగైరా ఆచారవ్యవహారాలు కలిగిఉండేవారు.

నాకు 11 సం॥ వయస్సులో ఏలూరు నుండి క్రైస్తవ బోధకురాండ్రు అప్పుడప్పుడూ మా గ్రామము వచ్చి క్రీస్తు ప్రభువుని గురించి బోధించేవారు. మా అమ్మగారు వారిని శ్రద్ధగా ఆహ్వానించి, మధ్యాహ్నం తీరిక సమయానవారు రావటం మా పొరుగువారు వచ్చి వినటం, మా అమ్మక్రైస్తవ సాహిత్యం కొనడం నాకు జ్ఞాపకముంది.

నాకు 14 సం॥లో వివాహమైంది. నాభర్త యీడుపుగంటి ప్రకాశరావుగారు మచిలీపట్నంలో ఆ తర్వాత గుడివాడలో న్యాయవాదిగా ఉండేవారు. అక్కడే స్థిరపడినాము. నాకు చిన్నతనం నుండీ ఆరోగ్యం సరిగాలేక మానసికంగా శాంతిలేకుండా ఉండేదానిని మా కుటుంబీకులంతా నా గురించి చాల ప్రయత్నాలు చేసి బాధపడుచూ ఉండేవారు. డాక్టర్లు చుట్టూ తిరుగతూ ఎన్నో పూజలు చేసినా ఏమి ఉపశమనం కలుగలేదు. పిల్లలు కలగడం కూడా ఆలస్యమయ్యేసరికి పిల్లల కొరకని ఆయా దేవుళ్ళకు పంచలోహాలతో తులాభారం ఇచ్చి మ్రొక్కుబడులు ఇచ్చాము.

నాకు ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి కలిగారు. కాని అన్ని ఉన్నా మనశ్శాంతి లేక జీవితం మీద తరచూ విరక్తిఆ ఉండేది. అలాంటి పరిస్థితుల్లో మా ఇంటిదగ్గర్లో ఉన్న క్రైస్తవ కుటుంబం ద్వారా ఆరంభించబడిన క్రైస్తవ ప్రార్థనా మందిరంలో నుండి పాటలు వినబడుచున్నప్పుడు మనసుకు శాంతిగా అనిపించి వెళ్ళి వినాలని

ఆశకలిగింది. 'మీ ప్రార్థనకు మేము రావచ్చునా? అని కబురుచేసినప్పుడు అందరూ ఆహ్వానితులని చెప్పారు. నేను అక్కడకు వెళ్తానని నా భర్తతో చెప్పినపుడు ఏదో మనశ్శాంతి కొరకు వెళ్ళుకాని మతములోనికి లాగుతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఒకరోజు రాత్రి మా ప్రక్క లాయరు గారి భార్యను తీసికొని వెళ్ళాను. అచ్చట ఇతరుల కోసం చేసే నిస్వార్ధ ప్రార్థనలు నన్నాకర్షించాయి. మరొకసారి వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న సహోదరి లీలావతి గారిని ఇంటికి రమ్మని చెప్పగా ఆమెవచ్చి నాలో ఉన్న అనేక సందేహాలు ప్రశ్నలకు వివరించి చెప్పింది. తక్కువ కులస్తులకే యేసుక్రీస్తు దేవుడనే చిన్ననాటి అపోహను తొలగించి మతం కాదని రక్షణమార్గమని వివరించి చెప్పేది ఆమె యొక్క మాదిరికరమైన జీవితంలో క్రైస్తవమంటే కండ్లారాచూచాను.

ఇలా ఒకసారి ప్రార్థనా మందిరంకు వెళ్ళినపుడు యిర్మియా 17:11:12 ప్రకారం "మన హృదయము ఘోరమైన వ్యాధికలది దానిని గ్రహింపగలవాడెవడు?" అన్న వాక్యం నన్ను పరిశీలన చేసుకోవడానికి దోహదపడింది. తర్వాత కొంతకాలనికి ఒక సహోదరి విజయవాడ గాస్పల్‌హాల్‌లో జరిగే ప్రత్యేక సభలకు నన్ను తీసుకువెళ్ళింది. అచ్చట రాజరత్నంగారు, ఆయన భార్య రూతమ్మగారు పాపమును గూర్చి రక్షణమార్గమును గూర్చి వివరముగా తెలియపరిచినపుడు నేను పాపిని అని గుర్తించి యేసు నిజమైన దేవుడని నాపాప పరిహారము కొరకు సిలువలో చనిపోయి తిరిగి మృత్యుంజయుడయ్యాడని తెలికోని నా పాపముల విషయమై పశ్చాత్తాపడినాను. ఆ రోజు అనగా 26-8-1960 దేవుడు క్షమించి నిత్యజీవమిచ్చివాడని ఆయన వాక్యం ద్వారా నమ్మినాను. నా మనసులో యేసుప్రభువు అనుగ్రహించిన శాంతిని బట్టి ఆ దేవుని కొరకు నిలబడడానికి దేవుడు ధైర్యం ఇచ్చినాడు. అందువల్ల పూజలు,. విగ్రహారాధన పూర్తిగా మానివేసినాను. తర్వాత ఇంటి దగ్గర ఉన్న సంఘమునకు హెబ్రోను నందు బాప్తిస్మం తీసుకున్నాను. తర్వాత కొన్ని శోదనలు శ్రమలు వచ్చినప్పటికీ దేవుడు కృప ఇచ్చి బలపరిచినాడు. సంఘములో ఆ దినాల్లో సంఘస్తులు నన్ను ఎంతో ప్రేమించి ఆదరించి బలపరిచినారు.

నా తల్లిదండ్రులు యేసుప్రభువునందు విశ్వాసంలో చనిపోయినారు. మా అమ్మను మాత్రం ఆమె కోరిక మేరకు సువార్త ప్రకటనతో బంధవులు మధ్య దేవునికి మహిమకరముగా సమాధి చేయటం జరిగింది. నా ఆడపిల్లలు ఇద్దరు రక్షింపబడి దేవుని పరిపూర్ణ చిత్తంలో విశ్వాసులైన వారిని వివాహం చేసుకున్నారు. వారి వివాహ

విషయంలో కులప్రసక్తి అనేది లేకుండా ఎన్నో నిందలు, ఎదిరింపులు ఎదురైనప్పటికీ వారి వివాహాలలో దేవుని మహిమపరచగలిగినాము. నా ఒక కుమారుడు రక్షణ కోసం ఇంకను ప్రార్థనచేయుచున్నాను.

నా భర్త 1987 సం॥లో మరణపడక మీద తన పాపముల విషయమై పశ్చాత్తాపడి మారుమనసుతో చనిపోయినారు. చనిపోయే ముందు తనను సమాధి చేయమని ఏ ఆచార వ్యవహారములు పాటించవద్దని తనంతనతాను కోరినారు. ఇప్పుడు నా వయసు 85 సంవత్సరములు 1960 సం॥ రక్షణపొందినప్పటి నుండి నేటివరకు యేసుప్రభువు నన్ను భద్రపరచి స్థిరపరచి సురక్షితముగా జీవింపచేస్తున్నాడు.

## దర్శనమిచ్చి రక్షించి క్రీస్తు విశ్వాసిగా నన్ను మార్చారు

**భువనేశ్వరి / జ్ఞానేశ్వరి, హైదరాబాద్**



పౌలుకు దర్శనము కల్గెను. అతనికి ఆదర్శనము కలిగినప్పుడు వారికి సువార్త ప్రకటించుటకు దేవుడు మమ్మును పిలిచియున్నాడని మేము నిశ్చయించుకొన్నాము.

ప్రభుని దివ్య నామములో మీకు నాశుభములు. నారక్షకుడు నన్ను దర్శించి తన బిడ్డగా మార్చుకొనుటకై నన్ను వెదకిరక్షించిన రీలె ఆశ్చర్యకరము.

నిజపశ్చాత్తాపం ద్వారా క్రీస్తును ఆశ్రయించుట గానీ, క్రైస్తవుల బోధవల్ల గానీ, భక్తుల ప్రసంగము వల్ల గానీ నేను క్రీస్తును అంగీకరించలేదు. కేవలము నన్ను ప్రేమించి, నన్ను ఎనుకోని ఎరుగని వారికి దర్శనమిచ్చెదనని తెల్పిన యేసు నాకు దివ్య దర్శనమిచ్చి ప్రార్థించుట స్వయంగా నేర్పించారు. క్రీస్తును కల్గియుండు ధన్యత చాలవిలువైన శాంతి నెమ్మది కల్గించునని అనుభవం ద్వారా తెలిసికోగల్గాను నేడు యెహోషువా వలెనేను నాయింటి వారంతా క్రీస్తునే సేవించుచున్నామని ధైర్యంగా సాక్షిమిస్తున్నాను. నాబిడ్డలు యిద్దరూ నావిశ్వాసాన్ని అనుకరించి మంచి విశ్వాసులై విశ్వాసంగల భార్యలను పొంది క్రీస్తు ప్రేమలో ఆయన చిత్తంలో జీవించుట నాభాగ్యము నాస్వల్ప సాక్షము మీకు వివరించుటకు దేవుని

సంకల్పవైనందున మొదటిగా దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.

**పరిచయము :**

నాపేరు భువనేశ్వరి ప్రభువు దర్శించి నాకు క్రొత్త పేరు పెట్టారు. జ్ఞానేశ్వరి అని పిలిచి దైవ జ్ఞానంతో నింపారు. నేను చెన్నాయిలో 1958వ సంవత్సరము మే7వ తేదీ జన్మించాను. మాతల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో తెనాలి ప్రాంతంనకు చెందినవారు. నాకిద్దరు సహోదరులు ఒక సహోదరి కలరు. మంచి సాంప్రదాయాలతో పెరిగాను. హిందువుగనె నున్నందున అన్య వివాహము చేసికొన్నాను. 1975వ సంవత్సరములో నాకు సాయి ప్రసాద్ గారితో వివాహము జరిగింది. నావిద్యాభ్యాసము ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదివాను. నాభర్త సెంట్రల్ గవర్నమెంటులో ఉద్యోనిగా పనిచేసేవారు చాల ఆనందంగా గడిచేరోజుల్లో నాకిద్దరు మగ బిడ్డలు కలిగారు మొదటి బాబు పేరు సత్యకిరణ్ రెండవ బాబు పేరు శశిధర్ అనుకోని రీతిగా ప్రమాదంలో యాక్సిడెంట్‌కు గురైనా నాభర్త 1983లో అకస్మికంగా మరణించారు. నాబిడ్డలిద్దరూ చాలా బాగా చదువుకున్నందున సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా అమెరికాలో స్థిరపడ్డారు. నాభర్త పోయిన తర్వాత నాకు గవర్నమెంటు వారు ఎ & బిలో ఇన్ఫరేమేషన్ మరియు బ్రాడ్ కాస్టింగ్ సంస్థలో ఉద్యోగమిచ్చారు. చాల కాలం ఉద్యోగం చేసి నేడు విరమించి ప్రభుని సేవిస్తూ కాలం గడుపుకున్నాను.

**ప్రభువు దర్శనము లభించింది.**

నేను నాభర్త పోయిన తర్వాత ఉద్యోగ రీత్యా వరంగల్‌లో ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో ఉద్యోగిగా నిలిచాను. నాపని నేను యదార్ధంగా శ్రద్ధగా బాధ్యతగా చేసికుంటూ యిద్దరి బిడ్డల విధ్యాభ్యాసంలో శ్రద్ధ వహిస్తూ కొనసాగే రోజుల్లో ప్రభువు నాపై దయచూపారు. విధవరాలి పక్షంగా ప్రత్యేక శ్రద్ధ తీసికొనే క్రీస్తు నన్ను ప్రేమించి దర్శించారు. నాజీవితానికి చాలిన దేవుడు క్రీస్తేనని తెలియజేసారు. ఆయన గూర్చిన సువార్త నాకు తెలియదు. ఆయన గూర్చి బైబీలు జ్ఞానం లేదు. ఆయన ఆకృతివర్ణన ప్రకటన గ్రంథంలో నుందని నాకెవరూ తెలుపలేదు. అది 1999వ సం॥ ఏప్రిల్ 23వ తేదీ ఉదయాన్నే 4గం॥ల సమయంలో నేను నిద్రలో లేను మెళుకువలో నున్న సమయలో నన్ను దర్శించారు. ఆక్షణము నా శరీరమంతా ఆత్మీయ తాకిడి అనుభవించింది ఆత్మ అభిషేకము అనగా అదే నని అనుభవం ద్వారా తెలిసికోగల్గాను. అది నాన్న నేను పొందిన దివ్య దర్శనాన్ని వర్ణించతరము కాదు. ఆకాశము ఆయన

ఆసనంగా నుండగా భూమి ఆయన పాద పీఠముగా నున్నంత గొప్ప ఆకృతితో నన్ను దర్శించారు. యేసు అని గుర్తించాను.

ఆయన ధరించిన దవళ వస్త్రాలు గమనిస్తే ఏ ముడుతగానీ, మడతగాని లేనిదై ప్రకాశించింది. ఏఫోదు వస్త్రాన్ని ధరించి యున్నారు. ఆయన వెంట్రుకలు నొక్కులగా నుండి భుజముల వరకు వ్రేలాడుట చూచాను. ఆయన నేత్రాలు అన్ని జ్వాలల వంటి తేజోమయముగా నుండి కనురెప్పలు మూయకుండగా నన్ను పరిశీలిస్తూ, పరీక్షిస్తున్నట్లుగా చూచాను. నన్ను తదేకంగా ప్రత్యేక రీతిగా చూస్తున్నారని తలంచాను. యిదేరీతిగా అనేక సార్లు నన్ను దర్శించారు.

నేను యిద్దరి బిడ్డలతో ఆల్ ఇండియా రేడియో సంస్థవారి స్టాప్ క్వాటర్స్‌లో నాగృహ గడపలో నిలబడియున్న నన్ను చూచి నాపేరు భువనేశ్వరి అని పిలువలేదు గానీ ఆయన నాకు క్రొత్తపేరు పెట్టి పిలిచారు. నాపేర నేడు జ్ఞానేశ్వరి ఆయన చూపులో "నన్ను వెంబడించు" అనే భవాన్ని సృష్టంగా గ్రహించాను. ఆయన దయగల చూపులోనే అభ్యర్థన దాగి వుండి గనుక క్రీస్తునే వెంచిడించాలని స్థిర నిశ్చయతలో క్రీస్తు పట్ల ఆశక్తితో నిలిచాను. నేను ప్రార్థించుట ఎట్లో తెలియనప్పటికీ క్రీస్తును ద్యానిస్తూ ఆయనతో ముఖా ముఖా మాట్లాడుటే ప్రార్థన గనుక ప్రార్థించుట కారంభించాను. నేను పూర్తిగా ప్రార్థనలో లీనమైయుండగా మరొక విలువైన దర్శనాన్ని పొందాను. నాకై ఒక బంగారు కిరీటము స్వయంగా క్రీస్తు నాతలపై ధరించచూడగా నాతలపై ధగదగలాడే బంగారు కిరీటమును అలకరించుట చూచాను. మరొక పర్యాయము అధికారం సూచించే ఉంగరాన్ని ప్రభువు నాకందించారు. హల్లెలూయ నాచేతికి ఉంగరం స్వయంగా తొడిగారు. మరొక సందర్భములో మాషెకు దర్శనములో మూడుచున్న పొద కన్పించింది. అధి కాలిపోలేదు దర్శనంలో ప్రత్యేకించి చూపించగా చూచాను. నాబిడ్డలకు క్రీస్తు గూర్చి భోధిస్తూ దర్శనాలు వివరాలు తెలిపేదాన్ని, వినుట వలన విశ్వాసము కల్గిన గనుక వారిద్దరూ క్రీస్తు ప్రేమను గ్రహించారు. వారి వ్యక్తిగత జీవితంలో క్రీస్తు దర్శనాలిచ్చేవారని తెలిపేవారు ఆరోజుల్లో మేము నివసించే క్వాటర్లుపై మెద్దెపై ఒక క్రైస్తవ కుటుంబం కాంపుర ముండేవారు.

**బాప్తీస్మము క్రైస్తవ సహవాసము**

వారి ద్వారా క్రైస్తవ సంఘ సహవాసం లభించింది. ఇండియన్ పెంతుకొస్తు మిషను వారు మమ్ములను క్షమతో ఆహ్వానించి క్రీస్తు గూర్చిన సువార్త, మాటలు

పాటలు, ప్రార్థన, వాక్య ధ్యానంలో మమ్ములను చాల శ్రద్ధతో నడిపించారు. నిన్ను వలె నీపొరును వారిని ప్రేమించాలనే ఆజ్ఞ వారు మేము కూడా పాటించే వారము, దేవుడు నాకల తన ఐశ్వర్యము చొప్పున గొప్ప అద్భుత కృపాదరాలు అందించి ప్రేమ చూపారు. నాయిద్దరు కుమారులు క్రీస్తు యేసును రక్షకునిగా స్వీకరించి నమ్మి బాప్తీస్మము పొందాలనే ఆశయంతో "అమ్మా మేము కూడా బాప్తీస్మము పొందగోరు చున్నామని అడిగారు. నేను వెంటన "మీరు దైన దర్శనము పొంది స్పష్టమైన నడిపింపు గల వారైనప్పుడే, సరిగ సిద్దంగా నున్నప్పుడే తీసికోవాలని తెలిపాను వారు మంచి భక్తితో ప్రార్థించి అదే రీతిగా స్థిరత గల వారై బాప్తీస్మ అనుభవాన్ని పొందారు.

మాబంధువులంతా హిందూ ఆచారాలలోనున్నందున 2005లో పెద్ద కుమారుని వివాహ సమయంలో కట్నం తీసికోవాలని నిర్భందం చేయగా వారు చేసిన ఒత్తిడికి లొంగి నేను కొంత కట్నం తీసికొనుట జరిగింది. ఆనాటికి నాలో సంపూర్ణ విశ్వాస జీవితం నాకు తీనందున ఈపరిస్థితి ఎదుర్కున్నాను. ఏది ఎట్లున్నా క్రైస్తవ పద్ధతిలో పరిశుద్ధ వివాహము చేస్తాను నాచిన్న కుమారుడైన శశిధర్ వివాహము సమయంలో నేను ఆత్మీయుగా పరిపక్వతను పొందుటను బట్టి కట్నం అసలు తీసికొన లేదు గానీ విశ్వాసిగా నున్న అమ్మాయిని వివాహం చేసికొనునప్పుడు మేము 5లక్షలు వ్యయము చేసి ఆమెను కోడలుగా స్వికరించి పరిశుద్ధ వివాహము జరిపించాను.

నేటికి పెద్దబాబుకు యిద్దరు మగ బిడ్డలు జన్మించగా చిన్న బ్లాయికి ఒక పాపను దేవుడిచ్చారు. దేవుడు నాబిడ్డలను నిండుగా ఆశీర్వదించి కాపాడుచున్నారు. నేను ఉద్యోగము మానుకొని ప్రభువు ప్రసన్నతలో ప్రశాంతంగా కాలము గడుపుచున్నాను సంఘ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, విజ్ఞాపన ప్రార్థనలు ఉపవాస ప్రార్థనలు, గృహ కూడికలు వంటి ఆత్మీయ అనుభవాల్లో క్రీస్తును ప్రేమించు భాగ్యం కల్గించున్నది, తండ్రి కుమార పరిశుద్ధత్మ నామములో నాయి సాక్షానుభవం అనేకులలో క్రీస్తు పట్ల ఆసక్తి కల్గించాలని నాదీన ప్రార్థన.

క్రీస్తు మతంలో లేనినన్ను విగ్రహాలను ఆశ్రయించిన నన్ను ఎన్నుకొని ప్రేమలో దర్శన మిచ్చి అబ్రహామును దీవించిన రీతిగా దీవించారు. ఆయన పేరు పెట్టి నన్ను పిలిచారు. ఆయన కనుదృష్టి లోకమంతా సంచారము చేస్తూ యదార్థవంతులను ఒంటరిగా జీవించే వారందరినీ కనిపెట్టి చూస్తూ ధైర్యమిచ్చి నడిపించుటలో నేను ఆయన ప్రత్యక్ష సాక్షిని. నాదర్శనము నాకే పరిమితం కాలేదు.

నాయిద్దరి బిడ్డల జీవితాల్లో గొప్పగా క్రియచేసి వారిని గొప్ప విశ్వాసులనుగా తీర్చిదిద్దింది.

లోకాశాలకు చేరువైన అమెరికాలో నాయిద్దరు కుమారులు పరిశుద్ధ జీవితం కుటుంబాలలో జీవిస్తూ సాక్షులుగా నుండుట నాకెంతో ఆనందాన్ని తృప్తినిస్తుండగా దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. నా ఈ చిన్న సాక్షమును తండ్రి కుమార పరిశుద్ధత్మ నామమున దీవించు గాక. మనము నమ్మిన దేవుడు రాయికాదు. ఆయన నేత్రాలు అందరినీ గమనిస్తుంది. ఏబిడ్డయినా నశించుట ఆయన చిత్తం కాదు. దేవుడిచ్చిన రక్షణ ఉచిత బహుమతియే దానికై నీకృప చాలును యేసయ్యా అని సన్నుతించాలి. ప్రభువు కృప సదా కాలము మనలో నుండుగాక ఆమెన్..

## క్రీస్తే సజీవమైన దేవుడు రక్షకుడు నిదర్శనము పొందినమ్మాను.

**మీనా, పంజాబ్ / ఢిల్లీ**

రోమా 8:28



ప్రభుని దివ్య నామములో మీకు "నా శుభాకాంక్షలు తెల్పుచూ" నాసాక్షము మీకు తెలియజేసి నన్ను ప్రేమించిన దర్శమిచ్చి ధైర్య పరచిన నా ప్రభు క్రీస్తును కీర్తించాలని నా అభిలాష. నేను ఢిల్లీలో సంపన్న కుటుంబములో జన్మించాను. నాకు యిద్దరు అన్నయ్యలున్నారు. ఆడపిల్ల జన్మించిందన్న సంబరములో మాతల్లిదండ్రులు తాతమామ్మ నాకు బ్యాండు, మేళాలు, స్వీట్లు పంచుట, గొప్ప ఆనందంతో వేడుక జరిపారట, మా తాత నాకొరకు 25వేలు బహుమతిగా నిచ్చారట పేదలకు అన్నదానము, డబ్బులు, పంచారట అది 1959వ సంవత్సరములో నాపుట్టుక దినం ఘనంగా జరిగించారు. నన్ను అతి గారాబముగా ముద్దుగా పెంచారు. మానాన్న వ్యాపారము నిమిత్తము హుబ్లీ చేరారు. నా దుస్తులు, ఆటవస్తువులన్నీ ఢిల్లీ నుండి తెప్పించేవారు, గొప్పింటి బిడ్డగా చక్కని బాల్యం అనుభవించాను, అందమైన రాజకుమారి వలె పెరిగాను. నేను 10వ తరగతి వరకు క్రైస్తవ సంస్థలోనే చదివాను.

పరలోక ప్రార్థన చాల బాగా నేర్చుకున్నాను. నేను చాల చురుగ్గా అన్ని రంగాల్లో ప్రవేశము కల్గి హాయిగా ఆటపాటలలో కేరింతలు కొడ్తూ గడిపే రోజుల్లో మానాన్నగారి ప్రియమిత్రుడు నన్ను చాల ఆపేక్షగా చూచేవారు నన్ను తన కుమారునితో వివాహం జరగాలని తీవ్రంగా ఆకాక్షించాడు. నా తండ్రి చెప్పిన జాబుచేయమనగా నా కుమార్తె మీనా చాల చురుకైనది. తెలిగలది. ఆమెకు డాక్టరు చదవాలనే ఆసక్తి ఉంది, చిన్న పిల్లకు వివాహం చేయాలని లేదు అన్నారు. సరే, మీకోరిక ప్రకారము నేను చదివిస్తాను కదా! మీ అమ్మాయి నాకోడలు కావాలని ఆశ నెరవేరితే చాలు అని చాల గొప్ప ఉన్నత కుటుంబంలో అబ్బాయి వ్యాపారం చేసే వారితో నన్ను వివాహంనకు స్వీకరించారు.

**శ్రమల ఆరంభము :**

ఎన్నో కోరికలతో పుట్టింటి నుండి మెట్టినింటికి ప్రవేశించగానే నాలో చెప్పలేని నిరాశ దు:ఖం నన్ను ఆవరించాయి. నా భర్తకు వ్యక్తిగత అభిప్రాయాలేమి లేవు. అతను అమ్మ ఒడిలో బిడ్డ వలె అమ్మ ఏమి చెప్పితే, అదే చేసేవాడు, ఎదురు చెప్పే సాహసము లేకపోగా విచక్షణ లెనివాడిగా నుండిన అతని మనస్సును బట్టి చాల చింతించాను. నాభర్త తప్పయినా ఏదైనా కేవలము అమ్మను సంతోష పెట్టాలనే దృఢ ఆశయం కల్గియుండేవాడు చాల స్వార్థముతో ప్రవర్తిస్తూ అత్తగారి పెత్తనము చేయాలంటే అత్తగారు నన్ను దూరం చేసి నాభర్తకు దగ్గరగా నుండాలని తీవ్రంగా కృషి చేసేది.

నన్ను చూస్తేనే చాలకంపరంగా ఉండి చాల చెడ్డమాటలు పలికేది. తన సొమ్ము నేను స్వంతం చేసికొని ఆమెకు దూరం చేసేస్తున్నానను బాధ క్షణం క్షణం వెంటాడేది. మాఅత్తగారిల్లు ఉమ్మడి కుటుంబము 2లేదా 3 వంట గదులుండేవి. అంతా కలిసి వంట చేసికొనే వారము. దాదాపు 40మంది సభ్యులతో యిల్లుంతా కళకళ లాడేది. ఒక విధంగా చెప్పాలంటే రెండవ ప్రపంచ గాధలో మాయింటి ఆడహిట్లరుగా తన పని చేసేది. పుట్టింటి నుండి అత్తగారింటికి విమాన ప్రయాణం చేసి సుకుమారంగా పెరిగిన నేను చెప్పుదెబ్బల వాత పడ్డానని రోజూ ఏడ్చుకొని చింతించేదాన్ని ఆమె నన్ను కొట్టితిట్టి బాధించి నాపై చాడీలు చెప్పి భర్తతో కూడా దెబ్బలు పొందే వరకు విరామం తీసికొనేదికాదు నాపై పగ కక్ష చాలక నా కన్నబిడ్డను కూడా నన్ను బాధించాలని నేర్పించి చెప్పుతో కొట్టమని చెప్పింది. అమాయకంగా యేమి కపటమే తెలియని నా బాబు నాముఖంపై చెప్పుతో కొట్టగా చాలా గాయములయ్యాయి. అదే గాయాలతో స్కూలుకు పిల్లల కొరకు వెళ్ళాను. ఆస్కూలు

చాల భక్తిగల వాతావారణం గలదై టీచర్లు లోతైన భక్తి గల వారై నందున నన్ను అప్యాయంగా పలుకరించి" ఏమి మీనా, చాల విచారంగా నున్నావు ఎందుకని? అని ప్రశ్నించారు. నాఅత్తగారి మనస్సు రాయి కన్నా కఠినముగా నుండగా నాపుట్టింటి వారి ప్రేమ అతి సున్నితంగా ఊండుటను బట్టి నేను రోజు ఏడుస్తూ విచారంతో గడుపుటకు అలవాటయింది. అందరూ యింటిలో 40మంది పైగా రకరకాల స్వీట్లు తినే వారుగాని నాకొక చిన్న ముక్కయినా పెట్టేవారు కారు నేను నాభర్తతో చనువుగా మెలిగుట నా అత్తకు కోపము వచ్చి ద్వేషం కనపర్చి బాధించేది. మా నాన్న స్నేహితుడు నామామగారైనందుకనన్ను ప్రత్యేక ప్రేమ ఆదరణతో చూచేవారు. ఆయన దయవల్లనే నేను ఆయింట్లో జీవించగల్గాను. నాఅత్త నాభర్తకు లేనిపోని చాడీలు చెప్పగా నన్ను కారణము తెలిసికొనే విచక్షణా జ్ఞానం లేని వాడై గొట్టును బాదినట్లు బాధించేవాడు. ఒంటరిగా దు:ఖం నాకు మిగిలేది కొన్ని సార్లు నా జుట్టు పట్టుకొని ఈడ్చి గొడకు కొట్టేవారు. నా అత్త తనకుమారుని శరీరక సుఖం భార్యనైన నాతో కాకుండా పరాయి స్త్రీలతో డబ్బునిచ్చి సుఖపడమని తెల్పేది. నన్ను 5సం॥లుగా నా పుట్టింటికి పంపలేదు. ఏదైనా వేడుక సమయంలో నాతల్లి కన్పించి మాట్లాడితే సహించలేదు. నీగ్రుడ్లు పీకినీచేతిలో పెడ్తాను, జాగ్రత్త అని నా అత్త బెదించింది.

నేను గతంలో పుణ్య క్షేత్రాలన్నీ దర్శించుట మాత్రమే కాక పురాణ గాధలున్న భగవత్ గీత, రామాయణం చదివి చాల భక్తితో పూజలు చేసేదాన్ని కొన్ని శ్లోకాలు కంఠత పెట్టేదాన్ని, కానీ నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదివిన ప్రవేటు స్కూలులో మాత్రము క్రీస్తును గూర్చి తెలిగికోని కొన్ని సువార్త గాధలు ప్రార్థించు విధమును గూర్చి తెలిసికోగల్గాను. నాలో నున్న దు:ఖము నిరాశను పొగొట్టుకొన దలచి ఆశావాదంలో నా దృష్టినంత కేవలము చదువుకొవాలనియూ, సంగీతము నృత్యము, కాస్మటిక్ కోర్సులు న్యూట్రీషియన్ కోర్సులు, క్రియేటివ్ కుక్కింగ్, వంట మెళుకువలు, సితారాభరత నాట్యం యివన్నీ చాల ప్రతిభలో సృజనాత్మక తలాంతులతో చాల శ్రద్ధతో నేర్చుకోగల్గాను. బిడ్డల పెంపకం నాకేమీ అవరోధాలు కల్గించలేదు. చాల చదువుకోవాలనే తృపి వుండేది. ఓపెన్ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎ. చదివాను, రెండు ఎమ్.ఎ డిగ్రీలు పొందాను. ఒక రోజు చాల దు:ఖంతో ముఖం పై చాల గాయాలు ఉండగా స్కూలో టీచరు నాపై అప్యాయత చూపి కొన్ని ఆదరణ వాక్యాలు కాగితముపై వ్రాసి యిచ్చింది. మాబాబు టీచరు వ్రాసియిచ్చిన దేవుని అభయ వాక్యాలు ద్యానిస్తూ నిద్రపోయాను. అదే రాత్రి చక్కని స్వప్నంలో ఒక పెద్ద వయసున్న

వ్యక్తి కన్పించి నన్ను అప్యాయంగా పలుకరించి మూడు మధుర స్వరంతో నవ్వుతూ "ప్రియమైన కుమారీ విచారపడవద్దు నీకు తోడుగా నేనుంటానని తెల్పారు. ఆక్షణం నాలో చాల ప్రశాంతత కల్గింది. ఆతర్వాత నేను స్కూలుకు వెళ్ళి టీచరుతో మాట్లాడగానే ఆమె జీజస్ కాల్స్ దినకరన్ గారి నెల వారీ మ్యాగ్జైన్‌లో ఆయన పుస్తకము యిచ్చారు. ఆయన ముఖము చూడగానే రాత్రికలలో నాకు కన్పించిన పెద్దవయసున్న వ్యక్తి దినకరన్‌గారని గుర్తించి ఆశ్చర్యంతో అవాక్కయ్యాను.

టీచరు గారితో నేను అనుభవాన్ని తెలుపగానే, అమ్మా మీనా, మీపట్ల ప్రభుని కృప చాల తోడుగా నుంది. నీవు భయపడవద్దని తెల్పింది. అంతేకాదు, దినకరన్ గారి సి.డి. కాసిట్లు అందించగా, అది యింట్లో నున్న వ్యతిరేఖత మధ్య ఏరీతిగా వినాలో తెలియలేదు. నలభై మంది సభ్యులు యిల్లంతా తిరుగుతూనే ఉంటారు. టేప్‌రికార్డరు చాటుగా పెట్టుకొని తలుపులు మూసుకొని విన్నాను. ఆవిన్న వాక్య భాగంలో డి.జి.యస్ దినకరన్ గారి ప్రసంగసారాంశము నాకు గొప్ప సందేశాన్ని యిచ్చింది. ఉచ్చరింప శక్యము గాని మూల్గులతో పరిశుద్ధాత్ముడు తానే మీకు విజ్ఞాపన నేర్పించగలరనియు. ప్రార్థనలో ఉత్తమోత్త మమైన ప్రార్థనా విధానమే మూల్గులతో ప్రార్థించుటగా తెల్పారు. ఆక్షణం నాకడుపులో నుండి వింతైన మెల్లని స్వరం సన్ననిమూల్గు ఆరంభమై 90 నిమిషాలుగా కొనసాగింది. టీచరు వద్ద ఫోను లేదు. ఏ రీతిగా ఆమెకు విషయాల్ని తెలుపగలను? దేవుని అడిగితే ఏదైనా అనుగ్రహిస్తారని తెలిసికొన్నాను. అంతేకాదు సమయోచిత సహాయాన్ని జ్ఞానాన్నియిస్తారు.

ఇక నేను చేసే దిలేక నాబిడ్డను కాకా పట్టి ప్రసన్నునిగా చేసికోగల్గాను. నేను టీచరుకు ఉత్తరము వ్రాసి బైబీలు వాక్యాలు చదువుటను గూర్చి నాయింట్లో అత్త, బంధువులు తెలిసికోగల్గితే నాకు చాల శ్రమ ఎదురవుతుంది గనుక నాకు దేవుడిచ్చిన ఆలోచనను బట్టి ఉత్తరములో సలహా కొరుతూ టీచరు గార్కి వ్రాసిన ఉత్తరము నాబాబు సాక్స్ క్రింద పెట్టి బూట్‌వేసాను జాగ్రత్తగా నాబాబు ఎవరూ చూడని ఇంటర్‌వెల్ సమయంలో టీచరుకు యిచ్చి ఆమె తిరిగి వ్రాసి ఇచ్చిన ఉత్తరాన్ని అక్కడే పెట్టి యింటిలో నాకివ్వాలని నాబాబును కోరాను. ప్రభువుకృపలో బాబు మనస్సులో మంచితనమును బట్టి నాకీరితిగా ఎన్నో ఆత్మీయ అనుభవాలు నాకు ప్రభువునేర్పారు. భాషలలో మాట్లాడుట ఒక వరమనియు, నీటి బాప్తిస్మము తీసికోవాలని నమ్మి బాప్తీస్మం పొందినవాడు రక్షింపబడునని తెల్పారు కదా!

దైవవాక్యము నన్ను బ్రతికించింది బాధలలో ఓదార్చి గొప్ప నెమ్మది నిచ్చింది విశ్వాసంతో స్థిరపడ్డాను. నేను టీచరుయిచ్చిన ఒక గొప్ప పుస్తకాన్ని చదివాను. ఆవాగ్ధానములన్నీ నన్ను గొప్ప విశ్వాసిగా నిలిపి బహుదైర్యమును నిబ్బరాన్ని కల్గించాయి. నాకెట్టి సహవాసము లేనప్పటికీ పెద్ద అట్లాసు పిల్లల పుస్తకాల్లో నుండగా దానిలో బైబీలు కాగితాలను పెట్టి చాటుగా చదువుకొనే దాన్ని ఒకసారి నేను బైబీలు పూర్తిగా పొందాలని ఆశించి ప్రభువు నాకిచ్చిన జ్ఞానంతో నానడుమునకు చీర బిగించి త్రాళ్ళతో బిగించి కట్టి, దానిపై సెల్వార్ కమీజ్ ధరించి ఆపై స్వెటరు వేసికొని స్కూలులో టీచరు గారింటికి వెళ్ళాలి. ఆచీరనిచ్చి, ఆస్థానంలో బైబీలును పెట్టె నడుము చుట్టూ త్రాళ్ళతో కట్టేసుకున్నాను. ఆపై డ్రస్ వేసికొని స్వెలార్ మీద ధరించి అత్యానంద భరితురాలనై యిల్లు చేరాను. నాకు చాల దర్శనాలు, స్వప్నాలు కల్గేవి. వీటి ద్వారా చాల ఆత్మీయ హెచ్చరికలు పొందాను.

ఒకసారి ఒకవ్యక్తి బుట్ట నిండా బ్రతికిన చేపలు తెచ్చి నాకిస్తున్నట్లుగా చూచాను. ఒకసారి బాత్‌రూమ్‌లో చాటుగా పిలిచి మోకరించి ప్రార్థించు చున్న సమయంలో అతి తెల్లని వస్త్రాలు ధరించిన వ్యక్తిని చూచాను. అవి ధగధగా మెరిస్తూ వున్నాయి. బైబీలులో మోషె కొండ పై నుండి దిగి వస్తున్న వేళలో ప్రకాశించిన ముఖకాంతి కన్పించింది. ఆదర్శనం చూచాక వెంటనే మూర్ఛపోయాను. యీ రీతిగా అరగంట సాగింది. దేవుని దర్శనము ద్వారా చాల సాహసవంతురాల్నిగా రూపొందాను. దేవుని యందలి భయభక్తులు బహుధైర్యము జ్ఞానము కల్గిస్తుందని సామెతలతో వ్రాసి ఉంది కదా ! క్రీస్తులో నేను విశ్వాసిగా స్థిరపడిన తర్వాత హిందూ ఆచారాలన్నీ మానివేసాను. ప్రసాదము తీసికొనుట లేదు. పూజలకై దేవాలయాల చుట్టూ తిరుగుట అసలే లేదు.

గతంలో ఉపవాసాలు చేస్తూ, రాళ్ళను, ఏనుగును కోతిని, పాములను యీ రీతిగా పూజిస్తూ వున్న నేను క్రీస్తురక్తంలో విమోచింపబడిన తర్వాత నాచాదస్తాలన్నీ మానివేసాను. క్రొత్త సృష్టిగా మారాను. పిల్లిగా ఉన్న నేను నీతిమంతులు సింహము వలె దైర్యంగా ఉంటారన్న మాట నెరవేర్చుకోని దైర్యంగా నిలిచాను. మా అత్తగారు నాస్థితి గమనించింది నా వద్ద నున్న బైబీలు బట్టి నన్ను కొట్టి "బైబిలును సిడికేసిట్లన్నీ కాల్చి వేసింది. నన్ను బెదరిస్తూ బాధించగా నేను ఎదురు తిరిగి జవాబిచ్చే సాహసం చేసాను. "అత్తగారూ, మీరు నాప్రియమైన బైబీలు, యితర సిడీలన్నీ కాల్చగల్గారు,

గానీ నాలో దాగిన బైబీలు జ్ఞానాన్ని కాల్చగలరా ? అజ్ఞానం నాప్రతి అణువు అణువునా జీర్ణించుకొని పోయివుంది. అది యేసు నామం అని తపిస్తూ ఉచ్చరించగలరు. నా రక్త నాణాలన్నీ క్రీస్తురక్తంతో ప్రవహిస్తున్నాయని నాదృఢ నమ్మకము. నేను నాడు మరణాన్ని ఎదుర్కొన్ననూ భయపడను. నాజీవితాన్ని నేను దక్కించుకోదలంచలేదు సుమా ! నేను దేవుని కంటికిపాప గానె ఉన్నాను. ఆయన నన్ను తనతో ఒక భాగంగా దాచుకొని భద్రపర్చుకుంటున్నారు. నీ ఆస్థిపాస్తు లేమీ నాకు వద్దు లిల్లీలు, పిచ్చుకలు దేవుని వల్లనే పోషించబడుచున్నాయి.

నాకయితే దేవుడే కావాలి నేను నా నమ్మకంలో స్థిరంగానె ఉన్నాను. మీరేమైనా చేసికొండి. నేను భయపడనని ధైర్యంగా చెప్పాను. "అయితే, నీవు నాకిష్టం లేని క్రైస్తవ మతం పుచ్చుకుంటే నేను మేడ దూకి చేస్తానని బెదిరించింది. నేను అతి ధైర్యంతో నిలిచినందున మా అత్తగారు కాస్త బెదిరిపోయింది. క్రమంగా ప్రభువే వారిలో మార్పు తెచ్చారు. 40మంది బంధువులు నాజీవితాన్ని పత్రిక వలె చదువుటను బట్టి వారు ఆశ్చర్యపడేవారు. నేను ఆనందంగా క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నందున వారు నాదారికి రావడం ఆరంభించారు. వారి అవసరతలకై నన్ను ప్రార్థించమని నాదరికి చేరేవారు. నాభర్తలో నాఅత్తగారితో తాత్కాలికంగా మార్పు వచ్చింది. బాప్తీస్మం కూడా తీసికున్నారు. కానీ నా బిడ్డలు విశ్వాసులయి నా మార్గంలో కొంత కాలము ప్రయాణం చేయగల్గిననూ, బంధువుల ప్రలోభానికి గురై భార్యవల్ల మంచి క్రైస్తవునిగా నిలువలేదు. నన్ను గతంలో పెట్టెన శ్రమలన్నీ తలస్తే చాల ఆశ్చర్యం కల్గుతుంది. నాతల్లి దండ్రులను పిలిచి బెదిరించారు. నన్ను క్రైస్తవురాలిగా మార్చిన టీచరును పాస్టరు గార్ని చంపాలని ప్రయత్నించారు. ప్రభులవే సంరక్షించారు నాతల్లి నాగూర్చి ధైర్యంగా సాక్షమిచ్చింది.

"నా మీన పవిత్ర హృదయుగల క్రీస్తు విశ్వాసి, ఏతప్పు చేయదు" ప్రభువే ఎన్నో హింసలు శ్రమలనుండి నన్ను తప్పించారని నా తల్లి నాసన్నిహితులు ధైర్యంగా సాక్షమిస్తారు. నాతల్లి దండ్రులు నా భక్తికి ఆకర్షితులై ప్రభువును అనుసరిస్తు బాప్తీస్మము తీసికొనుట పంజాబు సమాజంలో ఆశ్చర్యం కల్గించింది. మావాళ్ళకు గురుద్వార్ తప్ప దేవాలయు లేదు. క్రీస్తువారందరికీ ప్రభువుగా నిలిచారు. సైతాను నన్ను నాకుటుంబాన్ని ముక్కలు చేయాలని ఆశించింది దేవుడే సంరక్షించి ఉన్నత స్థలంలో నిలిపారు. నాబిడ్డలకు స్నాన సమయాలు భోజన సమయాల్లో ప్రభువు సన్నిధిని

నిచ్చేదాన్ని. ప్రభువు అన్ని సమయాల్లో నన్ను కాపాడి సంరక్షించి ఉన్నత స్థలంలో నన్ను నిలిపారు. ఆయుర్వేదంలో కాస్మొటిక్స్‌లో వ్యాపారంలో అభివృద్ధినిచ్చారు. నాకు అనేక ఆహ్వానాలు అందుటను బట్టి ఎన్నో స్థలాల్లో ఆశావాదంగా జీవించుట హ్యూం మన్ రిసోర్సెస్ వంటి అంశాలు చర్చించుట ప్రసంగించుటలో ప్రవీణ్యత పొందాను. ఎన్నో సంస్థలలో జడ్జ్‌గా నన్ను ఎన్నుకోనుట దేవుని కృపయే. ఎన్నో వేడుకలలో ఛీఫ్ గెస్ట్‌గా పిలిచి సన్మానించుట ప్రభువును బట్టియేనని ఎల్లపుడూ స్తురిస్తాను.

స్వచ్ఛంద సేవలలో పాల్గొనుట, పేదలకు కండ్లు ఆపరేషన్ నిర్వహించుట, జారెడు కుర్చీలు కొని బహుమతిగానిచ్చు చదువుతు వారికి పెద్దలకు చదివే అవకాశమునకై ఖర్చు పెట్టటలో ఆనందించు ధన్యతనిచ్చారు. ఎందరో మీనా ఆంటీ వంటి తలాంతులతో అందరికీ ఉపయోగపడాలి. ఆమెవంటి ధైర్యంతో కుటుంబాన్ని క్రీస్తుభక్తితో కాపాడుకోవాలి అని అందరూ ప్రశంసించుట దేవుని మహాకృప నన్ను ఎన్నిక లేనిస్థితి నుండి కాపాడి శ్రమలలో నిలబెట్టి గొప్ప స్థితిలో నుంచిన క్రీస్తు కేనా సంపూర్ణ జీవితం అంకితం ఆమెన్ హల్లెలూయ.

## అద్భుత శక్తిగల దేవుడు

**కొల్లిపర లక్ష్మి**



నా పేరు కొల్లిపర లక్ష్మి, నా తల్లిదండ్రులు శ్రీతాళ్ళూరి సుబ్బారావు, శ్రీమతి తాళ్ళూరి గంగాపార్వతి గార్లు. నా భర్త పేరు కొల్లిపర వెంకటేశ్వరరావు, నా పెద్దకుమార్తె కొల్లిపర రవళి, చిన్న కుమారుడు కొల్లిపర యేసు వరప్రసాద్.

నా తల్లిదండ్రులు 50 సంవత్సరాల క్రితం తెనాలిలోని చలపాడు గ్రామం నుండి మహారాష్ట్రలోని లకడికోట అనే గ్రామానికి జీవనోపాధి కొసం వెళ్ళారు. మా అమ్మకు మేము మొత్తం 6 గురు సంతానం. మేము విగ్రహారాధన కుటుంబం నుంచి. యేసుప్రభువును నమ్మి, ఈ రోజు ఆయనను సజీవంగా ఆరాధిస్తూన్నాము. మా అమ్మ కష్టపడి మమ్మల్ని పెంచి పోషించి పెద్ద చేసింది. మా నాన్నకు తరచూ అనారోగ్యం ఉండేది. ఆయనకు ఎప్పుడు ఆయాసం ఉండేది. దానితో కుటుంబ భారం అంతా అమ్మ మీద పడింది.

నా 12వ యేట నా తండ్రి అనారోగ్యంతో మరణించారు. కుటుంబ పరిస్థితులు మరింత దయనీయంగా తయారయ్యాయి. ఆ సమయంలో లకడికోట గ్రామానికి క్రిష్టియన్ మిషనరీష్ కొంతమంది దేవుని సువార్త చెప్పుట కొరకు వచ్చారు. మాకు యేసుప్రభువు గురించి పరిచయం చేసి నన్ను, నా చిన్న చెల్లిల్ని మరియు నా ఇద్దరి అన్నయ్యలను మిషనరీ స్కూల్‌లో చదువుకొనుటకు సహాయపడ్డారు. అలా దేవుడ్ని తెలుసుకొని దగ్గరలో ఉన్న ఆర్.సి.యమ్ చర్చికి వెళ్ళడం ప్రారంభించాను. ప్రతిరోజు మిషనరీ స్కూల్ లో కూడా దేవునిని ఆరాధించేవాళ్ళం.

నా 15 యేట నేను నా కుటుంబసభ్యులు అందరు విజయవాడకి వచ్చేసాము. విజయవాడలోని బెంజ్‌సర్కిల్ దగ్గర ఉండేవాళ్ళం. నా 10వ తరగతి అప్పుడే పూర్తయ్యింది. విజయవాడలో మొదట ఆర్.సి.యమ్ చర్చికి వెళ్ళేవాళ్ళం. అలా వచ్చి రానీ ప్రార్థనతోను దేవుడని ఆరాధించేదాన్ని. నాకు 19 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు మా అమ్మగారు నాకు పెళ్ళి సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. ఆస్తిలేదని మంచి సంబంధం రాదేమోనని మా అమ్మ ఎక్కువగా నాగురించి చింతించేది. నా పెద్ద సహోదరి శ్రీమతి రాజేశ్వరి అన్యురాలైనప్పటికి, నువ్వు నీ దేవుడిని ప్రార్థించుకో నీ వివాహం త్వరగా జరగాలని, అని చెప్పింది. ఉన్న కొద్దిపాటి విశ్వాసంతోనే ప్రార్థించేదాన్ని. మా అన్నయ్యకు తెలిసిన వ్యక్తి (నా భర్త కొల్లిపర వెంకటేశ్వరరావు గారితో) నా వివాహం దేవుని కృప వల్ల గొప్పగా జరిగింది. నా భర్త అన్యకుటుంబం నుంచి వచ్చినప్పటికి ఏ రోజు కూడా నన్ను ప్రార్థనకు, చర్చికి ఆటంకపరచలేదు. నోటిమాటను బట్టి, అబ్రహామును దేవుడు అన్యజనుల నుండి ఎలా పిలుచుకున్నాడో నాభర్తను కూడా అలా పిలుచుకున్నాడు.

క్రమంగా నాభర్త కూడా నాతో చర్చికి రావటం మొదలుపెట్టాడు. యేసుక్రీస్తును ఆరాధించడం మొదలుపెట్టారు. నా అత్తమామలు కూడా మాకు ఆటంకపరచలేదు. 1986లో తీవ్రమైన అనారోగ్యంతో నేను మంచానపడ్డాను. డాక్టర్లు పరీక్షచేసి ఏమీలేదని చేప్పేవారు. మందులు వాడినా కూడా తగ్గేది కాదు. ఆ రోజు మాకు తెలిసిన వాళ్ళ ఇంటికి దైవజనులు రెవ. శాంతవర్ధన్ గారు గుంటూరు నుండి వచ్చారు. మాఅమ్మగారు ఆయనను మా ఇంటికి పిలిచి నా గురించి ప్రార్థించమన్నారు. నాకు ఒక కుమారుడు కావాలని మరియు నా ఆరోగ్యం త్వరగా తగ్గాలని ప్రార్థించమన్నారు. రెవ. శాంతవర్ధన్ గారు యేసు నామంలో నా రోగాన్ని గద్దించగానే నేను స్వస్థత పొందుకున్నాను.

ప్రార్థన తర్వాత ఆయన నాకు ప్రవచనం చెప్పారు. నాకు ఒక కుమారుడు పుడతాడని, తను దేవుడిని ఘనపరుస్తాడని దేవుని చేత దీవించబడతాడని చెప్పారు. ఆ ప్రవచనం అక్షరాలా నెరవేరింది. దేవుడు నాకు మంచి మగబిడ్డను 1988 జూన్ 30న ఇచ్చాడు. ఆరోజు దేవుని ప్రవచనం ద్వారా పుట్టిన కుమారుడు, ఈ రోజు నిజంగా దేవుడిని ఘనపరుస్తున్నాడు. అలా శాంతవర్ధన్ అన్నయ్య ద్వారా మేము ఆత్మీయంగా బలపడ్డాము. నా భర్తకు సిగరెట్ త్రాగే అలవాటు ఉండేది. ప్రార్థన చేసినప్పుడు దేవుడు ఆయన్ని ఆ వ్యసనం నుండి పూర్తిగా విడిపించాడు.

మా అమ్మగారి స్నేహితురాలి ద్వారా మేము 1992లో విజయవాడలో ఉన్న ఎవలెంజికల్ ప్రేయర్ ఫెల్లోషిప్ చర్చికి వెళ్ళి ఆత్మీయంగా బలపడేవాళ్ళం. దేవునితో మంచి సహవాసం చేస్తున్నప్పుడే నా భర్తగారి లారీ బిజినెస్‌లో బాగా నష్టం వచ్చింది. నాకుటుంబ సభ్యులు అందరూ దేవుడిని విడిచిపెట్టమన్నారు. కానీ నేను నాభర్త జూలైలో నా భర్త బాప్తీస్మం తీసుకున్నాము. ఎన్నో అవమానాలు, నిందలు, కష్టనష్టాలను అనుభవించాము. అయినా సరే దేవుడిని విడిచిపెట్టలేదు. క్రమంగా మాబంధువులు ఒక్కొక్కరు మమ్మల్ని వెలివేసారు. మాతో ఎవ్వరూ సరిగ్గా మాట్లాడేవారు కాదు. కృంగిన సమయంలో మా చర్చిలో ఉన్న ప్రార్థనా సహోదరిల ద్వారా ఓదార్పుపొందేదాన్ని. ఆ సమయంలో దేవుడు నాతో యెషయా 43 మరియు 66 అధ్యాయాల ద్వారా మాట్లాడేవారు. నాభర్తకు తరచూ యాక్సిడెంట్స్ జరిగేవి. అంతా మేము బిజినెస్‌లో పూర్తిగా నష్టపోయాం. ఎన్ని జరిగినా దేవుడ్ని మాత్రం విడిచిపోలేదు. ఎన్నోసార్లు దేవుడు నా భర్తను మరణం నుండి తప్పించారు. అందును బట్టి దేవునికి స్తోత్రం. ఎన్ని బాధలు అనుభవించినా తిండికి, బట్టకి ఇంటికి దేవుడులోటు లేకుండా చేసాడు. నా బిడ్డలిద్దరు కూడా చక్కగా చదువుకోనేవారు. ఇద్దరు ఆత్మీయంగా ఎదిగారు.

మమ్మల్ని అవమానించిన వారి గురించి ప్రార్థించినప్పుడు. దేవుడు నాకు చాలాసార్లు ఏమని జవాబిచ్చేవాడంటే – “నా క్రోధ పాత్రను నీనుండి తీసి నిన్ను బాధించేవారి ఒడిలో పెడతాను.” అని అలాగే సంవత్సరాలు గడిచిన తర్వాత దేవుడు నన్ను బాధించువారి నుండి మమ్మల్ని విడిపించి వారి యెదటనే మమ్మల్ని ఘనపరిచి వారిని శిక్షించాడు.

ప్రార్థనలు, ఉపవాసాలు, దేవుని దగ్గర కనిపెట్టుట ద్వారా దేవుడు నాకు, నాభర్తకు నా ఇద్దరి బిడ్డలకు చక్కటి ఆశీర్వాదాన్ని ఇచ్చాడు. కలల ద్వారా, దర్శనాల


ద్వారా జరగబోయే ఎన్నో విషయాలు దేవుడు మాకు చూపించాడు. అందువల్ల దేవునికి కృతజ్ఞతలు. క్రమంగా దేవుని కృపను బట్టి మేము ఆర్థికంగా పురోగతి సాధించాము. నా కుమార్తె ఎమ్.బి.ఎ చదివింది. తను కాలేజ్‌లో టాపర్‌గా ఉండేది. నా కుమారుడు బి.టెక్ చదివి, ఇప్పుడు యు.ఎస్.ఎలో ఎమ్.యస్ చదువుతున్నాడు. నాకుమారుణ్ని దేవుడు విద్యలో ఎంతో ఆశీర్వదించాడు. నాకుమారుడు కేనడా కాలేజిలో టాపార్ గా ఉండేవాడు. నా బిడ్డల చదువులలో దేవుని కృపను బట్టి ఆయనకు కృతజ్ఞతలు. నాబిడ్డలు ఇద్దరు మారు మనస్సు పొంది బాప్తిస్మం తీసుకున్నారు. ఇద్దరు దేవుడిని ఘనపరిచే పాత్రలుగా వాడబడుచున్నారు. నా కుమార్తె ఉద్యోగం చేస్తూ ఆదివారపు స్కూల్ పరిచర్య, నాకుమారుడు చదువుకుంటూ యూత్ మినిస్ట్రీస్ లో వాడబడుచున్నారు.

కేవలం ప్రార్థన ద్వారా, విశ్వాసం నిరీక్షణ వల్ల దేవుడు నన్ను నాకుటుంబాన్ని ఆశీర్వదించి, దీవించి, ఇతరుల దగ్గర సాక్షిగా వాడుకుంటున్నాడు. నన్ను కూడా స్త్రీల పరిచర్యలో సంఘంలో దేవుడు వాడుకుంటున్నాడు. మా కుటుంబం గురించి మీరు కూడా ప్రార్థించండి. ఆమేన్...

## ప్రేమించి నన్ను వెదకి ప్రీతితో నా క్రీస్తు నన్ను రక్షించారు.

**మీరాభూపతి.**

మత్తయి 7:7



అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరుకును. తట్టుడి మీకి తీయబడును.

ప్రభువు కృప మన అందరికీ సమృద్ధిగా నుండుగాక. నాకీసాక్షాన్ని వ్రాయగల ధన్యత ప్రభువు నాకిచ్చినందుకు దేవుని స్తుతిస్తున్నాను. నా పేరు మీరా. క్రైస్తవ కుటుంబంలోనె జన్మించాను. నామకార్థ జీవితం జీవిస్తూ భక్తికనపరచుచూ నాకార్యక్రమాల్లో నిమగ్నమయిపోయి క్రీస్తు శక్తిని ఆశ్రయించలేని దిక్కులేని పాపిగా జీవించాను. చర్చికి వెళ్ళుటకు కూడ ఆసమయము తీసికోలేదు. మనుష్యలను సంతోషించాలని వారిని ఆనందపర్చాలని ప్రయత్నించాను. లోకస్తురాలిగానే జీవించాను. నాకవసరాలలో సహాయము చేయాలని దేవుని అడిగేదాన్ని నాకది లభించగానే మర్చిపోయేదాన్ని. తల్లి దండ్రులకయిష్టంగా ఒక హిందూ ప్రేమలో పడ్డాను. కాలేజీ చదువులలోనె

హిందూ మతస్తుని పెండ్లి ద్వారా నా మతాన్ని మర్చిపోయాను. ఒకసారి డాక్టరు పరీక్ష చేసి నాకున్న లోపం వల్ల బిడ్డలు కలుగుట అసాధ్యమన్నారు. నా పొరపాటు గ్రహించాను. పశ్చాత్తాపంతో ప్రార్థించగానే నా ప్రియ ప్రభువు నన్ను క్షమించి ప్రేమించి నాక మహేష్ బాబును బిడ్డగానిచ్చారు. ఆ తర్వాత అందమైన అమ్మాయి కవితనిచ్చారు. దేవునికి స్తుతి చెల్లించాను. ఈ లోక డాక్టర్లుకు అసాధ్యమైనది పరలోకపు డాక్టర్లుకు తప్పక సాధ్యమగును. పరలోకపు తండ్రి తెల్పిన రీతిగా సమస్తము సాధ్యములే దేవున్ని నమ్మాలి.

గల్ఫ్ రాజ్యములో 15 సంవత్సరాలు గడిపి హిందూ దేశము చేరాను. ప్రతివారికి దేవుడిచ్చిన బిడ్డ మహేష్ అని చాటితి అని మెల్లని స్వరం విన్పిస్తుంది. ఎందుకో చాల ఒంటరి తనము ఆవరించి నిరాశకు గురయ్యాను. కుటుంబములో అనుకోనిరీతిగా జరిగిన సంఘటన వల్ల యిల్లు వదలి పారిపోయి చనిపోవాలని నాకారు బస్సుకు ఢీ కొనే ప్రయత్నం చేసాను. దేవునికి నా పట్ల ప్రేత్యేక ఉద్దేశ్యాలున్నాయని తర్వాత గ్రహించాను. అసంకల్పితంగా మరణించవలసిన నా కారు చివరకు ఒక చర్చి వద్ద ఆగింది. మరలా దేవుని ధ్యానించి బ్రతికించినందుకు కృతజ్ఞతగా చర్చి కార్యక్రమాలు అనుసరించసాగాను. గతంలో కారు ప్రమాద సమయంలో నేను బిగ్గరగా ఏడ్చుచుండగా కారు తట్టిన శబ్ధం విన్పించింది. ఒక స్త్రీ ఆమె యింటికి ఆహ్వానించింది. చాల బాధతో నున్న నాకు ఆమె చాల ఉపశమనమిచ్చింది. ఆమె నాకు గొప్ప ప్రేమా ఆదరణనిచ్చి నాకోసం ప్రార్థించింది.

ప్రభువే నన్ను రక్షించి ఆమె దూత వలె పరిచర్య చేయుటకు ఆమెను ప్రభువే ప్రేరేపించి, గతంలో నా నిర్లక్షంతో క్రీస్తుకు దూరమైన స్థితిని బట్టి నన్ను ప్రభువు ప్రేమకు సమీపస్తురాల్ని చేసింది. సంపూర్ణ సమర్పణ చేసికోగల్గాను. ఆ తర్వాత నా ఇల్లు చేరగా బాధతో నున్న నా కుటుంబసభ్యులంతా కోపం అందోళన పడ్డారు. నన్ను సంరక్షిచిన వాడు యేసేనని బహిరంగంగా సాక్షమిచ్చాను. సంఘంలో కూడా సాక్షమిచ్చాను. అది 1997లో నేను మంచి క్రైస్తవురాలిగా నిలిచాను. నా కుమారుడు 23వ పుట్టినరోజు నాటి జాతీయ ఆటగానిగా లెన్సిప్‌లో గొప్ప ప్రగతి సాధించి ప్రముఖుడై వార్త పత్రికలో నిలిచాడు. ప్రధమ అంతర్జాతీయ గ్రాండి స్యామ్ టైటిల్ తెచ్చాడు. దేవుని స్తుతించాను. ఆ రోజు మొదలు ఈ రోజు వరకు మండే తపన గల భక్తి జీవితాన్ని కొనసాగించాను. ఆత్మల భారంతో నాలుగు దేశాలలో సాక్షం చెప్పాను.

సువార్తను బోధించగల్గాను. ప్రతి మత శాఖల వారి మధ్య గొప్ప డాక్టర్ల సమక్షంలో, వ్యాపారస్తుల మధ్య పాస్టర్లు బిషప్‌ల మధ్య గొప్పగా సాక్ష్యం ద్వారా నాకు క్రీస్తు పట్ల ప్రేమను ప్రకటించాను. నేను గతంలో అనామిక గృహిణిగా నున్న నేను విజేతగాను, నిబ్బరమైన సువార్త సేవకురాల్నిగా మారాను. బిషపులు పాస్టరు చేరలేని ప్రాంతాల్ని చేరాను.

మా బాబు ప్రగతి ద్వారా జాతీయ ఆటగాడైన భూపతి తల్లిగా, అధికారులతో నాయకులతో సస్సంబందాలు నిలుపుకున్నాను. యిద్దరు ముఖ్యమంత్రులకు, సినిమా యాక్టర్లుకు మంచి స్థాయిలో నున్న వారందరికీ సువార్తను బోధించాను. నా కుమారుడు నేడు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలి. నీటి బాప్తీస్మము తీసికొన్న విశ్వాసిగా నిలిచి 10 గ్రౌండ్ అవార్డు స్వీకరించాడు. భారత దేశములో ముక్కోటి దేవతలున్నారు. నిజరక్షకుడు క్రీస్తేనని అందరూ తెలిసికోవాలని నా తపన. అన్నిటిలో నడుచిననూ విశ్వాసిగా నేను కాలిపోను. నా ప్రభువు నన్ను రక్షించుటకు సమర్ధుడని పూర్తిగా నమ్మాను. నేను సంపూర్ణ సువార్త చేయు సంస్థలో చేసి సువార్త చేయు నా భాగ్యముగా తలస్తున్నాను. దేవుడు ఎంతో ఘనత గౌరవము, ఉన్నత స్థానాన్నిచ్చారు. కుటుంబ పరంగా నేను ఆయన చూపిన ప్రేమకు ఎంతైనా తిరిగి చెల్లించాలి. ఆయనను సేవించుట ద్వారానే ఆయన శక్తితో సమస్తము చేయగలను. ఆయన కొరకు నా ప్రాణమివ్వగలను. నేను పరలోకం చేరు నాటికి 10 వేల ఆత్మలను సంపాదించాలనే ఆపేక్ష కల్గియున్నాను.

ఎఫెస్సీ 3:20

అడుగు వాటికంటే ఊహించు వాటికంటే అధికముగా చేయు సమర్ధుడే మన ప్రభువు నేను కాన్సర్ వ్యాధిగ్రస్తులకై ప్రార్ధించు స్వస్థతావరాన్ని ప్రభువిచ్చారు. దేవుని రాజ్యము నీతిని వెదికితే సమస్తము దేవుడు దయ చేస్తాడని అందరము నమ్మాలి. ప్రపంచమంతా నిన్ను కృంగదీయవచ్చు దేవుడు నిన్ను లేవనిత్తును. హల్లెలూయా.

# గాఢాంధకారంలో కన్నీటి లోయల్లో కృపలతో బలపర్చిన క్రీస్తుస్తుతి పాత్రుడు.

ప్రభు గణేషన్, బెంగుళూరు.

1. తిమోతి 5:23,24



"ప్రభువు నామములో మీకు శుభాకాంక్షలు. నాపేరు ప్రభు గణేష్. మా ప్రాంతము కన్నడ మాట్లాడు బెంగుళూరు. సనాతన హిందూ కుటుంబంలో జన్మించి, నిత్యము పూజలు వ్రతాలు, వేదాలు చదువుటలో మా భక్తి గొప్పగా ఉండేది. 42 సంవత్సరాలుగా హిందూ పద్ధతిలోనె జీవించాను. మా నాన్న గారి పేరు ఎ.ఫ్.ఎప్ గణేశన్, అమ్మపేరు తంగమ్మ. నాన్నగారు వెల్‌ఫేర్ ఆఫీసులో ఎకౌంటెంట్ జనరల్‌గా ఆఫీసరుగా మాంచి ఉద్యోగము చేసేవారు. చాల మత నిష్టతో దేవుని వునికిని గూర్చి చాల బాధ్యతతో తపనతో అన్వేషించేవాడిని చాలసార్లు నా జీవిత పరమార్ధముకై ఆలోచించేవాడిని. హిందూ దేవుళ్ల వేదాల గాథలు చదువుట మాకెంతో ఆసక్తిగా నుండేది. సరియైన సత్యాన్ని తెలసికోలేక నా మనస్సులో చాల ఆశాంతి ఉండేది. నా స్నేహితుల పరిచయంతో (Y.F.C.) యూత్‌ఫుల్ క్రిస్ట్ సంస్థతో పరిచయం కల్గింది.

తల్లిదండ్రుల సరియై ప్రోత్సహము లేక ఎక్కువ క్రైస్తవ ఆశాయాలు, సత్యాలు తెలసికొనలేకపోయాను. క్రీస్తును గూర్చిన పరిచయం కల్గింది. విద్యాభ్యాసం ముగిసింది. వివాహము హిందూ పద్ధతిలోకాక మాధవా అనే ఉన్నత కులస్తురాలితో జరిగింది. మాకు అభిషేక్ అనే కుమారుడు పుట్టాడు. తన జీవితమంతా సుఖముగా సాగిపోతుందని ఆనందించే రోజుల్లో కండరాలన్నీ విపరీతంగా నొప్పి బాధ ద్వారా నలిగిపోయాను. మెడ నుండి నడుము భాగం వరకు పక్షవాత రోగం ఆవరించింది. భరించలేని బాధతో కృంగికృషించాను. శరీరంలో బాధను తట్టుకోలేక అధికంగా నొప్పి నివారణ మాత్రలనుపయోగించుట మత్తుమందైన మార్ఫియా వాడసాగాను. డాక్టరు వైద్యం చేయుటకు నిరాకరించగా మంచము మీద ఒంటరిగా అసహాయంగా గడుపుట బాధ కల్గేది. యితరులపై ఆధారపడవలసి వచ్చిందన్న దుఃఖం, భార్య పరిచర్య వల్ల బ్రతికాను. నా ఉద్యోగం పోయింది. చిల్ల గవ్వలేదు. ఆదాయం లేదు. స్నేహితుల సలహా మేరకు

క్రీస్తుతో పరిచయం కల్గినందున గతంలో వాగ్దానాలన్నీ జ్ఞాపకం వాచ్చాయి. N.F.C.నేర్చుకున్న పాఠాలతో యేసులో అపజయం లేదు.


Jesus Never Fails కష్టాలలో క్రీస్తుపై సంపూర్ణంగా ఆధారపడి జీవించుట నేర్చుకోగలము. క్రీస్తే మన అండ అని తెలుసుకొనగలము. అసహాయతో మరణానికి చేరువయ్యామన్న బాధ, ఆరోగ్యం కోసం కనిపెట్టుటకు అంతం లేని నిరీక్షణ కాగా కృంగిపోయాను. పడకపైనుండగా బైబీలు బాగుగా చదువుట కారంభించాను. ఒక ప్రేమ గల స్నేహితుడు దుబాయి రమ్మని ఆహ్వానించాడు. అతను భక్తి గల విశ్వాసి గనుక ప్రార్ధనా సమావేశాలు స్వస్థతా ప్రార్ధనలు శ్రద్ధగా జరిగించాడు. ప్రభు రాత్రి భోజన సంస్కారములో నేను పాల్గొన్నాను. గతంలో యువజన కార్యక్రమాల్లో నుండగా రక్షణ బాప్తీస్మ అనుభవం పొందుకున్నాను. ఆత్మీయంగా ఎదిగిన స్థితి పడకమీద నున్నపుడే సమకూరింది. అద్భుత స్వస్థత ప్రభువు నాకిచ్చారు. యేసు మారని సజీవుడు. అపజయము లేదు. దేవుని వాక్యము రెండంచల ఖడ్గం. ఆయనే మార్గము వాక్యమే మార్గం అద్భుత తక్షణ స్వస్థతను చూచి అనేకులు ఆశ్చర్యపడి క్రీస్తే దేవుడని సజీవుడనియు, స్వస్థతపర్చువాడని నమ్మారు. ఆయనను నిజముగా మొఱ్ఱ పెట్టువారికి అతి సన్నిహితంగా వుండే దేవుడు ఆయన సృష్టికర్త. మార్గం, సత్యము, జీవము. వాక్యము నమ్మదగినది. సత్యమైనదని అందరూ నమ్మాలని నా సాక్షాన్ని అనేకులకు చెప్పుట కారంభించాను. రోజులు అనేక గంటలు వాక్య ధాన్యం చేయలన్న తపన తృష్ణ దుప్పి నీటి వాగులకై ఆశ పడేరీతిగా నాలో ఆరాటము, ఆతృత కల్గి వాక్యం అది మధురాతి మధురానుభవాన్ని కల్గించి పరమానంద భరితుడనై ఆరాధించేవాడిని. చావు గొతి నుండి నన్ను లేవనెత్తి దయను కృపను జీవకీరిటంగా వేసారు. అందుకే సదా సంస్తుతిచేయు బాధ్యత కల్గియున్నాను. పరిశుద్ధాత్మ అనుభవం దైవ ప్రసన్నత నన్ను నిరంతరము వెన్నంటి ఉండేది. యెహోషువా వలె నేను నా యింటి వారను యేసునే నేడు సేవిస్తూ సాక్షులుగా నిలిచాము. ప్రియ చదువరీ, దేవుని దివ్యశాంతి నిన్ను పవిత్ర పర్చుగాక, నీ ఆత్మ మనస్సు  శరీరము నిత్యత్వం వరకు నిందారహితంగా నిలవాలి. నిన్ను నన్ను పిలిచినవాడు నమ్మదగిన వాడు. సమస్తము మేలు కరంగా జరిగించగలడు. కృప మీతో నాతో ఆయనను ప్రేమించు వారిపైనుండుగాక ఆమెన్. ఈతిబాధలే కఠిక శ్రమలు అవమానములే కల్గిన వేళల్లో క్రీస్తు ప్రేమతలపోయుము.

# ప్రేమించి నన్ను వెదకి, రక్షించి, సేవకై పిలిచిన క్రీస్తు నా ప్రియ రక్షకుడు.

**పద్మా మొదిలియార్.**

అపొ 1:8

" మీరు భూదిగంతముల వరకు సాక్షులై యుందురు".



ప్రభువు నామమునకు సదాస్తుతి కల్గుగాక. నేను బాల్యంలో హిందువూ గానే జన్మించినను కాథలిక్ స్కూల్లో విద్యాభ్యాసాన్ని ఆరంభించాను. ఆ స్కూల్లో క్రీస్తు రాజ్యము గూర్చి పరలోకము నరకము గూర్చి తరచుగా చర్చించేవారు. అద్భుతమైన శృంగారనగరము గూర్చి తరచుగా చెప్పిన వివరణ నాకెంతో ఆహ్లాదాన్ని నిరీక్షణ కల్గించేది. ఏది ఎట్టైనా ఆ స్థలంచేరాలనే ఆపేక్ష ఆశ కల్గి ఉండేది. నా 13 వసంవత్సరములో గుండె జబ్బుతో మా నాన్న మరణించాడు. మా నాన్నగారు నరకము చేరతారని నన్ను విపరీతంగా బాధించేది. నా స్కూల్లో నున్న మఠకన్యలైన నర్సను అడిగేదాన్ని. క్రీస్తు అనే రక్షకునిగా అంగీకరించన వారికే పరలోకమునియు ఎంత మంచి వ్యక్తి అయిన, ఎన్ని పుణ్యకార్యాలు చేసినా ఆ పరలోకము వారికి దక్కదని తేల్చి చెప్పారు. ఆ తర్వాత ఒక సందర్భములో నా స్నేహితురాలు క్రీస్తు జీవితాన్ని తెలిపే సినిమాకి తీసికొని వెళ్ళింది. ఆయన జీవితాన్ని త్యాగాన్ని చూచి నా జీవితం గణనీయంగా మారింది. ఆ ఫిల్మ్ చూపిన తర్వాత క్రీస్తును నమ్ముటను ఆసక్తి చూపగా అగస్టీన్ పీటర్ గారు క్రీస్తును నమ్మినవారికి వేదికకు ఆహ్వానించారు. నేను వినయంతో ధైర్యంగా బహిరంగంగా క్రీస్తును అంగీకరించాను. స్కూలు చదువు పూర్తయిన వెంటనే హోలీక్రాస్ కాలేజీలో చేరాను. ఆ కాలేజీలో జంతు శాస్త్రాలన్నీ నేర్పారు. దేవుడు నాకు జియాలజీ నేర్పారు. జూవాలజీతో పాటు జియాలజీ ఆసక్తి కల్గించేది. ప్రభుని మెల్లని స్వరంతో నా విశ్వాసాన్ని స్థిరపరచారు. ఆ తర్వాత భవిష్యత్తులో ఆయన సంపూర్ణ సేవలో లీనమయ్యాను. నా మినిస్ట్రీ పేను ఒయాస్సాస్ మినిస్ట్రీస్‌గా సువార్త ప్రకటించు భాగ్యాన్ని ప్రభువిచ్చారు. ఆ తర్వాత నటరాజ మొదలియార్ గారితో నా వివాహము ఆశ్చర్యంగా సంభవించింది.

## నటరాజ మొదలియార్ సాక్ష జీవితం :-

నా భర్త మొదలియార్ దక్షిణ ఆఫ్రికాలో జన్మించారు. హిందూ పద్ధతిలో చాల మూడభక్తి గల కుటుంబంలో పెరిగాడు. ఆయన నమ్మిన దేవుళ్ళను దేవతలను సంతోషపెట్టుటకు నిప్పులో నడిచి కావడి మోస్తూ నాలుకకు సూదులు గ్రుచ్చుకుంటూ సవాళ్ళు చేసేవాడు. ఆయన తల్లి అనారోగ్యము బాగవుతుందని చాల పూజలు వ్రతాలు చేసినను అమ్మ బ్రతకలేదు. వెంటనే పూజలు మాని నిరాశతో నాస్తికుడయ్యాడు. నిర్లక్ష్యంగా జీవించేవాడు. ఆయన జీవితంలో శాంతి లేక డబ్బు కోల్పోయి మరణించాలని ఆశించాడు. ఆ సందర్భంలో రోడ్డుపై వెళ్ళె సమయంలో దారి ప్రక్కనున్న చర్చిలో శ్రావ్యంగా పాడే ఒక పాట విన్పించింది. క్రైస్తవులంటే అసహ్యాలతో పాస్టరును అవమాన పర్చాలని లోనికి వెళ్ళాడు. కానీ అక్కడ సందేశములు ఆయనజీవితాన్ని మార్చివేసింది. సౌలు పౌలుగా మారిన అపోస్తలల కార్యాలు 9లో క్రైస్తవులను హింసించిన సౌలు జీవితం తారుమారైన జీవిత గాధ నా భర్తను మార్చేసింది. వేదికకు ఆహ్వానంలో ఉన్నట్లు నేను వచ్చెదీ పాపిస్టున్ నీవు పిల్వగన్, నీ నెత్రు చేత కడ్గుమా ఓ గొర్రె పిల్ల దేవుడా అనే పాట హెచ్చరించగా వేదికను చేరి తన జీవితాన్ని క్రీస్తున కల్పించాడు. ఆయన నూతన నమ్మకాన్ని బట్టి యింట్లో అందరూ వ్యతిరేఖించి హింస కల్గించేవారు. కాని ప్రభువు ఆదరణ అధికంగా లభించింది. నా భర్త పోగొట్టున్నదంతా దేవుని ఆశ్రయించినందు వల్ల దావీదు సమస్తమును సంపాదించు కొన్నాడన్న సత్యము నెరవేరుట ద్వారా గొప్ప స్థితిని పొందాడు. ఆఫ్రికా నుండి ఇండియా వెళ్ళి దైవ సేవ చేయాలని దేవుడ ప్రేరణ స్పష్టంగా అందుకున్నాడు. ఆ ప్రాంతీయ భాష తెలియదని వెళ్ళదలచలేదు. చివరకు దేవుని స్వరం ప్రేరణ అతిగా త్వరపెట్టగా అంగీకరించి సమస్తాన్ని వదుదుకొని అకాల్టియన్‌లో దేవుని స్తుతించదలచి ఇండియా చేరాడు. నా భర్త నన్ను కలసికొనుట చాల ఆశ్చర్యకరంగా జరిగింది.

## నా భర్తతో పరిచయం :-

నా గర్‌కర్ అనే ప్రాంతంలో ఉజ్జీవ సభలు జరుగుట వలన నేను కూడా వెళ్ళాను. నేను కూడా దేవుని సంపూర్ణసేవ చేయుటకు నా జీవితాన్ని అర్థించుకున్నాను. ఆయవ్వనస్తుడు నా భర్త కాగలడని నీనెన్నడూ తలంచలేదు. ఆయన స్పష్టమైన చిత్తము నా భర్తగా ఆ వ్యక్తిని నిర్ణయించారు. కొందరు పాస్టర్లు మా యిద్దరి జీవితాలు గమనించిన వారై మేము వివాహబంధంతో జతగా చేరినచో యిద్దరూ కలసి గొప్ప సేవ చేయగలమని

మమ్ములను వివాహ వ్యవస్థకు ప్రోత్సహించారు. నా తల్లి మాత్రము రెండు విషయాల్లో తన అసమ్మతిని తెల్పింది. నేను మంచి వస్త్రాలు నగలు ఆడంబరంగా పెండ్లికి సిద్ధపడనని అయిష్టత తెల్పింది. రెండవదిగా విదేశీయునిగా వచ్చాడు. మిషనరీగా నున్నాడు. అందువల్ల మా అమ్మ అయిష్టత చూపిననూ, మేము 1969లో వివాహముకు కలిసి సిద్ధపడ్డాము. మేమిద్దరం కలసి వాహనాలలో దూరప్రాంతాలలో సువార్త బోధించే వారము. చివరకు నాగర్‌కాల్‌లో ఆశ్రమాన్ని ఆరంభించాము. ప్రభువు 13 సంవత్సరాల వివాహ జీవితంలో చాల గొప్పగా కలసి సేవ చేసిన తర్వాత విధివశాత్తు నా భర్త 1982 లో ప్రభువు సన్నిధి చేరుట నాకు చాల బాధ కల్గించింది. అఖరి ఘడియలలో నా భర్త నన్ను దగ్గరకు పిలిచి " చూడు పద్మా, ప్రభువు నన్ను పిలుస్తున్నారు. నా దగ్గర నీకివ్వడానికేమి లేదు. నా నుండి నీకిద్దరు బిడ్డలను రెండు బైబీళ్ళను మాత్రమే వదలివెళ్తున్నాను. నీవు సేవనే మాత్రము నిర్లక్షము చేయవద్దు. దానిని సంపూర్ణంగా చెయ్యి 3 రోజుల తర్వాత దేవుడు సూటిగా సవాలు చేస్తూ మాట్లాడారు. ఆయన మరణానికి దుఃఖిస్తూ నిరాశతో గడుపుతావా, నా కొరకు పని చేస్తావా? ప్రభూ, నేను నీ సేవ చేయడానికే నిర్ణయించుకున్నాను. నేను వెనుతిరిగేది లేదు. నీ సిలువ నా ముందు నిత్యము నా ముందు నిలువగా ప్రపంచాన్ని నెట్టివేసి నీతోనే నా నడక సాగిస్తాను. నీ సేవార్ధము ఎట్టి శ్రమలనైనా భరించుటకు సంసిద్ధమేనండి అని వినయంగా తెల్పాను. గతంలో నా భర్తకు స్థానిక భాష తెలియలేనందున ఆయన ప్రసంగాలను తర్జుమా చేసేదాన్ని గానీ దేవునితో నిబంధన చేసికున్నాను. ప్రభువా నేను నీ సేవ చేయుటకు ఆశిస్తున్నాను. నాకు మొదటి ప్రసంగంలోనె 1000 ఆత్మలు సంపాదించాలి అని అడిగాను. ఆ తర్వాత వేదిక నెక్కి ప్రసంగించాను. నాకు ఆశ్చర్యంతో ఆనందంతో ఏడ్పు వచ్చేసింది. క్రీస్తు నా రక్షకుడు నేనడిగినట్లే అద్భుతంగా పరిశు ద్ధాత్మ అభిషేకాన్నిచ్చారు. ప్రసంగాన్ని ప్రపధమంగా చేయగా 1000 మంది పైగా క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నేను మరింత సన్నిహితమైన ప్రేమ విశ్వాసములో ఆయన సేవ చేయుటకు సిద్దపడ్డాను. ఒక నెలలో కనీసం రెండు ఉజ్జీవసభలను నిర్వహించాము. నా సేవలో పసిపిల్లల ఆశ్రమము, బైబీలు కాలేజీ లిటరేచరు మినిస్ట్రీ, విధవలకు వృద్ధులకు ఆశ్రమాన్ని నడిపించుటకు బాధ్యత తీసికున్నాను.

**భర్త నేర్పిన పాఠాలు :-**

నా భర్త విలువైన జీవిత పాఠాలు నేర్పారు. కష్టించి పనిచేయాలన్నారు. ఏదీ ఆరంభించి వదలిపెట్టరాదన్నారు. డబ్బుతో నమ్మకంగా వ్యర్తించేవాడు. ఆయన మీద

ఏది ఆస్తి, ఇల్లు ఏదీలేదు. మా సేవలో ఫలితాలు ఇండియాలోగానీ, విదేశాల్లో గానీ జనాల సంఖ్యపై ఆధారపడింది. అమెరికాలో డబ్బుంటే, ఎలక్ట్రానిక్ వస్తువులుంటాయి. జపాన్‌లో మంచి భోజనము, చైనాలో మంచి ప్రార్ధనా జీవితము కొరియాలో లభిస్తాయి. ఆత్మల రక్షణ కావాలంటే ఖచ్చితంగా ఇండియాయే సిద్ధంగా ఉంది. ప్రపంచంలో జనాభాలో రెండవ స్థానం మన దేశమే. పట్టణాల్లో సేవకు పరిమితమై కష్టించగల్గితే పల్లెటూరి ప్రజలకేమి? నా దృక్పథమంతా పల్లెటూరి ప్రజల సేవ చేయాలని ఆశిస్తున్నాము. నేను పట్టణంలో నివసిస్తూ పల్లె ప్రజల్ని చేరుకుంటున్నాను.

**స్త్రీగా నా సేవా ఫలితాలు :-**

ప్రపంచంలో దేవుని శక్తి గల ప్రేమ తర్వాత గణనీయమైనది తల్లి అమూల్య ప్రేమ. దేవుని హృదయం తల్లిలోనె అమర్చారు. మనమట్టి ప్రేమను యితరులపట్ల చూపించగల్గుచున్నామా? మత్తు పదార్ధాలు, ఎయిడ్స్ రోగులు హంతకులు వీరందరికి తల్లి ప్రేమ చాల అవసరము. విమర్శించి, బాధించేది తల్లి ప్రేమ కాదుగానీ అప్యాయత చూపి ఆదరిస్తుంది. మరొక్క విషయము. నీ చుట్టూ గమనిస్తే స్త్రీ మాత్రమే ప్రపంచంలో వస్తువులను అమ్ముటలో ఎడ్వర్‌టైజ్‌మెంట్లు, అనగా ప్రకటన్లను చేయుటకు ఫోజులిస్తుంది. సేవలు చేస్తుంది. యిక పరిశుద్ధంగా జీవించే స్త్రీలు క్రీస్తు కొరకెందుకు ప్రయాసడలేదు?

**యిండియా పట్ల నా ఆశయము మరియు దర్శనము :-**

నా జీవితంలో ప్రపంచమంతా ఒక్కసారయినా సువార్తను వినాలి. నా ఒక్క దానితో యిది సాధ్యంకాదు. మన అందరికీ యిది సవాలుగా నిలుస్తుంది. స్త్రీలకు ప్రత్యేకంగా చాల వింత విస్ఫోటు శక్తులు దాగి వుంటాయి. ఎస్తెరు చరిత్ర చదివితే వారి దేశ చరిత్ర ఏ ప్రార్ధన త్యాగం ద్వారా ప్రభావితం చేసింది. యిదే రీతిగా నీవు ఇండియాలో ప్రభువు కొరకు సమర్ధవంతంగా సేవ చేయగలవు. దేవుడు పక్షపాతికాడు. నీవు సిద్ధంగా వుంటే ఆయన సంసిద్ధంగా ఉన్నారు. నీకు దర్శనమంటే సమస్తము సమకూడి జరుగుటకు దేవుడెన్నడూ సంసిద్ధంగా నిలుస్తారు. ప్రభువు ఎల్లవేళలా మననుండి కోరేది ఒక్కటే తిరిగి ప్రశ్నంచని అచంచల విశ్వాసము, విధేయత దేవుని చిత్తాన్ని సంపూర్తిగా నెరవేర్చినపుడు ఆయన మనల్ని సర్వసమృద్ధిగల ఆనందంతో శాంతితో నింపుతారు. ప్రతి వ్యక్తికి ఆయనచిత్తంలో ప్రత్యేక పని చేయుటకు ప్రత్యేక పిలుపు వుంటుంది. ప్రేత్యక మిషనరీ సేవ వుంటుంది. ప్రత్యేక స్దలము సేవ కొరకు

సిద్ధపర్చ దేవుడే నడిపిస్తారు. దేవుని చిత్తంలో దేవుడు చేయమన్న పనిని మనము చేయకపోతే, మన సమయాన్ని వ్యర్ధపరుస్తాము మనకు నిర్దేశింపబడిన బహుమానాన్ని జారవిడుకోగలము.

మా ఫోను 91-44-26180109
26182995 email : osis@md3.vsnl.net.in

అందరము భూదిగంతసాక్షులముగా దేవుని సేవిద్దాం. ప్రభుని మంచి శిష్యులుగా విశ్వాసంతో సాగిపోదాము.

# సిలువ దర్శనము శ్రమలు భరించే సహనాన్ని నాకు నేర్పించింది

**ఆస్గర్ ఆలి, ఉత్తరప్రదేశ్**



మత్తయి 5:4 దుఃఖ పడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు.

ప్రభువు కృప అందరితోనుండుగాక

**పరిచయము :-**

నా బాల్యమంత ఉత్తరప్రదేశ్‌లో ఆలిజాన్ నాన్నగారి ప్రేమలో ముస్లిము పద్ధతిలో పెరిగాను. మేము ముగ్గురము అన్నదమ్ములుగా నుండగా నేను రెండవ కుమారుడనైనా విద్యను మద్రాస్ చదివాను. 10వ తరగతి పూర్తి చేసి ఒక ఫ్యాక్టరీలో ఉద్యోగిగా చేరాను. ఆ రోజుల్లో శాంతి కరువై నిద్రలేని రాత్రుల వల్ల చాల చింతించేవాడిని. నా జీవితము ప్రశాంతత లేక నిజమైన శాంతికై నా జీవనం ముళ్ళ దారిలో గతుకులరోడ్డుపై ప్రయాణము వలె భారంతో సాగేది. అద్భుతంగా ప్రభువును ఆశ్రయించి నూతన జీవితంలో రక్షణ సాక్షాన్ని ఎందరికో తెల్పాను. జెర్సీథామస్ అనే స్నేహితునితో నా అనుభవ సాక్షం శక్తి టయిమ్స్ ద్వారా అనేకులు నా సాక్షం తెలిసికోగల్గారు.

"నేను ఉద్యోగము ఫ్యాక్టరీలో చేయుట ఆరంభించిన రోజుల్లో జోసఫ్ అనే క్రైస్తవ స్నేహితునితో పరిచయ మేర్పడింది. నిజమైన దేవుడు క్రీస్తేననియు ఆయనే

నిజమైన నెమ్మదినిస్తారని తెల్పాడు. అసలా దేవుడెవరని ప్రశ్నించాను. ఆయనే యేసు, బైబీలు వాక్యాధారంగా జీవించినచో శాంతి కల్గుతుంది అని తెల్పాడు. యేసు ఒక ప్రవక్తగా మహమద్దీయులంతా నమ్ముతాము. దేవుడ అల్లానే సేవిస్తానని తెల్పాను. నాతో ఏమీ వాగ్వాదము పెట్టుకొనలేదుగాని ఎంతో ఆప్యాయతతో నా కొరకు యేసు నామంతో నా గూర్చి విజ్ఞాపన ప్రార్ధన చేసారు.

నా కోసం ప్రార్ధించినపుడు చాల ఆసక్తితో విన్నాను. ఆ ప్రార్ధనా ఫలితంగా గతంలో లేని అసహనము నిద్రలేమి భారం సంపూర్ణముగా తొలిగిపోయింది. చక్కని నిద్ర పట్టింది. నా అనుభవాన్ని ఎంతో ఆనందంగా నా స్నేహితునితో చెప్పి కృతజ్ఞత తెలియజేసాను. అంతేకాదు ఆయన ప్రార్ధించిన రీతిని ప్రశంసిస్తూ నాకు నేర్పించగల్గితే సరిగ్గా ప్రార్ధించి నెమ్మది పొందాలని ఆశించాను. నాకు వెంటనే క్రొత్త నిబంధన గ్రంధాన్ని యిచ్చి ప్రార్ధించుట దేవునితో ముఖముఖిగా సంభాషించుటయేనని ధైర్యం తెల్పాడు. పరలోక ప్రార్ధనను కూడా నేర్పించాడు. నిజమే యేసే సమాధానకర్త, డబ్బు కేవలము పడుకొనగల ధన్యతనిస్తుంది గాని సరియైన నిద్రనిచ్చేది దేవుడే. నేను పొందిన నూతన నిబంధనను చదువుటకారంభించింది. సరిగ్గా ముత్తయి 5వ అధ్యాయంతో కొండమిద ప్రసంగమును సందేశాన్ని బట్టి చాల ఆనందించాను. దు:ఖపడువారు ధన్యులు వారికి ఓదార్పులభిస్తుందన్న సత్యాన్ని చాల యిష్టపడ్డాను. దేవునికి నేను కూడా కావాలని గ్రహించాను.

దేవునికి నేను కూడా కావాలని గ్రహించాను. యీ రీతిగా క్రొత్తగా నిబంధన చదువుట కారంభించాను. యెహాను 3:16 అధ్యాయములో లోకంను 30లో ప్రేమించే దేవుడు తన ప్రియకుమారుడు ఈ లోకానికి పంపారని తెలిసికొని అవాక్కయ్యాను. ఈ కుమారుడెవని నా స్నేహితుని ప్రశ్నించాను ఆయే యేసు చెప్పారు. దేవునికి భార్య లేకుండా కుమారుడెట్లు వస్తారని అడిగాను. మంచి విశ్వాసిగా దైవ సేవలో నున్న మద్రాసు నివాసి విఠల్ దాస్‌గారికి పచిచయం చేసారు. నేను దూర ప్రయాణం చేసి విఠల్ గారిని దర్శించాను. ఆయనకు మహద్దీయ గ్రంధమైన ఖురాను, బైబీలు పట్ల మంచి పరిజ్ఞానము గల వివేకముందని గ్రహించాను. ఖురాన్‌లో సురా (Surah 21:91) లో We breathed into her from own spirit, and we made her and her son a sign for all people మన ఆత్మను ఆమెపై ఊదగా ఆమె కుమారుడు అందరికీ గుర్తుగా నిలిచాడని వ్రాసి వుంది. అదే భావముగల బైబీలులో

భాగము లూకా 1:33లో వివరించగా పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును.సరోవన్నతుని శక్తి నన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడున బడును.

క్రీస్తు శారీరకంగా జన్మించిన వాడు కాదు. పరిశుద్ధాత్మ వలననే పొందగా మహమ్మదీయుల నమ్మకాలు విభిన్నంగా ఉన్నాయి. నేను మద్రాసులో మహమద్దీయులకు ప్రత్యేకించబడిన స్కూల్లో ఇసా అనగా రక్షకుడు. అందువలన క్రీస్తును నా స్వంత రక్షకునిగా స్వీకరించుటలో ఎక్కువ శ్రమ తీసికోలేదు. రక్షనాను భవం తర్వాత నా సాక్షం తెల్పుటకు సిద్ధపర్చును. మా సోదరులు చాల కోపముతో నాపై విరుచుపడ్డారు. మ మత గురువును మౌలానాను చేరారు. నన్ను బలవంతంగా ముస్లిమ్ మతాన్ని స్వీకరించి క్రీస్తును వదలాలని చెప్పగ, నేనెందుకు వదలిపెట్టాలి? ఆయన నాకు శాంతినిచ్చారు. మంచి నిద్రనిచ్చారు. చాల చెడ్డ మాటలు ప్రయెగించి నన్ను నిందించి వెళ్ళాడు. నేను చాల మౌనం వహించాను. నాలో ఒక మెల్లని స్వరం నాకు ప్రబోధచేసింది. నీవా ప్రాంతం నుండి మౌనంగా నిష్కముచెసెయ్" నా సోదరుడు ఆగ్రహంతో ఉగ్రుడై నన్ను యిల్లు వదలిబయటకు వెళ్ళిపోమ్మని తెల్పాడు. నేను నమ్మిన క్రీస్తును గూర్చి మరింత ఎక్కువగా తెలిసికొన గోరి బైబీలు జ్ఞానం పెంపొందిచుటకై బైబీలు వేదాంత విద్య ధియోలజికల్ కోర్సులో చేరాను. లక్నోలో బైబీలు కాలేజీలో క్రీస్తు ప్రేమను గూర్చి జ్ఞానాన్ని పొందాను. నా ప్రభుని కోసము నా కుటుంబాన్ని, స్వకీయులందరినీ దేవుని ఆదేశానుసారంగా వదులుకున్నాను. అయిననూ క్రీస్తు ప్రభుని అనుచరులు, నన్ను ఆదరించి ప్రేమించేవారు. సాధారణంగా ముస్లిమ్ క్రైస్తవులకు త్రిత్వ దేవుని నమ్ముటకు కష్టతరంగా తోచేది. రక్షణ పొందిన 5 సంవత్సరాల తర్వాత క్రీస్తును వదలి తిరిగి ముస్లిం మతంలోకి మారాలనిపించింది. రెండు మతాలలో నాకిష్టమైన ఆచారాలున్నాయని భ్రమపడ్డాను. దానికై ఉపపసించి ప్రార్థించసాగాను. వాక్యం తిరిగి నన్ను బలపర్చింది. కీర్తనలు 110:1లో వాక్యం నాకు ప్రోత్సాహాన్నిచ్చింది. "నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడిపాదమున కూర్చుండుము" దావీదు భావాలు నాకు ప్రేరణ కల్గించాయి. యిదే వాక్యము ఆశ్చర్యము. ముత్తయి 22:43:44

కీర్తనలు 110:1లో వుండుట – నీ శత్రువులను నా పాదపీఠము క్రింద నుంచువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను. యేసు తన

భావాలు స్పష్టీకరించిన విధమున బోధపడింది.

"మన దేవుడైన యెహోవా అద్వితీయుడు యెహోవా" ద్వితిమో 6:4

ఐక్యత గూర్చిన భావాలు నన్ను ఆత్మీయంగా దృఢపర్చాయి. అన్ని సంశయాలు తొలగిపోయాయి. వాక్యం నాకు బాగా అర్ధమయింది. త్రిత్వాన్ని గూర్చి నాతోటి స్నేహితుడు నేను చదివిన బైబీలు కాలేజిలో కేరళా ప్రాంతంలో నన్ను చాల నిందించసాగాడు. నేను క్రీస్తులోనికి నమ్ముటలో నాలో స్వార్ధమున్నదనియు, డబ్బు సంపాదన భార్యను పొందుటకేనని నన్ను భాధించాడు. నా గూర్చి బైబీలు కాలేజీలో పనిచేస్తున్న వ్యక్తితో కథలు అల్లి అల్లరి చేసారు. నేను వారితో జీవించలేనని తలంచి ఆ స్థలము వదలిపెట్టేసాను. ప్రభువైన క్రీస్తు సిలువ దృశ్యము నాకు కలలో కన్పించింది. ఆయన సిలువలో నుండగా ఎందరో దూషించారు. అపహసించారు. అవమానించారు. చెడ్డమాటలుపలికారు. బాధలో నుండి అన్నీ సహించరు. ఆయన సూటిగా నాతో మాట్లాడారు.

" ఆస్గార్, నేను నీ కొరకే యీ బాధలన్నీ భరించాను. నా కొరకీ బాధను భరించలేవా? యీ అనుభవం నా హృదయాన్ని గుచ్చుకుని జీవితాంతం నన్ను వెన్నంటి వుండేది. నేను చాల ఏడ్చాను. నేను ఆ స్థలము వదలి మరోక బైబీలు కాలేజీలో చేరాను. క్రీస్తే మన ఆత్మల ప్రియుడు. ఆయనే త్రిత్వమైన ప్రభువు. మననము సరియైన జ్ఞానవంతులము పరిపూర్ణులము కానప్పటికినీ, వేదాంత పరంగా అజ్ఞానులమైనను, ఆయన ప్రత్యక్షత మనలను సర్వసత్యంలోనికి నడిపిస్తుంది. నాకొక స్నేహితుడు శ్రీనివాస్ అనే విశ్వాసి చెప్పిన మాట నచ్చింది. "క్రీస్తు మన ఉత్తమ ఉపాధ్యాఉడు. మన సందేహాలన్నీ తీర్చువాడు ఆయనే. నేను చదివిన వాక్యము నన్ను ఆత్మీయులను బలపర్చి స్థిరపర్చింది.

యెహాను 17:5 "తండ్రీ, లోకము పుట్టక మునుపు నీయొద్ద నాకు ఏ మహిమ యుండినో ఆమహిమతో నన్ను ఇపుడు నీ యొద్ద మహిమ పర్చుము" జాగ్రత్త పునాదికి ముందుగా నున్న క్రీస్తు తండ్రితో నున్నవాడై, మహిమాన్వితుడైన త్రిత్వ దేవుడు స్పష్టంగా నమ్మాను.

ముత్తయి 18:20 "ఇద్దరు ముగ్గురు నానామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యనుండునని చెప్పెను".

క్రీస్తు సర్వజ్ఞుడు. అందరికీ ప్రభువు నాకీ సత్యాన్ని బయలుపర్చిన శ్రీనివాస్ పట్ల కృతజ్ఞత కల్గియున్నాను. ఆయనే నాకు జగత్ సత్య గురు శ్రీ యేసే మన గొప్ప ఉత్తమ గురువని బొధించాడు.నా జీవితంలో నా క్రీస్తును నమ్మిన అనుభవాన్ని నా మతస్థులైన ముస్లిం ప్రజలకెట్లు సాక్షమిస్తున్నానో తెలిసికోవాలని చాలమంది నన్ను చాల ప్రశ్నలు వేసేవారు.

నేను ముస్లిం ప్రజలకు క్రీస్తే నిజరక్షకుడని చెప్పగానే కొందరునన్ను కొట్టి బొధించారు. చెప్పుకోదగిన ప్రతి స్పందన పొందలేదు. నాకు చాల దు:ఖం నిరాశ కల్పించేది. నాకు మరొక పర్యాయము క్రీస్తు దర్శనములో కల్పించి కేవలు ముస్లీము ప్రజలు ప్రాధాన్యతగల గ్రామును దర్శించాలని బొధించారు. నాతోటి విశ్వాసులతో కలసి వెళ్ళమని హెచ్చరించారు. ప్రభువు ఆజ్ఞను పాటించి వెళ్ళాను. ఆయన ఆజ్ఞ ప్రకారము రాత్రంతా శ్రమపడినను చేపలు పట్టలేని పేతురు ప్రభువు మాట పాటించి లోతునకు వలలు వేయగా విస్తారమైన చేపలు పొందిన రీతిగా నా సేవా ఫలితంగా అనేక ముస్లిం ప్రజలు ఆసక్తితో వాక్యం విన్నారు. నా స్నేహితుడు అనిల్‌లో కలసి వెళ్ళమని ప్రభువు చెప్పిన మాట పాటించగా సత్ఫలితాలు కల్గాయి గనుక ప్రతి విషయంతో దేవుని సంప్రదించి సేవ ఆరంభించేవాడిని. అనుకోని రీతిగా రేడియాలో గాస్పెల్ ఫర్ ఆసియా ప్రోగ్రాములో నేను ప్రసంగించే అవకాశం లభించింది. అనేకులు బోధకు లోబడి జవాబునిచ్చారు. నేను కేవలము ఉపావాసముండి భారంతో ప్రార్థించి సేవచేసినపుడే మంచి జవాబు లభించేది. నాలో నిరుత్సాహం కల్గేది. దేవుని ఆదేశానుసారంగా సేవచేయగల్గినపుడే గణనీయమైన మారు మనస్సు అనుభవాలు ఆత్మల సంపాదన లభించేది. ఉర్దూ రేడియో ప్రోగ్రాము ద్వారా మంచి ఫలితాల్ని చూడగల్గాను. నా స్వకీయులకు సాక్షమిచ్చుటకు నా రక్షణాను భవం తర్వాత రెండు సంవత్సరాల తర్వాత సంబంధము కల్గించుకోగల్గాను. అప్పటికే నా సోదరుని క్రైస్తవ స్నేహితుని ద్వారా క్రీస్తుతో పరిచయం కల్గుట నన్ను ఆనందపర్చింది. దీనివల్ల నాపట్ల కఠినముగా వ్యవహరించు కాస్త ప్రేమలో నుండుట నాకు నెమ్మదినిచ్చింది. ఆ తర్వాత నేను ముస్లిము మతం నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసినే వివామము చేసికోగల్గాను. నా వాళ్ళెవరూ మా క్రైస్తవ వివాహాన్ని సమ్మతించనందున రాలేదు. నేను వారి దగ్గరకు వెళ్ళగా మమ్ములను గౌరముగా ఆహ్వానించి ప్రేమగా పలుకరించారు. మేము చాల సంతోషించి దేవుని స్తుతించాము. అబ్రహాము ముస్లిములకు క్రైస్తవులకు తండ్రిగా

నున్నారు. ఇబ్రహీమ్ అనే పేరు మాకు వ్యవహించుటలో ఆయన ఆశయాలన్నీ నేను మరి సన్నిహితంగా నేర్చుకోగల్గాను. మంచి స్నేహితునిగా దేవునిలో మెలిగాడు. నేను చేయబోవు కార్యములను నా స్నేహితుడైన అబ్రహాముకు దాచెదనా? అన్నారు. ముఖాముఖిగా స్నేహితునితో మాట్లాడిన రీతిగా మాట్లాడగలడని అబ్రహాము అనుభవం ద్వారా తెలిసికొని నేను ప్రార్ధనలో మరింత సన్నిహితునిగా దేవుని చిత్తము ద్వారా నమ్మికమైన సాక్షి జీవితము జీవించి ధన్యుడనయ్యాను. క్రీస్తే సర్వశక్తిమంతుడైన సజీవ రక్షకుడు. అబ్రహాము దేవుని నెమ్మది అది నీతిగా ఎంచబడెను. నమ్మట విశ్వాసికి అవసరము .

యాకోబు 4:4

ఈ లోక స్నేహము దేవునిలో వైరము లోకానికి నాకు మధ్య సిలువ వుందని నమ్మాను. ముస్లిం మతంలో నుండి క్రీస్తును నమ్మనందున ఎన్నో అవమానాలు నిందలు విమర్శలు దూషణలు, స్వకీయుల్లో ద్వేషించబడిన అనుభవాలన్నీ క్రీస్తు సిలువ దర్శనము ద్వారా నాకు ధైర్యముతో ఓర్పుతో సహనం నేర్పించి క్రీస్తు స్వారూప్యములో రూపొందాలనే తపన పెంచాయి. ఆయనిచ్చే ప్రేమ అపురాపమైనది. శాశ్వత కృప క్షేమాలు నా వెంట వస్తూ చిరకాలము యెహోవా మందిరములో జీవించగలలనే నిరీక్షణ పెంచాయి. ప్రియనేస్తమా, నీకా నిరీక్షణ ఆశ్రయించు ఆయన రాజ్యాన్ని వెదకినచో నీకు కోరినవన్నీ లభిస్తాయి నమ్ము. అట్టె ధన్యత నీకు లభించుగాక ఆమెన్.

## ప్రార్ధన పరిస్థితులను మార్చునని నేను నమ్మిన క్రీస్తు ద్వారా కనుగోన్నాను.

**సి. ఉమాశంకర్. ఐ.ఎ.ఎస్, తమిళనాడు.**



"పరిశుద్ధ దేవుని గూర్చిన తెలివియే వివేచనకు ఆధారము". సామెతలు 9:10

క్రీస్తుకే సదా ఘనత కల్గుగాక. నా పేరు ఉమా శంకర్. ఆగస్టు 2012 26వ తేదీ ఇ-మెయిల్ ద్వారా నా సాక్షాన్ని నా సన్నిహితులతో పంచుకున్నాను. ఆ వివరాలు మీకు తెలియ జేయు భాగ్యము ప్రభువిచ్చారు. వందనాలు. నా జీవితంలో జరిగిన ఆసక్తికరమైన సంఘటనలను మీకు తెలుపాలని ఆశిస్తున్నాను.

నేను ఉద్యోగ రిత్యా చాల శ్రమలు శోధనలు ఎదుర్కొన్నాను. నేడు నేను నా కుటుంబము చాల ఆనందంగా జీవిస్తున్నాము. గతంలో కోల్పోయిన కారును నేను పొందుటకు గవర్నమెంటువారు అనుమతించనప్పుడు, నా సోదరుడు 24వ తేది ఆగష్టు 2010లో నాకు లగ్జరీ కారు (Mitsulashicdia) బహుకరించి గత వైభవాన్ని నిలుపుట దేవుని కృపగా భావిస్తున్నాను.

నేడు నేను సంపూర్ణ సమర్ధత శక్తిని దేవుని నుండి పొందగల్గుచున్నాను. ఉద్యోగముల యందు నేను కొన్ని ఒత్తిడులకు గురైనందులన చాల నిరాశతో కృంగిపోయాను. 4 సంవత్సరాలు వి.ఎ.ఎస్ ఆఫీసరుగా పని చేసాను. నన్ను పదవి నుండి బదిలీ చేసి బాధకు గురి చేసారు. 3వ తేది 2008లో నా బదిలీ జరిగిన 5 రోజులలో అన్నానగర్ పెంతుకొస్తు చర్చివారి నుండి (Assembly of God church) నాకోక సందేశము లభించింది. ఆ వారం సందేశపమేమనగా నీవు కోల్పోయిన పదవిని తిరిగి నీవు పొందగలము. సమస్తము కోల్పోయి ప్రవాహములో కొట్టుకొని పోయే వ్యక్తికి చిన్న కొమ్మ దొరికినట్లుగా భావించాను. నేను వాస్తవానికి చాల దు:ఖంతో ఏడ్చుట తప్ప ఏమీ చేయలేని నిస్సహయస్థితి ఎదుర్కున్నాను. నా పనిలో అవ్యస్థంగా ముగించనున్న పనులెన్నో వున్నాయి. ఆ రోజు ప్రార్ధనా మందిరములో నిర్వహించిన దైవసందేశము కనీసము ఒక గంట ఆడయో మెసేజిని పూర్తిగా విన్నాను. నిజమైన సంతోషమేమని అడిగారు. దానికి సరిగ్గా జవాబు చెప్పాలంటే ఆనందమనేది సరియైన సంతృప్తిని వెదుకుట, పొందుట. ఎమున్నా లేకున్నానూ నెమ్మది కల్గియుండుంటయే.

నేను నాలో నేను సంతృప్తిని శాంతిని అనుభవిస్తూ, నాతోటివారితో, ముఖ్యంగా దేవునితో సంతోషములో వ్యవహరించు ధన్యత కల్గియున్నాను. భారత దేశంలో అందరూ ఐక్యత కల్గి ఉండాలన్న భావనకు మీ సందేశమున్నదా? అని అడిగారు. బైబీలు సమస్త సంశయాలకు సరియైన జవాబునిస్తుందని నా ధృఢనమ్మిక. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలి. దేవుని పూర్ణ హృదయంతో పూర్ణ ఆత్మతో సేవించాలన్న ఆజ్ఞను అనుసరించుట. ప్రతి క్రీస్తు భక్తుని కర్తవ్యము. ప్రతి వ్యక్తి యీ సూక్తులను పాటిస్తే నిజమైన ఐక్యత, శాంతి లభించి ప్రతి వ్యక్తి తమ గృహాల్లో సమాజంలో ఆనందంతో జీవిస్తూ సమాజ ఐక్యతకై తమవంతు ప్రేమ చేపగలరు. గతంలో పూజలు చేయుట, పుణ్యక్షేత్రాలు దర్శించుటలో నాకాలం గడిపేదాన్ని నాలో శూన్యమైన అసహన భావాల్ని ఏ దేవుడూ తొలగించలేదు. క్రీస్తు నా జీవితంలోకి ప్రవేశించిన తర్వాత నా పాప జీవితాన్ని వదులుకోగల్గాను. పరమానందం, శాంతి, నెమ్మది నా జీవితంలోకి ప్రవేశించిన అనుబవం క్రీస్తులో రక్షణానుభవమని నమ్మాను. ప్రార్ధన వాక్యము సహవాసము, సంఘము దర్శించు అనుభవాలు నా జీవితంలో

భాగముగా నిలచాయి. నా జీవితాశము క్రీస్తు యేసులో అతి సన్నిహితంగా జీవించుటకై నా విలువైన సమయాన్ని వెచ్చించాలి, ప్రార్ధన ద్వారా నా మనస్సులో భావాలన్నీ స్నేహితునివలె యేసులో ముచ్చటించుట ద్వారా నా ఆత్మ తేజరిల్లుటయు, ఏ సమయమైనా ప్రార్థించవచ్చునని తెలిసికొని ఆచరిస్తూ ఆయనకే సాక్షిగా జీవిస్తూ ధన్యురాలినయ్యాను. హల్లెలూయా.

# ఎన్నిక లేని నన్ను గొప్ప జనానికి మూల పురుషునిగా నిలిపిన క్రీస్తు కీర్తనీయుడు

**రామన్‌కుట్టీ / పౌలు**

యెషయా 60:1



"వెలుగు వచ్చియున్నది". ప్రభువు ఘనమైన నామమునకు సదాఘనత, మహిమ చెందునుగాక.

నా పేరు రామన్ కుట్టీ. హిందూ కుటుంబములో యాజక ధర్మము నిర్వహించు వారి మధ్య పెరిగాను. త్రిన్నూరు జిల్లా. ఎన్‌గట్టియార్ అనే కుగ్రామములో పేదతల్లి దండ్రుల వద్ద 3వ తరగతి వరకు విద్యను పొందాను. మా తాతగారి వలె పూజారిగా నన్ను చేయదలంచారు. పెద్ద చదువు చదవానలే ఆశ కల్గియున్ననూ, బ్రతుకు దెరువునకై పనులు చేయుట కారంభించాను. ఇండియాలోనే దక్షిణ భాగము చివరిగా నున్న సింహళము (Ceylon) లో ఉద్యోగము చేయుట కనేకులు వలస వెళ్ళు వారిలో చేరాను.సిలోన్‌లో గొప్ప డాక్టరుగారు క్రైస్తవ మతస్తుడిగా పేరు పొందిన ధనికుడు గనుక అనేకులకు ఉద్యోగాలిచ్చేవారు. ఆయన గతంలో హిందువుగా నుండిననూ, సి.యం.ఎస్. మతశాఖలో క్రైస్తవుడయ్యారు. ఆయన రామన్ కుట్టీ పేరులోనున్న నన్ను చేరదీసి స్వంత బిడ్డగా ప్రేమించ తన యింటిలోనె నివసించే యోగ్యతనిచ్చి క్రీస్తు గూర్చి వివరించేవారు.

ఆ డాక్టరు పేరు అప్రప్పగారు. నాకు క్రైస్తవ మతం గూర్చి తెలిసికొనుటకు యిష్టత కల్గినను, అతని భార్య బలవంతంగా నేర్పుట వల్ల క్రీస్తు గూర్చి తెలిసికొన వలసి వచ్చింది. వారి వద్ద నున్న బైబీలును నాకిచ్చారు. వారు చూపే అపారమైన అప్యాయత క్రీస్తు ప్రేమను నన్ను తాకింది. తెలియని రీతిగా ఆ ప్రేమకు నేను

బందీనయ్యాను. రహస్యముగా క్రీస్తును ప్రేమించసాగాను. డాక్టరు దంపతులు నా యిష్టాన్ని మరెక్కువగా ప్రోత్సహించేవారు. సరిగ్గా 18వ సంవత్సరంలో క్రీస్తు నాకు దర్శనమిచ్చారు. హృదయములో క్రీస్తునే ద్యానించేవారు. మరలా 26వ సంవత్సరముల వయస్సులో ప్రభువు మరోకసారి దర్శనమిచ్చారు. సూటిగా నాతో మాట్లాడారు. " నేను రారాజుగా భూలోకానికి వచ్చినపుడు నీవు నన్ను అంగీకరించుటకు సిగ్గుపడినచో నేను నిన్ను స్వీకరించుటకు సిగ్గుపడతానిని తెలిసికొ యీ మాటలు నాకు నిజమైనగ్రహింపును పశ్చాత్తాపాన్ని కల్గించగా క్రీస్తును బహిరంగంగా ఒప్పుకోగల్గాను. విశ్వాసంతో క్రీస్తును వెంబడించుట కారంభించాను. డాక్టరు అప్రప్ప దంపతులు నాలోని మారు మనస్సు అనుభవాన్ని గమనించి చాల ఆనందించారు.

సి.ఎమ్.ఎస్ చర్చి వారి ఆధ్వర్యములో బాప్తీస్మము ద్వారా పౌల్ నా పేరు మార్చుకున్నాను. జీవిత పోషణకై శ్రీలంక చేరిన మొదటి రోజుల్లో చాల ఆనందంగా గడపగల్గాను. క్రీస్తు కొరకు సాక్షిగా నుండుటలో పరమానంద భరితుడనాయ్యను. నేను క్రైస్తవడనయ్యాని నా తల్లి దండ్రులు తెలసికొని చింతించి తిరగి హిందూవుగా మారాలని కోరారు. నా స్వంత గ్రామానికి రైలు ప్రయాణం చేసి వెళ్ళాను. ఆలస్యమైనందున మార్గంలో ఒక క్రైస్తవుని యింట బసచేయువలసి వచ్చింది. క్రొత్త మార్గం ప్రయాణించవలసి వచ్చినందులన ఆ యింటి యజమాని నన్ను మొదటిగా స్వీకరించలేదు. నేను ఏ పరిస్థితులలో బస చేయవలసి వచ్చిందో వివరించాను. ఆ యిల్లు చేరగానే నాకు ప్రభుని స్వరం సూటిగా తెలియ పర్చినదేమనగా "పౌల్, ఈ రాత్రి యిదే యింటిలో నీవు బస చేయవలసి వున్నది". పరిశుద్ధాత్మ నడిపింపు నాపై స్థిరంగా నిలిచినందులన అదే యింట్లో చేరగ ఆ యింటి యజమాని నన్ను స్వీకరించుటకు యిష్టపడ్డాడు. ఆ రాత్రి గడిపిన తర్వాత ఉదయాన్నే నా స్వగ్రాము చేరాను. నేను క్రైస్తవుడిగా మారినందున నాకు సరియైన ఆహ్వానము ఆప్యాత లభించలేదు. నన్ను నా స్వంత తండ్రి తన కుటుంబ గౌరవాన్ని పోగొట్టునన్న భావంతో మూడు సార్లు నన్ను చంపాలని ప్రయత్నించాడు. వారికి వ్యతిరేఖంగా స్థానిక సాల్వేషన్ ఆర్మీ చర్చికి వెళ్లాను.

నా తండ్రి నా పట్ల ద్వేషభావంతో నా మరణాన్ని కోరినను నా పరలోకపు తండ్రి నన్ను అద్భుతంగా తప్పించి రక్షించారు. హల్లెలూయ. ఆ రాత్రి యిల్లు వదలి గతంలో మార్గమధ్యలో బసచేసిన క్రైస్తవుడైన కురువిళ్ళ అసాన్ గారికంటికి వెళ్ళి

కొంతకాలము గడిపి తిరిగి నన్ను క్రీస్తుకు పరిచయము చేసి ఆదరించిన డాక్టరు ఆస్రప్పగారి గృహము శ్రీలంకకు చేరాను. నేను వేదాంత విద్య చదవాలనే కోరికను డాక్టరుగారికి చెప్పాను. వారు చాల సంతోషంతో నన్ను పంపుటకు అంగీకరించారు. నా స్నేహితులంతా నన్ను (Palu padesy) పాలు పాదేసి అనేవారు. నా విద్యభ్యాసం తర్వాత నన్ను కొలంబొలో మళయాలం మిషన్‌లో సువార్తికునిగా నియమించారు. ఆ ప్రాంతంలో సనాతన క్రైస్తవ కుటుంబంలో ఒక స్త్రీని వివాహము చేసికున్నాను.

నా వివాహము బసచేసిన క్రైస్తవుని గృహంలో జరిగింది. కురివిళ్ళ ఆసానుగారు నన్ను ప్రేమించి ప్రోత్సహించి క్రీస్తు ప్రేమలో స్థిరపర్చారు. కురువిళ్ళగారి భార్య సేవపట్ల అధిక ఆసక్తిగా గల హృదయంలో నన్ను ప్రేమించి ప్రోత్సహించేవారు. నా భార్య ప్రోత్సాహము ప్రేమ కూడా చాల ఆనందాన్నిచ్చేది. మా కుటుంబ జీవితాన్ని ప్రేమించి 5 మంది బిడ్డలనిచ్చారు. స్థానిక చర్చి సేవలో తృప్తిలేక బిప్టిస్టు చర్చి పాస్టరు గారైన పి.వి. జాకెబ్ గారు నన్ను ప్రత్యేకరీతిగా సేవలో మెళకువలనిచ్చేవారు. వీరి సాహచర్యములో పరిశుద్ధాత్మ ఉనికి పరిచర్య గూర్చి మరింత వివరంగా తెలిసికోగల్గాను. ఆయన స్నేహంలో పెంతుకొస్తు పాస్టరుగారి పరిచర్యలో వారి ఉజ్జీవ మీటింగు ప్రభావశక్తి ద్వారా నీటి బాప్తిస్మము పొంది పరిశుద్ధాత్మ నిండైన అభిషేకాన్ని పొందుకున్నాను. ఆ శక్తి ప్రభావం వల్ల గొప్ప ఆత్మీయ వరాల ఉనికిని తెలిసికొగల్గాను. అది 1921వ సంవత్సరము ఆ రోజుల్లో ఆత్మశక్తి ప్రభావం అతి ప్రభావితం కాగల్గిన సమర్థతగలదైనదని తెలిసికోగల్గాము. ఆ దినాల్లో లోకాశవు నుండి విడుదల పొందాను. సజీవ యాగముగా నా జీవితాన్ని ప్రభువున కల్పించుకున్నాను.

సి.ఎమ్.ఎస్ చర్చిని జీతాన్ని వదలి తక్కువ ఆర్థిక వనరులతో క్రొత్త పరిశు ద్ధాత్మ పరిచర్యలు ఆరంభించాను. విశ్వాసముపై ఆధారపడి జీవించుట కిష్టత చూపాను. నేను నా పిల్లలు చాల యిబ్బందులను ఎదుర్కొన్నాము. ప్రధమంగా నెలకు 7 రూపాయిలు అద్దెగల స్థలములో జీవిస్తూ అదే గృహంలో మీటింగులు నిర్వహించేవారము. ఆ తర్వాత దేవుని దీవెనలో 40 రూపాయలు అద్దెగల యింటికి మారము. నా విశ్వాస జీవితము సవాళ్ళు గమనించిన యితర విశ్వాసుల ప్రేమ సహకారము వల్ల ఆత్మీయ కుటుంబము వర్థిల్లి అధిక సంఖ్యగా మారి అందరము ఆదాధించుటలో ఎంతో ఆనందించేవారము. ఆ తర్వాత 160 రూపాయలు అద్దె గల యింటిలో నివసించే యోగ్యత ప్రభువిచ్చారు. మేము నివసిస్తున్న యింటికి (Faith

House) విశ్వాసగృహమని పేరు పెట్టుకున్నాము. అదే సిలోను పెంతుకొస్తు పరిచర్యలో నేటికి అనేక ప్రాంతాలలో గొప్పరీతిగా ఆరాధనలు జరుగుట దేవుని కృపయే. యీ సంస్థ ప్రాథమిక ఆదర్శమేమనగా ప్రతి చిన్న అవసరములకు మనుష్యులపై గాని యితర మిషనరీ సంస్థలపై ఆధారపడక దేవునిపై ఆధారపడి తగ్గింపులో సామాన్య పేద జీవితాన్ని క్రీస్తు మహిమార్థమై జీవించాలి. లోతైన అంకిత భావంతో క్రీస్తును సేవించుట ఆదర్శంగా వుంచాలి. యీ సంస్థ 1924లో స్వచ్ఛందంగా ఆరంభమయింది. దేవుని చిత్తంపై పూర్తిగా ఆధారపడి జీవించాలి. ప్రభువలే ప్రార్థించుటకు, మీటింగులు నిర్వహించుటకు ఆయనే అద్భుతంగా నా జీవితాన్ని నిర్వహించేవారు.

ఆది అపోస్తులులంతా ఏ రీతిగా దేవుని ఆరాధించారో అదే నియమాలను పాటించేవారము. శ్రమలు భరించుట ఆకలి దప్పులు కల్గియుండుట ఇసేవా భారం కల్గి యుండట మాకు ధ్యేయంగా నుండేది. విశ్వాసము పై ఆధారపడి సాగిపోవు సహవాసములను ప్రభువే తోడుగా నుండి నడిపించేవారు. ఎన్నో విమర్శను ఆటంకాలను ఎదుర్కొనేవారము. త్రావన్‌కోర్ (Travancore), త్రిరుదేవంతపురము (Thiruvanthapuram) , క్వీలాన్ (Quilon) యీ ప్రాంతాలలో ఉజ్జీవసభల నేర్పాటు చేసాము. 1923లో మా సహవాస మందిరము తుత్తకుడి (Thoothukudy) లో ఆరంభించాము. 1963 వ సంవత్సరములో చిన్నాయిలో సిలోన్ పెంతుకొస్తు మిషన్‌గా రిజిస్టరు చేయబడింది. నేను ఆరంభించిన పేరులో నేటిక అనేక ప్రాంతాలలో నిర్వహించబడుట దేవుని ఉచిత దయగా దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను.

**ముగింపు :-**

పాల్‌గారి పరిచర్యలు ఘనంగా కొనసాగాయి. అధికమైన ప్రయాణాలు సేవ ఫలితంగా ఆరోగ్యము క్షీణించగా 1945 జూలై 4వ తేదీ ప్రభువు పిలుపునందుకొని ఆయనను చేరి ధన్యుడయ్యారు. ఆయన సేవను అతని కుమారుడైనా ఫ్రెడ్డీపాల్‌గారు తర్వాత ఎ.సి.ధామస్‌గారు నాయకులుగా నిర్వహించారు. 1984 సంవత్సరములో కేరళలోని కాక అనేక రాష్ట్రాలలో, విదేశాలలో ఎన్నో దర్శనాల ద్వారా యీ నియమనిబంధలను అనుసరిస్తూ గొప్ప విశ్వాసులు ఆరాధనలు జరిగిస్తున్నారు. పాస్టరు చాండేగారు అధిక కృషి ఫలితంగా గొప్ప విశ్వాసులు వచ్చారు. వీరు పవిత్రత, అవిరామకృషి, నిబంధనలను అనుసరించు రీతి ప్రశంసనీయాలు. రెండవ రాకడై అనుక భక్తులు తర్ఫీదు పొందుటకు ఆధారమయిన పాల్ రామన్ కుట్టీగారి సేవలు చరస్మరణీయములు

# ఉత్తమ గురువు క్రీస్తేనని తెలిసికొని వెంబడిస్తున్నాను.

**జగ్‌మోహన్ చాబ్రా, న్యూఢిల్లీ.**

యోహాను 10



నేను గొఱ్ఱెలకు మంచి కాపరినీ మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును. ప్రభువైన క్రీస్తు అందరికీ ప్రభువు. అయనకే సదా మహిమ కల్గుగాక. నాపేరు జగ్‌మోహన్. నా బాల్యమంత ఢిల్లీలో హిందువుగానే గడిపాను. చాల మంచి విద్యాభ్యాసం ముగించుకొని, చాల ప్రాంతాలు పర్యటించాను. మొదటిగా చార్టెడ్ అకౌంటెంట్‌గా 5 సంవత్సరాలుగా న్యూఢిల్లీలలో పనిచేసాను. ఆ తర్వాత ముంబాయికి బదిలీ చేసారు. మరొక్కసారి ఉద్యోగ రీత్యా సౌది ఆరేలబియాలో ఆర్థిక శాఖలో మేనేజరుగ మల్టీనేషనల్ బ్యాంకులో చేరాను. ఆ ప్రాంతంలోనే నాకొకక మంచి స్నేహితునితో పరిచయమయింది. అతని పేను జవహర్‌లాల్ సెధి. అతని భార్య ఢిల్లీ వాస్తవ్యరాలు. వారి పరిచయం వల్ల మరి కొందరు స్నేహితులు లభించారు.

అనుకోని పరిస్థితులలో హైదరాబాదునకు 160 కి.మి. దూరంలోనున్న ఒక వ్యక్తితో పరియం కల్గింది. అది ఢిల్లీ స్నేహితుల సహాయం వల్ల గురూజీ అని గౌరవించేవ్యక్తి మాకు హీరోగా వుండేవాడు. నా స్నేహితుడు జవహార్‌నకు ఏ గడ్డు సమస్యలు ఎదురైనను, ఆ సమస్యకు పరిష్కారం తెల్పేవాడు. ఆ తర్వాత 7 సంవత్సరాలుగా ఏదైనా క్లిష్టపరిస్థితి ఎదురయునపుడు దూర ప్రాంతంలో నున్న గురువును చేరుటకు మిమాన ప్రయాణం చేసి కలిసికోనేవాడిని. ఆయన ఉనికి దేవుడున్నాడనిపించేది. నా లోతైన భక్తి విశ్వాసములు అధికమగుటకు కారణమేమనగా కొన్ని సమస్యలకు సూటిగా పరిష్కారం తెల్పి విజయాన్ని పొందు ధన్యతనందించేవారు. ఒకసారి మా పెద్దన్నయ్య పెట్రోలియమ్ కంపెనీ, సౌదీ ఆరేబియాలో ఆరంభించాలన ఆశించాడు.

నావలె చార్టెడ్ అకౌంటెంట్‌గా విద్యావంతుడై మంచి ప్రతిభ కల్గినవాడే. సౌదీ ఆరేబియాలో ఉద్యోగిగా నుండాలంటే ముస్లిమ్ మతస్తులకు ప్రాధాన్యత ఎక్కువగా యిస్తారు. గనుక ఈ సమస్యలో నా అన్న పెట్రోలియం శాఖలో ప్రావీణ్యతనున్న

అవకాశం లేనందున నా గురుజీని ఆశ్రయించాను. ఆయన మా విన్నపాన్ని విని కళ్ళు మూసికొని ఒక దీర్ఘమైన ఊపిరి తీసికొని, కళ్ళు తెరచి ఆత్మీయ నిద్రలో తపస్సునుండి బయటకు వచ్చి యిచ్చిన సలహా ఏదనగా ఎవరిని సంప్రతించగల్గితే జవాబు లభిస్తుందో తెల్పాడు. వెళకువలను బట్టి నా అన్నకు ఉద్యోగము అసాధారణ పరిస్థితులలో లభించింది. దీనిని బట్టి ఆయన పట్లమరింత పూజ్య భావమేర్పడగా ఆకస్మాత్తుగా ఉద్యోగములో బిజీగానున్న సమయంలో నా గురువు యవ్వనంలోనె మరణించాడన్న వార్త నాకు చాల ఆశ్చర్యం దు:ఖంతో అవాక్కయ్యాను, 1988లో సంభవిచిన యీలోటు తీరని బాధగా తోచింది.

నా కాళ్ళ క్రింద భూమి బ్రద్దలయినంత బాధపడ్డాను. ఆ తర్వాత ఉద్యోగరిత్యా కెనాడా చేరాను. నా ఆరోగ్యము బాగా క్షీణించింది. 72సార్లు గుండె కొట్టుకొనుటకు బదులుగా 150సార్లు, రెట్టింపు కొట్టుకొనసాగింది. గుండె జబ్బు వచ్చి చనిపోతానేమోనన్న తీవ్ర భయము నన్ను వెన్నంటి బాధపర్చింది. డాక్టర్లు నా గుండె దడకై మందులిచ్చారుగానీ కారణము తెలుపలేకపోయారు. నేను స్వదేశంలో గడపాలని ఇండియా చేరాను. గొప్ప జ్యోతిష్కులను సంప్రతించగా ప్రధాన మంత్రితో చర్చించగల ప్రముఖునికై ఫోన్ ద్వారా సంప్రదించదలచాను. గ్రహాల దోషముల వల్లయీ రీతిగా జరుగుచున్నదని తెల్పారు. ఆయన చెప్పిన సలహా ఏదనగా హనుమంతుని దేవాలయంలో పూజలు చేయాలనియు, ఆ విగ్రహానికి బొట్టుపెట్టి నేయి వెండి ఆకులతో చందనంతో  పూజచేయాలని తెల్పాడు.  అసహాయ స్థితిలో నున్న నేను అతను చెప్పిన రీతిగా పూజలు చేయగా, అస్థలములో మరోక వ్యక్తి స్నేహితుడయ్యాడు. అతనిపేరు డాక్టరు జితేంద్ర అరోరా. ఆయన నాపట్ల నా ఆరోగ్యం పట్ల ప్రత్యే శ్రద్ధ వహించి, నేనెట్లున్నానోనని దయతో పరామర్శించి చివరకు ఏమార్పులేనందున, సైతాను శక్తి ప్రభావం ద్వారా గానీ భూత ప్రభావం చేతబడివల్ల యీ స్థితి రావచ్చునని వైద్యపరంగా లొగని వ్యాధికి మరోర రీతిగా బాధ కల్గించే శక్తుల గూర్చి తెల్పాడు. ఆయన తన అనుభవం గూర్చి వివరించాడు. "నాకొక చెల్లి ఉంది. ఆమెకు ఘనంగా వివాహం చేసాముగానీ అతను చాల గొప్పవాడేగానీ డబ్బు ఆశించే పిసినారి ఆయినందున కట్నం కోరకు మా సొదరిని చాల హింసించేవాడు. ఆమె అత్త యింటివారు మరింత డబ్బు ఆశించి వేధంచసాగారు. కోడలిని చంపాలని దుష్ట శక్తులను ప్రమోగించి అత్తగారి క్రోధం వివరించాడు.

సినిమా యాక్టరువలెనున్న సౌందర్యవతిగల సోదరి అందవిహీనమై చిక్కిపోయింది. నా స్నేహితుని మాటలు వల్ల నేను కూడా అనారోగ్యంతో క్షీణించుట కేవలము దుష్టశక్తి ప్రభావము కావచ్చునని తెల్పాడు. ఎవరో మాంత్రిక శక్తి గలవారు తన చెల్లిని బాగు చేయగా పూర్తి అందాన్ని ఆరోగ్యాన్ని పొందిందని తెల్పాడు. డాక్టరు జితేంద్ర మాటలన్నీ నాలో నమ్మకము కల్గించాయి. చాల మంది విద్యావంతులు ఈ రకమైన సైతాను శక్తి ప్రభావాల్ని నమ్మలేరని కూడా తెల్పాడు. ఆ రోజుల్లో ఢిల్లీలో మాంత్రికశక్తి వున్న బాబాల దగ్గరకు నేను నా కుమారునితో వెళ్ళాను. అతను నా చేయిపట్టి చూచి నీవు చేతబడి ప్రభావానికి లోనయ్యావు. నీవీ స్థితిలో బ్రతికి వున్నావంటే అది నన్ను ఆశ్చర్యపర్చుచున్నదన్నాడు.నా కుమారునిలో నుండి రెండు దురాత్మలు బయటపడ్డాయి.

నా కళ్ళ ముందే ఇంగ్లీషులో ప్రశ్నలక జవాబునిచ్చుట హైదరాబాద్‌యాసలో నుండుట నాకు వింతగా తోచింది. ఇక నన్ను ఆ మాంత్రికుడు తన యింటికి ఆహ్వానించాడు. మరికొంత స్వస్థత అవసరమని తెల్పాడు. నా భార్యతో రెండు గంటలు సంప్రదించాను. నా ఆరోగ్యము కాస్త మెరుగుపడినందున నైనిటాలు కొండల నెక్కి బాహేరీ చేరాను. ఎందరోబారులు తీరి వరుసగా దర్శనమునకై వేచియున్నారు. వారిలో అన్ని మతముల జాతులవారున్నారు. హిందువులు, సిక్కులు, ముస్లింవారు సహాయము అర్ధించుటకై దూరము నుండి వచ్చారు. ఈ విధమైన చేతబడులను విడిపించుటలో ప్రసిద్ధిగాంచిన వ్యక్తిగా ఆ ప్రాంతంలో పేరుంది. మూడు రోజులుగా శ్రమించి దర్శనం చేసికోగల్గాముగానీ నా పరిస్థితి పెనము నుండి పొయ్యిలో పడినరీతిగా మరింత క్షీణదశకు చేరింది. నా ఆరోగ్యం సరికాలేదు. అన్ని ప్రయాసలు వ్యర్ధమయ్యాయి. అప్పటికే నేను ఆర్ధికంగా చాల ఉన్నత స్థితిలోనున్నాను. నా స్థానబలము, బలగము, ఉద్యోగరిత్యా ఉన్నత పదవి యివన్నీ చాకు సరియైన మనశ్శాంతినివ్వలేదు. ఏది తలపెట్టినను అపజయాన్ని ఎదుర్కున్నాను. క్షీణిస్తున్న ఆరోగ్య స్థితి నన్ను చాల కంగారులో బాధ కల్గించేది. గొప్ప ప్రవాహంలో కొట్టుకొని పోవు వ్యక్తికి కనీసం గడ్డిపూచ కన్పిస్తే ఆధారము దొరికిన రీతిగా ప్రతి వ్యక్తి ద్వారా ఏవో సలహాలను పొందేవాడిని.

### క్రీస్తులో పరిచయమేర్పడుట

ఒక ఉదయం ఒంటరిగా బాధలో నుండగా మా అన్నయ్య భార్య తన

స్నేహితులతో నన్ను చేరింది. మేము క్రీస్తు ప్రభుని వెంబడించు విశ్వాసులము. యేసు నామలో నీ కొరకు ప్రార్థించుటకై వచ్చాము. ప్రతి విధమైన సైతాను శక్తి, చేతబడుల శక్తులను యేసు రక్తప్రభావంతో దూర పర్చు శక్తిగల ప్రార్థన నీ కోరకు చేయాలని వచ్చాము అని తెల్పింది. నాకంతగా యిష్టము లేకున్ననూ, ఆమె నన్ను బలవంతపెట్టి ప్రార్థించుకోవాలని కోరింది. అంతేకాదు, నా విశ్వాసంలో విగ్రహాలన్నీ దూరపర్చాలని తెల్పింది. అందరి దేవుళ్లతో పాటు క్రీస్తును కూడా నమ్ముతానులెండి అని జవాబిచ్చాను. రెండు పడవల పై కాళ్లు వుంచుట ప్రమాదమని తెల్పింది. ఎంతో అప్యాయంగా నా క్షేమము కోరి వచ్చినందుకు తగిన మర్యాద నేను వదినగారికి యివ్వాలని తలంచాను.

ఆ తర్వాత మా అన్నయ్య గారి కుమార్తె నాకు నాలుగు మాటలున్న ఉత్తరము పంపింది. నా చిన్నయన గారండీ, మీరు మాకుటుంబమలో చాల భక్తి గలవారు నీ బాధలనుండి ఎవరూ ఏ మాంత్రికుడూ స్వస్థతనీయలేకపోయారు కదా! నేను క్రీస్తు ద్వారా లభించిన పరిశుద్ధాత్మ ప్రేరణతో మీకు సలహా యిస్తున్నాను. అమ్మ చెప్పిన రీతిగా మీరు క్రీస్తు ప్రార్థనలకు లోబడితే స్వస్థత లభిస్తుంది. నాకు చాల కోపమొచ్చింది. చిన్న పిల్ల నాకు సలహాలనిచ్చే స్థితికల్గిందా? అని తలంచి ఆ వుత్తరాన్ని రెండు ముక్కలుగా చించాను. ఆ వుత్తరంలో సందేశముగా మనస్సునుండి తొలగిపోలేదు.

నావలె భక్తితో దేవుళ్ళను పూజించే నాకు దుష్టశక్తుల ప్రభావమెందుకు ఆవరించింది? చేతబడి ప్రభావము నన్ను తాకుటెందుకు? యీ ఆలోచనలు బాధించేవి. నాకు సలహా యిచ్చిన నా అన్నయ్య కుమార్తె అభ్యర్ధనలో అర్థముంది. ఆమె అనుభవంలో స్వస్థత పొందిన రీతిని బట్టి ఆ దివ్య శక్తిని, అచంచల విశ్వాసంతో స్వీకరించింది. అర్థము చేసికొనుటకు ప్రయత్నించాను. గతంలో ఆ పాపకు ప్రయత్నించాను. గతంలో ఆ పాపకు వెన్నెముకలో చాల ప్రమాదకరమైన వ్యాధివల్ల నొప్పిలో భరించలేక ఆత్మహత్య ప్రయత్నం చేసింది. డాక్టర్లు ఏమీ చికిత్స చేయలేకపోయారు. సౌది ఆరేబియాలో నుండగా వారింటి ప్రక్కవారు హిందూ మతం నుండి క్రీస్తును విశ్వసించిన విశ్వాసులు అంతేకాని అతని భార్య బౌద్ధ మతం నుండి క్రీస్తును నమ్మిన స్త్రీగా భక్తితో నుండేది.

మా అన్న కుటుంబమంతా క్రీస్తు అనుచరులుగా మారారు. అన్నయ్య సౌదీ ఆరేబియాలో ఉన్నత పదవి వదలి, దేవుని ప్రేమ బలవంతపెట్టగా ముంబాయిలో క్రీస్తు ప్రచారకునిగా గొప్ప ఆత్మల జాలరిగా మారాడు. ఆ రోజుల్లో 1994 నవంబరు

నెలలో స్థానిక పత్రికలలో హిందూస్థాన్ టయిమ్స్‌తో క్రైస్తవ సువార్తికుని ఉజ్జీవ సభలు నిర్వహించు ప్రకటన చూచాను. ఆ భక్తుని పేరు జాన్ ఓస్టీన్. చాల పెద్ద ఎత్తున జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో స్వస్థత మహాసభలు నిర్వహిస్తున్నామని ప్రకటించారు.నాకు నా అన్నయ్య కుటుంబీకులంతా క్రీస్తు స్వస్థత శక్తిని గూర్చి వివరించుట నా మనస్సులో ముద్రితమైనందున ఈ క్రీస్తు గూర్చి తెలసికోవానలే తపనతో పాటు నా ఆరోగ్యము స్దిరపడునున్న స్వార్ధమైన కోరికతో ఆగంబీర సభలకు వెళ్ళాలని ఆశించాను. అతి పెద్ద స్టేడియంలో వేలది ప్రజలు హజరయ్యారు. సరిగ్గా నాకు గట్టి స్వరంతో మారుమ్రోగు సౌండ్ బాక్స్ ప్రక్కన సీటు దొరికింది. ప్రసంగము సరిగ్గా స్పష్టంగా వినలేనందున నా స్నేహితుల కుటుంబము తిరిగి యింటికి వెళ్ళిపోయారు. నేను ఓర్పుగా నిలిచివుండగా ప్రసంగము చివర స్వస్థత కోరువారు తమచే తిని రోగమున్న ప్రాంతంలో నుంచి ప్రార్ధించాలని అడిగారు. నా చేతిని సూటిగా గుండెపై లవరు కిడ్నిలపై నుంచాను. ఆ తర్వాత నా నోసలపై క్రమంగా స్థానం మార్చుతూ చేయిన కదిలించాను. నా అస్వస్థతకు ఏ శరీరబాగము ఆధారమైనదో అంతు తెలియలేదు. ఆపాద మస్తకమురోగంతో నున్న బాధ అనుభవిస్తున్నాను. వెంటనే నాకేమీ మార్పు కలుగలేదు. నాముందున్న సర్ధార్‌జీ ఉచకర్రల సహాయముతో వచ్చినవాడు ప్రార్ధన తర్వాత కర్రలు విసిరి కొట్టాడు. "నేను స్వస్థత పొందానని పదేపదే బిగ్గరగా అరచు కేకలు విన్పించాయి. మరి కొందరికి లభించిన స్వస్థతలను బట్టి వేదికపై నున్న మైకులో సాక్షము వివరించుట విన్నాను.

అప్పటివరకు కేవలము కండ్లు మూసికొని క్రీస్తును ప్రార్ధిచినంతనె స్వస్థత పొందు అనుభవాన్ని గతంలో ఏనాడు చూడలేదు. యిది వింతగా అందరినీ ఆకర్షించాటకు నాటకీయంగా ముందే సిద్ధపర్చిన అనుభవమై యుంటుందా? అనే సంశయము కల్గింది యీ పరిస్థితి ఆపుటకు పోలీసులను పిలువనంపాలని తలంచాను. యిదే భావాలు నా భార్యతో చెప్పాను. ఆమె దేవుడు తలస్తే ఏదైనా చేయగల సమర్ధుడు. నీ ఆలోచనలన్నీ విరమించుకోమని తెల్పింది. ఈ గంభీర సభలు మూడు రోజులుగా నిర్వహించగా, రెండవ రోజులో ప్రవేశించాము, ఉదయాన్నే నా భార్య యింటి వద్ద నుండగా నేనే ఒంటరిగా ప్రయాణమయ్యాను.

ఆ సమయంలో ఆస్పత్రిలో రోగులు పడకలలో సహా వచ్చి నిలిచిన స్థలంలో మరికొందరు రోగులు స్వస్థతకై వేచిన స్ధానంలో కూర్చున్నాను. మరలా స్వస్థతా

సాక్ష్యాలు వేదికపై చెప్తుంటే వింటూ కాలము గడిపాను. వారంతా అబద్దాలు చెప్పుటలేదని గ్రహించాను. వారిలో చాలమంది క్రీస్తు నెరుగని హిందూ మతస్తులను చూచాను. నాకున్న అపోహలు అనుమాలన్నీ క్రమంగా కూలిపోసాగాయి. మెల్లగా యిల్లు చేరాను. మా వదిన గారు చెప్పినట్లు దేవతల విగ్రహాలను దూరపర్చగలనా అని ఆలోచిస్తూ హనుమాన్ జపాన్ని వల్లిస్తూ, దుర్గ, శివుని మంత్రాలు జపిస్తూ క్రీస్తు పేరును కూడా అందు చేర్చుటకు యిష్టపడ్డాను. నేను కేవలము క్రీస్తునే నమ్మితే యితర దేవతలంతా ఉగ్రులై శపించగలరిని భయపడ్డాను. నాలో నున్న అంతర్యుద్ధము తీవ్రమై కలవరాన్ని యేసునామాన్ని జపించాలని తలంచి ఓం.నామోజీసస్ అనగా యేసూ నేను నిన్ను ఆరాధిస్తున్నాను అని పదే పదే పల్కాను.

అపో 2:21

యేసు నామమును బట్టి ప్రార్థించిన వారు రక్షింపబడుదురు అన్న సత్యము బైబిలులో నున్నదని తర్వాత తెలిసింది. నేనేనాడైతే యేసు పేరు నా పెదవులలో పలికానో, వెంటనే నాలో దాగిన చీకటి పొరలు తొలగిపోవుచున్న భావం కల్గింది. నాలో వ్యతిరేఖభావాలు, నిరాశ బదులుగా నూతన నిరీక్షణ, ఆశావాదం నాలో కల్గుట కారంభమయింది. యీ రీతిగా యేసునామంలో శక్తి ప్రభావం, రోజులు, వారాలు నెలలు గడిచేకొలది క్రొత్త మార్గంలో నా సమస్యలు పరిష్కరించబడుట గ్రహించగల్గాను. 3 నెలల్లో పరిపూర్ణంగా నా స్థితి మారింది. నా ఆరోగ్యం పూర్తిగా మొదటి స్థాయికే చేరింది. నా గుండె చప్పుడు 150 బదులు 72కు మారింది. ఏ రకమైన మందులు వాడలేదు. నేను ఏది తలపెట్టినను ప్రతి పనిలో అద్భుత హస్తంగా ఆనందంగా నిలిచాను. నా సంపూర్ణ ఆరోగ్యమను బట్టి ఆనందిస్తూ నాకీ మార్గాన్ని పరిచయం చేసిన మా అన్నయ్య భార్యకు నా పరిస్థితి వివరించాను. నేను ఏమి చెయ్యాలో తెలుపమని సలహా అడుగగా, నా దగ్గర నున్న దేవతల పుస్తకాలు, హస్త సాముద్రిక సంబంధమైన పుస్తకాలు, యోగా వంటి సమాచార పత్రికలన్నీ కాల్చివేయమని తెల్పింది. నేను యీ పుస్తకాలకు నిప్పు అంటించిన మంటను ప్రక్కింటివారు గమనించి ఇన్‌కమ్ టాక్స్‌వారికి జడిసి ఆకాగితాలు రహస్యంగా కాల్చి వేస్తున్నానని తలంచారు. మాడవ సలహా పాటించుట నాకు చాల క్లిష్టంగా తోచింది. గతంలో విదేశాలలో మత్తు పానీయాలు అతి విలువైన సీసాలీన్న నిధిగా భద్రపరుచకున్నవి కూడా దూరంగా పారవేయాలని ఆమె కోరింది. కొన్ని నెలలుగా యీ పని చేయలేకపోయాను.

దీపావళి పండుగ నాటికి నా యింట్లో ఏ సీసాలు వుంచరాదని నిర్ణయించుకోగల్గాను. విధేయతకు ప్రతిఫలంగా క్రీస్తు నన్ను ఎంతో గొప్పగా వర్ధిల్లుటకు కృపచూపారు. సరిగ్గా ఒక వారంలో నాకు ఫరీదాబాద్‌లో మంచి విలువైన స్థలము కేటాయించారని తెలిసింది. గతంలో నేను దానికై ధరఖాస్తు పెట్టానని దాదాపు మర్చిపోయాను. ఒక్కసారిగా నా జీవితాన్ని సింహావలోకనం చేయగా, ప్రభువు నా శారీరక బాధల నుండి పూర్తి స్వస్థతనిచ్చారు. సైతాను శక్తులపై సంపూర్ణ విజయమిచ్చారు. గతంలో నేను నమ్మిన గురూజీగారు మరికొన్ని అద్భుతాలు చేస్తూ మమ్ములను నమ్మించారని నమ్మాను.

అతను సైతాను ప్రతినిధి గనుక నేను ఆశ్రయించి నిర్జీవుడునయ్యాను. సైతాను అనేక సమస్యలకు శ్రమలు బాధలకు మఖ్యకారకుడు. మనము సైతాను ఆధీనంలో నున్న లోకంలో పోరాటము సల్పుట తప్పదు గనుక సర్వాంగ కవచాన్ని ధరించాలని తెల్పాడు. చీకటి మనల్ని కష్టాలకు గురి చేస్తుంది. వెలుగు దూత రూపంలో అనేకులను మోసపర్చుచూ శ్రమలపాలు చేస్తుంది గనుక మనలో వెలుగును కాపాడు కొనుచూ చీకటిని దూరం చేసికొనుటకు మెళకువగా నుండి జాడి ప్రార్థించాలి. దైవశక్తిని తెలిసికోలేని గొప్ప డాక్టర్లు ఇంజనీర్లు, పొలిటికల్‌గా పవర్‌లో నున్న రాజకీయ వేత్తలు సహితము దుష్టశక్తులకు బలైపోతున్నారు.

నేను బైబిలు చదువుట ధ్యానించుట, ప్రార్థించుట, సహవాసంతో ప్రభుని ప్రేమలో కొనసాగిపోవుటలో గొప్ప శాంతిని ఆనందాన్ని పొందగల్గుచున్నాను. యేసు ప్రభువు సైతాను శక్తులను లయము చేయుటకై ఈ లోకానికి వచ్చారు. ఆయన సైతాను శక్తులపై విజయాన్ని యిచ్చి నమ్మినవారు కూడా సైతాను శక్తులను విడిపించగల సమర్థత కల్గించారు. ఈ లోకంలో ఏది బంధిస్తారో పరలోకంలోబాధింపబడుతుంది. పాములపై సైతాను శక్తులపై జయమిస్తానన్నారు. ప్రభువు నా జీవితంలో సత్యమును తెలిసకొను ధన్యత చేసింది. ఆమెన్ హల్లెలూయా.

# ఉన్నత పదవి, ధనము యీ లోక భోగములు క్రీస్తు అందించే శాంతిలో సరికావని నేర్చారు.

**రాఖీ సావంత్, సినిమాయాక్టరు, ముంబాయి.**

కీర్తనలు 25:4



"యెహోవా నీ మార్గములను నాకు తెలియజేయుము. నీ త్రోవలను నాకు తేటపర్చును".

ప్రభువు నామమునకు సదా మహిమ కల్గుగాక. నా జీవితంలో క్రీస్తు ప్రవేశించిన తర్వాత నా రక్షణ సాక్షాన్ని , నాకు క్రీస్తుపట్ల అచంచల భక్తి విశ్వాసాన్ని టివి ప్రేక్షకులతో ముచ్చటించు అవకాశాన్ని మాళవిక నందా గారి ద్వారా హిందూస్థాన్ టయిమ్స్ న్యూస్ పేపరు ఆగష్టు 2వ తేదీ 2009లో ప్రచురించారు. ప్రభువు నాకిచ్చిన సదవకాశముగా భావించి స్తుతించాను. నాకివ్వబడిన ప్రశ్నలు చాల ఆశ్చర్యపడ్డాయి. దేవుని పట్ల నీ ఉద్దేశ్యమేమేని అడిగారు. దేవుడు సర్వాంతర్యామి. ఆయన అన్ని స్థలాలో వుంటారు. అన్ని స్థలాలలో యేసు ఉనికిని గ్రహించాను. మతానికి, ఆధ్యాత్మికతకున్న తేడా గ్రహించవా అని ప్రశ్నించారు. మతమనేది మనుష్యులు స్వయంగా ఏర్పరచుకొని నమ్ముకొనేది కాగా, ఆధ్యాత్మికత మన అంతరాత్మలో నుండి వస్తుంది. నీకెవరో భద్రతనిస్తున్నారని నమ్ముతున్నారా అని అడుగగా, ఔనండి, యేసు నన్ను ప్రేమిస్తున్నారు. ఆయన నా గూర్చి చింతిస్తున్నారు. చిన్న పిచ్చుకను సంరక్షించే దేవుడు నన్ను కనిపెట్టి బ్రతికించగలరు నడిపించి సంరక్షించ సమర్థుడు. వ్యక్తిగత జీవితంలో నేను బైబీలు గ్రంథాన్ని క్రమంగా చదివి ధ్యానించుట నాకిష్టము క్రీస్తు బోధలను నా నిజ జీవితంలో అన్వయించుకోగలను. వాగ్దానాలను నమ్ముకోగలను. యేసు చెప్పారు. "నేను నిన్ను విడువను ఎడబాయను. యెహోవా నా కాపరి. నాకు లేమి కలుగదు. పచ్చికగల చోట్ల నన్ను పరుండజేయుచున్నాడు.

దేవుడు నా జీవితంలో ప్రాముఖ్యమైన పాత్రవహిస్తున్నారు. ఆయనతో అనుదినమూ సస్సంబంధాలు కల్గియున్నాను. దేవుడే సదా నాకు ప్రోత్సాహాన్నిస్తూ స్ఫూర్తితో నన్ను నడిపిస్తూ సంతోషము కల్గిస్తున్నారు. ప్రతి మాట నా హృదయానికి

నెమ్మదిని ఊరటను కల్గించింది. ఆ తర్వాత ఆదివారము నుండి నాకు తెలియకుండానే క్రీస్తు సందేశాన్ని వినాలన్న ఆసక్తి నాలో కల్గింది. ప్రప్రథమంగా చర్చికి వెళ్ళుట నాకు వింతగా తోచింది. నేను ఆ సందేశాన్ని వింటున్న సమయమంతా ఏడుస్తూనె వున్నాను. పసిపిల్ల వాడివలె దుఃఖించుటకు సిగ్గు పడలేదు. పాస్టరు అబ్రహాము థామస్‌గారు ప్రసంగము కనీసం ఒకగంట బోధిస్తారు.

ఆ రీతిగా వరుసగా 3నెలలు చర్చిని దర్శిస్తూ ప్రసంగ సమయంలో నా చేతిరుమాలు తడితో నిండు రీతిగా ఏడ్చేవాడిని. నా ముందుగా రెండు సవాళ్ళు నిలిచాయి. నా ఉద్యోగంలో అధర్మంగా జరిగిన బదిలీ ELCOT వారి ద్వారా సంభవించింది. నేను నా ఉద్యోగాన్ని మానుకోవాలా లేదా గవర్నమెంటు ఉద్యోగాన్ని వదలి ప్రవేటు సంస్థలో పాల్గొనవలె నా లేదా శాశ్వతంగా నేను యీ జీవితము నుండి మరణించుట ద్వారా దూరం కావలెనా అనే ఆలోచనలతో నిండిపోయాను. నేను ఆత్మస్థైర్యము గలవాడిని గనుక మరణము జవాబు కాదని తోచింది. అంత పిరికితనం లేదు. ఇక ప్రవేటుఉద్యోగాన్ని స్వీకరిచదలిచాను. నా సోదరి లత అమెరికాలో ఆస్టిన్ టెక్సాస్‌లో నాకు ఉద్యోగమిప్పించుటకై నా డేటా అంతా స్వీకరించి ప్రయత్నించింది. యింతలో చర్చి సభ్యులంతా నాకోసం భారంతో ప్రార్థించగా ప్రవచనాత్మకంగా నేను నేనున్న స్థలంలోనె వుండాలని ప్రభువు తెల్పారు. చివరకు నా ఆశయాలను యితరుల సలహామేరకు ఆధారపడి నిర్వహించుటకు నిరాకరించారు. ఐన నా చర్చికి వెళ్ళు క్రమము 2 సంవత్సరాలుగా కొనసాగింది. నేను నా బలహీనతలన్న ప్రభువు సన్నిధిలో ఒప్పుకొని ఆయన ముఖ సందర్శనము కోరాను. ఆయన అతి ప్రేమగల దేవుడు, దయగలవాడు. గొప్ప శక్తి సంపన్నునిగా గుర్తించాను. తనను ఆశ్రయించిన వారికి బలమైన దుర్గము కోటగా సంరక్షించగలరని నమ్మాను. దుష్టశక్తులను అణుచుటకు క్రీస్తు మనకు సర్వాంగ కవచాన్నందించారు. వాక్యము, విశ్వాసము, రక్షణ, సిద్ధమనస్సు అవసరమని నమ్మాను. నాలో విశ్వాసమధకంకాసాగింది.

నా పై నేరారోపణను తారుమారు చేయగల సమర్దుడు క్రీస్తేనని నమ్మాను. పగ తీరుచట నాపని, నేనే ప్రతిఫలాన్నిస్తానన్న క్రీస్తు వాగ్దానాన్ని నమ్మాను. ఆగష్టు 2009 నాటికి యేసు నాకు కొన్ని వాగ్దానాలనిచ్చారు. నా పట్ల దేవుడిచ్చిన నిబంధన వాక్యాలనెన్నడూ మరువలేను. నా కొరకు ప్రార్దించే నలుగురి ప్రవక్తల ప్రవచనములో

దేవుడిచ్చిన వాగ్దానము యెహోషువ 1:5 "నీవు బ్రతుకుదినములన్నిటను ఏమనుష్యుడును నీ యెదుట నిలువలేకయుండును. నేను మోషికు తోడైయున్నట్లు నీకును తోడైయుందును". యీ వాగ్ధాన ఫలితంగా నా జీవితంలో అద్భుతాలు జరుగుట కారంభమయింది. మరొక గొప్ప వాగ్ధానము నాకు దేవుడందించి ధైర్యపరిచారు.

నిర్గమ 34:10

"ఇదిగో నేను ఒక నిబంధనను చేయుచున్నాను. భూమి మీద ఎక్కడయినను ఏ జనములో నైనను చేయబడని అద్భుతములు నీ ప్రజలందరి యెదుట చేసెదను. నీవు ఏ ప్రజల నడుమనున్నానవో ఆ ప్రజలందరు యెహోవా కార్యములను చూచెదరు". ఆ రోజుల్లో గవర్నమెంటు నన్ను పదవీ నుండి సస్పెండ్ (Suspend) చేసినను నాకుగానీ, నా యింటికి గానీ మానసిక వేదన తాకలేదు. నాపై అబద్ధపు సాక్షము మోపారు. మేమే నవ్వుకొని ధైర్యంగా నిబ్బరంగా నిలిచాము. యేసు మాకు వేయిమంది అధికారులు మిమ్ములను నిందించి హింసిచిననూ తొణకని భక్తి విశ్వాస్వతలను కదిలించలేదనే నిబ్బరంతో నలిచాము.

దేవునికే స్తుతి కృతజ్ఞతలు సమర్పించాము. నేను క్రైస్తవుడిగా మారాననే బాధతో స్థానిక అధికారి నన్ను పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని ఆశించాడు. నీనైతే ఎంతో ధైర్యంతో నా ఉద్యోగం క్రీస్తు విశ్వాసులిచ్చిన ప్రవచన వాక్యాలు దైవ వాగ్ధానాలధారంగా నాకే వస్తుందనే నిరీక్షణతో నిలిచాను. అతి త్వరలో ఐ.ఎ.ఎస్ ఆఫీసర్ల సమక్షంలో ప్రధమునిగా నేను నమ్మిన అద్భుత దేవుడే నిలిపి సాక్షముగా నుంచగలరని అందరితో తెల్పాను. మారోక కోణంలో సైన్యము కథిపతి యగు యెహోవా నా ప్రక్కన నిలిచారని నమ్మకం కొండంత ధైర్యం వచ్చింది. దేవునితో సస్సంబంధాలు కల్గియుండుట తృప్తినందించే అనుభవమని అనుభవంతో నేర్చుకున్నాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నిన్ను విడువక కృప చూపించు కాపరిని నేనేనని గతంలో వాగ్ధానమిచ్చిన క్రీస్తు నా రక్షకుడు. అంతేకాదు, ఆయన చిత్తం లేకుండా తలలో ఒక వెంట్రుకయైన వ్రాలదుకదా! ఎంతో గొప్ప దేవుడు సర్వ శక్తిగల సమర్ధుడగు క్రీస్తు నన్ను వెంటాడి ప్రేమించు ప్రియునిగా నున్నందున నేను దేనికి జడియను, బెదరను. నా అనుభవంలో మన జీవితాల్లో అనుమతించిన అనేక అవమానాలు, శ్రమలన్నీ క్రీస్తును సమీపించుటకే. నేనిపుడు క్రీస్తు ప్రేమను తెలిసికొనలేక భయాందోళనలలో చింతలో నున్న వారిపట్ల జాలి కల్గియున్నాను. నావలె అతి భయంకర శోధనలో నున్నపుడే క్రీస్తు శక్తి ప్రేమను

కనుగొను అవకాశాలు లభిస్తాయన్నది నిత్యసత్యం. మన పాప స్థితిని కూడా సరిగా ఉన్నందున్నట్లుగా గ్రహించగలము. నాకిపుడు నా గురి క్రీస్తే, నా విశ్వాసము ఆయన యందే నిలిచి ఉంది. నేనిపుడు ఎదుర్కొనే శ్రమను దాటి తిరగి క్రొత్తగా అధికార పదవి క్రీస్తు అందించినపుడు ఆయన సహకారంతో మరింత సమర్థుడిగా నా తలాంతులను ప్రయోగించగలననే నమ్మిక ఉంది. ఏ సమయంలోనైనా ఏ పరిస్థితులోనైనా ఆపత్కాలములో మొఱ్ఱపెట్టగా ఉత్తమిచ్చువాడు దేవుడేనని చదవరులంతా తెలిసికోవాలి అంటూ డాక్టరు సాజన్ కె. జార్జిగారు నేషనల్ ప్రెసిడెంట్ గారు (G.CI.C) Global Council of Indian Christians నాసాక్షాన్ని బలపర్చారు. ప్రభుని కృప అందరితో ఉండుగాక. ఆమెన్.

# ఎటువంటి శ్రమలైనను తొగించువాడు, వ్యాధులు స్వస్థపర్చువాడు యేసుక్రీస్తు

**జానీలీవర్, ముంబాయి.**
హిందీ సినిమా యాక్టరు.



కీర్తనలు 91:15,16

"అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను. శ్రమలో నేనేతనికి తోడై యుండెదను. దీర్ఘాయి చేత అతనిని తృప్తిపరచెదను. నా రక్షణ అతనికి చూపించెదను".

ప్రభువును ఎరిగిన కుటుంబంలోనే జన్మించాను. నాపేరు జీనీలీవర్. అసలు బాల్యములో నాపేరు జాన్‌రావు. దక్షిణ భారతదేశంలో జన్మించాను. ముంబాయిలో హిందూస్థాన్ లివర్ సంస్థలో పని చేస్తున్న మా నాన్నగారు ఆప్రాంతంఓ ఆంధ్రెడ్యుకేషనల్ సోసైటీలో నా విద్యాభ్యాసాన్నందించారు. నేనింత తెలివిగా లేనప్పటికనీ ఏదో అత్తెసరు మర్కులతో పరీక్షలు పాస్‌అయ్యేవాడిని. పండుగలకు మాత్రమే చర్చికి వెళ్లే క్రైస్తవునిగా జీవించాను, ఏదైనా కష్టము కల్గినపుడు ఆపదలలో మ్రొక్కుకొనే దేవుడుగా ప్రార్థించేవాడను. నేను అందరితో చాల స్నేహంగా ప్రేమతో మెలిగేవాడిని. జీవితాన్ని చాల తేలిగ్గా తీసికొని సరదాగా గడిపేవాడిని. నేను అందరి మనిషిగా జీవిస్తూ అందరి పండుగలూ ఆచరిస్తూ, అందరి దేవుళ్ళు నాకూ

దేవుళ్ళుగా భావిస్తూ జీవించేవాడిని. నా స్నేహితులతో తిరుగుచూ జీవితంలో గాడి తప్పిన వ్యక్తిగా మారుచున్నానని మా నాన్న కనిపెట్టేశారు.

మా నాన్నగారు పనిచేసే సంస్థలోనే నాకు కూడా ఉద్యోగన్నందించారు. ఆ స్థలాల్లో కూడా చాల సరదాగా ఆహ్లాదంగా గడిపేవాడిని. ఖాళీ సమయాల్లో మ్యాజిక్కులు, జోకులు కబుర్లతో అందరినీ నవ్విస్తూ ఆనందంగా అందరినీ సంతోషపెడ్తూ వుండేవాడిని. అందరూ నాలోనున్న ప్రతిభ తలాతునుబట్టి అభినందించేవారు. నీవు చాలమందికంటే చాల ప్రత్యేక తలాంతులో ప్రజ్ఞాశాలిగానున్నవు. నీవు సినిమాలో ఎందుకు ప్రయత్నించలేవు? నీవు చాల ప్రతిభతో రాణించి ఎన్నో లక్షలమందిని ఆనందంగా ఉంచే సమర్ధత వుండి సుమా! ఈ రీతిగా చాల ప్రోత్సాహాన్నిచ్చేవారు. ఈ మాటలు నాలో చాల ప్రభావాన్ని చూపేవి. మేమున్నది ముంబాయిలోనె గనుక సినిమాలో ప్రవేశం అంత క్లిష్టతరంగా లేనందున నాలో వున్న నవ్వించే తలాంతు గుర్తించి 1995లోను, 1981లో మొదటి సినిమాలో ప్రవేశం కల్గింది.

నా ఉద్యోగమునకు రాజీనామా యిచ్చాను. నా పేరు జాన్‌రావు నుండి జానీలీవర్‌గా మర్చుకొని యిక ఎన్నటికీ వెనుకకు చూడక ముందుకే చూడసాగాను. నాకు విజయ పరంపరలెదురయ్యాయి. చివరిగా నా పేరే మరు మ్రోగింది. నా పేరు యింటిపేరుగా స్థిరపడింది. నాకు పేరు ప్రఖ్యాతులు సొమ్మూ అవే నా దరికి చేరాయి. సమాజంలో ప్రత్యేక గుర్తింపు పేరు పొందగల్గాను. చాల విలాసవంతమైన జీవితాన్ని ఆరంభించాను, నేనోక నాటికలో నటించిన అంశము జాతీయగీతంపై విమర్శలకు గురైంది. అది చట్టవిరుద్ధమని ఎంచి నన్ను జైలుపాలు చేసారు. అక్కడ నాకు చాల గౌరవమర్యాదలతో ఆదరించుట ఆశ్చర్యపడ్డాను. నా సినీ అభిమానులంతా వరుసలో నిలిచి నన్ను దర్శించేవారు. ఎందరో అభిమానులు పూలుపంపి, గ్రీటింగ్స్ తెలిపేవారు. నన్ను చింతించవద్దని ఆదరణ చూపారు. పోలీసులు ఫోనులతో విసిగిపోయారు. బెయిల్ ద్వారా జైలు బయటపడ్డాను. యీ సంఘటన ద్వారా నాకున్న డబ్బును బట్టి స్టేటస్ వల్ల, స్నేహితుల పలుకుబడివల్ల నా జీవితంలో ఏది సంభవించినా చింతనేది లేదనినమ్మాను. ప్రతి రోజు ఏ కారణము లేకపోయినా వేడుక జరిపేవారము. దీని ఫలితంగా పనిలేని వేళల్లో మత్తుపానీయాల సీసాలు నా చేతిలో వుండేవి. యీ రీతిగా జల్సా జీవితం జరిగిపోయే రోజుల్లో నేను క్రైస్తవుడనుగా నా జీవితం దేవునికి యిష్టంగాలేదని గ్రహించుకొనే శ్రమ నాకు లభించింది. నేను ప్రేమించే నా కుమారుడు జెస్సికి చాల ప్రమాదకరమైన కణితి మెడపై కన్పించింది.

డాక్టర్లు ఆ కణితి చాల ప్రమాదకరమైనదిగా నిర్ధారణ చేసారు. ముంబాయిలో ప్రముఖ ఆస్పత్రిలో డాక్టర్లను సంప్రతించాము. ప్రతి డాక్టరు పరీక్షలవల్ల తేలిన సత్యమేమనగా ఒకవేళ ఆపరేషన్ చేసిననూ అతని శరీరంలో కుడిభాగము పని చేయుని అసహాయ స్థితి ఏర్పడగలదన్నారు. నాకుండే ఆస్తింతా వెచ్చించుటకు సంపూర్ణంగా సిద్ధపడ్డాను. ఎన్నో విభిన్న దేవాలయాలకు నా భార్య సుజాత వెళ్ళి ప్రార్ధనలు చేసేది. నా బిడ్డ మెడపైనున్న ట్యూమర్ తీసివేస్తే మరణము తప్పదని చాలమంది బెదిరించారు. మా ప్రయత్నాలన్నీ కొనసాగించిననూ ఏదీ మాకు అనుకూలమైన జవాబునివ్వలేదు. చివరకు క్రైస్తవ విశ్వాసుల సహవాసంలో మేము అందుకున్న ఉచిత సలహాఒక్కటే వినయ విధేయతలలో మోకరించి యేసు నామంలో ప్రార్ధించే యేసు దయ దలచి స్వస్థత నిస్తారని చివరిగా నమ్మి మోకరించి ప్రార్ధించాము.

భారత దేశంలో నున్న ప్రముఖ విశ్వాసులు అన్ని సంఘాల వారు నా బాబు స్వస్థతభారంతో ప్రార్ధించారు. అతి ధైర్యంగా ప్రార్ధనా సహాయంతో ఆపరేషన్ కొనసాగించారు.డాక్టర్ల అంచనాను బట్టి ప్రమాదం రాకుండా పరమ డాక్టరుగా యేసు ప్రభువుని కటాక్షము కృపాక్షేమాలు మా వెంటవచ్చాయి. అద్భుతంగా ఆపరేషన్ విజయవంతంగా ముగిసింది. నా జీవితంలో క్రీస్తు ప్రేమను స్వస్థతను చవిచూసాను. నా పాతరోత జీవితాన్ని గుర్తించి పశ్చాత్తాపంతో క్రీస్తు పాదలను ఆశ్రయించి కృతజ్ఞాతాస్తుతులర్పించాను. ప్రార్ధన దైవ వాక్యం నాకు జీవితాశయాలుగా మిగిలాయి. దేవుని రాజ్య వ్యాప్తికై నా వంతు సేవ చేయాలని సంకల్పంతో అనేక స్వచ్ఛంద సేవలకు ఆర్ధిక సహాయమందించాను. నేను మారిన జీవితంలో వ్యసనాలన్నీ మాని ప్రార్ధనలో సాక్షం తెల్పుటలో లీనమాయ్యాను. నేడు నా కుమారుని శరీరములో ట్యూమరున్న ఆధారాలేమి కన్పించవు.

బైబీలు చదవని నేను ఆయన కట్టడలునేర్చుకొనుటకై శ్రమానుభవం గుండా నడిపించారని గాఢంగా విశ్వసించాను. పదే పదే వాక్యాన్ని చదువుట కాశిస్తున్నాను. వాక్యము జీవ జలవూటగా, రెండంచుల ఖడ్గంగా నా పాదుమలకు దీపము నాత్రోవలకు వెలుగై నడిపిస్తుంది. ఆయన మారు మనస్సునిచ్చి కృప ద్వారా క్రొత్త జీవితాన్ని ప్రసాదించారు. నా యింటిలో మత్తు పానీయాలుండే ప్రత్యేకగది బదులుగా వారానికి రెండు సార్లు ప్రార్ధనా సమావేశాలు జరిగే భక్తిగల భక్తులు ప్రార్ధించే ప్రార్ధనాలయలుగా రూపొందింది. నేనేవూరు దర్శించినా, నాతో బైబీలు వుంటుంది. నా కుటుంబమంతా


రోజూ కుటుంబ ప్రార్ధనలు ఆచరించి యేసునే సేవిస్తున్నాము. మా కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరిసాయి. ఆ ప్రభువు మా పట్ల చూపిన అద్భుత అనుభవాలన్నిటి నిమిత్తము చాల కృతజ్ఞత కల్గి నమ్మకముగా ఆయనే ఆరాధించి సేవించుటలో ఆనందిస్తున్నాము. నాకున్నతలాంతులను బట్టి అందరితో స్నేహంగా గడిపే కలుపుగోలు స్వభావము ఆధారంగా వ్యక్తి గతంగా అనేకులను కలిసికొని క్రీస్తే ప్రభువు అందరికీ ప్రభువు, స్వస్థతనిచ్చే రక్షకుడు, చెడు వ్యసనాలనుండి జయాన్నందిచే సర్వశక్తిమంతుడని సాక్షమిచ్చుటకు నీనెన్నడూ సంకోచించుటలేదు. ఎన్నో సంఘాలు దర్శించి క్రీస్తు నాపట్ల నా కుటుంబం పట్ల చేసి మేలులన్నీ వేదికపై నిలిచి ధైర్యంగా సాఓమిచ్చి దేవుని ఘనపర్చుచున్నాను. నేను ప్రతి వ్యక్తికీ చెప్పే సందేశమొక్కటే, యేసుతోనే నిజమైన శాంతి లభిస్తుంది. యేసు లేకుండా ఈ లోకంలో ఏదీ పొందలేమని నిశ్చయంగా చెప్పకలను. ఆ యేసును ప్రయత్నించి నీలోకి చేర్చుకోమని నా దీన విన్నపము. ప్రభవునకై సదా మహిమ కల్గాలి. ఆమెన్.

## క్రీస్తు ముఖాముఖిగా దర్శించి రక్షించారు.

**ఇందుశణ్మఘమ్, ముంబాయి, మద్రాస్.**

కీర్తనలు : 11:7

నీతిమంతులు ఆయన ముఖ దర్శనము చెసెదరు.



క్రీస్తు సజీవుడైన దేవుని శుభనామములో మీకు శుభములు. నా బాల్యము హిందూ మతంలోనె గడిపాను. మా నాన్న తమిళ ప్రాంతమునకు చెందిన హిందూ మతస్తుడు. మా తల్లి నామకర్ధ జీవితములో నున్న మళయాళీ కాథలిక్కు మతస్ధురాలు. వారికి దేవుని గూర్చిన యిష్టతలేదు. నాస్థికులుగా జీవించారు. అదేరీతిగా నన్ను పెంచారు. మతము గూర్చి ఆలోచిస్తూ సమయము నష్టపెట్టరాదని తెల్పేవారు. బాల్యములో కొంత కాలము దుబాయ్‌లో గడిపాను. తర్వాత అమెరికా చేరాము. నా జీవితమంతా పోరాటలలో గడిపాను.

మా తల్లిదండ్రులంతా ఆగ్రహంతో చిరాకుల మధ్య గడిపేవారు. వారి అంచనామేరకు నేనుండలేదని నిందించేవారు. నా యింటి ప్రక్కనున్న కుటుంబంలో ఒక వ్యక్తి నన్ను రహస్యముగా మానభంగము చేయగా బాల్యంలో నా 8వ సంవత్సరం నుండి అనేక భీకర భయాలు వేదనలు, తెలియని అయోమయ ప్రపంచంలో గడిపాను, అవమానంతో కృంగిపోయేదాన్ని, గాబరాగా మానసికంగా లోతైన ఆలోచనలు పైకి ఎవరితో పంచుకోలేని ఒంటరితనంతోనలిగిపోయేను. సరిగ్గా 14వ సంవత్సరములో నేను చివరకు చావే శరణ్యమని ఆత్మహత్యా ప్రయత్నం చేయుటకు సిద్ధమయ్యాను. నా మణికట్టుపై కత్తితో గాల్లు పెట్టుకొనేదాన్ని. నా పై నాకే అసహ్యాం కల్గేది. నాలోపలంతా శూన్యంగా కన్పించేది. నా జీవితంలో చాల భయంకరమైన చేదు అనుబవాలెన్నో బంధీగా మిగిలాయనిపించేది. యిక నేను జీవించే జీవితమంతా యిదేనా? కష్టపడి విద్యనభ్యసించుట నాకు కుదిరేపనేనా? నా చదువు నాకు ఏదైనా లాభాన్ని కల్గించగలదా?

నేను చదువుకొని పెద్ద జీతముగ ఉద్యోగస్తురాలనై మంచి బిడ్డలు, కుటుంబం పొందాక చివరకు నా జీవితమెట్లు ముగుస్తుంది? ఇక నా జీవితము ఏ రీతిగానైన అర్థవంతంగా గడపాలనియు లోతైన అర్థం నిండిన ప్రయోజకరమైన జీవితాన్ని జీవించే రీతినా మర్చుకోవాలని నాతో ఆశ ఆసక్తి ఉండేది. మతపరంగా నాలో మంచి ఆలోచనలు కల్గాయి. ఏదో ఒకటి వెంబడించాలన్న తపన నాలో నిలిచంది. అన్ని మతాల వారు విశిన్న మార్గాలలో పయనించినను చేరేది ఏకైక మర్గామేనని గ్రహించాను. నాలో నాకు ఆత్మ విశ్వాసము వికాసము కల్గింది. హిందూ మతము, సిక్కు, భౌద్ధమతాన్ని వారి అభిప్రాయాలన్నీ చదువుట ఆరంభించాను. నా నిరాశ మరింత ఎక్కువైంది. నాకు అత్మహత్య చేసికోవాని పదే పదే ఆలోచన వచ్చేది. ఎందువల్లనో క్రైస్తవ మతాన్ని గూర్చి తెలిసికోవాలనే ఆశ కల్గింది. క్రీస్తు జీవితాన్ని గూర్చి ఆలోచించసాగాను. క్రీస్తు సిలువపై మరణించాలని ఎందుకు నిర్ణయించాడు? ప్రపంచములో ప్రతి వ్యక్తి పాపాలకై నా పాపములకై కూడా మరనించాడని చెపుట విన్నాను. ఎందుకంతటి త్యగం చేసారు? యివన్నీ ఆలోచిస్తూ చివరకు విరక్తితో తిరిగి నాస్తికురాలిగానే మిగిలిపోయాను.

**మరణంనకు చేరుటకూ ఉరికై సిద్ధపాటు :**

నేను నిరాశతో నిండినందున క్రోత్త ప్రయోగముగా నన్ను నేను త్రాడు మెడకు త్రిప్పి దూలానికి కట్టి వ్రేలాడి మరణించాలని ప్రయత్నించగా 8 లేదా 10 నిమిషాలు

మరణానికి సిద్దమయిన సమయంలో నా స్నేహితురాలు నన్ను కోమాలో నుండగా ఆస్పత్రికి తరలించింది. అప్పటికే నాకు నాడి అందలేదు. మరణానికి అతి చేరువగానున్ననని డాక్టరు తెల్పారు. డాక్టరు పరీక్షలు చేసి నేను బ్రతకవచ్చును గానీ బ్రతికిన తర్వాత నా శరీరము పక్షవాతము వచ్చుటగానీ, కదలని స్థితి కల్గుట మానసిక వికలాంగులుగ మారవచ్చునని స్పష్టంగా తెలిపారు. నేను పూర్తిగా కోమాలో 11 దినాలు నిలిచిపోయాను. ఆ సమయంలో పూర్తిగా అపస్మారకస్థితిని చేరాను, ఆ దినాలు నాకు చాల ప్రముఖ్యమైనవిగా నిలిచాయి.

**క్రీస్తు నాకు ప్రత్యక్షమగుట, నాతో సంభాషించుట :**

నేను కోమాలో నుండగా క్రీస్తు దర్శనము కల్గింది. ఆయన నాకెన్నో విషయాలు బోధించారని చెప్పాలంటే అందరూ నమ్మలేని నిజంగా భావించవచ్చును. అయితే యిది వాస్తవమైన సత్యానుభవం మనము సేవించు దేవుడు సామాన్యమైన వాడెన్నటికీ కాదు. అధ్భుత దేవుడు. ప్రతివ్యక్తికి మరణము తర్వాత జీవితమున్నదన్నసత్యము. ఆ సమయంలోనె కనుగొన్నాను. దేవుడు పరలోకమును చూపించి వివరించిన తర్వాత నరకానికి తిరిగి పంపిస్తారా అని భయపడ్డాను. దేవుడు యేసుక్రీస్తుగా నమ్మిననూ ఆయన చాల దూరంగా ఉంటారు. చాల కఠినంగా ప్రవర్తిస్తారని తలంచేవాన్ని. నేనున్న పరిసరాలు నన్ను చాల ఆశ్చర్యపర్చాయి. దేవదూతలు అన్ని రకాల ఆకారాల్లో కన్పించారు. ఆ స్థలాల్లో విన్పించిన అద్భుత మధుర సంగీతాలీన్న అత్యంత ఆహ్లాదాన్ని కల్గించాయి. అట్టి అతి సుందర సుమధు గానాలెన్నడూ భూమి మీద వినలేదు. కాలము తెలియలేదు. నా జీవితాన్ని ఒక్కసారి తలచుకున్నాను. నేను ఎంతో నేరభారంతో గత జీవితాన్ని గూర్చి చాల చింతించసాగాను. నాకు సాక్షమిచ్చన అనేక క్రైస్తవ స్నేహితుల మాటల్ని నేనెందుకు వినిపించుకోలేని అసహాయుడనయ్యాను? క్రీస్తును గూర్చి అసభ్యకరమైన విమర్శలు చేఇస అపహాస్యము చేసానని చాల సిగ్గుపడ్డాను. నీనెంతో జ్ఞానం కల్గిన దాన్నేనే భ్రమలో ఎన్నో ఫిలాసఫీలలపై ధ్యాస నుంచి వ్యర్ధమైన మతాచారాలన్నీ వెంబడించాను. నాకవన్నీ ఏమీ ప్రయోజనకరంగా లేవని గ్రహించాను. నేను కోమాలో నున్న సమయంలో క్రీస్తు ప్రభువు న్ను చూడదలచారని యిద్దరు దేవదూతలు నాకు తెల్పారు. నేను చాల సందేహంతో భయపడ్డాను. యేసు నన్ను కొపపడతారనియు శిక్షిస్తారని భావించాను. " ప్రభూ, నేను నీకు వ్యతిరేకంగా ప్రవర్తించి నిన్ను నమ్మక నా చిత్తనుసారంగా జీవించి నిన్ను బాధించాను గనుక నా గత

అనుబవాలను బట్టి నీవెట్టి శిక్ష విధించిననూ విధేయతతో అనుభవించి అంగీకరించుటకు సిద్ధంగాన్నునని తెల్పాను. నేను శిక్షార్హురాలనని నమ్మాను. అంతలో విశాల స్థలము చెంతకు నన్ను తీసికొని వెళ్ళగా అది పర్వతాలతో చుట్టబడిన సౌందర్యమంతమైన ఆవరణం వద్దకు చేరాను. ఆ తర్వాత దూతలు అదృశ్యమయ్యారు. కనుచూపు మేర దూరంగా అతి పెద్దదైన కాంతివంతమైన బంగారు వస్తువు కన్పించింది. సూర్యుడు నా ఆకారానికి 6 వందలరెట్లు సైజులలో నున్న ప్రకాశిస్తున్న వస్తు రూపం కన్పించింది. అది నా వైపు చలిస్తూ వస్తున్నట్లున్నది. అది ఒక ఆకారానికి రూపమిస్తున్నట్లు గ్రహించాను.

నేను అతి స్పష్టంగా యేసుక్రీస్తే స్వరంతో మాట్లాడు వ్యక్తిగా ఆ కాంతికి రూపమొచ్చింది. ఆయన సన్నిధిని గ్రహించగానేనేను స్ప్రుహా కోల్పోయాను. క్రిందికి ఒరిగిపోయాను. నాకు చాల దుఃఖము కల్గి ఏడ్పు వచ్చింది. ఉక్కిరి బిక్కిరిగా ఊపిరి అందని స్థితిలో నేను చాల చింతిస్తున్నానండి అని మాత్రమే అనగల్గాను. నన్ను ఆప్యాయంగా నన్ను పైకి లేవనెత్తారు. నాపై ఏ మాత్రమూ కోపంగా లేరు. నా పై అతి శ్రద్ధ వహిస్తున్నట్లుగా నేను గ్రహించాను. ఆయన నాతో మాట్లాడసాగారు. అయితే నేను మరణించానని క్రీస్తు తలస్తున్నారా? అని ఆలోచించాను. నాల తంలపులన్నీ గ్రహించిన క్రీస్తు నాతో మాట్లాడినదేమనగా "నీవు మరణించలేదు. నేనునిన్ను మరణించు స్థితిలో నుంచను" అని హృదయ రహస్యము ఎరిగిన క్రీస్తు తలంపులు పుట్టకమునుపే సమస్తమును తెలిసికోగల్గిన సమర్థుడు దేవుడే కదా! నేను క్రీస్తు కొద్ది సమయాన్ని కలసి గడిపాము.

మా యిద్దరి మధ్య జరిగిన సంభాషణలలో జీవం, మరణము, జీవిత ధ్యేయాన్ని గూర్చి అతి సున్నితంగా చర్చించుట, సాధారణ సంభాషణ రూపంగా కొనసాగింది. ఆ సమయంలో దేవుని గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని అతి స్పష్టంగా గ్రహించగల్గాను. క్రీస్తు మానవుడి రూపంలోనుంటారనియు, ప్రతి వ్యక్తిలో వ్యక్తిగత సహవాసం కల్గియుండాలని ఆశిస్తారనియు, నాకు జీవిత పరమార్థాన్ని సూటిగా వివరించాడు. ప్రతి వ్యక్తి ఈ భూమిపై జీవించటుకూ సృష్టించబడ్డారు. ప్రతి వ్యక్తికి చేయదగిన కర్తవ్యం దేవుడు నిర్ణయించారు. నా పట్ల కూడా దేవునికి ప్రత్యేక ఉద్ధేశ్యముందని తెలిపారు.

**దేవుడు నా గూర్చి తెల్పిన సందేశం :**

అమ్మా, నే చెప్పు మాటల్ని గ్రహించు. జీవితము ఒక పుస్తకము. ఆ పుస్తకానికి ఆరంభము, అంతము వుంటుంది. దానిలో కొన్ని అధ్యాయాలు యిమిడి వుంటాయి. కొన్ని పేజీలు చదివేసరికి నీకు సరిగ్గా అర్ధము కాకపోవచ్చు. ఆ రచయితను ప్రశ్నించి, ఎందుకీ విషయాలన్నీ వ్రాసిపెట్టారని అడుగవచ్చు. తర్వాత రెండు అధ్యాయాలు కూడా అర్ధరహితలే కావచ్చు. ఇక చదువుట కొనసాగించగా అర్ధవంతంగా వుండి ఆసక్తి కల్గిస్తుంద. పుస్తకము పూర్తిగా అర్ధమయిపోతుంది. నేనే మీ అందరి జీవితాలు పుస్తకంలో వ్రాయగల్గిన రచయితను. అమ్మా, నేను నీ గూర్చి పూర్తిగా పుస్తకంలో వివరాలన్నీ వ్రాయలేదు. యింకా వ్రాయవలసింది చాల వుంది. అమ్మా, నీవింకా చాల చిన్న వయస్సులోనె వున్నావు. 17 సంవత్సరాలు మాత్రమే గడిచాయి. నీవు అనుభవించవలసిన జీవితం చాలా ఉంది. నీకున్న బాధలన్నీ నిన్ను చాల దుఃఖపరచి నిరుత్సాహాన్ని కల్గించవచ్చు. నా ద్వారానేనీకు ఎంతో మంచి జీవితం ని ముందుగా నున్నదని గుర్తించు.

నీవు ఎంచుకున్న మరణము సరియైనది కాదు. మరణాన్ని సరిగ్గా ఎదుర్కొనుట ఏదనగా నా ద్వారా జీవితానికి పరమార్ధమును గ్రహించాలి. దాని ప్రకారమే జీవించాలి. ఆ తర్వాత నేనున్న చోట సదా జీవించుటయే నీవు నా దగ్గరనున్న ఆనందాన్ని స్వీకరించుటకే నిన్ను బ్రతికించాను. నీవు మరణించవలసినపుడు నీవెంతో శాంతిని పొందుతావు. స్థిర నిశ్చయతలో నన్ను చేరుటకు సంతోషించగలవు. అప్పటి వరకు నేను కోరిన రీతిగా జీవించుటకు సంసిద్ధంగా నుండాలని గుర్తుంచుకో. మనము కలసి నడువవలసిన మార్గము చాల ఉంది. యీ మాటలన్నీ యేసునాకు చెప్పిన వెంటనే నాకు జ్ఞానోదయము కల్గింది.

నేను గొప్ప నిరీక్షణను కల్గియుండి, జీవించాలనే ఆపేక్షతోనా జీవితాన్ని పరిపూర్ణంగా ముగించుటలో ఒక ప్రత్యేకధ్యేయాన్ని గురిని కల్గియుండాలనే దృఢనిశ్చయత కల్గి జీవించుటకు సిద్ధపడ్డాను. అతి సామాన్యంగా సులభపద్ధతిలో సున్నితంగా నేను ఎలా జీవించాలో నేర్పించిన క్రీస్తుకు కృతజ్ఞత తెల్పుచూ ప్రార్ధించసాగాను. దేవుడు సృష్టికర్త, సర్వాంతర్యామి అయినను నాతో అతి ప్రేమగా స్నేహితునివలె నా స్థాయికి తగినట్లుగా అర్ధవంతంగా మాట్లాడుటను బట్టి ఆశ్చర్యంతో ఆనందించాను. ఆయన ఫిలాసఫీ చాల క్లిష్టమైనది సంశయాన్ని రేకెత్తించేది కానేరదు.

అవి నాకేమీ కంగారునుగానీ భయాన్నీ కల్గించనందున యితరులకు నా అనుభవాల్ని సులభంగా తెల్పుటకు సంశయించలేదు. అప్పటికే నేను 5 సార్లు నన్ను నేను మరణానికి అప్పగించుకున్నానని క్రీస్తే నాకు తెలియజెప్పారు. అన్నిపర్యాయాలలో క్రీస్తే నన్ను మరణము నుండి జీవములోనికి బ్రతికించి రక్షించానని తెల్పారు. ప్రతి సందర్భములో నా కొరకు సాక్షమిచ్చుటకు వ్యక్తులను నాకు సిద్దపరచి నన్ను ఆదరించారు. ఎంతో కాలం నుండి నన్ను తనవైపు ఆకర్షించుకొని తన దృష్టిని నాపై నిలిపి, నేను ఆయననే నమ్మి ఆశ్రయించాలని చాల ఆశించారు. నాకు మరణస్థితి చేరిన 11 రోజుల కోమా దిశలో యేసు సందించి నేర్పిన పాఠల తదనంతరము నేను సజీవంగా సామాన్య ఆరోగ్యంతో లేచి కూర్చొనగల్గాను.

నేను మరలా క్రీస్తుతో సమయాన్ని గడపాలని ఆశించాను. నేను లేచి కూర్చునటకు ముందుగా ప్రభువు ఆజ్ఞాపించిన మన పరిచారకులైన దూతలు యిద్దరునన్ను బ్రతికి జీవించడానికై సిద్ధపర్చగా నేను నిరాకరించాను. నాకు క్రీస్తు సన్నిధి కావాలని కోరాను. బలవంతంగా నన్ను తిరిగి ఒక పెద్ద సొరంగము గుండా నన్ను వెంటబెట్టుకొని తీసికొని రాగానే ఆస్పత్రిలో నేను సృహ పొందాను. నేను లేచి కూర్చునగల్గినను పూర్తిగా సాధారణ వ్యక్తిగా నడుచుట, మాట్లాడుట నా పనులు చేయగల సమర్ధత పొందుటకు కనీసము మూడు నెలలు వేచియుండవలసి వచ్చింది. డాక్టర్లు ఆశ్చర్యపడిన దేమనగా కోమా చేరిన వ్యక్తులకు మెదడు పనిచేయుటకు అసాధ్యమగును. ఆస్పత్రిలో డాక్టర్ల వద్ద పరిచర్య చేయు నర్స్ చెప్పినదేమనగా “అమ్మా, నీవు చాల అదృష్టవంతురాలవు. నీవలె కోమానుండి సామాన్య వ్యక్తిగా జీవించేవారు చాల అరుదుగా వుంటారు. నన్ను గమనించి చూచిన వారంత నా స్థితిని గమనించి అదేరీతిగా ఆశ్చర్యచకితులై మాట్లాడుచున్న రీతిని బట్టి, నాగతం, నా స్థితి గ్రహించి నాలో నేనే ఆశ్చర్యపడి యేసును స్తుతించాను.

నా పరిస్థితి తలంచినా నా శరీరము జలదరించింది. ఎందుకింత ప్రేమ నా పట్ల క్రీస్తు చూపించారు? ఎన్నో కోట్ల ప్రజలు జీవించు యీ లోకంలో నా పరిస్థితి గమనించి నాతో మాట్లాడి నాకు బోధచేసిన జీవితాశయాలు చెప్పుటకు నేనేపాటిదానను? నా స్థితి ఏపాటిది? ఎన్నికలేని నన్ను జ్ఞాపకము చేరికొను దేవుడిని దావీదు స్తుతించిన రీతిగా నా హృదయము కృతజ్ఞతతో దుఃఖ భారంతో నిండిపోయింది. నా అద్భుత అనుభవమంతా కేవలం కల ఏమాత్రమూకానేరదు. క్రీస్తుచెప్పిన ప్రతి

మాట అక్షరసత్యంగా ప్రతి క్షణము నాలో మారు మ్రోగుతూ నన్నీ ఉక్కిరి బిక్కిరి చేయసాగాయి. నా ప్రియ యేసు నన్ను రక్షించుటకు నీనెంత మాత్రము తగిన దానను కాదు. కొన్నిసార్లు క్రీస్తు చెప్పిన సందేశము పై నాకు సంశయాలు ప్రశ్నలు కల్గేవి. ఆయన దయ కృపా క్షేమాలు నన్ను వెన్నంటి నడిపించాయి. నన్ను బ్రతికించి తిరిగి బ్రతకాలి, మరణం దాటించాలనే క్రీస్తు ఆశయం మేరకు ఆయన నా జీవితం ద్వారా ఏమి కోరుకుంటున్నాఁడు? నీనెలా జీవించి ఆయనను సంతోషపర్చగలను? అన్ని మార్గాలు చివరకు ఒక గమ్యం చేరిన రీతిగా గతంలో హిందువనితగా నేను పూజించిన గణపతి, కృష్ణ హనుమాన్, లేక హిందూ దేవతలంతా నాకెన్నడూ కనబడలేదు, మాట్లాడలేదు, ఏమీ బోధించలేదు.

నేను బ్రతకాలని కోరుకున్న క్రీస్తు ప్రభువే నిజదేవుడు, గొప్ప స్వస్థతనిచ్చువాడు, రక్షణకర్తగా గుర్తించాను. నాకు జీవితానికి అర్థం గ్రహించు రీతిగా సద్బోధ చేసినదెవరు? నా జీవితం ముగింపు చేరి మరణపు అంచున నున్న నన్ను రక్షించారు. క్లిష్ట పరిస్థతులలో దర్శించిన క్రీస్తు నా ఆరాధ్య దైవమని నిర్ణయించుకున్నాను, ఆస్పత్రిలోనె మంచము మీదనె క్రీస్తును ప్రార్థించాను. "క్రీస్తు దేవా, నేను ఏ రీతిగా ప్రార్థించాలో నాకు తెలియదు. ఈ రీతిగా నేను ప్రార్ధించుటకు యిష్టపడుచున్నాను. నేను గతంలో జీవించిన రీతిగా మరలా నేను జీవించలేను. నేనెలా జీవించాలో సరిగా బోధించారు గనుక మీరు కోరిన రీతిగా బోదించిన పద్ధతిలోనె జీవించాలని ఆశించి, ఉత్తమ ఆదర్శాలతో అర్ధవంతంగా మంచి ధ్యేయంతో జీవించుటకు నిర్ణయించుకున్నాను.

ఏ రీతిగా ఎక్కడ నుండి నా నూతన జీవితాన్ని ఆరంభించాలో నాకు అవగాహన లేదు గనుక మీరే నాకు మీ మార్గాన్ని చూపండి. నీ మీద నేనుమ్మకముంచుకొని నీపై ఆధారపడుచున్నాను. నాకు మీరే సహాయము చేయండి. నేను ఒక సత్ క్రైస్తవ వనితగా జీవించాలని నిర్ణయించుకున్నాను. ప్రభూ, మీరే నాకు తోడుగా నుండి నేర్పించండి. నిన్నే నమ్ముకున్నాను". యీ రీతిగా నా హృదయవేదన ప్రభువు పాదాలపై నుంచాను. నా ప్రార్థన ముగించిన వెంటనే నా హృదయంలో దుఃఖ భారమంతా తొలగిపోయింది. గొప్ప శాంతి నా హృదయమంతా ఆవరించింది.

నా ప్రార్ధన చాల సామాన్యమైన చిన్న ప్రార్ధన కావచ్చును గానీ, అమాయకంతో వినయంతో యాదార్ధంగా నమ్మకంగా చేసిన ప్రార్ధన వలన నా హృదయములో నుండి

ప్రేమ కృతజ్ఞత ఆరాధనలో వచ్చిన మాటల ప్రభావము క్రీస్తు హృదయాన్ని తాకిందని నమ్మాను. గతంలో ఏనాడు యీ రీతిగా నేను అనుభవించలేదు. గతంలో ఎందరి దేవతలనో పూజించిన రోజుల్లో యిట్టి అనుభూతికరువైంది. యీ అనుభవాల తర్వాత నీనోకనూ తన వ్యక్తిగా మారాను, నాలో గతంలో నున్న ఆగ్రహము, పగ, సంశయాలు చిరాకులు నిరాశ యివన్నీ తోలగిపోయాయి. నాలో గొప్ప నిబ్బరము నిలిచింది. ఉత్తమ విలువలు ఆదర్శాలు గల మంచి వ్యక్తిగా నిలిచాను, నా అంతరాత్మలో అంతులేని ఆనందం, తృప్తి నిలిచాయి.

నా జీవితంలో ఊహించని నెమ్మదిలో ఆత్మీయ స్వస్థత పొంది బాల్యంలో నేనెదుర్కున్న చేదు అనుభవాల జ్ఞాపకాల నీడలన్నీ తొలగిపోయాయి. నా వలె భయంకరంగా అవమానకరమైన మానభంగం ద్వారా భంగపడిన అనేక అమాయక స్త్రీల జీవితాల్లో చీకటి తొలగించి చిరుదీపాన్ని వెలిగించి వారిని ఆదరించసాగాను. అట్టివారిని క్రీస్తు ప్రేమించి, దీవించి సరిక్రొత్త జీవితాన్ని నాకిచ్చినట్లేయిస్తారన్న నా అనుభవ సాక్షాన్ని వివరించి ధైర్య పర్చు పరిచర్య ప్రభువే నాకు నేర్పిస్తున్నారు. దేవుని దృష్టిలోనేను అతి సౌందర్య వలెనున్న నిశ్చయతతో దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడనియు, నన్ను నన్నుగా అంగీకరించుటకాశిస్తున్నాడనే నిశ్చయత కల్గినందులన గతంలో వలె చేయి మణికట్టు కొసికోనే యాత్నలన్నీ విరమించుకున్నాను. క్రీస్తు నా పట్ల చూపిన ప్రేమను గూర్చి వివరించగా నమ్మలేని రీతిగా కొందరుని పైకి ఎగువవేసి నవ్వుకోవచ్చుగానీ, క్రీస్తు ప్రేమకు నేను ప్రత్యక్షసాక్షిని అర్హత లేని నాకు ఆయన దయ చూపినచో అందరి విశ్వాసులతో మాట్లాడినట్లుగా మాట్లాడుచున్న రీతిని బట్టి ఆనందిస్తున్నాను. ఉన్నత భవిష్యత్తు చేరుటకై ఆయన నన్ను చేయుపట్టి నడిపిస్తున్నారు. నా అను భవాన్ని నమ్మలేక కలకావచ్చును లేదా మెదడుకు ఆక్సిజన్ లేక మరణము చేరి మరలా బ్రతుకుట ఆసాధ్యమని కొందరను కొవచ్చు కానీ నా మర్పుకల జీవితమేనా నిజక్రీస్తులో దర్శనం, బోధను పొందానని నమ్మాలి. నా స్వకీయులంతా నా జీవితంలో మార్పుకై ఆశ్చర్యపడతారు? అదే దైవశక్తి ప్రభావము నా అనుభంలో క్రీస్తే నిజమైన దేవుడు రక్షకుడు హల్లెలూయ.

# నిజమైన మార్గం, వెలుగు, జీవమైన రక్షకుడు యేసుక్రీస్తుని నమ్మాను

**మోహన్ నీరజ్, దక్షిణకొరియా.**

మత్తయి 5:39



" నిన్ను కుడి చెంప మీద కొట్టువాని వైపునకు ఎడమ చెంప కూడా త్రిపుము". ప్రభువు నామములో మీకు శుభాకాంక్షలు తెల్పుచూ, నా అనుభవ సాక్షము వివరించాలని ఆశిస్తున్నాను. నా పేరు మోహన్ నీరజ్, నేను బాల్యం నుండి చాల భక్తితో హిందూ మతాచారాలన్నీ క్రమంగా ఆచరిస్తూ గుళ్ళు గోపురాలన్నీ దర్శిస్తూ ప్రతి దేవుళ్ళ బొమ్మలకు మ్రొక్కుతూ గడిపేవాడిని. నా జామెట్రీబాక్స్ నిండా అన్ని రంగులలో దేవుళ్ళ పటాలను దాచుకొని తలంచు కొనేవాడిని. పెద్దయ్యాక సెల్‌ఫోనులో అన్యదేవతల ఫోటోలను సేవ్ చేసుకొని చూచుకొనే వాడిని. నేను ఒక మంచి సాంప్రదాయం గల కుటుంబములో అమ్మాయితో వివాహం స్థిరపడింది.

నాతో ఆమెకు ప్రధానము జరిగిన వెంటనే నా సెల్‌ఫోన్ ఫోటాలలో దేవుళ్ళను నా కాబోయే భార్య గౌరవించాలని ఆమెకు సలహా ఇచ్చి దైవిక భద్రత నావలె కల్గియుండాలి దేవతలు దీవిస్తారని తెలిపాను. ప్రతి భర్త కోరిక కూడ అతని కండ్లతోనె లోకం చూడాలి అతని అభిరుచులన్నీ గౌరవించాలనే ఆశ వుంటుంది కదా! అతనికేమి యిష్టమో అదే బార్య యిష్టపడాలి. అతను ప్రేమించే వ్యక్తులనే ప్రేమించాలనే అధిపత్యంగా వుండే సామాన్య హిందూ కుటుంబ కోరికలుండేవి. నేను దేవుళ్ళ ఫోటోలు దాచుకోమన్న సలహాను కొట్టి పారేసి, అదేమీ కుదరదండీ, అని చాల సున్నితంగా సౌమ్యంగా తాను యేసుక్రీస్తును నమ్మానని తెల్పింది. అంతేకాదు ఆమె నమ్మిన నమ్మకాలకు వ్యతిరేఖంగా తానే పనినీ చేయలేనని తెల్పింది. నాకు ఆ క్షణంలో బాధగా తోచిననూ ఆమె తొణకని నిబ్బరమైన విశ్వాసాన్ని కదిలించలేకపోయాను. మేమిద్దరము విభిన్న విశ్వాసములో చాల బలమైన సిద్ధాంతాలను నమ్మి అంచంచల విశ్వాసం కాపాడుకొనుచున్నాము. ఎందుకో నా ప్రార్ధనలకు జవాబు వచ్చు విధమును మంచి నాకాబోయే భార్య క్రీస్తు నామంలో చేసే ప్రార్ధనలన్నీటికీ వెనువెంటనే జవాబులు

లభించుట నన్ను చాల ఆశ్చర్యపరిచేవి. నా అహంకారాన్ని వదలి, ఏదైనా సమస్య చిరాకు పెట్టగానే ఆమెతో సంప్రదించి ప్రార్ధించమని అడుగగానే ఆమె మంచి విశ్వాసము భక్తితో ప్రార్ధించగా మంచి జవాబులు పొందేవాడిని. మా విశ్వాసంలో మా దారులు వేరైనా మేము ఘర్షణ పడలేదు ఎందువలననగా, నా నమ్మకంలో అన్ని దారులు కలసి రోమ్ చేరతాయి, అన్ని నదులు ప్రవహించి సముద్రాన్ని చేరతాయి. అన్ని మతాలు చివరకు ఒకే దేవుడిని కోలిచే ధన్యత లభిస్తుంది. నాకెందుకో కోపం చిరాకు కల్గాయి. ఆమె స్థిరమైన అచంచల భక్తితో చేసే ప్రార్ధనలు సమస్యలు ఛేదించేబడుటను బట్టి, ఆమె క్రీస్తు పట్ల నమ్మికమును నేను కదిలించలేనని తెలిసి నీనే ఆమె విశ్వాసమును మన్నిస్తూ క్రీస్తు కూడా నేను నమ్మిన దేవతలు దేవుళ్ళ పటాలలో ఒకనిగా చేర్చదలచాను.

**నా భార్య తమ్ముడి పట్ల ప్రభువు చూపిన అద్భుత స్వస్థత :**

నా జీవితంలో గణనీయమైన మర్పు కల్గిన అద్భుత ఘట్టమేమనగా నా భార్య ఒక డాక్టరుగానుంటుంది. ఆమె తమ్ముడు 20 సంవత్సరముల వయస్సులో భయంకర ప్రమాదము నెదుర్కొన్న మరణము అంచునకు చేరాడు. అతను సృహలో లేక 84 గంటలు ఐ.సి.యులో ఆస్పత్రిలోనున్నాడు. ఇక వారి తల్లిదండ్రులు వారు నమ్మిన దేవత కనికరించగలరేమోనని చాల పూజలు చేసారు. ఎవరూ దయ చూపలేదని నిరాశపడి కృంగియుండగా, నయోడాలో నున్న ఒక పాస్టరుగారు క్రైస్తవునిగా ప్రార్ధన ద్వారా స్వస్థత కల్గునని చెప్పగా వారిని ఆశ్రయించారు. ఆ పాస్టరు గారి పేరు ధామస్‌గారు. ఆయన పరిశుద్ధాత్మతో నిండినవాడై విశ్వాస సహిత ప్రార్ధన రోగిని స్వస్థపర్చునన్న వాగ్ధానము ఆధారంగా తక్షణము కోమానుండి కోల్కోని లేచుట చూచిన అద్భుతము ద్వారా యింటిలోని వారంతా క్రీస్తు శక్తిగల నిజదేవుడు అని తలంచి పిలువంగానే పలికే దేవుడు. స్వస్థపర్చు రక్షకుడని నమ్మానని వెనక్కు తిరగలేదు.

ఆ క్షణం నిలిచి నా భార్య క్రీస్తు పట్ల నమ్మకములో అన్య దేవతలకు పూజచేయుట ఆపివేసి ప్రార్ధనలు చేయుటకారంభించింది. నాకు వచ్చిన సమస్యలు ఆమెతో సంప్రదించగా అద్భుతంగా వెంటనె జవాబు రావడం నాకు ఆశ్చర్యం కల్గించి, ప్రార్ధనలపై నేను ఆధారపడు కృపనిచ్చింది. ప్రతి సమస్యకు జవాబు లభిస్తున్న మంచి జవాబులను బట్టి నా భార్య మంచి సన్నిహితంగా క్రీస్తు ప్రేమను రుచి చూచి యెహోవా ఉత్తముడని ఎరగాలనే తపనలో కనిపెట్టేది. మే నెల 2005వ సంవత్సరంలో ఉ ద్యోగము నిమిత్తము దక్షణ కొరియా వెళ్ళాను. పని స్దలంలో చాల పెద్ద సమసమ్య

ఎదురైంది. ఎన్నో విధాల పరిష్కరించదలిచిననూ కుదరలేదు. చాల నిరాశతో చిరాకుతో కంగారుతో గడిపాను. నా మనస్సులో చిరాకును ఆరోజుల్లో పెండ్లికి ముందే ప్రధానం చేయడిన భార్యతో సంప్రదించాను. ఆమె నా పరిస్థితి సరిగ్గా గ్రహించింది. నా పనిలో ఒత్తిడి గూర్చి వివరించాను.

నా సమస్యలను చెపుట పని విషయలేమీ అర్థము కావని వివరించపోయిననూ ఆమె నా గొంతులో నున్న ఆత్రుత, చింతను గ్రహించింది. ఆమె వెంటనే "నేను నమ్మిన క్రీస్తు ప్రతి సమస్యకు జవాబునిచ్చు సమర్థుడు గనుక ప్రార్థించగలనని తెల్పింది. ఆమె ప్రార్థించిన వెంటనే జవాబు కన్పిచింది. గత రెండు వారాలుగ ఆజవాబు కన్పించని పరిస్థితి చాల సుళువుగా ప్రార్థనా ఫలితంముగా పరిష్కరించబడింది. మా వివాహము ఘనంగా జరిగింది. ఆ సంవత్సరము డిసెంబరులో చైనాలో ప్రవేశించి నా ఉద్యోగ ధర్మము నిర్వహించే కాంలో మరోకసారి సమస్య ఎదురైంది. పనిలో నున్న వారమంతా ఆ ప్రొజెక్టు ముగిసిపోవు ప్రమాదంలో నుండగా, కొరియాలో నుండగా నా భార్య ప్రార్థించిన వెంటనే జవాబు పొందిన అనుభవం ద్వారా మరలా ఆమె నమ్మిన క్రీస్తుతో సంప్రదించాలని వేడుకున్నాను. ఆమె మరలా క్రీస్తు నామంలతో ప్రార్థించి, ప్రవచనాత్మకంగా జవాబునిచ్చింది. మీ పని చేసే టీమ్‌నకు అపజయమురాదు. ఆ మరుసటి రోజు ఉదయాలన్నే ఆఫీసుకు చేరాను. వెంటనే ఉత్సాహంగా సమస్య తీరిందన్న వార్త విని ఆశ్చర్యంతో ఆ దేవుని తలంచాను. పరమానందభరితుడైన నా భార్యకు ఫోను ద్వారా యీ మంచి వార్తను తెలిపాను.

నా భార్య వెంటనే దేవుని ఉపకారాలను వరువక సాక్షం చెప్పలని ఆ చర్చిలో చెపుట మంచిదని తెల్పింది సరేలే అని తప్పించుకున్నాను. నా భార్యతో కలిసి చర్చికి ఆదివారము వెళ్ళుట నా జీవితంలో క్రొత్త అనుభవము. ఎంతో అత్సాసక్తితో గొంతెత్తి పాటలు పాడుట నాకు చాల వింతగా తోచింది. ఆరోజు వేదికపై ప్రసంగించిన వ్యక్తి చాల ఠీవిగా నిబ్బరంగా ధైర్యంగా క్రీస్తు గూర్చి మాట్లాడుగ ప్రప్రథమంగా విన్నారు. కొదంరు మధ్యలో ఉద్రేకంతో ప్రార్థనలో కన్నీరు కార్చుట గమనించాను. పరిశుద్ధ ప్రభవు రాత్రి భోజన సంస్కారము ఆచరించారు. రొట్టె ద్రాక్షరసం స్వీకరించి ప్రార్థించారు. నా భార్య నాపట్ల జరిగిన అద్భుతాల గూర్చి బహిరంగ సాక్షము చెప్పాలని కొరగా నాకేమీ నడిపింపు రాలేదు. నా భార్యతో చేసి నిభందనను బట్టి అది నిలుపుకోదలచి ప్రార్థన ద్వారా సమస్య సరిష్కరించబడిందని సమస్య పరిష్కరించబడిందని పాస్టరు

గారితో వివరించాను. పాస్టరుగారు నామాట విని ఆనందించి క్రీస్తు గూర్చి మరి ఎక్కువగా చెప్పాలని ఆశించారు.

ఆయన మాటలను బట్టి క్రీస్తు యొక్క ఔన్నత్యాన్ని వివరించుట నాకు నచ్చలేదు. “నన్ను క్రైస్తవునిగా మార్చాలని ప్రయత్నిస్తున్నారా”? అని ప్రశ్నించాను. నాలో నున్న అయిష్టతను సూటిగా తెలిపాను. “నేను అన్ని దేవుళ్ళను ఒకే మనస్సుతో ఆరాధిస్తాను. మీ క్రీస్తేమీ ఎక్కువ కాదండి” అన్నాను. నాకు అన్ని మతాలవారు స్నేహితులున్నారు. సిక్కులు, ముస్లిములు, క్రైస్తవులు వీరందరి నమ్మకాలు చివరకు ఒకే దేవునిలో కలుస్తాయని నా ధృఢనమ్మిక. నా దృక్పథంలో దేవుని యందలి నిజమైన భయము భక్తి ప్రతి వ్యక్తికి నిత్యావసరము. మతం మార్చుకొనుట మంచి పనికాదని నమ్మాను. నేను చాల కోపంగా చిరాగ్గా మాట్లాడిననూ చాల సహనములో ప్రేమతో నాపట్ల దయంగా ప్రవర్తించి, నన్ను భోజనమునకు రమ్మని వారి యింటికి ఆహ్వానించరు. నా భార్య గౌరవించే వ్యక్తి గనుక పాస్టరుగారింటికి వెళ్ళాము. ఎంతో ఆప్యాయంగా మమ్ములను వారింటికి ఆహ్వానించి బల్లవద్ద కూర్చోని భోంచేయాలని ఎన్నో రకాల వంటకాలతో సిద్ధం చేసారు. బల్లవద్ద చిన్న ప్రార్ధన చేసారు. భోజనం తిను వారందరిపై ఆశీర్వాదం కల్గాలని ప్రభుని వేడుకున్నారు.

మేము నిష్క్రమించు సమయాన మరలా ప్రార్ధించారు. “మోహన్ నీరజ్ గార్ని దీవించండి. ప్రభువు వారి ఉద్యోగంలో సమర్ధునిగా కాపాడండి. ఆయన తలపెట్టిన కార్యాలన్నీ సహలము చేయండి. రాకపోలకలలో తోడుగా నుండండి. వీరి కుటుంబాన్ని దీవిచండి” యీ రీతిగా ప్రార్ధించారు. నేను గతంలో పాస్టరుగారి పట్ల చూపిన ఆగ్రహము నిర్లక్షమునకు బదులుగా ఆయన నాపట్ల చూపిన వినయము, ప్రేమ, సాక్షమము కోరి ప్రార్ధించిన రీతిని గ్రహించి, నా అంచనా తారుమారైంది. నేను యిల్లు చేరాక క్రీస్తును ప్రేమించే వారికి చాల సహనముంటుందా? కోపము బదులు దయ కన్నించు ఔదార్యముందా? నాలో నీకు కలవరము ఆరంభమయింది. నేను ఏది మాట్లాడినా , ఏమి చేస్తున్ననూ, అందరూ యింటివద్ద, ఆఫీసులో కూడా వ్యతిరేఖత ఎదుర్కొన్నాను. నాపై నిందలు రాసాగాయి చేయని నేరానికి నేను విమర్శంచబడగా నా భార్యను నిందింఆచాను. ఆమె బలవంతంగా చర్చికి తీసికొని వెళ్ళిన నాటి నుండి నాకు శాంతి కరువయిందని గోడవపడ్డాను. నా భార్య శాంతంగా చెప్పినదేమనగా చూడంది, నేను మిమ్ములను విడిచి వెళ్ళగల్గిననూ, నేను నమ్మిన ప్రభువును వదిలిపెట్టలేదని

గ్రహించండి”. నాలో అలజడి చెలరేగింది. నాకు నా భార్య సలహాలు ప్రార్ధనలు చాల అవసరము. అత్యవసర పరిస్థితుల్లో ఆమె ప్రార్ధన నన్ను సంరక్షిస్తుంది. ఆమె నాకు చాల ఆదరణనిస్తుంది. ఆమె నాకు చాల ఆదరణనిస్తుంది. సహకారమిస్తుంది. ఆమె విశ్వాస జీవితం, నమ్మికలో కూడిన ప్రార్ధనలకు దూరమైతే చాల కష్టముల నెదుర్కొవాలని భయపడ్డాను. ఆ రోజుల్లో, నా సోదరునితో భిన్న అభిప్రాయలవల్ల ఆ ప్రాంతం నుండి దూరంగా క్రొత్త యిల్లు వెదకి వెళ్ళాలనే నిర్ణయమునకు దారి తీసింది.

దేవుడే యీ ప్రాంతం నుండి అబ్రహామును లోతు నుండి ప్రత్యేకించుకున్న రీతిగా నన్ను దూరపర్చారు. నా భార్య నీతూను ప్రార్ధించమని అడిగాను. మా మామగారి స్నేహితుడు ఆయన యిల్లును ఆశ్చర్యంగా మీకొరకు సమకూర్చారు. అడ్వాన్సు డబ్బు లేకుండా అద్దె యింటికి వెళ్ళుట అసాధ్యమయిననూ అద్దె డబ్బులు లేకుండా యింటిలో చేరమని దయ చూపుట దేవుని కృపయే. నా భార్య చేసిన ప్రతి ప్రార్ధననూ ఆమె నమ్మిన క్రీస్తు ఆలకించి జవాబిస్తూన్నారు కదా! నేను కూడా నేను నమ్మిన దేవుళ్ళను ప్రార్ధించి పూజిస్తూనె వున్నాను గానీ నాకు జవాబెన్నడూ రాలేదుకదా! ఈ రీతిగా ఆలోచనలారంభించాను. నా భర్య తన నమ్మకాలన్నీ దైవ గ్రంధములో వాగ్దానాలు నమ్ముట క్రీస్తును క్రీస్తు జీవితాన్ని సువర్తాను అంగీకరించటను బట్టి ఆయన ప్రసన్నతతో ఆయన పేర ఏది అడిగినా ఇస్తానని బైబీబలులో చెప్పారని స్పష్టీకరించింది.

ఆమె చెప్పిన మాటలు నమ్మాను. బైబీలు కావాలని అడిగాను. అది చదువుట కారంభించాను. నేను స్వార్ధంతోనె చదవదలిచాను. కేవలము దైవ వాక్యాన్ని నమ్ముట వలన ప్రార్ధనలకు జవాబెట్లు లభిస్తుంది? యిదే సత్యాన్ని నిరూపించాలని ఆశించాను. పంతంతో చదువసాగాను. కింగ్స్ జేమ్స్ బైబీలులో ముత్తయేసు వార్తతలో ఆరంభించాను. మొదటగా నాకేమీ అర్ధం కాలేదు. వంశావలి  గమనిస్తే చాల బోరుగా తోచి, యిక చదవలేనని, ఆపివేయదలచాను. ఎందుకో పూర్తిగా చదివి పరీక్షించాలని ఎంచాను. సరిగ్గా కొండమీద ప్రసంగము గల మత్తయి 5వ అధ్యాయము చాల ఆసక్తికరంగా కన్పించింది.

మత్తయి 5:39

క్రీస్తు సహనములో జీవించాలని ప్రబోధుమలో ఒక చెంప మీద కొట్టినచో మరోక చెంపను త్రిప్పాలన్న సత్యం మహాత్మగాంధిగారు జాతిపితగా తెల్పారు. ఒక్కమాట

నాకు తెలసుగానీ, మరెన్నో గొప్ప విలువైన మాటలు చదువగా నా ఆత్మీయ నేత్రాలు తెరువసాగాయి. వింతైన ప్రశాంతన నా గుండెల్లో నిలిచింది. నా శరీర ఆత్తమలలో ఉల్లాస భరితమైన ప్రశాంతతా భావం గుండెల్ని నింపేసింది. నాకేనాడూ ఆ భావం తోచలేదు. ఎన్నో ఆధ్యాత్మిక స్థలాలు దర్శిచాను. ఎన్నో పూజలు శ్రద్ధతో చేసానుగానీ, ఏనాడు నాలో ఆ వింత ఆనందం తృప్తి కలుగలేదు. నాకు యిహలోక సంబంధంగా ధనము, పలుకుబడి, బలగం అన్నీ వున్నాయి. కొరతలేని జీవితంలో అశాంతి శూన్య భావంవెన్నంటేది. బైబీలు ధ్యానంలో అదంతా తొలగి గొప్ప నెమ్మది పొందాను. గతంలో గొప్ప జీతముతో ఎన్నో దేశాలు ఉద్యోగరిత్యా తిరిగి ఎన్నో గొప్ప స్టార్ హోటళ్ళు సంచరించాను. వినోదాలు తిలకించాను. కానీ క్రీస్తులోనె తృప్తి సంతోషముంటుందా? ఆలోచించని క్రీస్తు పల్కిన గొప్ప మాటలు నాలోఆశ్చర్యన్ని కల్గించాయి. ఎన్నో గొప్ప పుస్తకాల్లో ఎన్నో భావాలు చదివానుగానీ హృదయము స్పందించిన అనుభవము మొదటిగా "లోకానికి వెలుగను నేనే, నేనే ఏకైక మార్గాన్ని, సత్యాన్ని, జీవాన్ని. ఆది అంతము నేనే. యీ విలువైన ఆర్ధవంతమైన వాక్యాలు వాగ్ధానాలు మృదు మధురమైన తప్పిగొన్నవానికి దాహం తీర్చుట రీతిగా నాలో తృష్ణ అధిక పుస్తకాలలో గొప్ప పుస్తకమైన బైబీలు చదువుటకారంభించింది. ప్రతి ఉదయాన్నె దైవవాక్యం చదువుట కారంభించేవాడిని. అనుదినము నూతనంగా ఆయన ప్రేమను చవిచూచేవాడిని. అత్యానంద భరితుడనై నూతన శక్తి నాలో నిలిచేది. పరిశుద్ధాత్మ నింపుదల ఏమిటో అనుభవం కల్గింది. ఆయన సన్నిధి ఎట్లుంటుందో నా భార్య ఎందుకింతగా క్రీస్తును ప్రేమించిందో గ్రహించాను. క్రీస్తు చెప్పిన ఉపమాన సందేవాలన్నీ నాలో గొప్ప ఆర్ధవంతమైన విజ్ఞాన వివేకాలను కల్గించాయి. యిర్మియాలో చెప్పిన వాగ్ధానాన్ని స్వతంత్రించుకోగల్గాను. " నాకు మొఱ్ఱ పెట్టుము. నీను నీకు ఉత్తరమిచ్చెదను".

యిర్మియా 33:3 "నీవు గూఢమైన సంగతులను నీకు తెలియజేతును".

శ్రమలో మొఱ్ఱపెట్టాలి. జవాబులభిస్తుందనియు, ఆయనే మంచి కాపరి. పచ్చికగల ప్రాంతాలకు నడిపించగలరనే వాగ్ధానాన్ని బట్టి నా భార్య ద్వారా పాస్టరు గారి సందేశాల చింత గొప్ప పాఠాలునేర్పించారు. నేను తెలసికోలేని నిగూఢ సత్యాలెన్నో ఎందరికో తెలియని అమూల్య పెన్నిధి వంటి సత్యాలు బైబీలులో పొందుపర్చబడ్డాయని గ్రహించాను. చాలమంది ఆత్మీయంగా గ్రుడ్డివారై చూడలేని దుస్థితిని బట్టి దుఃఖపడ్డాను. నేను కూడా గర్వంతో క్రీస్తును రక్షకునిగా అంగీకరించక కాలయాపన చేసానని


పశ్చాత్తాపంతో క్రీస్తును చేరి మారు మనస్సు పొంది బాప్తీస్మము ద్వారా సమఘ సభ్యుడనై రొట్టె ద్రాక్షరస క్రమముపాటించి ఆనందిస్తున్నాను. బైబీలు సాధారణ జీవితాలను అసాధారణ విశ్వాసులుగా అద్భుతాలెదుర్కొను ధన్యతనిస్తుందని నేను అనుభవంతో సాక్షమివ్వగలను. గతంలో నా అనుభవాలన్నీ వ్యర్ధమేగానీ క్రీస్తును కనుగొనుట ద్వారా నా జీవితం అర్ధవంతంగా మారింది. శక్తి పూరితంగా జీవిస్తూ సాక్షిగానున్నను. ఈ వాక్యమే నన్ను బ్రతికిస్తుంది. నన్ను చైతన్యవంతుడిగా నిలిపి జీవిత పరమార్ధాన్ని బోధించింది. నా కళ్ళు తెరిపించి నూతన శక్తి, నూతన అవకాశాలు నూతన అనుబందాలతో యితరులను ప్రేమించు కృప నిచ్చింది. " మంఇచ సాక్షిగా మార్చుము" నాదేవా, నీ కొరకై జీవించే ధన్యత నిమ్ము. నీవే ఏకైక రక్షకుడవని చాటనిమ్ము. హల్లెలూయా.

# సిక్కుమతం నుండి సజీవుడైన క్రీస్తును కనుగొన్నాను.

**ఇందర్ మోహన్ సింగ్, పంజాబ్.**

మత్తయి 11:28

ప్రయాసపడి భారము మోయు సమస్త ప్రజలరా, నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతిని కలుగ జేసెదను".



ప్రభువు దివ్య నామములో మీకు శుభము కల్గుగాక. నా పేరు ఇందర్, మోహన్ సింగ్. సిక్కు కుటుంబములో జన్మించాను. పుణ్యక్షేత్రాలు దర్శిస్తూ వేదాలు చదువుతూ, పూజలలో గడిపేవాడను. మా కుటుంబీకులంతా గొప్ప విద్యావంతులుగా డాక్టర్లు, ఆర్మీ ఆఫీసర్లుగా మా ప్రాంతంలో మంచి పేరు పొందారు. నేను నాయింటి వారలో చిన్నవాడిని. నలుగురిలో బలంగా వుంటూ, దూరభ్యాసాలలో అందరినీ మించిపోయాను. నా అప్పలు అక్క ప్రవేటు స్కూలు అభ్యాసము పొందలేదుగానీ మా నాన్న ఆర్మీ ఆఫీసరుగా పని చేఇస 42 నెలలు ఇటలీ, విగుప్తు దేశాలలో సంచరించి వచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఉద్యోగినిగానున్నారు. చివరి కుమారుడిగా నాపట్ల ప్రత్యేక ప్రేమలో క్రొత్తగా ఇంగ్లీషు మీడియాం స్కూలు ఆరంభిచగా సెయింట్ జేవియర్ స్కూలు రోమన్ కాధలిక్కుల అధిపత్యంలో నున్న ఢిల్లీలో నా చదువు

ఆరంభమైంది.

సరిగ్గా 52 సంవత్సరాల క్రితము 1960వ సంవత్సరములో జనవరిలో ఆ స్కూలులో చేరాను. యింటి వారితో సిక్కు దేవాలయలన్నీ దర్శించేవాడిని, సిక్కు మత గ్రంధాలు శ్రద్ధతో పఠించేవారము. నేను 4వ తరగతిలోనుండగా క్రీస్తు యేసు గూర్చి స్నేహితులు గురువులు నాకు పరిచయం చేసారు. ఆస్కూలు గొడలు పై నలుపు తెలుపు రంగులో క్రీస్తు ముళ్ళ కిరీటధారిగా సిలువలో వ్రేలాడునట్లు రక్తధారలతో నుండగా నేను చూచేవాడిని. ఎందుకింత శ్రమ కల్గింది అని ఆలోచించేవాడిని. ఆ తర్వాత 8వ తరగతిలో చిన్న ప్యాకెట్టు సైజు బైబిళ్లు గిడియన్లు మాకు పంచిపెట్టారు. అసెంబ్లీ జరిగే ఉదయకాలంలో ప్రార్థించి యిచ్చిన చిన్న పుస్తకం గూర్చి నాకేమీ తెలియదు గనుక పట్టించుకోలేదు. నా జీవితము యవ్వన స్నేహితులతో విలాసాలు, మత్తు పానీయలకు అలవాటు చేసికొన్ననూ మతపరంగా 40 రోజుల ఉపవాసాలు, గురువ్వార్ దర్శించుట, ఆచారాలన్నీ చాల క్రమంగా పాటించాను.

నా యాధృచ్ఛిక జీవితగమనంలో ఏ మాత్రమూ శాంతి సమాధానాలు లేకపోయేను. యాంత్రికంగా నా జీవితం సాగింది. ఏ దేవునికి సన్నిహితంగా లేను, యధావిధిగా పూజలు ఆచరంగా ముగించేవాడిని. ఒకసారి నేను బెంగుళూరునకు జి.టి ఎక్స్‌ప్రెస్ ట్రయిన్‌లో ప్రయాణము చేయవలసివచ్చింది. అనుకొని పరిస్థితుల్లో రైలు పట్టాలు తప్పి నాగపూర్‌లో గొప్ప ప్రమాదం ఎదుర్కొన్నారు. నా జేబులో బైబీలు ఉంది. ఆ దేవుడే దూతలను పంపి నన్ను రక్షించాడని తర్వాత గ్రహించాను. నాకేమీ గాయాలు కలుగలేదు. నా శరీరముపై చిన్న గాటు కూడా తగులలేదు. చాల ఆశ్చర్యం కల్గింది. ఆ క్షణంలో మధురస్వరం స్పష్టంగా విన్పించింది. " Be a Man" మనిషిగా నుండు అరె, నేను మనిషిగా జీవించుట లేదా? ఏదో ఒక కథల పుస్తకమని నమ్మాను. మాకు మోరల్ తరగతిలో రక్షకుడు యేసు గురించి పాఠలు క్రమంగా తొమ్మిది పదవ తరగతులలో బోధించసాగారు. సరిగ్గా 1968వ సంవత్సరములో 10వ తరగతిలో నుండగా మా నాన్నగారు చాల జబ్బుపడి ఆస్పత్రిపాలయ్యారు. 16 యూనిట్ల రక్తమును ఎక్కించారు. ప్రాణ భయంతో అందరము చాల గాబరాగా దేవుళ్ళను ప్రార్థించాము. నాకెందుకో నా జేబులోనె గిడియన్ చిన్న బైబీలు దాచుకొనే వాడిని. దానిని చదువుట కారంభించాను. నేను నేర్చుకున్న ప్రార్థనలు క్రీస్తు యేసు రక్షించునని భావించి ప్రార్థించాను. నా యదార్థ తను గుర్తించిన క్రీస్తు నా దీన ప్రార్థన ఆలకించాను. నా

తండ్రిన స్వస్థపర్చారు. చిన్న వయస్సులో ఆవేశంతో నమ్మిననూ ఆ తర్వాత క్రీస్తును గౌరవించుటకు మానివేసాను. కానీ గిడియన్ బైబీలు నా జేబులో నుండి తొలగించుకోలేదు.

ఆ తర్వాత కాలేజీలో చేరాను. చాల డిగ్రీలు పొందాను. మాస్టరు డిగ్రీ, లా డిగ్రీలు ముగించాను. క్రమంగా దూరభ్యాసాల పాలయ్యాను. ఆమాట నా ఆత్మలో మనస్సులో శరీరంలో నిండి పెల్లుబికి వచ్చిన మాటగా గ్రహించాను. నా బాల్యంలో చదివిన స్కూలులో ఆమాట మోటో ఆదర్శ వాక్యంగా ఉండేది. ఇక ఆ తర్వాత ఆగ్రాలో నేను చదివిన 6వ తరగతి ఉపాధ్యాయుడు కన్పించాడు. నా జీవిత గమనాన్ని బెంగుళూరులో మర్చుకోలేకపోయాను. నాకు కన్పించిన వ్యక్తి ఢిల్లీలో ఉద్యోగిగా నుండగా క్రీస్తు గూర్చిన విషయాలు మా మాటల్లో దొర్లాయి గానీ నాలో సరియైన నమ్మకం లేదు. నా హృదయం దేవుని దృష్టిలో మార్పు లేనిదై యుండగా, వెచ్చగా చల్లగా లేక నులివెచ్చని ఆత్మీయ స్థితిలో నున్నానని  సరియైన మనిషిగా తనని గ్రహింపు కల్గింది. మనుష్యుల దృష్టిలో దేవుని దృష్టిలో నా జీవితం యాదార్ధంగా లేదు. దేవుని దృష్ట నన్ను నిరంతరము వెంటాడుచునె వుంది. నా పట్ల ఓర్పుతో నా దేవుడు నన్ను కనిపెట్టి చూస్తూనెవున్నారు. 1978 మార్చి 17వ తేదీ మొదటిసారిగా ఢిల్లీలో గొప్ప తుఫాను మొదటిసారిగా ఢిల్లీలో గొప్ప తుఫాను భీభత్సము కల్గింది. నేను నివసించే ప్రాంతానికి సరిగ్గా అరమైలు దూరంలోనె జరిగింది.

నన్ను రైలు ప్రమాదం నుండి గతంలో రక్షించిన దేవుడు. ఆ తర్వాత తుఫాను నుండి బ్రతికించరు. నా జేబులో నున్న బైబీలు, ఆ వాక్యాల్ని వ్రాయించిన సృష్టికర్త మహిమగా నాకు స్పష్టంగా గ్రహింపు కల్గింది. నన్ను తన బిడ్డగా ముద్రించుకొని సంరక్షిస్తున్నారని నా మనసాక్షి నన్ను నమ్మించింది. వెంటనే నా కాథలిక్ స్నేహితుడు స్తిత్‌తో సంప్రదించాను, నేను క్రీస్తును గూర్చి తెలిసికోవాలనే కోరిక వుంది, నన్ను చర్చికి తీసికొన వెళ్ళగలవా? అతను నా కొరిక మన్నించగా 1978 ఏప్రిల్ నెలలో సీక్రెట్ హార్ట్‌కెతెడ్రల్ న్యూఢిల్లీలో నుండగా వెళ్ళి ఆరాధనలో పాల్గొన్నాను. గతంలో తుఫాను భీభత్సం నన్ను భయాక్రాంతుడిని చేసింది. రాత్రి పగలు యిదే కలవరం కల్గినందున ప్రతి రోజు ఆరాధనలో పాల్గొన్నాను. ఆదివారాలు తప్పనిసరిగా మంచి భక్తుల సహవాసం దొరికేది. అనుకోని రీతిగా నేను వెళ్లే క్రైస్తవుల చర్చి స్థలము ఎదురుగానె సిక్కులు దర్శించే పుణ్య స్థలము బంగ్లా సాహెబ్  గురుద్వారా ఆలయము

నిలిచింది. న్యూఢిల్లీలో మా నాన్నగారు ప్రముఖ డాక్టరుగా నుండేవారు.

పలుకుబడిగల వ్యక్తి గనుక సిక్కు దేవాలయము దర్శించేవారు నేను ఎదురుగానున్న చర్చికి రోజు వెళ్ళుట గమనించి మా నాన్న గార్కి చెప్పేసారు. సిక్కుమత ఆచారంలో యిష్టతగల మా నాన్న ఉగ్రుడై యింటివారికి చెప్పగా అందరూ చాల కష్టం కల్గించే పని చేస్తున్నానవి భావించి నన్ను బెదిరించి క్రీస్తు ప్రేమ నుండి నన్ను దూర పర్చాలని ప్రయత్నించారు. నిష్ఠగల సిక్కు డాక్టరు కొడుకుగా పరువు తీసేస్తున్నానని చా బెంబేలు పడ్డారు. నా స్నేహితులు బంధువులు, మా నాన్నగారి రోగులు వీరంగా చూడకుండా రోజు చీకటిపడిన తర్వాత చర్చిని దర్శించదలచాను. నేను రోజు వెళ్ళే చర్చి పారిష్‌ప్రీస్టు నన్ను దేవుని గూర్చి చెపుటలో నడిపించి, వారంలో ఒకసారి జరిగే ఉజ్జీవ ప్రార్ధనలు (Charusmatic Prayer Meeteings) స్థానిక ప్రీస్ట్ నాకు బాప్తీస్మము యివ్వడానికి నిరాకరించి కాలయాపన చేసాడు. నాకుఆత్మీయ స్థిరత కాథలిక్ ఆచారల గూర్చి నమ్మిక కోరాడు. నాకు ఉపయోగకరంగా నుండేలా క్రొత్త ఆర్చిబిషప్ వేంచేసి నా నమ్మకాలను గుర్తించి నేను చెప్పిన జవాబులను విని తృప్తిపడగా 1991 యీస్టరు ఆదివారము నాకు బాప్తిస్మమిచ్చారు. నేను ప్రభు రాత్రి భోజన సంస్కారాన్ని ఆచరిస్తూ క్రమంగా ఆరాధనలలో పాల్గొనేవాడిని. ఆ తర్వాత అమెరికాలో ప్రవేశించాను. క్రొత్త జీవితంతో పాటు సమీపంలో నున్న క్యాథలిక్ చర్చిని వెదకి క్రమంగా దర్శించేవాడిని.

నవీనా వంటి ఆచార క్రమాలన్నీ పాటిస్తున్నప్పటికీ నాలో నున్న శున్య భావాలు నన్ను బాధించేవి. నేను కోరిన ఆత్మీయ సహవాసంలో నిజమైన ఆనందం శాంతి కలరువయ్యాయి. అభిషేకంలో కూడిన అనుభవంతో క్రీస్తుకు అతి సన్నిహితంగా ఉండాలనే తపన నాలో చెలరేగి దహించసాగింది. 2006వ సంవత్సరములో క్రిస్మస్ నాడు క్రిస్మస్ రాత్రి జరిగే గొప్ప డిన్నర్ నాకు పరిచయం కలిసింది. ఆమె అంకుల్ డాక్టరు డేవిడ్ రాజ్ గారు బాల్టిమోర్ నుండి విచ్చేసారు. నేను నా స్నేహితురాలి బంధువులతో కొన్ని గంటలు పరిచయంగా మాట్లాడుకోగల్గాము. కొన్ని రోజులు తర్వాత మరలా కలిసారు. వారి పరిచయం నాకు చాల వింతగా క్రొత్త ఉత్సాహాన్ని కల్గించేది ఎందుకనగా వారి పాటలు వారి ప్రార్ధనలు క్రీస్తు ప్రేమపట్ల ఆసక్తి నన్ను ఆకర్షించాయి. 2007 ఫిబ్రవరిలో తిరిగి బాల్టిమోర్ వెళ్ళిన డేవిడ్ రాజ్ గారు ఫోనులోనాలో సన్నిమిత బాంధవ్యాన్ని పెంచుకన్నారు.

నన్ను నా మతస్థురాలిగాప సిక్కు విశ్వాసం నుండి 5 సంవత్సరాల క్రితము

మతం మార్చుకొని క్రీస్తును విశ్వాసిగా అంగీకరించగా నాకు ఆమె ఫోను నంబరు యిచ్చి నాతో ఆమె సాక్షానుభవాల్ని పంచుకోమని హెచ్చరించారు. నాకు ఆమెతో పరిచయం చాల ఉత్సాహం కల్గించింది. ప్రతి సమయాలు, ప్రతి వ్యక్తుల పరిచయాలు ప్రభువే నిర్దేశించి సరియైన నమ్మకాలేర్పరచుటకు దేవుని ప్రత్యేక సంకల్పంగా ఏర్పడునని నాకెందుకో దృఢనిశ్చయత కల్గింది. ఒక మంచి రోజు సిక్కుమతం నుండి క్రైస్తవులైన స్నేహితురాలు భర్తతో నన్ను దర్శించిటకై మా యిల్లు చేరారు. ఆ రోజు నా జీవితంలో మరపురానిరోజు. 2007 ఆగష్టు నెల వారిని మొదటిగా చూచాను. వారు నాతో గడిపిన కాలము రెందు రాత్రులేగానీ, ఆశ్చర్యంగా నాలో పాతుకొని పోయినక్రైస్తవ క్యాథలిక్కు ఆచార వ్యవహారాలీన్న తల్లక్రిందులు చేసే రీతిగా మా సంభాషణలు ఆసక్తికరంగా కొనసాగాయి. వారు నాలో నాటిన విత్తనాలు ఆధ్యాత్మికంగా విలువైన ఆత్మీయ పంటకు అంకురార్పణ జరిగింది. నాలో గణనీయమైన మార్పు కొనసాగింది. పరలోకపు తండ్రితో నాకు అతి సన్నిహిత సహచర్యం లభించు ధన్యత నిచ్చింది.

వారు నన్ను విడిచి వెళ్ళిన తర్వాత నేను వెళ్ళే చర్చికి ఉజ్జీవంతో ఆరాధించే మంచి క్రమమున్న చర్చికి వెళ్ళుటకారంభించాను. నా భార్య పాస్టరు ఫలిడెపాలాగార్ని సంప్రదించి కలిసి వారి అధిపత్యంలో చర్చిని అనుసరించాను. క్రోత్త పాస్టరు గారు అతని భార్య సుస్సి క్రీస్తు గూర్చి మాట్లాడారు. మేము మా క్యాథలిక్ విశ్వాసం నుండి ఉజ్జీవము గల ప్రొటూస్టంట్ విశ్వాసులముగా వెంటనె మారుటకు జాప్యము చేసాము. పాస్టరు పాలా గారు గతంలో మా అబ్బాయిని ఒక స్టోరు వద్ద కలిసాడట. ఆయన క్రీస్తును గూర్చి వివరించాడు. మా అబ్బాయి వ్యాపారంలో దించాలని యత్నించాడు. వారిద్దరి ప్రయత్నాలలో విజయము పొందలేకపోయారు. ముందు వెనుకలలో దేవుని చిత్తమే చివరకు నెవరేరునని నమ్ముతాము. ఒక మంచి పాటలో ప్రతి సంఘటనియు ఆయన సమయంలోనె నెరవేరును. అవి కంటికి కనబడవు, మనుష్యుల హృదయానికి గోచరము కాదు. ఎవరో అనామకులు నాదగ్గరకు వచ్చి క్రీస్తు ప్రేమను గూర్చి వివరించుట, ఆచారముల నుండి మమ్ములనువెతికి తీసి క్రీస్తుతో అతి సన్నిహిత సంబంధాలను నెలకొల్పుట చాంపియన్లకే చాంపియన్ అయిన క్రీస్తును నూతన రీతిగా ఆరాధించసాగాము. సరియైన మార్గములో మేము నేడు ప్రయాణించుటకు క్రోత్త పాస్టర్ పాలాగారిని నాభర్త ఆహ్వానమును బట్టి సంతోషించు క్రీస్తును ఆరాధిస్తున్నాము. మా కదలికలన్నిటి వెనుక క్రీస్తు హస్తము స్పష్టంగా కన్పిస్తుంది. ఆ తర్వాత తప్పడడుగులు

వేస్తూ క్రీస్తు మర్గంలో సాగిపోయాము. పరిశుద్ధ గ్రంథమే మా వెనుకనున్న గొప్ప శక్తి బలము విశ్వాసమైయున్నది. బైబీలు స్టడీకి వెళ్ళుట ప్రార్ధనలకు హజరగుట, క్రమంగా ఆదివార ఆరాధనలలో పాల్గొనుట మాకు స్పష్టంగా అర్ధమయింది.

తోటి విశ్వాసులతో స్తుతించుట చాల ఆసక్తిగా ఆనందంగా ఉండేవి. గతంలో మాస్‌కి కాథలిక్ విశ్వాసం పూర్తిగా పై పైకి ఎగిరిపోయిన రీతిగా యేసుక్రీస్తు అనుబవముతో సాగిపోయాము. క్రీస్తే తన త్యాగం మరణము పునరుద్ధాన బలం ద్వారా మా జీవితాలను మర్చారు. ఈ జీవిత పోరాటంలో నిజమైన శాంతి, ఓర్పు, విశ్వాసము సహవాసం కొరకు దూర ప్రయాణమైనను యిష్టంగా వెళ్ళేవారము. మా హృదయాల్లో నిలిచిన పరిశుద్ధాత్మ శక్తిని బట్టి నింపిన శాంతిన బట్టి ఓర్పుతో సమస్తమూ చేయగల్గాము. దైవ కుమారుడు, నిష్కలంకముగల గొర్రెపిల్ల నా పాపములన్నీ భరించ సమర్ధుడు గనుక ఆయన నామములలో ఏది అడిగిన దేవునికుడి పార్శమున ఆసీనుడై మన ప్రతిప్రార్ధనను ఆలకించివాడు. అడగాలి, వెదకాలి, తట్టాలి. మనకేది శ్రేష్టమో అది మనకు చేయగ సమర్ధుడు. పరిశుద్ధాత్మ నడిపింపును బట్టి యే మన ఆలోచనలు, మన మాటలు వుంటాయి. ప్రతి ఆటంకాలను తొలగించువాడు ప్రభువే.

దేవుని చిత్తంతో మనకేది యిష్టమో అది దయ చేస్తారు. మనకంటే దేవునికే ఏది ఉత్తమమో అది తెలుస్తుంది. మన భవిష్యత్తంతా ఆయన చేతిలోనే ఉంటుంది. సైతాను గర్జించు సింహోమువలె పైపైకి రాగలముగానీ అది నిద్రించక విశ్వాసులను వెంబడించి విశ్వాస హీనులను చేయాలని తలస్తుంది. విశ్వాసంలో స్ధిరులముగా అంతిమ విజయము మనకేనని నమ్మాలి. దేవుడు మన పక్షమేతే విరోధి ఎవరు? మనకు వ్యతిరేఖముగా నున్న ఏ ఆయుధమూ వర్ధిల్లదని ప్రభువు తెల్పారు. నా జీవితంలో ఎన్నో విభిన్న అనుభవాలు, అవమానాలు నిందలు ఎదుర్కొని చివరకు ఆయన ప్రేమవల్ల ఉత్తమమైన మార్గంలో నేడు నడిచి అనేకులకు నేను వెళ్ళు మార్గము నన్ను విజేతగా నడిపించే యేసునకే తెలుసునని సాక్షమివ్వగలను. క్రీస్తే మన మంచి కాపరి, మేపరి ఆయన గొర్రెలముగా ఆయన చెంతకు ఆనేకులు ఆయన స్వరము విని ఆకర్షించబడునట్లు మేము ఆత్మ జాలరులుగా చేయు సేవ ఫలించునట్లు చదవరులంతా ప్రార్ధించమనవి. సిక్కు మతం నుండి క్రీస్తు అనుచరులుగా నేడు మేము క్రీస్తు ప్రేమలో ఆనందించుచూ, ఈ అనుభవ సాక్షమందించే ధన్యతనిచ్చిన ప్రభునకే స్తుతి ఘనత మహిమ సదా కల్గుగాక ఆమెన్ హల్లెలూయ.

# క్రీస్తులోనె గొప్ప పెన్నిధి కనుగొన్నాను.

**సునీల్‌రానె, గోవా.**

రోమా 12:2

"దేవుని చిత్తమేదో పరీక్షించి తెలసికోనునట్లు మీ మనుస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి".



నాపేరు సునీల్. గోవాలో జన్నించాను. సనాతన హిందూ ఆచారాలతో పెరిగాను. దేవుని గూర్చి తెలిసికోవాలని నిత్యమూనాకు ఆశుండేది. విగ్రహాలను రోజూ పూజించే సమయంలో కొన్ని కంఠతాగా చెప్పు శ్లోకాన్నీ వల్లించేవాడిని. చాల విషయాల్లో పండితులను ప్రశ్నించాలని ఆశించేవాడిని.

నేను విగ్రహాల ముందుగా కొన్ని తీపిపదార్థాలు అర్పించేవాడిని. తెల్లవారేసరికి అవి కన్పించపోగా, నా అర్పణ అంగీకరించారని సంతోషపడేదాన్ని, తెల్లవారు వరకు ఒక రోజు కనిపెట్టి చూడగా నాకు నిరుత్సాహము కల్గురీతిగా దేవుడుకాదుగానీ ఎలుకలు తినుట చూచాను. ఒకసారి పూజలు చేసే వేళలో మంత్రాలు వల్లించే సయంలో ఒకరిని ప్రశ్నించుచున్నట్లు విన్నాను. నీవేమి వల్లిస్తున్నావో నీకు అర్థమవుతుందా? సంస్కృతంలో నున్న శ్లోకాలలో ఒక్క మాట కూడా నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నేను పూజలు చేసిననూ చాల కంగారుగా సంశయంతో చేయసాగాను. దేవాలయాలను దర్శించుట ఆపివేశాను. తర్వాత ఏం చేయ్యాలి? ఎలా ప్రార్థించాలి?

ఒక రోజు ఆరుబయట పండుకొని ఆకాశం వైపు చూస్తూ తెలియని దేవుడికి ప్రార్థించసాగాను. "ఓ భగవంతుడా! విశ్వాన్ని సృష్టించిన వాడా, నీవెట్లుంటావో తెలిసికోవాలని ఉంది. నీవుంటే నాతో మాట్లాడండి. నాకు సహాయము చేయండి. నిన్నే అన్వేషిస్తున్నాను. ఆ తర్వాత దేవుని కనుగొనాలనే ఆశతో చాల స్థలాలు సంచరించాను. ధ్యానిస్తూ ఆశ్రమాలకు వెళ్ళాను. గుఉవులను దర్శించాను. ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు చదివాను. 1996లో ఉద్యోగము కూడా కొనసాగించేవాడిని కానీ ఆధ్యాత్మిక అన్వేషణ మొదటి పనిగా ఎన్నో షాపులు తిరిగి వేదాల పుస్తకము విష్ణుపురాణము కొని దాన్ని గూర్చి చదివి తెలిసకోగల్గాను. ముఖ్యంగా ఋగ్వేదము

10వ పుస్తకంలో చెప్పబడినట్లు, ఆదియందు దేవుడు అత్యున్నతమై ఉండెను". ఆదేవుని నోటి నుండి మొదటి మాట ఆరంభమయింది. అది వెలుగు రూపమై ఆయన ద్వారా సర్వం సృష్టించబడిన దేమనగా, "ఈ లోకంలో పాపమంతా ప్రథమపుత్రుని ద్వారా సమసిపోతుంది". అతను చెక్కబండపై త్యాగం చేయువాడై యుంటాడు. అతని వస్త్రాలు బలిగా అర్పిస్తారు. అది అతని బాడీ రక్తసిక్తమగును". ఈ వచనా లేమి నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత ఖురాను, బైబీలు కూడా చదివాను. క్రొత్త నిబంధన అను క్రైస్తవుల మత గ్రంథంలో నాకున్న ప్రశ్నలకు సరియై జవాబు లభించింది. నా మనస్సుకు వికాసము కల్గింది. బైబీలు చదువు చున్నప్పుడు నాలో గొప్ప తపన, ఆసక్తి, ఆనందమతో నా మనోభావాలు గత పుస్తకాలు చదివినపుడు వలెకాక, భిన్యంగా బావించుట నాకే ఆశ్చర్యము కల్గింది. నేను భోజనము స్నానము చేయుట మరిచపోయి ఆ బైబీలు చదువుటలో లీనమయ్యేవాడిని. క్రీస్తు వాక్యము రెండు అంచుల ఖడ్గమై నా హృదయాన్ని తాకింది. నాలో వింత పరిణామాలు కల్గించింది. నజరేయుడైన యేసు ఊమకందని రీతిగా నాలో మార్పు తెచ్చారు. ప్రతి వాక్యము సరిగ్గా గ్రహించగల్గాను. క్రీస్తు జ్ఞానము గురించిన నిధికి బంధించిన పెట్టెకు తాళము దొరికినంత ఆనందం కల్గింది. ముఖ్యంగా కొన్ని వాగ్ధానాలు నన్ను అశ్చర్యపర్చాయి. ఉన్నతమైన దేవుని నోటినుండి వచ్చాను. అన్ని జీవరాసులలో ప్రథముడను. నేను సృష్టించిన వెలుగు ఎన్నటికీ సమసిపోదు. వేదాలలో చదివిన వాక్యానికి సన్నిహితంగా తోచింది. నా జీవితంలో యేసు గూర్చిన సత్యాలను తెలిసికోనుటకు బట్టి చాల ఆనందించాను. ఆ క్షణం నేను సాక్షంగా పడి కన్నీటితో ప్రార్థించాను. పరిధుద్ధాత్మ తాకిడి నన్ను తాకగా కరంటు ప్రవహించినంతగా భావించాను. నా శరీరములో వణుకు ఆరంభమైంది. ఏడ్చుటకారంభించాను. నా పాపాల కొరకు మరణించన క్రీస్తే నా రక్షకుడని పూర్తిగా చాటి చెప్పు వచనాలెన్నో వేదాలలో కన్పించాయి. బలిపశువు క్రీస్తే ప్రథమ పుత్రినిగా జన్మించిన వాని యందు నమ్మినవారు ఆయన నామాన్ని నోటితో ఉచ్చరించువారు. ప్రపంచములోనె విడుదల పొందగలరు. మరే నామముతో రక్షణ లభించదు. బైబీలులో యీ రీతిగా వర్ణించు వచనాలు చాల వున్నాయి.

రోమా 10:9 "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయంలో విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు". భగవద్గీతలో చెప్పినదేమనగా మతపరమైన నియమాలు క్షీణించగా ప్రభువు వేంచేసి

పవిత్రులను సంరంక్షించి దేవుని స్మరించునట్లు స్థిరపరిచి, చివరి అవతారంలో ఆయన సజీవులను మరణించిన వారిని తీర్పు తీర్చుటకు తెల్ల గుఱ్ఱమెక్కి కత్తి చే బూని (కళికావతారం) వస్తాడని వ్రాసారు.

ప్రకటన 19:11-16

క్రీస్తు రెండవ రాకడను గూర్చి వ్రాస్తూ తెల్ల గుర్రము ఎక్కివ వస్తారని ఉంది. యీ విషయాలు గ్రహించిననూ నేనొక హిందూవుగానే ఉన్నాను. నా కుటుంబీకులకు స్నేహితులకు ఏమని చెప్పాలి? క్రీస్తును విశ్వసిస్తున్నాని చెపుటకు సందేహించాను. క్రైస్తవ జీవితాన్ని వాస్తవంగా ఎలా గడపాలి? ఆచారాలన్నీ మంచి క్రొత్త ఆచారాలనెట్లు అలవర్చుకోవాలి? క్రీస్తు శరీర రక్తములో పాలు పొందాలంటే ప్రభు రాత్రి భోజనం స్వీకరించలికదా! క్రీస్తు పాదాల వద్ద నా సమస్యలన్నీ సమర్పించి ప్రార్ధించాను. 1999 అక్టోబరులో దుబాయి చేరాను. ఆ ప్రాంతంలో నాకు ఉద్యోగం లభించింది. సమీపంలో ఒక సంఘాన్ని దర్శించాను. పాటలు పాడుట చూచాను. నాకు కాథలిక్ సంఘము, టస్లాంటు సంఘములో శాఖల గూర్చి అవగాహాన లేదుగానీ, క్రీస్తే నా రక్షకుడు క్రీస్తే నా సృష్టికర్త. సజీవుడై నా కొరకై మరణించి లేచి పనరుద్ధానుడయ్యాడని నమ్మాను. ఆయన శక్తి ప్రభావం ద్వారా నేను సంఘంలో వాక్యము ప్రార్ధన సహవాసంలో భాగమై క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. హల్లెలూయా.

## స్తుతి ఆరాధన గీతాలు నా జీవితంలో క్రొత్త మార్పు తెచ్చి కీర్తించు ధన్యతనిచ్చింది.

**అజయ్ దేవిడ్, న్యూఢిల్లీ.**

కీర్తనలు 40:3

“ తనకు స్తోత్రరూపమగు క్రోత్త గీతమును మన దేవుడు నా నోట నుంచెను. మన రక్షకుడైన యేసు క్రీస్తు నామములో శుభము. నా సాక్షాన్ని మీా కందించే ధన్యత యేసు నా కిచ్చినందుకే దేవుని స్తుతిస్తున్నాను. దేవుని మహిమ పరిచే జీవితము ప్రతి వ్యక్తికి అవసరము. నేను బాల్యం నుండి మంచి క్రమము పాటించే క్రైస్తవ కుటుంబములో జన్మించాను. నాకిద్దరు అక్కలు ఒక అన్నయ్య వున్నారు. నేను నలుగురిలో చిన్నవాడిని. అందరూ



నన్ను చాల గారాబముగా ప్రేమించేవారు. నేను చాల అమాయకంగా, నెమ్మదితో వినయంగా మెలిగేవాడిని. నా జీవితము ద్వారా ఆయన చిత్తం నాలో నెవేరునట్లు నమ్మకముతో నన్ను కాపాడారు. నేను 17వ సంవత్సరములో 3 సంవత్సరాలు ట్రయినింగు కొరకు హాస్టలులో వుండవలసివచ్చింది. నా స్నేహితుల చెడు ప్రభాలవల్ల రోజు రోజు లోకాశలకులోనై సైతాను ప్రభావానికి గురయ్యాను. తప్పు అనుకున్న పనులన్నీ చేసేవాడిని. దేవుని దృష్టికి వ్యతిరేకమైన పనులన్నీ చేసాను. త్రాడుగునకు బానిసనయ్యాను. 1997వ సంవత్సరములో దైవభయముగల భార్య నాకు లభించింది. ఆమె పేరు శైర్లీరీటా. మాకొక కుమారుడు కల్గాడు. అప్పటి వరకు క్రీస్తుకొరకే సంతోషపెట్టాలని తలంచలేదు. 1998 వ సంవత్సరములో నా తల్లికి మరణాపాయము గల కేన్సరు వ్యాధికి గురయ్యారు. ఎన్నో ఆస్పత్రులకు తీసికొని వెళ్ళి వైద్యం చేయించాను. కానీ బ్రతుకలేదు. 22 ఫిబ్రవరి 1999లో ఆమె ప్రభువు చెంతకు చేరింది. ఆరోజుల్లో నేను చాల చింతకు గురై బాధలో నుండగా పాస్టరు ఎర్నెస్ట్‌మాల్ గారు ఉజ్జీవకూటాలకు వెళ్ళాను. ఆ రోజు ఎంతో ఉత్సాహంతో సంఘమంతా పాటలు పాడుల గమనించాను.

"Rooh kee kay sholay"

మొదటి సారిగా అర్ధవంతంగా నున్న పాటను విని చాల ఆశ్చర్యపడ్డాను. నా జీవితములో గొప్ప మలుపు కల్గినందున దేవునికి మరింత సన్నిహితంగా చేరాను. నెమ్మదిగా నేను యేసును అంగీకరించి, నేను పాపినని ఒప్పుకున్నాను. నేను నా పాపాల గూర్చి విముక్తి చేయుడిన దినము 1999 మార్చినెల సంపూర్ణ ఆనందంతో నిలిచాను. బాప్తీస్మం ద్వారా క్రొత్త జీవితాన్ని పొందాను. 2001లో అత్మాభిషేకాన్ని పొందాను. ఆ తర్వాత ఆత్మల బారము కల్గి క్రీస్తు సేవలో లీనమయ్యాను. దేవునితో అతి సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్నాను. ప్రతి దినము ప్రభుని స్వరం విను ధన్యత పొంది దేవుని చిత్తాన్ని స్పష్టంగా కనుగొన్నాను.

రోమా 15:20 – వాక్యాధారంగా నా కలను నిజము చేసికొని సువార్త ప్రకటించు భారంతో సాగిపోయాను. న్యూఢిల్లీ నగర్ కాయర్ ప్రాంతంలో 2004లో సంఘం స్థాపించాను. ఎందరో సువార్త విని స్వస్థతలను పొందగల్గారు. దేవుని సన్నిధి చాల బాగా సంచారం జరుగుట స్పష్టంగా చూచాను. దేవుని సేవించుటకు ఆరంభించి సవాలుతో కూడిన పరిచర్య కొనసాగించాము. 100 మందిలో సేవను ఆరంభించాము. ప్రతి వ్యక్తిని శిష్యులుగా చేయాలనే మా ఆశ.

కొలస్సి 1:28– సువార్త ప్రకటించు భారం నాపై ఉన్నదని గ్రహించాను. ప్రతివ్యక్తికి సువార్త ద్వారా దైవజ్ఞానాన్ని తెలయజేయాలనియు దానికై ఎన్నో శ్రమలు ఎదుర్కున్నాము.

తిమోతి 1:5

మీలో సత్ క్రియలు ఆరంభించిన వాడు కొనసాగించునని నమ్ముచున్నాను. శ్రమల మధ్య మా సేవను కొనసాగించాము. నా స్వంత అక్క రీటా సామ్యూల్, నన్ను సేవలో చాల ప్రోత్సహించింది. నా భార్య నా సేవకు భారంతో ప్రార్ధించి ప్రోత్సాహాన్ని సహకారాన్ని అందించుట ద్వారా ఆయన సేవతో రాజ్యాన్ని వ్యాప్తి చెందుటలో నా కృషి సఫలమయింది. దేవునితో ఎందరో నిబంధన చేసికొని విశ్వాసులుగా నిలిచి యుండుటను బట్టి దేవుని ఘనపర్చుచున్నాము. మా సైవకై ప్రార్ధించండి. యేసు క్రీస్తు మంచి శిష్యులముగా విశ్వాసములు సాగెదము. హోల్లెలూయా.

# పరిశుద్ధాత్మ నా హృదయాన్ని తాకింది క్రీస్తును నా రక్షకుడని నమ్మాను.

**శామిన్ హాంట్, పాకిస్తాన్.**

“అనుకూల సమయమందు నీ మనవి ఆలకించితిని. రక్షణ దినమందు నిన్ను ఆదుకుంటిని”.

ప్రభువు కృప అందరితో ఉండునుగాక. నాపేరు షామిన్. పాకిస్ధానులో పుట్టాను. ముస్లిం మతంలో ఆచారాలను నిమగ్నమయ్యాను, నేను నేరమానవుని జన్మ కల్గియుండుట బట్టి బాధలు దేవుడు గ్రహించలేడని తలంచేదాన్ని. ఒక రాత్రి అల్లా నాకు కలలోకన్పించారు. మనిషిగా నా మంచము చేరాడు. ఒకవేళ యేసు సజీవుడుగా మానవజన్మనెత్తి ఈ లోకంలోనున్నందున నా కొరకు అల్లా రూపంలో వచ్చారని ఆ తర్వాత నమ్మాను.



నేను మహమద్దీయ మతస్తురాల్ని గనుక అల్లా, మహామద్ గూర్చి చాల అనుమానలు సంశయాలు నాలో నిలిచి వున్నాయి. ఆయన గాధలలో ఆడవారి పట్ల ప్రవర్తన నన్ను ఆలోచింపజేసేది. ఆయన లూటీ చేయుట

ముస్లింకానివారిని చంపుట, వారి భార్యలను పెండ్లాడుట, అది దయ చూపినట్లుని నమ్మించుట బాధించేది. మహామద్‌కు 23 మంది భార్యలు, యిద్దరు ఉంపుడు గత్తెలుండేవారని ఒక పుస్తకంలో చదివాను నిజము నాకు తెలియదు. నేను 1887లో నా బంధువల వ్యక్తిని తల్లిదండ్రుల సిద్ధపరచిన వరుడిడినే వివాహమాడాను. అనుకోని రీతిగా అమెరికాలో స్థిరపడ్డాను. పాకిస్తాన్ నుండి బయటకు దేవుడే నన్ను పంపిచారు, నా భర్త నన్ను శారీరకంగా మానసికంగా చాల బాధించేవారు. బాధింపబడుచూనే 10 సంవత్సరాలు అతనితో కాపురము చేసాను. అతని వల్ల ముగ్గురు బిడ్డలనుపొందాను. నాకొక నాస్తికుడైన సోదరుడుండేవాడు. నాకు నాస్తికత్వం గూర్చిన పుస్తకాన్నందిచాడు. నేను వెంటనే ఆ పుస్తకాన్నిచదువుట కారంభించాను. దాని సారాంశాన్ని గ్రహించాను, ఆ రచయిత పేరు విన్ వారక్. దానిలో మహమద్ వివాహమాడిన ఐషా గూర్చి వివరించారు. ఆమెకు కేవలము 6 సంవత్సరాల వయస్సుండగా ఆ పాపతల్లి యింటికి వచ్చినపుడు ఆ పాప ఊయల ఊగుతుందట. మహమద్ అపాపను యిష్టపడి అపాపను యిమ్మని అడిగాడట. ఆమె పాపను మహామద్ ఒడిలో పెట్టినదట. మహామద్ ఆ పాపను వివాహమాడగా అందరిలో చిన్న భార్యగా నిలిచిందట. ఆక్షణం నా మనస్సులో తీవ్రంగా ఆలోచించాను, నా బిడ్డకు సరిగ్గా 6 సంవత్సరాల వయస్సుంది. ఆమె పేరు ఐషా. నన్నే గనుక మహామద్ నా బిడ్డను తనకు భార్యగా కావాలని కోరితే నేను చంపేసేదాన్ని. ఏదెట్లున్నా దేవుని నమ్మేదాన్ని. ముస్లిములు నమ్మకంలో యేసు ఒక ప్రవక్తగా నున్నాడనియు, చనిపోలేదు. సజీవంగా పరలోకం చేరాడనియు, తెలుసును. నాకెందుకో యేసును నమ్మాలనియు ఆయన పేరున ప్రార్థించాలనే మనస్సు కల్గింది. అనుకోకుండా యేసును ప్రార్థించుటకారంభించగానే నాలో ప్రశాంతతకల్గింది. అద్భుతాలు ఆరంభమయ్యాయి.

ప్రప్రథమంగా నేను యేసును కన్నీటితో ప్రార్థించిన దేమనగా నా జీవితంలో ప్రవేశించి నన్ను బాధిస్తున్న నా ముస్లిం భర్త బాధల నుండి తప్పించి రక్షించాలని అడిగాను. ఆ రాత్రి అద్భుత రీతిగా రోజు రాత్రి వేళ బాధించే భర్త ఆరోజు యిల్లు చేరలేదు. ఆయన నన్ను వదలి వెళ్ళిపోవుట నాకు చాలా ఆశ్చర్యం కల్గించింది. వెంటనే క్రైస్తవ సోదరులసహాయంతో క్రైస్తవ దేవాలయంకనుగొన్నను. వారితో పాస్టరు గార్ని కలిసాను. క్రీస్తు నా ప్రార్థనకు వెంటనె జవాబునిచ్చిన సంతోషంతో మరి ఎక్కువగా తెలిసికోవాలని ఆశించాను. ప్రతి చిన్న విషయాలకు ప్రార్థించుటకు అలవాటు చేసికున్నాను. తక్షణము ఆయన నా ప్రార్థనలు ఆలకించుటకారంభించాడు. కొన్నిసార్లు

యాదృచ్ఛికంగా పనులు సమకూడి జరిగిపోతాయని పాస్టరు నాలో సంశయం కల్గించగానే తిరిగి నాస్తికత్వంలోకి దిగిపోయాను. యిక రెండు సంవత్సరాలు అదే స్థితిలో ఉండిపోయాను.

మరలా నా జీవితంలో దుర్ఘటనలు జరుగుట కారంభమయ్యాయి. నేను 1999లో నా భర్త నా కు దూరమయిన తర్వాత నేను స్కూలులో జాయిన్ అయ్యాను. ఫిలాసఫీ చదువుట ఆరంభించాను. ఆ రోజుల్లో దేవుని గూర్చి ఉనికిని గూర్చి ఆలోచించసాగాను. ఒకరోజు కారులో స్కూలు నుండి ప్రయాణం చేస్తూ పాకిస్తాన్ రేడియో పాట విన్నాను. ఆరేడియో సందేశంలో యిది ఇస్లాం మతస్తులకు పరిశు ద్ధంగా ఆచరించదగు నెల. పాటలు వినుట కన్నా అల్లాను ప్రార్థించాలి. వెంటనే రేడియో ఆపి ప్రార్ధన ఆరంభించాను. దేవుడు అల్లాకాదు యేసే అని గతంలో నమ్మినప్పటికి నిర్లక్షం చేసినందుకై పశ్చాత్తాపంతో కన్నీరు స్రవించగా యేసు నామంతో ప్రార్థించాను. ప్రభువా, నీవు నన్ను క్షమించకపోతే నేను బ్రతుకలేను.

నా శత్రువులు నన్ను మ్రింగాలని ప్రయత్నించగా నీవే నన్ను రక్షించాలని అడిగాను. నా జీవితాన్ని మీరే స్వీకరించి నీ చిత్తంలో నన్ను వాడుకొండని సహాయము చేయమని ప్రార్థించాను అంతేకాదు యేసూ, నీవు లేకుండా నేనే పనిచేయలేను. నిన్ను నేను విడిచి పెట్టను. నీవు నాకు సదాతోడుగా వుండాలని ప్రాధేయపడి అడిగాను. అక్షణంలో పరిశుద్ధాత్మ నన్ను తాకింది. నా హృదయంలో సంపూర్ణ పరివర్తన కన్పించింది. నేను క్రీస్తు బిడ్డనయ్యాను. నేను గతంలో దర్శించిన యేసును సేవించే క్రైస్తవ మందిరాన్ని ఆశ్రయించాను. నేను క్రీస్తుతో రక్షణానుభవం ద్వారా వాక్యం ప్రార్ధన సహవాసం పొందగా 2000 మే నెల బాప్తీస్మము తీసికొని ముస్లిము మతము పూర్తిగా విసర్జించి క్రైస్తవురాలినయ్యాను. బాప్తీస్మ సమయంలో యేసుక్రీస్తు దేవుని కుమారుడవని విశ్వసిస్తున్నావా? అని అడిగారు. నాకు సరిగ్గా అర్ధము కాలేదుగానీ నేను ముద్రించబడ్డాను. నేను క్రైస్తవ మతస్తురాలిగా నమోదు చేయబడ్డాను. అదే రాత్రి నాకొక కల వచ్చింది. నేను క్రీస్తు ముందు సాష్టాంగపడి ఆరాధిస్తున్నాను. నా కుడి చేతిని అతి సున్నితంగా తాకారు. నా రెండవ చేతిని కూడ ముట్టమని అడిగాను. నా చేతులు రెండు పట్టి నన్ను పైకి లేవనెత్తారు. ఆ క్షణంలో నేను పైకి లేచి ఉన్నాను. అద్భుతంగా క్రీస్తునన్ను పైకి లేపి వింత అనుభవాన్నిచ్చారు. అది భావం కాదు అనుభవం. ప్రభువు సన్నిధి నాలో యింకా నిలిచేవుంది మర్చిపోలేను. ఈ గొప్ప

అనుభవం కల్గిన తర్వాత నా జీవితం పూర్తిగా మారిపోయింది. క్రీస్తును ప్రేమిస్తూ ఆరాధిస్తున్నాను. ప్రత్యేక దేవుని అనుభవం నాకింక అర్థం కాలేదు. పుస్తకాల నాశ్రయించి చదువుట ద్వారా నాకు గొప్ప చైతన్యం కల్గింది. A Server Merce, Surprised by Joy, th etrinitte, cealvenis institute యేసు నామంతో ప్రార్థించుట మానలేదు. ఆయనను సంపూర్ణంగా అర్థం చేసికోవాలనే ఆసక్తి కల్గియుండేదాన్ని. బైబీలు పూర్తిగా చదువసాగాను. యోహాను సువార్త, యెషయా యీ రెండు పుస్తకాలలో యేసు దైవత్వము గూర్చిన వివరణ నాకు చాల వివేకాన్ని, జ్ఞానాన్ని అభిషేకాన్ని కల్గించింది. బైబీలు పూర్తిగా త్రిత్వాన్ని గూర్చిన వివరణతో నిండినట్లు చూచాను. యేసు గూర్చిన వివరణలో దేవుని మహిమ, నిత్యత్వపు వర్ణన యెషయా క్రీస్తు జన్మించక పూర్వమే పుట్టుక, జీవితం, మరణం గూర్చి పూర్తిగా వర్ణించుట ఆశ్చర్యం కల్గించింది. యీ వివరాలన్నీ యేసే సజీవుడైన దేవుడు నిత్యత్వపు ధన్యతకు అర్హుతనిచ్చువాడని పూర్తిగా గ్రహించాను.

యెషయా 9:6

మనకు కుమారుడు అనుగ్రహించబడెను. ఆయున భుజములపై రాజ్యభారముంటుంది. ఆయన పేరు ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ప్రభువు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్త అయిన రక్షకుడు క్రీస్తే. నేను ఒంటరిగా భర్త పెట్టిన బాధల నుండి తప్పించిన క్రీస్తు, నాకు నూతన విద్యనిచ్చి, క్రీస్తే నిజరక్షకుడనే గొప్ప వివేకాన్ని గ్రహించి క్రీస్తు సంఘము ద్వారా సహవాసంలో క్రీస్తే మార్గం, సత్యం, జీవమని స్పష్టంగా నమ్ముకునే ధన్యత పొందాను. క్రీస్తు లేని నా జీవితం శూన్యమే. అంత గొప్ప క్రీస్తును రక్షకునిగా కనుగొన్నాను. నా ముస్లిం మతస్తులంతా యేసే రక్షకుడు తెలిసికోవాలని ప్రార్థస్తూ మీరు కూడా మా స్వజనుల రక్షణకై ప్రార్థించండి. హాల్లెలూయా. ఆమెన్.

## ప్రభువు ఘనమైన నామంలో మీకు శుభములు

శ్రేష్ఠమైన అద్భుత అనుభవ సాక్షాలు సేకరించుటలో నా రక్షకుడు నా పట్ల గొప్పకృపచూపుట ఆయన అపారప్రేమ కృపకు నిదర్శనము. అమెరికా జీవనంలో మారుమూల గదిలో గడిపేనాకు పుస్తకాల ద్వారా, ఇమెయిల్, స్నేహితుల ఫోన్ ద్వారా, అందిన సాక్షాలు, అనుభవాలు నన్ను వ్యక్తిగతంగా ప్రభుని విశ్వాసంతో పదును పెట్టాయని తెలపాలి. కత్తులు పదును కావాలంటే గఱుకురాళ్ళు కావాలి. స్వస్థతలు ఆత్మీయంగా శారీరకంగా రెండు విధాలుగా ప్రత్యక్షత నిస్తాయి. ఎందరో అనేక వేదనలు శ్రమలు మరణలోయల్ని దాటిన వారున్నారు. వారంతా అసహాయతలో విజేతలుగా దృఢమైన నిర్ణయంతో దేవుని వెదికారు. పొంగిపొర్లే జీవాన్ని అందుకున్నారు. జీవార్థమైన ఆశీర్వాదాలకు మార్గం బోధించే బాధ్యత నాయీ సాక్షాల సేకరణలో ప్రభువు అందించిన అమూల్య అనుభవం, నా జీవితంలో నా పెద్దబాబు డేవిడ్ రవికుమార్ మరణము దేవుడు నా ఆధ్యాత్మికలోతుల్లో అడుగుపెట్టడానికి సింహద్వారం తెరిచారా ! అని భావించాను.

మరణమైన హింస అయినా ఆయన ప్రేమనుండి ఎడబాపే ఆటంకమేమి ఉండదని నేర్పించారు. కష్టాలు, కన్నీరు, రోగాలు, దుఃఖాలు, వేదనలు, నిర్హేతుకంగా ద్వేషించబడుట, ఒంటరితనం ప్రతివిశ్వాసికి తప్పవు. లోకంలో మీకు శ్రమలు కల్గును. ధైర్యంగా ఉండాలన్న హెచ్చరిక నాకును చదువరులైన మీకు ఆదర్శం కాగలదు. ఒక భక్తురాలు మాటల్లో లోకం సముద్రం లాంటిది. శ్రమలు అలలవంటివి. ఆ అలలకు తలవంచితే, శ్రమలను ఆహ్వానిస్తే లాభప్రాప్తి వింతైనదని జీవితపుటలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఆయన సంకల్పం చొప్పన పిలువబడిన వారికి మేలు కల్గుటకే సమస్తము జరుగుచున్నవి. అనగా మేలు కీడు యిమిడియున్నాయన్న సత్యం మరువరాదు. నాయీ రచనలకు నాకుటుంబీయుల సహకారం గొప్పది. ఎందరో సన్నిహితుల ప్రోత్సాహం ఉన్నది, స్పందనవారి ముద్రణలో డాక్టరు దండాల దేవసహాయంగారికి, వారి సోదరుడు డేవిడ్‌గారికి కృతజ్ఞతలు. సాక్షాలందించిన విశ్వాసులకు, వెబ్‌సైట్లు పరిచయం చేసిన స్నేహితులకు వందనాలు.

చదివి, ఆత్మీయ మేలు పొందుచున్న మీకు కూడ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు ప్రభుని అద్భుత ప్రేమతో నిత్యత్వం వరకు సాగిపోదాం.

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ టి. ఎస్**

